సవిత

రాఖాల్ గారూ తారకనాథునికీ స్నేహమై మూడు నెలలు కూడా కాలేదు. ఈ కొద్దికాలానికే గౌరవాన్ని ఉపయోగించే 'తమరు' అనే మాటకు బదులుగా 'నువ్వు' అని పిలుచుకునేంత చనువూ వచ్చింది. పిలుచుకోవడంలో ఇంకొక మెట్టు క్రిందకు దిగినా అంతగా పట్టించుకునేవాళ్ళు కాదు. అసలు వాళ్ళ పద్ధతే అట్లావుంటుంది!

ఏదో విషయంలో రాఖాల్ సలహాపడటంకోసం సరిగ్గా రెండున్నర కల్లా వస్తానని తారకనాథుడు చెప్పాడు. కానీ—ఇంతవరకూ అతని అంతూపంతూ లేదు. గడియారం ఐదుగంటలు మోగిస్తోంది. రాఖాలేమో వ్యాకులపడుతున్నాడు. అదీగాక శివానీపురంలో పెద్దకుటుంబములోని ఆడవాళ్ళ సభకు రావలసిందని కబురువచ్చింది. సరైన కాలానికి వెళ్ళకపోతే బాగుండదు. అక్కడకు తప్పకుండా వెళ్ళాలి.

ఆ సభకు బాగా చదువుకున్న విదుషీమణులెందరో వస్తారని విన్నాడు. ఆ కారణంతో క్షవరం చేసుకొని, స్నానం చేసుకుని వెళ్ళేందుకు తయారై కూర్చున్నాడు. మంచంమీద ఇస్త్రీమడతల చొక్కా, సిల్కు బనీనూ, ధోవతి, కండువా వున్నాయి! నాలుగుపలకల బంగారుగొలుసుతో రిస్టువాచీ ముక్కాలిపీటమీద వుంది.

స్టౌమీద 'టీ' కోసం నీళ్ళు మరుగుతున్నాయి! ఇవాళ టీతాగే యోగ్యతలేనట్టుంది. అయినా—తన స్నేహితుడు వస్తున్న చిహ్నాలేవీ కనపడడంలేదు. ఇప్పుడేంచేయాలి? అసలిది తారకనాథునితప్పే! తన తప్పేమీలేదు. తను తాళంవేసి బైటికివెళ్ళినా తప్పులేదు.

కానీ, తనను ఎవరో బలవంతంగా ఆపుతూన్నట్టుగా వుంది! ఇక వుండలేక కాళ్ళకు స్లిప్పర్సు తగిలించుకుని రాజబాటవరకూ ఒకసారి వెళ్ళి వచ్చి, వొంటరిగానే ఒక గ్లాసు 'టీ' నింపుకుని మనసులోనే "ఈగ్లాసు త్రాగితేనే సరి. యిక ఎవరిని చూడవలసిన పనిలేదు...అన్నీ అబద్ధాలే! నిజంగా నా సలహా కావాల్సొంటే, ఆగాకట్టుక్రిందే వచ్చి వుండేవాడు. అతనింటికి రేపొకసారి వెళ్ళొద్దాం." అని అనుకున్నాడు.

తారకనాథుడి విషయం తరువాత చూద్దాం! రాఘాలును మాత్రం ఇక్కడే పరిచయం చేయాలి.

రాఘాలును ఎవరేనా ప్రశ్నించినట్లయితే తనొక సన్యాసినని మాత్రం చెప్పుకునేవాడు. తండ్రి తరఫువాళ్ళూ, తల్లి తరఫువాళ్ళూ అంతా పరలోకానికి వెళ్ళారు. ఇక మిగిలినవాడల్లా తనొక్కడే! రాఘాలుకు ఒకానొకప్పుడు అంతా వుండేవాళ్ళే! ఎవరెవరు ఏయే విధంగా వుండేవాళ్ళో అదిమాత్రం అతనికి తెలియదు. వాళ్ళ విషయం తనకు తెలిసున్నా తెలియకపోయినా అతనుమాత్రం ఏమీ చెప్పేవాడు కాదు. ప్రస్తుతం ఆయన 'పటల్ డాంగ్'లో ఉండడం నిశ్చయించుకున్నాడు. ఆ ఇంటి యజమాని అయినట్టికి రెండంతస్తులున్నాయి! పైకు ఒక్కొక్క వుంటాయి అనేవాడు. ఇంట్లోకి వెలుతురు బాగా వస్తుంది. పాలు అక్కడ్నుంచి తెప్పించి చెప్పాలు [illegible] పనిలేదు. ఇల్లేదో విధంగా వున్నా రాఘాలుకున్న సామానుకు మాత్రం కొదవలేదు. మంచిమంచమూ, [illegible] పక్క — [illegible] తలగడలూ, కిర్చీలూ, అంతేనా రెండు అలమార్లూ వున్నాయి! ఆ అలమార్లలో ఒకటి పుస్తకాలకూ, రెండోది — గుడ్డలకూ ఏర్పాటు చేసుకున్నాడు. ఖరీదుగల ఎలెక్ట్రిక్ పంకా కూడా వుంది. గోడకు వ్రేలాడుతున్న గడియారం కూడా తక్కువదికాదు. ఇటువంటివే ఇంకా ఎన్నో వస్తువులున్నాయి!

ఒక ముసలిది పని చేస్తూంటుంది. ఆమే రాఘాలుకు వంటవండి, గిన్నెలు తోమి ఇల్లు వూడ్చి — బట్టలు ఉతికి వెళ్తుంది. పైయున్నట్లయితే బజారు వెచ్చాలుకూడా కొనుక్కొని తెచ్చేది. పండుగలకూ, ఉత్సవాలకూ, రాఘాలు ఆమెకు పావలో, అర్ధో ఇచ్చేవాడు. ఒక్కొక్కప్పుడు ఈ ఇనాము దాని జీతంకంటే ఎక్కువయేది. మధ్యమధ్య రాఘాలు దాన్ని

"అమ్మమ్మా" అనిపించేవాడు. ఆముసలిది కూడా రాఘవులును ఎంతో ఇష్టంగా ప్రేమించేది.

పొద్దుటిపూట మాత్రం రాఘవులు పిల్లలకు చదువు చెప్పేవాడు. మిగిలిన కాలమంతా సభలకూ, సమావేశాలకూ, వినియోగించేవాడు. రాజకీయ సభలకు కాదు; సాహిత్యసభల్లో మాత్రమే! ఆయన తనొక సాహిత్యోపాసకుణ్నని చెప్పుకునేవాడు. రాజ్యాంగ విషయాల్లో చిక్కుకుంటే, తన సాధనకు విఘ్నం కలుగుతుందనేవాడు.

పిల్లలకు చదువుచెప్పేమాట నిజమే కాని — కాలేజీపిల్లలకు కాదు. స్కూల్లోని చిన్నచిన్న తరగతులవాళ్ళకు మాత్రమే! మొదట్లో ఒకప్పుడు ఏదన్నా నౌకరీ ఉద్యోగమని ప్రయత్నించాడు కాని, అతనికి నౌకరీ ఎక్కడా దొరకలేదు. ఇక ఆ విషయంలో ప్రయత్నించడమే మానివేశాడు.

ఇంతకూ—ఒకపూట పిల్లలకు చదువుచెప్పి, ఏవిధంగా ఇంత సుఖంగా స్వేచ్ఛగా బతుకుతున్నాడో అది తెలుసుకోవడం రహస్యం! ఆయన సాహిత్యోపాసకుడే! కాని—వారపత్రికల్లో గాని, మాసపత్రికల్లో గాని, ఆయన పేరు ఎంత వెదకినా కనిపించదు. రాత్రులు ఎంతోసేపు మేలుకుని వ్రాస్తుండేవాడు. ఇప్పటికీ ఆ వ్రాసినదాన్ని ఏంచేసేవాడో ఎవరికీ తెలియదు. స్కూల్లోగాని, కాలేజీలోగాని ఆయన ఏం ప్యాసయ్యాడో అదికూడా ఎవరికీ తెలియదు. ఈ విషయాన్ని గురించి ఎవరన్నా ఎప్పుడన్నా అడిగితే నార్మల్ ట్రెయినింగ్ మొదలుకొని డాక్టరీ వరకూ తెలుసనే భావం వ్యక్తపరుస్తుంటాడు. అలమారులో అన్నిరకాల పుస్తకాలూ వుండేవి! కావ్యమూ, సాహిత్యమూ, సైన్సూ—భూగోళమూ మొదలైనవాటిలో చాలా పెద్ద పెద్ద గ్రంథాలు పుస్తకాలున్నయ్! ఆయన మాటలూ సంగతులూ విన్నట్లయితే 'మహా మహోపాధ్యాయుడు' అయేవాడేనని అనుమానం కలగవచ్చు! 'హోమియోపతీ' మొదలు—'వైర్ లెస్' వరకూ అన్ని విషయాల్లోనూ ఆయనకు మాట్లాడే అధికారముంది. ఆయన నోటివెంట 'విద్యుత్ ప్రసారం' సంగతి విన్నట్లయితే ఆయనగారు 'మార్కోనీ' కంటే తక్కువవాడు కాదని

అనుకుంటాం. గొప్ప గొప్ప రచయితల పేర్లు ఆయనకు కంఠస్థంవచ్చు! ఎవరెన్ని పుస్తకాలు వ్రాశారో. ఎవరు ఏ యే విధంగా తమ తమ అభిప్రాయాల్ని పుస్తకాల్లో చక్కగా పొందుపరిచారో 'తులాసాగా' నట్లు లేకుండానే—బాగా చెబుతాడు. 'హోమర్'కూ— ఇతర కవులకూ ఎంత వ్యత్యాసముందో, 'స్పెంగ్లర్'తో ఆర్నాల్డకు ఎంత సాదృశ్యముందో, భారతీయ శాస్త్రకారులనుంచు అరిస్టా ఎంతనీచమో— ఇటువంటి తత్వ విషయాలముందు ఎంతో గొప్ప పండితుడిలా కనిపించేవాడు. బోర్ యుద్ధంలో ఏ యే సేనాధిపతులున్నారో—[illegible]. జపాన్ యుద్ధంలో రష్యా ఎందుకు ఓడిపోయిందో, అమెరికావాళ్ళు అంత ధనాన్ని ఏవిధంగా సంపాయించారో ఈ విషయాలుకూడా అతని నోళ్ళ చివరనే వుండేవి! భారతీయ ముద్రణవిషయంలో ఏంచేయాలో [illegible] తీసిపోయి నందువల్ల భారతదేశానికి ఎంతనష్టం కలిగిందో—'గోల్డుస్టాండ్' రిజర్వులో ఎంత బంగారముండాలో, కరెన్సీలో ఎన్ని రూపాయలుండాలో, ఈ విషయాల్లో అతని అభిప్రాయం నిశ్చయంగా వుండేది! ఆయన మాటలకు కొందరు నవ్వేవాళ్ళు. కొంతమంది గుణగుణమంటూ గొణిగేవాళ్ళు! ఏమైనప్పటికీ రాఖాల్ నిజమైన పరోపకారి, ఎటువంటి వాళ్ళైనా సరే ఒప్పుకుతీరవలసిందే' తన సామర్థ్యమంతా వినియోగించి ఇతరులకు సహాయం చేయడాని వెనుకాడేవాడు కాదు.

ఎప్పుడు పడితే అప్పుడు—ఏసమయంలో పడితే ఆ సమయంలో అతను వెళ్ళేందుకు అడ్డంకిలేని ఇళ్ళుకూడా లేకపోలేదు. అయనకంటే పెద్ద వయసులోని ఆడవాళ్ళు మధ్యమధ్య "రాఖాల్ ఇదే నీలోని పెద్దబుద్ధి! సరే, ఈసారన్నా పెళ్ళిచేసుకుని ఇల్లూ వాకిలీ నిలబెట్టుకొని కాపురం చేయి! ఎంతకాలమని ఇటువంటి జీవితం గడుపుతావు? వయసంతా పెళ్ళాం—పిల్లలులేకుండా, అనవసరంగా పోగొట్టుకుంటావా?" అని అడిగేవాళ్ళు.

ఆమాట వినడంతోనే చెవులుమూసుకుని "మీరెంకేమన్నా చెప్పండి. కానీ,—ఇటువంటి సంగతిమాత్రం చెప్పకండి" అని అనేవాడు.

అయినప్పటికీ—అభిప్రాయాలకూ ఉపదేశాలకూ కొదవలేదు. రాఖాల్ సుఖాన్ని, శుభాన్ని కోరేవాళ్ళు విచారంతో 'అతను మనమాట

కుంటాడా? అతను సాహిత్యంతోనూ—స్వదేశాభిమానంతోనూ పిచ్చి వాడవుతున్నాడు!' అనేవాళ్ళు. రాఖాలు వాళ్ళమాటలు వినడం నిజమే కానీ—అతనిశుభాన్ని కోరేవాళ్ళు మాత్రం ఆ పిచ్చితనాన్ని వొదిలి పెడతాడో లేదోనని పరీక్షమాత్రం చేయలేదు. వాళ్ళెప్పటికీ "తమ్ముడూ రాఖాల్! మేము నీకోసం ఒక పిల్లను మాట్లాడివుంచాం. నువ్వు తప్పకుండా వొప్పుకోవాలి" అని మాత్రం చెప్పటం మానలేదు.

ఈ విధంగా రోజులు గడుస్తున్నాయి. వయసుకూడా పెరుగుతూవుంది.

ఈ మాటల్లో నాకేం ఏం చెప్పను. ఆశ్చర్యం! భూగోళ శాస్త్రంలో గ్రంథాలలో ఏమున్నా— ప్రపంచంలో మాత్రం 'ఇదీ' అని చెప్పడానికి అవకాశం లేదు. ప్రత్యేకించి జీవితమంతా అయోమయంగానే కనిపించింది. ఈ సంగతి ఎవరికి తెలుసున్నా తెలియక పోయినా— ఆడవాళ్ళ విషయం మాత్రం కనిపిస్తూనే వుంది. రాఖాల్‌కిది బాగా తెలుసు! ఆ కాలంలో ఎప్పుడైనా వాళ్ళు పెళ్ళిచేసుకోమని ప్రయత్నించేటప్పటికి, రాఖాల్ వాళ్ళ సామర్థ్యం మాత్రం ప్రశ్నించేవాడు. వాళ్ళపనులు చేసినప్పటికీ, అతనికేమీ చేసేవాడు. ఈ కాలంలో ఆయన గొప్పవాడు కాలేదు. ఒకవిధమైన స్వభావంకి ఇంద్రియ నిగ్రహం. మితా హారమే అతన్ని రక్షిస్తావుంది.

రాఖాల్ టీ త్రాగి గ్లాసు పక్కనపెట్టి బనీను మడిచి, తొడుక్కుంటున్న సమయంలో రాఘవులు లోపలకు వచ్చాడు.

ఆ బనీన్ని చూసి రాఘవులు..."ఛీ! ఏలహో కావాలని ఇన్ని కాలాలు అంటావు?—ఏం?" అని అడిగాడు.

"ఎక్కడికైనా వెళ్తున్నావా—ఏం?"

"లేదు. చీకటి పడేసరికి నేను ఇంట్లోనే కూర్చుంటాను."

"అయితే—నీకు ఎక్కడ పనేంది?—కొంచెం చెప్పు!"

"కాదు...కాను తమ్ముడూ!—నీకు నిజంగా నా సలహా కావాల్సుంటే చెప్పు......" అని బనీనుపై చొక్కా తొడుక్కున్నాడు.

క్షణంసేపు తారకుడు ఆకాశంవేపు చూసి "అటువంటప్పుడు సలహా ఇకెక్కడుంటుంది? రేపు ఉదయానికల్లా నేను నాలామూరం వెళ్తానేమో! ఒకవేళ ఇంకెప్పుడూ... కాదు. ధైర్యంగా అలా చేయకుండా వుండాలి. నిజంగా మనం తిరిగి ఎంతో కాలంవరకూ కలుసుకోలేమేమో—?" అన్నాడు.

రాఖాల్ కుర్చీలో నిలబడి ఆశ్చర్యంగా "అంటే—దానర్థం?" అని అడిగాడు.

"అంటే—నాకో కొత్త ఉద్యోగం. కృష్ణా జిల్లాలోని ఒకపల్లెలో హెడ్మాస్టరుగా పని దొరికింది."

"ప్రైమరీయా?"

"కాదు... హైస్కూల్."

"హైస్కూల్!—మెట్రిక్యులేషనా? ఎంత జీతమేం?"

"తొంభై అని వ్రాశారు. ఇంకా నేర్చుకోవడానికి మంచిపల్లెకటి కూడా..."

ఆమాటవిని రాఖాల్ "హా...హా...హా..." అని నవ్వి "తెలుసమండీ దొరవారూ—మోసం! ఇంతటా వొప్పుకుంటారు. ధైర్యంగా చేస్తున్నావే? అంతా తెలుసుకుంటే వందరూపాయలు గిట్టదయ్యా!—వాళ్ళకు ప్రపంచంలో ఇంకొక మనిషి కనిపించలేదనా?"

"అవును. అంతేగావొచ్చు! పల్లెగాని పల్లెటూరికి నిజంగా ఎవరు వెళ్తారు?—"

"వెళ్ళలేరూ!... వందరూపాయలిస్తే మనిషి నేవాళ్ళ యమలోకాని కూడా ప్రయాణంకడతారు. అవునా—ఇది కృష్ణాజిల్లాకదూ!—అరే, మూడూ పదినిమిషాలయిందే! ఇక ఆలస్యంచేస్తే పనికాదు. వొద్దు వొద్దు. ఈ పిచ్చిపనులు అవతలపెట్టు. రేపుపొద్దున్న మనం మాట్లాడుకుందాం! వాళ్ళేంవ్రాశారో, ఏం వ్రాయలేదో అంతాచూస్తాను. నెలకు వందరూపాయలు కాదనుకుంటున్నావా? అదీ గ్రహించలేదూ? ఇదే

కదూ నిజవాటు? నాకిప్పుడే తెలిసోయి! ఇవంతా అబద్ధం! సరే తమ్ముడూ నేను వెళ్తున్నాను." అని రాఘాల్ లేచాడు.

తారక్ ప్రాంధి పడుతూ "ఇంకా నిముషాలుండన్నాయి! వాళ్ళు ప్రాణం పోయినా—అబద్ధమైనా నేను దగ్గరకి వెళ్ళాలి..."అన్నాడు.

"ఎందుకని?—నామాట నమ్మవేమ్మవా?"

తారక్ ఈ ప్రశ్నకు జవాబు చెప్పకుండానే "ప్రపంచంలో, సాయంకాలం పన్నెండువరకూ. నీతో మాట్లాడుతూవుంటే నాప్రాణం చిటపటలాడిపోతోంది నాకు అలవాటైంది" అన్నాడు.

"ఒకవేళ వాళ్ళకి అంతకన్నా రాకేమో!" అడ్డంగా ప్రశ్నిస్తున్నారు.

"ఒకవేళ నేను బ్రతికేవున్న కక్షంలో మనిషి పెద్ద పెద్ద పండ్లు తేలిపోతే బుద్ధిపోయేను!...అంతేకాదు—" అని అంటూనే తారకనాథుడు గబ్బున తీసుకున్న ఉంగరాన్ని తీసి మేజామీదవుంచి "రాఘవులన్నాయి!......ఒక ఇన్నైదు రూపాయలు అప్పుగా యివ్వు" అని అడిగాడు.

అతనిమాట పూర్తికాకముందే రాఘాల్ "అయినా ఈ వుంగరాన్ని తాకట్టు పెడతావా? అంతేనా?" అని వుంగరాన్ని చేత్తో తీసి టేబుల్ పక్కనే డ్రాయిలోవున్న తరువాత తారకనాథుడు చేయిపట్టుకుని "ఓరి! నాయనా—సొమ్ము కావాలా. నిన్నమ్మితే ఎంతో ఇబ్బంది రూపాయలు ఉన్నాయి. నా ప్రేమపాత్రుడవైన నా ... చెయ్యను! నేను వెళ్ళిపోయేముందు కిన్ని నాటకంలోనే నేను సినిమా పెడతాను." అని నవ్వాడు.

ముఖంలోవున్న ప్రశాంతం రాఘాల్ మనసులోనుంచి మాయమైంది. డ్రస్సింగ్ టేబుల్ కున్న అద్దంలో ఇద్దరి ప్రతిబింబాలూ పక్క పక్కగా కనిపిస్తున్నాయి! రాఘాల్ మధ్యతరగతివాడు. సుంద్రదని బంగారు! ఆ ముఖం ముఖంలోనే గొప్పమనసులవాడని వ్యక్తిగా తెలిసే సాత్త్వికత వ్యక్తమవుతూవుంది. కాని, తారకనాథుని విషయం మంతగా చెప్పుకోతగింది కాదు. మనిషి పన్నగా, పొడుగ్గా వున్నాడు. శరీరం కొద్దిగా నలుపు. అవసరం వచ్చినప్పుడు మాత్రం మంచి బలంగలవాడని ముఖంచూసి ఎవరూ

గుర్తించకపోయినా, కళ్ళల్లోమాత్రం ఒకవిశేషం వుంది. కళ్ళు పెద్దవి కావు. అందమైనవికూడా కావు. కాని. చూపుల్నిబట్టి ఆమనిషిని నమ్మవచ్చని తెలుస్తుంది. సుఖదుఃఖాల బరువును సహించగల శక్తి ఆ చూపులో వుంది. ఇరవైఏడు ఇరవైఎనిమిది సంవత్సరాల వయసుండవచ్చు! రాఖాల్ కంటే రెండు మూడేళ్ళు చిన్న. ఐనప్పటికీ చూసేందుకు ఇతనే పెద్దవాడిలా కనిపిస్తాడు.

"నువ్వా ఉద్యోగంలోకి వెళ్లడం మంచిది కాదు." అని రాఖాల్ అన్నాడు.

"ఎందుకని — ?"

"ఎందుకేమిటి? ఒక హైస్కూల్‌ను నడపడం సాధారణమైన పని కాదు. మెట్రిక్యులేషన్ కుర్రవాళ్ళకు చదువు చెప్పి వాళ్ళను ఉత్తీర్ణులయ్యేట్లు చేయాలి...మరి అటువంటి క్వాలిఫికేషన్ నీదగ్గర..."

"వాళ్ళకు కావాల్సింది క్వాలిఫికేషన్ కాదు. యూనివర్సిటీ తాలూకు సర్టిఫికెట్ మాత్రం కావాలి! — అవన్నీ నేను కమిటీ ముందు పెట్టాను. నా అర్జీని ఆమోదించారు. చదువు చెప్పడమే నా పని. ప్యాసయ్యేట్లు చూడటం వాళ్ళపని.''

రాఖాల్ తలవూపుతూ "ఇటువంటి మాటలు చెప్పినంతమాత్రం లాభం లేదు. పని జరగదు" అని ఆ మరుక్షణంలో గంభీరంగా "అయినా నాతో నువ్వింతవరకూ నిజంచెప్పకుండా 'నాకు చదువు సరిగ్గా రాదు' అని అంటూనే వచ్చావు" అని అన్నాడు.

"ఆమాట ఇప్పుడు కూడా అంటూనే వున్నాను. నాకు చదువొచ్చని చెప్పడంలేదు. డిగ్రీలుమాత్రం పుచ్చుకున్నాను కానీ,—చదువు సంధ్యలనేవి నిజంగా నాదగ్గరలేవు. నిజానికి నాకు తీరుబడి ఎక్కడుంది? కాలేజీ చదువు పూర్తికావటంతోనే, నౌకరీచేయాలని బైలుదేరాను. రెండు మూడేళ్ళు ఆవిధంగా వూరికినే గడిచిపోయినయ్! ఆతరువాత మీదయవల్ల ఈ కలకత్తా మహాపట్టణంలో మా రెండు ప్రాణాలకీ తిండి లోటులేకుండానే ఏదోవిధంగా జరుగుతూవుంది." అని తారక్ నవ్వుతూ చెప్పాడు.

"వాడు సాగర్! మళ్ళీ ఇప్పుడెప్పుడొస్తాడు—" మాట పూర్తికాకముందే అంతంలో వాళ్ళిద్దరిమధ్యనుంచీ ఇంకో ఛాయ ప్రసరించింది. అది ఒక ఆడమనిషిది! ఇద్దరూ ఒక్కసారి తిరిగిచూశారు. అపరిచితురాలైన ఒక స్త్రీ గుమ్మన్నకు వచ్చి నిలుచుంది. వాకిటిలోనుంచి వచ్చిన ఒక అక్క గుముందుకు సాగివుంటుంది. ఏమి.— అసంగతిని వెంటనే కనిపెట్టలేం! శరీరమంతా తెల్లగా లేచివుంది. కొంచెం కృశించివున్నా—ఆమె ముఖంలో గౌరవ మర్యాదలు తాండవిస్తున్నయ్! బొట్టు పెట్టుకుంది. ఆమె మంచి చీర కట్టుకొనివుంది. నగలు లేవు, మెడలో సాధారణమైన నగలున్నయ్! స్నేహితులిద్దరూ కొంచెం సేపు నిశ్శబ్దంగా చూశారు. రాఘవ్ ఆతృతగా కుర్చీలోనుంచి లేచి "ఏమిటి కొత్తమ్మ?—" అని ఆమె కాళ్ళను గట్టిగా కౌగిలించుకున్నాడు. అతని కంట్లోనీటి చుక్కలు ఆమె పాదాలు తడిపి నెట్టలేను.

ఆమె రాఘవ్ ను చేయిపట్టుకుని లేపి, అతని గడ్డాన్ని ముద్దుకొని "నా కన్నా రాజా......!" అన్నది.

ఆమె కుర్చీలో కూర్చున్నాక రాఘవులు ఆమె కాళ్ళముందు నేలమీద కూర్చున్నాడు. తానుకూడా స్నేహితుణ్ణి అనుసరించాడు.

"తొందరగా నేను గుర్తుపట్టలేక పోయానమ్మా" అని రాఘవులన్నాడు.
"అవును. గుర్తుపట్టలేనిమాట నిజమే!" అని కొంచెం సేపాగి "రాజా!... ఇతను నీ స్నేహితుడనుకుంటాను! ఇతని పేరేమిటి?" అని అడిగింది.

"నారాయణాచార్యులు! ఇతను నా స్నేహితుడని మీరెలా గుర్తుపట్టారు?—"

ఆమె ఈ ప్రశ్నను తప్పించి "మీ ఇద్దరికీ మంచిస్నేహమని విన్నాను" అన్నది.

"అవును...అది ఇక ఎక్కువరోజులు వుండదు. ఇవాళే ఈయన వరంగల్ జిల్లాకు వెళ్తాడట! అక్కడ ఏదో స్కూల్లో హెడ్‌మాస్టరు పని కుదిరిందట! నేనేమో 'నువ్వు ఎం. ఏ. ప్యాసైనప్పటికీ మాష్టరుగా వుండాల్సిన అవసరమేమొచ్చింది?—నీకేదో ఒక పని తేలికగా దొరుకు

తుంది' అని చెబుతున్నా ఈయనకు నమ్మకం కలగడంలేదు. నేను చెప్పిన సంగతి మంచిదా—చెడ్డదా?—నువ్వే చెప్పమ్మా?"

ఆమె ఒక్క క్షణం నవ్వి "నువ్వు చెప్పినప్పుడు ఇతను నమ్మకపోతే— దీన్ని చెడదని చెప్పలేను రాజా! అయితే తారక్ బాబూ! యింతకూ నువ్వు వెళ్లాలనుకుంటున్నావా?" అని ఆమె అడిగింది.

"ఇది అంతకంటే మంచిసంగతికాదు. 'రాఖల్ రాజా' అనే పూర్తిపేరు వొదిలి 'రాజా' అని చిన్నదిగా చేశారు. ఇక నా అదృష్టమేమో అన్నట్లుగా నా పేరుకు 'బాబూ' అనేదాన్ని తగిలించారు. దినా—దీన్ని నేను వొప్పుకోనమ్మా! నా పేరునుకూడా మీరు చిన్నదిగా చేయాలి" అని తారక్ అన్నాడు.

"అలాగే చేద్దాంలే తారక్!"

తారక్ ప్రశాంతపడి, ఏదో అనాలనుకుంటుండగా, ఆమె ముఖంలో విచారరేఖలు స్పష్టమైనయ్. "రాజా! ఆ ఇంటికి నువ్విప్పుడు వెళ్తూండడంలేదా?—" అని అడిగింది.

"వెళ్తూనేవున్నానమ్మా!—మరి, ప్రపంచంలోని బరువు భారాలన్నీ నామీద వుంటాయని మీకు తెలుసుగా! అందువల్ల పనిహేమనోడాల మంచి..."

"రేణుకు వివాహంచేస్తున్న సంగతి నీకు తెలుసా?"

"లేదే! తమతో ఎవరన్నా చెప్పారా?"

"అవును. పెళ్ళిచేస్తున్నారు. యివాళే పదిగంటలకు పలుగుపెట్టి పెళ్ళికూతుర్ని చేశారు. కానీ,—నువ్వీపెళ్ళిని ఆపుచేయాలి."

"ఎందుకని—?"

"ఈ పెళ్ళిచేయకూడదు గనుక! ఆ పిల్లవాడి తాత పిచ్చెక్కి చనిపోయాడు. ఒక మేనత్తకు పిచ్చిపట్టివుంది...తండ్రికి పిచ్చిలేదుగాని, చికిత్స చేయించి, ముందే కాళ్ళకూ చేతులకూ సంకెళ్ళు తగిలించుంచారు."

బాగానేవుందే!—విచిత్రమైన ఆపదే! అయితే యజమాని ఇవన్నీ ఆలోచించలేదా?"

"ఆయనసంగతి నీకు బాగా తెలుసుగా! పిల్లవాడు చూడడానికి అందంగానే వున్నాడు. చదువుకుంటున్నాడు. పైగా వాళ్ళదగ్గర కావలసినంత డబ్బువుంది...ఆయనగారు పెద్దమనుషులు చెప్పిన ఈసంగతులే నమ్మారు. దాచిపెట్టి వుంచినసంగతి ఆయనకేం తెలుసు! ఒకవేళ ఈసంగతి ఆయనకు తెలిసేమాత్రమేం? అన్నీ గ్రహించాక కూడా ఇందులో భయపడేందుకు కొంతవుందని ఆయన అనుకోరు..."

"అయినప్పుడు......" అని రాఖాలు విచారంతో నీళ్లు నమిలాడు.

తారకనాథుడు అంతా వింటూ కూర్చున్నవాడల్లా ఉత్తేజితుడై "అయినప్పుడు...అయినప్పుడేమిటి? —ఈపెళ్ళి అవుతోందని ఇప్పటికే నీళ్ళు నములుతూ కూర్చుంటావా? —ఇది చాలా విచారించాల్సిన విషయమే!" అని రాఖాల్‌ని దబాయించాడు.

"నువ్వనేది నిజమే! —కానీ, నేను చెప్పినంత మాత్రంలోనే పెళ్లెలా ఆగుతుంది? ఒక్క యజమానిగారి మాటే కాదు. ఇంట్లోనివాళ్ళు మాత్రం ఎలా ఒప్పుకుంటారు? —"

"ఏం—ఎందుకని ఒప్పుకోరు? పిల్లవాడితాలూకు వాళ్ళకు మల్లే పిల్లతాలూకువాళ్లు కూడా పిచ్చివాళ్ళా ఏమిటి?"

"అదికాకోయి! పిల్లకు నలుగుపెట్టి పెళ్లికూతుర్ని చేశాకన్న సంగతైనా ఆలోచించు"

"పెళ్ళికూతుర్ని చేసినంతమాత్రంలో ఏముంది? పిల్ల బ్రతికుండగానే చూస్తూచూస్తూ నిప్పుల్లో పడేసినట్టూ ఏమిటి?" అని అంటూనే తారకనాథుడు దగ్గిర నిలుచున్న కొత్తమ్మవేపు చూశాడు. ఆమె తనను ఎంతో కుతూహలంతో చూస్తుండడం గమనించి సిగ్గుపడి, తన గొంతును కొంచెం తగ్గించుకొని "వాళ్ళనేం నాకు తెలియదు. కానీవిధంగా మాట్లాడకూడదు. కానీ — రాఖాల్ నీ బలమూ, శక్తీ అంతా వుపయోగించి, ఏదోవిధంగా ఈపెళ్ళిని ఆపుచేసి తీరమని నామనసు చెబుతూవుంది."

"వాళ్లా? వాళ్ళేమంటున్నారు? పిల్ల సవతితల్లేగా! —అసలు ఆమెగారు ఈవిషయంలో జోక్యం కలుగజేసుకునే అధికారముంది?" అని అన్నది.

రాఖాల్ మాట్లాడలేదు. ఆమె క్షణకాలం మౌనంగావుండి, మెల్లి మెల్లిగా ముందొకసారి 'బాగ్ బజారు'లో వుంటున్న పిల్లవాడి మేనమామ గారి దగ్గరకు వెళ్ళు. ఈపెళ్ళికి అన్ని విధాలా బాధ్యతగల వ్యక్తి ఆయనే నని విన్నాను. నువ్వక్కడికి వెళ్ళి పిల్ల తల్లి కథంతా చెప్పి, "ఈపెళ్ళి ఆపమని చెప్పు. ఈ సంగతి చెప్పడంతోనే నా పెళ్ళి ఆగిపోతుందని నాకు నమ్మకం! అందుకు వొప్పుకోకుంటే, నేనింకేదన్నా వుపాయం ఆలోచిస్తాను. రాత్రి పన్నెండు గంటలకు వస్తాను నాయనా!— ఇప్పుడిక వెళ్తాను." అని లేచినిలుచుంది.

రాఖాల్ వ్యాకులపడుతూ "ఆ తరువాతన్నా నీ పెళ్ళికి చాలా అనర్థాలు వస్తాయమ్మా!— ఈ సంగతులన్నీ బైల్పడిన తరువాత..."అని ఆగాడు.

"పెళ్ళి జరగకపోయినా మంచిదేనాయనా!"

రాఖాల్ మాట్లాడలేదు. వంగి కాళ్ళంటుకుని నమస్కరించాడు. తారక్ వాడుకూడా అతన్ననుసరించాడు. ఆమె తలుపుగడ్డకు వెళ్ళి వెనక్కుతిరిగి "తారక్! నీతో నేను చెప్పకూడదు. ఐనా—నువ్వు రాఖాల్ స్నేహితుడివి! అంత కష్టంగా లేకపోతే, ఇంకా రెండురోజుల పాటు ఎక్కడికీ వెళ్ళకు. ఇదే నాప్రార్థన."

తారక్ ఆమాటకు ఆశ్చర్యపడ్డాడు. వెంటనే జవాబు చెప్పలేక పోయాడు. ఆమెకూడా జవాబువినేందుకు ఆగలేదు. కుతూహలపడ లేదు. బయటకువెళ్ళింది.

రాఖాల్ కిటికీలోనుంచి తొంగిచూశాడు. ఆమె నడిచివెళ్తూవుంది. ఆ సందుమలుపులో సేవకుడు కామాఖ్య నిలుచుని ఆమెకోసం ఎదురు చూస్తున్నాడు. వాడుకూడా ఆమెవెనకాలే వెళ్లాడు—

2

రాఖాల్ దుస్తులువిడిచివేశాడు.

చూస్తూ "షికారువెళ్ళవా?" అని తారక్ అడిగాడు.

"వెళ్ళను. అయితే నువ్వివాళ వర్ధమాన్ వెళ్తావా?"

"నేనింకా ఏసంగతీ నిర్ణయించుకోలేదు. ఈ విషయంలో నువ్వేం చేస్తావో చూడాలని వుంది... నీకంతగా యిష్టంలేకపోతే, బలవంతంగానైనా నీతో చేయిస్తాను."

"టీ పాత్ర ఎక్కించమంటావా?"

"ఊఁ—"

"కొంచెం ఫలహారం కొనుక్కువొస్తాను."

"సరే."

"అయితే పాత్రను ఎక్కించు. నేను బజారువెళ్ళి ఫలహారం తెస్తాను" అని చెప్పులుతొడుక్కుని వెళ్ళాడు. ఆ వీధిమలుపులోనే ఒక మిఠాయి దుకాణంవుంది. [illegible]కపోయినా, అప్పు దొరుకుతుంది.

ఫలహారం చేశారు. చీకటిపడింది! లైటువెలిగించి స్నేహితులిద్దరూ టీగ్లాసులు తీసుకొని కూర్చున్నారు.

ఉన్నట్టుండి "—ఆ తరువాత—?" అని తారక్ అడిగాడు.

"నా వయసప్పుడు సుమారు పది పదకొండు సంవత్సరాలుంటాయ్! మా నాన్నగారు కలరావల్ల పోయారు, అంతావచ్చి "జమీందారుగారి రెండో అమ్మాయి 'సవిత' దసరాకు అత్తగారింటినుంచి పుట్టింటికి వచ్చింది. ఏవిధంగానైనా వెళ్ళి తప్పకుండా ఆమె నొకసారి చూడు" అన్నారు. జమీందారుగారి ముసలిగుమాస్తాకూడా దయతలచి నాతో "పద" అని—నన్ను వెంటబెట్టుకొని తిన్నగా అంతఃపురంలోకి తీసుకొనివెళ్ళారు. ఆమె వరండాలో కూర్చుని నవ్వులు చెరుగుతూవుంది. ముసలిగుమాస్తా "అమ్మా! ఈ పిల్లవాడు బ్రాహ్మణులఅబ్బాయి! మీ పేరువిని భిక్షం అడుక్కునేందుకు వచ్చాడు. అనాథగా తల్లీ దండ్రీ పోయారు. ఈ పిల్లవాడి బరువు భారాలు మోయడానికి 'నా' అనేవాళ్ళెవరూ లేరమ్మా!" అని చెబుతుంటే ఆమె కళ్ళంట నీళ్ళుకారినయ్. "నీకెవరూ లేరా—?" అని అడిగింది.

"ఒక అత్తగారువుందట కానీ,—ఆమెను నేనెప్పుడూ చూడలేదు." అని చెప్పాను.

"అయితే కర్మచేయడానికి ఎంతకావాలి నాయనా!" అని అడిగింది.

"నేను విన్నసంగతి, పురోహితులు చెప్పిందీ 'యాభైరూపాయలు అవుతాయట'" అని అన్నాను. ఆమె చేతిలోని చేటను ఒకపక్క పెట్టి లేచివెళ్లింది. కొంచెంసేపట్లో తిరిగివచ్చి నా దుప్పటికొంగున పదిరూపాయల కాగితాలు అయిదింటిని ముడికట్టి 'నీపేరేమిటి నాయనా!' అని అడిగింది.

"రాజు!—పూర్తిపేరు రాఖాల్‌రాజు" అని నేనుచెప్పాను.

"నాయనా! నావెంట మా అత్తవారిఊరికి వస్తావా? అక్కడ మంచి బడీ, కాలేజీవుంది. నీకేమీకష్టం వుండదు. వస్తావా?"

నేను జవాబుచెప్పేఅవసరమే లేకపోయింది. గుమాస్తా ఆమాటవినడంతోనే "వస్తాడమ్మా! తప్పకుండా వస్తాడు. యిటువంటి అదృష్టం వీడికి ఇంకెక్కడ దొరుకుతుంది?—దిక్కూ దివాణమూ లేని ఇటువంటి నిర్భాగ్యుడు ఈవూళ్లో ఎవరూలేరమ్మా! ఆ దుర్గాదేవి చల్లనిచూపులతో నిన్ను కాపాడాలి. నిన్ను పాలలో స్నానంచేయించాలి." అని అంటుంటే అతని కళ్లంట నీళ్లుకారినయ్.

తారకుని కళ్ళుకూడా నీళ్లతో నిండినయ్! రాఖాల్ మళ్ళీ మొదలు పెట్టాడు. "మానాయన దినకర్మలూ—దేవీ నవరాత్రులూ పూర్తయినయ్! త్రయోదశినాడు నేను బయలుదేరాను. ఇక ఎప్పటికీ ఈగ్రామాన్ని వొదిలిపెట్టి—ఆమె అత్తగారింట్లో ఆశ్రయం పొందాను. ఆ ఇంటి యజమానికి ఈమె రెండోభార్య! అందువల్ల అందరూ ఆమెను 'కొత్తమ్మ' అని పిలిచేవాళ్లు! నేనుకూడా 'కొత్తమ్మ' అని పిలిచేవాణ్ని! అత్తమామలు లేరు. ఐనా—కుటుంబంలో ఎంతమందో వున్నారు. అంతా వూరికేనే పడి తినేవాళ్ళు. ధనికులే! ఇంటికి ఆమె కోడలేకాదు. యజమానురాలు కూడాను. భర్తగారివయసు బాగా ముదిరిపోయింది. వెంట్రుకలు తెల్లబడినయ్! కానీ,—స్వభావం మాత్రం పిల్లవాడి మాదిరిగా వుండేది. అటువంటి సామ్యబుద్ధికలవాణ్ని నాజీవితంలో చూడలేను. నన్ను చూడటంతోనే స్వంత కొడుకులా వొడిలోకి తీసుకున్నాడు. వూళ్ళో పొలమూ—పుట్రా, పెద్ద ఆస్తివుంది. అంతేగాక కలకత్తాలో ఆయనకు కొంత వ్యాపారంకూడా వుంది. కానీ—ఆయన ఎక్కువ కాలాన్ని

ఇంట్లోనే గడిపేవారు. అందులోనూ, పూజామందిరంలోనే ఎక్కువసేపు భగవంతునికి సేవచేస్తూ పూజా, జపంచేస్తూ—వుంటుండేవారు.

"నేను స్కూల్లో చేరాను. పుస్తకాలూ, పెన్సిళ్ళూ—కలమూ, సిరా బుడ్డీ కొనిపెట్టాయి. చొక్కాలు, కోట్లూ, బూట్లూ—మేజోళ్ళూ కొన్నారు. ఇంట్లో నాకు ట్రయివేటు చెప్పడానికి ఒక మాస్టరునుకూడా పెట్టారు. అంటే,—నేనా ఇంటి పిల్లవాణ్ణయినట్టన్నమాట! దిక్కూ దివాణమూ లేని వాణ్ణని జాలిపడి, తీసుకొచ్చిన సంగతే వాళ్ళు మరిచిపోయారు. తారక తమ్ముడూ! జీవితంలో అటువంటి సౌజన్యశీలురు రారు. ఎప్పుడన్నా వొంటరిగా కూర్చున్నప్పుడు నేనిప్పటికీ కూడా ఆ సంగతే ఆలోచిస్తుంటాను." అని రాఘవ్ చాలాసేపు మెదలకుండా వూరుకున్నాడు.

"ఆ తరువాత ?—"

"ఆ తరువాత ఎన్నో సంవత్సరాలు గడిచిపోయాయి! నేను మెట్రిక్యులేషన్ ప్యాసయ్యాను! ఇంటర్లో చేరానో లేదో—అకస్మాత్తుగా ఒకనాడు నా భవిష్యత్తోపాటు బ్రహ్మాండమంతా తల్లక్రిందై ముక్కముక్కలుగా విరిగి చూరచూరైపోయినట్లనిపించింది....." ఒక నిముషంసేపాగి "ఐనా—ఇంతకాలంవరకూ నేను ఏ ఒక్కరికికూడా ఈ విషయంలోని ఒక ముక్క కూడా చెప్పలేదు. ఐనా—నేనెవరికి చెప్పను ? — ఈనాడు కూడా ఈ రహస్యాన్ని చెప్పడం మంచిదో కాదో, తెలియదు కానీ,—నా హృదయం నిండు ప్రవాహంలా పొంగుతూవుంది." అని అంటూ తారకుని ముఖంలోకి చూశాడు.

అతని కళ్ళల్లో ఎంతో ఉత్సాహం వెల్లువలా ఉబుకుతూవుంది. కాని,—ఏమీ అడగలేదు.

"తారక్! నా కన్నతల్లిని నేను కళ్ళారా చూడలేదు. నా మాతృదేవత నాకు గుర్తుకువచ్చినా—'అమ్మా' అని అనుకున్నా—నాకు 'శాంతమ్మ' గుర్తుకొస్తుంది. అటువంటి నా శాంతమ్మ....." అని అంటుండగానే గొంతు బొంగురుపోయి కళ్ళనిండా నీళ్ళూరి క్రిందికి చుక్కల రూపేణా జారినయ్!

కొంత నిముషాలయ్యాక కళ్ళు తుడుచుకుని "రెండు రోజులపాటు నిన్నాగమని చెప్పింది—ఒకవేళ నీతో ఆమె కేదన్నా పని వుందేమో!—పన్నెండు పదమూడు సంవత్సరాలనాటి సంగతి చెబుతున్నాను. ఆరోజుల్లో ఏం జరిగిందో చెపుతాను. ఆ తరువాత నీకిష్టం వుంటే వుండు. లేకపోతే వెళ్ళు." అని చెప్పాలన్నాను.

తారకను మెదలకుండా చూస్తున్నాను.

"ఆరోజుల్లో కలకత్తానుంచి ఎవరో ఒక బంధువు అప్పుడప్పుడు వచ్చేవాడు. అతను ఒకటి రెండు రోజులుండి వెళ్తుండేవాడు. అప్పుడప్పుడు వారంకూడా వుండేవాడు. వంటమనిషీ, హాస్యానికి పేమనిషీ—రైలు ప్రయాణంలో కాపలా కాచే మనిషి. ఇంకా అనేక రకాలైన పళ్ళూ, పూలూ—మిఠాయీ మొదలైనవెన్నో ఆయన వెంబడి వచ్చేవి! ఆయనతో ఈమె నవ్వులాలూ. పరిహాసాలూ చేస్తుండేది. బంధువ్వమే కాదు, ధనవంతుడవడంమూలాన్నకూడా ఆయనకు మంచి ఆదరసత్కారాలు జరుగుతుండేవి. కానీ—ఇంట్లోని ఆడవాళ్ళకు మెల్లిమెల్లిగా ఒక గాఢమైన అనుమానం కలిగింది. ఆఖరికి అనుమానం 'ప్రజబాబు' చెవుల్లోకికూడా పోయింది. కానీ—ఆయన నమ్మక అకారణ చెప్పినవాళ్ళను కోపగించాడు. ఈ మధ్యకాలంలో మేనత్తకూతురు అత్తవారింటికి వెళ్ళింది. అదీగాక బాబుగారు మంచి స్వభావం కలవాడనీ, పెద్దమనిషనీ, ఆమెగారి నోటివెంటే విన్నావుగా! ఈ సంగతి పదహారణాలు నిజం! కళంకమనేదీ, చెడనేదీ ఆయన మనసులోకి రాదు..... అటువంటప్పుడు ఇక అనుమానం ఎవరి మీద? కొత్తమ్మ మీదనేనా?—ఛీ!

"రోజులు గడుస్తున్నయ్! ఈ విషయాలన్నీ అణిగిపోయినయ్! కానీ—విద్వేషపు బీజాలు తలెత్తినయ్! ఇంటి మూలమూలల్లోనూ, కుటుంబంలోనూ—అందులో తను దగ్గరకుతీసి ఆదరించి ఆశ్రయమిచ్చిన వాళ్ళలోనే విద్వేషబీజాలు అంకురించినయ్. 'నాయనా! నా వెంబడి రారా!' అని నన్నొక్కణ్ణి కాదు తీసుకొచ్చింది, నాలాటివాళ్ళ నెంత మందినో తెచ్చి ఆదరించింది. ఆమె స్వభావమదే! ఇందుకే మేనత్త కూతురు వెళ్ళింది కానీ—మేనత్త మాత్రం అలాగే తన ప్రతీకారం తీర్చుకొందుకు అక్కట్లో వుండిపోయింది.

"ఈ మధ్యలో ఆమెమీద పన్నిన కుతంత్రం ఎంతగొప్పదిగా పరిణ
మించిందో, అది ఒక నాటి అర్ధరాత్రప్పుడు నాకు తెలిసింది. కలకలమైన
ధ్వనీ సంద్రఘోషమూ వినిలేచి, గది బైటకు వచ్చాను. ఎదురుగావున్న
గదితలుపు వేసుంది. వరండాలో నాలుగైదు లైట్లు వెలుగుతున్నాయి!
ఆ వరండాలోనే ఒకమూల తలవంచుకుని 'వ్రజబాబు' కూర్చుని వున్నాడు.
బైట గొళ్ళెం పెట్టబడిన గదితలుపు దగ్గర 'సతీశ బాబు' నిలుచుని వున్నాడు.
సతీశబాబు వ్రజబాబుకి తమ్ముడుగారు. ఆ తలుపును మాటిమాటికీ కొట్టి
గట్టిగా 'రమణీబాబూ! తలుపుతీయండి. మేము లోపలచూడాలి. మీరు
బయటకు రాండి," అని అరుస్తున్నాడు.

ఈ సతీశ బాబుగారు కలకత్తాలో ఇరవై, ఇరవై అయిదువేల రూపాయలు
కమీషన్ కొట్లో దొంగతనంచేసి, కొన్నిరోజులకిందే— యిక్కడికి వచ్చి
వుంటున్నారు. ఇళ్లలోని ఆడవాళ్లంతా వరండాలో అక్కడక్కడ
వున్నారు. నౌకర్లంతా చాటుగా అసలు సంగతి వినాలని ఎదురు
చూస్తున్నారు. నిద్రమత్తులో వున్నందువల్ల నేను మొదట్లో ఏమీ గ్రహించ
లేకపోయాను. కానీ— ఆ మరుక్షణాన్నే అంతా గ్రహించుకున్నాను.
ఇప్పుడేదో ఉపద్రవం జరుగుతుందని అనుకున్నప్పుడు వొళ్లంతా జలద
రించింది. కళ్లకు చీకట్లు కమ్మినయ్!—కళ్లుతిరిగి క్రింద పడిపోతానేమో
ననుకున్నాను. కానీ,—అలాజరగలేదు. అకస్మాత్తుగా తలుపు తెరుచుకొని
'రమణీబాబు' చేయిపట్టుకుని 'కొత్తమ్మ' బయటకువచ్చి "ఈయన కితా
స్నేహమూ కావొద్దు. ఈఇంట్లోనుంచి ఇద్దరం యిప్పుడే బైటికి వెళ్తున్నాం."
అన్నది.

"పిడుగు పడినట్టనిపించింది. ఈ ఇంట్లోనుంచి బైటకువచ్చినా కూ ఈ
ఇంటికి కొత్తమ్మేనా! కానీ—ఆమెను అవమానం చేసేవారు! అందరూ
కీడుపడారు. ఎక్కడివాళ్లక్కడే నిలుచున్నారు. ఆ ఇద్దరూ వెడుతూంటే
దాటేప్పటికి వ్రజబాబు హఠాత్తుగా హుం...హుం...అని ఏడ్చి "నీ కేమి
ఇక్కడేవుంది. రమామెకు ఏంచెప్పి ఓదార్చమంటావు!" అని అడిగాడు.

"కొత్తమ్మ ఒక్కమాటకూడా మాట్లాడలేదు. మెదలకుండా కి మెల్లి
మెల్లిగా బైటికి వెళ్ళింది. రేణుకప్పుడు మాటేవ్యుంటాయ్! ఇప్పుడా

అమ్మాయి వయసు పదహారు! పదమూడు సంవత్సరాలు గడిచిపోయిన తరువాత ఈనాడే తనకూతురుకు కలుగబోతున్న ఆపదను తప్పించేందుకు తనే స్వయముగా నడుంకట్టుకుని కనిపించింది."

తారకునికి ఇప్పటికి గొంతు పెగిలి ఒక నిట్టూర్పు వచ్చింది. "దీర్ఘమైన పదమూడు సంవత్సరాలలో తల్లి కూతుళ్ళే కాదు— వేరుపడింది. మీరు కూడా అంతే" అన్నాడు.

"అలాగే అనిపిస్తుంది తమ్ముడూ! కానీ,—ఇటువంటి అసంభవమైన దృశ్యాన్ని గానీ—విషయాన్ని గానీ, నువ్వెప్పుడన్నా విన్నావా—? చూశావా?"

"లేదు. వినలేదు. అయినా—పుస్తకాల్లో చదివాను. ఒక ఇంగ్లీషునవల జ్ఞాపకం వస్తూవుంది. అందులో కొంత ఇలాగేజరిగింది. ఆ నవలలాగే లేకపోతే—ఈ కథకు అంతుండ దనుకుంటాను."

"తారక్! ఈ కథంతా విన్నాక నీకు కొత్తమ్మమీద అసహ్యం కలుగుతుం దనుకుంటాను"

"అది స్వభావమేగా?—" .

ఆమాటకు రాఘవులు హృదయం గాయపడింది. ఒక్క గడియసేపుండి "ఆ తరువాత ఆవూర్లో వుండలేకపోయాం! ప్రజాబాబు కలకత్తాకువచ్చి మూడోపెళ్ళి చేసుకున్నాడు. అప్పట్నుంచీ ఇక్కడే వుంటున్నాడు." అన్నాడు.

"మరి నువ్వో—?"

"నేనూ ఆయనగారివెంట వచ్చాను. కానీ, కొత్త నన్ను వెళ్ళగొట్టేందుకు తయారుగా కూర్చున్నట్టుంది. ఒకనాడు వీలుచూసి.... "ప్రజా! ఈ పాతభాగ్యుణ్ణి ఇంట్లోనుంచి వెళ్ళగొట్టవోయ్" అని చెప్పింది.

"నేను కొత్తమ్మ దయకు పాత్రుణ్ణవడంవల్ల— అత్తగారి దయకు అర్హుణ్ణి కాలేకపోయాను. ఆమెగారి కళ్ళకు ముల్లుగా మారిపోయాను. ప్రజాబాబేమో శాంత స్వభావుడు. వెంటనే ఆయన కళ్ళలో కోపం కనిపించినా, శాంతంగానే "అదే ఆమెకున్న రోగం అర్థాయ్! ఇక

నొక్కణ్ని వెళ్లగొట్టేంతమాత్రలో మనకు మేలవుతుందా! ఇటువంటి వాళ్లు ఒకరూ, ఇద్దరూ కాదాయె . . ."

"నన్ను యిక్కడికి తీసుకొచ్చి ఆశ్రయమిచ్చిందెవరో అత్తగారికి తెలియదేమో! పాతబడిపోయినందువల్ల మరిచిపోయినట్లుంది . . ." "అయితే జీవితాంతం దాకా, కూడూ గుడ్డా యిచ్చి యిన్ని పోషించాలా! ఎందుకీ బాదరబందీ! వొద్దు . . . వొద్దు . . . అతనెక్కడివాడో, ఎక్కణ్నుంచి వచ్చాడో అక్కడికే వెళ్తాడు. వీడి నోటివెంట దాని తల్లిదండ్రీ తరువాతను సంగతివిని తమ వంశం తాలూకు పేరు ప్రతిష్ఠలు—కీర్తి అపకీర్తులూ విని తెలుసుకుంటారు" అన్నది.

"ఈసారి బ్రజబాబు నవ్వి "ఇతనింకా కుర్రవాడు. మాటలు సరిగా చెప్పలేడు. వీడికోసం నువ్వేమన్నా యింకోవిధమైన ఉపాయం చూస్తే చాలామంచిది" అన్నాడు.

"అత్తగారు ఈ జవాబుని మండిపడింది. అంతకంటే ఇంకేం చేస్తుంది." నీకేది మంచిదిగాతోస్తే ఆవిధంగా చెయ్యి. నేనెందులో వున్నానని!— ఈ ఇంటికి నేనేమన్నా కర్తనా—దర్తనా?" అంటూ వెళ్లింది.

"తారమ్మ వెళ్లిపోవడంతోనే, ఇంట్లో అత్తగారికి ఎక్కువ పలుకుబడి కలిగింది. యింతపెద్ద అపరాధం—సాహస్యమైన పని, ఈ అనాచారం ఆమె గారి తెలివితేటలవల్లనే పట్టుబడిందని అందరూ వొప్పుకున్నారు. ఇంతలో సంపద తరిగిపోవటం మొదలైంది. నవీనబాబుకు వ్యాపారంలో నష్టం కలిగింది. అదికూడా 'కూసాపం' వల్లనే జరిగిందట! లేకపోతే—నవీనుడి బుద్ధెందుకు తారుమారవుతుంది? అత్తగారుమాత్రం అందరికీ 'ఇంటి లక్ష్మితో పాటే అంతావచ్చింది. ఆలక్ష్మి ఎప్పుడైతే వ్యామోహంతో చంచలమై పోతుందో, అప్పుడే అంతా సర్వనాశనమవుతూ వుంటుంది. అవిధంగానే ఈ ఇంటి గృహలక్ష్మి యితరులమీదున్న వ్యామోహంతో యిక్కణ్నుంచి ఎప్పుడైతే వెళ్లిపోయిందో అప్పుడే ఈయింటికి శని పట్టుకుంది." అని అంటూ ప్రచారం చేసింది.

అంతా విని తారకుడు "కలకత్తాకు వచ్చాక నువ్వు వాళ్లఇంట్లోనే వున్నావా?" అని అడిగాడు.

"అవును. సుమారు పది పన్నెండు నెలలపాటు వున్నాను."

"అక్కణ్నుంచి ఎందుకని వచ్చేశావు?"

రాఖాలు కొంచెం అటూఇటూ చూసి "వాళ్లదగ్గర వుండడం మంచిది కాదనుకున్నాను." అన్నాడు.

"అంతకంటే—ఎక్కువేమీ చెప్పవా?"

"చెప్పినందువల్ల లాభంలేదు. సిగ్గుగావుంది."

తారకుడు కొంచెంసేపు మెదలకుండా కూర్చుని ఆతృతగా "నీ కొత్తమ్మ నీమీదపెట్టిన ఆ భారాన్ని ఏంచేయదలచుకున్నావు? బ్రజబాబు దగ్గరకు వెళ్తావా!" అని అడిగాడు.

"అసంగతే, ఆలోచిస్తున్నాను. లేకపోతే—రేపన్నా..."

"—రేపా? మరి ఆమె రాత్రికివచ్చి అడిగితే ఏంచెబుతావ్?"

రాఖాల్ నవ్వి తలవంచుకున్నాడు.

"తలవొంచుకుంటావేం? అయితే—ఆమెగాని రాదా?"

"నాకు రాదనే అనిపిస్తుంది. అంతరాత్రిప్పుడు రావడం అసంభవం—"

"ఆమె తప్పకుండా వస్తుంది. అంత ఆందోళనలేకపోతే, ఆమె ఈ సంగతిగురించి ఇక్కడకు వచ్చి చెప్పనే చెప్పదు. ఆమె తప్పకుండా పన్నెండు గంటలకు వస్తుందని నాకు నమ్మకం! అప్పుడు నువ్వామెకు జవాబుచెప్పలేవు."

"ఏం—ఎందుకని?"

"ఎందుకేమిటి? ఆమె తనమీదున్న కళంకాన్నికూడా లెక్కచేయకుండా నీకు వొచ్చిచెప్పినపుడు, నువ్వు ఇంట్లోనుంచి కాలికి ఒక్కఅడుగన్నా కదలకుండా—నీముఖాన్నామెకు ఏవిధంగా చూపిస్తావు! కాదు ఇలాకూర్చోవడం బావుండలేదు. పద. నువ్వు వెళ్లితీరాలి."

రాఖాల్ ఒక్కఘడియసేపు ఆయనముఖంవేపు చూసి "నేనక్కడికి వెళ్లడంవల్ల లాభంలేదు తారక్! అక్కడ నామాటెవరూ వినరు" అన్నాడు.

"పిల్లవాడి తరఫున కర్తా—ధర్తా ఒక మామవున్నట్లుగానే, పిల్లతరఫున కూడా ఒక మామ వున్నాడు." అని మళ్లీ మొదలుపెట్టాడు. "బ్రజరాజు గారి కొత్తబావమరిది పెద్ద పేరుగలవాడు. కుర్రవాడి మామగారి బలం తెలియదు కానీ,—ఈ మామగారి బలంమాత్రం తెలుసు! చిన్నప్పుడు అత్తగారి ఉపాయాలు పన్నే మాత్రం ఇంట్లోనుంచి వెళ్లగొట్టలేకపోయినాయ్ కానీ, మామగారి కనుసైగతో ఇంట్లో వుండడం నాకు బ్రహ్మాండమై పోయింది. దెబ్బలతిని క్రిందపడినట్లు పెట్టె—బేడా సర్దుకొని ఇంట్లో నుంచి బయలుదేరవలసివచ్చింది." అని రాఘవాజు నవ్వి "ఇంతకూ భగ వంతుడు అంతా మేలేచేశాడు. కాదుటమ్మాయీ? — నేనొక శాంతి ప్రియుణ్ణి! పిల్లలకు చదువుచెప్పి యింత సంపాదించుకుంటూ, ఈ ఇంట్లో పడివుంటాను నాకేమీ బహుమానాలు అక్కరలేదు. అవన్నీ అదృష్ట వంతులకు కావాలి! నా అదృష్టంవల్ల ఏదో ఇంత చదువుకున్నాను. కాబట్టి నాకేవిధమైన విచారమూ ఇప్పుడు లేదు. కష్టాలు ఓర్చుకునే అల వాటు కలిగింది. నా భవిష్యత్ కూడా అంతగా చెడిపోలేదు. ఆ కార ణంతో రంగస్థలంలోని అంచుననిలబడి. మామా, మామలకు జరిగే కుస్తీల మధ్య—నేను వాళ్ల ఉధృతాన్ని తట్టుకోలేను" అన్నాడు.

తారకనాధుడు గట్టిగా నవ్వి "అటువేపూ ఇటువేపూ మామలైనప్పుడు మల్లయుద్ధం ఎందుకవుతుంది?" అని అడిగాడు.

"నీకు అన్నీ వివరంగా చెప్పాలి! మామగారు నన్నింట్లోనుంచి వెళ్ళ గొట్టారే కాని, ఆయింటిమీదున్న నా ప్రేమా గౌరవవిశ్వాసాలను మాత్రం పోగొట్టలేకపోయాడు. యిప్పుడు కొద్దికొద్ది సంగతులు తెలిసి వస్తు న్నాయ్! బావగారు ఒకవేళ పిల్లకు పెళ్లిచేయకపోతే, బావమరుదులకే అవమానమనీ, పాపమనీ వింటూంటాం! ఆవిధంగానే ఇదికూడా పెళ్లి కాబట్టి ఇందులో ఎక్కువ వాళ్లకే అధికారంవుంది ఆ కారణంతో ఈ విషయంలో నాబోటివాళ్లు చేయవలసింది ఏమీలేదు. ఎవరెవళ్లా ఏమీ జరక్కపోవచ్చు. గానీ, జరిగేదేదో అదే జరుగుతుంది...పిల్లను చూసు కున్నారు. అంతా స్థిరపడింది. పిల్లకు నలుగుపెట్టారు...ఇటువంటి పరి స్థితిలో పెళ్లిజరిగితీరుతుంది—"

"అయితే- పిల్లగాడి మామగారికి పిల్లకల్లినిగురించిన విషయం ఉన్నది ఉన్నట్టుగా చెబితే ఆసాంతం ఒకరినోట్లో నుంచి, ఇంకొకరికీ, ఆతరువాత ఇంకొకరూ—ఈవిధంగా పాకిపోయి—యింకా గొప్పింట్లోకూడా పిల్లకు తొందరగా పెళ్లికాదు."

"నాకూ అలానే అనిపిస్తుంది...ఆఖరికి అంతే అవుతుంది."

"కానీ,—పిల్లతండ్రి ఇంకా బ్రతికేవున్నాడు కదూ?"

"తండ్రికాదు బ్రతికివుంది...హృదయంలేని తండ్రిరూపంగల బ్రజబాబు మాత్రమే బ్రతికున్నాడు."

ఒక్కక్షణంసేపు తారకుడు మెదలకుండా వూరుకుని "రాఖాల్! పదన్నయ్యా! 'తండ్రి' అనే హృదయం నిజంగా నాశనమైపోయిందో, లేకుంటే—ఆయనలో ఎక్కడన్నా యింకా 'తండ్రి' ననేగాలి ఏమూల నన్నా వుందో-లేదో, చూద్దాం పద!" అని అడిగాడు.

"నువ్వు వస్తావా?"

"ఏ—వస్తే నష్టమేముంది? 'యితను పిల్లవాడి పొరిగింటివాడనీ, ఎన్నో సంగతులు తెలుసున్నవాడనీ' నువ్వు వాళ్లతో చెప్పు?"

"నువ్వు బాగానే చెప్పమంటావు? కానీ,—నువ్వు అబద్ధం చెబుతున్నావనీ నీతో తర్కించేసేప్పుడు కొంచెం సరైనపితిలోగాక ఎడా పెడా చెప్పావంటే—నువ్వు ఆ వీధిలోవాడివి కావనీ—పిల్లవాడితరఫున విరోధంతో వచ్చావనీ, వాళ్లకూ నీకూ విరోధాలున్నాయనీ వాళ్లకు అనుమానం కలిగితే—మనకు వచ్చేలాభంకన్నా—ఎదురుదెబ్బ మనకే తినవలసివస్తుంది. మరి ఈ సంగతికూడా ఆలోచించు." అని రాఖాల్ నవ్వుతూ అన్నాడు.

"నువ్వు నిజమే చెబుతున్నావు! తర్కంలో నేను తప్పకుండా పట్టుబడతాను. 'కాత్తమ్మ' దగ్గర—ఆమెవల్ల ఇంకా కొన్ని సంగతులు తెలుసుకోవాలి!—సరే, నన్ను నీస్నేహితుణ్నని పరిచయంచేయి."

"అవును. ఒకవేళ పరిచయమే చేయవలసివస్తే—ఈవిధంగానే పరిచయం చేసాను."

"ఈ పెళ్ళి ఆగేందుకు చేసే ప్రయత్నంలో నీకు నేనూ సహాయం చేస్తాను...అదే నా కోరిక! ఐనా—ఒకసారి అమ్మగారినన్నా కళ్ళతో చూస్తాను. అదృష్టం బావుంటే వ్రజబాబునూ, ఆయన మూడో పెళ్ళి భార్యను కూడా చూసే సుయోగం లభిస్తుంది."

"అవును—"

"సరేగాని, రాఖాల్ ఆమెగారు ఎలా వుంటుంది?"

"అందంగానే వుంటుంది! అందానికి దగ్గ పొడవూ, లావూ-వొళ్ళంతా పెన వేసుకుని వుంటుంది. ఇక తిండీ తిప్పలంటావా?—అందమైన బెంగాలీ ఆడవాళ్లు ఏవిధంగా తింటారో, అలానే తింటుంది."

"ఆమె ప్రవర్తన కేముంది? బెంగాలీ ఆడవాళ్ళ ప్రవర్తనలానే, గుడ్డలన్నా—నగలన్నా ఎక్కువ వ్యామోహపడుతుంది. సంతానమంటే చెప్పలేని ప్రేమ! ఇతరుల విచారానికి కన్నీళ్ళు కారుస్తుంటుంది! రెండు మూడు దినాలు ధర్మం చేసి వెంటనే మరిచిపోతుంటుంది. స్వభావం ఏమంత మంచిది కాదని చెబితే తప్పులేదు...కొద్దిగా లోభితనముంది...కొద్దిగా ఉదారత్వమూ, కొద్ది......"

మధ్యలోనే తారకనాథుడు ఆయనమాటకు అడ్డుపడి "ఆగు......ఆగనయ్యా! నువ్వు చెప్పేదంతా వ్రజబాబు భార్యను గురించి చెబుతున్నావా?- లేక బెంగాలీ ఆడవాళ్ళను గురించి నోటికివచ్చిందంతా వాగుతున్నావా?- ఏది నిజం?—"అని అడిగాడు.

"రెండూ నిజమే తమ్ముడూ— రెండూ నిజమే! ఐనా—వినేవాళ్ళకన్నా అందులోని అర్థాన్ని గ్రహించే వాళ్ళకుమాత్రం ఆ మాటల్లోని నిజం తెలుసు."

తారకుని విస్మయాని కంతులేకపోయింది "ఆడవాళ్ళ విషయంలో నీకింత తృణీకారముంటుందని నాకు తెలియదు. యింతకూ నేను ఆలోచించేదేమిటంటే......" అని ఆగిపోయాడు.

"నువ్వు ఆలోచించేది నిజమే తమ్ముడూ— నిజమే! నేను కాదనను. ఆడవాళ్ళంటే నేనంతగా తృణీకారం చూపను. పిలిచినట్లయితే వాళ్ళ

దగ్గరకు పరుగెత్తుకుని వెళ్ళాను. పిలవకపోయినా, తృణీకారంగా మాట్లాడను. దయతలచి ఎవరన్నా నాతో వెట్టిచాకిరీ చేయించుకుంటే—నన్ను నేను ధన్యుణ్ణిగా తలపోసుకుంటాను. నామీద ఆడవాళ్ళకేమీ ద్వేషం లేదు. వాళ్ళ అనుగ్రహాన్ని నేనెప్పుడో సంపాదించుకున్నాను. అటువంటప్పుడు నేను వాళ్ళనెలా నిందించను?—వాళ్ళమీద ఏవిధంగా తృణీకారభావాన్ని చూపను?"

"నిన్ననుగ్రహించే వాళ్ళెవరన్నా వుంటే—వాళ్ళ పేర్లన్నా చెప్పు విని సంతోషిస్తాను."

"బాగానేవుంది! నన్ను సరసంగా సందిగ్ధంలో వేశావు. తర్కమంటే నాకెంతో భయం! ఈవయసులో నేనెంతో అనుభవించాను. ఎంతో చూశాను. ఎంతో విన్నాను. పరిచయంకూడా కొద్దిమందితో కాదు. గుర్తనేది యిప్పుడు సరిగ్గావుండడంలేదు. యిప్పుడు వాళ్ళగురించేమీ సరిగ్గా జ్ఞాపకం రావడంలేదు. ఎదురుగా ఉన్నట్లయితే సరిగ్గానే వుంటుంది. కానీ,—కొంచెం దూరంగా వుండేప్పటికి అందరిముఖాలూ ఒకటిగానే కనిపిస్తూంటాయి! ఆతరువాత ఒకదాన్నుంచి యింకోదాన్ని వేరుచేయడం కష్టంగా వుంటుంది"

"మనంచూస్తే వొట్టి పల్లెటూరివాళ్ళం! మన బజార్లోని యిరుగుపొరుగు స్త్రీలనూ, బంధువుల ఆడవాళ్ళనూ తప్ప—ఇతరవాళ్ళెవరినీ చూడలేదు. వాళ్ళెటువంటివాళ్ళో తెలుసుకున్నదాను...ఆడవాళ్ళ విషయంలో నాకున్న జ్ఞానమింతే! కానీ, ఈ విశాలమైన పట్టణంలో ఎంతో మంది కొత్తకొత్త తరహాల్లో—కొత్తకొత్త ఫ్యాషన్లతో—ఎంతో విచిత్రమైన—"

"నువ్వేమీ అనుమానించవొద్దు తమ్ముడూ! ఈరహస్యాన్ని నేను చెబుతాను. పల్లెటూరిదని లోలోపల నువ్వెవరికీ భయపడతూంటావో. ఆపల్లెటూరిదాన్నే పట్టణం తీసుకొచ్చి—పవుడర్, రోజ్—క్రీం మొదలైనవి ముఖానికి పట్టించు. రెండునెలల్లో పది—పన్నెండు నవలలూ, నాటకాలూ చదివించు. లోలాకులు చెవులకి తగిలించు. మంచిపాటలు నాలుగైదు [illegible]. ఇంగ్లీషు తెలియదుకదా—అని విచారించవొద్దు. యింగ్లీషురాక

పోయినందువల్ల భయంలేదు. ఎ. బి. సి. డి. లతో మొదలుపెట్ట నవసరం లేదు. ఇగవై ఇరవై అయిదు మాటలు — మామూలుగా మాట్లాడేందుకు జీవితకంగానికి వుపయోగించేవి నేర్పు......ఈకొంచెం పని చేశావంటే చాలు. ఆతరువాత......"

"ఆతరువాత ఇంకేవసరం లేదు రాఖాలన్నాయ్! అవు! నీకీ పనిలో మనసెందుకని ఒప్పుకోవడంలేదో నాకిప్పుడు అర్థమైంది. ఆపిల్ల విషయంలో ఎవరితో చెప్పాయినా నీకేమీ నష్టంలేదు. నిజంగా నీమనసులో — ఆడపిల్లకోసం బాధ నేమీ లేదు."

రాఖాల్ కుతూహలంగా "అయితే బాధ ఏవిధంగా కలుగుతుందో నువ్వు చెప్పగలవా—ఏం?" అని అడిగాడు.

"ఆ...చెప్పగలను. కళ్ళుమూసుకుని ఏమీ తెలుసుకోకుండా అందరి వెంటా తిరగడం — అందర్నీ నమ్మడం కొంచెం తగ్గించుకో! — అప్పుడే నువ్వు పోగొట్టుకున్నదాన్ని తిరిగి ఎప్పుడో ఒకప్పుడు సంపాయిస్తావు. ఆ కారణంతోనేనా నువ్వు 'కా త్యమ్మ' ప్రార్థనను అవహేళన చేస్తున్నావు?"

రాఖాల్ కొన్ని నిముషాలు దాసుని ముఖంలోకి చూశాడు. అతనిలోని అపరిహాసభావం మెల్లిమెల్లిగాపోయి గంభీరంగా "అదేకాదు-నువ్వుతప్పనేది. మొదట నువ్వు చెప్పినసంగతి కొంచెం నిజంకావచ్చు. వాళ్ళ సంగతులన్నీ తెలుసుకొన్నందువల్ల కలిగేలాభానికన్నా నష్టమే ఎక్కువ! ఇవాళ నువ్వు చెప్పిన మాటలన్నీ జ్ఞాపకం పెట్టుకుంటాను. కానీ,— నేనిప్పుడు చెప్పిన మాటలు సాధారణమైన ఆడవాళ్ళను గూర్చి! కా త్యమ్మ కోరడమీ లేదు. ఎవరికారణంవల్ల నువ్వివాళ 'వర్ధమానం' వెళ్ళలేకపోయావో, వాళ్ళనుగురించి నీకెక్కువ తెలియదు కానీ,— నాకు తెలుసు! ఎవరిప్రేరణవల్ల నన్ను మామగారింటికి వెళ్ళమని ప్రోత్సహిస్తున్నావో, ఆ కారణం నీకు స్పష్టంగా కనిపించకపోయినా, నాకు కనబడుతూనేవుంది. ఆమె జీవితచరిత్రనంతా విని—అటువంటి ఆడవాళ్ళమీద అసహ్యం కలగడం స్వాభావికమేనని అన్నావు. కానీ,—ఆ అభిప్రాయంకూడా ఒకనాటికి మారిపోతుంది. అందుకు ఎక్కువకాలంకూడా పట్టదు."

"ఏనాడైతే నాకీ అభిప్రాయం కలగదో అనాడు నీకు చెబుతానులే! అప్పటివరకూ నాసంగతి రెండోవాళ్ళకంటే — నీకెక్కువ తెలుసు! అలా

అన్నానని చెప్పడకు రాఖాల్! అయినా—అనవసరమైన కుతర్కంతో లాభమేమిటి?—"

రాఖాల్ తర్కించలేదు. అతనేదో ఆలోచిస్తున్నట్లున్నాడు.

తారకుడు కొంచెం సేపాగి "ఏమండీ! వస్తారా?" అని అడిగాడు.

"పద—"

"వెళ్లి—ఏం చెబుతావు?"

"వున్నది వున్నట్టుగా నిజమే చెపుదాం!"

"అదే మంచిది—"

ఇద్దరూ లేచి నిలుచున్నారు. రాఖాల్ తలుపుకు తాళంవేసి 'జయ్ దుర్గా' అని అంటూ వ్రజబాబు యింటికి బెలుదేరారు. నడుస్తూ నడుస్తూ "ఇవాళేమీ పనికాదు. ఆ పేరు మహాత్మ్యం చూస్తావుగా?" అని తారక్ అన్నాడు.

3

ఆమరునాడు చీకటిపడకుండగా ఇద్దరు స్నేహితులూ 'టీ' సరంజామాతో కూర్చున్నారు. టీ—నీళ్ళు మరిగిపోవడం చూచి, మూతతీసి—రాఖాల్ ఆనీళ్లు చంచాలో కలియపెట్టాడు.

"పేరు మహాత్మ్యం చూశావా?" అని తారక్ అడిగాడు.

"నువ్వు దుర్గాదేవిని నమ్మకపోవడంవల్లనే అది నిష్ఫలమైపోయింది. లేకపోతే హాయిగా మన పనులు జరిగిపోయేవే!"

తారకుడు నవ్వి వూరుకున్నాడు.

నిజంగానే నిన్న పనికాలేదు. వ్రజబాబేమో ఇంట్లో లేడు. మామగారేమో ఆరోగ్యం బావుండకపోవటంచేత చీకటిపడకముందే తిండి తిని మంచమెక్కాడు. వ్రజబాబును కలుసుకొనేందుకు ఇద్దరూ లోపలికి వెళ్ళడంతోనే ఆయనగారి కొత్తభార్య ఆశ్చర్యంగా "నువ్వు మమ్మల్ని మరిచిపోలేదా—రాఖాల్?" అని అడిగింది.

ఇవన్నీ అయ్యాక తిరిగివచ్చేప్పుడు వేణు అమ్మదగ్గిరకొచ్చి మెల్లిగా "దాదా! ఇన్నిరోజుల్నుంచీ మేము గుర్తుకురాలేదా?" అని అడిగింది.

"నేను మళ్లీ రేపు సాయంకాలం వస్తానని మీనాన్నకు చెప్పడం మరిచి పోయేవు...అత్యవసరమైన పనుంది." అని రాఖాల్ నవ్వుతూ చెప్పాడు.

"సరేగాని, నాన్నగారితో కూడా చెప్పి వెళ్ళండి."

వ్రజబాబు నాన్నకుకూడా ఆయన గట్టిగా చెప్పివచ్చాడు. కానీ,— ఇంటికి సరైనటైముకు రాలేకపోయాడు. వచ్చేసరికి తలుపుగొళ్ళానికి ఓకాగితం ముక్క వ్రేలాడుతూవుంది. ఆ కాగితంలో ఇవాళ కలుసుకో లేకపోతున్నాను. రేపు సాయంత్రం అయిదుగంటలకి వస్తాను—నీ "కొత్తమ్మ" అని పెన్సిలుతో వ్రాసివుంది.

అయిదుగంటలయ్యేప్పటికి మర్నాడు ఇద్దరు మిత్రులూ ఆమెకోసం ఎదురుతెన్నులు చూస్తున్నారు. ఐనా—యింకా ఇరవైనిమిషా లుంది. "ఆ—కానీయి! ఆమెగారు వచ్చేలోపు......ఈ పనికాస్తా ముగించు కుందాం." అని లోకనాథు డన్నాడు.

"ఏం—? మనం 'టీ' త్రాగుతామని ఆమెకు తెలియదా?"

"చూడు రాఖాల్! అనవసరంగా తిక్కించవద్దు. మానవుడికి మాన వునివిషయంలో ఏమీ తెలియదంటావు తెలుసున్నా ఏదో కొద్దిగా తెలుసుకొని వుంటాయి. ఐనప్పటికీ ఆమనిషి చూడకుండానే చేస్తుంటాడు. కేవలం ఆవులూ, ఎద్దులూ—అవసరంలేదనుకుంటాను. అంతదూరం దేనికి? కొంచెం వృద్ధి—పరిశుభ్రం చేయాలనుకుంటే ఎంత అలస్యమవుతుం దంటావు?" అని తానతడు బూడిదను తుడిచేందుకు 'ట్రే'ను—సిగరెట్ డబ్బాను చేతిలోనికి తీసుకొని "ఇదికూడా ధైర్యంగా ఆమెకు చూపాలి" అన్నాడు.

రాఖాల్ నవ్వి "ఆమె ఇది చూస్తుందని నువ్వు భయపడవలసిన అవ సరంలేదు. ఎందువల్లనంటే— 'నిజమైన అపరాధి ఎవరో' ఆమెకు తెలుసు!" అన్నాడు.

తారకుడు ఈర్ష్యాగ్నిని సహించాడు. అతనికి అసహ్యపూరితమైన విషయాన్ని దాచిపెట్టి "అలానే అనుకుంటున్నాను. ఇప్పటికీ నా విషయంలో ఆమె ఇంకో విధంగా అనుకుంటే—ఆశ్చర్యపడవలసినదేమీ లేదు. కానీ.—ఒకప్పుడు ఎవరినైతే తన చేతులతో తాను పోషించి—పెద్దవాణ్ణిగా చేసిందో, అతన్ని గురించి తెలుసుకోవడంలో ఆమె ఏమన్నా పొరబాటు పడితే,—నిజంగా ఇది చెప్పుకోదగ్గ విషయంకాదు. చెడ్డవిషయము!" అన్నాడు.

'టీ' ఆఖరుచేసి గదంతా శుభ్రంచేశాక గడియారం అయిదుగంటలు కొట్టింది. పావుగంటకూడా గడిచిపోయింది. కానీ, కొత్తమ్మ మాత్రం రాలేదు. వచ్చే చిహ్నంకూడా కనపడలేదు. ఈ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ తారకుడు "నీ కొత్తమ్మ అసాధారణమైన మనిషన్నమాట నిజం!" అని అన్నాడు.

రాఖాల్ విస్మయంతో అతనిముఖంలోకి చూశాడు.

"ఇటువంటి ఆడవాళ్ళకథ నేను నవలలోనే చదివాను కానీ, కళ్ళతో మాత్రం చూడలేదు. ఇవాళ్టివరకూ చూస్తూ వచ్చిన ఆమె సతి!—సాధ్వి! కానీ, ఇది......" మాట పూర్తికాకముందే బైటినుంచి "రాజా! లోపలికి రావచ్చా నాయనా?" అని వినిపించింది.

ఇద్దరూ గాబరాతో లేచి నిలుచున్నారు. రాఖాలు తలుపుదగ్గరకు వెళ్ళి తలవంచి నమస్కరిస్తూ "రాండి" అన్నాడు.

తారకుడు క్షణంసేపు అటూఇటూ చూసి ఆమె కాళ్ళదగ్గరకు వచ్చి నమస్కరించాడు.

అందరూ కూర్చున్నాక "అమ్మా—నిన్న మేము వెళ్ళినపని పూర్తికాలేదు. నాన్నగారేమో యింట్లోలేరు. మామగారికి వొంట్లో బాగుండలేదని పడుకున్నారు......వీటన్నిటికీ మూలకారకుడు తారకుడే! నేనందుకే ఇతన్ని బెదరిస్తున్నాను. యితను దుర్గాదేవికి కోపం తెప్పించకపోయినట్లయితే—మాపని పాడుకాకపోయేదే!" అని రాఖాలన్నాడు.

తారక్ జరిగిన సంగతంతా వివరంగా వినిపించాడు. కొత్తమ్మ నవ్వి "తారక్! నువ్వటువంటి సంగతులు నమ్మవనుకుంటాను?" అని అడిగింది.

"నమ్మదంగల్లే ఇలా జరిగిందమ్మా!"

ఈ మాటవిని కొత్తమ్మ నవ్వుతూ "అయితే. మీకు ఎవరూ కనబడ లేదా?" అని అడిగింది.

"కనబడ్డారమ్మా! ఇంటి యజమానురాలు ఆశ్చర్యంతో 'తాతెచ్చి వచ్చావా—ఏం?' అని అడిగింది. తిరిగి వస్తున్నప్పుడు అలాగే రహస్యంగా అడిగింది. రేపు సాయంకాలం కలిసికొస్తానని నాన్నగారికి చెప్పమని చెప్పాను. చెప్పడం ఎవరు మరచిపోయినా,—ఆమెమాత్రం మరచిపోదు" అన్నాడు.

"మీరిప్పుడు వెళ్ళారా?—"

"అవును. మసకచీకట్లో..."

"మరి, వాళ్ళంతా సుఖంగావున్నారా?"

"ఆఁ. అంతా సుఖంగానే వున్నారు."

కొన్నిక్షణాలదాకా అమ్మ మెదలకుండావుండి "చూడ్డానికి పిల్ల ఎలావుంది నాయనా?—బాగానేవుందా?" అని అడిగింది.

రాఖాల్ ముందు ఆమెవేపు ఆశ్చర్యంగా చూసి ఆతరువాత తెచ్చి పెట్టుకున్న కోపంతో "అమ్మా! ఈ ప్రశ్న చాలా అనవసరం! వినా— చెప్పాను. కొత్తమ్మ కూతురు తేనా చూసేందుకు ఎలా వుంటుందో నీకసలు ఏమీ తెలియదు. రంగంటావా—కొంత తండ్రిగారిదే! బంగారుఛాయ అని చెప్పలేం......అంతేకదమ్మా?" అన్నాడు.

కూతురు ప్రస్తావన వింటుంటే తల్లికి కళ్ళు చెమ్మగిల్లినయి! గోడవేపు ముఖంపెట్టి "బహుశా మీరు వెళ్ళేందుకు టైం అయినట్లుంది" అన్నది.

"లేదమ్మా! ఇంకా ఒకింత ఆలస్యముంది."

మొట్టమొదట తారకనాథ్ ఏవో మూడు నాలుగు మాటలు మాట్లాడి, మెదలకుండా వింటున్నాడు. ఏ అజ్ఞాత కన్యకు—శుభంకాని ఆ వివాహాన్ని తెంపేందుకు వీళ్ళు సంకల్పించారో, ఆకన్య చూసేందుకెలా వుంటుందో వగైరా సంగతిని తెలుసుకోవడం అతనికి అవుసరమే! ఐనప్పటికీ యింతవరకాయన ఏమీ తొందరపడలేదు. ఐనా—రాఖాల్ ఆపిల్లనుగురించి ఏమీ వర్ణించకుండా కేవలం సాధారణమైన గొంతుతో ఆమె అందాన్ని

గురించి తన అభిప్రాయం చెప్పాడు. ఆ అభిప్రాయమే నిబిడాంధకారంలో వున్న తారకుని మనసులోని నాలుగువేపులా నాలుగు కిటికీలనూ తెరిపించి కళ్ళను జిగేలుమనిపించి నట్లయింది. ఇంతసేపట్నుంచీ అతనేమీ చూడనట్టనిపించింది...ఇప్పుడతను కోటమ్మవేపు చూసి ఆశ్చర్యపొయ్యాడు.

కోటమ్మ వయసు ముప్పైయిదో, ముప్పైఆరో వుండవచ్చు! ఆమె రూపం సహజంగా మెరుగులు పెడుతూ ప్రకాశిస్తుందనుకుంటే— ముందు వున్న రెండుపళ్ళూ కొంచెం ఎత్తుగా వున్నందున తటాలున కనిపిస్తుంటాయ్! రంగు బంగారువన్నెమే! కానీ— కాళ్ళూ చేతుల అవయవ నిర్మాణాన్ని బట్టి, మెడని వెన్నతో పూడలేం! కళ్ళుకూడా పెద్దవికావు. ఐనా— ఆమెవంటికే శోభ పనికిరాదు. ఎక్కడేమున్నదోనని తెలుసుకోకముందే ప్రచ్ఛన్నమైన మర్యాదలో ఈమె శరీరంలోని కణకణమూ నిండిపోయి వుందని తటాలున అనిపిస్తుంది. అన్నిటికంటే ముందు మనకు కనిపించేదేమంటే— 'కోటమ్మ'గారి మధురమైన కంఠస్వరములోని మాధుర్యానికి అంతులేనట్లుండడమే!

ఒక్కసారిగా కోటమ్మ వ్యాకులపాటుతో "రాజా! ఈ వివాహం ఆగుతుందని నీహృదయం చెబుతోందా నాయనా?" అని అడిగింది.

"అసంగతి— చెప్పలేనమ్మా"

"అయితే— మీ పెదనాన్న ఈ విషయంలో ఏమీ సౌఖ్యం కలగించుకోడా?— ఎవరిమాటకూడా వినడా?"

"ఆయనకు కళ్ళూ, చెవులూ— ఎక్కడున్నాయమ్మా? ఆయన మామగారి కళ్ళతో చూస్తూ, భార్య చెవులతో వింటున్నారు...... ఈకుట్ర కూడా వాళ్ళు చేసినట్లుగానే కనిపిస్తుంది."

"అయితే— మీ పెదనాన్న ఏంచేస్తున్నట్టూ?"

"ఎప్పుడూ చేస్తున్న పనే!. గోవిందుడిసేవ! గోవిందుడిసేవ వలన దుకాణానికి వెళ్ళేందుకుకూడా తీరుబడిలేదు. పూజాగృహంలోనుంచి బైటకు వచ్చేసరికి ఒకొక్కరోజు చీకటికూడా పడుతూంటుంది."

"అయితే — మరి వ్యాపారం అదీ ఎవరు చూస్తున్నారు?"

"వ్యాపారం మేమేగా మామగారు. ఇంటిపేరు యేం అమ్మగారు. కాని, — యింకెన్ని సన్నిధానంలల్లో లాభమేమిటమ్మా?......మీకేమీ తెలియనివి కావుగా." అని వినయం చూపిస్తూ "మేము తప్పకుండా ఇవాళ కూడా అక్కడికి వెళ్తాము. కానీ, — ఈ పట్నాలు మీ కుతుకుతుగా!—" అని అడిగాడు.

కొత్తమ్మ ఒక నిట్టూర్పు విడిచింది. నిస్సహాయురాలైన ప్రాణాలకు ఆఖరి వరకు ఇదే కావాలా!

బైట ఎవరో "ఏమిటి—సుబ్రావుడా! నాయుడుబాబు ఇల్లిదేనా?" అని అడగడం వినిపించింది.

ఎవరో పిల్లవాడు "కాదు. ఇది నాగూర్ సాహెబుగారి ఇల్లు" అని చెప్పడం కూడా వినిపించింది.

"అవునవును! అతన్నే వెతుకుతున్నాను" అని అంటూ—ఒకాయన తలుపు తెరుచుకుని లోపలికి తొంగిచూసి "నాయుడుబాబున్నారా!—ఏరీ? అతనేనే!" అని అంటూ మెల్లగా వచ్చి గదిమధ్యకు వచ్చి నిలుచుని, "నీ ఇల్లు కనుక్కుంటానో, లేదో—అనుకున్నాను. ఇల్లు కూడా సుభ్రంగానే వుంది!" అని అన్నాడు.

అమాంతంగా అలమారు చాటున నిలుచున్న స్త్రీని చూశాడు. భయంతో తలుపు దగ్గరకు తిరిగివచ్చి నిలుచుని, కొన్ని క్షణాలు అయోమయంగా చూసి "కొత్తకోడలా—! నువ్వేనా?" అని అడిగాడు. క్షణంలో రాజారావు అవమానంలో దహించబడ్డాడు. అతని ముఖం తెల్లబడింది. తాను కూడా సరిగ్గా లెక్కపెట్టలేక. ఏమీ తెలియని భయంతో బుద్ధిహీనుడిలా మారిపోయాడు.

ఆయన అమ్మాయిని గుచ్చి గుచ్చి చూస్తూ నవ్వి "మీరంతా ఏం చేస్తున్నారు? కుట్రా?—బాంబులు తయారుచేసేవాళ్లలో కాని చేరిలే దూరినప్పుడు—మీ అంతగా భయపడరు. ఇంతకూ అసలు సంగతేమిటి కొత్తకోడలా?" అని అడిగాడు.

ఆమె దూరం నుంచే నమస్కరించింది. కొంచెంసేపు చాటున నిలుచుని బైటికివచ్చి "అవును...నేను 'కొత్తకోడలి'నే!" అన్నది.

"కూర్చో...కూర్చో! బాగున్నావుకదా?" అని ముందుకువచ్చి కుర్చీ లాగి కూర్చుని "కోడలా! మహారాజు ముఖం చూడు. నిన్న నేను గుర్తుపట్టడంతోనే, నేనేదో అనవసరంగా పోట్లాడి యుద్ధం చేసి—ఇంట్లోని వస్తువులన్నీ మిగలకుండా పాడేసి, విరగ్గొడతానని అనుకున్నావు." అన్నాడు.

ఆయన అంటున్న మాటలను తాను. రాఖాలుకేకాదు—కోడలమ్మ కూడా ముఖం తిప్పుకోని నవ్వింది. ఈ నవ్వగానే 'వ్రజబాబు'ని నారకునికి నమ్మకం కలిగింది.

వ్రజబాబు సహానుభూతిపూర్వకమైన స్వరంతో "నిలుచున్నావేం—కోడలా?...కూర్చో" అన్నాడు.

అక్కడే కోడలమ్మ కూర్చున్నాక వ్రజబాబు "ఎల్లుండి రేణు పెళ్ళి! పిల్లవాడు ఆరోగ్యవంతుడు. అందమైనవాడే!—చదువుకుంటున్నాడు. మేము బాగా ఎరిగున్నవాళ్ళు. ఉల్లా. పొలాల ఆస్తితోపాటు డబ్బుకు కూడా కొదవలేదు. ఈ కలకత్తా పట్టణంలో వాళ్ళకు నాలుగు ఇళ్లున్నాయి! ఈ వీధిలోనే...! చూడదలుచుకుంటే నువ్వుకూడా అల్లుణ్ణి చూడొచ్చు... భగవంతుడి దయవల్ల మంచి సంబంధమే దొరికింది. అన్నీ బాగానే కలిసి వచ్చినయ్!" అని కొంచెంసేపాగి "నా సంగతి నీకు తెలుసుగా...? కూతురికోసం పిల్లవాణ్ణి వెదికే సామర్థ్యం నాలోలేదు. అంతా ఆ గోవిందుని దయే!" అని రెండు చేతులూ పైకెత్తి నమస్కరించాడు.

కూతురి శ్రేయస్సునిగురించి చెబుతున్న ఆ మాటలను కోడలమ్మ శరీరమంతా పులకరించింది...అంతా మెదలకుండా కూర్చున్నారు. అందమైన ఈ మాయాజాల ప్రవాహాన్ని చెల్లాచెదురు చేసి, కాకుండా చేద్దామనే ధైర్యం ఎవరికీ లేదు.

"మా రాఖాల్ రాజుకు ఆహ్వానం పంపితే చాలదు. దగ్గరుండి చేయి పట్టుకుని తీసుకునివెళ్ళే ఉద్దేశ్యంతో వచ్చాను. అదేకాదు—మాకు ఇంతకంటే కావలసిన ముఖ్యులెవరున్నారు? నిన్నరాత్రి బజారునుంచి ఇంటికి వెళ్లానో లేదో, రేణు—రాఖాల్ వచ్చాడని చెప్పింది. ఆ కారణంతో ఈ అవసరాన్ని పోగొట్టుకోకూడదని, ఈ తప్పును దిద్దుకోవాలనుకున్నాను. అందుకనే మధ్యాహ్నమే ఇంట్లోనుంచి బైలుదేరాను. కానీ,—ఈ

గోవిందుని ముఖం చూశానో తెలియదు. అన్నీ బాగా నెరవేరినయ్!—ఒకటికి రెండుపనులు జరిగినయ్!—." అన్నాడు.

ఉత్సాహమేమీ లేనివాడిలా రాఖాల్ "ఇంట్లోనుంచి బయలుదేరి నప్పుడు మామగారక్కడ వున్నారనే సంగతి తెలుసు ప్రత్యేకమనుకుం టాను" అన్నాడు.

"ఏం—? యీ రోజు అసలు సంగతేమిటి?"

"అతనుగారు వ్యాపకంలో. ఇంట్లోనుంచి బయల్దేరేప్పుడు ఆయన గారి ముఖం చూసినట్లయితే...."

"అవునవును. అతని ముఖమే చూశాను." అని బ్రజబాబు నవ్వాడు.

కొంతసేపు రాఖాల్ నేలవంక తీక్ష్ణంగా చూశాడు. ఇంతలో బ్రజబాబు కళ్ళల్లో నవ్వు కనిపించింది. "రాఖాల్! నువ్వనేది బాగుండలేదు. ఏదే మైనా—సంబంధ బాంధవ్యాల్లో. అతను మా 'కొత్తమ్మ'కు కూడా అనుగ్రహించి తమ్ముడే! తమ్ముణ్ణి గురించి అన్యాయంగా మాట్లాడడం ఆక్షేపణలు సహించలేను......ఆమె ఇంట్లో తానే కోపంగా ఉన్నట్టు తోస్తోంది" అన్నాడు.

రాఖాల్ నెమ్మదిగా నవ్వాడు. బ్రజబాబు కూడా నవ్వగా నవ్వుతూ "నీదేమీ తప్పు లేదు...సరే—కోపం చేస్తున్నావా యిం!" అన్నాడు. రాఖాలుకి ఆ మాటలో ఇంతవరకూ పరిహాసం లేదు. సరే—ఆయన ప్రాణాలోంక "ఇవాళ ఇంట్లోనుంచి బయలుదేరేటప్పుడు తమరు 'దుర్గాదేవి' పేరు స్మరించలేదనుకుంటాను?" అని అడిగాడు.

బ్రజబాబు ఈ అర్థాన్ని గ్రహించలేక "ఎందుకు స్మరించలేను! అభ్యాసం ప్రకారంగా బయలుదేరేప్పుడు 'గోవిందుని' పేరుస్మరించే బయలుదేరాను..." అన్నాడు.

"అందుకే నే మీరు వచ్చిన వసరం. ఒకవేళ మీరు 'దుర్గ' పేరు స్మరించినట్లయితే నట్టి కేతులలో తిరిగి వెళ్లాల్సి వచ్చేదే."

బ్రజబాబు దీని అర్థమేమీ గ్రహించలేదు. అందుకని రాఖాల్ అతన్ని పరిచయంచేసి, నిన్న జరిగిన సంగతంతా చెప్పి— "'దుర్గాదేవి' పేరు స్మరించినట్లయితే — పనులన్నీ చెడిపోతాయట! నిన్న ఈ పేరు స్మరించి

బయలుదేరి మిమ్మల్ని కలుసుకోలేక తిరిగి వచ్చేశాం! ఆ పేరంటేనే తారకనాథుడు ఎగిరి పడుతుంటాడు." అన్నాడు.

ఆమాటలువిని ప్రసాదరావు గంభీరంగా "అవొమ్మ్వ నాయనా! అవొమ్మ్వ! ఇది అబద్ధంకాదు. ప్రపంచంలో 'పేరు'లోని మహిమను కొంతమంది ఇంతవరకూ గ్రహించలేదు. ఒకరకంగా నేనీ సంగతిని అనుభవించాను. వేయించిన బఠాణీల పేరంటేనే — మంచిదికాదని నామటుకు నేను అనుకుంటాను" అన్నాడు.

అత్యంత ఉత్సాహంతో అంతా ఆయన్ని వింటున్నారు. కుతూహలంతో రాఖాల్ "అదెలాగండీ చెప్పి నాన్నగారూ?" అని అడిగాడు.

"అయితే—అసలు సంగతంతా చెప్తాను వినండి." అని ఆయన చెప్పడం మొదలుపెట్టాడు. "చిన్నతనంలో నన్నంతా 'గడబిడకి' అని పిలిచేవాళ్లు! వినండి, వేయించిన బఠాణీలు నాకెంతో ఇష్టం! దాని ప్రతిఫలంకూడా అనుభవించాను. నాకు దూరపు బంధువులైన [illegible] మనిషొకామె వుండేది. ఆమె రోజూ "వినండి, బఠాణీలూ తినకు నాయనా! అవి నీ తెల్లపళ్లన్నీ కొరికి పాడుచేస్తాయి. అక్కడ వుండేది దాని అంగు మనం పళ్ళికి వక్కోర్కులేం?" అనే భావంగల పాటొకటి చెపుతుండేది. నాకింకా అదంతా బాగా జ్ఞాపకముంది. చిన్నతనంలో 'వేయించిన బఠాణీలు' తినడంవల్ల — మా ముసలితనంలో నాకెటువంటి స్థితి సంభవించిందో మీకు తెలుసుకదా! సర్వనాశనమై పోయాను. యీ వస్తువుపేరులోని దోషగుణానికి ఒక ఉదాహరణ కాదా? విశేషంగా పేర్లలోకూడా దోషగుణముంటుంది నాయనా?" అన్నాడు.

తారకుడూ, రాఖాలూ ఇద్దరూ సిగ్గుతో తలలు వొంచుకున్నారు. కాంతమ్మ మెల్లిగా "పిల్లలముందు ఇలా వాగుతా రేమిటి?" అన్నది.

"హుం—? మరి నేనేది బాగానే వుంది. వాళ్ళ నెప్పుడూ వేయించిన బఠాణీలు తినకద్దని హెచ్చరిస్తున్నాను."

"సరే అలానే చేయండి. నేను వెళ్తున్నాను."

"ఇదే నీదగ్గరున్న చెడ్డతనం కొత్తకోడలూ!—ఎల్లప్పుడూ హాస్యం చేస్తూ అనవసరంగా కోపం తెచ్చుకుంటావు. నిజమైన సంగతి చెప్పడూ

చెప్పనీయవు. యింతకూ అసలు నోరు మెదిపావా—? అని ఆలోచిస్తున్నాను. మొత్తం తెలుసుకున్న తరువాత నువ్వు సంతోషిస్తావు కూడా.—జరిగింది మాత్రం దానికి అంతా విరుద్ధం—''

కొత్తమ్మ చేతులు నొక్కించి ''అంతా అయిపోయింది. ఇక అనకండి! ...రాజా నా బాబా?'' అని పిలిచింది.

రాఖాల్ ముఖమెత్తి చూశాడు. కొత్తమ్మ ''నిన్న నువ్వే పనికోసం వచ్చావో—అది వీరికి చెప్పు'' అన్నది.

రాఖాల్ ఇటూ అటూ చూసుకుని వెళ్ళి ఆమె చెప్పమని అన్నది. అయ్యగారింటికి ''పెద్దవాళ్ళగారూ! మా వివాహం వాళ్ళతో చేయడం ఎంతమాత్రం పనికిరాదు.'' అని చెప్పాడు.

ప్రజాబాబు ఆశ్చర్యంతో ''ఎందుకని నా బాబా?'' అని అడిగాడు.

అందుకుగల కారణాలన్నీ రాఖాల్ విప్పి చెప్పాడు.

''ఈ సంగతులన్నీ నీకెవరు చెప్పారు?''

''కొత్తమ్మ—''

''ఈమెతో ఎవరన్నారు?''

''ఆమె నే అన్నారండి.''

ఒకసారి ఆమెవైపు మెరుపులాగా చూసి ప్రజాబాబు ''ఏం—కొత్తకోడలా, ఈ సంగతులు—నిజమేనా?'' అని అడిగాడు.

తలవూపుతూ ఆమె ''నిజమే—'' అన్నది.

ప్రజాబాబు ఆలోచనలకు అంతులేకపోయింది! ఎంతోసేపు మౌనంగా వుండి ''అలా అయితే ఇప్పుడికి ఉపాయం ఏమిటి?—పిల్లనేమో వచ్చి చూసుకున్నారు...మరి ఎల్లుండే పెళ్ళి! ఒక్కరోజులో యింకొకరి పిల్లవాణ్ణి ఎక్కడనుంచి తీసుకురాను?'' అని అడిగాడు.

''అయినా మీ అంతట మీరే ఈ సంబంధాన్ని తీసుకురాలేదుగా? ఈ సంబంధాన్ని తెచ్చినవాళ్ళకే మీరు ఆజ్ఞయివ్వండి.'' అని ఆమె అన్నది.

''వాళ్ళుమాత్రం ఎక్కడనుంచి తెస్తారు? ఆజ్ఞాపించడం అంటే ఏమిటో నాకు తెలియదని నీకు తెలుసుగా! అందుకనే నామాట ఎవరూ వినడంలేదు.

వాళ్లంటావా – పరాయివాళ్లు! అంతేమూ? మెందుకు – నువు నామాటెప్పుడన్నా విన్నావా? నిజంచెప్పు?"

గతించిన రోజులనాటి దుఃఖభరితమైన కొన్ని దృశ్యాలు ఈమాటల్లో ఇమిడివున్నయ్!—అవి ఈ రెండు ప్రాణాలకు తప్ప ప్రపంచంలో ఇంకెవరికీ తెలియదు. కాంతమ్మ సిగ్గుతో తలవంచుకుని జవాబేమీ చెప్పలేదు.

కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచినయ్!

"శక్తికి మించినపని. అసంభవం!" అని బ్రజబాబు అన్నాడు.

రాఘవులు మృదువుగా "ఏదివాన్నా గానీ! శక్తికి మించిన పనెందు కవుతుంది?" అని అడిగాడు.

"అర్థంగా జరగదు గనుకనే – అసంభవమన్నాను. రాజా! కొత్త కోడలుకు తెలియదుగానీ, నీకన్నా తెలుసుగా!" అతని మాటల్లో, కళ్లల్లో నిరాశ నిండివుంది.

కాంతమ్మ ముఖాన నెత్తురు కొన్నిక్షణాలు నిలిచి స్పష్టస్వరంతో "కొత్తకోడలుకు తెలియకపోయినా యినే – ఎందుకని అసంభవమో ఆమెను చెప్పకూడదా? తెలుసు తనకేమీ. తండ్రేమీ తెలియదు. ఈమూర్తి పెళ్ళి చేసుకున్న స్త్రీని అన్నగారు గనక మేనకోడల్ని ఒక వచ్చినవాడి చేతుల్లో పెట్టాలని చూస్తున్నాడు. ఇందుకేనా. శక్తికి మించిన పనేనా—అంగీకరించమూ? ఇక అలెన్ని ఏ భంగాన్నా అవ్వలేమనేనా పిరాక్షేప?" అని అంటుంటే ఆమెముఖంలో కోపం—కరుణా, ఉత్సాహమూ కనిపించినయ్!

ఈమూర్తిని చూడటంతోనే బ్రజబాబుకు వెంటనే ఇప్పుడిప్పుడే 'అంతేమా? మెందుకు— నువు నామాటెప్పుడన్నా విన్నావా? నిజంచెప్పు' అన్నమాటలు గుర్తుకు వచ్చినయ్! ఆనాడే ఈమూర్తి! ఈకాంతమ్మే తనను చిన్నతనంలో చేయిపట్టుకుని భర్తగారింటికి తీసుకొని వెళ్ళిందని రాఘవులుకు గుర్తొచ్చింది.

ఏ ఇల్లు క్షణకాలంక్రింద హాస పరిహాసాలతో, సిగ్గూ—బాధలతో వ్యాపించివుందో—ఆ ఇల్లే యిప్పుడు ఒక్క క్షణంలో శ్రావణమాసపు రాత్రి చీకటిలా మారిపోయింది.

గాభరాగా భయపడుతూ లేచి "అమ్మా! ఇంతవరకూ నీకు తాంబూలం ఇవ్వనేలేదు. మరిచిపోయాను. పెద్ద తప్పు చేశాను." అన్నాడు.

ఆశ్చర్యంతో ఆమె "తాంబూలమా! అవసరంలేదు. తాంబూలమేమీ అవసరంలేదు." అన్నది.

"ఎందుకు వొద్దమ్మా! —మీ పెదిమలు ఎండిపోయినయ్! నేనేదో పడమటి దుకాణంవాడి దగ్గరకు పరుగెడతానని అనుకున్నట్టుంది. కాదమ్మా—అంతదూరం వెళ్ళక్కర్లేదు. నా—తాంబూల్! ఈ మలుపులోకి వెళ్ళొద్దాం..." అని స్నేహితుణ్ణి లాక్కొని బైటకు వెళ్ళాడు.

ఇప్పుడామెకళ్లో ఎరుకు రాకుండా—ఆ రెండు ప్రాణాలూ కాఠిన్యపు నిశ్శబ్దంతో చచ్చిపోతున్నట్లున్నారు. భార్యాభర్తలకు ఇటువంటి సంబంధం. ఎప్పుడన్నా ఇటువంటి భయంకర పరిణామాన్ని పొంది, సిగ్గుచేటుగా మారిపోవచ్చు. నిర్మలమైన కుటుంబ సుఖసంపత్తి విప్పి చూపినట్లయింది. ఇంతకు ముందు తను చేసిన హాస్య పరిహాసాలన్నీ — ఎంతో అగౌరవ పరిణామాలై, అవన్నీ ప్రజబాబు గమనించాడు. తెలియని యువకుడు కన్నె ముందు 'తేయింపని బరాతీల' సంకేతాన్ని ఎత్తాడు. అందుకేనేమో ఇప్పుడు ప్రజబాబును చెంప మీద కొట్టినట్లయింది. అతను మనసులోనే "ఛీ...ఛీ...నేనిలా మాట్లాడానేమిటి?" అని అనుకున్నాడు.

అసలు తెల్లవాడే దారిలో నాభాగ్ వాళ్ళిద్దర్నీ తన గదిలో వొంటరిగా చేసి వెళ్ళాడు. ఏదా—కాలం మాత్రం నిశ్శబ్దంగానే గడుస్తూవుంది. ఇద్దరూ కొంచెంసేపట్లో తిరిగి రావొచ్చు! యిటువంటి అద్భుత సమయంలో ముట్టిముట్టకుండా కొత్తకోడలు ముఖం పైకెత్తి "మీరు నన్ను క్షమించండి!" అని మెల్లిగా కదిలించి అడిగింది.

"క్షమించడం అంటే నేనేమనుకుంటున్నావా?" అని ప్రజబాబన్నాడు.

"హృదయపూర్వకంగా నేను మిమ్మల్నే అడుగుతున్నాను... ప్రపంచంలో ఒకవేళ క్షమించేవాళ్ళెవరికీ లేకపోయినా—మీరుమాత్రం నన్ను క్షమిస్తారు. అంత మీకు వుంది."

ఇంతసేపటికి ఆమె కళ్ళల్లో నీళ్ళు కనిపించినయ్.

ఒక క్షణంసేపు వూరుకొని ప్రజాబాబు "కొత్తకోడలా! నువ్వే నా స్థానంలో వుంటే క్షమించగలవా?" అని అడిగాడు.

పైట కొంగులో కళ్లు తుడుచుకుని "మేము చేయగలం. క్షమనేది మాకు ఉగ్గుపాలతో అలవాటైపోయింది...భర్త చేసిన తప్పును క్షమించలేని ఆడది ప్రపంచంలో ఎవతుంది? కానీ,—నేను మిమ్మల్ని మాత్రం వాళ్లతో పరిపోల్చలేను. నా అదృష్టంవల్లనే, నేను మనసులో—శరీరంలో, నడతలో—పాపమంటే ఎటువంటిదో తెలియని భర్తను పొందాను. ఆయన నా సంకేతానికి చాలదూరం దాటిపోయారు. సందేహాలకూ, అనుమానాలకూ వారు అతీతులు! మీకు నేనేమని జవాబుచెప్పను?—" అన్నది.

"ఐనా—నా క్షమను తీసుకుని నువ్వేం చేస్తావు?"

"బ్రతికున్నంతకాలం తలవాల్చి,—వ్యాపకంలో [illegible] కుంటాను...అయితే,—మీరు ఎప్పుడైనా నన్ను మరచిపోతారా?"

"ఇంతకూ—యిప్పుడు నీమనసేమంటుందో చెప్పు కొత్తకోడలా—"

ఆమె ఏమీ మాట్లాడలేదు. నిశ్శబ్దంగా ఆ ఇద్దరూ ముఖాలు వంచుకుని కూర్చున్నారు. క్షణంసేపు గడిచిపోయిన తర్వాత "క్షమించమని నన్ను కోరకండి—కోడలా!...నేను క్షమించలేను. బ్రతికున్నంతకాలం నాకు నీమీద అభిమానమనేది వుంటుంది. కానీ,—ఎప్పుడైనా నీ భర్త గారి తీరని వ్యధ తాలూకు జ్ఞాపకాలు నీకు కష్టం కలుగుతుంది. అప్పుడే నా మనసులో—తేలనంతవరకూ, నిన్నేమీ అనలేదు. అయినా—అటువంటి విచిత్రమైన సంగతిని నువు నమ్ముతావా కొత్తకోడలా?..." అని ప్రజాబాబు అడిగాడు.

తల ఎత్తకుండానే కొత్తకోడలు "నమ్ముతాను" అన్నది.

"అలా అయినట్లయితే ఇక నేనిప్పుడు చెప్పబోయేది మనసులోకి రానీయను. ఆనాడంతా నన్ను 'గుడ్డివాడా...తెలివితేటలున్న మూర్ఖుడా! చూపించినా చూడలేవు. యథాతథంగా ప్రమాణం చూపించి, వెల్లడించినా నమ్మవు. మరి అటువంటప్పుడు ఉచ్చరించలేని నికృష్టమైన ఈ హేయమైన దుర్దశ ఇతనికి కాకుంటే,—యింకెవరికి సంభవిస్తుంది,' అని అన్నారు. కానీ,—హేయమైన ఏ దుర్దశ కలిగితే—నన్ను నేను గుడ్డివాణ్ణనుకోవాలి కొత్తకోడలా? నేను చేస్తున్నదంతా, తప్పుగానే చేస్తూ అనుసరిస్తున్నానేమో నువ్వే చెప్పాలి? తమ్ముడు నన్ను మోసం చేశాడని నాకు తెలుసు.

బంధువులూ, చుట్టుపక్కాలూ, ఆత్మీయులైన స్వజనులూ, [illegible]హితులూ— వాళ్ళూ, వీళ్ళూ అంతా నన్ను దగా చేశారని, మోసంచేశారనీ నేనెరుగుదును. కానీ,—ఏనాడనే అందరితోపాటు అంతా పోయేందుకు సిద్ధమయిందో, ఆదుర్దాల్లో నిన్ను పెళ్ళిచేసుకుని యింటికి తీసుకొచ్చాను. నువ్వు వచ్చి, ఒక్క [illegible] అన్నీ మెల్లిగా ఆపుచేశావు.....నమ్మించి నన్ను తప్పించావు. అటువంటి దానివి నిన్ను నేనెలా నమ్మకుండా వుండను? అకారణంగానే గుడ్డివాణ్ణయ్యాను. ఎవరు కుట్రపన్ని— [illegible]వాళ్ళను పోగుచేసి, నిన్ను [illegible] లాగి, ఇంట్లోంచి వెళ్ళ [illegible]—వాళ్ళే [illegible] వాళ్ళయ్యారు. వాళ్ళ మాటల్ని—మర్యాద లేని వాళ్ళ పలుకుల్ని నమ్మడంవల్లనే నాకీ గతి పట్టింది...సంపూర్ణమైన [illegible] నాకీ శిక్షేనా—? నువ్వే చెప్పు కొత్తకోడలా...!" అని అడిగాడు.

కొత్తకోడలు చాలాసేపట్నుంచీ [illegible]గారి ముఖంలోకి రెప్పవేయకుండా చూస్తూవుంది. ఈసంగతి ఆమెకూడా తెలియనట్లుంది. [illegible] ఈసంగతి అడగడంతోనే [illegible]. ఆమె తలవంచుకుంది.

"అయితే నువ్వు నిజంగా నాభార్యవేనా? నువ్వు నా ఇంటిలక్ష్మివి! నా పరివారాన్నంతా [illegible] నాశనం చేసేదానివి. నా ఆత్మీయుల కంటే ఆత్మీయురాలివి! స్నేహితులకంటే ప్రియమైన స్నేహితురాలివి! నీకంటే నామీద భక్తి శ్రద్ధ లెక్కువగా ఎవరు చూపారు? నాభాగ్యాన్ని నీకంటే కోరిందెవరు? కానీ,—ఒకసంగతి మాత్రం నేనెప్పుడూ ఆలోచిస్తున్నాను కోడలా! ఐనా—దానికి ప్రత్యుత్తరం మాత్రం పొందలేక పోయాను. ఇవాళ ప్రమాదవశాత్తూ, అదృష్టవశాత్తు నువ్వు కలవడం తటస్థపడింది గనక అడుగుతున్నాను. ఆనాడు నీ కాలు ఎందుకని కదిలిందో చెప్పు?— ఇంత ఇదిగా నాదానివై వుండికూడా నువ్వు నన్నెప్పుడూ ప్రేమించనే లేదా! ఆలోచించకుండా నువ్వేపనీ చెయ్యవని నేను నమ్ముతాను. ఈసంగతికి నిజమైన ప్రత్యుత్తరం చెబుతావా?—ఏవిధంగానైనాసరే,—ఉన్నది ఉన్నట్లుగా ప్రత్యుత్తరం చెప్పావంటే, నామనసుకు కొంచెం శాంతి కలుగుతుంది. చెప్పు...?" అని అడిగాడు.

కొత్తకోడలు తలెత్తి చూడకుండానే మృదువుగా "ఇవాళ కాదు..." అన్నది.

"ఇవాళ కాదా? మరెప్పుడు చెబుతావు?—మనం ఒకవేళ తిరిగి కలుసుకోకపోయినట్లయితే—ఉత్తరం వ్రాసైనా జవాబు చెపుతావుకదూ?"

ఈమారు కొత్తకోడలు తలెత్తి "ఊహుఁ...మీకు ఉత్తరం వ్రాయలేను...నా నోటితో కూడా మీకు జవాబు చెప్పలేను." అన్నది.

"మరి నేనే విధంగా తెలుసుకోగలను?"

"ఏనాడైతే నన్ను తెలుసుకునే శక్తి మీకుంటుందో, ఆనాడు..."

"అయితే—అది గతించిన విషయమేగా?"

"కానీయండి. నన్నివాళ మీరు ఆశీర్వదిస్తున్నారు...నిండుగా ఒకనాడు నేనాసంగతి తప్పక చెబుతాను."

తలుపు బైటనుంచి "మనకు చాలా ఆలశ్యమైంది" అంటూ రాఖాల్ గదిలోకివచ్చి డబ్బానిండా ఆకులుపెట్టి, ముందుంచి "చాలా జాగ్రత్తగా తెచ్చానమ్మా?—ఎవరూ ముట్టుకోలేదు...అనుమానం లేకుండా తినండి" అన్నాడు.

కొత్తకోడలు పైటతో "ముందు వాకేయి నాయనా?" అన్నది.

రాఖాల్ తల వూపాడు.

వ్రజబాబు గ్రహించి "జరిగిపోయిన ఈ పదమూడు సంవత్సరాలనుంచీ ఆకులు నమలడం మానివేశాను కోడలా! ఇవాళ వొకవేళ బలవంతంచేసి నువు నానోటుకి అందించినా తినలేను" అన్నాడు.

డబ్బాలోని ఆకులన్నీ అలానే వున్నయ్! ఎవరూ ఒక్కటికూడా ముట్టుకోలేదు.

తారకనాథుడు వెనకనుంచి వచ్చి నిలుచున్నాడు. ఇంటికి వెళ్తానని చెప్పి అతనెందుకో వెళ్ళలేదు. ఎక్కడవున్నాడో తెలియదు. ఇంత సేపట్నుంచి అతనెందుకని యిక్కడవుండలేదో — ఈ వ్యవహారం రాఖాల్‌ను బాధించింది.

"కొత్తకోడలా! నీ బంగారుగొలుసు భట్టాచార్యని చిన్నకూతురి పెళ్ళిలో ఆ అమ్మాయికి యిచ్చావని చెప్పావుకదూ? ఆమెకు పెళ్లయి

ఎన్నో సంవత్సరాలయింది. ఇక్కడిబిడ్డల తల్లయింది కూడా!—పాపం ఇంత వగచూ ఆడక లేకపోయింది. ఈ సారి పకీరు వచ్చి అడిగింది......యివ్వమంటావా?" అని బ్రజబాబు అడిగాడు.

"అవును...ఆ గొలుసు ఆమెకు యివ్వండి."

"ఇంకొక సంగతి...వ్యాపారంలోనూ నీ డబ్బు అసలు, వడ్డీతో కలిపి యాభై వేలు పెరిగింది. ఆ డబ్బును ఏం చేసుకోను?—నీ డబ్బంతా నీ దగ్గరకు పంపమంటావా?"

"నా కెందుకు—? నేనేం చేసుకోను? ఇంకా పెరగనీయండి."

"వద్దు కోడలా!—నాకు భయంగా వుంది. పోయిన సంవత్సరం వ్యాపారంలో చాలా నష్టం వచ్చింది. ఆ డబ్బు వింకా అలానే వుంచి నష్టమయితే మునిగిపోగుండేమో...?"

కోడలు కొంచెం ఆలోచించి "నాకూ సందేహంగా వుంది! మీ రిష్టమైనా గోకులంలో అక్కర్లున్నంది చేసి, ఓ కేంద్రుని పంపండి. నా డబ్బు కింకేం భయమైనా ఫలమూ వుండదు" అని అన్నది.

బ్రజబాబు కళ్లు చెమ్మగిల్లాయి!—దానికు తాను సమ్మాళించుకుని "నేను ముసలివాణ్ణయినాను...ఇంకెంత కాలం ఈ వ్యాపారభారాన్ని లాగగలను? అన్నీ వొదిలిపెట్టి..." అని అన్నాడు.

"స్వగ్రామంలోనే ధర్మం చేస్తుంటావు. అందులేం కాదా? కాదు. ఇలా కాదు"

బ్రజబాబు మాట్లాడలేదు. ఆమె ఆలోచించేదేమిటో ఒక వ్యక్తికి మాత్రమే తెలుసు!

"కో సోదలూ! సోనాపూరులోని భూమిలోంచి—చాలా పిల్లలకు ఎంతభూమి వొదిలిపెడితే చాలుతుంది?" అని అడిగాడు.

"వాళ్ళకేమీ లేదు......పాపం గడవడమే కష్టంగావుంది. అదంతా ఇవ్వండి—"

"అంతానా—?"

"అవును. ఇవ్వండి. పోయేదేముంది?"

"మంచిదే!—అవిధంగానే చేస్తానులే! దాదా పెద్దకూతురు 'జయదుర్గ' కు — కొంత యిద్దామనుకున్నమాట నీకు గుర్తుందా! జయదుర్గ

ఇప్పుడు లేదుగాని ఆమెకు ఒక కూతురువుంది. ఆమెస్థితి ఇప్పుడేమీ బావుండలేదు. పిల్లైనా పెళ్లికి ఏమీ ఇద్దామనుకోలేను. మీరేమంటారు ?"

"పోనా పురకృపు—ఆ న్యాయం ఒక చేయికి హెచ్చుగా వుంటుంది. జమీందారు కూతురుకు అందులోనుంచి సంబంధం చూపాయిస్తే—పోయేదేముంటుంది ?"

"అదే మంచిది !"

మళ్ళీ కొన్ని నిమిషాలు నిశ్శబ్దంలో గడిచినయ్ !

"ఆ...కాంతికోడలూ. మరిచిపోయాను. నీ నగలన్నీ పెట్టెలోనే మూసిపోవాలా ఏమిటి? చేయించి పెట్టెలో పెట్టావుగాని, ఒక్కనాడన్నా పెట్టుకోలేదు. అవన్నీ పంపించమంటావా ?"

ఆమె తలవొంచుకుంది. టపటపలాడుతూ కన్నీళ్ళు భూమిమీద పడినయ్ !

బ్రజబాబు గాబరాతో "సరే—అలావుండు! నీ రేణు పెట్టుకుంటుందిలే! ఇక ఆసంగతులు వదిలిపెడదాం" అని గడియారంవేపు చూసి "చీకటి పడబోతూంది. ఇక నేను లేవనా?" అని అడిగాడు.

పెదనాన్నగారి గోవిందుని సేవా—పూజాపునస్కారాలు జపతపాలూ, ఎన్ని అడ్డంకులు వచ్చినా—ఉల్లంఘించడని రాఖాలుకు తెలుసు! ఈరోజు సుతోకూడా తనపనిని మానేసి కాంతికోడలుకు తెలిసినదేమో! పైట కొంగుతో కళ్లు తుడుచుకుని "రేణు వివాహంసంగతి అలానేవుండి పోయింది" అన్నది.

బ్రజబాబు శాంతమైన స్వరంతో "కాంతికోడలూ—నీకిష్టంలేనప్పుడు రేణు పెండ్లి ఆయింట్లో జరగదులే!" అన్నాడు.

కాంతికోడలు సంతోషంగా నిట్టూర్పు విడిచి "రక్షింపబడ్డాను" అన్నది.

"కానీ,—పెళ్ళికెది ఎక్కడో ఒకచోట జరిగితీరవలసిందే! ఇంత తినడానికీ, కట్టుకోడానికీ, అన్నివిధాల యోగ్యుడైన వరుడు దొరకాలి! రాజా...నీకు పెద్దపెద్దవాళ్ళు తెలుసు! ఎవరైనా వున్నా చెప్పలేవూ?... అన్నివిధాలా యోగ్యుడైన యువకుడు తొందరగా దొరకాలి."

రాఖాల్ ముఖం వంచుకుని కూర్చున్నాడు.

"అంత తొందరేముంది?—" అని కా[illegible]దేవి అడిగింది.

తలెత్తి చూస్తూ [illegible] "ఎలా కాదు కా[illegible]... ఈరోజుల్లో పిల్లకు వయసు వస్తే ఎక్కడో ఒకచోట [illegible] వెళ్ళిపోవాలి!—లేకపోతే [illegible] మిగిలిపోతే ఎలాగ?—అలక్ష్యం చేస్తే [illegible] అనర్థం జరుగుతుందని [illegible]" అన్నారు.

"కానీ— [illegible] సంబంధం [illegible] కావాలి?—"

"[illegible] కావాలి—"

"[illegible] కావాలి? పిల్లవాణ్ణి [illegible]—ఇంకో [illegible] చేతుల్లో పెడతా—?"

"[illegible] పిల్ల [illegible]..."

"[illegible] పిల్ల [illegible] పారవేస్తుంది! మరి మీరు [illegible]—?"

మాటలు [illegible] రాఘవ్ మధ్య లోనే [illegible] "[illegible] గారు [illegible]? మీ అభిప్రాయం ఏమిటి [illegible]?" అని అడిగాడు.

"ఎందుకు [illegible]?... [illegible]! హేమంతుని స్వభావం [illegible] మనిషికాదు."

[illegible] బాగా తెలుసు! [illegible] మెదలకుండా ఊరుకున్నాడు.

కా[illegible]దేవి [illegible] కోపంగా "[illegible]! [illegible] అక్కడే [illegible]... [illegible]. ఈ [illegible] కాదనేందుకు హేమంత [illegible]?—ఒకవేళ [illegible], అతని మాటలు మీ రెందుకు వినాలి?—ఆమాటలెందుకు లెక్క [illegible]?" అన్నది.

జవాబుగా రాజబాబు 'లెక్క[illegible]' అని అన్నమాట నిజమేకానీ—ఆ 'లెక్క[illegible]' అని అనడంలో బలంలేదు. ఆమాటల ఉచ్చారణలో దృఢత్వంలేదు. [illegible] అంతా తెలుసుకున్నారు.

"మాకు మగపిల్ల లెవరూ లేరు. ఇద్దరాడపిల్లలుమాత్ర మున్నారు. ఆ ఆడపిల్లల సౌఖ్యంకోసం, వరుల్ని వెదికేందుకు బయలుదేరవల్సియుంటే—

కలకత్తా మహాపట్టణంలో పిల్లవాళ్ళకేం కొదువలేదు. ఐనా—తగిన వరుణ్ణి వెదికేందుకు కొన్నిరోజులపాటు మీరు ఆగవలసి వుంటుంది" అని కొత్త కోడలు అన్నది.

"అవును—" అని వ్రజబాబు తలవూపాడు.

"మీరు చెప్పింది బాగానేవుందమ్మా! ఆమాటన్నెవరూ కాదనలేరు గాని, హేమంతబాబు సంగతి మీకు తెలీదు. రేణు ఎంతో సుఖపడు తుందనీ,—ఆమె జీవితం ఆనందంగా గడిచిపోతుందనీ చెప్పి ఈ పిచ్చి అల్లుణ్ణి కుదిర్చారు. పెదనాన్నగారు చెప్పినంతమాత్రంతో మామగారు వూరుకునేవాడు కాదమ్మా" అని రాఖాలన్నాడు.

"ఆయనగారికి యిష్టంలేకపోతే ఆయనేం చేస్తారు?"

జవాబు చెప్పడానికి కొంచెం తటపటాయించాడు. అదిచూసి వ్రజ బాబు "సిగ్గుపడకు రాఖాల్? నేను చెబుతున్నానుగా — హేమంత బాబెటువంటివాడో చెప్పు—" అన్నాడు.

ఆమాటలకుకూడా రాఖాలుని అనుమానం తొలగిపోలేదు. ఇటూ అటూ చూచి "సమయం వస్తే—వొంటిమీద చేయిచేసుకునే రకమమ్మా" అన్నాడు.

"ఎవరి వొంటిమీద?—పెదనాన్నగారి...?"

"అవునమ్మా—అవును. ఆయనగారి వొంటిమీదకూడా? ఒకసారి ఎందుకనో మాటామాట వచ్చి గట్టిగా త్రోసిపడవేశాడు. పదిహేను పద హారు రోజులవరకూ పెదనాన్న మంచంమీదనుంచి లేవనేలేదు."

చూస్తుండగానే కొత్తమ్మకళ్ళు నిప్పుల్లామారి "ఆ తమ్ముడుకూడా వాడు ఆ ఇంట్లోనే వున్నాడా? అక్కడే తిండితింటూ హాయిగా తిరుగు తున్నాడా?" అని అడిగింది.

"అతనొక్కడే కాదమ్మా అక్కగారు. ఆయన తన తల్లినికూడా తీసు కొచ్చి వుంటున్నారు. అంటే—నాన్నగారి అత్తగారి సన్నమాట! కుటుం బంలో ఇంకెవరూ లేరు. అంతా చనిపోయారు. వున్నట్లయితే, వాళ్ళు కూడా ఇక్కడే సుఖపూర్వకంగా జమాయించి తిష్టవేసేవాళ్ళే!......

వాళ్ళంతా యిక్కడ పోగుపడి గాలిస్తున్నారమ్మా!—వాళ్లను వెళ్ళ
గొట్టటం యిష్టం లేకపోయిను. తరువు ఒకనాడు నన్ను తీసుకొచ్చి,
నా [illegible] కలిసింది — 'నిన్నెప్పుడూ ఎక్కడున్నా వదిలిపెట్టను
నాయనా' అని అన్నారు. కానీ,—ఆ మహానుభావుడు [illegible]
లేక—వదిలించుకోలేక ఇక్కడే వుండిపోయాను... [illegible]
యంలో [illegible] మనసులో పడతాని వారు [illegible]
వుందమ్మా..."

కౌశల్య కల్పించుకుని చూస్తున్నాది. ఉండలేక, చేతకాని
కోపంతో అతని కన్నీళ్ళని చూస్తున్నది!

నాథాల్ [illegible] "ప్రస్తుతం హేమంతబాబుగారే
అయింటికి యజమాని! [illegible] మామగారుగా వుండ
వలసిందే! హేమంతగారు [illegible] తెలియకుండా అయింట్లో ఏదీ
జరగటానికి వీల్లేదు. అతను ఆయింటికి యజమానులు! ఈ అన్ని
[illegible] ప్రాణం
నా [illegible] వదలలేను...అటు పిచ్చివాడి చేతుల్లోంచి
[illegible] ఒకరకంగా [illegible]!...అన్నిరకాలా [illegible]
[illegible] అవస్థల్లో పడిపోయారమ్మా. వాళ్ళకు ఇదీ దారిగా
కనిపించడం లేదు. [illegible] ఆలోచిస్తున్నకొద్దీ తల
పగులకొట్టుకుని చనిపోవాలనిపిస్తుంది." అన్నాడు.

కౌశల్య మాట్లాడలేదు. ఎదురుగా వున్న టేబుల్ మీద తలపెట్టి పడి
పోయింది.

నాథాల్ ఉద్రేకంతో కొట్టుకుంటున్నాడు. యింత అన్యాయం
ప్రపంచంలో ఎక్కడైనా వుందో లేదో,—అతనికి తెలియదు. అతనొక
రాతిప్రతిమలా కూర్చునివున్నాడు. అతని మనసులో ఏముందో?—

కొంతసేపు నిమిషాలు గడిచాయి! ఇంకెంతసేపు గడిచిపోయేదో
తెలియదు కానీ,—గుమ్మం బయటనుంచి చెప్పుల శబ్దం వినిపించింది. ముసలి
పనిమనిషి [illegible] నాథాల్ [illegible] తెలిసాడు. కానీ,—ఎంతో నీరసి
పోయివున్న బెంగాలీ [illegible] ఇంటిలోపలికి వచ్చి "అమ్మా!" అని
పిలిచాడు.

కొత్తమ్మ తలెత్తి "నువ్వా?" అన్నది.

ఆత్రంతో నసుగుతో "నేను బండి తీసుకొనివచ్చానమ్మా! తొందరగా పదండి! బాబుగారు కోప్పడుతున్నారు" అన్నాడు.

అసలు సంగతి సాధారణమైనదే. కానీ—ఆ పిలుపులో ఒకవిధమైన పద్ధతిలేదు. బ్రజబాబు సిగ్గుతో ముఖం ఇంకొకపక్కకు తిప్పుకున్నాడు.

అలస్యానికి నసుక్కుంటూ "లేవండమ్మా!—తొందరగా రండి! బండి తెచ్చాను." అని కేకేశాడు.

"ఎందుకు?—"

నాకేసి ముట్టుపక్కల చూశాడు. చెప్పకూడనిదేదో రహస్యం వున్నట్లు ఆచూపుల్లో వెల్లడయింది.

"నన్ను—బాబుగారెందుకు పిలిచారు?"

"వారితో మీ కంతా చెప్తాను పదండమ్మా."

ఇంకేమీ మాట్లాడకుండా లేచి నిలుచుని "నేను వెళ్తున్నాను" అని ఆమె బ్రజబాబుకు చెప్పింది.

"వెళ్తున్నావా?—"

"అవును. వెళ్తున్నాను. 'ఇప్పుడే వెళ్ళాల్సిన పని లేదు. వుండమన్న.' బలవంతంచేయడానికి మీరు నన్నేమీ పిలవలేదుగా? నేను వెళ్ళాలి... ఎవరితో ఒక్కనాడన్నా మీరు ఏమీ చెప్పలేదో—తమ అనురాగోదన్న' ఈనాడు మీరు మనసులో వూహించుకుని, ఆమె హృదయాన్ని మీరు గుర్తించారో లేదో—నిజంగా చెప్పండి"

బ్రజబాబు రెప్పవేయకుండా చూస్తున్నాడు.

"నేను మిమ్మల్ని క్షమించమని కోరాను. నాకోరికను మీరు స్వీకరించలేదు. పైగా ఉపేక్షించి 'నా క్షమను తీసుకుని నువ్వేం చేస్తావు?' అని అడిగారు. నేనెప్పుడూ మిమ్మల్నేమీ అడగలేదు. అడిగేందుకు నాకు సిగ్గువుతూవుంటుంది. అభిమానం కలుగుతుంటుంది. కానీ,—ఎవరేమనుకున్నా అటువంటిమాటలు నాకెప్పుడూ చెప్పకండి!...ఏమంటారు?—చెప్పరుకదూ?" అని అడిగింది.

బ్రజబాబు హృదయంలో ఒక్కసారిగా భూకంపం పగిలింది.

ఎన్నో [illegible] [illegible] [illegible] కుదుకు వచ్చింది. అప్పుడు [illegible] పుట్టింటివారింట్లో [illegible] జ్ఞాపకం వచ్చింది. [illegible] పసిపిల్ల తను [illegible] [illegible] వచ్చింది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వెళ్లుతుంది—? అని [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]—తను [illegible] [illegible]. అనుకున్నారు [illegible] [illegible] 'అటుగాని [illegible]' అని అన్నారు. మరి ఇవాళ్...?

"[illegible]గారూ! [illegible] [illegible] [illegible] [illegible]—[illegible] కన్నవాళ్లలో ఒకరు [illegible] [illegible] పోయినారు. [illegible] మిమ్మల్ని [illegible] [illegible] [illegible]" అని [illegible].

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నారా?" అని అడిగింది.

"[illegible] [illegible]గారి భార్య..."

"[illegible]—[illegible] ఎక్కడికి వెళ్లారేం?"

"ఏ తెలిసిన [illegible] [illegible] ఆయన ఎక్కడికి వెళ్ళింది తెలియలేదు. అక్కడ [illegible] ఉంచి [illegible] ఆయనగారు ఎక్కడికో పారిపోయారు."

"మరి—మీ బాబుగారు ఏం ఏర్పాటు చేశారు?—యింటికా ఆస్పత్రికి పంపించే ఏర్పాటు చేశారా?

"ఇంకా ఏమీ జరగలేదమ్మా! పోలీసుల భయంతో బాబుగారు దుకాణానికి వెళ్ళిపోయారు. మీరే ఏదన్నా ఉపాయం చెయ్యాలి. ఆమె గాయ [illegible]ంది."

నాఖాన్ నిలుచుని "నేనుకూడా మీతో రావలసిన అవసరమేమన్నా వుంటుందామ్మా!" అని అడిగాడు.

"అవును నాయనా!—నువ్వుకూడా రా!"

వెళ్ళేముందు భర్తగారి పాదాలు రెండూ ముట్టుకుని నమస్కరించి పాదధూళి తలమీద వేసుకుంది.

అందరూ బైటికివచ్చాక నాఖాన్ ఇంటికి తాళంవేసి కొత్తిమ్మను అనుసరించాడు.

4

కొత్తమ్మ పిలవలేదు. తనంతట తాను స్వయంగా రాఖాల్ ఆమెను ప్రార్థించి, సహాయం చేసేందుకు బయలుదేరాడు.

పదమూడు సంవత్సరాల క్రితం జరిగిపోయిన రోజుల్లో రమణిబాబు రాఖాల్‌రాజును బాగా ఎరుగును! మధ్యలో దీర్ఘమైన ఈ పదమూడు సంవత్సరాలు ఒకదానివెంట ఒకటి మెల్లిగా నడిచిపోయాయి! ఐనప్పటికీ రాఖాలును అతను గుర్తుపట్టవచ్చు!

బండిలో కూర్చునివున్న రాఖాలు ఏమి చేయటో ఆలోచిస్తున్నాడు. ఒకవేళ రమణిబాబు దుకాణానికి వెళ్ళలేదేమో! — వెళ్ళినా తిరిగివచ్చాడేమో! — ఇంట్లోలేదా వెలుపల తన యెదుట కొత్తమ్మను అతను దూషిస్తాడేమో! అటువంటప్పుడు తనకు ఎంతో సిగ్గుకలుగుతుంది.

ఈవిధంగా ఆలోచిస్తున్నకొద్దీ అతను కొత్తమ్మ పక్కన కూర్చునేందుకే భయపడ్డాడు. అకస్మాత్తుగా తను రావడం రమణిబాబుకు అనుమానం కలుగుతుంది. ఆయన నుంచి తన వివాహ విషయం వారు తెలుసుకుంటే కొత్తమ్మ చేసే పనంతా వ్యర్థమైపోతుంది. ఎన్నికల్లలంటే — కంటిగుడి సమాధానాలను చెప్పి, అసలు విషయాన్ని దాచిపెట్టేందుకు కొత్తమ్మ ఆఖరికి నిజం చెప్పవలసి వస్తుంది.

అసభ్యుడైన నౌకరు డ్రైవరు ప్రక్కన కూర్చున్నాడు. యజమాని ప్రేరణవల్ల ఘడియ ముందుగా కొత్తమ్మను ఇంటికి రమ్మనమని అతనెంతో కఠినంగా మాట్లాడాడో — ఆమాటలకు కొత్తమ్మ వేదనావమానమూ, సిగ్గూ — ఆమె వ్యథతో అడిగిన మాటలూ గుర్తుకొచ్చి, ఇంటికి వెళ్ళాక యజమాని యింకెంత పరుషంగా మాట్లాడుతాడోనని భయంవేసి "కొత్తమ్మా! బండి ఆపు. నేను దిగివెళ్తాను" అన్నాడు.

కొత్తమ్మ ఆశ్చర్యంగా "ఎందుకు నాయనా! ఎక్కడున్నా తొందరగా వెళ్ళాల్సిన పనుందా?" అని అడిగింది.

"లేదు...పనేమీలేదు. ఐనా — ఇవాళ రాకుండా వుండిపోతే మంచి దని అనుకుంటున్నాను."

"ఒకవేళ పిల్లను గడ్డి వదలమనంటే—ఇవాళ కాని, ఇంకోనాడు ఏమవుతుంది?"

మాల్యాదేవికి కిమ్మనిపించింది. రాఖాల్ అనుమానంతో, ఆమె ముఖంలో—చూస్తున్నాడు. ఆఖరికి "అమ్మా! రమణిబాబేమనుకుంటాడోనని ఆలోచిస్తున్నాను" అన్నాడు.

ఆమె నవ్వుతూ "ఓ...అదా సంగతి! కాని—ఎవరో మనిషి మనసులో ఏమనుకుంటాడోనని ఒక పిల్లను అన్యాయంగా చంపుతావా? ఇంత పెద్ద వాడివి అయ్యాక నీకు కలిగిన ఆలోచన ఇదేనా?—ఆయన ఇంట్లో లేడని కాదా అన్నావుగా? పోలీసుల భయంతో ఎక్కడికో పారిపోయాడటగా? ఆశ్చర్యపడవలసిన పనిలేదు. నాలుగైదు రోజులవరకూ ఆయన ఇంటికి

అయినప్పటికీ రాఖాల్ నిశ్చింతగా లేడు. కొంతసేపు మాట్లాడకపోయినా కూడా అతను నవ్వలేదు. కాని—ఆమె మాటను కాదనలేకపోయాడు. ఇంతలో బండి బర బరమంటూ ఇంటి ముంగిట ఆగింది.

అతని అనుమానం నిజమైంది. పై అంతస్తు వరండాలోని స్తంభానికి ఆనుకునివున్న అతను బండినిచూడడంతోనే గబగబా క్రిందికిదిగివచ్చి ఉత్సాహంతో "వచ్చావా?—వచ్చావా. జీవనుని భార్య ఎంత..." అని అంటుండగానే అతనిచూపులు రాఖాల్ మీద పడినయ్!

కొత్తమ్మ "రాజును గుర్తుపట్టావా?" అని అడిగింది.

క్షణకాలం ఆలోచించి "ఓహో! రాజూ...! మన రాఖాలేనా! నిజంగానే గుర్తుపట్టలేకపోయాను" అని గట్టిగా అన్నాడు.

ఇదివరకు నమస్కరించిన విధంగానే రాఖాల్ తలవంచి నమస్కరించాడు. రమణిబాబు అతనిచేయిపట్టుకుని "అమ్మా! ఇన్నిరోజులైనా ఒక్కసారైనా కనిపించవలేదేం!......బాగావున్నావా! సరేగాని, ఈమె చేసిన పనిచూశావా? ఇక పోలీసులువచ్చి ఇంట్లోనివాళ్ళందర్నీ, ఒక్కొక్కర్నీ మహా పిసికేస్తారు." అని విచారంగా ఒక నిట్టూర్పువిడిచి "కొత్తకోడలూ! వీళ్ళెటువంటివాళ్ళో తెలుసుకోకుండా, అద్దెకు ఇల్లు యివ్వవొద్దని వెయ్యిసార్లు చెప్పాను. యిప్పుడు అనుభవించు. నువ్వొక

పోరన్నా నామాట వినిపించేసే......" అతనిమాట పూర్తికాకుండానే రాఖాల్ "అయితే—ఆమెను ఆసుపత్రికి పంపలేకపోయారా ?" అని అడిగాడు.

"ఆసుపత్రికా ? బాగా చెప్పావు. ఇప్పటికి గాని మనకు జ్ఞానం పోతుం దన్నమాట ? ఇది ఆత్మహత్య !—ఆత్మహత్యంటే తెలుసా ?"

"అయినా ప్రాణమున్నంత వరకు రక్షించేందుకు ప్రయత్నించాలి. లేకుంటే ఆత్మహత్య ఖూనీగా మారిపోతుంది."

రమణిబాబు నవ్వుతూ, "నాకా సంగతి తెలుసు ! అంతేకాకుండా తాత్కాలికంగా ఏదైనా చేయడంకూడా మంచిదికాదు. ఇలాంటి సందర్భంలో బాగా తెలిసినవాళ్ళ సలహా ఏదైనా పుచ్చుకోవాలి...అసలు ఇది పోలీసుల విషయం తెలుసా ?" అన్నాడు.

"అయితే—ఇంకా నిలుచున్నావేమిటి ? మంచి డాక్టరుగారి దగ్గరకు సలహాకోసం వెళ్దాం పదండి—" అని [illegible] అన్నాడు.

రమణిబాబు [illegible] "[illegible]—[illegible] [illegible] కోవడంతో పనులు కావు. [illegible]! మీరు నామాట [illegible], ఇటువంటి ప్రమాదం రాదుకదా ?" అన్నాడు.

యీ [illegible] సంభాషణ [illegible], [illegible] [illegible]. ఇందువల్ల ఏమీ ప్రయోజనం లేదని రాఖాల్ గ్రహించాడు. [illegible] రమణిబాబుకు [illegible] బాబూ [illegible] రాఖాల్‌తో "పదవోయ్ ! ఏ [illegible]లో చూద్దాం ?" అని—రమణి బాబుతో "[illegible]! [illegible] వెంటబెట్టుకుని నేను [illegible] వలసిందేదో చేస్తాను. నువ్వు [illegible], నీతోపాటు ఇల్లోని వాళ్ళందర్నీ భయపెట్టవద్దు." అన్నాడు.

క్రింది అంతస్తులో [illegible] కుటుంబాలవారు అద్దెకు వుంటున్నారు. ప్రతి ఒక్కరికి [illegible] గదులు వున్నాయి ! పొడుగాటి ఆవరణంలో చెక్కలతో [illegible] చిన్నగదులుకట్టి కొంత [illegible] గించారు. ఆ ప్రదేశంలోనివాళ్ళు [illegible]. ఆ ప్రదేశాన్ని పరిశుభ్రంగా వుంచుతారు. [illegible] వాళ్ళంతా [illegible]! ఏ సెల

కా నెల [illegible] పోతున్నాయి, ప్రతినెలా ఒకటి రెండు వెళ్ళిపోత దమ్మా. కొడుకులెవ్వరూ రావడమూలేదు. అంతా ఒకే ధోరణిగా వుంటు న్నారు. జీవనచక్రంలో [illegible]! [illegible] ఇక్కడికి వచ్చి [illegible] ఎక్కువ కాలేదు. [illegible] అని ఇప్పుడింత కాండ చేసింది.

జీవనుని భార్యకు [illegible] ఆకారంలో [illegible] వాళ్ళ [illegible] భార్యల్ని [illegible] — [illegible], [illegible]. [illegible] — [illegible] — చిరిగిపోయిన [illegible]......[illegible]. [illegible] ఇతరు [illegible] జీవనుని భార్యకోసం "[illegible]." అని [illegible] చేశారు. జీవనుని భార్య [illegible] వుండేది. [illegible] ఏముంది? ఈ [illegible] జీవనుని భార్యకు పనిలేకపోవడం మంచిదికాదని అనుకున్న వాళ్ళంతా [illegible]! [illegible] ఏమయినప్పటికీ ఆమె శాంతస్వభావమూ, [illegible], [illegible] మంచిగానే వుండేది. అందరూ ఆమెతో [illegible]! [illegible] — ఆమె [illegible] నెలలనుంచీ పనిపాటు లేకుండా [illegible], [illegible] చూడటానికి. ఆమె పనిపోయేందుకు [illegible] మాత్రమే [illegible]. అయి నప్పటికీ జీవనుని భార్య [illegible] ఎవరూ నమ్మలేదు. [illegible] [illegible] ఆమె ఇంట్లోకి వెళ్ళి [illegible] లేదు. పోలీసుల [illegible] అంతా వాళ్ళ వాళ్ళతో [illegible]. [illegible]. గోడ పక్కన కుండ పెట్టుకుని [illegible]. [illegible] పెట్టమీద టిఫిన్ పెట్టి వుంది. పనికిరాని [illegible] జీవనుని భార్య పడివుంది. పరపురుషుని [illegible], [illegible]మైన [illegible] చేతితో తలమీదున్న ముసుగులాక్కుంది.

[illegible] ఆమె పక్కమీద ఒక ప్రక్క కూర్చుని ఆశ్చర్యంతో "అమ్మాయీ! ఇలాచేశావేమమ్మా!... నాకెందుకని చెప్ప లేదు?" అని అడిగి కన్నీళ్ళు తుడిచి "నిజంచెప్పమ్మా! నల్లమందు నువ్వెంతతిన్నావు?" అని అడిగింది.

కొంత ధైర్యం తెచ్చుకుని యిప్పుడు కొంతమంది లోపలకు వచ్చారు. అందులో ఒకామె "అమ్మాయికి దెబ్బెక్కడ తగిలిందమ్మా? ఏదో కొంచెం తిన్నది గామోలు! అదీ సాయంకాలమే తిన్నట్టుంది. నాకు తెలిసేప్పటికి కూడా ఈ అమ్మాయి మాట్లాడుతూనే వుంది" అన్నది.

రాఖాల్ ముందామె నాడిచూసి, ఆ తరువాత కనురెప్పలు విడిచి "భయపడవలసిన అవసరంలేదు కొత్తమ్మా! నేను బండిని అద్దెకు పిల్చుకొస్తాను... ఆసుపత్రికి తీసుకెళ్తాను." అన్నాడు.

జీవనుని భార్య తలవూపి వద్దని చెప్పింది.

"ఆవిధంగా చనిపోయినందుకల్ల లాభమేమిటమ్మా? ఆత్మహత్యకు మించిన పాపంలేదని ఎప్పుడూ వినలేదా?" అని రాఖాల్ అడిగాడు.

ఇంకొకామె డాక్టరును ఇంటికే పిలిపించమని చెప్పింది.

రాఖాల్ కొత్తమ్మను చూసి "ఈమెగారు వున్నప్పుడు ఎవ్వరూ భయపడవలసిన పనిలేదు. ఒకళ్ళుకాదు పదిమందిని పిలవొచ్చు. కానీ,— పిలిచినంత మాత్రంతో కూడా పని కాదు" అని కొత్తమ్మతో "ఆసుపత్రికి వెళ్ళాక ప్రాణాలు రక్షింపబడినట్లయితే— మనకు పోలీసుల భయం వుండదు" అన్నాడు.

కొత్తమ్మ అంగీకార సూచకంగా "అలాగే చేయినాయనా! బండి తయారుగా వుంది. ఈమెను నువ్వు తీసుకునిరా!" అని అనడంతోనే పనిమంది తయారయ్యారు. రాఖాల్ చేతిలో కొత్తమ్మ పదిహేను రూపాయలు పెట్టింది.

చీకటి పడింది. మెల్లిమెల్లిగా కమ్ముకొస్తున్న ఆ చీకటి రాత్రిపూట, రాఖాల్ ఒక అపరిచితురాలిని బండిలో కూర్చోపెట్టుకుని ఆసుపత్రివేపు వెళ్తున్నాడు. దారిలోని లైటు వెలుతురు అప్పుడప్పుడు మూర్ఛాసన్నముఖురాలైన ఈ ఆడదాని ముఖంమీద పడుతూవుంది. ఇటువంటి అందంగల ఆడదాన్ని— జీవితంలో ఎప్పుడూ చూడనట్లనిపించింది. గత జీవితంలో అనేకమంది ఆడవాళ్లను చూశాడు. అన్నిరకాల వయసువాళ్ళనూ, అనేక అవస్థలలోని వాళ్ళనూ—రకరకాల ముఖాలనూ చూశాడు. అనేకులతో పరిచయం

[illegible] చూశాడు. ఇంతవరకే వయసుగల ఆడవాళ్లను చూడాలనే తృష్ణ యిప్పుడో అతనికి చల్లబడిపోయింది. అయినప్పటికీ,—మనసులో ఎక్కడో ఒకచోట ఆడవాళ్ళ [illegible] పంచుకుంటే [illegible]మైనట్లుంది.

ఆమెకు [illegible] సంవత్సరాల వయసుండవచ్చు! దేహ భాగాలు కొంచెం హీనంగా వున్నాయి! సరైన భోజనంలేక వాడి పోయిన ముఖంలోనూ [illegible] యనిపిస్తూవుంది. కానీ.— ఏదో శక్తి ఈమెను [illegible] చూపించినట్లు అతనికి కనిపించింది. కనీ సౌందర్యమో—లేక [illegible] నైసర్గికమహిమో స్పష్టంగా తెలియలేదు.

తన సామర్థ్యానికి మించిపోయినప్పటికీ [illegible] ఈమెను [illegible] తెలుసుకొనేందుకు ప్రయత్నించాడు. ప్రతిక్షణం మనసులోనే చేసుకున్నాడు కానీ,—[illegible] తెలియలేదు. [illegible] మనసులోంచి [illegible] ఈ [illegible]లో, జాలిగల్ల [illegible] —అంతలో ఆమె తల [illegible] భుజం మీదనుంచి జారిపోతుండగా చూసి వెంటనే—తన చేతితో పట్టి ఆపేశాడు.

అపరిచితురాలైన ఈ ఆడదాని గొప్పంటి పెద్దల [illegible] సంస్కృతి మనసులో మెదిలింది. ఆ ప్రపంచంలో అందరినీ [illegible] ఆకృతిలో— ఎంతో ఎక్కువగా, తమ జీవితాన్ని [illegible] ప్రయత్నాలు జరుగుతున్నాయి! అవన్నీ దానికి ఎంతవరకు తెలుసునో [illegible] అంతరేకరం లేదు. పరస్పరం ఒకరి కొకరితో [illegible]—విద్వేషమూ పెంచుకుంటూ [illegible] సంహరించుకుంటుంటారు. అటువంటివెన్నో తన కళ్లతో చూశాడు.

ఇంకోవైపు—[illegible] ప్రపంచంలో శాస్త్రోపకరణాలు మీద ఆకృతి కని ఈ ఆడదానివుంది. ఈ మొక్కపోయిన స్త్రీ నాలుగు [illegible] పూర్వకమైన మాధుర్యాన్ని కూడా—[illegible] సమాజపు గొప్పంటి ఆడవాళ్లు [illegible] ధరించి మన తమ [illegible]లతో కలుషితం చేస్తారా ?

ఆలోచిస్తున్నాను. విషాదధారలు ప్రవహిస్తున్నయ్! అక్కడనే ఏ బిచ్చగాళ్ళకూతుళ్లో తెలియదు. పక్కమాలిన ఏ మగవాడి చేతుల్లో స్త్రీగానో తెలియదు.

ఈ కష్టాలకు అంతే లేదనుకుని విసిగి ఆఖరికి తన ధైర్యాన్ని వదులుకుందేమో — ఎవరికి తెలుసు? అయినప్పటికీ ఆ ప్రపంచ మామెకు ఏమీ ఇవ్వలేదు. ఆ ప్రపంచమామెకు ప్రశాంతంగా తీసుకుని తన దుఃఖాన్ని వెళ్ళబోసుకోలేకపోయింది. తనకు జీవితమంతకాలం సుఖం ముసుగుచుకున్న తన భర్త ఆరోగ్యంగావుండి, ఆతని సేవచేసింది. ఆఖరికి ఆ సామ్రాజ్యం వుడిగిపోయింది. ఆ ఓపికా, శక్తీ యికలేదు. ఆ కారణంతో ఈనాడు ధిక్కారపూర్వకమైన వేదనతో — అభిమానంతో నిండిన హృదయాన్ని ఒకప్పుడు తన రూపసౌందర్యాన్ని ఖాళీచేసి — అభాగ్య మానవునిగా ప్రపంచంలోకి పంపినవిధాత ముందు హైళ్ళిందుకు వెళ్ళిందా?

కల్పనా సినా మొహంలో ఒక్కక్షణంలో రంగు మారింది. ఆసుపత్రి మెట్లమీదనుంచి దిగింది. రాఘవ్ రిక్షా తీసుకుని రప్పించేందుకు వెళ్తుంటే ఆమె వారించి "నడుం బెల్టు తీసుకువెళ్ళనక్కర లేదు. నేను నడవగలను." అని తనతో వున్న ఆమెమీద బరువంతా వేసి తూలిపడుతూ బయలుదేరింది.

ఆసుపత్రిలో ఆమెకు ఏవిధంగా ప్రాణం పోశారో, రాఘవ్ ఏమేమి సపర్యలు చేశాడో, ఎవరెవరు ఏమేమి ఇచ్చారో, ఇవన్నీ వివరించి వ్రాయనవసరంలేదు. నాలుగు రోజులు గడిచాక రాఘవ్ వచ్చి ఆమెతో "అదృష్టంలో వ్రాసున్నదాన్ని అనుభవించావు... ఇక యింటికి పద—" అన్నాడు.

నల్లని కళ్ళతో ఆమె ఒకసారి రాఘవుని చూసింది. కానీ, ఏమీ మాట్లాడలేదు.

"ఇక్కడి సభ్యతా — గౌరవ నియమానుసారంగా, మీ పేరు 'శ్రీమతి చక్రవర్తి'గా మార్చాను. కానీ, — నేనీవిధంగా పిలిచి మిమ్మల్ని అవమానపరచలేను. ఐనా — ఏదోవిధంగా పిలిచేందుకు పేరనేది ఒకటివుండాలి..."

ఆమాట విని ఆమె [illegible]గా "నాపేరు 'శారద' ఐనా—నేను మీకంటే చాలా చిన్నదాన్ని! మీరు మాటిమాటికీ 'తమరు' అనీ—'మీరు' అనీ ఎందుకంటారు?— నాకు చాలా సిగ్గుగావుంది." అన్నది.

రాఘవ్ నవ్వి "[illegible]! వయసులో నేను [illegible] పెద్దవాణ్ని! సరే.—[illegible]! ఇప్పటికి యింటికి పద" అన్నాడు.

"మరి—నేను మిమ్మల్నేమని పిలవమంటారు?—పేరుతో పిలవడం బావుండదు."

"[illegible], [illegible] [illegible] [illegible]? నా [illegible]. రాఘవ్ జీ! అని నవ్వుతూ పిలుస్తారు. కొందరు మాత్రం చిన్నప్పటిలో [illegible] అని [illegible]. [illegible] అనే శబ్దానికి '[illegible]' అనే [illegible]—[illegible] పని జరిగి పోతుంది కాదా!"

"అదీ ఒకటే [illegible]. [illegible] 'వృద్ధ' [illegible]—[illegible]దా ఒకే [illegible] అవుతుంది. మా[illegible] [illegible]లను [illegible] అని పిలుసుంటారు. నేను కూడా మిమ్మల్ని '[illegible]' అని [illegible]ను."

"భలే!—భలే మాట అంటున్నావే! నీకు తెలుసా? నాలో బ్రాహ్మణ్యం ఏమాత్రమూ లేదు కాదా!"

"లేకపోతమ్మ! బ్రాహ్మణ్యం లేకపోతమ్మగాని, మీలో దైత్యం మాత్రం పరిపూర్ణంగా కంటూ వుంది. [illegible] మేము బ్రాహ్మణుల 'మంది—[illegible] [illegible] [illegible]?—[illegible]. బ్రాహ్మణ్యం ఎప్పటికీ బ్రాహ్మణ్యమే!"

జవాబు విని—రాఘవ్ [illegible]. కాని ఏదో పల్లెటూరిపిల్ల. పేదబ్రాహ్మణ కన్యక—[illegible] [illegible] [illegible] రాఘవ్ నమ్మలేదు. ఇప్పుడా ఆలోచనలన్నీ ఎగిరిపోయినాయి! పైగా పల్లెటూళ్లలో శూద్రులే అప్పుడప్పుడు బ్రాహ్మణులను 'దేవర' అని పిలుస్తారనీ, గౌరవిస్తారనీ—తనకు తెలుసు! తన గ్రామంలో కూడా ఈ ఆచారమే పరిపాటయింది. కాని,—బ్రాహ్మణపిల్ల నోటినుంచి...ఈ పిలవడం ఆమె కెలా తెలుసో? ఈ 'దేవర' అనే ఉచ్చారణలో [illegible] అర్థమేదన్నా, ఆమె మనసులో వుంటే— అదివేమ......

"సరే—అలాగే పిలు! ముందెప్పుడు ఇంటికిపద! ఆసుపత్రివాళ్లు నిన్నిక్కడ యిక వుండనీయరు." అని శారదతో అన్నాడు.

శారద ముఖంవంచుకుని మాట్లాడలేదు.

"ఏమిటాలోచిస్తున్నావు శారదా?"

యింతసేపయాక ఆమె తలెత్తి "నేను ఆ ఇంటికి అద్దెను ఎక్కణ్నుంచి తెచ్చిస్తాను? ఇప్పటికే నాలుగునెలల అద్దె బాకీవుంది. ఆ అద్దెనే యిప్పటి వరకూ ఇవ్వలేకపోయాము." అన్నది.

రాఖాల్ నవ్వి "ఆ కారణంతో భయపడుతున్నావన్నమాట?" అని అడిగాడు.

శారద విస్మయంతో "మరింక దేనికి భయపడాలి?" అన్నది.

"దూర డబ్బులేని కారణంతో, నీభర్త యింటిఅద్దె ఇవ్వలేకపోయి, డబ్బు యివ్వలేకనే నీ భర్త—ఎక్కడో దాక్కొని వున్నట్లుంది. తొందరగానే తిరిగివస్తాడు...ఒకవేళ మనం ఇంటికి చేరేప్పటికల్లా ఆయన వచ్చి వుంటాడేమో!"

"లేదు—ఆయన వచ్చివుండడు."

"వచ్చివుండకపోతే—వస్తాడులే!"

"లేదు...వారు రారు."

"రాడూ?—నిన్నొంటరిగా వొదిలిపెట్టి పారిపోతాడా? అలా ఎక్కడైనా ఎప్పుడైనా జరిగిందా శారదా?......ఆయన తప్పకుండా తిరిగి వస్తాడు."

"రారు—"

"ఆసంగతి నీకెలా తెలుసు?"

"నాకు తెలుసు."

ఆమె కంఠస్వరాన్ని చూసి తర్కించే సాహసం కలగలేదు. నిశ్శబ్దంగా కూర్చుని కొంచెంసేపయాక "అలా అయితే నువు మీ అత్తవారింటికి నా, పుట్టింటికి నా వెళ్లు. నేను తగిన ఏర్పాట్లుచేస్తాను." అన్నాడు.

శారద తలవొంచి జవాబు చెప్పలేదు.

క్షణంసేపు చూసి రాఖాల్ "ఎక్కడికి వెళ్ళేందుకు నిశ్చయించు కున్నావు?—అత్తవారింటికా?" అని అడిగాడు.

శారద అడ్డంగా తలత్రిప్పింది.

"అయితే—మరి, నాన్నగారింటికి వెళ్తావా?"

శారద ఆ ప్రశ్నకూ అదేవిధంగానే అడ్డంగా తలత్రిప్పింది.

"అయితే—మరి కష్టమే! ఇక్కడ వుంటే యింటికి వెళ్ళవు. అత్తవా రింటికి వెళ్ళవు. తండ్రిగారింటికీ వెళ్ళవు. మరి ఎక్కడుండాలనుకుంటు న్నావు...అసలు ప్రపంచంలో ఎక్కడా వుండేందుకు వీలులేదు కాదా? ఎక్క డికో ఒకచోటికి వెళ్ళాలి" అని అంటూ శారదవేపు చూశాడు. పైట చెంగు సాంతం కన్నీళ్ళతో తడిసిపోయింది.

"ఇదేమిటి శారదా? ఏడుస్తున్నావు? కష్టంకలిగించే మాటలే మన్నా నేను అన్నానా?"

ఆమాట వినడంతోనే శారద తొందరగా కళ్ళు తుడుచుకుంది. ఆమె గొంతు బొంగురుపోయింది. కానీ—సమ్హాళించుకుని "నాకేమీ అర్థం కావడంలేదు...ఇన్నాళ్ళకూ నాకేమిటి కష్టం?" అన్నది.

"బతికిపోదామనుకున్న వాళ్ళను ఎవరైనా ఒకసారే వారిస్తారు. మాటి మాటికీ అనరు. బతికిపోదామనుకున్న వాళ్ళనూ, ప్రాణాలు తీసుకుందా మనుకున్న వాళ్ళనూ రక్షించలేము. నాకోసం నీకింకా ఎంతో వ్యవధి దొరుకుతుంది. యిప్పటికి ఇంటికి వెళ్తేనే మంచిది. నేను బండిమాట్లాడుకుని వొస్తాను. నిన్నెక్కడికి పంపిస్తాను. నాకింకా ఎన్నో పనులున్నాయి!"

ఈ సలహాని శారద గ్రహించిందో లేదో తెలియదు. రాఖాల్ ముఖంవేపు చూస్తూ "దేవతా! యింటికి అద్దెనయిచ్చే తాహతు నాకు లేదు." అన్నది.

"ఇవ్వలేకుంటే—యివ్వవొద్దు"

"మీరు అమ్మగారితో చెబుతారా?"

"లేదు. చిన్నతనంలో తల్లీ దండ్రీ పోయాక నీలాగే — అనాథనై ఒకనాడు నేనామె దగ్గరకు భిక్షమడిగేందుకు వెళ్ళాను. నాకు భిక్ష మేమిచ్చిందో తెలుసా? — ఏ మనుష్యులో, ... ఏమి కోరానో—

అదంతా! ఆతరువాత నాచేయిపట్టుకుని ఆతనింటికి తీసుకునివెళ్ళి, అన్నం వస్త్రం యిచ్చి—చదువుచెప్పించి—యింత పెద్దవాణ్ని గావించింది... ఈనాడు ఆమెయింటికి ఇంకొకరినిగురించి అడిగేటందుకు వెళ్ళనా? వెళ్ళలేను...నేనలా చేయలేను. ఏంచేస్తే మంచిదో.—నీకు ఏమైనా సహాయం చేయాలంటే, ఆమె లేనంత నాకు స్వయంగానే తోస్తుంది. నీగురించి నా సిఫారసు ఆమెకు అక్కర్లేదు."

శారద కొంచెంసేపాగి "అయితే నేను మిమ్మల్ని యిక్కడ ఎప్పుడూ చూడలేదే?" అని అడిగింది.

"అయితే—మీరు ఎంతకాలంనుంచీ ఆ ఇంట్లో వుంటున్నారు?"

"షుమారు రెండుసంవత్సరాల్నుంచీ వుంటున్నాం!"

"ఈమధ్యలో నేను ఇంటికి వచ్చేంత అవసరం కలుగలేదు."

ఒక్కక్షణమౌనసేపు నిదానంగా ఆలోచించి "కలకత్తాలో ఎంతోమంది చదువు లేనివాళ్ళు పనిచేసుకు బ్రతుకుతున్నారు. అలాగేనా నాకిక్కడ ఇంట్లోనూ దాసీపనికూడా దొరకదా?" అని అడిగింది.

"ఎందుకు దొరకదు?—కానీ, నీవయసు చాలా తక్కువ! వయసు గల పిల్లలు దాసీపనులు చేయడంవల్ల ఎన్నో ఇబ్బందులూ, చిక్కులూ పడవలసి వస్తుంది......మరి, నువ్వుంటున్న ఇంటికి అద్దె ఎంత?"

"మొట్టమొదట ఆరురూపాయలచొప్పున నెలనెలకూ ఇచ్చేదాన్ని!... ...ఇప్పుడు మూడురూపాయలే యిస్తున్నాను."

"యింత తక్కువెవరు చేశారు? ఇంటి యజమాని అటువంటివాడు కాదే?"

"ఏమో—అమ్మగారే మా ఇబ్బందులు గ్రహించినట్లుంది."

"మాతావా?...ఆమెముందు భయపడవద్దని నేను చెప్పలేగా? పద...సరే! నీ తిండికీ బట్టలకూ నెలకెంత కావాలి?"

"యింటి అద్దెగాక—మూడు నాలుగు రూపాయలుంటే చాలు"

రాఖాల్ నవ్వి "ఏదో ఒకపూట భోజనానికే ఆలోచించి చెప్పినట్లుంది. కానీ,—ఈకొద్దిపాటి మొత్తంలో ఒక మనిషికూడా గడుపుకోలేరు. సరే,—నీకు బెంగాలీభాష తెలుసుగా?...అని అడిగాడు.

"ఆఁ...బాగా తెలుసు! నా దస్తూరీ కూడా బాగావుంటుంది."

"అటువంటప్పుడు [illegible] వినిలేను. నీకు వ్రాతపని ఇప్పిస్తాను. దాన్ని నువ్వు [illegible] చూసుకుంటే.— నెలకు [illegible], పదిహేను రూపాయలు ఇప్పిస్తాను. కానీ,— [illegible] వ్రాయాలి. వ్యాసాలు శుభ్రంగా— [illegible] దా [illegible]...పని చేస్తావా?"

శారద తలవూపి [illegible]. అంతకంటే ఆమె ముఖం వెలిగింది. ఆముఖాన్ని చూసి— రాఘవ్ ఆశ్చర్యపడిపోయి [illegible]. నిశీథిగావున్న ఇంట్లో ఎలక్ట్రిక్ లైట్లు వెలిగినట్లుగా వెలిగిన ఆమె ముఖాన్ని. అందాన్ని చూసి [illegible]యింది.

"వెళ్ళి పని నేర్చుకుంటావా?" అని అడిగాడు.

"ఆ...తీసుకువెళ్ళండి. నాకేమీ అభ్యంతరం లేదు."

తిరిగి శారదని సమ్మతించ [illegible] ఆలోచిస్తూ బండెక్కించి— రాఘవులు వెళ్ళాడు.

శారదను తీసుకుని రాఘవులు [illegible]. అక్కడికి వెళ్ళడం తోనే ముందుగా [illegible] కనుక్కోడానికు పైకి వెళ్ళాడు. కానీ,— ఆమె అక్కడలేదని తెలిసింది. ఎప్పుడు పైటికి వెళ్ళిందో,— ఎక్కడికి వెళ్ళిందో నౌకరీ చెప్పలేదు.

"ఆమెతోపాటు ఆమె వెంబడి ఎవరు వెళ్ళారేం?" అని రాఘవులు అడిగాడు.

"ఎవరూ వెళ్ళలేదు. నాకు యింకా క్రిందకూర్చునివుండడం నేనిప్పుడే చూశాను."

"మరి రమణిబాబో ?—"

"మా యజమానా ? ఆయనగారు ప్రతిరోజూ రారు. ఒకవేళ వచ్చినా రాత్రులప్పుడు. తొమ్మిదీ—పదిగంటలకు వస్తుంటారు."

"రోజూ రావడంలేదూ ?—రాకుంటే ఆయనగారుఎక్కడుంటారు?"

"దానికి ముఖం దాచుకుని నవ్వి "ఏం—? ఆయనగారికి ఇల్లూ వాకిలీ లేదనుకున్నారా ?" అని అడిగింది.

రాఖాలు ఇంకేమీ మాట్లాడకుండానే వాస్తవికవిషయం దాసీలకు కూడా తెలియకపోలేదనుకుని తిన్నగా క్రిందకుదిగివచ్చి చూసేసరికి శారదను ఆడవాళ్ళంతా చుట్టివేశారు. ఇంకా ఎవరూ చుట్టుపక్కల వారి నిద్దలు నిద్రపోలేదు. వాళ్ళ ఆనందకోలాహలానికి చిన్న బజారులా గోలగోలగా వుంది. రాఖాలునిచూసి ఆడవాళ్ళంతా తప్పుకుని నాటుకువెళ్లారు. శారద ఇంటి తాళంచేతులు దాచినామెవచ్చి తాళంతీసింది.

"నీ పత్రసంగతి ఏమన్నా తెలిసిందా?" అని రాఖాలు శారదను అడిగాడు.

"లేదు—"

"ఆశ్చర్యమే!"

"ఆశ్చర్యమేమిటి?"

"ఇంతకంటే ఆశ్చర్యమేమిటి శారదా—?"

శారద జవాబుచెప్పకుండానే "నేను దీపంవెలిగించి తెస్తాను. మీరు వాకిలిలోకివెళ్ళి కూర్చోండి! లేకుంటే వెళ్ళి అమ్మగారికి నమస్కరించి రండి." అన్నది.

"అమ్మ ఇంట్లోలేదు."

"లేదూ?—ఊరికివెళ్లి వుంటుందేమో?—ఒకవేళ కాళికాదేవి గుడికి వెళ్ళిందేమో!—అదీకాకుంటే దక్షిణేశ్వరం వెళ్తుంటుంది. ప్రస్తుతం ఈ ప్రదేశాలకు అప్పుడప్పుడు వెళుతూంటుంది. కానీ,—యీపాటికి తిరిగి రావలసిందే! సరే, దీపం వెలిగిస్తాను. మీరు కాళ్ళూ ముఖం కడుక్కొనేందుకు నీళ్ళిస్తాను. రాండి! నా ఇంట్లో మీపాదధూళికూడా పడినట్లుంటుంది."

రాఖాల్ నవ్వి "పాదధూళి ఎప్పుడో పడింది శారదా!" అన్నాడు.

"అవును. ఆసంగతి తెలుసు. నాకప్పుడు స్పృహలేదు. నేనివాళ జాగ్రదావస్థలో వున్నప్పుడు మీ పాదధూళిని కళ్లారా చూడాలని వుంది"

ఏవిధంగా జవాబు చెప్పాలో రాఖాలుకేమీ అర్థంకాలేదు. సంగతి కూడా అంత అసంబద్ధంగాలేదు. ఆశ్చర్యకరంగానూ లేదు. శారదను మృత్యువునుంచి తప్పించాడు. జీవించేందుకు మార్గంకూడా చూపించాడు.

పల్లెటూరిలో చదువుకుంటున్నప్పటికీ. కృత్రిమతలో నిండిన ఆహ్లాదరూపంలోని కనుకనా—ప్రాణాన్నా, స్వభావికంగానే వుంది. అయినప్పటికీ రాఘవులుకు ఆ మాత్రానికే పట్టలేని విస్మయం కలిగింది. పరిచితులైన అనేక స్త్రీల ముఖాలూ కంఠస్వరాలూ అతని మనసులో మెదిలాయి! "—పద! నువ్వు దీపం వెలిగించు. నాకు కొంచెం పనుంది. వీలుగా వుంటే రేపో, ఎల్లుండో వస్తాను." అని అన్నాడు.

దీపం వెలిగించాక ఒక సంచీ తీసుకుని లోపలికి వెళ్ళి నాలుగైదు కాగితాలు చేతిలో పెట్టాడు. కొంత డబ్బు తీసి ఆమె ముందు పెట్టి— "నువ్వు చేయబోయే పనికి అడ్వాన్సు తీసుకో" అన్నాడు.

"నేను మీకు పనిచేసి పెట్టలేదింకా. ముందుగా కొంచెం కూడా తీసుకోకూడదు. ఆ తరువాత తప్పకుండా తీసుకుంటాను. నా పనితనం చూడాలా?— కలవారి అమ్మాయి తెమ్మంటారా!" అని లేవబోతూంటే— రాఘవులు వారిస్తూ "వొద్దు...వద్దు...ఇప్పుడు అవసరం లేదు. నీ దగ్గరి ఆదరంగా వుంటుందని నాకు తెలుసు!... నా పని బాగానే అడ్డంకులు లేకుండా జరిగిపోతుంది" అన్నాడు.

కాసేపటికి సవిత "మీ ఇంట్లో ఎవరెవరు వున్నారు?" అని అడిగింది.

"ఇక్కడ నాకసలు ఇల్లనేది లేదు. అద్దెయింట్లో వుంటున్నాను. ఒంటరిగానే వుంటున్నాను."

"మరి—ఇల్లున్నప్పుడు అందర్నీ ఎందుకని తీసుకురాలేదు?"

రాఘవులు సందిగ్ధంలో పడ్డాడు. ఈ ప్రశ్న తనెంతో మంది అడిగారు. అందరికీ జవాబు చెప్పేందుకు విసుక్కునేవాడు. ఐనా—సవితతో "ఇంత పెద్ద పట్టణంలో అంత మందితో ఉండడం మాటలా?—సహజమేనా!" అని అడిగాడు.

మాటలు కాదని సవితకు కూడా తెలుసు! "మరి మీకు పనిపాటు ఎవరు చేస్తున్నారు?" అని అడిగింది.

"ఒక పనిమనిషి వుంది."

"వంటెవరు చేస్తారు...? వంట మహారాజేనా?"

రాఘవులు నవ్వి "అటువంటప్పుడు పని హాయిగానే గడిచిపోతుంది. ఒకమనిషికోసం వంటవాడెందుకు?... నేనే చేసుకుంటాను. 'కుక్కర్' అనే పేరు ఎప్పుడన్నా విన్నావా? అందులో వంట దానంతటదే తయారవుతుంది. వస్తువులు అందులో వేస్తే చాలు..." అన్నాడు.

"నాకు తెలుసు! ఆతరువాత మీరు తింటారు. పనిమనిషి అవన్నీ తోమి శుభ్రం చేస్తుందనుకుంటాను."

"అవును..."

"దాసీది యింకా ఏమేం చేస్తుంది?—"

"అవసరమున్నవన్నీ చేస్తుంది. దాన్ని నేను 'నాయనమ్మా' అని పిలుస్తుంటాను. నాకదివుంటే ఇంకేభయము లేదు...సరే, నువ్వీపూట యేం తింటావు? ఇంట్లో—వస్తువులేవీ కనిపించడంలేదే ?—బజారునుంచి తెమ్మంటావా ?"

"వొద్దు ... ఇవాళ నన్నందరూ భోజనానికి రమ్మనమని పిలిచారు. కానీ—మీరువెళ్ళి స్వయంగానే చేసుకోవాలిగా ?"

"చేసుకోనవసరంలేదు. చేసిపెట్టేవాళ్ళు చేసేవుండవొచ్చు !"

"సరే—అలాగే !—ఒకవేళ వాళ్ళు ఇబ్బందిపడితేనో ?"

"కాదు ... వాళ్ళెప్పుడూ ఇబ్బందిపడరు. వాళ్ల ఎముకలు బలంగా వుంటాయ్ !—మీలా కొంచెంసేపటికే అలిసిపోరు."

"కానీ,—దురదృష్టవశాత్తు ఇబ్బందిపడ్డారనుకోండి ! ... అలా జరగదంటారా ?—అప్పుడేంచేస్తారు ?"

"అయినా—విచారంలేదు. నాఇంటికి దగ్గరగామిఠాయికొట్టువుంది. వాడు నన్నెంతో ఇదిగా ప్రేమిస్తుంటాడు ...ఎప్పుడూ కష్టమనేది కలిగించడు."

"మిమ్మల్నెంతో ప్రేమిస్తారు! టీ త్రాగడం మీకెంతో యిష్టమని అప్పుడు చెప్పారుగా ?"

"నీతో ఎవరన్నారు ?—"

"ఆసుపత్రిలో మీరే చెప్పారు. మీకు గుర్తులేదేమో! మీరెంతో సేపట్నుంచీ ఆకలితో వున్నారు. టీ—చేసుకునిరానా ? కొంచెం వుంటారా."

"కానీ, టీ-కి కావలసినవన్నీ డబ్బాల్లోనే లేవు. ఎక్కడ్నుంచి తెస్తావు?"

"అన్నీ తెస్తాను." అని లేవగానే, "వేళ కాని వేళలో టీ ఎప్పుడూ త్రాగను కదా? ఒకవేళ త్రాగినా నష్టమేం!" అని రాఖాలన్నాడు.

"అయితే మరి-ఆ దాని కేమన్నా తెమ్మంటారా? ఎంతసేపట్నుంచో తిరుగుతున్నారు...బాగా ఆకలిగా వుండవచ్చు."

"కానీ...తెచ్చేదెవరు? నీకు గనక మనిషి లేదుగా?"

"ఆ...నే చెప్పింది కాదనే వాళ్ళెవరున్నారు? నేనిప్పుడే వస్తానుగా?" అని వెళ్ళబోతుంటే రాఖాల్ ఆపి వారించాడు. శారద వాదం చేయలేదు. అయినప్పటికీ ఆమె ముఖం ఎంతో ముడుచుకుంది. ఆముఖం చూడడంతోనే రాఖాలుకు పరిచితమైన ఆడవాళ్ళంతా జ్ఞాపకం వచ్చారు. వాళ్ళందరితో అనేకసార్లు లేచి పోవాల్సి వచ్చింది. అనేకమందితో గాఢ స్నేహముంది. వాళ్ళతో ఎన్నోసార్లు సఖ్యత. హృదయాల నియమాలూ పాటించాడు. కానీ.— ఈ ముఖంలోని భావం చూసి ఎంతో కాలమైనట్లుంది. తన తల్లి స్మృతిపథంలో ఎంతో క్షీణంగా కనిపించింది.

ఆమె చనిపోయినప్పుడు తను చాలా చిన్నవాడు. పల్లెటూర్లో పేదల చిన్న ఇల్లు. అంగణంలో కొబ్బరి తడికెలతో కట్టిన వంటిల్లా! ఆ వంటింట్లో తెల్లటి అంచుగల నేత చీర కట్టుకుని ఎవరో కూర్చుని వంట చేస్తున్నారు. ఇదంతా కల్పన కావచ్చు! ఐనా— ఆమె తన తల్లే! ఆతల్లి ముఖం అస్పష్టంగా ఈనాటి తనకు కన్పిస్తున్నట్లుంది. మనసులో ఎలాగో వుంది. ఆ పూట తృప్తిపడి లేచి నిలుచుని "శారదా! నువ్వేమీ అనుకోవొద్దు నేనిప్పటికి వెళ్తున్నాను. చాలాపనుంది. ఇంకెప్పుడన్నా వీలుంటే నాఅంతట నేనే వచ్చి, స్వయంగా అడిగి ఫలహారం చేసి— టీ త్రాగుతాను." అన్నాడు.

శారద నమస్కరించి "నాకు వ్రాతపని ఎప్పట్నుంచి చెబుతారు?" అని అడిగింది.

"ఈమధ్యలో ఎప్పుడో ఒకనాడు వచ్చి ఇస్తానులే."

"సరే—"అని అంటుంటే యింకా ఏమో చెప్పాలనుకుంటున్నట్లుందని గ్రహించి "ఇంకేమన్నా చెబుతావా?" అని రాఖాల్ అడిగాడు.

ఒక్క క్షణం ఆగి శారద "మొదట్లో వ్రాసేందుకు కొంచెం తప్పులుండ వచ్చు. మీరు కోపగించుకోకండి. దేవతా, మీరు కోప్పడేట్లయితే— ముఖంతిప్పుకుంటే నేనేంచేయాలను? నాకింకెక్కడ చోటుంది?" అన్నది.

శారద ప్రార్థన రాఖాలుని ద్రవీభూతంచేసింది. "లేదు శారదా! నేను నీమీద ఎప్పటికీ కోప్పడను. కానీ.—నువ్వు తప్పకుండా నేర్చుకోవాలి...ఇదే నేనుచెప్పేది?" అన్నాడు.

ప్రత్యుత్తరంగా శారద తలవూపి స్వీకారంలో మెదలకుండావూరుకుంది.

అక్కణ్ణుంచి తిరిగివస్తూ రాఖాల్ కాలినడకనే బయలుదేరాడు. ట్రాంలో అంతమందిమధ్యా కూర్చునేందుకు ఆయనకు యిష్టంలేదు.

అసలాయన దరిద్రుడే! ఏ విశ్వవిద్యాలయంలోనూ చదివి డిగ్రీ సంపాదించలేదు. ఆయన చదువుకున్నదల్లా అతిసామాన్యమైన చదువే! గొప్ప తనం చెప్పుకునేందుకు. గౌరవంచూపించేందుకు తన కుటుంబీకులుగానీ, బంధువులుగానీ లేరు. అయినప్పటికీ విశాలమైన ఈ మహాపట్టణంలోని రకరకాల మనుష్యుల్లోనూ కలిసిపోయాడు. కేవలం ఇది ఆయనలోని విశేషమే! అయినప్పటికీ అందరిలోనూ కొంతఉపేక్ష అనేది లేకపోలేదు. సహృదయత్వమూ, దయా—కరుణకంటే హృదయానికి దగ్గరగా లాక్కో లేకపోయారు. ఆ కారణంతో అతను—అతనేగాని, యింకేమీ కాడు. అతను కేవలం 'రాఖాలే!' ఇంతకంటే ఎక్కువేముంది?

పిల్లలకూ, పెద్దలకూ చదువుచెప్పడం—హోటళ్లలోనో ఎక్కడో పడుం డమూ,—అతనుండేస్థలమూ—ప్రదేశమూ తెలియకపోయినా అతనింటి చిరునామాకు పెళ్ళిళ్ళ పిలుపులు పోస్టులో వచ్చి పడతాయి! ఎందుకని ఆయన పేరు లిస్టులో కలిపెట్టారు? వీలులేక వెళ్లలేకపోయి, పదిరోజులు తరువాత వెళ్ళినట్లయితే, ఆనాడు ఎత్తిపొడుపు మాటలకు కొదవనేదిలేదు.

పేదవాళ్ల వివాహానికి హాజరుకాకపోతే, అదికూడా అంతబావుండదు. తనజీవితంలో ఎన్నో పెళ్ళిళ్ళు చేయించాడు. ఎంతోమంది కన్యలకు చక్కని వరులను తెచ్చి జోడుకుదిర్చి కలిపాడు. ఇటువంటి పనులకు అంతకొదలేదు. ఆనందంతో ఓలలాడుతూవున్న తల్లిదండ్రులు ఎంతో గొప్పగా—ప్రేమతో "రాఖాలు నిజంగా ఎంతో పెద్దమనిషి! ఆయన

జీవితమే ఒక విశిష్టమైనది...ఎంతో పరోపకార హృదయం" అని అనే
వాళ్లు. కృతజ్ఞతయొక్క సంపూర్ణభావం దుఃఖంగా తాత్కాలికంగా
ఎక్కడికక్కడ సమాప్తమయేది.

నాలాంటి మనుషుల మధ్యలో నా మనసు, నవ నవలాంటే — ఈనాడు మాటి
మాటికీ అపరిచితులైన ఆడపిల్లల సంగతులు మనసులో మెదులుతున్నాయి!
వాళ్ల వేషభాషలూ, హావభావాలూ, ఆలాపనలూ, చదువుసంధ్యలూ,
హాసపరిహాసాలూ — ఏడుపులూ — ఇటువంటివే యింకా ఎన్నో వ్యక్తి
అస్తిత్వాలూ, చంచల ప్రణయానికి వేదనలూ — కష్టాలూ, కలుసుకొని విడిపోయే
అశ్రుపూరిత దృశ్యాలు ఎన్నో కళ్లకు కనిపించినయ్!

మరి — రాఘవ్? పాపం చాలా దొడ్డమనిషి! గొప్ప పరోపకారజీవి!
పిల్లాపీచుకు చదువుచెప్పి, హోటల్ లోనే మనుగడ సాగిస్తున్నాడు.

అయినా, ఈనాడు ఇప్పుడేమయింది? కారణ మేముంది? "దేవతా!
వాళ్ల చాలా తప్పులు జరగవచ్చు. నిన్నొకవేళ కోపగించుకొని, ముఖం
తిప్పుకున్నట్లయితే — నాకు చోటెక్కడ?" అని అడిగింది.

ఒకవేళ ఆమె మాటలు నిజమేనేమో? చోటెక్కడా లేదేమో!
లేనట్లయితే మరి? — వెంటనే ఆయనకు నవ్వు వచ్చింది. వొంటరిగానే
కిలకిలమని నవ్వుతూ "రాఘవులు నిజంగా దొడ్డమనిషి! గొప్ప పరోపకారి
జీ!" అన్నాడు. అతనకు దగ్గరగా ఇంకొకమనిషి వెళ్తూ రాఘవులువేపు
చూసి నవ్వాడు.

రాఘవులు సిగ్గుపడి — ఆ దగ్గర్లో వున్న సందుగుండా గబగబా నడక
సాగాడు.

5

రాఘవులు ఇంటికి రావడంతోనే ఆయనకు రెండు ఉత్తరాలు కనిపించినయ్!
రెండూ పెళ్ళిపిలుపులే! ఒకటేమో వ్రజవిహారిబాబు వ్రాశాడు.
అందులో రేణు పెళ్ళి ప్రస్తుతం ఆగిపోయింది. ఈసంగతి 'కొత్తకోడలుకు
తెలియపరచుము.' అనీ — ఇంకా కొన్ని చిన్న చిన్న సంగతులు వ్రాశాక
చివరికి "నేననేక రకాలైన చిక్కుల్లో ఇరుక్కున్నాను. వచ్చే శనివారం

నేను మీఇంటికి వచ్చి నిదానంగా అన్ని సంగతులూ మాట్లాడతాను." అనీ,—వ్రాశాడు.

రెండో ఉత్తరం యజమాని దగ్గిరించి వచ్చింది. అంటే—తను చదువు చెబుతున్న పిల్లల తండ్రిదన్నమాట! ఆ ఉత్తరంలో ఈసారి అన్నకొడుకు పెళ్ళి అకస్మాత్తుగా ఢిల్లీలో కుదిరిందట! కానీ,—అంతదూరం వెళ్ళడం ఆయన గారికి వీలుపడదట. తను సంపూర్ణంగా నమ్మి, తన బరువునంతా వొప్పజెప్పే నమ్మకమైన మనిషికూడా ఎవరూ లేరట! అందుకని రాఖాలే తన బదులుగా ఢిల్లీ వెళ్ళాలట! ఈ ఆహ్వానం ప్రయాణమై వెళ్ళకుండా పనికాదట. ఆ కారణంతో తనను తొందరగా వచ్చి కలుసుకోవలసిందని" వ్రాసివుంది.

ఇన్నిరోజుల పని పాటలమధ్యలో పిల్లలచదువు పాడైపోతుందనే భావమే ఆయన వ్రాయలేదు. యిందుకు రాఖాల్ కు ఒకనిముషంసేపు సంతోషం కలిగింది.

"ప్రస్తుతం ఆగిపోయింది." ఆ లేమాటకు అర్థం స్పష్టంకాలేదు. అయినప్పటికీ పిచ్చివానితో—దేనికి వెళ్ళేయాత్ర ఆగిపోయింది. ఇందుకే ఆయన పులకరించాడు. రెండోది,—ఢిల్లీప్రయాణం! ఈసంగతికూడా అంత చెడ్డదిగా కనబడలేదు. చూడవలసినవి ఢిల్లీలో అనేక ప్రాచీన స్మృతి చిహ్నాలున్నాయ్! ఇన్నిరోజులనుంచీ తను పుస్తకాల్లో చదువుతూ, ఇతరులకు చెబుతుండడమే కానీ,—కళ్లతో చూడలేదు. ఇప్పుడవన్నీ కళ్లతో చూసే అదృష్టం కలిగింది.

ఆమరునాడు ఉదయాన్నే ఉత్తరంతీసుకుని కొత్తమ్మను కలుసుకునేందుకు వెళ్ళాడు. కొత్తమ్మ నవ్వుతూ, 'ఆ శుభసందేశం తనకుగూడా నిన్ననే అందినదని' చెప్పింది. కానీ,—పూర్తిసంగతులు వినడానికి అధీరురాలయింది. దుర్బలప్రకృతిగల శాంతియుతమైన ఆప్రాణి ఒక్కడే, ఇంత గొప్పబాధను తీసికోగలడా, అని ఆలోచించవలసిందే! నిజంగా ఇదొక ఆశ్చర్యకరమైన గొప్పవిషయమే!

"నిజంగా యిందులో తండ్రికి నేను కొంత సహాయం చేసింది కొత్తమ్మా!......లేకుంటే ఈవివాహం ఆగేదే కాదు." అని రాఖాలు చెప్పాడు.

"నాకాసంగతి తెలియదు...అయితే అవొచ్చునాయనా."

"కానీ,—రేపు ఎటువంటిదో నాకు తెలుసు. నా అనుమానమే నిజమవుతుంది—మళ్ళా చూస్తూవుండమ్మా! రేపాకు మనవాళ్ళ ఆఇంట్లో హేమంతబాబును ఎదుర్కొనే శక్తి ఎవరికీ లేదమ్మా."

కౌశల్య తర్కించకుండానే "ఏమైనా సరే. శనివారం సాయంత్రం నేనుకూడా మీ ఇంటికి వస్తాను రాఖాల్! ఆయనగారు చెప్పేదంతా యీ చెవులతో వినాలని వుంది. ఇంకొకసారి మీ పెదనాన్నగారి పాదధూళి తీసుకునే కోరిక కూడా పూర్తవుతుంది" అన్నది.

కౌశల్య దగ్గర శలవుతీసుకుని రాఖాల్ క్రిందికి దిగివచ్చి, శారద ఇంట్లోకి తొంగిచూశాడు. యథాప్రకారం పిల్లల దగ్గర—కాగితం కలం అడిగి శారద వ్రాసుకుంటూ కూర్చుంది. ఏకాగ్రమైన మనసుతో దస్తూరిని శుద్ధిపరచుకుంటూ వ్యాసం వ్రాసేందుకు సాధనచేస్తూ వుంది. రాఖాలును చూడటంతోనే వ్రాస్తున్నదానిని దాచేందుకు ప్రయత్నించలేదు. ఆనందాశ్చర్యములతో ఆ కాగితం చూపెట్టి "ఇదే నా వ్యాసం!...ఇటువంటి వ్రాతలు మీకు పనికివస్తాయా?" అని అడిగింది.

శారద యింత అందంగా స్పష్టంగా వ్రాస్తుందని రాఖాల్ అనుకోలేదు. సంతోషంతో ప్రశంసిస్తూ "ఇది నేను వ్రాసేదానికన్నా బాగావుంది శారదా! నువ్వింకా బాగా చదవటం వ్రాయటం కృషిచేసి నేర్చుకో! నీ తిండికీ బట్టకూ భయం వుండదు...నీకింకా నలుగురికి పెట్టగల శక్తి వస్తుంది." అన్నాడు.

ఆమాట వినడంతోనే ఆమె ముఖమండలం ప్రశాంతతతో మెరిసిపోయింది. రెండు నిమిషాలవరకూ నిశ్శబ్దంగా చూసి రాఖాల్ పదిరూపాయల నోటు తీసి "ఇది తీసుకుని నీదగ్గర వుంచుకో శారదా!—ఇది నీదే! నేనొక స్నేహితుడి పెళ్ళిచేయించేందుకు ఢిల్లీ వెళ్తున్నాను. తిరిగి వచ్చేప్పటికి పదిపన్నెండు రోజులు పట్టవొచ్చు. అక్కణ్ణుంచి వచ్చాక నీకు వ్రాతపని ఇస్తాను......ఏమంటావ్? ఏమీ ఆలోచించవద్దు" అన్నాడు.

"నాకు డబ్బవసరంలేదు దేవతా! ఇంకా మీరప్పుడిచ్చిన ఆడబ్బే ఖర్చు కాలేదు."

"అదీవుంచుకో! ఇదీవుంచుకో! ఇదికూడా నీకిచ్చే జీతంలో తగ్గిస్తానులే! ఒకవేళ అవసరమొస్తే—ఎవరినడిగి తీసుకుంటావ్?—ఇక నావిషయంలో

నువ్వేమీ ఆలోచించకు. ఎంత తొందరగా పనవుతే అంత తొందరగా వస్తాను. వస్తూనే నీకు పనియిస్తాను."

శారదవద్ద వీడ్కోలు పుచ్చుకొని, రాఖాల్ తన యజమాని ఇంటికి వెళ్ళాడు. అక్కడ కూర్చుని యజమానితో. యజమానురాలితో ఎన్నో సంగతులు మాట్లాడి ఆఖరికి— యజమాని కుటుంబంతోపాటు సావరబందీ నంతా తీసుకుని తను ఆదివారం రాత్రిబండికే బయలుదేరాలని ఆయనగారు నిశ్చయించారు.

ఆఖరికి యజమానురాలు "ఒకవేళ నీ స్నేహితులెవరైనా వుంటే— అనుమానించకుండా నీవెంట తీసుకురా రాఖాల్! ఖర్చుకేమీ ఫర్వాలేదు. పిల్లవాడితరఫున అన్నీ నువ్వేనని బాగా గుర్తుంచుకో! డబ్బూ! పక్కామూ, గుడ్డలూ—వస్తువులూ. సామానులూ, కీ జవాబుదారంతా నీ తలపైన పెట్టాం!" అన్నది.

మొట్టమొదట తారకనాథుడు జ్ఞాపకం వచ్చాడు. ఆయన ఎంతో జాగ్రతగలమనిషి!—అతన్ని తప్పకుండా వెంటపెట్టుకు వెళ్ళవలసిందే! డబ్బు లేకుండా వూరికినే లభిస్తున్న ఇటువంటి అవకాశం పోగొట్టుకోగూడదు. కానీ,—కొంచెం కోపిష్టి మనిషి!—ఈ గుణంలోనే కొంచెం కష్టం! ఢిల్లీలోని ఔచిత్యాలలో, అనౌచిత్యాలలో, ఏదన్నా సమస్య వచ్చినట్లయితే రాజీ కుదర్చడం కష్టమవుతుంది. కానీ..—ఈమధ్య తారకనాథుడు మాష్టరు పదవికోసం వెళ్ళవుంటాడని రాఖాల్ స్వప్నంలోకూడా అనుకోలేదు. ఒకవేళ అతను వెళ్ళేట్లయితే ఒక ఉత్తరం ముక్కన్నా తనకు తప్పకుండా రాసి వెళ్తాడని రాఖాలుకు నమ్మకం!—ఆదివారం ఇంకా మూడురోజులుంది. వీలుగా వుంటే, తారకనాథ్ తనను ఈమధ్యలో కలుసుకోవచ్చు. అంతగా అతనొకవేళ రానట్లయితే—తనే తీరుబడి చూసుకుని ఆయన ఇంటికి వెళ్ళవచ్చుననుకున్నాడు.

ఇంటికి రావడంతోనే రాఖాల్ అనేకపనుల్లో నిమగ్నుడయ్యాడు. అతనసలు ఆడంబరమైన వ్యక్తి! కొంతకాలంనుంచీ అశ్రద్ధతో వున్నందువల్ల ఇల్లంతా పాడుపడినట్లుగా వుంది. తను ఢిల్లీ వెళ్ళేకముందే అన్నీ ఒకసారి సరిచూసుకోవాలి. గట్టి ట్రంకొకటి తీసుకురావాలి! పరాయి దేశంలో తాళంతీసి ఏవస్తువూ దొంగిలించకుండా వుండేట్లు చూడాలి. తను

వియ్యంకుడై వెళ్లాలి! తన హోదాకు తగిన గుడ్డలు బీరువాలో ఉన్నాయో—
—లేవో, లేకుంటే వెంటనే కుట్టించాలి! ఒక్క తారకనాథుణ్ణే కాదు.
గోపాలబాబును కూడా తీసుకువెళ్తే మంచిది. పశ్చిమదేశం వెళ్ళడానికి
ఎంతో కాలంనుంచో ఎదురుచూస్తున్నాడు. డబ్బులేకపోవడంచేత అపుణ్య
సమయం రాలేదు. ఆఫీసులో అడిగి పదిరోజులపాటు సెలవు యిప్పించి
నట్లయితే గోపాలబాబు ఈ సేవను జీవితాంతం వరకూ మరిచిపోడు.
ఇంకొకసారి అమ్మాయి ఇంటికి వెళ్ళిరావాలి! ఎందువల్లనంటే — చిన్నా
పెద్దా. పాటుపాట్లనేం వుంటే వాటి అన్నిటినీ అడిగి కనుక్కోవాలి!...
మరి తనేగా జవాబుదారి?...మార్గదర్శకుల వ్యవధిలో ఇన్ని పనులు ఎలా
చేయగలడో, యేవిధంగా సద్దుబాటు చేసుకురావాలో అతనికేమీ అర్థం
కాలేదు.

శనివారం సాయంకాలం కొత్తమ్మతో, బ్రజబాబుతో తినువుండాలి.
కానీ,—యింకో పక్క చెప్పిన దానికి కలుగదు. ఈ మధ్యలోనే పోస్టాఫీసుకు
వెళ్ళి సేవింగ్సు బ్యాంకులోనుంచి డబ్బు తీసుకుని రావాలి! దగ్గర ఏమీ
డబ్బులేకుండా పెళ్ళికి వెళ్తే ఎన్నో చిక్కుల్లో పడవలసి వస్తుంది.

కుప్పతెప్పలుగా వున్న ఈపనుల్ని చూస్తుంటే, రాఖాల్ కేమీ తోచడం
లేదు. అయినను తారకనాథుడు 'తలుపు తెరవ'మని— కేకవేస్తాడను
కుంటూ ఒకచెవి అటుంచాడు. కానీ,—తారకనాథుడు రాలేదు.

అయినా—అప్పుడే శుక్రవారంకూడా వచ్చింది. ఇంతవరకూ తారక
నాథుని ప్రశ్నించలేదు. మధ్యాహ్నం డబ్బుకోసం పోస్టాఫీసుకు వెళ్ళి
కొంచెం ఎక్కువగానే తీసుకురావాలనుకున్నాడు. ఈమధ్యలో తారకనాథుడు
వొచ్చి తనకు గుడ్డలు లేవంటేనో?—కొంతన్నా అతనికి సర్దవచ్చు!

కానీ,—తారకనాథుడు అప్పుగా కానీ,- ధర్మంగాకానీ పుచ్చుకోడు.
అయినప్పటికీ బలవంతంచేస్తే ఓడిపోతాడని రాఖాలుకు నమ్మకం! ఏమయి
నప్పటికీ కాలాన్ని అనవసరంగా పాడుచేయకూడదు. పోస్టాఫీసునుంచి
తిన్నగా ఒకటాక్సీని పట్టుకోవాలి. తారకనాథుడికి తనమీద కోపంవచ్చిం
దేమో! ఐనా—డబ్బుకు చాలా ఆలస్యమైంది.—ఉదాసీనంగా బయ
టకువచ్చి బండిని మాట్లాడుకుంటున్నప్పుడు పోస్టుబంట్రోతు ఒక ఉత్త
రాన్ని యిచ్చాడు. దస్తూరి తారకునిదే! విప్పిచూశాడు. వర్థమాన

జిల్లాకు వెళ్తూ, కలుసుకోనందుకు విచారాన్ని వెల్లడించాడు. కొత్తమ్మకూ, వ్రజబాబుకూ నమస్కారాలనీ కొద్దిరోజులలోనే శెలవు తీసుకునివచ్చి తనతప్పుకు క్షమాపణకోరుకుంటాననీ వ్రాసి, రేణుకు వివాహం ఆగి పోయిందనే సంగతి తనకు కూడా తెలిసిందనీ వ్రాశాడు.

రాఖాల్ ఉత్తరాన్ని జేబులోపెట్టుకుని భారంగా నిట్టూర్పు విడిచి— టాక్సీబాడుగ నవ్వా మిగిలిందనుకున్నాడు.

ఆ మరునాడు ట్రంకులో తనగుడ్డలన్నీ సర్దుకొంటున్న సమయంలో కొత్తమ్మ వచ్చింది. రాఖాలు నమస్కరించి కుర్చీచూపించాడు. ఆమె కూర్చుంటూ "రేపురాత్రికే ప్రయాణం కామోలు. ఏం నాయనా?" అని అడిగింది.

"అవునమ్మా. రేపురాత్రికే! అందర్నీ తీసుకుని బయలుదేరాలి"

"అక్కణ్నుంచి తిరిగివచ్చేసరికి ఎనిమిది తొమ్మిదిరోజులు పడుతుం దనుకుంటాను."

"అవునమ్మా—"

ఒకనిమిషంపోయాక కొత్తమ్మ "ఎన్ని గంటలవుతుంది రాజా?" అని అడిగింది.

గోడకున్న గడియారంవేపు చూసి "అయిదు గంటలయింది. మీరే ఆలస్యంగా వస్తారని భయపడ్డాను. కానీ,—ఇవాళ పెదనాన్నే ఆలస్యం చేశారు." అన్నాడు.

"అవును...ఆయనగారు వస్తే ప్రాణాలు కుదుటపడినట్లవుతాయి."

"పిచ్చివాడితో పెళ్ళి ఆగిపోయాక—యింకా విచారమేముందమ్మా? పెదనాన్నగారు ఒకవేళ రాకపోయినా, భయంలేదు. నష్టంలేదు."

"కాదునాయనా! అలా అనకు. రేణువిషయమే కాదు. మీ పెదనాన్న గారుకూడా వున్నారుగా!...ఏపనీ చేతకానటువంటి ఆ శాంతపురుషుడు ఒంటరిగా యింతపనీచేసి ఎన్ని బాధలు అనుభవిస్తున్నాడోనని ఆలోచిస్తున్న కొద్దీ, మహాబాధ పడుతున్నాను" అని అంటుంటే ఆమెకళ్లు చెమ్మ గిల్లినయ్.

హేమంతబాబు ముఖం రాఖాలుముందు నాట్యమాడింది. ఇదంత సరళంగా—ఏ గంద్రగోళమూ లేకుండా అయేపని కాదనేమాట నిజం!

"పెళ్ళి ఆగిపోయినమాట నిజమే కానీ.—అది ప్రస్తుతానికి ఆగుతున్నాదో—లేక ఎప్పటికీ ఆగిపోయిందో, ఆసంగతేమీ తెలియలేదు రాజా ?"

"ఎప్పటికీనమ్మా.—ఎప్పటికీ!—పిచ్చివాడి మెడకు రేణును ఎప్పటికీ అంటగట్టలేను. మీరేమీ విచారించవలసిన పనిలేదు."

"భగవంతుడలానే చేయాలి నాయనా! కానీ.—ఏపనికీ పనికిరానటువంటి దుర్బల ప్రవృత్తుల ఈ మనిషినిగురించి ఆలోచిస్తుంటే,—మనస్సుకు మాత్రం శాంతి వుండటంలేదు...రాత్రింబగళ్ళు ఎన్నో పెద్ద పెద్ద భయాలూ, సంశయాలూ కలుగుతున్నాయ్!...అవన్నీ నేనెలా చెప్పగలను ?"

"వెధవాన్ని గాదని నిజంగా దుర్బలుడనే అనుకుంటున్నావాఅమ్మా?—"

"అవును నాయనా. వాడెప్పటికీ దుర్బలుడే! యిందులో అనుమానించవలసిన పనిలేదు."

"దుర్బలుడైన మనిషి—ఇంతగా ధైర్యాన్ని మెదలకుండా సహించి వూరుకుంటాడా అమ్మా? తన జీవితంలో ఆ మనిషి ఎన్నిబాధలు భరించాడో మీకు తెలియదేమో!...నాకు తెలుసు! ఆఁ—అదుగో మాటల్లోనే వచ్చాడు."

తెరిచివున్న కిటికీలోనుంచి రాజ రావటం రాఘవులు చూశాడు. వెంటనే తలుపుతీసి ఒకప్రక్కగా నిలుచున్నాడు. కొత్తమ్మ ఆయనకు ఎదురుగావచ్చి నమస్కరించి పాదధూళి తీసుకుంది.

రాజబాబు చిర్నవ్వునవ్వి, నవ్వుతూ—"రేణు వివాహం వాళ్ళతో జరగకుండా ఆపివేశాను. ఆసంగతి నీకు తెలిసిందా కొత్తకోడలా?" అని అడిగాడు.

"ఆఁ...తెలిసింది. ఆ విషయంలో బాగా గోల జరిగిందనుకుంటాను?"

"అవును. గోల ఎలానూ జరిగేదేగా ?"

"మీకేమో ఏమీ తెలియదు. శాంతమైన హృదయంగలవారు. ఈ వివాహాన్ని ఎలా ఆపగలిగారా, అని ఆలోచిస్తున్నాను."

"నాకు శాంతమంటే యిష్టమే!—ఏ విషయానికూడా, పోట్లాడేందుకు నామనసొప్పుకోదు. ఇది నిజమే! కానీ,—నీ కూతురూ, నువ్వూ

ఈవిషయంలో ఏమీ చెప్పలేదు గనుకనే, ఎంతో కష్టంమీద ఆ బరువు భారమంతా నామీద పడింది. ఒంటరిగా ఆ బరువుభాగాన్ని నేను మోయవలసి వచ్చింది. నాకు నేనేమనుకున్నానో—నాకేమనిపించిందో తెలుసా—కొత్తకోడలూ? 'ఇద్దరూ ఈ ఇంట్లో వున్నట్లయితే ఈ భారమంతా నీకు వొప్పగించి—నేనేదో మూలల్లో బెంచీమీద పడుకుని నిశ్చింతగా ఆరాత్రి గడిపేవాణ్ని! వాళ్ళిందర్నీ మనసులోనే ద్వేషించుకుంటూ, కూనాకు నిజంగా ఆమె ఇక్కడే వున్నట్లయితే—తన నెత్తురు పంచుకుని పుట్టిన బిడ్డకు కలుగుతున్న అన్యాయాలకూ, దుండగాలకూ—అంతనేది ఒకటే ఉండేది. ఆమెముందు ఎవరూ ఏమీ చేయలేరు.' అని అనుకున్నాను."

సవిత ఆయనగారి ముఖాన్ని చూస్తూ కూర్చుంది. అసంగతంతా వివరంగా విందామనే కుతూహలమూ ఆమెకు లేదు. రాఖాల్ కూడా అబాధంగానే ఆశ్చర్యంగా చూస్తున్నాడు. బ్రజబాబుకూడా ఇంతకంటే ఎక్కువేమీ చెప్పలేదు.

అందరూ రెండుమూడు నిమిషాలు మెదలకుండా వూరుకున్నారు. నిశ్శబ్దంగా ఆరెండు నిమిషాలూ దొర్లిపోయినయ్! ఆ తరువాత రాఖాల్ "పెదనాన్నా! మీరివాళ బాగా అలసిపోయినట్లు కనిపిస్తున్నారేం?" అని అడిగాడు.

"దానికూడా కారణముంది రాజా! ఆరేడురోజులనుంచీ వ్యాపారం లోని ఖాతాలతో విసిగిపోతున్నాను"

"అంతా సుఖంగావున్నారా—పెదనాన్నా?"

"అంత బావుండలేదులే." అని సవితను లక్ష్యించి "నీ డబ్బంతా పోయినసంవత్సరమే వ్యాపారంలోనుంచి వేరుచేసి బ్యాంకిలో వేశాను. నా వ్యాపారంలో వుండడంకన్నా, బ్యాంకిలో వుంటేనే మంచిదనుకున్నాను. నేనాలోచించినది నిజమేనని యిప్పుడనిపిస్తుంది. ఇప్పుడా డబ్బులేకపోతే—వ్యాపారం జరగనట్లుంది. కొత్తకోడలూ...."

ఈమారు సవిత ఆయనగారి ముఖంకేసి చూసి "తీసుకుంటే నష్టమొచ్చి మునిగిపోతాయని భయపడుతున్నారా?" అని అడిగింది.

"భయంగానే వుంది...యిప్పుడప్పుడే ఏమీ చెప్పలేను."

సవిత మాట్లాడలేదు.

"మాట్లాడవేం—కొత్తకోడలా?...చెప్పవేం?" అని మళ్ళీ వ్రజబాబు అడిగాడు.

రెండు నిమిషాలు మెదలకుండా వూరుకుని "నేనిప్పుడు ఏమనిచెప్పను? అదబ్బంతా మీరిచ్చిందే—అదబ్బు తిరిగి మీ వ్యాపారంలో పోతేమాత్రం—నా కేంనష్టం?—" అన్నది.

ఆమాట విని వ్రజబాబు తృప్తిపడి క్షణమాగి "నువుకూడా బాగానే చెప్పావు కొత్తకోడలా. అటువంటిపని చేయకూడదు. నీడబ్బు వినకం, నీకే తిరిగియిస్తాను. రేపింకొకసారి యిక్కడికివస్తావా?" అని అడిగాడు.

"మీకొకవేళ సమ్మతముంటే తప్పకుండా వస్తాను."

"మరి....నీ నగలూ—బంగారమో?—"

"మీరు కోపంతోనే ఈమాటలన్నీ అంటున్నారా—యేం?"

వ్రజబాబు జవాబు చెప్పలేదు. అదృష్టంలో ఏదో బాధ వ్యక్తమవుతూ వుంది. "కొత్తకోడలా...వస్తువులవాళ్ళకు, వాళ్ళవస్తువును ఇవ్వడానికి—నేను కోపపడతానని నువుకూడా అనుకుంటూవా?" అని అడిగాడు.

సవిత ముఖం వంచుకు కూర్చుని జవాబు చెప్పలేదు.

"నేనొక్క నిమిషంకూడా కోపగించుకోను కొత్తకోడలా. హృదయ పూర్వకమైన మనసుతో సహజంగానే ఇవ్వాలనుకుంటున్నాను. నీవస్తువులు నీదగ్గిరే వుండాలి. ఆ బరువుమోసే సామర్థ్యమిప్పుడు నాలోలేదు." అని వ్రజబాబు అన్నాడు.

చీకటిపడుతూ వుంది. వ్రజబాబు లేచి నిలుచుని "అయితే మరి వెళ్తున్నాను. రేపు తప్పకుండా ఈవేళకే రా...నాప్రార్థన త్రోసివేయకు కొత్తకోడలా—మరిచిపోకు." అన్నాడు.

రాఖాల్ నమస్కరించి "ఒక స్నేహితుడికి వివాహం చేసేందుకు రేపు రాత్రి నేను ఢిల్లీ వెళుతున్నాను పెదనాన్నా! తిరిగి వచ్చేప్పటికి బహుశా పదిరోజులు పడుతుందేమో?" అన్నాడు.

"మంచిదే. కానీ,—ఇలాగే ఎల్లప్పుడూ యితరులకు పెళ్ళిళ్లు చెయ్యడం తోనే గడుపుతావా రాజా ?...నువ్వుకూడా తొందరగా పెళ్ళిచేసుకో."

రాఖాల్ నవ్వి "నాకు తనపిల్ల నిచ్చేంతటి మూర్ఖుడు ప్రపంచంలో ఎవరుంటారు పెదనాన్నా ?" అని అడిగాడు.

"ఎందుకులేరు రాజా ? అన్నీ ఉడిగిపోయిన నాకే తనపిల్లను ఇవ్వలేదా ? ప్రపంచంలో అటువంటివాళ్ళ కేమీ కొదవలేదు. నన్నుచూసి నీకు పిల్లనిచ్చేమూర్ఖులు ఎందుకనిలేరు ? నీకు నమ్మకం లేదంటావా—చాటుగా పిలిచి మీ కొత్తమ్మను అడుగు. ఆమెకూడా అవునంటుంది. సరే. కొత్తకోడలూ—రేపు తప్పకుండా రా."

సవితముందుకువచ్చి నమస్కరించి పాదధూళి తలమీద చల్లుకుంది. బ్రజబాబు అస్పష్టంగా ఆశీర్వదిస్తూ బయటికి వెళ్ళాడు.

ఆ మరునాడు సరిగ్గా అదేవేళకు బ్రజబాబు సీలుచేసిన ఒక టిన్ను పెట్టెతో వచ్చాడు. సవితకూడా అంతకుముందే వచ్చివుంది. బ్రజబాబు ఆపెట్టెను టేబిలుమీద సవిత కెదురుగా వుంచి "ఇదంతా ... యిన్నిరోజులనుంచీ బ్యాంకిలోనేవుంది. ఈ పెట్టెలో నీ నగలన్నీ ఉన్నాయ్ !—చూసుకో. యిదుగో నీతాలూకు యాభైరెండు వేలరూపాయల చెక్కు ! నాకీనాడు ఈ జీవితంలో యిక ఎత్తుపల్లాలనేవి లేవు. నాతలమీదున్న బరువుభాగ మంతా తగ్గిపోయింది కొత్తకోడలూ." అన్నాడు.

"కానీ,—మీరు ఈ నగలన్నీ రేణు పెట్టుకుంటుందిలే—అని అన్నారుగా ?"

"ఈ నగలు దానివి కావు కొత్తకోడలూ. నీవే ! ఒకవేళ ఆశుభఘడియ ఎప్పుడన్నా వచ్చినట్లయితే, నీ చేతులమీదుగా, నువ్వే ఇవ్వు."

అటు రాఖాల్ మాటిమాటికీ గడియారంవేపు చూస్తున్నాడు. ఆసంగతి కనిపెట్టి బ్రజబాబు "నీ కాలస్యమవుతుందా—రాజా ?" అని అడిగాడు.

రాఖాల్ సిగ్గుపడి "అవును పెదనాన్నా ! వాళ్ళింటికి వెళ్ళి అందర్నీ తీసుకుని స్టేషన్‌కు వెళ్లాలి." అన్నాడు.

"అయితే నేను లేనా?— ఢిల్లీనుంచి నువ్వు తిరిగి రావడంతోనే తప్పకుండా నన్ను కలుసుకోరాజా" అని లేచి ఏదో గుర్తుకు వచ్చినట్లు ఆగి "కానీ,—ఇవాళ మీ కొత్తమ్మ ఒంటరిగా వెళ్లడం బావుండదు... వెంబడి ఎవరున్నా..." అని ఆగాడు.

మధ్యలోనే రంఘాల్ "ఒంటరిగా రాలేదు. ఆమె నౌకరు మోటారుతో అతిథి మంటపంలోనే వున్నాడు." అన్నాడు.

"ఓ...అయితే సరే! సరే...కొత్తకోడలూ, నేను వెళ్తాను."

సవిత ముందుకువచ్చి నమస్కరించి "మళ్ళీ ఎప్పుడు కలుస్తారు?" అని అడిగింది.

"వెళ్లాక కబురుపంపితే—అలాగా!—అయినా ఏమన్నా పనుందా?"

"లేదు—పనేమీ లేదు."

ప్రజబాబు నవ్వి "పనిలేకుండా కాలం వూరికనే చూసేందుకేనా?" అని అడిగాడు.

సవిత జవాబు చెప్పలేదు. తలవొంచుకుంది.

"ఇదంతా అనవసరం కొత్తకోడలూ! నాకోసం నీమనసును కలత పెట్టుకోవద్దు...యింతకూ నొసట ఏమివ్రాసివుందో అదే జరిగితీరుతుంది... భగవంతుడే ఒకవిధంగా దీన్ని పరిష్కరించాడు కూడాను. సుఖంగా వుండాలని నిన్నాశీర్వదిస్తున్నాను...నన్నింకోవిధంగా అపార్థం చేసుకోకు. నేను నిజమే చెబుతున్నాను."

సవిత ఆవిధంగానే తలవొంచుకుంది. ఇక ఆలస్యంచేయకూడదని రాఘాలనుకుని, 'తొందరగా బండిలో ట్రంకుపెట్టాలి' అని అంటూ బయటికి వెళ్లాడు.

సవిత రెండుకళ్ళంటా కన్నీళ్లుకారుతున్నాయ్.

ప్రజబాబు రెండడుగులు ముందుకు వేసి "నువ్వు—రేణును చూడాలనుకుంటున్నావా—కోడలూ?" అని అడిగాడు.

"వొద్దు—ఆవిధంగా నేనెప్పుడూ ప్రార్థించను."

"అయితే మరెందుకని ఏడుస్తావ్? నీకింకా ఏం కావాలి?'

"నేను కోరుకుంది యిస్తారా?"

వ్రజబాబు జవాబు చెప్పలేదు. ఆమె ముఖం వేపు చూస్తూ నిలుచున్నాడు.

"నేను బ్రతికున్నంతకాలం ఏమి చూసుకుని బ్రతికుండమంటారు?" అని సవిత అడిగింది.

వ్రజబాబు ఈ ప్రశ్నకు కూడా జవాబు చెప్పలేదు. ఏమిటో ఆలోచిస్తున్నాడు. అంతలో బయట రాఘాలు మాట్లాడే ధ్వని వినిపించింది. సవిత పైటకొంగుతో కళ్ళు తుడుచుకుంది. ఆ మరుక్షణమే రాఘాలు తలుపు తెరుచుకుని లోపలకు వచ్చి "అమ్మా! 'ఇంకెంత సేపుంటారని' డ్రైవరు అడుగుతున్నాడు. పదండి—మీ పెట్టెను బండిలో పెట్టమంటారా?" అని అడిగాడు.

"నేనిక్కడ్నుంచి వెళ్ళిపోయినే రాజు ప్రాణాలు రక్షించబడేట్లుంది. అతనికి నేనొక అడ్డంకిగా వున్నాను." అని కొత్తమ్మ అన్నది.

రాఘాలు రెండు చేతులూ జోడించి "అమ్మగారి నోటంట ఎప్పుడూ ఇటువంటి మాటలే వస్తుంటాయి! ఢిల్లీ వెళ్ళాలని నాలోపల్లో [illegible]న్నాను. చిన్నప్పటిలాగే మళ్ళీ ఒకసారి అమ్మగారి వొడిలో కూర్చుంటే బావుంటుంది. అప్పుడెక్కడికీ వెళ్ళలేవమ్మా! కొడుకు యింట్లో ఎంత కష్టమున్నా—మాతృదేవతకి పర్వాలేదు." అన్నాడు.

సవిత సిగ్గుతో చచ్చిపోయినట్లనిపించింది. రాఘాలు ఇన్ని అన్న తరువాత తనతప్పునూ, పొరపాటునూ గ్రహించుకున్నాడు. ఒక్క వ్రజబాబు మాత్రం యిది వినలేదు. ఆయన మామూలుగానే "చాలాసేపు గడిచిపోయింది కొత్తకోడలూ! నీ పెట్టెను రాజా బండిలో పెట్టిస్తాను. నే వచ్చేవరకూ అతని ఇల్లు చూస్తుంటాను." అని పెట్టెను తనంతట తానెత్తి రాఘాలు చేతికిచ్చాడు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఎక్కడివక్కడ ఆగిపోయినయ్! రాఘాలు వెనకనే సవిత మెదలకుండా బైటకు వెళ్ళింది.

6

పెళ్లయ్యాక పది పన్నెండు రోజులకు రాఖాలు ఢిల్లీనుంచి తిరిగివచ్చాడు. వియ్యంకుడై తన కర్తవ్యాన్ని నెరవేర్చుకున్నాడని చెప్పడం అనవసరమే! యజమానీ, యజమానురాలూ— రాఖాలు తెలివితేటల్నీ— జాగ్రత్తల్నీ ఎంతో గొప్పగా అభినందించారు.

ఇన్ని రోజులనుంచీ ఢిల్లీలో వుండి వాళ్లదగ్గరే వున్నాడా అంటే—అది కూడా కాదు. ఢిల్లీలోనుండి ఆతను తన శక్తిసామర్థ్యాలను వెల్లడిచేసుకున్నాడు. ఆ కారణంతో పెళ్ళికాని పిల్లల తండ్రులు కొంతమంది రాఖాలుని తమ అల్లుడిగా స్వీకరించేందుకు తయారయ్యారు. అతనికి కొంతమంది తమ తమ పిల్లల్ని చూపించారు. సాధారణులైన కొంతమంది గృహస్థుల కన్యలు పశ్చిమదేశ జలవాయువులు అనుభవించి ఆరోగ్యవంతులై, పెద్ద వయసులోకి వచ్చారట. అనేక కారణాలవల్ల తండ్రులు తగిన అల్లుళ్ళను వెదకి తమ ఋణాన్నుంచి విముక్తులవలేదట! వాళ్ళప్రార్థనలన్నీ విని రాఖాలు "కలకత్తాలోని పెదనాన్నగారినీ, కొత్తమ్మనూ కనుక్కొని ఉత్తరం రాస్తాను" అనిచెప్పి వచ్చాడు.

ఈ గౌరవమూ, కీర్తీ అతనికి కలిగించినవారు నిజానికి యోగేశుడు. వరపక్షమునుండి గుడ్డిగవ్వ ఖర్చులేకుండా, ఢిల్లీ—హస్తినాపురం, లాల్ ఖిల్లా, కుతుబ్ మినార్ చూశాడు. ఆ కారణంతో మిత్రుని పరోపకారానికి కొంత బదులు తీర్చడం ధర్మమైంది. రాఖాలుని మహత్తరమైన వ్యక్తిత్వాన్ని ఢిల్లీవాసుల హృదయఫలకాలమీద ముద్రించాడు.

కొంతమంది "సరేనయ్యా! రాఖాల్ బాబింతవరకూ పెళ్ళెందుకని చేసుకోలేదు?" అని అడిగారు.

యోగేశుడు నవ్వి "అది ఆయన ఇష్టంతో కూడుకున్న పని! మనలాంటి సాధారణమైన వాళ్లతో ఆయన కేవిధమైన సంబంధమూ వుండదు." అన్నాడు.

ఆడపిల్లల తండ్రొకాయన భయపడుతూనే "అయితే, కలకత్తాలో బాబేంపని చేస్తున్నాడు?" అని అడిగాడు.

"స్వంతపనేమీ లేదు." అని నవ్వి "ఆయనగారు చేయవలసిన అవసర మేముంది?" అని అనేవారు.

ఈ మాటకు అనేక అర్థాలున్నయ్!

కలకత్తాలోని గొప్ప గొప్పవాళ్ళు అనేమాటలన్నీ గాథాలు వాలుకే మీదనే వుండేవి. గొప్పింటి ఆడపిల్లలపేర్లన్నీ ఆయనకు గుర్తే! కొత్త బారిష్టర్లపేర్లూ, కొత్త ఐ. సి. యస్. ఉద్యోగుల పేర్లూ అన్నీ కంఠపాఠంగా వుండేవి. పద్మాజోన్. ఉంబర్ నేక్—పటేల్ బెనర్జీ, మొదలైన ఆపేర్లు వింటుంటే, ఎక్కడో పరదేశంలో ఉండేవాళ్లూ, చిన్న చిన్న నాళ్ళూ, బెంగాలీగృహస్థులూ చకితులయేవాళ్ళు!

కానీ —ఇంత కాలంవరకూ ఆయన పెళ్ళి చేసుకోవడం నిషేధించు కున్నాడు. ఈ సంగతి చెప్పడమే కాదు. ఆయన మనసుకూడా నిషేధమే! పెళ్ళంటే ఆయన ఒకవిధంగా భయపడేవారు. ఒకవిధంగా తన అర్థిక అవసను చూసుకునేవారు. ఎవరికైతే అనేకవిధాలైన పరిచయాలు వుంటాయో, ఎక్కువమంది బంధువులుంటారో, లెక్కలేనంతమంది స్నేహి తులుంటారో— అటువంటివాళ్ళంతా ఈ కలకత్తానగరంలో కాపురం చేయడం కష్టమని ఆయనకు తెలుసు! ఏవిధమైన వాతావరణంలో, ఆయన స్వచ్ఛందానుభూర్వకమైన స్వాతంత్ర్యాన్ని — గొప్పతనాన్ని అనుభవిస్తున్నాడో—ఆ సమాజంలోని వాతావరణంలో పనికిరాని మనుష్యు నిలా వుండడం ఆయనకు గిట్టదు. అయినప్పటికీ,—స్నేహితులులేని ఈ జీవితం ఒక్కొక్కప్పుడు కష్టంగానే వుంటుంది. వసంత ఋతువులో, వివాహ మహోత్సవ సమయాల్లో, మురళీస్వరం అప్పుడప్పుడు ఆయన హృదయాన్ని ఆకర్షించి చంచలపరిచేది. పెళ్ళిళ్ళ ఆహ్వాన పత్రికలుచూసి, మనసేదోవిధంగా మారిపోయేది. వార్తాపత్రికల్లో పెళ్ళికాని యువతి ఆత్మహత్య చేసుకున్నట్లు చదివినప్పుడు ఆయన కళ్ళెదుట తెల్లనిముఖం కని పించినట్లుండేది.

ప్రపంచంలో ఎంతోమంది పిల్లలున్నట్లూ, ఆ పిల్లలకు వరులు కొరవై నట్లూ, ఇటువంటి సాధారణులున్నా—అందరిమధ్యా తనొక్కడే ఎవరికీ కనబడకుండా వున్నట్లూ, ప్రపంచంలోని తెల్లని తెరపక్కను తనను

వరమాలతో అలంకరించే కన్య ఎక్కడా లేనట్లూ, మనసులో వూహించుకునేవాడు.

కానీ—ఇవన్నీ క్షణభంగురాలే! మరుక్షణంలోనే ఆవేశం తొలగిపోయేది. వెంటనే ఆయన జాగ్రదవస్థలోకి తిరిగివచ్చేవాడు. నవ్వేవాడు. ఆనంద మనుభవించేవాడు. పిల్లలకు కథలు చెప్పేవాడు. సాహితీ సమాలోచనల్లో భాగం పంచుకునేవాడు. ఎవరన్నా పిలిచినట్లయితే—ఏదో ఒక వివాహమండపానికి వెళ్ళేందుకు తయారయేవాడు. కొత్తదంపతుల చేతుల్లో పూలగుత్తులు పెట్టి ఆశీర్వదించేవాడు.

రోజు తరువాత రోజు ఈవిధంగానే గడుస్తుండేవి! ఇంతకాల మయాక ఢిల్లీ ప్రయాణంతో ఆయన మనోభావం మారిపోయింది. ఈ ప్రయాణం వల్ల ప్రపంచమంటే కలకత్తాలోనే అంతమవదనే యదార్థం బైటపడింది. దీనికి బయటకూడా ఎక్కడైతే బెంగాలీలు వుంటున్నారో వాళ్ళుకూడా సభ్యతగల వాళ్ళేనని, శిష్టాచారులేనని—వాళ్ళూ మనుషులేనని అనుకున్నాడు. రాష్ట్రాలకు తమ పిల్లనిచ్చే తలిదండ్రులుకూడా వున్నారు. కలకత్తాలో ఏ సమాజమయినొక్క, ఏరకమైన పిల్లల సంపర్కంతోనూ, స్నేహంతోనూ వుంటూ వచ్చాడో—ఢిల్లీలోని సాధారణ గృహస్థుల పిల్లలుకూడా ఆరకమైన సంపర్కంతో ఎన్నోరెట్లు అధికంగా కనబడ్డారు. ఆ ఢిల్లీలోని పిల్లల్లో ఒక్కరిని తన భార్యగా పరిచయం చేసినట్లయితే—ఆయన ఈనాడుకూడా సిగ్గుపడతాడు. కానీ,—ఈ కొత్తజ్ఞానం ఆయన్ని ఎంతో ఊరడించి, బలాన్ని, నమ్మకాన్ని యిచ్చింది.

ఆయన ఆలోచించేవాడు భార్యబిడ్డలతో ఎంతో విసుగూ—ఎంతో చీకాకూ వుంటుంది. తిండీ, బట్ట—యింటి అద్దె, ఆతరువాత రోగాలూ, ఏకపులూ—ఎంతో జవాబుదారి వహించే బాధ్యతా మీదపడుతుంది. ఇటువంటి యిబ్బందుల్నీ—అవసరాల్నీ ఆయన ఏవిధంగా పూర్తిచేస్తాడు!

అన్నిటికంటే ఈ ఆలోచనలకు రూపాన్ని కలిపించి ముందుగా గాయాన్ని కలుగచేసిందల్లా ఒక్క శారదే! సముద్ర మధ్యభాగంలో గిలగిల కొట్టుకుంటూ, ఏనాడయితే శారద తనను ఆశ్రయంగా చేసుకుని పట్టుకుందో, ఆనాడు తను అభయమిస్తూ "భయమేమీ లేదు...ఇవాళ్టినుంచే

నీ బరువుభారాలన్నీ నామీద వున్నయ్!" అని చెప్పాడు. ఆ మాటను నమ్మి శారద ఆస్పత్రినుంచి ఇంటికి వచ్చింది.

ఈమారు తన ఆలోచనలన్నీ పటాపంచలైనట్లనిపించాయ్!...ఇప్పుడు తను అసమర్థురాలు కాదనీ, అంతకన్నా దుర్బలురాలు కాదనీ మనసులోతోచింది. ప్రపంచంలో అందరిలానే తనూ ఎన్నో చేయగలదు.

ఈ కొత్తచైతన్యంతోనే అతను తిన్నగా శారదను కలుసుకునేందుకు వెళ్ళాడు.

ఇంటికి తాళంవేసివుంది. ఒక చిన్నపిల్లవాడు అక్కడే ఆడుకుంటున్నాడు. ఆయన్ని చూడడంతోనే "తక్కయ్య పైకి అత్తగారిదగ్గరకు వెళ్ళింది...ఈరాత్రి మాకందరికీ అక్కడే విందుభోజనాలు." అని వాడు చెప్పాడు.

రాఖాలు పైకివెళ్ళాడు. విందుకు కావలసినవన్నీ త్వరత్వరగా తయారు చేస్తున్నారు. రమణిబాబు అకారణంగా నవ్వుకుంటున్నాడు. శారద పైటకొంగు నడుముకుచుట్టుకుని వస్తువులన్నీ సరిచేస్తూవుంది.

రాఖాలుని చూస్తూనే రమణిబాబు తన ప్రాణాలన్నీ కుదుటపడినట్లుగా "రాజా—వచ్చావా? కొత్తకోడలూ...!" అని కేకవేశాడు.

పవిత్ర ఎక్కడో పనిచేసుకుంటున్నదల్లా ఈకేకవిని వచ్చింది. రమణబాబు నిట్టూర్పు విడిచి "బ్బ! ఇప్పుడు ఒకవిధంగా రక్షింపబడి పోయాను. చూడు రాఖాల్ వచ్చాడు. ఇక ఈ బరువంతా మళ్ళీ పోయాలోయ్ తమ్ముడూ!" అన్నాడు.

"ఇదికూడా ఒకందుకు మంచిదేఅయింది. యిప్పుడికమళ్ళీ గదిలో పడుకో!—మేమే ఇదంతా చేసుకుంటాం" అని పవిత్ర అన్నది.

శారద ముఖం తిప్పుకుని నవ్వుతూ "మీరెప్పుడు వచ్చారేం?" అని అడిగింది.

"నిన్న—"

"నిన్నా—! మరి నిన్ననే ఇక్కడికి రాలేదేం?"

"ఎన్నో పనులున్నయ్!—అందువల్ల రాలేకపోయాను. వినా, తీరుబడి కావొద్దూ?"—

సవిత నవ్వుతూ "చనిపోతూంటే రక్షించావు కనుకనే నీ మీద ఆయమ్మాయికంత చనువు—" అన్నది.

శారద నవ్వుతూ నవ్వుతూ మిఠాయిపళ్ళాన్ని తీసుకొని వెళ్ళింది. రాఖాల్ రమణిబాబుకు నమస్కరించి, కొత్తమ్మ పాదాలు ముట్టుకుని "ఇవాళ ఈ కోలాహల మెందుకమ్మా?" అని అడిగాడు.

సవిత నవ్వుతూనే "ఊరికినే నాయనా—" అన్నది.

రమణిబాబు ఆమెవంక చూసి "ఊరికినేనా?...భలే! ... ఎవరన్నా నమ్ముతారా?" అని రాఖాలుతో "ఈమెగారు సగం ఖరీదుకే పెద్ద ఆసామీ కొన్నది. అందుకనే ఈవిందు.....మానింగ్ ఫ్లూర్‌లోని పాటనక్ కలకత్తాకు వచ్చాక. పి. సి. ఘోషాల్ అనే పేరెప్పుడన్నా విన్నావా? వినలేదు కదూ? ఆయన గారిని ఇవాళ రాత్రికి యిక్కడే చూస్తావు. కోటీశ్వరుడు! అటువంటివాళ్ళు ఇంకా ఎంతోమంది వస్తారు. మా ముఖ్యమైన స్నేహితులు, వకీళ్ళు, ఎటుర్నీలూ, ముగ్గురు నలుగురు బారిష్టర్లుకూడా వస్తారు. చక్కని పాటలూ ఆటలుకూడా వుంటాయ్. ప్రస్తుతం కలకత్తాలో 'మాలతీమాల' చాలా బాగా పాడుతుంది. ఆమె పాడుతున్నప్పుడు విన్నట్టయితే ఎంతో ఆనంద పడతావు" అన్నాడు.

సవిత ఆయన్ను ఆపబోతూవుంటే ఆయన "చెప్పనీయరాదూ? ఇందులో దాయడానికేముంది?" అని రాఖాలువేపు చూసి "ఈమెగారి అదృష్టం చూశావా? వూళ్లో వున్నప్పుడు ఎవరికో కొంతడబ్బు అప్పిచ్చిందట. అది వసూలవటం గత్యంతరం లేకపోయినా, ఆఖరికి ఇచ్చిన వేళా విశేషం వల్ల వసూలయింది. బికారీవాడు...వొట్టి బీదవాడు. నువ్వెప్పుడన్నా విన్నావా? చెప్పు!—అదృష్టమంటే గొప్పదికాదూ?—భయంతో ఎంత ఇదిగా లెక్కపెట్టాడనుకున్నావు?...కానీ, పూర్తిగా ఇవ్వనేలేదు. పదివేలకు తక్కువే! నాముందు నీళ్లు నములుతూ "బాబుగారూ! ఇంతటితో మన్నించి దయచూపాలి." అని అంటే— నేను 'ప్రభువుగారికేం ఇవ్వగలను? దేహమూ, మనసూ—ధనమంతా ప్రభువులదే' అని అంటూ, ఈ వ్యంగ్యానికి ఆనందిస్తూ 'హి...హి...హి' అని నవ్వాడు. రాఖాల్ సిగ్గుతో ముఖం ఒక ప్రక్కకు తిప్పుకున్నాడు.

రమణిబాబు నవ్వుతూ వెళ్లాక సవిత "చాలా ఆలస్యమైంది నాయనా! ఇక్కడే స్నానంచేసి కొద్దోగొప్పో తిను. యిప్పుడింక ఇంటికేం వెళ్తావు? సాయంకాలం నువ్వు చేయవలసిన పనులు ఎన్నో వున్నయ్" అన్నది.

"అమ్మా! నేను పనులంటే ఎప్పుడూ భయపడను. కానీ,—ఇప్పుడింక వుండలేను. ఒకసారి నాన్నగారింటికి వెళ్ళిరావాలి."

"రేపు ప్రొద్దున్న వెళ్ళకూడదా నాయనా?"

"కాదమ్మా —"

"మరి—ఎన్నిగంటలకి తిరిగివస్తావో చెప్పు?"

"తప్పకుండా వస్తాను గానీ,—సరైన టైం చెప్పలేనమ్మా."

"అయితే తారకనాథుడు ఇప్పుడిక్కడ లేడా?"

"లేడు. ఆయన హెడ్‌మాస్టరు పనిచేయడానికి వెళ్లాడు...ఒకవేళ ఇక్కడున్నా రాడమ్మా."

అతని ఈ మాటలభావమూ, యీ పరిస్థితీ చూసి—సవిత అతన్ని సంతోషపెట్టేందుకు "అతనిమీద కోప్పడవద్దు రాజా!—అతని స్వభావమే అంతే—" అన్నది.

ఈ వకాలాతుకు రాఖాలు మండిపడి "లేదమ్మా! నాకు కోపమేమీ లేదు. ఏమీ తెలుసుకోలేని ఒక మూర్ఖుడిమీద కోపందేనికి?" అని ఆయన మెట్లుదిగుతూ, దిగుతూ మనసులోనే "మనసులో కృతజ్ఞతాభావం వుంచుకోవడం సరళమైన పనికాదు" అని అనుకుంటూ వెళ్ళాడు.

కొత్తమ్మకు అప్పుతీర్చిన మనిషి పేరు రమణిబాబెరుగడు. అయినప్పటికీ తనయందు ఆ ఉదాసీనమానవునికి విరుద్ధంగా, వ్యంగ్యంతో కూడిన అటువంటి భావను మాట్లాడే రమణిబాబును ఆయన క్షమించడు. అసలు కొత్తమ్మ ఏమీ అనకపోవడమే అందులోని ఆనందం!—ఆ కారణంతోనే ఆమె మెదలకుండా వింటూ వూరుకుంది.

బహూబజారులో ట్రాం దిగి, ఆ వీధిలోని వ్రజవిహారిబాబు ఇంటికి ఎదురుగా రావడంతోనే ఆయన కళ్ళు మసకతో తెర కమ్మినట్లయింది. తను పొరపాటుగా యింకొకరి ఇంటిదగ్గరకు వచ్చినట్లయింది. తలుపుకు

పెద్ద తాళం వేసి వుంది. పై కిటికీలన్నీ మూసి ఉన్నాయి! ఎదురుగా ఒక పెద్దబోర్డు వ్రేలాడుతూవుంది. దానిమీద 'అద్దెకు ఇవ్వబడును' అని వ్రాసి వుంది. కొన్ని నిముషాలు పిచ్చివానిలా నిలబడి చూసి, మళ్ళీ తనను తాను సంబాళించుకుని ఆమలుపులోని దుకాణందగ్గరకు వచ్చాడు. ఆదుకాణ మతను చాలకాలంనుంచీ అక్కడ వుంటున్నాడు. వీధిలోని వాళ్ళంతా అతనిదగ్గరే సరుకులు కొంటూ వుంటారు. "నకద్వీప్! పెదనాన్నగారింటి మీద ఈ బోర్డేం?" అని రాఖాలతన్ని అడిగాడు.

నకద్వీపుడు రాఖాలుని దగ్గరకు పిలిచి "మరి మీకేమీ తెలియదా రాఖాల్ బాబూ?" అని అడిగాడు.

"లేదు. నేనిక్కడ లేను—"

"బాకీ తీర్చడానికి బాబుగారు ఇల్లును అమ్మివేశారు."

"ఇల్లును అమ్మివేశారా?—అయితే వాళ్ళంతా ఎక్కడున్నారు?"

"యజమానురాలు తన దాసీదాన్ని తీసుకుని అన్నగారింటికి వెళ్ళి పోయింది. బాబుగారేమో కూతురుతో అద్దెఇంట్లో వుంటున్నారు."

"ఆ ఇల్లెక్కడో నీకు తెలుసా?"

"తెలుసు." అని చేత్తో "ముందుకు తిన్నగా వెళ్ళు - ఎడమవేపున ఒక సందుకనబడుతుంది. ఆ సందులో రెండు మూడిళ్ళకు ముందుగా వుంటుంది. పదహారవ నెంబరు." అని చెప్పాడు.

పదహారవ నెంబరు వెదకి రాఖాల్ తలుపుకొట్టాడు. దాసీది తలుపు తెరిచి రాఖాలును చూసి ఏడ్చింది.

"పటిల్ తల్లీ! పెదనాన్నగారెక్కడవున్నారు?" అని రాఖాలడిగాడు.

"పైన వంటచేస్తున్నారు."

"అయితే వంటమహరాజ్ లేడా?"

"లేడు."

"నౌకరులో—?"

"ఒక్కడుమాత్రమే వున్నాడు. అతను మందుతేవడానికి వెళ్లాడు."

సవిత

"మందా—! మందెవరికి ?"

"అమ్మాయిగారికి జ్వరంవస్తోంది."

"జ్వరానికేముందిలే. ! ఐనా—ఎన్నిరోజులనుంచీ వస్తోంది."

"నాలుగు రోజులనుంచీ జ్వరంతోనే వుంది—"

క్రింద తడిగావున్న వరండాలో సామానంతా చెల్లాచెదరుగా పడి వున్నది! మెట్లన్నీ శిధిలమైపోయినయ్. రాఖాల్ మెల్లిగా పైకివెళ్లాడు. తన కెదురుగా ఒకమూల ఇనపకుంపటి వెలుగుతూవుంది. దానిముందు చెమటతో వ్రజబాబు కూర్చునివున్నాడు. అన్నం వండినట్లుగావుంది. దానితోపాటే వ్రజబాబు ముఖం అక్కడక్కడ మసితో—మచ్చలతో వుంది. కూరకూడా మాడువాసన వేస్తువుంది. అన్నం కూడా మాడు వాసన కొడుతూవుంది.

రాఖాలును చూస్తూనే తన సిగ్గును కప్పిపుచ్చేందుకు వ్రజబాబు "చూడు రాజా—ఫటిక్ తల్లి పనులు చూశావా ! కుంపటి అంచు కనిపించకుండా బొగ్గు వేసింది నాకెలా తెలుస్తుంది ? అన్నమెలా వుడికిందోగాని, కొంచెం మాడు వాసన కూడా వేస్తుంది." అన్నాడు.

"పోనీయండి...మీరిక అక్కడ్నుంచి లేవండి పెదనాన్నగారూ ! పన్నెండు కావస్తోంది. నేనింతలో అన్నం వండుతాను. కూరచేయటానికెంతకావాలి—పదినిమిషాల్లో అంతా తయారుచేస్తాను. ఐతే, రేణెక్కడికెళ్లింది ?" అంటూ రాఖాల్ దగ్గరేవున్న గదిలోకి వెళ్లేసరికి రేణు మంచం మీద మెదలకుండా పడివుంది. రాఖాల్ను చూడడంతోనే ఆమెకళ్లు చెమ్మగిల్లినయ్ ! తనుతాను సమ్మాళించుకుంటూ "పిచ్చి గాదా ఏడుస్తా వెందుకు ? జ్వర మెవరికీ రాదా ? రెండు రోజుల్లోనే తగ్గుతుందిలే ! నేనింకా చనిపోలేదులే—రేణూ ! నీకేమీ భయంలేదమ్మా—లే ! లేచి కూర్చుని ముఖమూ కాళ్లూ కడుక్కో ! గుడ్డలు మార్చావా ?" అని రాఖాలడిగాడు.

రేణు తల ఎత్తడంతోనే రాఖాల్ గట్టిగా "ఫటిక్ తల్లీ! అమ్మాయి గారికి సగ్గు జావ ఇచ్చి వెళ్లు ఎంతో ఆలస్యమైంది." అని కేకవేసి— ఆమె వచ్చాక "అన్నం మాడిపోయింది. యిప్పుడది ఎందుకూ పనికిరాదు. నీకూ, నాకూ—మధుకూ, పెదనాన్నగారికీ సరిపోయినన్ని బియ్యాన్ని

చెరుగు. నేను స్నానంచేసి వస్తాను. సరే—యింట్లో ఏమిన్నా కూరగాయ లున్నాయా ?" అని అడిగాడు.

"ఉన్నయ్—"

"అయితే—అవి తొందరగా కోసివ్వు. యింకా కొంచెం కూరకూడా చేయాలి. ఒక్క కూరతోనే ఆకలి చల్లారదు."

దండెంమీద ఆరుతూవున్న గుడ్డల్లోనుంచి ఓ ధోవతి తీసుకుని క్రిందకు దిగుతూ "పెదనాన్నా ! పూజలో ఆలస్యంచేస్తూ కూర్చోకు. రేణూ, నేను స్నానంచేసి వచ్చేప్పటికి నువ్వు జాగ్రత్తమ్మా !—మధు ఒకవేళ వచ్చినట్లయితే..." అని అంటుంటే నిశ్శబ్దంగావున్న ఆ ఇంట్లో నాలుగు మూలలా హాసహాసాలు మిన్నుముట్టినట్లనిపించాయి.

స్నానాగారంలో దూరి రాఖాల్ లోపల గడి వేసుకుని, నీళ్ళతో తడిసిన నేలమీద చతికిలబడి తలపట్టుకుని బావురుమని ఏడ్చాడు. తన చిన్నతనంలో అకస్మాత్తుగా తల్లిదండ్రి కలరావల్ల చనిపోయినపుడు కూడా అతనింత యిదిగా ఏడవలేదు ఎందుకో మనసారా ఏడ్చాడు. హృదయం కొంచెం తేలికయినతర్వాత వొంటిమీద మూడునాలుగు చెంబుల నీళ్ళు పోసుకుని, ధోవతిమార్చుకుని ముఖంలో విచారభావమేమీ కనిపించనీయకుండా బైటికి వచ్చాడు. ఒక క్షణంక్రితం తలుపుగడియ వేసుకుని భూమిమీద చతికిలబడి ఏంచేశాడో—ఎవరికి తెలుసు ?

వంటచేయడం రాఖాలుకు బాగా తెలుసు. ప్రతిరోజూ తనవాటు తనే చేసుకునేవాడు. చూస్తుండగానే వంటలన్నీ కొద్దిపాటి కాలంలో తయారు చేశాడు. పూజా పురస్కారాలుకూడా తొందరగానే అయినయ్! అందరికీ వడ్డించి వాళ్ళతోపాటు తనూ తిన్నాడు. భోజనాలు పూర్తయేసరికి మూడుగంట లయింది.

ఇదంతా రేణుచూస్తూనేవుంది. వొంట్లో బలంలేకపోయినా "రాజు అన్నాయ్ ! నువ్వు మమ్మల్నందర్నీ ఓడించావు. ఆడవాళ్ళకన్నా నీదగ్గర చాకచక్యం ఎక్కువవుంది. నిన్ను పెళ్ళిచేసుకున్నామె ఎంతో సుఖపడుతుంది. అదృష్టవంతురాలవుతుంది. ఐనా—అన్నాయ్ ! నువ్వు పెళ్ళిచేసుకోవా ?" అని అడిగింది.

రాఖాలు నవ్వి "వివాహం ఎలాచేసుకోనమ్మా! అంత అదృష్టవంతురాలు దొరికినా వివాహంకాదు." అన్నారు.

"కాదు. యిదంతా కాదు. తప్పకుండా నేనీసారి నాన్నగారికి చెప్పి. నేనే చేయిస్తాను."

"మంచిదేగా! కానీ, అంతకుముందు నువ్వు మంచంమీదనుంచి లేచి వస్తేనేగా ఇదంతా అయేది? డాక్టర్ వినోద్ ఏంచెప్పారు? జ్వరం ఎప్పటికి తగ్గుతుందని అన్నారు?—"

దాసీది దగ్గరేవుంది. "డాక్టరుగారు మొన్ననగా వచ్చారు. కానీ,— ఇవాళింకా రాలేదు. ఆ మందొకటే వాడుతున్నారు." అన్నది.

ఆమాటవిని రాఖాలు మెదలకుండా వున్నారు. ఆయన ముఖాన్ని చూసి రేణు "ప్రతిరోజూ మందుమారుస్తే మాత్రం లాభముంటుందా యేం? ప్రతిరోజూ డాక్టరుని పిలిచి క్వినాయిను యిస్తుంటే జ్వరంతగ్గుతుందా? నాకు ఈమందుతోనే నయమవుతుందిలే! మీరేచూస్తారుగా!" అని అన్నది.

రాఖాలేమీ మాట్లాడలేదు. జీవితం జరగదనే కష్టమనుకున్న ఈ రోజుల్లో తండ్రిదగ్గరున్న ఆ నాలుగైదురూపాయలుకూడా ఖర్చుపెట్టించడం బావుండదని రేణు అనుకుంది కాబోలు!

"నువ్విప్పుడే వెళ్తావా అన్నాయ్—" అని రేణు అడిగింది.

"అవునమ్మా!— రేపు ప్రొద్దున్నే మళ్ళీ వొస్తాను."

"తప్పక వస్తావు కదూ?"

"తప్పకుండా వస్తాను రేణూ! నేను వచ్చేంతవరకూ నాన్నగారిని వంటింట్లోకి వెళ్ళనీయకు."

రేణు ఎంతో మెచ్చుకుని "రేపు నాకు జ్వరంరాకుంటే నేనే వంట చేస్తాను." అని చెప్పింది.

"వద్దమ్మా. ఏమాత్రంకూడాచేయవద్దు."అని దాసీ దాన్ని చూసి "జాగ్రత్త నేను రాకముందే రేణుకు వంటింట్లోకి వెళ్ళనిచ్చావంటే, బావుండదు." అంటూ బయటికి వచ్చారు.

డాక్టరు వినోదు ఆవీధి చివరలోనే వుంటున్నారు. ఆ మేడ క్రింది భాగంలో డిస్పెన్సరీ వుంది. పైభాగంలో ఆయన వుంటున్నారు. డిస్పెన్సరీలోనే ఆయన కలిశారు.

"డాక్టరుగారూ! రేణు జ్వరమేమిటి? ఇంతవరకూ తగ్గలేదేం?" అని ఆయన్ని చూడటంతోనే రాఘవులు అడిగారు.

"ఏదో సాధారణమైందే! కానీ,—ఇంతవరకూ తగ్గలేదు. ఏ జ్వరమైందీ తీర్మానంగా చెప్పలేము! ఒకటి రెండు రోజుల్లోనే తేలిపోతుంది."

వినోదబాబు ప్రజాహరిబాబుకు 'ఇంటి డాక్టరు' ఆ తరువాత ప్రస్తావన ఆగిపోయింది. ప్రజాబాబుకు కలిగిన ఈ ఆకస్మిక ఆపదవిషయం మాట్లాడి తన విచారాన్ని తెలియచేస్తూ "నువ్వు కూడా వచ్చావు గనక యిప్పుడు భయమేమీ లేదు. నేను రేపు ప్రొద్దున్నే అమ్మాయిని చూసేందుకు వెళ్తాను." అన్నారు.

"తప్పకుండా వెళ్ళండి డాక్టరుగారూ!—ఇక్కడికి వచ్చి పిలవడానికి కూడా ఎవరూ లేరు."

"పిలిచేవాళ్ళ అవుసరం లేదు. నేనే స్వయంగా వెళ్తాను."

అక్కణ్ణుంచి రాఘవులు ఇంటికివచ్చి మంచంమీద పడుకున్నారు. ఈ నాడు ప్రజాబాబుకు కలిగిన దుస్థితినిగురించి మనసులో దిగులుపడుతూ వుంది.

ఎంత గొప్ప విచారస్థితిలోకి వాళ్ళు వచ్చిచేరారు!—ఈ విషయాన్ని గురించి యింతవరకూ ఆలోచించనేలేదు. విరసమైన ఆ ఇంట్లో ఒంటరిగా వున్నందున అవన్నీ ఆలోచిస్తున్నకొద్దీ కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి!—ఈ కష్ట సముద్రానికి దరిదాపు లేనట్లుంది? ఈ కష్టకాలంలో పెదనాన్నగారికి తను చేయదగిన సేవా, సహాయమేమిటో తనకేమీ పాలుపోవడం లేదు. రెప్పపాటుకాలంలో యిదంతా ఏవిధంగా జరిగిందో తనకే తెలియడం లేదు. పైగా రేణు జబ్బులో వుంది. ఆవీధంతా 'టైఫాయిడ్'లో మునిగి వుండడం తనకు తెలుసు! డాక్టరు చెప్పేమాటల్లో కూడా ఈ ధ్వనే వినబడుతుంది! ధైర్యంచెప్పేవాళ్లు కానీ, సానుభూతి చూపేవాళ్లు కానీ లేరు. వాళ్ళదగ్గర డబ్బుకూడా లేనట్లుంది. ప్రజాబాబులాంటి మనిషి జీవితాన్ని మొదటినుంచీ చివరవరకూ ఆలోచించి చూశాడు. ప్రపంచంలో

ధర్మ బుద్ధీ, భగవద్భక్తీ—సాధుత్వమూ మొదలైనవన్నీ తిరస్కార పూరితా
లనిపించింది. ఢిల్లీనుంచి వచ్చేసరికి తన దగ్గరకూడా ఏమీలేదు. పోస్టా
ఫీసులో తనకున్న డబ్బు ఒక్కరోజుకు కూడా చాలదు. రేణును తన
చేతుల మీదుగానే పెంచాడు. కానీ,—అంతమాత్రంతో ఏమవుతుంది?
యిప్పుడామెకు చికిత్స చేయించాలి. సుందూ మాకోసం ప్రజారావుకు
తను అడగాలా? పాపం, ఆయన దగ్గర పైకం లేకుంటేనా?—అప్పుడే
మవాలి? తను చదువు చెబుతున్న కుటుంబీకులు గొప్పవాళ్ళే! తనకు
స్నేహితులున్నమాట యథార్థమే! కానీ—వాళ్ళదగ్గర చేయి జాపి, అడ
గడం అనవసరమే! గొప్పగొప్ప కుటుంబీకులనేకమంది తననే బాకీఅడు
క్కున్నారు. ఆడబ్బుసంగతి తను మర్చిపోయాడు.

ఆలోచిస్తుండగా మధ్యలో కొత్తమ్మ గుర్తుకు వచ్చింది.

అయినా—క్షణంలోనే ప్రకాశవంతమైన ఆకిరణంకూడా ఆరిపోయింది. ఆమె తలుపు దగ్గరకువెళ్ళి—యాచించటం అని ఊహించుకునే సరికి ఆయన హృదయం చివుక్కుమంది 'ఎందుకు వాయనా?'— అని అమ్మగారడిగితే తనేమని జవాబు చెప్పాలి? కాదు...యిలాకాదు. మరింకేవిధమైన ఉపాయంకూడా తనకు కనిపించలేదు. ఏవిధంగానైనా దారి వెదకాలి.

పనిమనిషి వచ్చి వంటవిషయం అడిగింది. ఒకచోట విందుకు వెళ్ళాలని పనిమనిషిని పంపాడు.

పనిమనిషి వెళ్ళడంతోనే ఆయన కూడా లేచి ఇంటికి తాళంవేసి బయలుదేరాడు. ఆయన శృంగార ప్రియుడు, వేష భాషణాలలో కొంచెంలోటు కనిపిస్తే ఆయనకెంతో దిగులుగా వుండేది. అయినప్పటికీ ఆవిషయం గుర్తులేనట్లుగానే, కూర్చున్న విధంగానే లేచివెళ్ళాడు.

కొత్తమ్మగారింటికి చేరేప్పటికి చీకటిపడింది. గేటుముందు కొన్ని కార్లు వున్నయ్! ఎలక్ట్రిక్ దీపాలు వెలుగుతున్నయ్! రెండో అంతస్తులోని పెద్ద గదిలోనుంచి పాటకచేరీ వినిపిస్తూంది. యజమానురాలు పనిపాటల్లో మునిగిపోయివుంది. అతిథులైన పెద్దపెద్దవాళ్ళను సత్కరించడంలో అలస్యం జరగకూడదేమో!— ఏమేమిటో ఆమె సర్దుతూవుంది. రాఘవులును చూడటంతోనే క్షణంసేపు నిశ్చబ్దమై "ఇక్కడికి వచ్చేందుకు నీకిప్పుడే తీరిందన్నమాట?" అని అడిగింది.

ఆనాడు చూసిన కాంతమ్మకు అంత ఇదివరకప్పటికూ మారలేదు. ఎంతో ఖరీదుగల కాంతచీరనూ, యింకా తెచ్చిపెట్టుకున్న శృంగారంతో ఆమె వయసు పద్దెనిమిది సంవత్సరాలు వెనక్కుపోయినట్లున్నయ్! మూర్ఖుడిలా రాఘవులు ఆమెను చూస్తున్నాడు. నోట్లోనుంచి ఏమాటా పెకిలిరాలేదు. కాంతమ్మ తర్వాత "పనిపాట్లల్లో నువ్వు కొంత సహాయం చేయాలనీ నువ్వు కూడా యింటిలో చేయి చేసుకోవాలనీ చెప్పాను. నువ్వేమో చీకటి పడ్డాక వచ్చావా?" అని అడిగింది.

రాఘవులు వినయంగా "అమ్మా! పనుల్లో చిక్కుకున్నందువల్ల రాత్రికి పోయాను. ఏమా.— నేను రాకపోయినందువల్ల పనులేమీ ఆగలేదుగా?—" అన్నాడు.

"లేదు. పనులేమీ ఆగలేదు. నువ్వు వెళ్ళేప్పుడే నాకు తీరుబడి లేదంటే బాగుండేది" అని అంటుంటే — ఆమె స్వరంలో విసుగుదల కనిపించింది.

"తీరుబడి వుండదని నాకప్పుడు తెలియదమ్మా." అన్నాడు.

కాంతమ్మను ఎవరో పిలిచారు. ఆమె వెళ్ళింది. అయిదునిమిషాలయాక వచ్చి రాఘవులు ఎక్కడ నిలుచున్నాడో అక్కడేవుండడంచూసి "నిలుచున్నావేం రాజా— వెళ్ళికూర్చో" అన్నది.

రాఘవులు నోరుకదపలేకపోయాడు. చివరకు మెల్లిమెల్లిగా "ఒక స్వంత పనికోసం నీదగ్గరకు వచ్చానమ్మా! నా వాళ్ళ కొంతపైకంతో అవసరం కలిగింది." అన్నాడు.

సవిత చకితురాలై చూస్తూవుంది. కొంచెంసేపయాక "డబ్బా? డబ్బు నాదగ్గరేదీ రాజా! ఉన్నదంతా సరుకులు తెప్పించేందుకు సరి పోయింది." అన్నది.

"ఏమాత్రంకూడా లేదా అమ్మా?"

"లేదనే అనుకో! అక్కడక్కడ చూస్తే రెండు మూడు దొరకవచ్చు. కానీ,— నాకంత తీరుబడి ఎక్కడుంది?"

శారద పనుల్లో మునిగికూడా ఇదంతా విని పనివొదిలిపెట్టి "నాదగ్గర పదిరూపాయలున్నాయ్!— తెమ్మంటారా?" అని అడిగింది.

ఒక్క క్షణంసేపు ఆమె ముఖంవేపు చూసి "నువ్వు దబ్బిస్తావా ? సరే— తీసుకురా" అని అన్నాడు.

"మన్మా అక్కగారిదగ్గర డబ్బు చాలావుంది. ఏదన్నా వొస్తువు తాకట్టుపెడితే ఆమె ఇస్తుంది." అని శారద తిరిగి చెప్పింది.

"నన్నామె దగ్గరకు తీసుకొని వెళ్తావా శారదా ?"

"తీసుకువెళ్ళడంలో ఏముంది ! ఆమె ముసలిదేలే ! కానీ,— నాదగ్గర తాకట్టు పెట్టడానికి వెండి బంగారాలేమీ లేవు."

"అయితే పద."

"రా—"

ఇద్దరూ వెళ్తూంటే వెనకాలనుంచి సవిత "రాజా! అన్నం తినకుండా అటునుంచి అటే వెళ్ళవద్దు" అన్నది.

రాఘవులు ఆమె వేపు తిరిగి "సావిత్రమ్మా! ఇవాళ ఆలస్యంగా తిన్నాను. ఆకలి కావడంలేదు. నన్ను ఇవాళకు క్షమించు." అని శారద వెనకాలే దిగి వెళ్ళాడు. సవిత ఇంకేమీ ఆటంక పరచలేదు.

రాఘవులు వెళ్ళాక శారద చిన్నా—పెద్దా పనులన్నీ పూర్తిచేసుకుని పైకి తిరిగి వెళ్తూంటే, సవితవచ్చి తన పక్కమీద పడుకుని "కొన్ని ఆకులు ఇటివ్వమ్మా—" అని పిలిచింది.

అటువంటి అభ్యాసం శారదకు ఎప్పుడూ కలుగలేదు. చేతులు కడుక్కుని ఆపనిలో నిమగ్నురాలయింది.

"అయితే— రాజా కోపంతో భోజనం చేయకుండానే వెళ్ళాడు కదూ ?"

శారద తలెత్తి "లేదమ్మా! కోపమేమీలేదు." అన్నది.

"వుంది...ఎందుకులేదు ? కోపంవుంది. ప్రొద్దునకూడా కోపంతోనే వెళ్ళాడు. పైగా నేనిప్పుడతనికి డబ్బివ్వలేదు. నీదగ్గరవున్న పదిరూపాయలు ఇచ్చావా ఏమిటి ?"

"లేదమ్మా, నాదగ్గర పుచ్చుకోలేదు. మన్మా అక్కగారి దగ్గర వంద రూపాయలు తెచ్చిచ్చాను."

"వూరికే యిచ్చిందా ? అప్పుగా ఇచ్చిందా ?"

"వూరికే ఇవ్వలేదమ్మా. ఆయనగారు తన చేతికున్న బంగారుగడియారాన్ని తీసి నాకిస్తూ 'ఇది మూడువందలరూపాయల కిమ్మత్తుగలదనీ, మన్నా అక్కాయ్ ఎంతయిస్తే అంత తెమ్మనమనీ, పొలంలోని పంట కన్నాక విడిపిస్తాననీ' చెప్పారు—"

"ఇంత హఠాత్తుగా అతనికి పైకంతో అవసరమేమొచ్చింది?"

"ఎవరికి తెలుసు! ఎవరో అమ్మాయి చాలా జబ్బులోవుందట. ఆమెకు చికిత్స చేయించాలట."

"ఎవరాపిల్ల!—ఎవరి చికిత్సకోసం రాత్రికి రాత్రే యింతఇదిగా తాకట్టుపెట్టేంత అవసరమొచ్చింది?"

"అదివరమేమీ తెలియలేదమ్మా! కానీ,—ఆమెగారి స్థితి మరీ ప్రమాదంగా వున్నట్లుంది. డబ్బు కట్టకపోతే ఆమె చనిపోతుందేమోనని భయపడుతున్నట్లున్నారు. ఆ పిల్లతండ్రే ఆయనగారిని చిన్నతనంనుంచీ పెంచి—పెద్దవాణ్ణి చేశాడట..."

సవిత చకితురాలై "చిన్నతనంనుంచీ పెంచి—పెద్దవాణ్ణి చేశాడని చెప్పాడా?...యివన్నీ అతను కల్పించినవే! రాజును పోషించినవాళ్ళు నాకు బాగా తెలుసు! పోషించినవాళ్ళు గడియారాన్ని తాకట్టుపెట్టి పిల్లకు చికిత్సచేయించేంత బీదవాళ్ళు కారు—" అన్నది.

"కల్పించి చెప్పిన మాటలు కావని తోస్తుందమ్మా! ఆయనగారు ఈ సంగతంతా చెబుతుంటే కళ్ళవెంట నీళ్ళుకారుతూనే వున్నయ్! వాళ్ళు చాలా గొప్పవాళ్ళేనట! హఠాత్తుగా వ్యాపారంలో కోలుకోలేనంత పెద్ద దెబ్బ తగిలిందట...అంతే, అంతటితో ఆస్తిఅంతా తగ్గిపోయిందట. అప్పు తీర్చేందుకు ఇల్లుకూడా అమ్మేశారట...మొన్న మొన్న ఆయనగారు ఢిల్లీ వెళ్తున్నప్పుడు వాళ్ళు బాగాలేక వుండడం చూశారట. తిరిగి అక్కడ్నుంచి రావడంతోనే, వెళ్ళి చూసేప్పటికి పిల్ల జబ్బుతోవుందట. వాళ్ళకబురు కనుక్కునే వాళ్ళెవరూ లేరు. పాపం ముసలి తండ్రే వంట చేస్తున్నాడట! ఆయనగారు వంటెప్పుడూ చేసెరుగరట. ఆ కారణంతో చేయికాల్చుకుని, అన్నంమాడ్చి—కూరమాడ్చి ఏదో విధంగా తంటాలు పడుతూవుంటే, ఈయనగారు వెళ్ళి మళ్ళీ వంట చేసి పెట్టారట. ఇందువల్లే ఆయనగారికి

అలిశ్యమైందట. నన్నుకూడా ఈ ఆపదలో వాళ్ళకు సహాయం చేయమని నాతో అన్నారు. పిల్లకు తల్లి లేదు. ఆమెకు శుశ్రూష చేయాలని నాన్నగారు. వెంటనే నేను వొప్పుకున్నాను. మీరు ఏది చేయమని ఆజ్ఞాపిస్తే ఆపని చేస్తానని ఆయనగారితో చెప్పాను."

శారద ఆకులు చుట్టి యిచ్చింది. ఆకుమడతలు సవిత చేతిలో అలానే వుండి పోయినయ్!

"అకస్మాత్తుగా వ్యాపారంలో నష్టం వచ్చిందనీ, అప్పు తీర్చేందుకు ఉన్న ఇల్లుకూడా అమ్మారనీ, రాజు చెప్పాడా? ఢిల్లీ వెళ్ళకముందు వాళ్ళు భాగ్యవంతులే అన్నాడా?" అని సవిత అడిగింది.

"అవును. అలానే చెప్పాడు."

"అలా ఎప్పటికీ జరగదు."

శారద మాట్లాడలేదు. సవిత మళ్ళీ "ఆపిల్లకు తల్లిలేదని చెప్పాడా? పాపం! ఒకవేళ చనిపోయిందేమో?" అని అడిగింది.

"తల్లి ఎప్పుడైతే లేదని చెప్పాడో అప్పుడే ఆమె చనిపోయిందనుకోవచ్చు...అలా కాకపోతే మరింకేమవుతుందమ్మా?"

సవిత లేచివెళ్ళింది. శారద దీపాన్ని ఆర్పి తలుపు వేసుకోబోతూంటే, సవిత మళ్ళీ రావడం చూసింది. వంటిమీద అంత ఖరీదుగల బట్టలులేవు. ముఖమంతా తెల్లబడిపోయింది. వస్తూనే "నాతో నువుకూడా రావాలి శారదా" అని ఆమె అడిగింది.

"ఎక్కడికమ్మా—?"

"రాజు యింటికి—"

"ఇంత రాత్రప్పుడా? ఆయన విచారంగా వున్నమాట యదార్థమే గానీ, కోపంతో లేరని మాత్రం నేను గట్టిగా చెప్పలేను. కోపంతో యిక్కణ్ణుంచి వెళ్ళలేరు. మీకింకా ఇక్కడ చాలా పని వుంది. కలకత్తాలోని పెద్దపెద్ద వాళ్ళంతా వచ్చివున్నారు. అంతా విన్న వెనుక శారదమ్మా."

"ఎవరికీ కూడా మనం వెళ్ళినట్లు తెలియదు శారదా! మనం వెళ్ళి ఇట్టే తిరిగి వద్దాం—"

శారద అనుమానంగా "యిలా దొంగతనంగా వెళ్లడం మంచిది కాదమ్మా. కొంచెం గోలకూడా జరగవచ్చు. అంతకంటే,— రేపు మధ్యాహ్నం తిళ్లు తిన్నాక వెళ్తే బావుంటుందేమో!......ఎవరికి తెలియదు కూడాను" అన్నది.

సవిత ఒక క్షణంసేపు ఆమె ముఖంలోకి చూసి "రాత్రికీ కాదు, రేపు ప్రొద్దున్నే కాదు, రేపు మధ్యాహ్నం—అందరూ తిళ్లుతిన్నాకనా ? బాగానే వుంది. అంతవరకూ నన్ను పిచ్చిదాన్నిగా వుండమంటావా శారదా ?" అని అడిగింది.

ఈ తొందరెందుకో శారదకు తెలియదు. ఆమె మెదలకుండానే చూస్తూ వూరుకుంది.

టాక్సీలు నిలుచున్న చోటికి యిద్దరూ వచ్చి నిలుచున్నారు. రెండు మూడు నిమిషాలు గడిచిన తరువాత ఒక టాక్సీ వచ్చింది. యిద్దరూ కూర్చున్నారు. వెళ్తూ సవిత తన విశాలభవనంవేపు చూసింది. విద్యుద్దీపాలతో, ఉజ్వలంగా ప్రకాశిస్తూ—కమ్మని మధుర సంగీతంతో, తీయని హాస్యానందాలతో నిండిపోయి కిలకిలలాడుతూవుంది.

రుమాలులో కట్టబడిన ఓవ్యూటును శారద చేతిలోపెట్టి "జాగ్రతగా వుంచు శారదా. నా చేతులతో అతను దీన్ని పుచ్చుకోడు. దీన్ని నువ్వే ఆయనకు యివ్వు" అన్నది.

పదినిమిషాలయాక ఇద్దరూ బండిదిగి రాఘవులు యింటికి వెళ్ళారు. బైట తాళంవేసివుంది. నీరసంగా ఇద్దరూ వచ్చి బండిలో కూర్చున్నారు. అయిదునిమిషాలయాక బహుబజారులోని వ్రజబాబుగారి పెద్దమేడముందు టాక్సీ ఆగింది.

బండి దిగవలసిన అవసరం కలగలేదు. బండిలోనుంచే యిద్దరూ చూశారు. ఆ మేడతలుపులన్నిటికీ తాళాలువేసున్నాయ్. దారికెంటు వున్న లైట్లవెలుతురు మూసివున్న తలుపులమీద పడుతూవుంది. 'ఇల్లు అద్దెకివ్వబడును.' అని వ్రాసివున్న సైనుబోర్డు కనిపిస్తూవుంది.

భయంకరమైన పరిస్థితుల్లోకూడా తనను తాను సంబాళించుకునే నేర్పు సవితలోవుంది. ఆమె నోటినుండి ఒకనిట్టూర్పైనా రాలేదు. డ్రయివరును

ఇంటికి తీసుకువెళ్ళమని చెప్పి, బండిలో ఒకమూల తలపెట్టి రాత్రి ప్రతిమలా కూర్చుంది.

అసలుసంగతేమిటో శారదకు తెలియడం కష్టమైంది. కానీ,— రాఘవులు అబద్ధం చెప్పాడనీ, భయంకరమైన ఘటనేదో జరిగిందనీ ఆమె ఊహించుకుంది.

బహు బజారునుంచి తిరిగి వస్తుండగా "ఇదేని యిల్లమ్మా?—ఈ ఇల్లేనా అమ్మింది?" అని శారద అడిగింది.

"అవును—"

"ఈ ఇంటి అమ్మాయికేనా జబ్బుగావుందని ఆయనగారు చెప్పింది?"

సవిత ఏమీ మాట్లాడలేదు. శారద మెల్లిమెల్లిగా "వీళ్ళెక్కడ వున్నారో తప్పకుండా ఆవిషయం కనుక్కోవాలి." అన్నది.

"ఎక్కడ—? ఎవరిద్వారా అసలుగతి కనుక్కుందాం శారదా?"

"రేపు రాఘవులుబాబు నన్ను తీసుకెళ్ళేందుకు వస్తారుగా!"

"ఒకవేళ ఆయనగారు రాకపోతేనో? నా గుమ్మంలో కాలుపెట్టకుండా వుంటేనో?..."

శారద మాట్లాడలేదు. రాఘవులుకు పైకంతో ఎంతో అవసరం. అది ఆమె ఇవ్వలేకపోయింది. ఈ చిన్నవిషయానికే సవిత ఇంతగా బాధపడుతూందంటే, ఆమెకెందుకో నమ్మకం కలుగలేదు. యిదిమాత్రం వాసవికమైన సంగతి కాదని ఆమెకు స్పష్టంగా తెలుసు! యిందులో వెల్లడిచేయకూడని దారుణమైన రహస్యమేదో ఇమిడివున్నట్లుగా ఆమె అంతరాత్మలో మెదిలింది.

సవిత రమణిబాబు భార్యకాదు. ఈమాటను ఎవ్వరూ బైటికి అని ఎరుగరు. ఆ ఇంట్లో అద్దెకున్నవాళ్లూ, నౌకర్లూ—అందరూ ఈవిషయాన్ని తమ తమ మనసుల్లో ఆమె మీదున్న శ్రద్ధాభక్తులతో దిగమింగుతున్నారు. సవిత గొప్పింటి ఆడబిడ్డనీ, గొప్పవారి కోడలనీ—ఆదరణ వ్యవహారాల్లో విశాలహృదయం గలదనీ, దయామయి అనీ—ప్రేమా, కరుణా భాగ్యాలకు పుట్టిల్లనీ, అందరూ ఎంతో ఇదిగా ఆమెను చూసేవాళ్ళు!

పందు మలుపు తిరుగుతూవుండగా—దగ్గర్లోవున్న దుకాణంలోని లైటు వెలుతురు సవిత ముఖంమీద పడింది. ఆముఖంలో ప్రాణంలేనట్లుంది. శారద ఆమె చేతివేళ్ళు ముట్టుకుని చూసింది. చల్లగావున్నయ్! భయంతో కంపిస్తూ "అమ్మా ?" అని మెల్లిగా పిలిచింది.

"ఎందుకమ్మా—"

ఆ తరువాత ఇద్దరూ మాట్లాడుకోలేదు. బండిలో చీకటిగావుంది. అయి నప్పటికీ సవిత కళ్ళల్లో నీళ్ళు కనిపించినయ్! సాహసించి—శారద చేత్తో ముట్టుకునేప్పటికి నిజమై పోయినయ్. పైటకొంగుతో కన్నీళ్ళు తుడిచి "అమ్మా—నేను మీ కూతుర్ని. 'నాది' అని చెప్పుకునేవాళ్ళు నాకీ ప్రపంచంలో ఎవరూలేరు. మీరేది చేయమని చెబితే—నేనందుకు సిద్ధంగా వున్నాను." అన్నది.

ఆమాట సాధారణంగానే వుంది. సవిత ఏమీ మాట్లాడలేదు. తన రెండుచేతులూ చాపి ఆమెను తన హృదయానికి హత్తుకుంది. ఎంతో సేపట్నుంచీ ఆగివున్న కన్నీళ్ళు ఒక్కసారిగకట్టలు తెగిపోయినట్లు 'టపటప' లాడుతూ శారద తలమీద పడినయ్.

ఇద్దరూ ఇంటికి చేరేప్పటికి మాలతీమాల యింకా పాడుతూనే వుంది. యిద్దరూ తిరిగి పైకిరావడం ఎవరూ చూడలేదు. క్రింది అంతస్తులో ఒకసారి స్నానంచేసి సవిత పైకి వెళ్లడంతోనే దాసీది విస్మయంతో "తమరిప్పుడు స్నానం చేశారెందుకమ్మా?—తల తిరుగుతున్న దనుకుంటాను." అన్నది.

"అవును."

"అయితే కొంచెంసేపు మీరు పడుకోండి! పగలంతా పనిచేసి బాగా అలిసిపోయారు."

"నేనున్నాలే—! నువెళ్ళమ్మా! ఆలోచించవద్దు. ఏదీ అవసరం కలి గితే పిలుస్తాను." అని శారద అన్నది.

భోజనాలు అయిపోయినయ్! అతిథులంతా ఒకరొకరే వెలుపలికి వస్తున్నారు. మంచంమీద తలవేపుకూర్చుని శారద ఆమెతల పడుతూవుంది. కోపంతో గబగబా రమణిబాబు వచ్చి తీవ్రంగా "నువ్వు భలేపనిచేశావే! యింటికి అందర్ని ఆహ్వానించినప్పుడే, నీవొంట్లో సుస్థీగావుంటుంది. యిది నీకెప్పుడూవున్న జబ్బేగా? అందరూ వెళ్లారులే! ఇకనైనా తెచ్చిపెట్టు

కున్న ఆ రోగాన్ని వొదిలి లేచికూర్చో! విమలబాబు నీతో కలిసి మాట్లాడాలనుకుంటున్నారు" అని చెప్పాడు.

ఈవిధంగా అనడం అస్వాభావికం కాదు. కొత్తకూడా కాదు. ఆమె మనసులో వూహించుకున్నట్లుగానే జరిగింది. "నన్నెందుకు కలుసుకోవాలనుకుంటున్నాడు?" అని అడిగింది.

"ఎందుకా—? ఏం? ఆయనేమన్నా భోజనం అడుక్కోనే బిచ్చగాడనుకున్నావా? మనయింట్లో విందుకోసం వచ్చిన మనిషి, యింటి యజమానురాలినికూడా కలుసుకోడా—? మాట్లాడడా?"

"ప్రత్యేక విందయితే యింటి యజమానురాలిని కలుసుకోవచ్చు. కానీ,—ఇదంతా ఎప్పుడూ వున్న వ్యవహారమేగా?—"

"వ్యవహారమా?—బాగానేవుంది. సరే, వ్యవహారమే కానీ— వాళ్ళకేమీ తెలియదు. భార్యవైతే నిన్నెవరూ కలవమనీ, మాట్లాడమనీ అడగరు. కానీ—మన సంగతిసందర్భాలు వాళ్ళకంతా తెలుసు—!"

శారద అక్కడేవున్నందున సవితకు గొంతుకోసినంత పనయింది. శారద ఆమాటలు వినకుండా పారిపోవాలనుకుంది. కానీ, లేవలేకపోయింది. ఈ సమయంలో కోపం ఎక్కువయితే ఏవిధంగా పరిణమించుతుందో సవితకు తెలుసు! అకారణంతోనే ఎంతో అణకువగా "నావంట్లో ఏమీ బావుండలేదు. క్షమించి ఇవాళ కలుసుకోలేనని చెప్పు" అన్నది.

రమణిబాబు మండిపడుతూ "—నువ్వు కలుసుకోవాలి. తప్పక ఆయనగారిని కలుసుకొని మాట్లాడేతీరాలి! ఆయన కోటీశ్వరుడు. ఆసంగతి నీకేమన్నా తెలుసా? అదటువుంచు. సంవత్సరానికి ఆయన మనద్వారా ఎంత సరుకు ఖరీదుచేస్తాడో తెలుసా? నేను..." ఆయనమాట పూర్తి కాకముందే తలుపుబయట అడుగులధ్వని వినిపించింది. ఆతరువాత నౌకరు వచ్చి చేత్తో సైగచేస్తూ "వారు..." అని అన్నాడు.

తలమీదకు ముసుగులాక్కొని సవిత లేచికూర్చుంది. విమలబాబువచ్చి "నమస్తే—" అని తనే ఒకకుర్చీ లాక్కొని కూర్చుంటూ "మీ వంట్లో బావుండలేదని యిప్పుడే విన్నాను. బహుశా నేను రేపే కాన్పూరు వెళ్ళాలిసివస్తుంది. తిరిగి యిటువేపు రాలేనేమో! ఒకవేళ బొంబాయి మీదుగా సింగపూరు వెళ్ళాల్సొస్తుందేమో! అందుకని రెండు మూడు

నిమిషాలయాక తమర్ని కలుసుకుందామనుకున్నా...తమ ఆతిథ్యానికి నే
నెంతో ముగ్ధుణ్నయాను......" అన్నాడు.

"అది నా అదృష్టం!—"

విమలబాబుకు నలభై సంవత్సరాలు వుండవచ్చు. వెంట్రుకలు తెల్ల
బడేందుకు సిద్ధంగా వున్నయ్! పరీక్షగా చూసినట్లయితే శరీరంలోని
పొష్టవమూ, రూపమూ, పరిపూర్ణంగా వున్నట్లు గోచరిస్తాయ్! ఆయన
"అసలు రమణిబాబే అప్పుడప్పుడు జబ్బులో పడుతుంటాడని నాకు
తెలిసింది. ఇక మీ శరీర స్థితంటారా స్వయంగా నాకళ్లతో చూస్తూనే
వున్నాను. పోయిన సంవత్సరంలోని మీ ఫోటోకూ— యిప్పటి మీ
రూపానికీ ఎంతో భేదముంది" అన్నారు.

సవిత సిగ్గుపడుతూ "—అయితే మీరు నా ఫోటోను చూసినట్లుగా
వుంది." అని అన్నది.

"అవునండి! తమతో పాటు తీయించుకున్న ఫోటో రమణిబాబు నాకు
పంపించారు. ఆ ఫోటోలోని వ్యక్తిని కళ్లారా ఒకసారి చూడాలనిపించింది.
ఆకోరిక ఇవాల్టికి పూర్తయింది. ఒకసారి మా సింగపూర్‌కు రాండి!
సముద్రయాత్రలోని ఆనందంకూడా అనుభవించినట్లుంటుందిగా! ఇంకా
మా వూళ్లో కులాసాకూడా చిక్కుతుంది. గాలి మార్పినట్లుగా కూడా
వుంటుంది. 'క్రాస్ స్ట్రీట్'లో నాకు ఒక చిన్న యిల్లుంది. దానిమీదున్న
అంతస్థుమీదకు రాత్రింబవళ్ళు చల్లని సముద్రపుగాలి వస్తుంటుంది. ఉదయం,
సాయంత్రం— సముద్రంమీద సూర్యభగవానుని ఉదయాస్తమానాలు
చక్కగా చూడవొచ్చు! రమణిబాబుగారు రావడానికి ఒప్పుకున్నారు.
తమర్ని కూడా వొప్పించి సింగపూర్ తీసుకవెళ్లానంటే, ఈసారి నేను
రావడంలో సార్థకమవుతుందనుకుంటాను."

రమణిబాబు ఆనందంతో "విమలబాబూ, వచ్చేవారంలో మీతో
సింగపూర్ వస్తానని మాట ఇచ్చానుగా! సముద్రప్రయాణం మాకూ అవస
రమే! అటువంటప్పుడు మీ కెందుకింత ఇదిగా అంటారు? తప్పకుండా
మీ వెంట వస్తాము." అన్నాడు.

"అటువంటి అవసరమే వుంటే—యిక చెప్పేదేముంది? మనమంతా
ఒకే ఓడలో ప్రయాణంచేయవచ్చు." అని విమలబాబు సవితవైపుచూసి

"తమరుకూడా అనుమతిస్తే — యాత్రకు కావలసినవన్నీ సిద్ధంచేస్తాను. మా ఆఫీసుకుకూడా ఒక టెలిగ్రాం యిస్తాను. ఎందుకంటే,— యింట్లో ఏవిధమైన లోటుపాట్లూ వుండకూడదు. ఏమంటారు?—" అని అడిగాడు.

సవిత తలవంచుకునే "యిప్పుడు నే నక్కడికి వెళ్ళడం మంచిది కాదు" అన్నది.

రమణిబాబు మళ్ళీ మండిపడుతూ—"ఏం? ఎందుకని మంచిదికాదు. సన్నాహాలన్నీ ఎల్లుండికల్లా జరుగుతాయి. అవీ ఇవీ సర్దుకోవాలిగా ఎలాగైనా రెండు రోజుల ఆలస్యం పడుతుంది. నౌకర్లూ, దాసీలూ, యింట్లో వుంటారు. అద్దెవాళ్ళుకూడా వున్నారు. వాళ్ళెందుకు యిక అడ్డమేముంది? కావాలంటే విమలబాబూ, నేనే మిమ్ము తప్పకుండా తీసుకుని వస్తాను. వొప్పుకోకుంటే—ఏం? నాకంట్లో కూడా రావడం లేదు. అటువంటి పరిస్థితిలో అక్కడ నన్నెవరు చూస్తారు? మీ రింకేమీ ఆలోచించకుండా టెలిగ్రాం యివ్వండి." అన్నాడు.

కానీ, విమలబాబు మళ్ళీ సవితను చూసి "చెప్పండి. టెలిగ్రాం ఇవ్వమంటారా? అని అడిగాడు.

జవాబుచెప్పేందుకు సవిత తలఎత్తడంతోనే యిద్దరికళ్ళూ కలుసుకున్నయ్! సవిత సిగ్గుతో తలవంచుకుని "వొద్దు... నేను రాలేను." అన్నది.

రమణిబాబు ఎంతో యిదిగా మండిపడుతూ"—ఎందుకని రావు? మరి వచ్చితీరాలి. నిన్ను నా వెంబడి తీసుకునే వెళ్తాను." అన్నాడు.

విమలబాబు తెల్లమొహంవేసి "రమణిబాబూ, ఆమె రానన్నప్పుడు ఏవిధంగా తీసుకొని వెళ్తారు?—ఎలా తీసుకొనివెళ్తారు? కాళ్ళూ చేతులూ కట్టేసా?" అని అడిగాడు.

"అవును. అవసరముంటే అలానే చేస్తాను!"

"అలాచేసినట్లయితే యింకొకసారి తీసుకొనివెళ్ళండి. ఈ అన్యాయాన్ని నేనుమాత్రం భరించలేను." అని విమలబాబు లేచి "సరే! ఇక నేను వెళ్తాను. తమరు విశ్రాంతితీసుకోండి!...తమ ఆరోగ్యం బావుండనప్పుడు వచ్చి తమర్ని కష్టపెట్టాను. అయినప్పటికీ, నేను ప్రతిసారీ మీకు టెలిగ్రాం 'సింగపూర్‌కు—రమ్మన'మని, యిస్తూనే వుంటాను.

ఎన్నిమార్లు మీరు 'రాను. రాను.' అని జవాబుయిస్తారో చూస్తాను.'' అని నవ్వి''—నమస్తే—! రమణిబాబూ! నేను వెళ్తున్నాను.'' అని బైటికి వెళ్ళడంతోనే రమణిబాబుకూడా ఆయనవెనకాలే బైటికి వెళ్లాడు.

తను ఎమీ ఎరుగని వ్యాపారిరూపంలో—రమణిబాబుకు స్నేహితుని రూపంలో—ఏ వ్యక్తికి నిరుత్సాహంగా సవితకు ధృఢమైన అభిప్రాయముందో, కూడాదు ఆవ్యక్తి కనిపించి వెళ్ళిపోవడంతోనే తను అనుకున్నది నిజం కాదనిపించింది.

7

''అమ్మా ఏమీతినవా?'' అని శారద అడిగింది.

''వద్దు...''

''ఒక గ్లాసునీళ్ళూ, ఒక అకులమడతనూ ఇచ్చి వెళ్ళమని దాసీవానితో చెప్పనా—?''

''వద్దు......ఏమీవద్దు.''

''లైటు ఆర్పి—తలుపువేసి వెళ్ళిపోనా?''

''ఆ...వెళ్ళు కాకదా! నీకు ప్రొద్దుపోతూవుంది.''

అయినప్పటికీ ఆమె లేవబోయేప్పటికి కొంత ఆలస్యమైంది. అకాత్తుగా రమణిబాబు తిరిగివచ్చి నిలుచుని ఒకనిట్టూర్పు విడిచి ''పోనీలే—ప్రాణాలన్నా కుదుటబడినయ్! ఏదోవిధంగా గౌరవం నిలబడ్డది. పెద్దమనిషిలా కనిపిస్తున్నాడు. అంత డబ్బుగలవాడైనా గర్వమనేదిలేదు. ఉదయానే నీవొంట్లో ఎలావు దీ తెలియబరచమని మాటిమాటికీ చెప్పాడు. ఒకవేళ ప్రొద్దుక్నే పేరు ప్రఖ్యాతులుగల మంచి డాక్టర్నెవరినైనా తెస్తాడేమో!—. ఎవరికి తెలుసు! మనలానే ఆయనకూడా జమాఖర్చుల భయమేమీ లేదు. అటువంటతనికి పదివేలుగానీ, ఇరవైవేలు గానీ పోతేయేం!—వుంటేనేం!...ఆయనొక పెద్ద కంపెనీ డైరక్టరవవొచ్చు! ఆయన కోటీశ్వరుడని నేననలేదూ! నిజంగానే ఆయనొక కోటీశ్వరుడు. జర్మనీతో, హాలెండుతో ఆయనకు పెద్దవ్యాపార సంబంధముంది. సంవత్స

రానికి ఎలా లేదన్నా—రెండు మూడు సార్లు యూరప్ వెళ్ళి వస్తూంటాడు. ఆయనగారి కంపెనీతాలూకు జనరల్ మానేజరు ఒక ఆంగ్లేయుడు. ఆ మానేజరుకు నెలకు మూడువేల రూపాయలజీతం! జావా పంచదారలో పోయిన సంవత్సరం ఆయనకు......" అనబోతూవుంటే—సవిత "మళ్ళీ నువ్వు తిరిగివచ్చావా !—యింతవరకూ ఇంటికి వెళ్ళలేదా ?" అని అడిగింది.

ఇంత మంచి ప్రసంగంలో ఎంతనీరసాన్ని వెళ్ళబోసింది! ఆ ప్రశ్న విన్నాక ఆయనకు సంతోషమనేది కలగలేదు. ఒక క్షణం సేపాగి "ఇంటికా? యింకా వెళ్ళలేదు...ఇవాల్టికి నేను ఇంటికి వెళ్ళను." అన్నాడు.

"ఎందుకని—?"

"ఎందుకేముంది ? ఇవాల్టికి వెళ్ళను."

సవిత ఆయన ముఖంలోకి చూసి "బ్రాందీ వాసన వస్తుంది...నువ్వు బ్రాందీ తాగావా ? అని అడిగింది.

"బ్రాందా ? నేనా—?" సైగచేస్తూ "ఎంత—? ఒక్కగ్లాసు మాత్రమే ...అర్థమైందా ?—" అన్నాడు.

"ఎక్కడ తాగావు ? ఈ ఇంట్లోనేనా ?"

"వినమ్మా—విను. ఇంట్లో కాకపోతే బ్రాందీ దుకాణంలోకి వెళ్ళి నిలుచుని తాగుతానా ?"

"బ్రాందీ నెవరు తెప్పించారు ?"

"ఎవరు తెప్పించారా ? ఇది మరీ బాగావుంది. యింటికి పది మంది పెద్దమనుషులు వచ్చినప్పుడు బ్రాందీలేకుండా పనెలాగడుస్తుందను కున్నావ్ ? అందుకనే—"

"అయితే అందరూ తాగారా ?"

"ఎందుకని తాగరు ? అది మంచి వస్తువు! దాన్ని తాగనివాడెవ డుంటాడు ?—యింతకూ నువ్వు నన్ను ఆశ్చర్యంలో పడవేశావే !—"

"విమల బాబు కూడా తాగాడా ?"

రమణి బాబు ఒక ప్రక్కకు తొంగి చూసి—కొంచెంసేపు ఆలోచించి "లేదు. ఆయన మాత్రం తాగలేదు. ఇవాల్టికతను చిన్న గమ్మత్తు చేసి వెళ్ళిపోయాడు. లేకపోతే—ఆయన కథకూడా వినేదానివే ! నాదగ్గర

దాపరికమేమీ లేదు. నేనిటువంటి సంగతులేమీ దాచను తెలుసా ?" అన్నాడు.

ఒక్క క్షణం ఆగి "సరే...ఇక వెళ్లు! చాలా రాత్రయింది. ఆగదిలోకి వెళ్ళి నిద్రపో—" అని సవిత చెప్పింది.

ఆ చెప్పేపద్ధతిలో కఠినమే కాదు, కోపంకూడా వుంది. ఆ మాటలు శారదకు కొంచెం 'కటువు'గా వినిపించినయ్! ఇవాలి ఉదయంనుంచీ సవిత నీరసకంఠంలోని రూక్షత రమణిబాబును గాయపరుస్తూనే వుంది. యిప్పుడీమాటలు వినడంతోనే ఆయన మండిపడి—"ఇవాళ యింత కఠినంగా మారిపోయావేం ? తెలివిగలేటట్లున్నావని మురుసుకుంటున్న నీబుద్ధి ఇవాళ అనవసరంగా ఎందుకని మండుతూవుంది ? ఇదేమంత మంచిదికాదు." అని అన్నాడు.

భయంకరమైన పోట్లాట జరుగుతుందని శారద భయపడింది. కానీ,— సవిత మాట్లాడలేదు. కళ్లుమూసుకుని పడుకుంది.

"ఎవరేమనుకున్నా—నువ్వు నా భార్యవు కావని అందరితోపాటు లోకమంతా యిప్పటికే గ్రహించింది. అందువల్లనే నీహృదయంలో మండుతూ వున్నట్లుంది. కానీ.—ఈ సంగతి తెలియందెవరికి ? ఒకవేళ ఈ శారదకు తెలియదేమో ! ఇంట్లోని నౌకర్లూ, దాసీలూ, అద్దెవాళ్ళూ—అందరికీ తెలుసు. అబద్ధాన్ని ఎవరైనా ఎంతకాలమని దాయగలరు ? నీకుమాత్రం తెలియదా—ఏం ?—అబద్ధం ఎక్కువకాలం దాగివుండదని ?...పోనీలే— ఇందులో నిన్న గౌరవపరిచేదేముందో చెప్పు ?"

సవిత లేచికూర్చుంది. కోపంగా ఆయనవేపు చూస్తూ "ఇటువంటి మాటలకేందుకు ప్రపంచంలో మానాభిమానాలున్నాయనుకునే ప్రతివారూ సిగ్గుపడతారు ... ... యింతకూ, యిప్పుడు నీతో ఏమన్నా అనడం అనవసరమే !—నీవల్ల నాగౌరవం పాడైందని నేనెప్పుడూ అనలేదు" అన్నది.

శారద భయంతో "ఇలా మాట్లాడుతావేమమ్మా—ఊరుకో!" అన్నది.

"నోటితో బైటికి ఏమీ అనకపోయినా, మనసులోనన్నా అనుకుంటున్నావుగా ?" అని రమణిబాబు అన్నాడు.

"లేదు...అలా నేనెప్పుడూ అనుకోలేదు. పైకి అనేమాట అటుంచి అసలు నీగురించి మనసులోకూడా నేను యేమీ అనుకోలేదు. 'నేను నీ భార్యను' అని చెప్పుకున్నంత మాత్రంలో నాగౌరవ మర్యాదలు పెరిగి పోవు. అంతమాత్రంతో నాకీర్తి పెరిగిపోదు. కాని,—ఆమాటవల్ల కళ్ళ ముందున్న నీ పేరొకటి రక్షింపబడుతూ వుంటుంది. లేకపోతే—ఈ మాటకు నేనెప్పుడో సిగ్గుతో చనిపోయేదాన్ని."

"ఎందుకని—? దేనికోసం? ఆసంగతి నేను వినవచ్చా?"

"విన్నంతమాత్రంలో నువేంచేస్తావు? నేనెవరిభార్యనో—మీరంతా ఆయనగారి పాదధూళికికూడా సరిపోరని నువెప్పుడు తెలుసుకుంటావో గాని, ఆమాటను మాత్రం నేను గట్టిగా చెప్పగలను."

శారద భయంతో వ్యాకులపడుతూ—"అమ్మా! నువ్వంటున్న మాట లేమిటి?—బాగానే వుంది! నీకాళ్ళు పట్టుకుంటాను. వూరుకో!" అని అన్నది.

ఆమె మాటల్ని ఎవరూ లెక్కచేయలేదు.

"నిజమేనా?—నువంటున్నది నిజంగా నేనా?" అని రమణిబాబు కర్కశంగా అడిగాడు.

"నిజంచెబుతున్నానో లేదో నీకుమాత్రం తెలియదా? అంతా మరిచి పోయావా యేం? ఆనాడు మనల్ని రక్షించింది ఆయనకాకుంటే ప్రపంచంలో ఇంకెవరున్నారు? ఆయనగారు నీ రక్తమాంసాదుల్నే కాదు. నీ గౌరవమూ కీర్తిప్రతిష్ఠలనూ, క్షేమాన్నికూడా రక్షించారు. నువ్వెంత గొప్పవాడివైనా ఇటువంటి క్షమాహృదయంగల మానవుడి విషయాన్ని ఆలోచించలేవు! నీకూడా? నేనటువంటి ఉదారహృదయంగల పురుషుని భార్యను! ఇప్పటివరకూ నేనన్నీ సహించాను. యిదిమాత్రం సహించలేను."

రమణిబాబుకు ఎంతవెదకినా జవాబు కనిపించలేదు. నోటికొచ్చిందేదో అదే వాగాడు. "అటువంటప్పుడు ఏమన్నా అన్నంతమాత్రంలో ఎందుకిలా కోప్పడతావ్?" అన్నాడు.

"మీరిటువంటిమాటలు ఇవాళేకాదు అన్నది. అప్పుడప్పుడు అంటూనే వున్నారు. మీమాటలన్నీ వింటూన్నకొద్దీ ఎంతో అసహ్యంగావున్నయ్! చాలా హీనంగా వుంటున్నయ్! కాని, హృదయంలో మాత్రం శాంతితో

'ఈ సుఖమే నాకు మంచిదనీ, కఠినమైనమాటలు అంటుంటే ఈమనిషి నాకేమీ కాదనీ, ఇతనితో నాకేవిధమైన సంబంధమూ లేదనీ' అనుకుంటూ వుంటాను."

శారద ఆశ్చర్యంగా సవితముఖంవేపు చూసింది. కానీ,—భావాలు తెలియని రమణిబాబు ఈ మాటలలోని అర్థాన్ని గ్రహించలేక తనను అవమానపరుస్తుందనుకుని "ఆటువంటప్పుడు ఆయనగారిదగ్గరే వుండక, నా దగ్గరెందుకని వున్నావో చెప్పు ?—" అని అడిగాడు.

సవిత ఏదో జవాబుచెబుదామనుకునేసరికి శారద ఆమెనోటికి చేయి అడ్డుపెట్టి "ఎవరితో పోట్లాడుతున్నావో తెలుసా అమ్మా ?...కోపంతో అంతా మరిచి పోయినట్లున్నావు—" అన్నది.

సవిత నోటిదగ్గర్నుంచి ఆమె చేతిని తొలగించి "లేదు శారదా ! నేనేమీ మరిచిపోలేదు. ఎందుకు పోట్లాడుతాను ? ఆయన ఇష్టం వచ్చినట్లు వాగనీయ్ ! నేనే మీయిక మాట్లాడను." అన్నది.

"సరే—రేపు దీని అంతేమిటో కనుక్కుంటాను." అని రమణిబాబు బయటకు వెళ్ళాడు. రెండు మూడు నిమిషాలయాక మోటారుకారు కూడా వెళ్ళిన ధ్వని వినిపించింది.

శారద భయపడుతూ "ఈ 'అంతు' అనేదానికి అర్థమేమిటమ్మా ?" అని సవితను అడిగింది.

"ఏంతెలుసు శారదా ? ఈ మాటనే నేను ఆయనగారినోటి వెంట కొన్ని వేలసార్లు విన్నాను. కానీ, దానికి సరైన అర్థం నాకింత వరకూ తెలియలేదు."

"అయితే ఎందుకని ఈ పోట్లాటంతా వూరికనే చల్లారి పోయింది !"

సవిత మాట్లాడలేదు. శారద ఒకక్షణంసేపు మాట్లాడకుండా వూరుకుని "చాలా రాత్రి గడిచిపోయిందమ్మా ! యిక నేను వెళ్ళనా ?" అని అడిగింది

"వెళ్ళమ్మా."

* * *

శారద తలుపు తెరిచిందో లేదో ఎదురుగా వున్న సవితను చూసి ఆశ్చర్యపడింది. శారదను చూస్తూనే "రాఘవులు రావడంతోనే నాకు కబురుచేయడం మరిచిపోవద్దు శారదా" అని చెప్పింది.

ఆమె ముఖకళను చూసి శారద కంపించిపోయింది. "ఎందుకు బెదిరి పోతావమ్మా? ఆయన రావడంతోనే కబురు చేస్తాను." అన్నది.

"రాజా రాత్రికికూడా యింటికి రాలేదని నాకయ వెళ్ళి కనుక్కు వచ్చాను. సరే!—ఎక్కడున్నా ఇవాళ నిన్నక్కడికి తీసుకొని వెళ్ళేందుకు వస్తానని చెప్పాడుగా?"

"ఆవిధంగానే చెప్పివెళ్ళారు."

"ఇవాళే వస్తానన్నారుకదూ?—"

"లేదు...ఆసంగతి సరిగ్గా చెప్పలేదు. పిల్లకు సుస్తీగా వుంది. ఆమెకు సేవచేసేవాళ్ళు కావాలని మాత్రమే చెప్పారు."

"అయితే—వెళ్ళేందుకు నువ్వు ఒప్పుకున్నావుగా!"

"ఎందుకని ఒప్పుకోనమ్మా!"

"యింతకూ నువ్వేమీ అభ్యంతరం చెప్పలేదుకదా?"

"లేదమ్మా! అభ్యంతరమెందుకు చెబుతాను."

"అయితే సరే! వెళ్తున్నాను. నువ్వు యింటిపనులు చూసుకో."

శారద తన పనులన్నీ నిర్వర్తించుకుని రాఘాలువచ్చిన వెంటనే బైలుదేరేందుకు సిద్ధమయింది. ట్రంకు తెరిచి ఒకటీరెండు మంచిగుడ్డలు మడతలు వేసి పెట్టెలో పెట్టింది. ఆడవాళ్ళలో ఒక్క అవినాశరావు భార్యతోనే ఆమెకు ఎక్కువ పరిచయం. ఆమెదగ్గరకు వెళ్ళి తాళంయిచ్చి "దూరపు బంధువుల్లో ఒక చెల్లెలికి జబ్బుగావుంది. ఆమెదగ్గరకు వెళ్తున్నాను. సాయంకాలపువూట దీపాన్ని వెలిగించు" అన్నది.

ఉదయం పదిగంటలు దాటింది. సవిత తిరిగివచ్చింది. వస్తూనే "రాజా యింకా రాలేదా శారదా?" అని అడిగింది.

"లేదమ్మా—"

"నువక్కడికివచ్చి పనిచేయలేదని అతనేమన్నా అనుమానించాడా?"

"అనుమానించడం లేదికమ్మా! నేనొక్క నిమిషంకూడా ఆయనగారి ప్రశ్నకు మొదలకుండా వూరుకోలేదు. అడగడంతోనే వెంటనే యిస్తూ వచ్చాను."

"అటువంటప్పుడు ఆయన యింకా ఎందుకని రాలేదు? ప్రొద్దున్నే వస్తానన్నాడుగా!" అని ఆలోచించి "దర్వానును పంపిస్తాను. రాత్రికి రాజా వచ్చాడో లేదో కనుక్కుని వస్తాడు." అని వెళ్ళిపోయింది.

శారద నిన్నటినుంచీ జబ్బులోవున్న ఈపిల్ల ఎవరాఅని ఆలోచిస్తూవుంది. ఆమె కుతూహలానికి అంతులేదు. ఈ విషయాన్నిగురించి సవితను అడిగేందుకు ఆమెకు ధైర్యం చాలకపోయింది. ఒకవేళ నిన్న రాఘాలును అడిగివుంటే యింతసేపు తను మథనపడే అవసరం లేకపోయేది! ఐనా— ఆ సమయంలో గుర్తులేకపోయింది.

ఈవిధంగానే ఉదయం గడిచింది. మధ్యాహ్నంగడిచింది. సాయంత్రం కూడా మెల్లిమెల్లిగా గడిచిపోయి చీకటిపడింది. కానీ,—రాఘాలు మాత్రం అంతులేదు. యింకా రెండుగంటలు గడిచాక—ఆయన యిక రాడనే నమ్మకం కలిగాక, సవిత మెదలకుండా వచ్చి, శారద మంచం మీద పడుకుంది. నోరంటు ఒక మాటకూడా వెగిలి బైటకురాలేదు. రెండుకళ్ళవెంటా నీళ్ళు కారుతూనే వున్నయ్!

దాసీది మెల్లిగ అక్కడకు వచ్చి "తమర్ని కలుసుకుందామని విమల బాబుగారు వచ్చారమ్మా!" అని చెప్పింది.

"బాబుగారు లేరని ఆయనకు చెప్పు—" అని సవిత చెప్పింది.

"ఆ సంగతి తెలుసటమ్మా! తమతోనే మాట్లాడవలసిన పనుందట. బాబుగారితో కాదట—"

సవిత కళ్ళలో విసుక్తి, కోపమూ—కనిపిస్తున్నా మెదలకుండా లేచి కూర్చుంది.

వెనుకనడుస్తూ నడుస్తూ దాసీ "అమ్మగారూ! ముందు గుడ్డలు మార్చుకోండి! చాలా మాసినట్లున్నయ్." అన్నది.

ఈనాడామె ఈవిషయంలో శ్రద్ధతీసుకోలేదు. దాసీది చెప్పింతరువాత గుర్తుకువచ్చినట్లయింది. వొంటిమీదున్న గుడ్డలు నిజంగా మాసేవున్నయ్!

పదిహేను నిమిషాల్లో వేషంమార్చుకుని అతిథులు కూర్చునే గదిలోకి వచ్చింది. ఆకుపచ్చని అరంగులో ఆమె ముఖంలోని దిగులు కనిపించలేదు.

విమలబాబు లేచి నిలుచుని నమస్కరించి "బహుశా నేను తమర్ని కష్టపెడుతున్నాను. కానీ,—నిన్న తమర్ని ఆస్థితిలో వదిలివెళ్ళాక

నా మనసెలాగో అయిపోయింది. అందుకనే ఆవిషయం కనుక్కుందామని వచ్చాను." అన్నాడు.

"ఇవాళ నావొంట్లో కులాసాగా నే వుంది. తమరు కాన్పూరు వెళ్ల లేదా?"

"లేదు...ఇక్కణ్ణుంచి వెళ్లడంతో నే మా పెద్దన్నగారికి జబ్బుగా వుందని కబురు వచ్చింది. అందుకని......"

"మీ స్వంత అన్నగారా?"

"కాదు—స్వంత అన్న కాదు."

"అయితే మరి—ఒకేయింట్లో వుంటూ, తిండి అవీ ఒకే కుటుంబంలా చూసుకుంటున్నా రనుకుంటాను."

"కాదు...అదికూడా కాదు. ఒకప్పుడు అందరం ఒకచోట కాని,—"

"యిక్కడ్నుంచి వెళ్ళడంతో నే అకస్మాత్తుగా మీకు ఆకబురు తెలిసిందనుకుంటాను"

"అకస్మాత్తుగా మాత్రం తెలియలేదు. ఆ జబ్బు ఆయనకు ఎంతో కాలం నుంచీ వుంది."

"అయితే మరి—రేపుకూడా వెళ్లరేమో! చాలా కష్టం కలుగుతుందనుకుంటాను."

"కష్టం కలుగుతుంది. అయినా—మా పెదన్నవాడు వ్యాపార లాభనష్టాలకే ఎప్పుడూ కూర్చుంటాడా? రమణిబాబు కూడా వ్యాపారం చేస్తున్నాడు. మరి ఆయన ఒక్క వ్యాపారమేతప్ప ప్రపంచంలో యింకే విధమైన పనీ చేయడం లేదా—?"

"ఎందుకు చేయడంలేదు? అయినా—ఆయన పనిచేయకుండా వుండే మంచిది."

విమలబాబు నవ్వి "నిన్నటి మీ కోపం యింకా చల్లార నట్లుంది... రమణిబాబు యెప్పుడు వస్తాడేం?" అని అడిగాడు.

"తెలియదు. ఒకవేళ రాడేమో—"

"రాడా? యివాళెప్పుడు వెళ్లాడు?"

"ఇవాళ కాదు. నిన్నరాత్రి మీరు వెళ్లిపోవడంతో నే వెళ్లాడు."

విమలబాబు కొంచెం సేపాగి "ఆయన ఇంకా ఏవిధమైన పోట్లాటలూ మీతో పెట్టుకోలేదు కదా? ఎప్పట్నుంచో ఆయన మీకోసం నిన్న బైటనే నిలబడి వున్నారు. లేకపోతే.— మిమ్మల్నా విధంగా నిన్న బల వంతం చేసుండకపోయేవాడు. ఈనాడు తెలివిగలిగాక పశ్చాత్తాప పడు తున్నాడేమో?" అన్నాడు.

సవిత మాట్లాడ లేదు.

"నిన్న జరిగిన సంగతిలో నాకిప్పటికూడా గొప్పగానే కనబడుతూ వుంది. మీరు సిగ్గుపూరు రావడానికి యిష్టంలేనప్పుడు మాటిమాటికీ మిమ్మల్ని బలవంతించేయడం నిజంగా వాడి పొరపాటే! లేకుంటే, ఇదంతా జరిగేదికాదు. ఈ అపరాధానికి క్షమాపణ వేసుకునేందుకే నేను మీదగ్గరకు వచ్చాను. నిన్న మీ రెంతో అనారోగ్యంగా వున్నారు. లేనట్లయితే,—ఒకరిమీదున్న కోపంతో యింకొకరిని శిక్షిస్తారా? నేననేది నిజమేకదూ?"

ఇద్దరిచూపులూ కలుసుకున్నయ్! సవిత తనచూపుల్ని క్రిందకు దించు కుని "—నాకు ఆరోగ్యంగానేవుంది, ఒకవేళ నావొంట్లో బాగుండ నట్లయితే దానికి మర్వేం చేయగలవు విమలబాబూ?" అని అడిగింది.

"నేనెందుకుచేయను? అదేమంత పని? ఉన్నదల్లా మీరు ఒప్పు కోవడమే!...మీ అనుమతినే నేను కోరుతున్నాను."

"లేదు. దాన్ని మీరు పొందలేరు."

"నేను పొందలేకపోయినట్లయితే—రమణిబాబుకు ఫోనుచేయమనన్నా అజ్ఞయివ్వండి. నాతో మీరు స్వయంగా చెప్పలేరనుకుంటాను."

"నేను చెప్పను. కానీ—మీరాయనకు ఫోనుచేయాలని ఎందుకింత తొందరపడుతారు?"

విమలబాబు క్షణంసేపు నిశ్శబ్దంగావుండి ఆతరువాత మెల్లిమెల్లిగా "నిన్నటికంటే మీరివాళ చాలా నీరసంగా వున్నారు...యిక్కడ కాలు పెట్టడంతోనే ఈ సంగతిని ముందుగా నాకళ్లు గ్రహించినయ్! ఈ విష యాన్ని మీరు దాచాలనుకున్నా దాచలేరు. అందుకనే నేనింతగా వ్యాకులపడుతున్నాను." అన్నాడు.

జవాబు చెప్పడానికి సవిత కొంచెంసేపు ఆలోచించింది. "మీకళ్ళను మీరు యింత యిదిగా నమ్మకూడదు నిమలబాబూ. ఒక్కొక్కప్పుడు అవి మోసపోయేట్లుగా కూడా చేస్తయ్" అన్నది.

"ఆమాటకూడా నిజమే. కాదని నేను చెప్పలేను. కానీ,—ఇతరుల కళ్ళనుకూడా నేను నమ్మవలసి వుంటుందా యేం? ఆకళ్ళమీద నేనెందు కని నా నమ్మకాన్ని ఉంచాలి? అంతకంటే—ప్రపంచంలో ఎప్పుడైతే మోసపోవలసి వుంటుందో, అప్పుడు తనకళ్ళమీద తాను మోసపోవడమే మంచిది. యిందువల్లనైనా మనసులో ఒక క్షణమన్నా మానవుడికి తృప్తి అనేది కలుగుతుంది."

ఈనాడు సవిత నవ్వేస్థితిలోలేదు. నవ్వాలనికూడా ఆమెకులేదు. తెలియని భయంతో ఆమె మనసంతా ఆరాటపడుతూవుంది. అయినప్పటికీ ఆమెకు నవ్వురావడం ఆశ్చర్యమే! అనవ్వు మానస చూపులకు అందదు. ఒకవేళ చూపుల్లో లీనమైనట్లయితే రక్తమంతా పొంగేదే! నిమలబాబు మాట్లాడమే మరిచిపోయి ఆమె ముఖంలోకి చూస్తున్నాడు. పరిపూర్ణంగా నిండివున్న సారాయిగ్లాసు దాహంలో ఉన్న త్రాగుబోతు మనసును ఏవిధంగా వికృతపరుస్తుందో, ఆతని చూపులుకూడా ఆవిధంగానే వున్నయ్! రెప్పవేయక చూస్తున్న ఆచూపులలోని అర్థాన్ని ఆమె గ్రహించకపోలేదు. అంతకు ముందున్న అనుమానం—ఈసారి అనుమానం లేని జ్ఞానంతో సవిత సర్వాంగాలనూ పిగుపరిచింది. తన మనసులోనే "ఈమనిషి తను సంసారిని కాదనీ, ఒక వేశ్యననీ అనుకుంటున్నాడు." అని అనుకుంది.

ఈ అవమానం ఎంతగా తన హృదయాన్ని కాల్చి బూడిద చేసినప్పటికీ, కఠినంగా వాదించి—ఆమనిషిముందు తన మర్యాదను కాపాడుకుందామనే ఆలోచన కలగలేదు.

నిన్నరాత్రి జరిగిపోయిన సంగతులన్నీ గుర్తుకువచ్చినయ్! ఆ సమయంలో తనుకూడా ఆ అవమానానికి ప్రత్యుత్తరంగా సరైన జవాబులెన్నో చెప్పింది. కానీ—యితను శిష్టాచార, సభ్యతాహీనుడైన రమణిబాబు మాత్రంకాదు. ఈ యిద్దరికీ భూమికీ ఆకాశానికీ ఉన్నంత తేడావుంది. ఈ వ్యక్తిని తనొకవేళ అవమానించినా—దానికి విరుద్ధంగాకానీ, అభిరి

ప్రత్యుత్తరంగా గానీ యింకొక్క మాటకూడా అనరు. అనలేరు. పైగా రహస్యంగా నవ్వుకుని వినయంగా క్షమాపణకోరుకుని లేచివెళ్ళిపోతారు.

ఒక్క క్షణం నిశ్శబ్దంగా గడిచిపోయింది. ఆతరువాత విమలబాబు "నామాటకు మీరు జవాబు చెప్పనేలేదు." అని అడిగాడు.

"మీరేం అడిగారో నాకసలు గుర్తేలేదు."

"ఇవాళ మీరింత ఉత్సాహంగానూ, నిర్లక్ష్యంగానూ ఉన్నారేం ?"

సవిత మాట్లాడలేదు.

"మీ వొంట్లో బావుండలేదని నేను చెప్పానుగా ! మీకేం సుస్తో నేను తెలుసుకోవచ్చునా ?"

"అవసరంలేదు."

"నాతో చెప్పనవసరంలేదు. డాక్టరుతోనే చెప్పండి."

"లేదు. డాక్టరుతోకూడా చెప్పలేను."

"అదే మీకున్న నిర్లక్ష్యం...యింతకూ అపరాధికి శిక్షపడనేలేదు. నిర్దోషికే శిక్షపడింది."

ఈ మాటకుకూడా సవిత జవాబు చెప్పలేదు. విమలబాబు మళ్ళీ "నిన్నటి కంటే మీకివాళ వొంట్లో నీరసం చాలా ఎక్కువగావుంది. యిది నా దృష్టిదోషమనండి. లేకుంటే కళ్ళను నమ్మకూడదనండి మీయిష్టం—యింకేమన్నా అనండి కానీ,—నేనొకసంగతిమాత్రం చెబుతాను. భాగ్యచక్రం నన్ను చిన్నతనంనుంచీ ఎక్కడెక్కడికో తిప్పింది. ఈకళ్ళతో ప్రపంచంలో ఎంతో చూశాను. ఆకారణంతో నాకళ్ళు పొరపాటు పడవని మాత్రం చెప్పగలను. ఒకవేళ పొరపాటే పడేట్లయితే—నది మధ్యలో మునిగి దరి దాపు లేకుండా ఎప్పుడో మునిగి పోయేవాణ్ణి ! నా ఆరెండుకళ్ళు ఇవాళ కూడా మీవొంట్లో బావుండ లేదని చెబుతున్నయ్ ! అయినప్పటికీ—ఏమీ ఉపాయం ఆలోచించకుండా, సహాయం చేయకుండా ఈవిధంగానే తిరిగి వెళ్ళిపోనా ? ముఖంమాడ్చుకుని చేతులు వూపుకుంటూ తిరిగి వెళ్ళి పోవడం సహించలేను." అన్నాడు.

ఇద్దరి చూపులూ మళ్ళీ క్షణకాలం కలుసుకున్నయ్ ! కానీ,—ఈమారు ఆమె తన చూపుల్ని క్రిందకు మరల్చ లేదు. మెదలకుండా చూస్తూవుంది.

విమలబాబుకూడా సరిగా అదే విధంగా చూస్తూ ఎదురుగా కూర్చున్నాడు. అతని చూపుల్లో ఉద్వేగానికీ, ఆశకూ అంతేలేది లేకపోయింది. వద్దని అనడం వినలేదు. డాక్టరును పిలుచుకొని వచ్చేందుకు సిద్ధంగా వున్నాడు.

అటుచేసి చూస్తే— తన కన్నకూతురు జబ్బులో వుంది. అక్కడ డబ్బు లేదు. మనుష్యులెవరూ లేరు. ఏదో పాడు పడిన యింటి మధ్యలో. [illegible] లేక— చూసే వారెవరూ లేక. రక్తాన్ని పంచియిచ్చిన తల్లి కూడా వుండి — నిస్సహాయ స్థితిలో తన సంతానం అపాయకరమైన స్థితిలో పడివుంది. ఏ ఉపాయమూ లేక ఆమె హృదయం కొంచెంసేపు తల్లడిల్లింది. కేవలం ఒక్క అర్ధక్షణ వేదనతో [illegible]. సిగ్గుతో—పశ్చాత్తాపంతో!...ఆమె ఏ విధంగానూ అతనిముందు కూర్చోలేకపోయింది. కళ్ళ అంచుల కన్నీళ్లు తుడుచుకుని నిలుచుని "నన్ను క్షమించండి విమలబాబు గారూ! నాకేమీ అవసరంలేదు. నా యింట్లో కులాసాగానే వుంది." అంటూ నమస్కరించి అక్కడినుంచి వెళ్ళిపోయింది.

విమలబాబు ఆశ్చర్యంతో స్తంభించి పోయాడు. మెదలకుండా అదే విధంగానే కూచివున్నాడు.

* * *

పగలు పదిగంటలయింది, దారిప్రక్కనే కారును ఆపించి సవిత నౌకరును వెంటతీసుకుని పడిపోయిన తన యింటిసమీపానికి వచ్చింది.

పక్కతల్లి బైటకు వెళ్తూవున్నదల్లా వీళ్ళను చూసి నిలుచుని "తమరు ఎక్కడినుంచి వస్తున్నారు?" అని అడిగింది.

"నువ్వెవరవమ్మా!"

"నేనీయింటి పాతదాసీదాన్ని."

"ఎక్కడికి వెళ్తున్నావు?—"

చేతిలోని గిన్నెను చూపించి "బజారునుంచి నూనె తీసుకరావడానికి వెళ్తున్నాను. పొరపాటున యజమానిగారి కాలుతగిలి నూనె ఒలికి పోయింది. మళ్లీ తేవడానికి వెళ్తున్నాను." అని దాసీది చెప్పింది.

"మరి—వంటవాడు రావడంలేదా?"

"లేదమ్మా—ప్రస్తుతం రావడంలేదు. రేపు వొస్తాడని అన్నారు. ఇవాళకూడా యజమానిగారే వంటచేస్తున్నారు."

"అయితే రాజా యింట్లో లేడనుకుంటాను."

"ఆయనగారిని మీ రెరుగుదురా?—అవును. వారిప్పుడు ఇంట్లోలేరు. చదువుచెప్పడానికి వెళ్లారు. తొందరగా వస్తాననికూడా చెప్పివెళ్లారు."

"రేణుకు వొంట్లో ఎలావుంది?"

"అలానేవుందమ్మా. జ్వరమెప్పుడు వదులుతుందో!—అందరమూ భయపడుతున్నాం."

"మందెవరిస్తున్నారు?"

"వినోదబాబు డాక్టరుగారు. ఆయనగారు కూడా వొచ్చేవేళయింది. మీకు వీళ్లు తెలుసామ్మా!—మీ రేమవుతారు?"

"మాకుకూడా వారివారే! చాలా దూరపు బంధుత్వముంది. కలకత్తాలోనే వుంటున్నాను. రేణుకు జబ్బుగావుందని తెలిసి ఆమెను చూద్దామని వచ్చాను. మీ యజమానిగారు నాకు బాగా తెలుసు."

"వారికి కబురు చేయమంటారా?"

"వొద్దు...అంత అవసరంలేదు. నేనే పైకి వెళ్తున్నానుగా! నువెళ్లి నూనె తీసుకురా."

నౌకరు వెనక నిలుచుని వున్నాడు. అతనితో "మహాదేవ్! నువ్వామలుపులో నాకోసం నిలుచుని వుండు. నేను వెళ్లేప్పుడు నిన్ను పిలుస్తాను. బండిని కూడా అక్కడే వుంచమని చెప్పు—" అన్నది.

"సరేనమ్మా—" అని మహాదేవ్ వెళ్లిపోయాడు.

వ్రజబాబు వంట చేసే వరండా దగ్గరికి మెట్లెక్కి వెళ్లింది. కాళ్ల చప్పుడు వ్రజబాబు విన్నాడు. పనిలో వుండడంచేత ఆయన అటువైపు చూడకుండానే "నూనె తెచ్చావా పటిక్ తల్లీ! నీళ్లు కాగుతున్నయ్! బంగాళాదుంపలూ—దొండకాయలూ వేయించనా,—లేక వొట్టి దొండకాయలే వేయించమంటావా?" అని అడిగాడు.

"రెండూ కలిపే వేయించండి."

వ్రజబాబు తృళ్ళిపడి చూసి "కొత్త కోడలూ—నువ్వా! ఎప్పుడు వొచ్చావేం? కూర్చో...కూర్చో...వొద్దొద్దు. వొట్టి నేలమీద కూర్చో వొద్దు వూడవనేలేదు. నేను పీట తెస్తాను వుండు." అని చేతిలోని పనిని వొదిలి పెట్టి లేవబోతూవుంటే— సవిత చేయివూపుతూ "మీరేం చేస్తున్నారు? మీ చేతులతో మీరు పీట తెచ్చి వేస్తారా? నేను ఆ పీట మీద కూర్చోనా?" అని అడిగింది.

"నిజమే కానీ,—యిప్పుడందులో తప్పులేదు. కూర్చోకు. అక్కడ్నుంచి తెస్తానుండు."

"వొద్దు." అని సవిత నేలమీదకూర్చుని "దోషమనేది ఆరోజుల్లోనూ వుంది. ఈ రోజుల్లోనూ వుంది. మనం చనిపోయాక కూడా అదివుంటుంది ...ఇక ఈ ప్రసంగాన్ని వొదిలిపెట్టండి. అయితే—మీకు వంటమనిషి దొరకలేదా?" అని అడిగింది.

"ఎందుకు దొరకదు కొత్తకోడలూ? కానీ—ఈ భుజంమీద జంధ్యమునేది ఉన్నంతకాలం ఒకరిచేతి అన్నాన్ని తినలేను. రాఘాలేమో నిన్న ఒకతన్ని తీసుకవొచ్చారు. కానీ—నాకుమాత్రం యిష్టంకలగలేదు. రేపు కూడా యింకొకతన్ని తీసుకవొస్తానని చెప్పివెళ్లారు."

"మీదగ్గర ఆ మనిషికూడా వుండలేదు. ఆసంగతికూడా యిప్పట్నుంచే వ్రాసిపెట్టుకోండి."

వ్రజబాబు నవ్వి "కావొచ్చు. కాదనను. ఈ సంగతి గుర్తుకువొస్తున్న కొద్దీ నాకూ భయంగానేవుంది. కానీ,—మరి తప్పనిసరికానప్పుడు, యింక ఉపాయమేముంది?—" అని అడిగాడు.

"ఒకవేళ నేనెవరినన్నా వెదకి తీసుకొనివస్తే—వుంచుతారా?"

"తప్పకుండా వుంచుతాను."

"వాణ్ణి ఆమాటలూ ఈమాటలూ అడిగి గ్రాహుపరీక్ష చేయరుకదా?"

వ్రజబాబు నవ్వుతూ "లేదు. లేదు......గ్రాహుపరీక్ష చేయను. నీ గ్రాహులో ప్యాపయిలేనే వాణ్ణెక్కడికి తంపుతావని నాకు తెలుసు! యిదంత గొప్పసంగతి కాదు. ఎవరినన్నా తీసుకురా. నీ చేతుల మీదుగా ఈ ముసలిబ్రాహ్మణుడికి రసాతలం పోగొట్టుకునే దురదృష్టం మాత్రం పట్టదని నాకు తెలుసు." అన్నాడు.

"అయితే నేను మిమ్మల్ని మోసంచేయలేనా ?"

"మోసమా ? లేదు. ఒకరిని మోసంచేయడం నీ స్వభావంకాదు."

సవిత రెండుకళ్ళూ చెమ్మగిల్లినయ్. ఆ కన్నీళ్ళు వ్రజబాబు చూడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖం ఒకప్రక్కకు త్రిప్పుకుంది.

అకస్మాత్తుగా రాఖాలు వచ్చాడు. రెండు చేతుల్లోనూ పొట్లాలు వున్నయ్. ఒకదానిలో ఆకుకూరా—కాయకూరలూ, రెండోదానిలో సగ్గుబియ్యమూ—బార్లీ, కలకండా— పళ్లూ మొదలైన రోగికి పనికి వచ్చే సామాగ్రివుంది. సవితమ్మ యిక్కడ వుండడం చూసి ముందు తృప్తిపడి, ఆ తియవాళ పొట్లాలు క్రిందపెట్టి ఆమెకు నమస్కరించి వ్రజబాబుతో "ఇవాళ చాలా ఆలశ్యం చేసాను పెదనాన్నా! యికమీరు అక్కడ్నుంచి లేవండి వెళ్లి మీపూజా పునస్కారాలు చేసుకోండి! నేనివన్నీ సరిచేసాను. ఒక్కనిమిషంలో—" అని పొయికేసి చూసి "ఆ గిన్నెలో దేమిటి నాన్నా ?" అని అడిగాడు.

"బంగాళా దుంపలూ—దొండకాయలూను."

"యింకా...?"

"ఇంకానా ?—అన్నం వండుతాంగా !"

"యింతమందీ దీన్ని తినే వూరుకుంటారా నాన్నా? నీళ్లెక్కడున్నయ్? పీట మీద ఏ వస్తువూ కనపడదేం? వరండా వూడ్చినట్లు లేదే? మట్టితో నిండిపోయింది. ఇంతసేపట్నుంచీ ఏం చేస్తున్నారు? ఫటిక్ తల్లి యెక్కడకు వెళ్లింది."

"నా కాలు తగిలి నూనె కింద పోయింది. బజారునుంచి తేవడానికి వెళ్లింది. ఈపాటికి వస్తూనేవుంటుంది."

"మధో—?"

"మధుకు కడుపులో నొప్పిగావుందట. ప్రొద్దుణ్నుంచీ మంచం మీదనే పడివున్నాడు. రోగిపనీ, ఇంటిపనీ— అన్నీ ఒక్క ఫటిక్ తల్లే..."

"బాగానేవుందే!" అని రాఖాలు ముఖాన్ని గంభీరంగా పెట్టాడు. చెంబుకు చూసి "యింత మజ్జిగ ఎందుకొన్నారు నాన్నా!" అని అడిగాడు.

“మంత్రం కాదు, బాబూ ! సరిగ్గా చేయలేదా ? అయితే లేదా ప్రాంలేదా ! రాఘాలు మండి “అయితే తాగలేదా !” అని అడిగాడు.

ప్రపంచంలోని బాధా—రాత్రిళ్ళు జాగరణా, దబ్బరివాదం—అటూ ఇటూ తిరగడం, మొదలైన పనులవల్ల విసువుచెందిన ఆయన మనసు వేడెక్కి కోపంతో “మీరేపనిచేసినా ఇలానేవుంటుంది. ఒక వస్తువును లోగికి చేసిపెట్టాల కర్తకూడా మీకులేదు.” అన్నాడు.

సవిత ముందు తన తెలివితక్కువ తనాన్ని ఈవిధంగా అనడంతో నే బ్రజబాబును కించపరిచినట్లనిపించింది. ఆయనముఖాన్ని చూస్తే. దయపుట్టుతోస్తుంది. నోటికెంట జవాబుగానీ, ఒక్కమాటకానీ రావటంలేదు. యిదంతా రాఘాలుకు చూసేంత ఓపికలేదు. “వెళ్ళండి మీరు పూజచేసుకోండి! చేయవలసినదంతా నేనే చేసుకుంటాను.” అన్నాడు.

బ్రజబాబు కిగువడి తలచి నిలుచున్నాడు. భజనా—పూజా, పుష్పాలా యింకా అలానే పడివున్నాయి. భగవంతుడికి యింకా నైవేద్యంగానీ, ఏవిధమైన పూజగానీ కాలేదు. యివన్నీ తనేచేయాలి. స్నానంచేసేందుకు బ్రజబాబు క్రిందకువెళ్ళబోతూంటే సవిత ఎదురుగా వొచ్చి “ఇవాళ పూజాపుష్పాలు తొందరగా కానీయండి. ఆలస్యం చేసినట్లయితే—పనికాదు.” అన్నది.

“ఎందుకని !—”

ఈ ‘ఎందుకు’ అనే మాటకు సవిత జవాబుచెప్పలేదు. రాజాకేసి చూసి “రాజా ! మీ పెదనాన్నగారికి కొంచెం సరబత్ చేయి నాయనా ! నిన్న ఏకాదశికదూ ? ఇంతవరకూ ఓరు నోట్లో నీళ్ళన్నా పోసుకునివుండరు.” అన్నది.

రాఘాలూ—బ్రజబాబూ ఆశ్చర్యంగా ఆమెకేసి చూశారు “ఈ విషయం నీకెంతా గుర్తుందా ? మరచిపోలేదా కొత్తకోడలా ?” అని బ్రజబాబు అడిగాడు.

“ఆశ్చర్యమే ! సరే, ఇవాళ తప్పనిసరిగా మీపూజను తొందరగా కానీయండి. లేనట్లయితే—పూజకు అంతరాయం కలిగేట్లుగా అల్లరి చేస్తాను. వెళ్ళండి. శాంతిగా పూజచేయండి. మీరింకా విచారించవలసిన పనిలేదు.”

ఫటీక్ గ్లాసూ తీసుకొనివచ్చింది. రాఖాల్ స్టౌ వెలిగించి. దానిమీద బాణ్లీ ఎక్కించి "పాలింకేమన్నా వున్నాయా—పటీక్‌లో ?" అని దాసీదాన్ని అడిగాడు.

"లేవుబాబూ! బాబుగారు పాలన్నీ పాడు చేశారు."

"మరిప్పుడు ఏంచేయాలి ? రేణు ఏంత్రాగుతుంది ?"

సవిత ఈమాటలు వినగానే "పాలులేకపోతే ఏం నాయనా ? బార్లీతోనే పనిగడుస్తుంది కానీ, నువుకూడా అనవసరంగాఇలా బార్లీని పాడు చేయకు" అన్నది.

"లేదమ్మా—నేనంత అశ్రద్ధమనిషిని కాను. నాచేతిమీదుగా ఏ వస్తువూ వృథాకే నష్టంకాదు."

ఈ మాటలకు కొత్తమ్మ నవ్వింది కానీ—ఏమీ అనలేదు. ఒక్క క్షణం గడిచాక అక్కణ్ణుంచి లేచి క్రిందకువెళ్ళింది. నీళ్ళుకాయుతున్న ధ్వని వినపడుతూనేవుంది.

తలుపు వేయబడివుంది. నెట్టడంతోనే విడిపోయింది. స్నానంచేస్తున్న బ్రజబాబు త్రుళ్ళిపడ్డాడు. సవిత లోపలకువచ్చి తలుపువేసి, "మీతో కొంచెంసేపు మాట్లాడాలి." అన్నది.

"సరే...సరే...బైటకు పద"

"కాదు. బైట అందరూచూస్తారు. యిక్కడ వొంటరిగా మీముందు మాట్లాడేందుకు నాకు సిగ్గనిపించదు."

బ్రజబాబు లేచినిలుచుని "ఏమిటో చెప్పు ?" అని అడిగాడు.

"నేనొకవేళ ఈ యింట్లోంచి తిరిగివెళ్ళిపోయేందుకు ఇష్టపడకుండా వుంటే నన్ను మీరేంచేస్తారు ?"

సవిత ముఖంచూసి—జ్ఞానమనేది లేనివాడిలా "అంటే—" అని అడిగాడు.

"నేను ఈవిధంగానే మొండిపట్టుపడితే—మీముందు నావొంటిమీద ఎవరూ చేయివేయలేరు. పోలీసుల్ని పిలిచి నన్ను బైటికిపంపలేరు... అసలు యింకొక పరాయిమనిషితో ఈ విషయాన్నిగురించి చెప్పలేరు.

అటువంటి పరిస్థితిలో నే నిక్కణ్ణుంచి వెళ్ళకుండావుంటే, మీ రేం చేస్తారు?"

"ఈ తర్కోదలూ...మనసే మాటలు. తలా తోకాలేని పరిహాసంలో కూరుకుని వున్నయ్! సరే—అలాగే వెళ్లకు! తలుపన్నా తీయ్! నాకు ఆలస్య మవుతూవుంది."

"నేను మిమ్మల్ని ఎగతాళిగానీ, పరిహాసంగానీ చేయడంలేదు. నిజంగానే చెబుతున్నాను. ఈమాటకు జవాబు చెప్పేంతవరకూ నేను తలుపు తీయను."

"ఇది ఎగతాళి కాకుంటే—నీ పిచ్చి ప్రేలాపని చెప్పాలి!...పిచ్చితనానికి జవాబేం వుంటుంది?"

"జవాబులేకపోతే—ఆ పిచ్చిదానితో మీరు ఈ గదిలోనే పడివుండాలి. తలుపుమాత్రం తెరవను."

"అయితే—ప్రపంచ మేమనుకుంటుంది?"

"దాని కిష్టంవచ్చిన మాటలు, అంటుంది."

"బాగానేవుంది. మంచి ఆపదే తెచ్చిపెట్టావు. బలవంతంగా యింకొకరు ఒకరింట్లో వుండే విషయం మనెప్పుడన్నా—ఎవరివల్లనైనా విన్నావా? అలాగే అయినట్లయితే, ఈ నియమాలూ, శాస్త్రాలూ—అనాదివ్యవహారాలు అన్నీ పనికిరానివై, ఎవరికి ఇష్టంవచ్చినట్లు వాళ్లు, యింకొకళ్ల యిళ్లలో బలవంతంగా దూరేవాళ్లే!"

"ఆ—తప్పకుండా!...యింతకూ మీరు నన్నేంచేయాలంటారో చెప్పండి?"

"అయితే యిక్కడే వుంటావా? నీయింటికి వెళ్లనే వెళ్లవా?"

"వెళ్ళను. నాయిల్లిదే! ఎక్కడైతే భర్తగారు వుంటారో, ఎక్కడైతే సంతానముంటుందో, అదే నాయిల్లు! యిన్నాళ్ళవరకూ నేను పరాయి యింట్లోనే వున్నాను. యిక అక్కడికి వెళ్ళను."

"మరి—యిక్కడెక్కడని వుంటావు?"

"ఈ అంతస్థులో యింత చోటువుండగా, యిక్కడే ఎక్కడో ఒకమూల పడి తలదాచుకుంటాను. ఎవరన్నా అడిగేటట్లయితే, దాసీదనిమాత్రం చెప్పండి. నాకదేచాలు! మీరు నిజం చెప్పవలసిన అవసరముండదు."

"నేనలా చేస్తానని, అంటానని నువ్వనుకుంటున్నావా కొత్తకోడలా?"

"చేయలేరని నాకు తెలుసు. కానీ—నన్నిక్కణ్ణుంచి వెళ్ళగొట్టడం అంతకన్నా కష్టమే అవుతుంది. అది మాత్రం ఎలా చేస్తారు? నేనిక్కణ్ణుంచి యింక ఎక్కడికీ వెళ్ళను. ఈ మాటల్ని నేను దృఢనిశ్చయంతో చెబుతున్నానని అనుకోండి."

"పిచ్చితల్లీ...పిచ్చితల్లీ!"

"పిచ్చిదాన్నెందుకవుతాను? బలవంతంచేస్తున్నందుకేనా? కానీ,—ఒకవేళ మిమ్మల్నే బలవంతంచేయకపోతే— యింకెవరిమీద చేయమంటారు? నా బలవంతాన్ని మీరు పరీక్షించాలనుకున్నా గెలవలేరు!"

"ఎందుకని గెలవలేను?—"

"ఏవిధంగా గెలుస్తారు? మీదారిప్పుడు దక్కలేదు. జీవితం నచ్చింది. ఏవిధంగా గెలుస్తారు? ఏమని వ్యాఖ్యానం చేస్తారు?"

బ్రజబాబు నవ్వాడు. సవిత బోర్లాపడి ఆతని పాదాలు ముట్టుకుంది. ఈ పాటికి మూడుగోడల్నుంచీ ఆయనకు నాలుగువేపులా ఉదాసీనంగా కనబడుతూవుంది. ఉద్భ్రాంతుడై—ఏ ఉద్దేశ్యమూ లేకుండా, శూన్యమైన గారంట పిచ్చివాడిలా నడుస్తున్నాడు. తనవేపు చూసుకునేందుకే వీలు లేకపోయింది. ఆకాశంలో నాలుగువేపులా చుట్టుకున్న వర్షఋతువులోని మేఘాల్లా, నూనెలేక ఎండిపోయిన వెంట్రుకలు ధరిత్రిగారి పాదాల్ని కప్పి, క్షణంలో తడిసిన నేలమీద పడి విశ్రమిస్తున్నయ్. బ్రజబాబు క్రిందకు చూశాడు. హృదయం ద్రవించింది. వెంటనే మనసును కేంద్రీకరించుకుని "నీ బిడ్డకోసమే నువు ఆలోచించావు కొత్తకోడలూ...! సరే, ఆలోచిస్తాను...ఒకవేళ—" అని అంటుంటే సవిత తలయెత్తి ధరవేత్తు చూసింది. కళ్ళు నీళ్ళతో నిండివున్నయ్! ఆ కన్నీళ్ళ కళ్ళతోనే "నా బిడ్డకోసం నాకేవిధమైన విచారమూ లేదు. ఆ బరువుభారాలు మోసే వాళ్ళున్నారు. కానీ,...మీకో?—మిమ్మల్ని చూసేవాళ్ళెవరూ లేరు. మిమ్మల్ని కనిపెట్టి—మీ సుఖదుఃఖాలు పంచుకుని, మీ మంచిచెడ్డలు చూసేవాళ్ళెవ్వరూ లేరు. కాని. ఒకనాడు ఈ బరువుభారాలు మోయడానికి నన్ను మీరు—ప్రపంచంలోకి తీసుకొచ్చారు ..." అని చెబుతుంటే బైట ఎవరో కేకవేశారు. "రాఖాలుబాబూ?—" అని, అంతటితో మాటలు ఆగిపోయినయ్!

రాఘవులు వైపునుంచే "రండి. డాక్టరుగారూ" అని పిలిచాడు.

సవిత కంటనీరు తేలచి తలుపు తెరిచి ఒకపక్కగా నిలుచుంది. బ్రజబాబు లోపలికి వెళ్లాడు.

8

బ్రజబాబు లోపల పూజ చేస్తున్నాడు. తెరిచివున్న వాకిలిముందు సవిత కూర్చుని భర్త చేసే కార్యకలాపాన్ని రెప్పవేయకుండా చూస్తూ వుంది. ఒకనాడు ఠాకూరు పూజాభారమంతా సవిత భుజాలమీద వుండేది. ఆమె తప్ప యింకెవ్వరైనా పూజార్చనా సామానులు సరిచేసినట్లయితే— భర్త మనసుకు యిష్టముండేదికాదు. అప్పుడప్పుడు యీ పూజ కోసం యింట్లో తనకెన్నో వెనకపడివుండేవి. ఈ విషయంలో అత్తగారు ఆమెను ఎన్నోమాటలని మనసులోని అక్కసు తీర్చుకొనేది. ఆమెతోపాటు తన పుట్టింపువున్నే ఆడబిడ్డకూడా, వంకాటింకగా మాట్లాడి తన క్రోధం తగ్గించుకుని అపుడప్పుడు "మేముకూడా బ్రాహ్మణుల యింట్లోనే పెరిగాం! పూజా పునస్కారాలూ, ఠాకూరుకు నైవేద్యమూ—దేవ కార్యాలు మొదలైనవన్నీ చేసేందుకు మా యింట్లోనే అంత ఇదిగా వుండారేం?—ఎప్పుడూ అగడిలో పడి చేసేదేమిటో?" అని అనేది. ఈమాటలన్నిటికీ సవిత జవాబెప్పుడూ యివ్వలేదు. ఎప్పుడన్నా ఒకనాడు వొంట్లో బాగుండక ఈ పూజాభారాన్ని యింకొకరికి వొప్పగించినట్లయితే ఆనాడల్లా ఆమె మనసు బాగుండేదికాదు. మాటిమాటికీ గదిలోకి వచ్చి, భగవంతుని ఎదుట నిలుచుని చేతులుజోడించి "హే గోవిందా! ఇవాల్టి నా తప్పును క్షమించు" అని ప్రార్థించేది.

నాలుగువేళలా శుచిగా వుండడం, పూజలో అలక్ష్యంకాకుండా చూడడం మొదలైన నిత్యకృత్యాలమీద తన దృష్టిని కేంద్రీకరించేది. ఆరోజుల్లో! మరి ఈనాడో...?

మంగళప్రదమైన భగవంతుని మధుమూర్తి సౌమ్యమైన శాంతభావంతో విరాజమానంగా వెలుగొందుతూ సవితను చూస్తూవుంది. ఆ రెండుకళ్ళల్లో సవితకు విరుద్ధంగా ఎటువంటి తిరస్కారమూలేదు. కోపమూలేదు.

పవిత్రమైన యిటువంటి పరివారంలో ఇంత భయంకరమైన తుఫాను వచ్చింది. భవిష్యత్తంతా ఊబిలో మునిగిపోయింది. మహత్తరమైన ఇటువంటి పరివర్తనలు రాబోయే సంగతి తెలియదా? ఆయన వీళ్ళమీద ఉదాసీనంగా ఉన్నాడా? సవిత తనలోటు ఎప్పుడన్నా ఆయనకు బాధ కలిగించిందా? యిన్నిరోజులనుంచీ ఆయనకు చేసిన సేవ, ఎండిపోయిన నీటి రేఖలా—చిన్నాభిన్నమైపోయిందా?

సవితకు వివాహమైన తరువాతనే గురువుగారి దీక్ష పుచ్చుకుంది. మిగిలిన పరివారమంతా ఆచర్యకు "యింత చిన్నవయసులోనే యిది జరగడం మంచిదికాదు. ఏమన్నట్లంటే.—తప్పు జరగడం మంచిదికాదు. నియమంలో—ప్రతిదానికీ. అనాచారంలో అపరాధమేమున్నా జరిగినట్లయితే పాపం వస్తుంది. దాని ప్రతిఫలమే యిది." అని అనేవారు.

ఈమాటలు వ్రజబాబు లెక్కచేయకుండానే "చిన్నవయసైతేమాత్రమేం? ఈయింటికి యజమానురాలు ఆమె! మనయింటి ఆరాధ్యదేవత గోవిందుని సేవకే ఆమెను ఈయింటికి తీసుకొచ్చాం! లేనట్లయితే, ఆమెతో యింకేమీ ప్రయోజనంలేదు." అని అనేవాడు.

ఆమె ప్రయోజనం చెప్పడమూ అవసరం కాలేదు. తన యిష్టమంత్రాన్ని సవిత ఎప్పుడూ మరిచిపోలేదు. నియమాలు తప్పడమూ మరిచిపోలేదు.

అయినప్పటికీ—అన్నీ అడుగునపడినాయి! ఈనాడు ఆరాధ్యదేవత శ్రీగోవిందుని పూజామందిరమున్న గదిలోకి వెళ్లేందుకే తనకు అధికారమన్నది లేదు. మౌనంగా బయటకు వెళ్ళవలసివచ్చింది.

డాక్టరును పంపి రాఖాలు నవ్వుకుంటూవొచ్చి "తల్లి ఆశీర్వాదం కంటే, యింకా వేరే ఔషధమేమున్నా వుంటుందా అమ్మా? మీరు ఈ యింట్లో కాలుపెట్టగానే. యింతమాత్రంలోనే విచారమంతా మాయమైపోయింది. రేపు లేచికూర్చుంటుంది..." అని చెప్పాడు.

సవిత అతనిముఖంలోకి చూస్తోంది. వ్రజబాబు తన పనిముగించుకుని వాకిట్లోకివచ్చి నిలుచున్నాడు. రాఖాలు "జ్వరంలేదు. ఒక్కసారిగా తగ్గిపోయింది. డాక్టరుగారు సంతోషంతో 'యిప్పుడిక జ్వరంరాదు. రెండు మూడురోజుల్లోనే లేచి తిరుగుతుంది' అని చెప్పారు. చూశావమ్మా! యిదంతా మీ ఆశీర్వాదబలమే! లేకపోతే యిలా ఎప్పుడూ జరిగేది

కాదు. ఈరాత్రికి నేను సుఖనిద్రను అనుభవిస్తాను. ఇదనాన్నా యిక మనకు రక్షణజరిగినట్లే!" అన్నాడు.

ఈ మాటలు స్వార్థానికైనవే! కేవలం స్వార్థం సరళమైంది కాదు. మాటిమాటికీ హెచ్చుతూనేవుంది. ఆ కారణంతో మనసులో భయంగా వుండేది. చావుబ్రతుకుల సమస్యలో ఊగిసలాడుతూవున్న సమయంలో ఆశాకిరణం కనిపించింది.

సవిత భగవంతుని ప్రతిమముందు భూమిమీద తలపెట్టి నమస్కరించింది. అలానే ఎంతోసేపు పడివుంది. నీళ్ళునిండిన కళ్ళతో రాఘాలును చూసి "రాజా! నీజీవితమంతా చిరస్థాయిగా, సుఖంగా ఆనందంతో గడుపు నాయనా!" అన్నది.

రాఘాలు తలమీదనుంచి బరువును దించినట్లయింది. "అమ్మా! పూర్వం రాజులూ, రాణులూ...యిటువంటి అవసరం కలిగినప్పుడు వాళ్ళ వాళ్ళ మెడల్లోని హారాలు తీసిస్తుండేవాళ్ళు." అన్నాడు.

సవిత అతని మాటలకు నవ్వి "నీ మెడలో హారాలు వేయలేను నాయనా! ఒకవేళ బ్రతికేవుంటే, నాకోడలు యింటికి వచ్చాక వేస్తానులే!" అన్నది.

"కేవలం కొంచెం అటూ యిటూ తరలనీకండి. హారం వేయకపోతే పోనీలే, అమ్మా. నోటికి రుచిగా వున్నా కలుగజేస్తాను. కానీ— ఆ అవసరమింకా రాలేదు. కంటికెదురుగా మీరున్నా ఒకసారి రాండి! మాకు కొన్ని రోజులనుంచీ ఒట్టి అన్నంతోనే సరిపోతూవుంది. యింతవరకూ ఎవరూ కడుపునిండా తినలేదు. కానీ,—యివాళమాత్రం వాటితోనే సరిపుచ్చుకుని నా ఆకలిని చంపుకోలేను. కొంచెం మీరన్నా కాస్త కడుపు నిండేట్లుగా వంట వండండి. రాండి! ఒక్కక్షణం."

"పద...బాబూ పద." అని అంటూ సవిత లేచివచ్చింది.

రాఘాలు సాయంతో వంటపని అయిపోయింది. యిన్నిరోజులయాక అంతా కడుపునిండా తిండి తిన్నారు.

సవిత యింతవరకూ నోట్లో నీళ్ళు పోసుకోలేదని అందరికీ తెలుసు! అయినప్పటికీ, ఆమెను తినమని చెప్పే ధైర్యం ఎవరికీ లేదు. ఒక్క ఘటికే తల్లి ఆమాటను అనబోతూవుండగా రాఘాలువద్దని వారించాడు.

అందరి ముఖాలమీదా ఈరోజు శాంతి, ప్రశాంతభావమూ తొణికిసలాడుతూ వున్నయ్! మంత్రాలవల్ల ఈయింట్లో భూతాలు ప్రవేశించడం ఆగిపోయినట్లనిపించింది.

రేణుక జ్వరం లేదు. ఆమె విశ్రాంతిగా నిద్రపోతూ వుంది. తలమీద చాప పరుచుకుని పక్కనున్న రాఖాలు కళ్ళు మూతలు పడుతున్నయ్! మధు మాటలు కూడా లేవు. అతని కడుపునొప్పికూడా పోయినట్లుంది. క్రింద భాగంలోనుంచి మాత్రం 'ఖస్—ఖస్, ఖస్—ఖస్' మంటూ ధ్వని వినిపిస్తూంది. ఫటిక్ తల్లి ఎంగిలి గిన్నెలు తోముతున్నట్లుంది.

భర్తగారి గదితలుపు తెరుచుకుని సవిత వాకిట్లో కూర్చుని, "మేలుకునే వున్నారా?" అని అడిగింది.

వ్రజబాబు మేలుకునే వున్నారు. ఆమాటలు వినడంతోనే మంచం మీద లేచి కూర్చున్నారు.

"నే నడిగినదానికి జవాబు చెప్పనే లేదేం?" అని సవిత అడిగింది.

"నిన్న రాఖాలు పిలుచుకుని వెళ్లాడుకదూ? — జవాబు తెలుసుకుందామన్న అవకాశం కలగలేదు."

"జవాబు ఎవరివల్ల తెలుసుకుంటారు? నావల్ల నేనా?"

"యిందులో ఆశ్చర్యపడవలసిందేముంది కొత్తకోడలూ? ఇన్నినాళ్లనుంచీ ఈవిధంగానే జరుగుతూ వస్తూవుంది. ఆనాడు రాఖాలింట్లో కూడా, ఎన్నో సమస్యలకు సమాధానాన్ని నీవల్లనే తెలుసుకున్నాను. కావాలంటే, అడిగి కనుక్కో! నువ్వన్నట్లుగానే జరిగింది."

సవిత అపరాధంగానే తలవంచుకుని కూర్చుంది. అదిచూసి వ్రజబాబు "నువు ప్రశ్నించినా—నేను ప్రశ్నించినా జవాబు యివ్వడం నువ్వే కాని, నేను కాదు. అతివవాళ ఒకనాడు హఠాత్తుగా నాలక్ష్మీ సరస్వతులు యిద్దరూ ఒంటరిగా నన్ను వదిలారు. వాళ్ళతోపాటు విజ్ఞానమూ—తెలివితేటలూ, బుద్ధీ అన్నిటినీకూడా పోగొట్టుకున్నాను. అప్పట్నుంచీ ప్రతి పరీక్షకూ జవాబు చెప్పే బరువు నామీదపడింది. ఏదోవిధంగా జవాబు చెబుతూనే వచ్చాను. అయినా—అందుకని నాకెంత దుఃఖం కలిగిందో, అది నీకళ్ళతోనే చూడవచ్చు కొత్తకోడలూ..." అన్నాడు.

సవిత తలెత్తి "కానీ—ఈప్రశ్నను కేవలం వ్యాపారంలోనే అడిగావు" అన్నది.

"అయినా—నువ్వడిగిన ఆప్రశ్న అంత సరళంగాలేదు. ఈప్రశ్నలో ప్రపంచమూ, సమాజమూ, పరివారమూ—లోకాచారాలూ, ధర్మమూ, నీతి నియమాలూ, లోక వ్యవహారాలూ, పాప పుణ్యాలూ, ప్రేమానురాగాలూ—సంప్రదాయాలూ, నీతి వ్యాసంగాలూ, మానమర్యాదలూ — జీవిత సమస్యలూ అన్నీ యిమిడి వున్నాయి! యింత క్లిష్టమైన ఒకటి సమస్యకు జవాబు నీకు తప్ప ప్రపంచంలో యింకెవరికి తెలుసు? నాయనకు ఏమని జవాబు చెబుతుంది? 'ఈ ఇంట్లోనుంచి వెళ్ళకుండా బలవంతంగా యిక్కడే వుండదలుచుకుంటే మీరేంచేస్తారు?' అని అడుగుతున్నావు. అటువంటప్పుడు నేనేంచేయాలో నాకే తెలియదు కొత్తకోడలా? ఏంచేయాలో అది కూడా నువ్వే నాకు చెప్పాలి."

సవిత మెల్లగా చాలాసేపు ఆలోచించి "అయితే మీ వ్యాపారం నిజంగానే నాశనమైందా?" అని అడిగింది.

"అవును. నిజంగానే అంతా నాశనమైపోయింది."

"వాడబ్బాయి కైటికి తీసుకపోయినా అంతా పోయేదేనా?"

"తీసుకపోయినా అంతే. నీదక్కొ ఒకసారి వ్యాపారంలోనుంచి తీయకుంటే—యిప్పుడప్పుడే మునగకుండా, యింకో సంవత్సరమన్నా మునిగేది."

"అయితే మీదగ్గర యింకేమీ మిగల్లేదా?"

"ఏమాత్రమూ లేదు. నావేలికి వజ్రపుటుంగరం ఒకటి వుండేది. దాన్ని అయిదువందలకమ్మి యింతవరకూ గడిపాము."

"ఏ వుంగరం? నేను ప్రథమప్పుడు నా మెడకొచ్చి మీ వ్రేలికి పెట్టిందేనా! ఆ వుంగరాన్నికూడా అమ్మారా?"

"ఆ తప్పదలా—ఆ వుంగరంతప్ప నాదగ్గర యింకేముంది!"

సవిత క్షణంవూరుకుని "అయితే మీకున్న ఆ రెండు తోటలుకూడా పోయినవా?" అని అడిగింది.

"యింకా పోలేదుకాని, పోతయ్! ప్రస్తుతం తాకట్టులో వున్నయి!—వాటిని యిక విడిపించే ఆశకూడాలేదు."

ఒక క్షణంసేపు ఊరుకుని "మరి మీకొత్తభార్యకు ఏమన్నా యిచ్చారా?" అని సవిత అడిగింది.

"దాని చేతులో నుంచగానే గంధపుముక్కలిచ్చాను. ఆ ఇళ్ళు దాని స్వాధీనంలోనే వున్నాయి! అంతేకాకుండా కొంచెం మిగిలివున్న నగలుకూడా వున్నాయి!—ఇంకా ఆయనకు మూడువేల రూపాయల యిచ్చిపుచ్చుకునే కాగితాలుకూడా వున్నాయి! దానికీ, దాని మొగుడికీ, వాళ్ళిద్దరి జీవితం హాయిగా గడిచిపోతుంది."

"రేణు చేతులో ఏముంది?"

"ఏమీ లేదు. నాకున్న చిన్న చిన్న నగలు పొరపాటుగా వాళ్ళతోనే పోయినట్లున్నాయి."

ఆ మాటకని సవిత విలవిలబోయే ముఖంతో కూర్చుంది.

"రేణుకు కొంచెం నయమవడంతోనే యిద్దరమూ మావూరికి వెళ్ళి పోదామనుకుంటున్నాం. అక్కడే ఎవరన్నా దయతలిచి పిల్లను పెళ్ళి చేసుకుంటానంటే సంతోషంగా పెళ్ళిచేస్తాను. ఆ తరువాత బ్రతికుంటే,—ఆ వూళ్ళోనే జీవితాంతంవరకూ పడివుండి శ్రీగోవిందుడి సేవచేసుకుంటానని నమ్మకముంది." అని బ్రజబాబు అన్నాడు.

సవిత మాట్లాడలేదు.

"నాకు! నాజీవితానికి పరిష్కారం సమస్య రేణు వివాహమొక్కటే! అది ఆమెతోనే వుంది. ఆమెను నేను వొప్పించలేకపోతున్నాను. నీకామె సంగతి తెలియదు కోడలా! నీలాంటి అభిమానవతే! ఎప్పుడూ ఏమీ చెప్పదు. కానీ,—ఎప్పుడన్నా నోటితో ఏమన్నా అంటేమాత్రం, దానికి యెదురుగా ఆమెతో ఎవరూ ఏపనీ చేయించలేరు. ఏనాడైతే! మే మీయింట్లోకి వచ్చామో, ఆనాడే రేణు నాతో "పదనాన్నా! మనం మన పల్లెటూరికే వెళ్దాం! కానీ,—అక్కడకూడా నువ్వు నావివాహం సంగతి యెత్తకూడదు. ముసలితనంలోని నా తండ్రిని ఒంటరిగా వొదిలి నేనెక్కడికీ వెళ్ళను." అన్నది.

"అమ్మా—! నేను ముసలివాణ్నయినమాట నిజమే! యింకెంతకాలం బ్రతుకుతాను. పోతూ పోతూ నిన్నొంటరిదాన్నిగా చేసి వెళ్ళనా!

నా తరువాత నీకు ఆధారమేముందమ్మా? నీ గతేలా వుంటుందో—కొంచెం ఆలోచించమ్మా" అని నేనన్నాను. అందుకామె 'నాన్నగారూ! నా అదృష్టాన్ని మీరు ఏవిధంగానూ తప్పించలేరు. చిన్నతనంలోనే ఎకరని కన్నతల్లి ఈ భూమిమీద దయాదాక్షిణ్యం లేకుండా.—ఒంటరిగా వొదిలి పారవేసి వెళ్ళిందో, ఎవరెవరి చిరిగినగుడిసెల్లో పాడైపోయి, భిన్నాభిన్నమైందో, ఎవరెవరి సంపదంతా, చూస్తూచూస్తుండగానే మాయమై, హారతికర్పూరంలా—ఆ బూడిదలో కలిసిందో, ఆ అభాగ్యురాలిని భగవంతుడు ప్రపంచంలో సుఖానుభవించేందుకు పంపించలేదు. దుఃఖంతో కూడుకున్న ఆమె జీవితం దుఃఖంతోనే గడుస్తుంది. ఇదే నా జీవితానికి అదృష్టాన్ని కలిగించిన వ్రాత నాన్నగారూ! నా గురించి మీరు ఆలోచించి మీ ఆరోగ్యాన్నందుకు పాడుచేసుకుంటారు." అని చెబుతుంటే.—బ్రజబాబు కంఠం గద్గదమైంది. తనకు తాను సంబాళించుకుని "ఈ మాటల్ని నేను క్రోధంతో చెప్పలేదు. ఈ జీవితంలో ఈ విధాయాలు తప్పక జరుగుతాయని ఆమెకు తెలుసు! ఆ సమయంలోనూ కూడా ఆమె ముఖాన విషాదఛాయలు లేవు. సహజంగానే ఈ మాటల్ని ఆమె చెప్పింది. నోటికొచ్చినట్టల్లా వాగకుండా—ఎంతో ఆలోచించే ఈ మాటలు చెప్పింది. అందుకనే భయపడుతున్నాను. ఈ విశ్వాసాన్నించి ఆమె నెవరూ తప్పించలేరు. అయినప్పటికీ, ఈ వీధిలోకి నా జీవితం జారిపోయినప్పటికీ, నేను నన్ను కష్టపెట్టవనీ, దుఃఖపెట్టదనీ, అన్యాయంగా చూడదనీ నాకు చాలా నమ్మకంగా వుంది. ఆ నమ్మకమే నాకు సంతోషాన్ని కలిగిస్తుంది కోడలూ!" అన్నారు.

పవిత్ర కళ్ళనిండా నీళ్ళొచ్చాయి! "బ్రతికుండి అంతా కళ్ళతో చూస్తూ, చెవులతో వింటూ వుంటాను కానీ, ఏమీ చేయలేను" అన్నది.

"ఏం చేయాలనుకున్నావు కోడలూ?—నేను నీవల్ల ఏమాత్రంగూడా సహాయాన్ని కోరను. అందుకు వొప్పుకోను. ఇక నేను..." అని ఆగారు.

"నేను బ్రతికున్నానని వేణుకు తెలుసా?"

ఆమాట సాధారణంగానే వుంది కానీ,—ఆ ప్రశ్న వినడంతోనే ఎన్నో సుఖస్వప్నాలతో గడిచిన రాత్రులూ, ఎన్నో మధుర కల్పనలతో నిండిన రోజులూ గడచిపోయినట్టే సంగతి.—ప్రపంచంలో తనకంటే

ఈవిషయాలు యింకెవరికి తెలుసు? పేలవమైన ముఖంతో వ్రజబాబు వ్యాకులపడ్డాడు. హృదయంలో అటూ పోటూ కలిగింది.

క్షణంసేపు వూరుకుని "అవును కోడలూ! ఈసంగతి ఆమెక్కూడా తెలుసు!" అని వ్రజబాబు అన్నాడు.

"నేను బ్రతికున్నానని రేణుకు తెలుసా?"

"తెలుసు! నువ్వు కలకత్తాలో వుంటున్నావనికూడా తెలుసు! ఎంతో పెద్ద సంపదతో, ఐశ్వర్యంతో హాయిగా కాలం గడుపుతున్నావనే సంగతి కూడా ఆమెకు తెలుసు."

సవిత మనసులోనే "తల్లీ—భూమాతా, పసులమ్మా! ఈ దౌర్భాగ్యురాలిని నీ హృదయంలో దాచుకోవమ్మా!" అనుకుంది.

"ఆమె నీ సహాయాన్నెప్పుడూ అడగదనికూడా నాకు తెలుసు! నాకు ఆ గోవిందుని చివరిపిలుపు చెవులకు వినిపించింది కోడలూ! నా కాలంకూడా దగ్గరకు వచ్చింది. అయినప్పటికీ ఒకవేళ నాకేమన్నా యిస్తే నీఆత్మ కుదుట పడుతుందనీ, నీమనసు తృప్తిపడుతుందనీ అనుకుంటే, పుచ్చుకునేందుకు నేను సిద్ధంగా వున్నాను. నాకు డబ్బుతో అవసరముందనికాదు. నా భగవంతుని ఆజ్ఞ ననుసరించి పుచ్చుకుంటాను. నీ చేతుల మీదుగా యిచ్చిన దానాన్ని స్వీకరించి, నేను మానవత్వం తాలూకు చివరి రేఖను తుడిచివేస్తాను. ఒక్కనిముషమన్నా తుచ్ఛమైన ప్రపంచాన్నుంచి సెలవు తీసుకుంటాను. ఆసమయంలో భగవంతుని చరణాలమీద నాలాంటి పాపికి స్థానం దొరికినట్లయితే..."

భర్తముఖంవేపు చూసేందుకు సవిత సాహసించలేదు. చూపులు క్రిందనే వున్నయి! కన్నీళ్లుమాత్రం టపటపలాడుతూ భూమిమీద పడుతున్నయి! ఆసమయంలోనే ప్రొద్దున జరిగిన సంగతొకటి మనసులో మెదిలింది. స్నానాల గదిలో భర్తను బంధించి "నాయిల్లు యిదే! యిక్కడే నాభర్తా నాకష్టాన్ని పంచుకున్న వాడూతమా· వున్నారు. నన్నీ ఇంట్లోనుంచి వెళ్ళగొట్టేవాళ్ళెవరున్నారు? నన్నిక్కణ్ణుంచి కదిపేందుకు ఎవరికి శక్తివుంది?" అని అన్నమాటలు గుర్తుకువచ్చినయ్!

అయినా—ఆమాటలు ఎంత అర్థంలేనివో, ఎంత అసంభవమైనవో—

ఆఖరికి ఎంత పనికిమాలినవో యిప్పుడు అర్థమైంది. ఆయన్ని బలవంతం చేయడం ఎంతో హాస్యాస్పదంగా కనిపించింది.

ఒక వైపున కులత్యాగినియైన ఆడది నిలుచునివుంది. రెండోవైపున తనభర్తా— సంతానమూ వుంది. మధ్యలో ప్రపంచమూ, ధర్మమూ— నీతి నియమాలూ, సమాబంధనాలూ— ఆచారవ్యవహారాలూ, అసంఖ్యాకమైన విధి విధానాలూ ఎన్నో వున్నాయి! భర్తగారి చరణకమలాల్ని కన్నీళ్ళతో కడిగి, ఆ చరణాలమీద తలకొట్టుకుని యింతి పెద్దబరువును ఏవిధంగా దూరంచేసుకుంది?—

నోరు తెరవలేదు. భర్తగారి నుద్దేశించి ఒకసారి తలను భూమికి ఆనించి నమస్కరించి లేచి నిలుచుంది.

రాఘవులు నిద్రనుంచి మేలుకున్నాడు. పక్కమీదనుంచి లేచి తిన్నగా అక్కడికేవచ్చి "కాంతమ్మ అప్పుడే వెళ్ళిపోయిం దనుకున్నాను." అన్నాడు.

"లేదోయ్! యిప్పుడిక వెళ్తున్నాను. ఒంటికి ఎలావుంది?"

"బాగానేవుందమ్మా! యిప్పుడు నిద్రపోతూవుంది."

"యింక నన్ను వెళ్ళమంటావా?"

"వెళ్ళు......"

"పదమ్మా! మిమ్మల్ని బండివరకూ సాగనంపివస్తాను. మరి మళ్ళీ రేపు వస్తారుగా?" అని రాఘవులన్నాడు.

"ఎందుకు రాను నాయనా." అని ఆమె చెప్పింది. వెనకాలే రాఘవులు కూడా మెల్లిగా వెళ్ళాడు.

బండి బయలుదేరింది. బండిలో కూర్చున్న సవిత యివాళ జరిగిన సంగతులన్నీ గుర్తుకు తెచ్చుకుంటూ వుంది. పదమూడు సంవత్సరాల క్రితం ఏ జీవులమధ్యలో తన జీవితం కట్టుబడి వుండేదో ఆజీవులతో నేడు కూడా గడిపింది. భర్తా, బిడ్డా, రాఘవులూ, యింటి ఆరాధ్యదేవత శ్రీ గోవిందునితో కూడాను! భర్తగారి యిల్లు వదలిపెట్టిన తర్వాత జీవితంలోని ప్రతి ప్రత్యేక దినమూ— ప్రతిక్షణమూ, ఆత్మను తృప్తిపరుచుకునేందుకు రహస్యంగా ఈ పదమూడేళ్ళూ గడిపింది. ఆమె ఎప్పుడూ ఏ తీర్థయాత్రలకూ వెళ్ళలేదు.

ఏ దేవతనూ సందర్శించలేదు. ఒక్కరోజైనా గంగానదిలో స్నానం చేయ
డానికి వెళ్ళలేదు. ఎన్నో పండుగలూ — పవిత్రమైన ఎన్నో శుభదినాలూ,
పర్వాలుగా వెళ్లిపోయినయ్! — వెళ్ళిపోతూనే వున్నయ్! ధైర్యంచేసి
ఎప్పుడూ బైటికివచ్చి యింటి వరండాలో నిలుచోలేదు. అందుకనే తన
పాపిష్టి దేహం ఏ పరిచయస్థుల కంటా పడలేదు. ఆనాడు మొట్టమొదటి
సారిగా రాఘవులు యింటికి వెళ్లింది. ఈనాడు ఎవరి ముందుకైనా
వెళ్లేందుకు కూడా ఆమె భయపడడంలేదు. సిగ్గు చితికిపోయింది. రేణు
కింతవరకూ ఈసంగతి తెలియదు. అప్పుడామెకూడా ఈపాపిని
ఈసడింగా నిరసపరచి క్షమిస్తుంది. ఆమెమీద కోపమెవరికీ లేదు.
అభిమానంకూడాలేదు. ఆమెకు దుఃఖాన్ని కలిగించేందుకు ఎవరూ పూను
కోరు. ఈ ఆపత్కాలంలో తను వాళ్లను చూసేందుకు వెళ్ళింది. అందుకనే
వాళ్లెంతో కృతజ్ఞత చూపించారు. [illegible]బాబు భయపడుతూ తనొక అతిథి
వని నేలకు అలక్ష్యం కలుగుతుందేమోనని పీటను తెచ్చేందుకు వెళ్లాడు.
యిక జీవితంలో అర్థమేముంది? సంపూర్ణంగావున్న కొద్దిపాటి సంబంధం
కూడా పూర్తిగా తెగిపోయింది. యింకేమీ మిగలలేదు.

తనతండ్రి వొట్టి దరిద్రుడని రేణుకు తెలుసు. తన భవిష్యత్ జీవిత
సౌభాగ్య ఆశాలత ఎండి మాడిపోయిందని గ్రహించుకుంది! అయినప్పటికీ
ఈ విషయాన్ని తలుచుకుని రేణు ఎప్పుడూ విచారించలేదు. విషాదా
న్నంతా ధైర్యంతో — ఇష్టంతో స్వీకరించింది. పేదవాడైన తన తండ్రిని
వెంటబెట్టుకుని తమ పల్లెటూరిలోని యింటికి వెళ్లి, ప్రశాంతమైన ఆ వాతా
వరణంలో — అక్కడే ఆయనకు సేవజేస్తూ తన జీవితమంతా గడపాలని
ప్రతిజ్ఞ చేసుకుంది.

“తన తల్లి యింకా బ్రతికే వుందని రేణుకు తెలుసు! ఆమెతల్లి ఎంతో
సంపదతో, ఐశ్వర్యంతో, సుఖంగా — హాయిగా జీవితాన్ని గడుపుతోం
దనికూడా తెలుసు” అని భర్తగారన్నమాటలు మాటిమాటికీ మనసులో
మెదులుతున్నయ్! తనభర్త చెప్పిందికూడా, యదార్థమే! కానీ, — యింత
మాత్రంలో అదంతా నిజమేనా? తను రేణు పెరిగి పెద్దదయిన తరువాత
ఎప్పుడూ చూడలేదు. రాఘవులు నోటివెంట ఆమెరూప — గుణాలు, వినయ
విధేయతలువిన్నది. తల్లిమాస్తుగానే వుంటుందనికూడావిన్నది. ఊహతో

ఆమె యీ పాపాన్ని చూడాలని ప్రయత్నించింది. కానీ,—ఆమె చిత్రం మాత్రం అస్పష్టంగా కనిపించింది. ఈ చెడ రోజుల్లో, కష్టసమయాల్లో వాళ్ళను ఆదరించి సానుభూతి చూపే వాళ్ళెవరూ లేరు. ఆపదల్లో సహాయం చేసే వాళ్ళసలే లేరు. తమవాళ్ళే వాళ్ళనీవిధంగా జీవితాన్ని గడుపుతారు! ఒక వేళ ఈవిధంగానే తిరిగి జబ్బులో పడితేనో!—ముసలి తండ్రి ఆఖరి క్షణాలు సమీపించి నప్పుడు ఆమె ఏం చేయ గలుగుతుంది! అయినా—ఆమెకు ఉపాయమేమీ తోచలేదు. జనమూ లేక తన సంతానాన్ని, అర్థం కాని లోకమేదో బంధించి చంపుతున్నట్లనిపించింది.

ఆమె ఈ ప్రపంచంలోకి వచ్చేప్పటికి బండి తనవాకిలిముందు నుంచుంది. మెట్లెక్కి పైకి వెళ్ళడంతోనే దాసీది వచ్చి "అమ్మా! బాబుగారు చాలా కోప్పడుతున్నారు" అని చెప్పింది.

"ఆయన యిక్కడికి వచ్చి ఎంతసేపయింది?"

"చాలాసే పయిందమ్మా! పెద్ద గదిలో విమల బాబుతో కూర్చుని మాట్లాడుతున్నారు"

"విమలబాబెప్పుడు వచ్చారేం?"

"యిప్పుడే! ఈ సమయంలో మీరక్కడికి వెళ్ళకండమ్మా! యింకా ఎక్కువగా కోప్పడతారు."

సవిత కనుబొమలు పెద్దవిచేసి "నీవు నీపని చూసుకో" అన్నది.

స్నానంచేసి బట్టలు మార్చుకుని సవిత ఆ గదిలోకి వెళ్ళేప్పటికి దీపాలు వెలిగించే వేళయింది. విమలబాబు లేచినిలుచుని చేతులు మోడ్చి 'నమస్తే' అని—"ఇవాళ మీ వొంట్లో ఎలావుంది?" అని అడిగాడు.

"బాగానే వుంది. కూర్చోండి."

ఆయన కూర్చున్నాక సవిత కుర్చీలో కూర్చుంది.

"మీరు మధ్యాహ్నం యింట్లో నుంచి బైలు దేరారట! ఇవాళ మీరు భోజనంకూడా చేయలేదనుకుంటాను." అని విమలబాబు అడిగాడు.

రమణీబాబు యింతవరకూ ముఖం వేలాడవేసుకుని కూర్చున్నవాడల్లా "ఇవాళెక్కడికి వెళ్ళావేం?" అని అడిగాడు.

"కొంచెం పనుండి"

"రోజంతా పనా?—"

"లేకుంటే రోజంతా బైట ఎందుకుంటాను? తొందరగానే తిరిగి వచ్చేదాన్ని."

రమణిబాబు కోపంతో "ప్రస్తుతం నీవొంటిలో బావుండడంలేదు. నీ కింపనో—ఎందుకని వెళ్లావో, నేను వినవచ్చా?" అని అడిగాడు.

"వినకూడదు...నువ్వు వినకూడదు...విమలబాబూ! ఇవాళ కూడామీరు వెళ్ల లేదా?"

"వెళ్లలేకపోయాను. పెద్దన్నగారికి జబ్బు నయం కానంతకాలం వెళ్ళనేమో!" అని విమలబాబు అన్నాడు.

ఆయనమాట పూర్తికాకముందే, రమణిబాబు కోపంతో "నువ్వు నన్నడిగి వెళ్లావా?—" అని అడిగాడు.

"నువ్వప్పుడిక్కడ లేవుగా?"

ఆజవాబులో కోపం తెప్పించే విషయమేమీ లేదు. అయినా—ఆయనకు మనసు మండి "నేనిక్కడ నున్నానో లేదో, ఆతరువాత తెలుస్తుంది. కానీ—నా అనుమతిలేకుండా యికనుంచీ నువ్వు యింట్లోనుంచి బైటకు అడుగు పెట్టవొద్దు. తెలుసా? ఇవాళన్నా నీకు ఈసంగతి విప్పి చెబుతున్నాను. విన్నావా, లేదా?—" అని అడిగాడు.

అందరూవిన్నారు. విమలబాబు అనుమానంతో వ్యాకులపడుతూ "రమణిబాబూ! కొంచెం పనుంది—నేను వెళ్తాను." అన్నాడు.

"వద్దు...వొద్దు. మీరుకూర్చోండి. ఈసిగ్గుమాలిన తనాన్ని నేనిక సహించలేను. అదే ఈమెకు చెప్పాలి."

"సిగ్గుమాలిన తనమని ఎవరినంటున్నారు." అని సవిత అడిగింది.

"నువ్వు చేస్తూ తిరుగుతున్నావే—దాన్నే! ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడికిపడితే అక్కడికి నీయిష్టంవచ్చినట్లు చెప్పకుండా చేయకుండా పచార్లు చేస్తున్నావే దాన్నే అంటాను."

"అత్యవసరమైన పని వున్నప్పటికీ వెళ్ళకూడదా?"

"వెళ్ళకూడదు! నేనెలా చెప్పానో నువ్వలాగే వుండాలి. దానికి విరుద్ధంగా నడవకూడదు."

"అందుకనే యిప్పుడు పరుగెత్తుకొని వచ్చాను. నామీద నీకు నమ్మకం లేదా?"

అపనమ్మకమనేది పవిత్రమీద ఆయనకెప్పుడూ లేదు. అయినప్పటికీ, కోపంతో ఉన్మత్తుడైన రమణిబాబు "అపనమ్మకం ఎందుకని కలుగదు? వొకటికి రెండుసార్లు అపనమ్మకం కలుగుతుంది. నీమీద అపనమ్మకం కలుగకుండా వుండడానికి నువ్వు సీతవా, సావిత్రివి కావుగా! ఒక మనిషిని మోసపుచ్చావు. అతన్ని సర్వనాశనం చేసి వొదిలావు. అటువంటప్పుడు నేనూ మోసపోతానని అనుకోవడం నా పొరబాటు." అన్నాడు.

విమలబాబుకు సిగ్గుతో చచ్చిపోతున్నట్లయింది. వీళ్ళిద్దరి పోట్లాట మధ్యలో మాట్లాడడం కష్టమనిపించింది. కానీ,—పవిత్ర ఎటో చూపు మెదలకుండా రమణిబాబువేపు చూసి, మెల్లమెల్లగా "నేనెప్పుడూ అబద్ధం చెప్పనని నీకూ తెలుసు!...మనిద్దరి సంబంధం ఇవాళ్టితోటే తెగిపోయింది. యికనుంచీ నీకూ నాకూ ఏవిధమైన సంబంధమూ లేదు. ఇక నువ్వు నా ఇంట్లో కాలుపెట్టవొద్దు." అన్నది.

పోట్లాటలూ, కొట్లాటలూ ఎన్నోసార్లు జరిగినయ్; అవన్నీ ఒక ఎత్తు...తూ...తూ...అని రమణిబాబు వాగితే పవిత్ర భయపడి వూరుకునేది. అటువంటి పవిత్ర నోటవెంట ఈమాటలు రావడం విని రమణిబాబు నిశ్చేష్టుడయాడు. ముఖం వికృతంగా పెట్టి "యింట్లో కాలుమోపకూడదూ? కానీ ఈ ఇల్లెవరిదో తెలుసా? గుర్తుందా? నీదేనా? అలా అని చెప్పుకునేందుకు కూడా నీకు సిగ్గులేదూ?" అన్నాడు.

పవిత్ర ఆయనముఖంలోకి చూసి "అవును. నేను సిగ్గుపడవలసిందే! నువ్వు నిజమే చెబుతున్నావు. ఈ ఇల్లు నీదేకాని, నాదికాదు. ఆసంగతి నిజమే కాని, నువ్వీయింటిని నాకిచ్చావు. సరే—రేపు తెల్లవారగానే యింటికి వెళ్ళిపోతాను. అప్పుడిదంతా నీదే అవుతుంది. పదమూడు సంవత్సరాలు ఈ ఇంట్లో వున్నాను. అయినా—వెళ్ళేప్పుడు ఈ యింట్లోనుంచి ఒక్క దమ్మిడీ ఖరీదుగల సామానుకూడా తీసుకెళ్లను. అంతా నీకు తిరిగి యిచ్చేస్తాను." అన్నది.

ఈ కంఠధ్వని రమణిబాబు కళ్లను తెరిపించింది. మూర్ఖుడిలా "రేపు ఎల్లా వెళ్తావు?" అని అడిగాడు.

"తప్పకుండా వెళ్ళిపోతాను."

"వెళ్తాను అని అన్నంతమాత్రాన నిన్ను వెళ్లనిస్తానా?"

"నన్ను ఆపేందుకు ప్రయత్నించడం అనవసరం! మనకున్న సంబంధమంతా చెడిపోయింది. దాన్నిక మళ్ళీ మీరు తిరిగి పొందలేరు."

పరిస్థితులు కొంచెం లోతుకు వెళ్ళినట్లు రమణిబాబు గ్రహించి భయపడుతూ "ఈ ఇల్లు నీదికాదని నేను నిజంగా అన్నానని అనుకున్నావా? కోపంలో మనిషి బుద్ధి—తెలివి తేటలూ సరిగా వుంటాయా? నోటివెంట ఏమేమో వస్తుంటాయి. అవన్నీ నిజమవుతాయా?" అన్నాడు.

"ఆ కోపంలో నోటివెంట వచ్చేమాటల్నిక పోనీయండి. కోపం దిగజారిపోయాక. యింటి పెద్దమేడను వ్రాసికనే పోగొట్టుకున్నానేఅని అనిపించదూ? జీవితాంతం, నీకూ నాకూ ఉన్నసంబంధంవల్ల పదహారణాల కంతు నమపడాలని అనుకుంటావు. నీతో వాదించేశక్తి నాలోలేదు. నేను చాలా అలసిపోయాను. విమలబాబూ! మీతో యిక కలిసేఅవసరమే కలగనట్లుంది. నేను రేపే యిక్కడున్నుంచి వెళ్ళిపోతాను."

"ఎక్కడికి వెళ్తారు?"

"ఆ సంగతేమీ చెప్పలేను."

"కానీ,—మీరు వెళ్ళబోయేముందు ఒకసారి మిమ్మల్ని చూస్తాను. రేపుదయానే వస్తాను."

"మీకు తీరుబడివుంటే రాండి! యిక నాకు సెలవిప్పించండి" అని లేచి "నమస్తే" అని యిద్దరికీ నమస్కరించి వెళ్ళింది.

విమలబాబుకూడా లేచి నిలుచుని "రమణిబాబూ! నా నమస్కారం కూడా స్వీకరించండి. నేనూ వెళ్తున్నాను." అన్నాడు.

9

ఇంత గొప్పవిషయం ఎప్పుడూ దాగివుండదు. ఉదయం కాకముందే అద్దెకున్న వాళ్ళంతా ఈ సంగతి విన్నారు. యజమానికీ యజమానురాలికీ

మధ్య పోట్లాట జరిగిందనీ, సవిత రేపు ఈయింటిని వదలివెడతానని ప్రతిజ్ఞ చేసిందనీ విన్నారు.

యింకొకరి విషయమైనట్లయితే అద్దెకున్న వాళ్ళంతా నవ్వి, తమ పనుల్లోనిమగ్నులయేవాళ్ళే! కానీ, సవితవిషయంలో వాళ్ళలాచేయలేరు... ఈ మాటల్ని పూర్తిగా నమ్మలేరు. కానీ,—సంగతిమాత్రం అటువంటిదే! ఈమహాపట్టణంలో యింత చవకగా యింత మంచియిల్లు దొరకదు. అంతే కాకుండా, వాళ్ళలో చాలామంది అద్దె బాకీపడినవాళ్ళే! అనేకవిధాలుగా యజమానురాలి ఖాతాదారులయారు. వాళ్ళు తాము ఒక అద్దె యింట్లో వుంటున్నామనే సంగతికూడా మరచిపోయి, ఆ ఇల్లంతా తమ స్వంతదిగా భావించుకునేవాళ్ళు.

వాళ్ళంతా కలిసి శారదను ఏమేమో అడిగారు. ఆమె వచ్చి సవితతో "ఈ అద్దెవాళ్ళంతా అనుకునేమాట నిజమేనా అమ్మా?" అని అడిగింది.

"ఏవిషయం శారదా?"

"మీరు ఇవాళే ఈయిల్లు వొదిలి వెళ్ళిపోవాలని అనుకుంటున్నారని అంటున్నారే"

"వాళ్ళనేది నిజమే శారదా!"

"నిజమేనా? నిజంగానే మీరు వెళ్ళిపోతారా?"

"నిజంగానే వెళ్తాను శారదా"

శారద ఆమాటవిని కొంచెంసేపు నిశ్శబ్దంగావుండి "కానీ,—ఎక్కడికి వెళ్తారు?" అని అడిగింది.

"అదింకా ఏమీ నిశ్చయించుకోలేదు శారదా! కానీ, వెళ్ళాలని మాత్రం తెలుసు."

శారద కళ్ళవెంట నీళ్ళు కారుస్తూ "వాళ్ళంతా నమ్మలేదమ్మా! మీరు కోపంతో ఆమాటలన్నారనీ—కోపం పోవడంతోనే అంతా మామూలుగావుంటుందనీ అనుకుంటున్నారు. నేనుకూడా—మాకెతిన మేఘం లేని పిడుగు పడుతుందనుకోలేదమ్మా! ఏఆశ్రయమూ లేకుండా మీరంతా ఏంకావాలి? అయినప్పటికీ నీకింకా తెలియనిసంగతు లెన్నో నాకు తెలుసు!...మీకిల్లు నిప్పుతో సమానంగా ఉందని నాకు బాగా నమ్మకం!

ఈ జ్వాలను మీరు సహించలేరు. కానీ,—'వెళ్ళిపోతాను' అని అంటే—పని జరగదమ్మా." అన్నది.

"ఎందుకు వెళ్ళలేను శారదా? ఈఇల్లు నాకివాళే నిప్పులా లేదు. పదమూడు సంవత్సరాల క్రితం ఏనాడు ఈ యింట్లో కాలుపెట్టానో, ఆనాడే నాకీ ఇల్లు అగ్నిజ్వాలలా మారిపోయింది. ఈ పదమూడు సంవత్సరాలూ పొరపాటు పడ్డాను...యింకా పన్నెండేళ్లు పొరపాటు పడమంటావా? యిటువంటితప్పు నిక చేయలేను. ఈ దుర్గతిని జీవితంలోకి రానీయను."

"అమ్మా! ప్రపంచంలో నాకెవరూ లేరు. దిక్కూదివాణమూ లేని నన్ను ఎవరికి అప్పగించి వెళ్తావమ్మా?"

"ధర్మంగా దేనికి వుంటాగా వాళ్లకు అందరూ వున్నట్టే శారదా! నువ్వు తప్పు కానీ, అపరాధంగానీ చేయలేదు. శేఖరబాబు పశ్చాత్తాపపడి ఏనాటికన్నా తిరిగివస్తాడు. విచారవాహినిలో పరివారపు కనిపించకపోయేసరికి మూర్ఖుడిలా పారిపోయినప్పటికీ—చివరకు నీదగ్గరకు వచ్చి తీరాలి. ఒకవేళ నువ్వు నా వెంట వచ్చినట్లయితే—అతను నువ్వెక్కడున్నావని వెదుకుతాడు!"

"లేదమ్మా...! ఆయనిక రాడుగా."

"అలా ఎప్పటికీ జరగదు శారదా! వచ్చితీరాలి. తప్పకుండా వస్తాడు."

"రాడమ్మా—రాడు. అందుకు కారణం యిప్పుడే కాదు యింకొకప్పుడు తప్పకుండా చెబుతాను."

శారదకేమిటో బలవంతంగా సవిత చెప్పించలేదు. కాని విస్మయంగా చూస్తూ వూరుకుంది.

"మీరు ఎక్కడికి వెళ్ళినా—నేను మీ వెంటే వస్తాను. మీరు గొప్పింటి వారి కూతురు! గొప్పింటివారి కోడళ్లుకూడాను! మీరు ఏవిధంగా వెళ్తారు? మీ వెంబడి ఒక దాసీది వుండాలి. ఆదాసీదానిగా నేను వస్తానమ్మా" అన్నది శారద.

"నేను గొప్పింటివారి కూతుర్ననీ, గొప్పింటివారి కోడలుననీ—నీకెలా తెలుసు? నీతో ఎవరీసంగతి చెప్పారు శారదా?"

"ఎవరూ చెప్పలేదు. ఈసంగతి నాకొకదానికే తెలుసా? అందరికీ తెలుసు. ఈసంగతే మీకళ్ళల్లోనూ—ముఖంమీదా వ్రాసివుంది. మీరు

తలవంచుకుని వెళ్తూవుంటే, ప్రపంచమంతా అసంగతిని చెప్పుకోగలదు. బాబుగారు ఎందుకనో సందేహరేఖనొకటి వెలిబుచ్చారు. ఆ అవమానపు మాటెందుకని అన్నారో? యిటువంటి విషయాలు ప్రతి యిళ్ళల్లోనూ వున్నవే! కానీ,—మీరు ఈ మాటల్ని సహించలేక, ఇక్కణ్నుంచి వెళ్తామని అన్నారు. గొప్పింటివారి బిడ్డకు తప్ప—యింత అభిమానం ఇంకెవరికుంటుందమ్మా?" అని ఒక నిముషం సేపాగి "ఈ ఇంట్లోనివాళ్ళంతా రహస్యంగా వున్న సంగతి ఎరుగుదురు. అయినప్పటికీ, ఈసంగతి నోటితో వెల్లడిచేయకుండావుంది ఎందుకనో తెలుసా? భయంతో కాదమ్మా. మీరు దయాధర్మాలు చేస్తున్నారనే ఆశతో కాదు. ఒకవేళ అలానే అయినట్లయితే, ఈ మోసం మెప్పుడో ఒకప్పుడు బహిరంగమయ్యేదే! అఖరికి సైగతోకూడా ఏమనిపీ మిమ్మల్ని అవమానం చేయకపోవడం యిందుకే నమ్మా! యింకేమీ కారణంలేదు." అన్నాడు.

"మీరంతా నన్ను ప్రేమిస్తున్నారని నాకు తెలుసు కాదా."

"ఒక్క ప్రేమే కాదమ్మా! మేమంతా మిమ్మల్ని గౌరవిస్తున్నాం! మీరు గొప్పవారనికాదు కానీ.—మీరు 'మహాత్ము' లని, ఇందుకనే ప్రేమిస్తున్నాం! యివన్నీ చెప్పేందుకు తగినవిషయాలు కాదమ్మా—వెల్లడిచేయడానికికూడా మనసులో మేమంతా సిగ్గుపడుతున్నాం!... మమ్మల్ని వొదిలిపెట్టి మీరేకంగా వెళ్తారు?"

"అంతకంటే వేరే—యింక గత్యంతరంలేదు కాదా."

"అంతకంటే వేరే గత్యంతరంలేనప్పుడు, మేముకూడా మీవెంట రాకుండావుండే గత్యంతరం లేదమ్మా. మీతోపాటు నేను లేకపోతే—మీకక్కడ సేవ ఎవరుచేస్తారమ్మా?"

"ఎవరు చేస్తారో తెలియదు గాని, ఒకవేళ నేను గొప్పింట్లోనుంచి యిక్కడకు వచ్చినట్లయితే—నువ్వుకూడా అటువంటియింట్లోనుంచి యితరులకు సేవచేసేందుకు రాలేదు. అదీగాక నీతో దాసీ పనెలాచేయించను?"

"అటువంటప్పుడు నేను దాసీపనిచేయను. నా తల్లికి సేవచేస్తాను. అవమానంతో, సిగ్గుతో ఏకాకిగా మీరు ఈవిశాలప్రపంచంలో నిలబడితే, ఆ విచారమెలావుంటుందో నాకు తెలుసమ్మా నేనా విచారాన్ని సహించలేను. మీతోపాటు నేనూవస్తాను." అని శారద పైటకొంగుతో కన్నీళ్ళు తుడుచుకుంది.

కాగా అప్పుడయేట్లు కాదని చెప్పకూడదనుకుంది.

సవితకు ఆరోజుల్లోని విషయం అంటే—ఏ అర్ధరాత్రప్పుడు భర్తగారింటిని పరిత్యజించి బైటకువచ్చి నిలుచుందో. ఆనాటి విషయం మనసులో మెదిలింది. ఈనాడుకూడా ఆ దుఃఖాన్ని తూచేందుకు ప్రపంచంలోని దుఃఖాన్నంతా వెదకినా కనిపించదు...ఆతరువాత పదమూడు దీర్ఘ సంవత్సరాలు ఈ యింటిగోడల మధ్యలో గడిచినయ్! ఈ నరకంలో జీవించి వుండేందుకు తనెంతో కష్టపడవలసి వచ్చింది. అవన్నీ ఈనాడు భారమై పోయినవా! వాటన్నిటి అవసరం ఈనాడు తీరిపోతుందా? ఈమారు తను మళ్ళీ కీర్తన్నిటినీ పొందగలుగుతుందా? కాదు కొంత తనను సమాధానపరిచినట్లుంది. మనసులో ఎందుకో సందేహం కలిగింది. బాధాబంధనాలులేని ఆశ్రమ జీవనాన్ని పరిత్యజించడంలో. దారుణమైన దుస్సాహస మిప్పుడామెకు లేదు...పవిత్రమైన భర్తగారి గృహనివాసం ఆమె హృదయపుపుటంలో చిగిర్చింది. ఒళ్లు పులకరించింది. ఆ రోజుల్లోని ఆ శరీరమూ, మనసూ—కాంతి పూర్ణమైన గ్రామ్యజీవితంలోని, సకల సుఖసాధనాలన్నీ—త్యజించి పోయినప్పుడు పాపము జీవితాధార సుఖల్లోపడి, గుండ్రంగా తిరిగి మునిగినట్లయింది. ఈనాటి సవిత అనాటి 'కాంతిగోడలు' మాత్రం కాదు. ఆమె వయసు పెరిగింది. స్వభావంలో, ఆచరణలో ఎంతో మార్పు జరిగింది. ఈ ఆశ్రమవాసం. ఈ ఇల్లూ, ఎవరిచ్చారో—వారు చేసిన ద్రోహంగానీ. అవమానంగానీ అంత గొప్పవి కాకపోయినా, ఈ ఆశ్రయాన్ని వొంటరిగా వొట్టిచేతులతో రోడ్డు మీద నిలుచోవడం, ఆనాటి నాకంటే ఎంతో కఠినమైనది! ఐనా—యిక్కడ యింకా తనెలా నిలబడి వుంటుంది. ఈమనిషికి కనుదంగా,—తనకు కలిగిన విద్వేషమూ, తిరస్కారమూ—రాత్రింబగళ్లు ఏకమై, ఈనాడు మహా పర్వతాకారంగా ప్రబలిపోయింది. యిన్ని రోజులనుంచీ ఈసంగతి తనకు తెలియనే తెలియదు. హఠాత్తుగా దృశ్యం మారినట్లయింది. రమణీరావు మెల్లిగా లోపలకు వచ్చి మంచంమీద తనపక్కలో సగం పడుకున్నాడు. రుచించని మాటలతో సవితను సంతోషింప చేయాలని చూశాడు. ఎంతో పేరాశతో ఆమెవేపు చూస్తున్నాడు. సిగ్గులు లేకుండా—మానాభిమానం లేకుండా, ప్రతిమాటలోనూ తన చేతకానితనాన్ని, పొరపాటునూ—భయాన్నీ భయనిలా వెల్లడిస్తున్నాడు. యిప్పుడీ

...

సిగ్గులేని వ్యక్తి పక్కనే పడుకుని సవిత ఆరాత్రి గడపాలి. ఈ స్వల్ప కాలంలోనే—ఈ చిన్న ఊహకే ఆమె చైతన్యం తప్పినట్లయింది.

"అమ్మా—"

నిద్రలోనుంచి లేచినట్లు "ఎందుకు శారదా!" అని అడిగింది.

"మీరు నిజంగా వెళ్తారా!"

"ఇవాళ కాకుంటే, యింకో నాడన్నా వెళ్లాల్సుంటుంది."

"ఎందుకు వెళ్లాలి? ఈ ఇల్లు మీదేగా!"

"కాదు. నాదికాదు. రమణిబాబుది."

ఇంతవరకూ ఈ పేరు నామె వుచ్చరించనేలేదు. యిందులో ఏదో ఆశ్చర్యమున్నట్లుంది. ఈ వాడు మోసమనే ఆవరణాన్ని ఆవతలకు విసిరి పారవేసినట్లుంది. శారద ధ్యానం వెంటనే ఈ విషయంమీదకు వెళ్ళింది. ఎందుకల్లనంటే,—హిందూయువతి చెవులకు ఈ విషయం మహాబాధగా వుంటుంది. అయిన దానితోపాటే కారణంకూడా గ్రహించి "ఈ ఇల్లు ఆయన మీకిచ్చినట్లు అందరికీ తెలుసు! యిప్పుడు ఈ యింటిమీద ఆయనకేం అధికారముంది?" అని అన్నది.

"అవన్నీ నాకు తెలియవు శారదా! అవన్నీ కోర్టుకూ, వ్యవహారశాస్త్రానికీ సంబంధించిన మాటలమ్మా! మాటలతో యిచ్చిన దానంమీద అధికారమెంతుంటుందో నాకు తెలియదు."

"నోటి మాటలేనా? యింతవరకూ రాతకోతలేమీ జరగలేదా! ఇటువంటిపని ఎందుకు చేశావమ్మా?"

సవిత మాట్లాడలేదు. భర్తగారు తను బీదవాడైనప్పటికీ ఆయనదగ్గరున్న తన సైకాన్ని, అసలు ఫాయిదాలతో సహా యిచ్చిన విషయం, ఆమెకిప్పుడు గుర్తుకు వచ్చింది.

"మీరు రమణిబాబుతో యిక్కడికి రావద్దన్నారు. కానీ,—ఆయన కోపంతో వచ్చినట్లయితేనో—?"

"ఆయన కిష్టమైతే అది చేయవచ్చుకానీ, అయన్ని మాత్రం దోషి అని అనను......నాతో పోట్లాటలా కొట్లాటలా మాత్రం వద్దంటాను. ఆ ప్రయత్నంతో ఎప్పుడూ నాముందుకు రావొద్దని ప్రార్థిస్తాను."

ఆమాటవిని శారద ఆశ్చర్యపడి.—ఆతరువాత మెల్లిమెల్లిగా "అమ్మా! ఒకసంగతి చెప్పాలనుకుంటున్నాను. రమణిబాబుతో మీరు సంబంధం తెంచుకున్నారు. యిల్లువొదిలిపెట్టి వెళ్ళేందుకుకూడా కూర్చున్నారు. నిజంగా మీకు దిగులుగానీ, విచారంగానీ—చింతలూ, భయాలుగానీ లేవు. నన్ను వారు వొదిలిపెట్టి వెళ్ళినరోజున ఒంటరిగా యింట్లో కూర్చుని భయంతో పిచ్చిదాన్నైపోయాను. నాకు మతిస్థిమితంలేక నల్లమందుతిని ప్రాణాలు వదిలేందుకు తయారయ్యాను. లేకుంటే—ఇంత గొప్పపాపం చేసే సాహసం నాకు కలిగేదికాదు! కానీ,—మిమ్మల్ని చూస్తుంటే నిశ్చయంతో ఏ నాగవూ లేనట్లు, ఏమీ ఫర్వాలేదన్నట్లున్నారు. ఇది ఏవిధంగా సంభవమమ్మా! మాకంటే మీ రెంతో ముందుకు పోయినట్లున్నారు." అన్నది.

"నీకంటే ముందేమీ లేను శారదా! అయినా—నీసమస్యా నా సమస్యా ఒకటి కాదు. యిదిమాత్రం నిజం! నువ్వు సంపూర్ణంగా వొట్టిచేతులతో ఉన్నావు. నేనలా కాదు. ఆనాడు నేనంత డబ్బుపెట్టికొన్న ఆస్తి నాదగ్గరుంది. నాకేమీ ఫర్వాలేదు శారదా."

"దానికూడా ఏమీ గందరగోళం జరగదు కదమ్మా?"

"అదంతా నాథ్‌గారిది శారదా! నాదే! దాన్నిగురించి గోలచేయడానికి ఎవరికి గుండెలున్నయ్!"

సవిత ఏకాకిగామారి పన్నెండు సంవత్సరాలయింది. ఆత్మీయులైన స్వజనులులేకుండా—పన్నెండుసంవత్సరాలు ఒంటరిగా పరాయియింట్లో గడిపింది. మనసువిప్పి మాట్లాడేందుకు ఈ మధ్యకాలంలో—తెలుసున్న ఒక్కమనిషీ లేదు. ఈనాడు డబ్బు లెక్కలవిషయం ప్రస్తావన వినిపిస్తుంటే అకస్మాత్తుగా శారదముందు, యింతకాలంనుంచీ మనసులో అణిగివున్న భావబంధాలన్నీ తెగిపోయినట్లయింది.

క్రిందనుంచి "అమ్మగారూ!" అన్న కేకవినిపించింది.

"ఎవరూ—మహాదేవ్?"

నౌకరు పైకివచ్చి యజమానురాలి ఆజ్ఞానుసారంగా కారును తీసుకొచ్చేందుకు వెళ్ళాడు.

అరగంటయాక తయారై, ఆమె క్రిందకురావడంతోనే తలుపుదగ్గ నిలుచున్న శారద "అమ్మా! నేనుకూడా మీవెంబడివస్తాను! అక్కడ రాఘవులుబాబుగారు వుంటే నన్ను కోప్పడరు." అన్నది.

సవితకు తనవెంట ఎవరూ వచ్చేందుకు ఇష్టంలేక "ఎవరూ కోపగించరు. కానీ, మనక్కడికివచ్చి చేసేదేముంది శారదా ?" అని అడిగింది.

"నాకంతా తెలుసమ్మా! రేణుకు జబ్బుగావుంది. మీరు ఎంతలేదన్నా ఆమె నొకసారి చూస్తాను. అంతేకాదు, ఒకసారి రేణుతండ్రిని చూడాలనే కోరికకూడావుంది. నమస్కరించి ఆయనగారి పాదధూళి తీసుకుంటాను." అని అనుమతి పొందకుండానే బండిలో కూర్చుంది.

పోగా. పోగా ఆమె సవితను "అమ్మా! రేణు తండ్రిగారు ఎలా వుంటారు ?" అని అడిగింది.

సవితకూడా నవ్వి "నీ ఊహల్లో ఆయనగారెలా వుంటారని అనుకుంటున్నావు శారదా ? బలంగా—లావుగా, పొడుగ్గా నల్లగా వుంటారనేనా ?" అని అడిగింది.

"లేదమ్మా—లేదు. నేనలా అనుకోలేదు. అయినా ఆయనగారిని గురించి నా కేవిధమైన ఊహా తట్టడంలేదు."

"ఎందుకని శారదా ?—"

"ఎందుకంటే— ఆయనగారు ఒక్క రేణుకు తండ్రేకాదు. మీ భర్తగారు కూడాను! మనసులో ఒకరినొకరిని పోల్చుకోలేకుండా వున్నాను. ఏం చేయాలని చూస్తున్నాను."

"అయితే ఊహించుకో ఆయనగారి ముఖచిత్రాన్ని, వృద్ధుడైన ఒక వైష్ణవుడు. వయసులో నాకంటే చాలా పెద్దవారు. తలమీద పొడుగుపాటి శిఖ. వెంట్రుకలు ప్రస్ఫుటం నెరిసి తెల్లగా వుంటయ్! ఎండిన శరీరం! పూజలతో ఉపవాసాలతో కృశించి పోయారు. అయినా— అటువంటి మనిషి నీకు నచ్చుతాడా శారదా ?"

"లేదమ్మా!—మరి మీకో ?"

"నచ్చకపోతే మన కింకేవిధమైన ఉపాయముంది శారదా! అయినా— భర్తగారు నచ్చడం నచ్చకపోవడం—అనేది ఆయనగారు ఒకవస్తు

శాంతగా! అటువంటివని నిర్వికారమైన మనసుతోనే స్వీకరించాల్సిం టుంది. శాస్త్రాలు చెప్పేవనీ, ఈ మానవుని మనసులోని వ్యథ కాదనీ నువ్వంటావు. కానీ,—అటువంటి పనిమాలిన పరిశోధన చేసావో నీకు తెలుసా? ఇప్పటికింకా ఎవరు మానవుల మనస్సును కనుక్కోలేక, దుఃఖం అనే అగ్నిజ్వాలలను ఆర్పి—కటిక చీకటిలో జీవితాధారాన్ని వెదికలేక. వాళ్ళే ఏడ్చారు. కాపురం మధ్యలో—సంసార సముద్రంలో ధైర్యంగా ఈదాలన్నీ. మనస్సులన్నీ గురించి ఏదిల్లాగైనా మనసులో తప్ప మైన భ్రమల్ని వాడకమ్మా! రెండు రోజులు గాక అంతా మారిపోతుంది."

శారద నవనాతీతాలు కావు. ఎక్కువ శిక్షణకూడా సంపాయించ లేదు. అయినప్పటికీ ఈ సంగతులను నిజమని గ్రహించలేకపోయింది. ఇవన్నీ సవితమ్మ గుండెలోని అగ్నిజ్వాలల పరితాప తాలూకు నిట్టూర్పు లనీ, ప్రత్యేకించి తెలివి తక్కువ క్షమాభిక్షనీ అనుకుంది. ఈ మాటల్ని ఖండించి ఆమె బాధను ఎక్కువచేద్దామనే అభిలాషకూడా లేదు. కొంచెం సేపు ఆమె అలానే ఉండి "ఒకసంగతి తెలుసుకుందామని నాకెంతో కుతూహలంగా ఉందమ్మా! కానీ...." అని ఆగింది.

"కానీ ఏమిటి శారదా? అసంగతడిగి నన్ను సిగ్గుపరచకూడదనేనా? అంతేకదూ?—కానీ, శారదా—నాకిక సిగ్గురాదమ్మా. అది లేదు. ఎప్పుడో పోయింది. నిస్సంకోచంగా అసంగతిని గురించి అడుగమ్మా?"

అయినప్పటికీ శారద గొంతు పెకిలిరాలేదు. ఆమె మాట్లాడకపోవడం చూసి సవిత తనే స్వయంగా "నామాటలన్నీ నిజమైనట్లయితే, నా జీవితం ఇంత పతనానికి ఎందుకని దిగజారిందనేనా? ఈమాటకు నేను నేనే స్వయంగా—అనేక విధాలుగా ఆలోచించి చూశాను. కానీ,—నా పూర్వజన్మపాపఫలమని తప్ప, నాకింకేమీ జవాబూ దొరకలేదు." అన్నది.

కర్మఫలాన్ని గురించి శారద ఒప్పుకుంటుంది. కానీ,—సవిత సరయిన జవాబు చెప్పలేకనని అనుకొని మెదలకుండా వూరుకుంది. ఆమెస్థితిని సవిత గ్రహించి "పూర్వజన్మలో చేసిన అజ్ఞానకర్మ ఫలితాన్ని తలమీద మోస్తూ, ఈజన్మలోని పాపాలన్నిటినీ లెక్కిస్తూ వెదుకుతుండేంత మూర్ఖురాలిని మాత్రం కాను. కానీ,—లేనిపోని ఆచిక్కుల్లోంచి బయటపడే మార్గ మెవరు తీశారు—? ఎవరు చూపగలిగారు? నిన్న నేను ఏమునికి

వీడ్కోలిచ్చావో, అతన్ని నా భర్తగారితో కూడి,' సమానమంటూ ఎందుకని గొప్పవాడని చెప్పలేను. నా నటనమీద శ్రద్ధ ఎప్పుడూ చూపలేదు. నేనతన్ని ఎప్పుడూ ప్రేమించలేను. అయినప్పటికీ అతని యింట్లో నా జీవితంలోని ఒక అధ్యాయం గడిచిపోయింది...ఏదో విధంగా" అన్నది.

"ఈనాడు కాకపోయినా. ఆరోజుల్లో రమణిబాబును మీరు ప్రేమించనే లేదా?"

"లేదమ్మా! ఆనాడూ లేదు. ఏనాడూ లేదు."

"అయితే మరి—యింత 'పొరపాటు' మీరెందుకు చేశారు?"

క్షణంసేపాగి గాఢంగా నవ్వి "ఎవరైనా—ఎందుకని పొరపాటు పడతారమ్మా? ఎప్పుడో ఒకనాడు అకారణంగా పొరపాటు జరిగిపోతుంది. అకారణంగానైనా పొరపాటనేది వస్తుంది. ఏమీ లేకపోయినా పొరపాటు కలుగుతుంది. ఈ పన్నెండు పదమూడు సంవత్సరాలనుంచీ, జైలులోవుండి ఆడవాళ్ళను చూశాను. ఈనాడు వాళ్ళంతా సర్వనాశనమై పోయారు. కానీ,—ఆరోజుల్లో నాకు ఒక్కమాటకూడా జవాబు చెప్పలేకపోయారు. తమ అదృష్టాన్ని తప్ప వారింకెవరినీ నిందించలేదు. వాళ్ళను చూసి తిరస్కరించలేక పోయాను. కేవలం వొంటరిగా తలను భూమికి ఆనించి ఏడుస్తూ "భగవంతుడా! అర్థంకాని ఈ ప్రపంచంలో అపరాధంగాని, తప్పుగానీ లేకపోయినా దుఃఖపు బరువు భారం ఈ హతభాగినుల కోసమే కల్పించావా?" అని ప్రార్థించాను....పొరపాటు వాళ్ళ ఎందుకని కలిగిందో నాకు తెలియదు కాదా?"

"ఆ స్త్రీలుకూడా అపరాధమేమీ చేయలేదని మీరేవిధంగా చెప్పగలరమ్మా?"

పవిత్ర మాట్లాడలేదు. శారద యింకా తెలుసుకుందామని ప్రయత్నించలేదు. ఒక నిట్టూర్పు మాత్రం విడిచి, శూన్యమైనఆకాశం చూస్తూవుంది.

బండి నిర్ణీతప్రదేశానికి వచ్చి ఆగింది ... మహాదేవ్ తలుపు తెరవడంతోనే యిద్దరూ దిగారు. నిన్నటిలానే ఎదురుచూసేందుకు మహాదేవ్ బండిని అటువేపుకు తీసుకొని వెళ్లాడు.

పదహారవ నంబరు యింటితలుపు తెరచేవుంది. క్రిందిభాగమంతా ఖాళీగా వుంది. మెట్లెక్కి పైకెళ్ళడంతోనే పదహారు, పదిహేండ్ల

వయసుగల పిల్ల వరండాలోకూర్చుని కూరగాయలు కోస్తూవుంది. ఆమె లేచి ఆదర పూర్వకంగా "రాండి!" అని రేలింగుమీదవున్న చాపపరిచి, సవిత పాదాలు ముట్టుకుని నమస్కరించింది.

ఆనాటి తన కూతురింత పెద్దదైంది! చాపమీదకూర్చుని సవిత తనను తాను ఏవిధంగానూ సంబాళించుకోలేక పోయింది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలతోనూ, కన్నీళ్ళతోనూ బరువైన శరీరం మాటిమాటికీ కంపిస్తూవుంది. ఆ మరుక్షణమే కళ్లు నీళ్ళతోనిండి ప్రవహిస్తున్నయ్! ఊరికినే ఏడవడం పిచ్చని తెలుసు! ఈ పిల్లముందు తన కన్నీళ్లకు విలువలేదనికూడా తెలుసు. కానీ.—నిగ్రహమనే కట్టలు తెగిపోయినయ్. ఎవరితో ఏమీకాదు. కేవలం ప్రయత్నంచేసి తన కళ్ళను కొంగుతో తుడుచుకుంది. ముఖందాచుకున్నా కన్నీళ్ళు కారుతూనేవున్నయ్!

10

సవిత ఎంతగా ఏడుపును ఆపాలనుకుందో, అంతగా అది పెరుగుతూవుంది. పెద్ద తుఫానుతో సముద్రం పొంగి, పొరలి కట్టలన్నీ తెంచుకున్నట్లయింది. ఎక్కడో అణగి మణగివున్న మాతృహృదయం కట్టలు తెంచుకుని కన్నీటి రూపాన బైటికి వచ్చింది.

ఆపిల్ల ఊరడించేందుకు ప్రయత్నించలేదు. దుర్బలమై, సన్నగావున్న చేతులతో కూరగాయలు కోస్తూనేవుంది.

మెల్లి మెల్లిగ సవిత ఏడుపు తగ్గింది. అయినప్పటికీ—ముఖంమీదనుంచి పైటకొంగు తీయలేదు. ఆకొంగు కన్నీటితో తడిసి ముద్దయినట్లయింది. అయినా.—ఎంతకాలమని అలా వుంటుంది? అందరికీ ఈ పరిస్థితిలో లోపలేన్న అనుమానాన్ని కలిగిస్తూవుంది. ఆ కారణంతో "యివాళ నీవొంట్లో ఎలా వుందమ్మా...చెల్లీ...?" అని శారద అడిగింది.

ఆపిల్ల "బాగానేవుంది" అని చెప్పింది.

"జ్వరమిప్పుడు రావడంలేదు కదా?"

"లేదు,"

"డాక్టరుగారు రాలేదా !"

"లేదు. బహుశా సాయంకాలం వస్తానని అనుకుంటాను."

"రాఘవులుబాబు కనిపించడంలేదు. యింట్లో లేరా !—"

"లేదు. పనుపు చెప్పేందుకు వెళ్లారు."

"మరి—మీ నాన్నగారో ?"

"వారు చీకటితోనే—బైటికి వెళ్ళారు. చాలా ఆలస్యంగా వస్తానని చెప్పారు.

ఆ సంభాషణ ఆఖరైంది. యిప్పుడేమనాలి ? ఏమడగాలి ? చివరకు ఎంతో సంకోచంగా "ఈమె ఎవరో నీకు తెలుసా—లేదా !" అని అడిగింది.

"నాకేం తెలుసు ? నేనెప్పుడూ చూడలేదు."

"సుమారుగానైనా ఊహించలేవా !"

"ఊహించాను. రాజన్నయ్య చెప్పేవాళ్లారు. కానీ—మీ కెవరో నాకు తెలియడంలేదు."

తనను పరిచయంచేసుకుంటూ "నా పేరు శారద ! మీ అమ్మగారిదగ్గర వుంటాను. రాఘవులుబాబుని నాకు చాలా బాగా తెలుసు !—నాగురించి ఆయనగా నెప్పుడూ నీతో చెప్పనేలేదా ?" అన్నది.

"లేదు...ఇవన్నీ నాతో ఎందుకంటారు ! నాతో చెప్పేంత అవసరమేముంది ?"

ఈమాటు శారద నోటికి తాళంపడింది. బుద్ధిపోయినంతమాత్రం మాటలు కల్పించి మాట్లాడగలిగేదుంది. ఈమాటు ఎంతసేపు ఆలోచించినా మాట్లాడేందుకేమీ కనిపించలేదు.

కొంచెంసేపు మెదలకుండా వున్నాక రేణు లేచివెళ్ళి చెంబుతో నీళ్ళు తెచ్చి "అమ్మా ! కాస్త చేతులూ కడుక్కొందుకు నీళ్ళు తెచ్చాను. లే !" అన్నది.

ఆ పిలుపు విని సవిత పిచ్చిదానిలా లేచి కూతుర్ని హృదయానికి హత్తుకుంది. అయినా క్షణంగా ఒక నిమిషమంతే. ఆ తరువాత చేతులు వదులైనయ్ ! శరీరం శిథిలమైంది. దుఃఖంతో ఛాయామ్లానపడింది.

ఆమెకు స్పృహవచ్చేసరికి శారద వొడిలో తన తలవుంది, రేణు దగ్గరగా కూర్చుని విసనకర్రతో విసురుతూవుంది.

సవిత కళ్ళువిప్పడంతోనే "అమ్మా! స్నానానికి అంతా సిద్ధంచేశాను. లేచికూర్చో!" అని రేణు అన్నది.

ఆమాటలకు సవిత కనుచివరలనుంచి నీళ్ళు కారినయ్!

"నువ్వు నాలుగైదు రోజుల్నుంచీ ఏమీ తినడంలేదని శారద అన్నది. కొంచెం షర్బత్ కలిపాను లేచి త్రాగమ్మా! కానీ,—మీ వెంట్రుకల్లో మట్టి ఎక్కువగావుంది. అయినా— ఈ తప్పు అక్కయ్యదే కాని. నాది కాదు. నల్లనిపట్టులా నీవెంట్రుకలు మెరుస్తున్నయ్! నా వెంట్రుకలు యిలా ఎందుకని బిరుసెక్కినాయమ్మా? చిన్నతనంలోనే నా పుట్టువెంట్రుకలు తీయించారా? పల్లెటూళ్ళలో యిదే చెడు ఆచారం..." అని రేణు మళ్ళీ అన్నది.

సవిత చేయినాపి కూతురు తలమీద పెట్టింది. యిన్ని రోజుల వ్యాసంగంలో ఆ తలవెంట్రుకలన్నీ జడలుగా కట్టుకున్నయ్! కొంచెంసేపటివరకూ వ్రేళ్లతో నిమురుతూ—వాటిని సర్దుతూవుంది. మాటిమాటికీ మాట్లాడుదామనుకుంది. కానీ,—మాటమాత్రం పెకిలిరాలేదు. చివరకు కూతురుతలను గుండెకు ఆనించుకుని కన్నీళ్ళు కార్చింది. కంఠంలోని మాట కంఠంలోనే దాగిపోయింది. ఆ తాపంతో మనసులోనుంచి మాట పెకిలిరాలేదు. కానీ,—ఆమె చెప్పలేని ఆమాటలభావం అంతా గ్రహించారు. అందరూ కనుక్కున్నారు. కూతురూ. శారదా— రేణూ. తెలుసుకున్నారు.

కొంచెంసేపయ్యాక సవిత లేచికూర్చుంది. రేణు ఆమెను క్రిందభాగంలోకి తీసుకొనివెళ్ళి స్నానంచేయించి. సంధ్యాపూజ సమాప్తమయ్యాక ఆమెతో బలవంతంగా షర్బత్ తాగించి "యిక నన్ను వంటచేసేందుకు వెళ్ళమంటావా అమ్మా?...మరి నువ్వుకూడా తినాలి." అన్నది.

"ఒకవేళ తినకపోతేనో?"

కూతురు ఒకనిముషం నవ్వి "ఒప్పుకోకపోతే మీకాళ్ళమీద తలపెట్టి తినేట్టు చేస్తాను...యివాళ మీకు ముక్తి దొరకదు." అన్నది.

"విముక్తిని నేను కోరనమ్మా! నువ్వింకా బలహీనంగానే ఉన్నావు. యింకా పథ్యం పుచ్చుకోలేదా?"

"పొద్దున్నే కొంచెం కలకండతిని యిన్ని నీళ్ళు తాగాను. యివాళకు ఏమీ తినను. బలహీనంగా వున్నానని అనుకుంటే, మరి వంటెవరు చేస్తారమ్మా? రాజమ్మాయి వచ్చేసరికి చాలా పొద్దెక్కుతూ వుంది. నాన్నగారు ఇవాళ కొంచెం ఆలస్యంగా వస్తారు. ఈలోపు వంట చేయకుండా వుంటే, అందరూ పస్తులుంటారు. అదేగాక, [illegible] నైవేద్యం పెట్టవలసివుంది." అని [illegible] లాగింది.

రేణు చేస్తున్న పనికి సవిత తృప్తిపడి "నువ్వు స్నానం చేసేందుకు వెళ్తున్నావా అమ్మాయీ?" అని అడిగింది.

"అమ్మ అన్నీ మరిచిపోయినట్లుంది. స్నానంచేయకుండా భగవంతునికి నైవేద్యం ఎప్పుడన్నా పెట్టానా?"

ఈమాటకు సవిత ఏమీ జవాబు చెప్పలేదు.

"కానీ—స్నానం చేసేట్లయితే నీకు మళ్ళీ జ్వరం వస్తుందేమోనని అమ్మకు భయంగా వుంది." అని శారద అన్నది.

రేణు తలవూపి "రాదు...జ్వరంరాదు. నాకిప్పుడు ఒంట్లో బాగానే వుంది. ఆరోగ్యం కూడా [illegible]. ఒకవేళ జ్వరంవచ్చినా—ఏంచేస్తాను? శారదక్కాయ్! ఒంట్లో బాగా వున్నంతకాలం పనిచేస్తూండాలి! [illegible] పెట్టేందుకు మాకెవరున్నారు?" అని అన్నది.

ఆమాటకు ఇద్దరూ మెదలకుండా వూరుకున్నారు.

వంట చేయడంలో రేణుకు ఎంత శ్రమా, కష్టమూ కలుగుతుందో...? జబ్బులోనుంచి బైటపడ్డది. అనేక రోజులనుంచీ లంఘనం! ఒంట్లో ఏమీ బలంలేదు. పిల్ల త్వరత్వరగా పనిచేస్తూవుంది. తల్లి మెదలకుండా చూస్తూవుంది. కానీ, ఏమీ చేయలేకపోయింది......

వంటంతా తయారయాక రేణు శారదతో అంది "నాన్నగారింకా రాలేదు. రావడంతోనే పూజా పునస్కారాలు చేసి భోజనంచేస్తారు. ఎంత ఆలస్యమవుతుందో తెలియదు. శారదక్కాయ్! అనవసరంగా ఎందుకని కష్టపడతావు? తినరాదూ! నాన్నగారు తప్పకుండా యిటువంటి పరిస్థితిలో ఇంట్లో ఒక్కరయినా తినకుండా [illegible]. యిందులో దోషమేమీ

వుండదు' అని అనేవాడు. నిజమేకదమ్మా?—'' అని జవాబుకోసం తల్లి ముఖంవేపు చూసింది.

వాళ్ళ కుటుంబంలోని సంఖ్య పెద్దదని సవితకు తెలుసు! ఆ కారణంతో వివశురాలై ఈ నియమాన్ని చేయవలసి వచ్చింది.

భగవంతుని పూజకు ఒక బ్రాహ్మణుని నియమించారు. కానీ,— హరిజబాబు తన యిష్టపూర్వకంగా ఈపనిని ఒకరిమీద పెట్టేవాడు కాదు. ఆయన గట్టి స్వభావంగలవాడు కూడా కాదు. అందువల్ల పూజకు ఆలశ్య మవుతూ వుండేది. కూతురు ప్రశ్నకు జవా బేమని చెప్పాలో సవిత ఆలోచించలేకపోయింది.

జవాబు లేకపోయేప్పటికి—"కానీ, మాపిన్నికి ఆలశ్యమంటే మహా మంట! భోజనానికి ఆలశ్యమైతే కోప్పడేది. ఈ విషయానికి విచారాన్ని వెలిబుచ్చుతూ నాన్నగారొకనాడు నాతో "వూళ్లోవున్న పుడు మీఅమ్మ ఎన్నోసార్లు మధ్యాహ్నంపూట భోజనంచేసే వీలులేకపోయేది. పూరికే ఆకలితో వుండేది. దానికి విలువ కట్టలేము. అయినప్పటికీ, మీఅమ్మ 'ఠాకూరును ఇంట్లోనుంచి తీసివేయండి' అనిమాత్రం ఎప్పుడూ కోపంతో చెప్పలేదు." అని చెప్పారు." అని రేణు మళ్ళీ చెప్పింది.

శారద చకితురాలై "మరి—నాన్నగా రెప్పుడన్నా ఠాకూరును తీసి వేయమని చెప్పారా?" అని అడిగింది.

"అవును. చాలారోజులయింది. గంగలో పారవేయమని అనేవారు."

"ఆయన ఏమన్నారు?—"

శారద అడిగినమాటకు జవాబు తల్లికి చెబుతూ ''అప్పుడు నావయసు తొమ్మిది సంవత్సరాలుంటాయి! అకస్మాత్తుగా ఒకనాడు నాన్నగారు నన్ను పిలిపించారు. నేనాయనగదిలోకి వెళ్ళేసరికి వారు ఏడుస్తున్నారు. నన్ను తన దగ్గర కూర్చోపెట్టుకుని ఒకప్పుడు గోవిందుని బరువంతా మీ అమ్మమీద వుండేదమ్మా!...యిప్పుడు ఈనాటినుంచీ ఆమె స్థానంలో నువ్వు వుండా లమ్మా! ఆయన సేవచేయాలి! చేయగలవా? మీఅమ్మ బరువును మువు మోయగలవా? అని అడిగారు. నేను 'ఎందుకుచేయను నాన్నా!' అని అప్పటినుంచీ ఠాకూరు పనులన్నీ నేనేచేస్తున్నాను. పూజారిగేంత

వనకూ నేనేమీ తినకుండా వుంటున్నాను. కానీ,—యివాళ నా మనః సుందడంలేదు. ఒకవేళ జ్వరం [illegible] లేకుండా వుంటే తినకుండా మీతోనే ఉపవాసంచేయించి మాతోపాటే గడిపించేదాన్ని." అని చెప్పింది. ఈ మాటలు తన తల్లికి ఎంత బాధను కలిగించాయో, [illegible] ఆమెకు తెలియదు.

సవిత యింట్లోకి వెళ్ళి చూస్తూవుంది. ఒక్కమాటయినా [illegible] చెప్పలేదు. తానుకేమన్నా తనవాళ్ళయింట్లో పాత [illegible] తల్లికి తెలుసు. పనివాళ్ళలోని [illegible] ఉపవాసముండేదం, వుండకపోవడంలో ఈనాడు అదేమీ లేదు.

కానీ [illegible] దర్శనమివ్వాలని లేచి ఆమెను తోవలకు [illegible] వెళ్ళింది. సవిత ఒంటరిగా ఒక్కొక్కటిక్కొ తలుచుకుంటూ [illegible] చూస్తోంది. ఈనాడు ఏం చెప్పింది? తన సవతితల్లి [illegible] మాటలూ,— [illegible] మాటిచ్చే ఆశ్చర్యంగా ఒక చిన్నసంగతి వెల్లడిచేసింది. అంతే! యిలా ప్రపంచంలోనూ జరుగుతూవుంటాయా! ఇది చూసీ చూడనట్టు ఊరుకోవలసినది కాదు. అయినప్పటికీ ఈ చిన్న సంగతిని ఉదాహరణగా తీసుకుని సవిత కళ్ళయెదుట వన్నెండు సంవత్సరాల క్రితం జరిగిపోయిన యితిహాసం ప్రత్యక్షమైనట్లయింది. ఆ కొత్త అతమనిషి [illegible] ఒకనాడు కూడా, [illegible]. ప్రతి రోజూ ముఖాముఖుతుయుకోవడం ప్రతిరోజూ పోట్లాడడం, తీక్షణంగా— కోపంతో [illegible] ముఖంలో నిండి పోయిన శాంతిహీనమైన కన్నీళ్ళుపోతూ, బాధతో నిండిన [illegible] ఎండిపోయిన స్వప్నంలో కనిపించినట్లు! ఈ విధంగా [illegible] ప్రాణులూ, [illegible] ధర్మా— [illegible] కొట్టుకుంటూనూ, స్నేహమూ—ప్రేమా—దయా, శ్రద్ధలేని ఆ కోపవాకు అతమనిషి తాప వాలతో తమరోజులు గడుపుతూ, చివరికి ఈనాడు దుర్గతితో నిండి పోయిన ఈ సంఘటనలకు లొంక్కరాబట్టాయి.

యిదంతా ఎవరివల్ల జరిగింది? మాటిమాటికీ ఈ ప్రశ్న సవిత హృదయంలో మెదులుతూవుంది. ఏ జవాబునూ తనకు అందడంలేదు,—అజవాబునీ బహుశా ఒకవేళ యితరు లెవరైనా సమాధానించలేక పోయినందువల్లనే,

ఎవరివల్ల యిదంతా జరిగింది? దీనికి దోషులెవరు?... ఈ అపరాధమంతా తనదే తప్ప, యింకెవరిదీ కాదు. అధర్మానికి ఇటువంటి భరించరాని దెబ్బే తగులుతుంది. ప్రపంచంలోని తనబోటి పాపాత్ములకు కపాలతీరు ఈవిధంగానే వుంటుంది. ఈసంగతి ఎప్పుడూ తను ఆలోచించనేలేదు. తనకు తెలియనే తెలియదు.

ఈ పశ్చాత్తాపంతో, వ్యథతో — ఆమెకు ఊపిరాగినట్లయింది. ప్రాణాలన్నీ ఏకంచేసి "ప్రభూ! ఈ అపరాధానికి ప్రతీకారమైన శిక్షేమీ లేదా? ప్రపంచంలో స్థిరంగా వుండేదేమీ లేదు. అటువంటప్పుడు నా పాపమే ప్రపంచంలో ఎప్పటికీ నశించకుండానే వుంటుందా? కళ్యాణంతో కూడిన సంపూర్ణమైన దారికి నా కళంకం సైంధవుడిలా అడ్డు వుంటుందా? ఎప్పటికీ దీనికి చావనేది లేదా?" అని అనుకుంది.

"అమ్మా — నాన్నగారు వొచ్చారు."

సవిత తలెత్తి చూసింది. తన యెదురుగా వ్రజబాబు నిలుచునివున్నాడు. బాధా, వ్యవధానమూ — అంతా క్షణంసేపు మరిచిపోయినట్లున్నారు. సవిత నిలుచుని "యింత ఆలస్యంచేశారేం? బైటికి వెళ్ళడంతోనే మీకు యింటివిషయమేమీ జ్ఞాపకముండదా? అటు సూర్యునివేపన్నా చూడండి. ఎంత ప్రొద్దెక్కిందో తెలుస్తుంది?" అన్నది.

పాపం, వ్రజబాబు ఈ ఆలస్యానికి తగిన కారణం చెప్పబోతున్నాడు.

"సరే యిప్పుడిక ఆలస్యంచేయకండి! వెంటనే పూజాపునస్కారాలు చేయండి" అని సవిత అన్నది.

"యిప్పుడేచేస్తాను కొత్తకోడలూ! — యిప్పుడే! రేణూ, ఏదమ్మా నా తుండుగుడ్డ. కండువా యిటుతీసుకురా అమ్మా! స్నానంచేస్తాను."

"కాదు నాన్నా! మీరు కొంచెంసేపు విశ్రాంతితీసుకోండి! అయిన ఆలస్యం అవనేఅయింది. మీకు కొంచెం పొగాకు నింపుకునివొస్తాను."

తల్లీ తండ్రీ యిద్దరూ కూతురువేపు చూశారు. వ్రజబాబు "తండ్రిమీద దయా, ప్రేమా — మమతా వుండాలంటే, ఒక్క కూతురికే తప్ప యింకెవరికీ వుండవు కోడలూ! అమ్మాయిముందు నువ్వెంతో చిన్నదానివయావు" అని నవ్వాడు.

"చిన్నదానివనడంలో తప్పేమీ లేదు. కానీ,—ఈ కాలప్రపంచంలో తల్లీ కూతుళ్ళిద్దరూ ఒక మనిషిముందు చిన్నవాళ్ళుగా వుండాలి." అని సవితకూడా నవ్వింది. ఈ నవ్వునుచూసి బ్రజబాబు తృప్తిపడ్డాడు. కొంచెంసేపుండి స్నానంచేయడానికి వెళ్ళాడు.

ఆనాడు భోజనాలయేసరికి సుమారు సాయంకాలమైంది. బ్రజబాబు పక్కమీద కూర్చుని పొగాకు త్రాగుతున్నాడు. సవిత వచ్చి ఆయన కెదురుగావున్న పక్కమీద కూర్చుంది.

"భోజనం చేశావా?—" అని బ్రజబాబు అడిగాడు.

"ఆఁ—"

"అమ్మాయి అశ్రద్ధగా చూడలేదుకదా?"

"లేదు."

బ్రజబాబు క్షణంసేపాగి "ఆడవాళ్ళలో సరిగ్గా కలిసిపోవమ్మ. అలక్ష్యంగా నీకు కష్టంగా వుండదమ్మ కొత్తకోడలూ....." అన్నాడు.

భర్తగారి ముఖంలోకి నిండుగా చూసి "నాకింక యింకా కొంచెం మిగిలి వుంది. క్షమ పొందలేని సమయంలో కొంచెం స్నేహం వున్నట్లయితే— నా భర్తలాంటి మనిషి యింకొకరికి కొరకని గుర్తుంచుకుంటాను." అన్నది.

బ్రజబాబు పెద్ద నిట్టూర్పు విడిచి "భోజనసమయంలో నీకు కలిగిన కష్టాన్నిగురించి అనడంలేదు కోడలూ! ఈనాడు ఈ దృశ్యంకూడా నీకళ్లతో చూడవలసివచ్చింది కదా—అని అంటున్నాను. మళ్ళీ ఎందుకని తిరిగివచ్చావు?" అని అడిగాడు.

"చూడవలసిన అవసరం వుంది! లేకపోతే నా కర్తవ్యం తీరదు. గోవిందు నాకు ఒకప్పుడు సేవచేశాను. అందుకే ఈనాడు నన్ను పిలిచినట్లుంది. అయినా నన్ను వొదిలి వుండనట్లుంది." అని అంటూండే కళ్ళు చెమ్మగిల్లినయ్! పైటకొంగుతో కన్నీళ్ళు తుడుచుకుని "ఒకవేళ ఆయనను నిశ్చలమైన ఒకే మనసుతో, భక్తితో ఆరాధిస్తే—ఆయనమీద మనసులో ద్వేషం లేక పోయినట్లయితే, నన్నాయన క్షమించరా?" అని అడిగింది.

బ్రజబాబు ఎంతో కష్టంమీద కన్నీళ్లాపుకుని "తప్పక క్షమిస్తాడు. ఆయన కందరూ ఒకటే కొత్తకోడలూ," అన్నాడు.

"మరి నా కా సంగతెలా తెలుస్తుంది? నేనెలా తెలుసుకోగలను?"

"అవిన్నీయుం నాకేమీ తెలియదు కోడలా. అదిచూసే శక్తికూడా ఆ పస నాకిప్పలేదు."

"అయితే ఇవాళ మీరింతసేపటిదాకా ఎక్కడికి వెళ్ళారు?"

"నందవి షాహూ దగ్గ నాది కొంత పైకముంటే..."

"ఆయన ఇచ్చాడా?"

"అలా నే అనుకుంటాను."

"అదంతా నాకవసరంలేదు. పైకం యిచ్చాడా? లేదా? ఆసంగతి చెప్పండి."

డబ్బు యివ్వకపోయిన కారణం చెబుతూ "ఆనంద్‌పురంలోని షాహా వంశంవాళ్ళ సంగతి నీకు బాగా తెలుసు. వాళ్ళంతో ధార్మికులూ, ఉత్తములూను. కానీ, ప్రస్తుతం మంచివాళ్ళు పూనుకున్నా—పనిగడవని కాలంవచ్చింది. పాపం నందషాహా గుడ్డివాడయ్యాడు. వ్యాపారమంతా అన్నకొడుకుల చేతుల్లోకి పోయింది. అయినా ఎప్పుడో ఒకనాడు యిస్తాడు..." అన్నాడు.

"నాకు తెలుసు! కానీ, నేనతని మోసం సాగనీయను. నేను నంద షాహాని మరిచిపోయాననుకున్నావా?"

"అయితే ఏంచేస్తావు? దావావేస్తావా?

"అవును. యింకేవిధమైన ఉపాయమూ లేకపోతే, దావా చేయాలొస్తుంది."

రాజబాబు నవ్వి "నీమనసేమీ మారలేదే...?" అన్నాడు.

"ఎందుకుమారుతుంది? మీ మనసుమాత్రమేం మారింది? యింతకన్నా హీనమైన దుర్గతి నేది ఎవరికి కలుగుతుంది? అయినా—మీ కెవరికేం అన్యాయంచేశాను? నాబోటి కృత్యున్నురాలి డబ్బునుకూడా దమ్మిడీలతో సహా యిచ్చారు. అతనుకూడా యిదేవిధంగా మీ పైకాన్ని యివ్వాలి. దమ్మిడీకూడా తీర్చకుండావుంటే, అతన్ని వొదలను."

"షాహా వంశంవాళ్ళమీద నీకెందుకింత కోపం?—"

‘‘శోషించాను. యిదొక హృదయావేదన! మిమ్మల్ని మీతమ్ముడు మోసం చేశాడు. బంధువులుకూడా మోసంచేశారు. దూరపువాళ్ళూ, దగ్గరవాళ్ళూ చివరకు తోడు నీడలా—కష్టాల్లోనూ, సుఖాల్లోనూ భాగం అనుభవించేందుకు తయారై చేసుకున్న భార్యకూడా మోసగించేందుకు వెనకాడలేదు. ఈసంగతి నేనిప్పుడు వాళ్ళందరికీ చెబుతాను. మీరాగి భార్య నన్నెరుగదు. కానీ, వాళ్ళందరికీ నాసంగతి బాగా తెలుసు." అని అంటుంటే—ఎంతో కాలం క్రిందట జరిగిన సంఘటనొకటి ప్రజాబాబుకు గుర్తొచ్చింది. ఒకప్పుడాయన దివాలా తీసేందుకు సిద్ధంగా వున్నపుడు భార్య తనచేయి పట్టుకుని గద్దించింది. ఆసంగతిని గుర్తుకు తెచ్చుకుని "అవును. వాళ్ళు నిన్ను బాగా ఎరుగున్నారు! కొత్తకోడలు చనిపోయిం దనుకుని వాళ్ళంతా భయపడతారు. భూతమై వచ్చిందనుకుంటారు. పిండదానం చేయడానికి గయకుకూడా వెళ్ళనివ్వు..." అన్నాడు.

"వాళ్ళిష్టం వొచ్చినట్లు చేసుకోనివ్వు. నాకేమీ ఫర్వాలేదు. నీవు మార్గం నాకు పిండం పెట్టేందుకు గయకు వెళ్ళాలేమోనని నేను ఆలోచించాలి...అలా చేయనివ్వరాదా?"

ప్రజాబాబు మాట్లాడలేదు.

"జవాబు చెప్పవేం? —"

ప్రజాబాబు ఆమె ముఖంలోకి తీక్షణంగా చూస్తున్నాడు. అస్తమిస్తున్న సూర్యుని కోమలమైన ఎర్రటి కిరణాలు కిటికీలోనుంచి పెట్లోకి వస్తూ మెల్లిమెల్లిగా మాయమవుతున్నాయి!

సవిత మాటల్ని అటుప్రక్కకు త్రిప్పేందుకు "ఈ కిరణాల మాదిరిగానే నా కాలంకూడా మెల్లిమెల్లిగా దొర్లిపోతూంది కొత్తకోడలా!— లెక్కలపుస్తకాల్ని మాటిమాటికి యిప్పుడు తెరవలేను. అయినా—నేనెంతగా అలిసిపోతున్నానో, అది నీకుతప్ప ప్రపంచంలో యింకెవరికీ తెలియదు. సెలవు పుచ్చుకునేందుకు దరఖాస్తు పెట్టి నాకెప్పుడు ఆమోదిస్తారా, అని ఎదురు చూస్తున్నాను. జీవితంలో ఇచ్చినదానికీ, పుచ్చుకున్న దానికీ,—అంటే, యిచ్చి పుచ్చుకోవడాలు సరిపోయాయి. నాలెక్క సరిగా తేలిపోయింది. అందులో చాలా తప్పులూ, ఎంతో గంద్రగోళమూ వుందని తెలుసుకున్నాను. కాని మిగిలిన జమాఖర్చులు చూడలేను. ఆ శక్తి నాకిప్పుడు లేదు. మళ్ళీ విషయాన్ని మార్చుకో!" అన్నాడు.

సవిత చెప్పవేయకుండా వింటూవుంది. భర్తగారిమాటలు పూర్తికావడం తోనే "అయితే మీరు నిజంగా ఏమీ చేయలేరా? నిజంగానే మీరంతగా అలిసిపోయారా?" అని అడిగింది.

"నిజంగానే నేనెంతో అలిసిపోయాను కొత్తకోడలూ! యిక నేను ఈ జీవితంలో ఏమీ చేయలేను. నాకెందుకింత అలసటో,—శక్తికిమించిన పనో ఆ తప్ప యింకెవరూ తెలుసుకోలేరు. అంతా దీన్ని ఆలస్యమనీ, మూర్ఖమనీ—నిరాశనీ అనుకుంటారు. తర్కిస్తారు. ఏవేవో యుక్తులు చెబుతారు. దీనికి లొంగకుండావుంటే—వాళ్ళంతా తిరిగి నన్ను ఆ పనల్లో ప్రవేశపెడతారు. మరతిప్పడంతోనే యంత్రం నడవడం తెలుసుగా! కానీ,—దీనికీ హద్దనేది ఒకటుంది. ఈ మాటను వాళ్ళెప్పటికీ నమ్మరు."

"నేను నమ్మినట్లయితే మీరు సంతోషిస్తారా?—"

"సంతోషిస్తానో లేదో తెలియదు కానీ,—శాంతిమాత్రం తప్పకుండా అనుభవిస్తాను."

"ఇప్పుడేంచేస్తారు?"

"రేణును తీసుకుని మా పల్లెటూరికి వెళ్తాను. అంతా పోయినప్పటికీ అక్కడ మిగిలి వున్నదాంతో మా జీవితాలు గడుస్తాయ్! ఇక మమ్మల్ని వొదిలిపెట్టి కలకత్తాలోవుండే వాళ్ళకేమీ ఫర్వాలేదన్న సంగతికూడా నువు విన్నావుగా?"

"రేణును ఎవరిచేతుల్లో పెడతారు?"

"భగవంతునిచేతుల్లో పెడతాను. యిటువంటి నిరాధారురాలికి ఆయన తప్ప యింకెవరూ ఆశ్రయమీయలేరని నేను తెలుసుకున్నాను."

సవిత మెదలకుండా కూర్చుంది. భగవంతునిమీద తనకు నమ్మకం లేకపోలేదు. కానీ, తన కూతురివిషయంలో యింతపెద్ద నిబ్బరాన్ని చూపి కూడా నిశ్చింతురాలు కాలేకపోయింది. అనుమానాలోచనలతో హృదయంలో అటూ పోటూ కలుగుతున్నట్లయింది. కానీ, అఖరికి ఈ విషయానికి సమాధానమేమవుతుందో తెలుసుకోలేకపోయింది. కేవలం ఈ ఒక్కసంగతే రాత్రింబగళ్ళు ముల్లులా గుచ్చుకుంటూ ఆమె హృదయంలో బాధపెడతూవుంది. అఖరికి "నా అపరాధానికి శిక్షగానే మీరాడబ్బును

తిరిగియిచ్చారా ! ప్రతీకారం చేయడానికి మీకింకో పద్ధతి తోచనే లేదా ?" అని అడిగింది.

"లేదనే అనుకున్నాను. నువ్వైనా యింకో పద్ధతిచూపించు. మా రతన్ బాబాయీ, పిన్నిలీ వాళ్ళసంగతి నీకింకా గుర్తుందా ! వాళ్ళ విషయంలో నీకు మంచి అభిప్రాయమే వుందనుకుంటాను."

యింత విచారంలోవున్నా సవిత నవ్వొచ్చి సిగ్గుపడుతూ "ఛీ... ఛీ...మీరు ఎగతాళిగా అంటున్నారేం ?" అన్నది.

"అయితే మరేంచేయమంటావో చెప్పు ? కొత్తకోడలు నగల్ని దొంగతనం చేసిందని పోలీసులకు రిపోర్టిచ్చి పట్టించమంటావా ?"

ఆమాటలెంతో నవ్వు తెప్పిస్తున్నయి ! యిద్దరూ నవ్వుకున్నారు.

"ఏమాట చూసినా, ఏసంగతి చూసినా మీరలానే అంటుంటారు ?" అని సవిత అన్నది.

యిన్ని సంవత్సరాలయినా ఈనాడు స్త్రీ పురుషులు సుఖంగా నవ్వుకున్న నవ్వులు ఒక క్షణం ఆ యింట్లోని అంధకారాన్ని చీల్చినట్లయింది. ప్రభాకరావు "కష్టావిధానం అంటావే, ఒక్కొక్కంగా వుండదు కొత్తకోడలూ!... నిన్ను కష్టపెట్టాలంటే నాకేం కష్టం ఏర్పడదు ?...ఏనాడు పంచకల్యాణపురానికి తీసుకెళ్ళి వెళ్లానో, అనాడే—నువ్వు మళ్ళీ ఎప్పుడైనా కలుసుకున్నట్లయితే, నీకివ్వవలసిన దంతా యిచ్చి, నీ ఋణాన్ని తీర్చుకుందామని నిశ్చయించుకున్నాను." అన్నాడు.

ఒకానొకప్పుడు ధర్మగారు చెప్పినమాటలు గుర్తొచ్చినయ్. "ఎవరి అప్పు కూడా మనమీద వుంచుకుని చనిపోకూడదు. లేకుంటే—మళ్ళీ జన్మలో అది తప్పకుండా తీర్చవలసివస్తుంది." అని అప్పుడప్పుడు చెప్పేవారు.

ఇది ఆ భయమేనా ఏమిటి ? ఏ అధికారంతోనైనా రెండు ప్రాణులు కలుసుకున్నపుడు, తమకున్న సంబంధం యీ విషయంలోనే రావటంతోనే భిన్నాభిన్నమై పోయింది యిందుకేనా ! "నాకు తెలుసు ! ఆ కారణంతోనే మళ్ళీ జన్మలో నేను మీదగ్గర తప్పకుండా దమ్మాలు చేస్తానని భయంతో ఈవిధంగా చేసారన్నమాట ! అంతా అర్థమైపోయింది...యింతేగా !" అని సవిత అడిగింది.

బ్రజబాబు మెదలకుండా వూరుకున్నాడు. యిప్పుడిప్పుడే ఏ చీకటి క్షణాక్రితం పటాపంచలై పోయిందో, ఆచీకటే మౌనభావంతో కొన్ని వేల రెట్లు అధికమై నాలుగువేపులా అలుముకున్నట్లయింది. భర్తగారి మౌనాన్ని సవిత భరించలేకపోయింది. కళ్లు క్రిందకు దించుకుని "మీరిక్కడినుంచి ఎప్పుడు వెళ్తారు?" అని అడిగింది.

"ఎంత తొందరగా వీలయితే అంతతొందర్లో..."

అయితే—నన్నిక వెళ్ళమంటారా?"

"ఔను..."

సవిత లేచినిలుచుని అంతా అర్థమైందని అనుకుంది. ఆనాటి భూకంపం ఏనాటిరూపం పైకివచ్చి ఈ రెండు ప్రాణాలమధ్య దుర్భేద్యంగా నిలుచుందో, ఆ పాషాణరూపం ఈనాటివరకూ అలానే అక్షయంగా—దేదీప్యమానంగానే వుంది. ఆ రూపంలో ఒక నువ్వుగింజంతైనా తగ్గలేదు. శాంతిప్రియుడైన ఈ మానవుడు యింత కఠినుడవుతాడా? అనే విషయం సవిత యింతకుముందెప్పుడూ ఆలోచించనేలేదు.

యింటిబైట కాలుపెట్టి సవిత వెనక్కుతిరిగి "మీకు ముక్తనేది దొరకదు. మీరు వైష్ణవులు! జీవితంలో ఎంతోమంది అపరాధాలను క్షమించారు. కానీ,—నన్నే క్షమించలేకపోయారు. ఆ ఋణంకూడా మీ మీదనేవుంది. ఎప్పటికైనా ఒకనాడు ఈ సంగతిని మీఅంతట మీరే స్పష్టంగా తెలుసుకుంటారు." అన్నది.

బ్రజబాబు ఆవిధంగానే నిశ్శబ్దంగా వున్నాడు. ఏమీ మాట్లాడలేదు. చీకటిపడుతూవుంది. వెళ్తూవున్నప్పుడు సవితకు రేణు నమస్కరించింది. కానీ,—రేణుకూడా ఏమీ మాట్లాడలేదు. ఈ మూకీభావం ఆమె తన తండ్రిదగ్గర నేర్చుకుంది.

శారదను వెంటబెట్టుకుని సవిత బైటకువచ్చింది. బండిలో కూర్చోవడంతోనే తారకనాథుని వెంట తీసుకుని రాఖాలు గబగబా ఇటువేపే వస్తున్నాడు. తారకనాథుడు దగ్గరకువొచ్చి "కొత్తమ్మా! ఒకసారి బండి దిగండి. నేను నమస్కరించాలి."అని అంటుంటే ఆమాటల్లో కొంచెం కటువైనభావం కనపడ్డది. సవిత సైగతో యిద్దరినీ బండిలోకిరమ్మంది. వాళ్ళు

లోపలికివచ్చాక ఏవిధంగానో "రాండి! నాయనా—నాతో యింటికి రాండి!" అని అన్నది.

11

ఒక వారం రోజుల క్రింద రాఘవులు వచ్చి "కొత్తమ్మా! పదహారవ తేదిన యింటికి మీరెక్కడికీ బహుశా వెళ్ళరేమో. మీరు ఒకసారి మా యింటికి వస్తే—" అని ఆగాడు.

"ఎందుకు నాయనా?—"

"పెదనాన్నగారికి కొన్ని పళ్లు తెచ్చాము. ఆయనగారికి ఒకసారి మా యింట్లో సేవ చేసుకోవాలని ఎంతో కోరికగా వుంది. వారంతట వారుగా మా యింటికి రావడానికి ఒప్పుకున్నారు."

"అయితే—నాన్నగారు పిలిపించారా?"

"కాదమ్మా. ఆయన పిలవలేదు. నేనే పిలుస్తున్నానమ్మా! వారంతా యిక్కడ్నుంచి వెళ్ళిపోతున్నారు. సామానులన్నీ సర్దుకుని రైల్లో ఎక్కించమని నాతో చెప్పారు."

వ్రజబాబు ఎక్కడికో ప్రయాణం చేయనున్నాడని సవితకు తెలుసు! ఆ వార్తని చెప్పేందుకు రాఘవులతో ప్రస్తావించి వుంటారు. ఈ విషయంలో నాన్న ప్రాణంలా మళ్ళీ ఒకసారి కలుసుకుంటారని ఆలోచించి యిది ఏర్పాటు చేసినట్లుంది. రాఘవులు ప్రార్థనకు ఆమె ఎంతో విచారించి ఆలోచించవలసి వచ్చింది. ఆ తరువాత ప్రేమపూర్వకంగానే "కాదు నాయనా! నేను రాలేను. నన్ను చూసి ఆయనగారు... కేవలం విచారపడతారు. అయినా నేనిక విచారపెట్టను." అన్నది.

ఈ సంగతి జరిగిన ఒక వారమైపోయింది. వ్రజబాబు కూతుర్ని తీసుకుని తన పల్లెటూరికి వెళ్ళిపోయినట్లు రాఘవులు చెప్పగా ఆమె విన్నది. ఆయన రెండోభార్య, ఆమెకూతురూ తన అన్నగారితో కలిసి మళ్ళీ కలకత్తా లోనే వుంటున్నారట. "వాళ్ళకేమీ విచారంలేదని, డబ్బుందని—యింటి అద్దెలవల్ల రోజులు హాయిగా గడుస్తున్నాయని, నగలూ నాణేలూ ఎక్కువగానే ఉన్నాయని" రాఘవులు చెప్పాడు.

చీకటిపడుతూండగా సవిత ఒంటరిగాకూర్చుని యిదే ఆలోచిస్తూవుంది. ఈ పన్నెండేండ్లనుంచీ, జరిగిన అనేకసంగతులు, ఎంతో తొందరగా— ఎంతో సరళంగా అన్నీ ఒకదానివెంట ఒకటి గడిచిపోయినయ్! తన అదృష్టం చెడిపోయిననాటి ఉదయంనుంచీ ఈనాటి రాత్రివరకూ వసువులతో—అలంకారాలతో, సామానులతో హాయిగా ఈ యింట్లోనే గడిపి, అవంతా తిరిగి యిక్కడే వొదిలిపెట్టి— నిర్మానుష్యమైన దారిలోకి ఒంటరిగా వెళ్ళి నిలబడవలసివస్తుందని అనుకోలేదు. స్వప్నంలోకూడా ఏరాత్రప్పుడూ సవిత యింతగొప్పగాయాన్ని ఆయన సహించవలసివస్తుందని అనుకోలేదు. అయినప్పటికీ జరిగిందిమాత్రం అంతే! ఆవిధంగానే పగలు తరువాత పగలూ, రాత్రితరువాత రాత్రీ ఎడతెరపిలేకుండా గడుస్తునే వున్నయ్! ఎక్కడా ఏవిధమైన అడ్డంకులూ లేవు.

భరించలేని యింత గొప్పసంగతెలా జరిగింది? యిప్పటివరకూ దానికి కారణమేమిటో ఆయనకు తెలియదు. ఆత్మను ధిక్కారజ్వాలల్లో మాడ్చివేసి, ఎన్నిమార్లు తనమీద తనే ఆలోచించినా—అన్నిసార్లూ దీనికేమీ అర్థం తేలలేదు. హేతువనేదికూడా కనపడలేదు. ఆ ఘటనకు మూలం వెదకడం అనవసరమనే అనుకుంది.

బహుశా ప్రపంచమే యింతగామోలు! జరగకూడని ఘటన ఈవిధంగానే జరుగుతూ జీవిత ప్రవాహాన్ని, ఒక వొడ్డునుంచి రెండో వడ్డుకు ప్రవహింపచేసుంటుందికామోలు! మానవుడి పనికిరాని విజ్ఞానం ప్రతీకారం చేసేందుకు తిరుగుతుంటుంది. అయినా—ప్రతీకారం ఎవరిమీదచేయాలి? ప్రతీకారం చేయించుకునేమనిషి యెక్కడన్నా దొరుకుతాడా?

యిటువేపేమో రమణిబాబుకూడా యిప్పుడు రావడంలేదు. ఆయన ఇక ఈయింటికి వస్తాడనే ఆశ సవితకులేదు. అయినప్పటికీ, ఎందుకనో విస్మయంగా ఆలోచిస్తూవుంది. ఒకసారి రావద్దని చెప్పినంతమాత్రంలో యిప్పటివరకూవున్న సంబంధమంతా ఆఖరైపోయినట్లేనా? ఎడతెరిపి లేకుండా—పన్నెండు సంవత్సరాలు ఒకరితోఒకరు గడిపిన చిహ్నంకూడా మాసిపోయినట్లేనా?

అందుకనే—బహుశా ఈ ప్రపంచం ఈవిధంగా నడుస్తుంది కామోలు! ప్రపంచంలోని వ్యవహారమే యింత! కానీ,—ఈ ప్రపంచంలో కేవలం

పోని అసలు పాటేనా? లాభమనేది ఎక్కడా లేదా? పోగొట్టుకోవడమే కాని, పొందడమనేది ఎక్కడా లేదా? అటువంటిపరిస్థితుల్లో తనకూతురులా ఈ శారద ఎక్కణ్ణుంచి తనముందుకు వచ్చింది? తల్లిలా తనెలా మారి పోయింది?

ఇంట్లో ఎంతోమంది ఆడవాళ్ళున్నారు. వాళ్ళందర్లో శారదకూడా ఆడదున్న ఒకమనిషి! కానీ ఆమె పేరువిని ముఖంమాడేది. అప్పు డప్పుడు మెట్లమీదా, వసారాలోనూ పెరట్లోనూ, అటూఇటూ తిరుగు తున్నట్లుగా కనిపించేది. అకస్మాత్తుగా ఎదురైనప్పుడు ఒక పక్కకు తప్పు కునేది. చూపులు కలుపుదామనికూడా అనుకోలేదు. అటువంటి పరిస్థితుల్లో తన హృదయంలో శారదకు యిల్లు కట్టించడమా?

అయినా—యిదికూడా చిరస్థాయిగానే వుంటుందా? ఎప్పుడో ఒకనాడు హృదయపు గోడను చించుకుని అకస్మాత్తుగా ఎక్కడో తెలియని ప్రదేశంలో అదృశ్యమవుతుందేమో ఎవరికి తెలుసు!

ఇంకొక ప్రాణికూడా ఎదురుపడ్డాడు. అతను విమలరావు. తియ్యని మాటలు చెప్పే స్వభావంగల మనిషి! ప్రతిరోజూ కొంచెంసేపు వచ్చి మంచిచెడ్డలు విచారించి వెళ్లేవాడు. ఎంతో హితాన్ని కోరే నెపంతో ఉపదేశించే అలవాటు అతనికి లేదు. బంధువులాకూర్చుని తత్వాలు మాట్లాడడు. కఠినంగా తోచే ప్రశ్నల్ని మళ్ళీ రెట్టించి అడిగే స్వభావం అసలులేదు. కొంచెంసేపు సాధారణమైన మాటలు మాట్లాడి లేచి వెళ్ళి పోయేవాడు. కాలానికి కట్టుబడివుండే మనిషి! ఆమనిషి ప్రతి పనిలోనూ, నియమమూ నిగ్రహమూ—తొణికిసలాడేవి!

అయినప్పటికీ ఆ మన చూపులకు సవిత కంపించేది. ఆచూపులు అంతలో వున్న లోతులు చూపుల్లాంటివికావు. యిందుకే గంభీరమైనవాళ్ళు! ఆ చూపుల్లో పడితాత్మ ఏదో ఉన్మాదములాంటి రేఖ వుండేదేమోనన్న సవితకు అనుమానంగా—సందేహంగా వుంది. విమలరావు వచ్చాక వాళ్ళిద్దరికీ ఈవిధంగా మాటలు జరిగేవి!

పరదాలతో కప్పబడిన వరండాలోని ఒక పేము కుర్చీలో విమలరావు కూర్చుని "ఇవాళ మీ ఆరోగ్యం ఎలావుంది?—ఒంట్లో కులాసాగా వుందా?" అని అడిగాడు.

"బాగానే వుంది."

"కానీ—మీ ముఖం యింకా పాలిపోయినట్లుగానే వుంది."

"లేదే!—"

"లేదు అని అన్నట్లయితే—నేనొప్పుకోను. మీ వొంట్లో బాగాలేనట్లు పైటికి కనుబడుతూనేవుంది. భోజనంవిషయంలోకూడా మీరెప్పుడూ తగిన శ్రద్ధ తీసుకోలేదు. ఈవిధంగా అశ్రద్ధతో వుంటే—మీ వొళ్ళెంత కాలం బావుంటుంది? — రెండుకోజుల్లోనే మీ శరీరారోగ్యం చెడి పోతుంది."

"లేదు...ఆరోగ్యమేమీ చెడిపోదు. నా వొంట్లో బలంగానేవుంది."

విమలబాబు మెల్లిగా నవ్వి "వొంట్లో బలంగావుండడమే మీకు మంచిదైంది. ఏదోవిధంగా అది చెడిపోవడమే మంచిది...ఏం? అంతేనా?" అని అడిగాడు.

పవిత్ర కన్నీళ్లు ఆపుకుంటూ మెదలకుండావుంది.

"బండి యిప్పుడు వూరికే వుంటుంది. ప్రతినెలా డ్రైవరుకు జీతం యిస్తూనే వున్నారు. మీరిప్పుడు సాయంత్రం పూట షికారుకు ఎందుకని వెళ్లడంలేదు?"

"నేను షికారెప్పుడూ వెళ్లలేదు విమలబాబూ!"

ఆమాట విని విమలబాబు మళ్లీనవ్వి "ఆమాట కూడా నిజమే! కాకు కూడా పని లేకుండా అటూఇటూ తిరగడమంటే—బావుండదు...సరే, రాఖాల్ బాబు ఇవాళ వచ్చాడా?" అని అడిగాడు.

"రాలేదు."

"నిన్న కూడా రాలేదా?"

"లేదు నాలుగైదురోజుల్నుంచీ అతనిటువేపు రావడంలేదు. బహుశ ఏదన్నా అవసరమైన పనిలో మునిగి వున్నాడేమో!"

అనవసరమైన పనులా? అవును...అది అతని స్వభావమే! స్వార్థమే లేకుండా యితరుల బరువును మొయ్యడంలో అతనికి సాటెవ్వరూ లేరు."

విమలబాబు అన్యమనస్కుంగా వున్నప్పుడు దూరంగా శారద కనిపించింది. ఆమెను దగ్గరికి పిలిచి "ఏం...యివాళ కాకు నీళ్ళన్నా ఇచ్చావే

చేయమ్మా! నీకేమీ బాధగా ఉంచనీకమ్మా, అసలా...నువ్వులేంటే నాకసలు తోచా తోచుండమమ్మా" అన్నాడు.

శారద స్నానంలో నీళ్లూ, కమలపాకుల చిలకలూ చుట్టి తెచ్చియిచ్చింది. స్నానంలోని నీళ్లు త్రాగి ఆకులు నోట్లో వేసుకొని లేచి "ఇక నేను వెళ్తాను" అని అన్నాడు.

సవితకూడా లేచి నిలుచుని "వెళ్ళండి—" అని నమస్కరించింది.

ఏవిధంగా మాటలు జరుగుతుంటేం! ఏవిధంగా మళ్ళీ విమలరావు లేచి నిలుచోవడంతోనే అనాడు "ఈనాడు మీ కొంప అనవసరంగా పాడుచేశాను. కొంచెంసేపు కూర్చోండి. మీరిప్పుడే వెళ్ళేందుకు వీలులేదు." అన్నది.

"ఇంకా కొంచెంసేపు కూర్చుంటే నా కొంప పాడవుతుందని, నాదని పాడైపోతుందని ఎవరన్నారు!" అని విమలరావు అడిగాడు.

"ఎవరూ అనలేదు. నేను ఊహించాను. మీ కెన్ని పనులుంటాయ్! అటువంటప్పుడు కాలం అనవసరంగా పాడైపోదా!"

విమలరావు నవ్వి "నాకలాంటి తొందరలేదు. ఈ కారణంవల్లనే నన్ను మీరు ఇంకోసారి కూర్చోమని అనరుకదూ! నిలుచెప్పండి—!" అని అడిగాడు.

[illegible] నిలువారు. సవిత కూర్చుంటలేదుకూడా. కొంచెంసేపు పోయిన తరువాత "కమలబాబుతో మీ కెప్పటినుండో పరిచయమా!" అని అడిగింది.

"అవును. అప్పుడప్పుడు కలుసుకుంటూనే వున్నాం."

"ఆయనగారిప్పుడు ఇక్కడికి రావటంలేదని మీకు తెలుసా!"

"నాకెందుకు తెలియదు!"

"ఎందుకు ఆయన రావటంలేదో!"

"అందుకే నాకేమీ తెలియదు. కానీ—మీరాయన్ని పిలిపిస్తే వస్తారేమో [illegible]."

కొంచెంసేపు [illegible] కన్నీళ్లు వెంట వెంట వచ్చింది. ఈ [illegible] [illegible] [illegible] [illegible]!"

"కానీ,—ఒకవేళ ఈయిల్లు యిచ్చే అభిప్రాయమున్నట్లయితే—సరిగా ఒక దానపత్రం వ్రాయకుండా—నాకమ్మినట్లు దస్తావేజెందుకని వ్రాయించారు!... అసలు ఈ యింటికి ధరయివ్వలేదు."

"ధర్మమంటే కావుండదు."

"ఆసంగతి నాకుకూడా తెలుసు విమలబాబూ! నా భర్త వ్యాపారస్తుడు. ఆయనప్రతిపనిలోనూ నాసహాయముంది. నాపేరుతో 'దానపత్రం' వ్రాసేప్పుడు—అగ్రిమెంట్‌లో ఆదానమెందుకు చేయబడిందో ఆసంగతి కూడా వ్రాయాల్సొంటుందని నాకు తెలియకపోలేదు. ఒక ఆడదానికి యివన్నీ గౌరవప్రదమైన విషయాలుకావు. అయినప్పటికీ, ఈ అబద్ధం కంటే,—'దానపత్రం' వ్రాయడమే మంచిది."

విమలబాబు మనసులోనే చంచలుడై "అమ్మినమాట అబద్ధంకాదు కొత్తకోడలా!" అన్నాడు.

'కొత్తకోడలు!' విమలబాబు నోటంట ఈ సంబోధన కొత్తది! ఈ సంబోధన విని సవిత సంతోషించిందని ఆసమయాన ఆమెముఖం చూసినవాళ్లెవరూ అనరు. అయినా—సహజమైన స్వరంతోనే "అటువంటప్పుడు నాకు అనుమానంగానేవుంది విమలబాబూ! ఈయింటి ఖరీదు రమణిబాబుకు మీరే యిచ్చినట్లుంది. ఎందుకని యిచ్చారు! రమణిబాబు వల్లనేనీ దానాన్ని పుచ్చుకుంటే,—దానికి కారణంవుంది. అది చెల్లుతుంది. నేను పుచ్చుకోవొచ్చు. కానీ,—మీ ఈదానం నాకొక భిక్షం లాంటిదే. మరి మీ ఈ భిక్షను నేనెందుకు తీసుకోవాలో చెప్పండి!" అని అడిగింది.

విమలబాబు మెదలకుండా కూర్చున్నాడు.

"ఒకవేళ మీరు నామాటకు జవాబు చెప్పకుండావుంటే, ఈ అగ్రిమెంటును తిప్పివేసి ఎక్కడికన్నా వెళ్లిపోతాను."

విమలబాబు తల ఎత్తి "మీరెక్కడికన్నా వెళ్తారేమోనన్న భయంతోనే ఖరీదు ఇచ్చి తీసుకున్నాను...యివ్వకుండా వూరక తీసుకోలేము... ఇల్లును మీకోసమే కొన్నాను." అన్నాడు.

"అయితే రమణిబాబు డబ్బు తీసుకున్నాడా?"

"అవును. రమణిబాబు దగ్గర బాధపడుతున్నాడు, డబ్బు తీసుకొంటే మనగలడుగా!"

"ఆ సంగతి నాకూ అనుమానంగానే వుంది. కానీ,—అలివిమీరి యింతగా పెరిగిపోతుందని నాకు తెలియదు." అని ఒక క్షణంసేపాగి "మీ దగ్గర డబ్బు తెప్పలుగా దబ్బుందని విన్నాను. ఈ ఇల్లు ఖరీదు కూడా మీకొక లెక్క కాదు. అయినా—అసలు సంగతి మాత్రం చెప్పలేరాదు విమలబాబూ! మీరు ఏ దురుద్దేశం లేకుండా స్నేహపూర్వకంగా యిచ్చినా నేనేమని తీసుకోను? కాదు... నేను తీసుకోలేను. మాటిమాటికీ జవాబు చెప్పకుండా మెదలకుండా వూరుకుంటే నేను వూరుకోను. జవాబు చెప్పండి?"

"ఒక బంధువు బహుమానంగా యిచ్చాడని భావించుకోవచ్చు." అంటూ మెల్లిమెల్లిగా విమలబాబు జవాబు చెప్పాడు.

ఆయన ముఖంలోకి చూసి సవిత నవ్వి "ఏమన్నారు; తీసుకున్న తరువాత మాత్రం దాని తిప్పలులూ, ఏవరూ ఏదనుంది లోకానికి చెప్పాల్సుంటుందని నాకు తెలుసు! మీరు నిజమైన బంధువులు కాదని నేననడం లేదు. సరే,—ఈ మాటున్నాక పోనీయండి!... యిప్పుడిక్కడ ఎవరూ లేరు. కేవలం మీరూ, నేనూ వున్నాం! పరపురుషుల ముందు మాట్లాడేందుకు నాకు కొంచెం సంకోచంగా వుంటుందనీ, సిగ్గుగా వుంటుందనీ చెప్పే అధికారంకూడా నాలో యివ్వాని లేదు. అందుకే,—మీరిప్పుడు చెప్పింది నిజమేనా!— మీ మనసులో అదేవుందా?" అని అడిగింది.

విమలబాబు తలెత్తి క్షణంసేపు ఆమె ముఖంలోకి చూసి "నా మనసులోని విషయం మీకెందుకని చెప్పాలి!... యిక మీకీ విషయం తెలుసుకున్నా లాభంలేదు." అన్నాడు.

"అయితే లాభంలేదనికూడా మీకు తెలుసా?"

"అవును... తెలుసు."

సవిత ఒక నిట్టూర్పు విడిచింది. ఆ స్వప్నశోభ, శాంతి ప్రశాంతిగల మనిషి కాలాన, ప్రతిరోజూ అవకాలు ఓడిపోయినప్పటి కొన్ని కన్నీళ్లు కార్చింది. మళ్లీ తనను తాను సమ్హాళించుకుని "నా జీవితచరిత్ర మీకు తెలుసా—విమలబాబూ!" అని అడిగింది.

"తెలియదు. నాకు తెలియదు...! కేవలం బయటికి ఏదైతే అందరికీ తెలుసో, నాకు అంతే తెలుసు. నాకింకేమీ తెలియదు."

ఆమాటవిని సవిత తృప్తిపడి "ఏం జరిగిందో అదేనా? అయితే—అది నా జీవితానికి సంబంధించిన విషయంకాదా? అది వేరే యింకో సంగతా? నిజం చెప్పండి!" అని అడిగింది.

వ్యాకులపాటుతో కూడిన ఈప్రశ్న వినడంతోనే విమలబాబు ఆలోచనలో పడ్డాడు. అయినా—ఆసమయంలో నిశ్శంకోచంగా "అవును! ఆసంగతి వేరే! రెండూ ఎప్పటికీ ఒకటికావు కొత్తకోడలా! సంపూర్ణమైన నాజీవితానుభవంతో ఆఖరికి ఈసంగతి చెబుతున్నాను. జరిగిన సంగతీ—మీ జీవితమూ. ఈరెండూ ఎప్పటికీ ఒకటికావు." అన్నాడు.

ఈమాటకు అర్థమేది స్పష్టంగా లేకపోయినా, సవితహృదయాన్ని గాయంచేసినాయి! మనసులోనే ఆందోళనపడుతూ "నాభర్తను వొదిలి గమణిబాబు దగ్గరికి వొచ్చినసంగతి మీరు వినేవుంటారు. ఆతరువాత మీముందు ఆనాడు అతన్నికూడా వొదిలివేశాను. నేనేమీ మంచిదాన్ని కాదు....'యింకొకనాడన్నా తప్పకుండా యింకొకమనిషిని చేపట్టుకుంటావని' మీరు మనసులో అనుకోవడంలేదా విమలబాబూ?" అని అడిగింది.

"లేదు...ఒకవేళ అటువంటిభావం మనసులోకి రావడంతోనే దాన్ని తప్పకుండా తప్పిస్తాను—యేం?" అని ఆయన నవ్వి "మీప్రశ్న చిన్నపిల్లలు అడిగినట్లుంది. చిన్నపిల్లవాడొకప్పుడు పాడుపనిచేశాడు. రెండోసారికూడా అపనిచేశాడు. మూడోసారికూడా అపనిచేస్తాడనే విషయానికి జవాబు, పిల్లలు చదువుకునేపుస్తకాల్లో దొరుకుతుంది. కానీ—నేను కొద్దో గొప్పో చదువుకున్నాను కొత్తకోడలా."

"ఎవరుచెప్పారు?"

"చెప్పేవాళ్ళెవ్వరూ లేరు. క్లాసుల్లో గంటగంటకూ మాష్టర్లు మారుతుంటారు. వాళ్ళల్లో ఒకరికి గుర్తుంటుంది. యింకొకరికి వుండదు. కానీ,—హెడ్‌మాష్టరుగా ఎవరైతే వుంటాడో—రహస్యంగా మాష్టర్ల మీద పెత్తనం చెలాయిస్తుంటాడో, ఆయన్నిమాత్రం నేనెప్పుడూ కళ్లతో చూడలేదు. అటువంటప్పుడు ఎవరు చెప్పారని, నేనేవిధంగా చెప్పను?"

"మీరు పెద్ద ధార్మికులని తోస్తూంది."

"ధార్మికుడని మీరెవర్ని అనుకుంటారు? — మీ భర్తగారి లాంటి వారి నేనా?"

సవిత చకితురాలై "అయితే మీకాయన తెలుసా? ఆయనగారితో మీరు మాట్లాడారా?" అని అడిగింది.

ఈ తొందర పాటును విమలబాబు గ్రహించారు. అయినప్పటికీ ముందు విధంగానే శాంతంగా "అఁ—తెలుసు! ఒకనాడు నాకుతూహ లాన్ని ఆపుకోలేక ఆయనగారి దగ్గరకు వెళ్లాను. ఎంతో కష్టంతో ఆయన్ని కలుసుకోవడం తటస్థపడింది. ఎన్నో సంగతులు మాట్లాడుకున్నాం కూడ. కోటలా! ధర్మాన్ని వారే భావంతో గుర్తిస్తారో,—పూజిస్తుంటారో, అదే విధమైన భావంతోనూ గుర్తించడంలోనూ, నాకూ ఆయనగారికీ ఎంతో వ్యత్యాసముంది. ఆయనగారు ఏ రూపంతో దాన్ని తెలుసుకుంటారో, నేనా విధంగా తెలుసుకోలేను. ఈ విషయంలో వారికీ నాకూ ఏ విధమైన ఏకాభిప్రాయం కుదరలేదు... నేను ధార్మికుణ్ని మాత్రం కాదు." అన్నారు.

ఆవేగంతోనూ, ఉత్తేజంతోనూ సవిత హృదయం కుతకుతమంటూ ఉంది. విమలబాబు సంపూర్ణమైన కుతూహలానికి తగేవని ఆమె గుర్తించింది. తనకు తాను ఆపుకోలేక "ఆ విషయంలో మీకు సంధి కుదరక పోతే, ఇంకే విషయంలోనూ మీరూ, ఆయనా ఏకాభిప్రాయానికి రాలేకపోయారా? మీ స్వభావాలు ఒక్కసారిగా వేరువేరుగ చీలిపోయి నవా?" అని అడిగింది.

"దీనికి జవాబు వివక్ష్యము. జాబికి సానుకూలం రాలేదు."

"కానీ 'అటువంటి మంచిమనిషిని ఈమె ఏవిధంగా వొదిలి వెళ్లి పోయిందా?' అని మనసులోనన్నా అనుకోలేదా?"

విమలబాబు నవ్వి "అంతే—మీరేనా? కానీ, మీ అంతటివారు, ఒక్కళ్ళున్నంది రాలేదు. అందరూ కలిసి మిమ్మల్ని వెళ్ళిపోయేట్లు చేశారు" అన్నారు.

"అ[illegible] మీరు విన్నారా?"

"విన్నాను—"

"అంతానా......?"

"అంతా విన్నాను."

సవిత కళ్ళవెంట నీళ్ళు తెచ్చుకుని "వాళ్ళని దోషులనీ, వాళ్ళదే తప్పనీ నేనెప్పుడూ చెప్పను. వాళ్ళు చేసిందంతా మంచిదే! భర్తగారి సంసారాన్ని అపవిత్రం చేయకుండా, స్వయంగా నాఅంతట నేనే వెళ్ళాల్సొచ్చింది." అని కళ్ళు తుడుచుకుని "కానీ,...యిదంతా తెలుసుకున్న తర్వాతకూడా మీరు నాతో స్నేహమెందుకు చేశారు?" అని అడిగింది.

"నేను మీతో స్నేహం చేస్తున్నానని యింతవరకూ అనలేదు కొత్తకోడలా."

"మీరెప్పుడూ అనలేదు గనుక నే. ఈసంగతింత నమ్మకంగా తెలుసుకున్నాను విమలబాబూ! ఏమనిషి యింత ప్రపంచాన్ని చూశాడో, నా కథంతా ఎవరువిన్నారో, ఆమనిషి ఏమనుకుని నాతో స్నేహం చేశాడా—అని మనసులో ఆలోచిస్తున్నాను. నావయసిప్పుడు ఎంతో పెరిగి పెద్దదైంది. వయసులోవున్న అందమూ, ఆ రూపమూ యిప్పుడు లేదు. మిగిలివున్న దేదో యింకొక రెండురోజుల్లో ఎగిరిపోతుంది...అటువంటప్పుడు ఏమాలోచించి— ఏ ఆశతో మనుష్యులు స్నేహం చేయగలుగుతారు?"

"కొత్తకోడలూ! నేనొకవేళ స్నేహమే చేస్తున్నట్లయితే—ప్రపంచంలో ఈవిషయాని కెన్నో ఉదాహరణలున్నయ్! యిది జరగవచ్చుకూడాను! ఒకవేళ ఈవిషయం పుస్తకాల్లో వ్రాసుంటేమాత్రం నమ్మకపోయేవాణ్ని! కానీ,—స్నేహమనేది రూపానికీ—అందానికీ, యవ్వనానికీ ఆశపడి జరగదు. ఈసంగతిని మీరు నిజమని తెలుసుకుంటే—నేనెంతో సంతోషిస్తాను."

"నేనీసంగతిని నిజమనే అనుకుంటున్నాను. కానీ,—నన్ను పొందినట్లయితే మీకేం లాభముంటుంది? నన్ను మీరేంచేసుకుంటారు?"

విమలబాబు జవాబుచెప్పకుండా ఆమెను చూస్తూ వూరుకున్నాడు. మెల్లిమెల్లిగా ఆచూపులు వ్యధతో కూడుకున్నట్లు తోచినయ్.

"అదేపనిగా నన్నేంచూస్తావు విమలబాబూ? నా ప్రశ్నకు జవాబీయవేం?—" అని సవిత అడిగింది.

"జవాబేమని చెప్పను కొత్తకోడలూ! కానీ,—నేను మిమ్మల్ని పొందలేనని మాత్రం తెలుసుకున్నాను ... పొందేదారేదీ కనిపించడం లేదు."

"దారెందుకని లేదు?—మీకీసంగతెలా తెలుసు!"

"ఎంతో కష్టపడి తెలుసుకున్నాను. నేను కూడా నిష్కళంకుణ్ని కాదు కొత్తకోడలూ! ఎంతోమంది ఆడవాళ్ళతో నాకు పరిచయమున్న కాలమొకటుంది. అనేకమంది స్త్రీలు నాకు తెలుసు! అరోజుల్లో ధన బలంతో వాళ్ళను తుచ్ఛులుగాచేసి — నాదగ్గరకు తీసుకొచ్చాను. స్వయంగా వాళ్లు తుచ్ఛులై నన్నుకూడా అదేవిధంగా చేశారు. ఈనాడు వాళ్ళంతాలేరు. ఎవరెటువెళ్ళారో తెలియదు." అని ఒక నిముషంఆగి "ఆనాడు ఈ నాటకానికి అంతమేది లేకపోయింది. యిప్పుడు ప్రతిఅడుగుకూ ఎంతో బాధగావుంటుంది." అన్నాడు.

సవిత కంపిస్తూ "కేవలం ధనంతోనే వాళ్ళను రప్పించావా?—ఎవరినీ ప్రేమించనేలేదా?" అని అడిగింది.

"ఎందుకు ప్రేమించలేదు. ఒకమనిషి మీలానే యిల్లూ, వాకిలీ వొదిలిపెట్టి నాదగ్గరకు వచ్చింది. కానీ,—ఆ ఆట మధ్యలోనే చెడిపోయింది. ఆమెను ఆపలేకపోయాను. దోషిని మాత్రం చెప్పను. కానీ,—స్నేహ ధనాన్ని తుచ్ఛంగాచేసి వుంచుకోలేమని ఈనాడే తెలుసుకున్నాను. ఆమెను పోగొట్టుకోవాల్సొచ్చింది—అనాడు రమణిబాబుకూడా సరిగ్గా అవిధంగానే పోగొట్టుకోవటం చూశాను."

"అయితే మీకదే భయమా?"

"భయమేకాదు కోడలూ! ఈనాడు నాకిదొక వ్రతమైపోయింది. ఈ వ్రతాన్నెప్పుడూ, దూరంగా తొలగిపోకుండా ఆచరిస్తూ వుండడమే నా తపశ్చర్య! నేను మీ కుమార్తెను చూశాను! ఏదోవిధంగా తన సర్వస్వాన్నీ అప్పులవాళ్లకు యిచ్చి, వెళ్లిపోయారనికూడా నాకు తెలుసు! యిక తెలుసుకునేందుకేమీ లేదు. ఆతరువాత నేను మీకిచ్చి స్నేహాన్ని సంపాయించుకోగలనా?...తలుపులు మూసుకున్నయ్; అయినా తుచ్ఛం చేసి మిమ్మల్ని నేను పొందలేనని గ్రహించుకున్నాను. మిమ్మల్ని 'తుచ్ఛులు'గా చేయకుండానే పొందాలనుకుంటే, ఆ దారులన్నీ మూసుకుపోయాయని

కూడా తెలుసుకున్నాను. అందుకనే కొత్తకోడలూ, నన్ను మీ నిజమైన బంధువులా ఎంచి, స్వీకరించమని చెబుతున్నాను. ఈ యిల్లు ఆ బంధువు యిచ్చిన బహుమానమని అనుకోండి! మిమ్మల్ని 'సుఖంగా' చేసే ప్రయత్నంగానీ, వేషంగానీ, యిది కాదు"

సవిత తలవొంచుకుని కూర్చుంది. ఒక్కొక్కటిగా ఎన్నో సంగతులు గుర్తుకు వచ్చినయ్! ఆఖరికి ముఖమెత్తి "ఈ బంధుత్వం ఎంతకాలమని స్థిరంగా వుంటుంది విమలబాబూ? ఈమిథ్యా ఆవరణం ఎంతకాలమని నిలబడుతుంది?—ఆడ మగవాళ్ళ సంబంధం—ఎప్పుడో ఒకనాడన్నా వాస్తవిక సంబంధానికి తీసుకొనివచ్చి వొదిలిపెడుతుంది—అటువంటప్పుడు దాన్నెవరు ఆపగలరు?—" అని అడిగింది.

"నా కా నిగ్రహశక్తుంది కొత్తకోడలూ! నే నాపుతాను! మిమ్మల్ని అపేక్షించే వుంటాను. కానీ,—మనసును మోసపుచ్చేందుకు మాత్రం ఎప్పుడూ ప్రయత్నించను. ఒకవేళ మీ రెప్పుడన్నా నన్ను గుర్తించినట్లయితే, నాలానే మీ దృష్టి మారినట్లయితే,—ఒకవేళ ఎప్పుడన్నా పిలిపించినట్లయితే బ్రతికుంటే తప్పకుండా పరుగెత్తుకుని వస్తాను. మిమ్మల్ని తుచ్ఛంగాచేసి పొందుదామని కాదు. తలమీద పెట్టుకుని మోసేందుకు వొస్తాను."

జరజరమంటూ సవిత కన్నీళ్లు పెట్టుకుంది. "మిమ్మల్ని గ్రహించేందుకిప్పుడేమీ మిగలలేదు విమలబాబూ! ఈజీవితంలో కంటిచూపు తగ్గడం లేదు. ఏ దుఃఖాన్ని నాఅంతట నేను స్వయంగా ఎలుగెత్తి పిలిచానో, దాన్ని సహించేట్లుగా మాత్రం ఆశీర్వదించండి." అన్నది.

విమలబాబు కళ్లుకూడా చెమ్మగిల్లినయ్!

"మిమ్మల్నెవరు దుఃఖపెడుతున్నారో, అదెక్కడనుంచి వస్తుందో, యిప్పటికీ నాకు తెలియదు. ఆ కారణంతో మీ అపరాధాల్ని విమర్శించేందుకిప్పుడు కూర్చోను. కానీ,—ఏ మార్గంవెంట మీకీ విచారం వచ్చిందో, మీకది చిరస్థాయిగా వుండకూడదని మాత్రం ఆశీర్వదిస్తాను." అన్నాడు.

"కానీ,—అది చిరస్థాయిగానే మారిపోయింది విమలబాబూ!"

"ఆసంగతి నాకు తెలియదుకోదలూ! ప్రపంచంలో యిప్పటికీ మీరు తెలుసుకోదగ్గ విషయాలు ఎన్నోవున్నాయని నా నమ్మకం! మీరు తెలుసుకోదగ్గ ప్రదేశాలు యింకా అఖరు కాలేదు. ఒకవేళ నేనే ఆశీర్వాద మివ్వాలంటే, మీరు తేలికగా, దీనికొక—'దరి' అనేది కనిపిస్తుందని మాత్రం ఆశీర్వాదమిస్తాను."

సవిత యింకేమీ మాట్లాడలేదు. యిద్దరూ మౌనంగా వున్నారు. సవిత ముఖమెత్తి చూసింది. విమలబాబు కనురెప్పలు నీళ్లతో తడిసి బరువెక్కడం చూసింది. "వర్ధమాన జిల్లాలో ఏదో వూళ్లో తారకనాథునికి మాష్టరీ కుదిరిందట. ఆయనన్నన్న రమ్మనమని పిలిచాడు. ఆయన దగ్గరికి కొంతకాలం వెళ్లిరానా?—" అని అడిగింది.

"వెళ్లి రాండి..."

"మీరింకా కొన్నిరోజుల వరకూ కలకత్తాలోనే వుంటారా?"

"వుండవలసి వుంటుంది...యిక్కడొక కొత్త ఆఫీసు తెరిచాను. దానికెన్నో పనులు చేయాల్సుంది."

సవిత నవ్వి "మీరింత డబ్బు కూడబెట్టారు కదా? యింకా డబ్బును సంపాయించి ఏం చేస్తారు?" అని అడిగింది.

ఆమాటకు విమలబాబు కూడా నవ్వి "నేను సంపాయించలేదు. దానంతటదే పెరిగి కూర్చుంది కొత్తకోదలూ! అందుకనే పారవేయలేకున్నాను. డబ్బును పోగుచేసుకోవాలో నాకేమీ తెలియదు, అవసరం వచ్చినప్పుడు ఒకవ్యక్తి దగ్గరకు వెళ్లి డబ్బు అవసరాన్ని, గొప్పగా ఎలా ఉపయోగించాలో నేర్చుకుంటాను." అన్నాడు.

సవిత లేచి కిటికీ తెరిచి మళ్లీ కూర్చుని "నాకిప్పుడు యింటితో అవసరంలేదు. చేతిలోనుంచి జారిపోవడమే మంచిదనుకున్నాను. కానీ,—మీరలా కానీయలేదు. అద్దెవాళ్లున్నారు...వాళ్లను కనిపెట్టండి" అన్నది.

"కనిపెట్టే వుంటాను."

"యింకొక ప్రార్థనకూడా వుంది. వింటారా?"

"ఏమిటా ప్రార్థన—?"

"నాకూతురూ, భర్తా—ఏ ఆధారంలేకుండా [illegible]. ఒకవేళ [illegible] వుండేట్లయితే—వాళ్ళవిషయంకూడా కనుక్కోండి."

విమలబాబు నవ్వుతూ తలవొంచుకున్నాడు. జవాబు చెప్పలేదు. దీనర్థ ఏమిటో సవిత సరిగ్గా గ్రహించలేకపోయింది. గానీ,—హృదాంతరాళంలో ఆనందకెరటాలు జారిపోయినయి! రెండు చేతులెత్తి నమస్కరించింది. క్షణంసేపు మౌనంగావుండి "నాథ్రత్‌గారి సంగతులు నేనొకనాడు మీకు చెబుతాను. ప్రపంచంలో ఆయనగారి విషయం నాకొక్కదానికే తెలుసు! యింకెవరికీ ఈవిషయం తెలియదు...కానీ,—నేను మా నాన్నగారింట్లో వున్నప్పుడూ—చిన్నదాన్నిగా వున్నప్పుడూ, మీరెందుకని రాలేదు?—చెప్పండి?" అని అడిగింది.

"నన్నిప్పుడు మీదగ్గర కెవరు పంపారో, ఆరోజుల్లో ఆయనగారికీ విషయం జ్ఞాపకం లేదనుకుంటాను. ఆయనగారి పొరపాటువల్ల జరగవలసిన శిక్ష ననుభవిస్తూ, అనుభవిస్తూ నాకు ప్రాణాంతకమైంది."

కొద్ది దూరంలో శారద అక్కడకు వస్తూ పోతుండడంచూసి, విమలబాబు ఆమెను దగ్గరకు పిలిచి "మీఅమ్మ భోజనానికి ఆలస్యమవుతూంది కదమ్మా! అయితే నేను లేవాలికదూ?" అని అన్నాడు.

శారద తర్కించేందుకు తయారై "కాదు...ఎప్పుడూ కాదు. ఆలస్యమైంది మీకే! మీరివాళ ఇక్కడ భోజనం చేయకుండా వెళ్ళలేరు." అన్నది.

విమలబాబు నవ్వి లేచి నిలుచుని "నీమాటను నే నొప్పుకోనమ్మా! నేను భోజనంచేయకుండానే వెళ్ళాల్సొంటుంది." అని—"వెళ్ళనా?" అని సవితను అడిగాడు.

సవిత లేచినిలుచుని "నమస్తే—" అని అన్నది కానీ—భోజనానికి మాత్రం బలవంతంచేయలేదు.

విమలబాబు ఎప్పటిమాదిరిగానే 'నమస్తే' అని మెల్లిమెల్లిగా క్రిందకు వెళ్ళాడు.

12

రమణిబాబు యిప్పుడు యిటువేపు రావడంలేదు. తెగతెంపులు చేసుకున్నట్లుంది. ఆ ఇద్దరిమధ్యా ఏంజరిగిందో అద్దెవాళ్లు గ్రహించలేకపోయారు. రహస్యంగావుండి చూస్తుండేవాళ్ళు. సవితముఖం శాంతంగా

—విచారంతో వుండేది. శూన్యమూపాటికీ ఇప్పటికీ ఎంతో తేడావుంది. జ్యేష్ఠమాసపు శూన్యాకాశం—ఈనాడు సజలమేఘాలతో మూసుకుని అంతా కప్పినట్లుగా వుంది. లతలూ, పల్లవాలూ, తృణాలూ, చెట్లూ—అన్నీ అశ్రుజలంలో కడగబడి స్నిగ్ధమైనట్లున్నాయ్! నీరూ, భూమీ—ఆకాశం వాయువులో నాలుగువేళ్లలా మూగి, ఏదో తెలియని వేదనను కనబరుస్తూవుంది.

ఆచరణలోనూ — వ్యవహారాల్లోనూ, మాటలలోనూ — ప్రవర్తనలోనూ, ఏనాడు కూడా సవితలో లోపం కనబడలేదు. అయినప్పటికీ తెలియని ఏదో ఒక వ్యవధానం ఈమెను నిర్ధనులైన ఆ అద్దెవాళ్ళకు దూరంగానే వుంచుతూవుంది. ఈనాడు ఆ 'దూరం' తగ్గిపోయినట్లయింది. వీళ్ళంతా తమహృదయాలకు దగ్గరగా ఆమెను ఆకర్షించినట్లుంది. అద్దెకున్న ఆడవాళ్ళంతా శారదతో ఈసంగతే చెబుతున్నారు. విచ్ఛేదనంలోని దారుణమైన విచారమే ఈమార్పుకు కారణమని వాళ్ళ అనుమానం!

రమణిబాబు సజ్జనుడే! అందరికీ వేరుగానే వుంటుండేవాడు. ఒకరి మంచితో కాని, చెడుతో కాని ఆయనకు పనిలేదు. అప్పుడప్పుడు అద్దె అడగడం తప్ప యితరులతో ఏవిధమైన సంబంధమూ లేదు, ఈవిధంగా ఆయన వుండడం కొందరికి బొత్తిగా సరిపడలేదు. అయినప్పటికీ, అతని ఈ గమనంలో కొత్తమ్మకున్న మచ్చ తుడుచుకు పోయినట్లయితే—విచారానికి బదులు ఆనందంగానే వుండేది...అసలు సవిత యిక్కడ వుండకుండా యింకొక చోటికి వెళ్ళినట్లయితే—వాళ్ళకు నిలవ నీడుండదని భయం!

అయినా—యిప్పుడా విషయాన్ని గురించి శారద వాళ్ళను నిశ్చింతగా చేసింది. ఒకామెతో "అత్తగారూ! అద్దెవాళ్ళ విచారం యికపోయింది. మీరెవ్వరూ ఇక యిల్లు వెదక నవసరంలేదు" అన్నది.

"అయితే—అమ్మ ఎక్కడికీ వెళ్ళదా శారదా?"

"వెళ్ళదు. ఒకవేళ వెళ్ళినా—తిరిగివస్తుంది. ఎక్కడవున్నా యిల్లు వొదిలి ఎక్కువ రోజులుండదు."

ఆనందంతో అత్తగారి కళ్ళు చెమ్మగిల్లినయ్! శారదను ఆశీర్వదించి, ఈసంగతి అందరికీ చెప్పడానికి వెళ్ళింది.

విమలబాబు వెళ్ళిపోయిన తర్వాత ప్రస్తుతం ప్రతిరోజూ సవిత తన పూజా గృహంలోకి వెళ్తోంది. మొదటి రోజుల్లో పూజను తొందరగా ముగించేది కానీ,—యిప్పుడు రెండుమూడు గంటలు పడుతుంది. ఒక్కొక్కనాడు పూజచేస్తూనే పన్నెండు గంటల రాత్రయేది. ఈమధ్యకాలంలోనే శారదకు తీరుబడి దొరికేది. ఆ తీరుబడి సమయాల్లో వచ్చి తన యింటి పనులు చేసుకునేది.

ఈనాడు యింట్లోకి రావడంతోనే రాఘవులు తనపక్కమీదకూర్చుని, దీపం వెలుతుర్లో తను వ్రాసింది చూస్తున్నాడు.

"మీ రెంత సేపయింది వచ్చి?" అని అడిగి— "అందులో పొరపాట్లూ తప్పులూ వుండవొచ్చు...అవునా?" అని అడిగింది.

రాఘవులు ముఖమెత్తి "పొరపాట్లు వుండవచ్చు. అయినా—వాటిని సరిచేసుకుంటాను. ఐతే, యిదేనా వ్రాసింది?" అని అడిగాడు.

"నాకసలు తీరుబడే లేదు."

"తీరుబడెందుకని లేదు?"

"అమ్మ పనులన్నీ నామీద వేసినప్పుడు నాకు తీరుబడెక్కడుంటుంది?"

"అమ్మకు నౌకర్లెంతమందో ఉన్నారు. అటువంటప్పుడు 'నా పనులు చేసుకోవాలనీ, నాకు తీరుబడివుండాలనీ' అమ్మతో నువ్వెందుకని చెప్పకూడదు? ఈవిధంగా నాకు చెప్పడం బావుండలేదు కాదా?"

రాఘవులు కంఠంలో తిరస్కారధ్వని వినబడుతూవుంది. శారద ముఖంలోకి చూసినప్పుడు అందులో సిగ్గనేది ఏమాత్రమూ లేదు.

"మీరెంత మంచేం చేశారు దేవతా? భిక్షాదానాన్ని—చేసేందుకు అనవసరమైన పనిని నా తలమీద పడ్డారు. అకారణంగా ఎవరైతే యితరులను బాధిస్తారో వారికి నిజంగానే జ్వరం వస్తుంది. యింట్లో సేవచేసేవాళ్లు కూడా దొరక్క తామే అనుభవిస్తుంటారు. యింతకూ ముఖం పచ్చగా ఎందుకైందో చెప్పండి దేవతా?"

"పచ్చగా ఎందుకైంది. నేను బాగానే వున్నాను. కానీ,—ఒకదానిని 'అనుకరించడం' కూడా 'అనవసరమైన పని' ఎలా అయింది—?"

"అనవసరమైన పని కాకుంటే—యింకేమిటి? మీకు జ్వరం వస్తే—దాన్ని దాచడానికి 'ఏమీ లేదు. నేను బాగానే వున్నాను' అని చెప్పవలసి

వచ్చింది. యింకేముంది—యిదేసంగతి! సరే, వ్రాతపనులన్నీ పూర్తి చేస్తాను...అది మీకెందుకైనా పనికివస్తుందా?"

"పనికిరాదా—! యింతకూ నువ్వనేదేమిటి శారదా?"

"ఇవన్నీ మీకెందుకూ పనికి రావంటున్నాను. ఒకవేళ పనికొచ్చినా, అవి నేనేంచేసుకోను? మీరు నన్ను చావనీయలేదు. నేను బ్రతికుండాలని మీకుంది. కానీ,—యిక నేను ఒక ముక్క కూడా వ్రాయలేను."

"వ్రాయకపోతే నా అప్పెలా తీరుస్తావు?"

"అప్పు తీరవకుండా, మీకు ఋణపడే వుంటాను."

ఆమె రెండు చేతులూ పట్టుకుని "ఋణపడేవుండు". అని అందామనిపించినా, రాఘవులుకు ధైర్యం లేకపోయింది. కానీ,—కొంచెం గంభీరంగా, నువు వ్రాసినంతవరకూ అవసరమని, నీకే తెలియడంలేదా?" అని అడిగాడు.

"అవసరముంది కాదనను. కానీ—అదినన్ను విసిగించడమే కాని యింకేమీ కాదు. రామాయణం, మహా భారతం మొదలైన కథలు యిక్కడ తీసుకున్నట్టయితే, అవి 'రాస లీలలు' గా మారి కూర్చుంటాయ్!... అఖరికి యిదంతా ఎందుకని నాతో వ్రాయిస్తున్నారు?"

శారద అడిగిన ప్రశ్నకు రాఘవులు చకితుడయాడు. విసుగుకూడా కలిగింది. ఎందువల్లనంటే,—ఆయన శారదచేత వ్రాయిస్తున్నాడు.

శారద అడిగినమాటకు జవాబు కనపడనందున "మొదట్లో నువ్వెంతో బుద్ధిమంతురాలివిగా వున్నావు శారదా! అకారణంగా ఇంత పెంకితనం గల దుష్టురాలివిగా మారిపోయావేం?' అని అడిగాడు.

శారద నవ్వుకుంటూ "నేను దుష్టురాలినిగా మారిపోయానా?" అని అడిగింది.

"కాను సరే అవసరమైన పనని దేన్నంటావు?..."

"చెబుతున్నాను! కానీ,—ముందు మీరు అయిదారురోజుల్నుంచీ యిక్కడికెందుకని రావడంలేదో చెప్పండి?"

"ఆరోగ్యం బావుండలేదు."

"అబద్ధం!" అని కొంచెంసేపు ఆయనముఖంలోకి చూసి "మీకు జ్వరం వచ్చినమాట నిజం! ఆరోగ్యం బావుండలేదు. అని మాయమాటలతో నన్ను నమ్మించాలని చూస్తున్నారు. మీ ముసలిపనిమనిషికూడా రోగంతో మంచంమీద వుంది...అంకజ్వరంలో వుండికూడా, స్టౌ వెలిగించి మీచేతులో మీకే సగుబియ్యపుజావ కాసుకోవలసివచ్చింది. మీకెంతమందో స్నేహితులున్నారని విన్నాను. వాళ్ళకైనా కబురుచేయలేదేం?" అని అడిగింది.

ఈ ప్రశ్న రాఖాలు కేమీకొత్తకాదు. పోయినసంవత్సరంకూడా ఆయనకీసితే కలిగింది. అయినా—ఆయన జవాబుచెప్పలేదు. ఆఖరికి "శారదా! ప్రపంచంలో ఎవరకైతే స్నేహితులూ బంధువులూ ఎక్కువగావుంటారో, దుఃఖాల్లోనూ విచారాల్లోనూ—కష్టపు రోజుల్లోనూ పిలిచేందుకు ఒక్కరూ సమయానికి జ్ఞాపకంరారు" అని కూడా జవాబు చెప్ప లేకపోయాడు.

"సరే—ఆసంగతిని పోనీయండి! కొత్తమ్మకైనా కబురెందుకు చేయలేదు?" అని శారద మళ్లీ అడిగింది.

రాఖాలు ఆశ్చర్యంతో "కొత్తమ్మకా? ఎందుకూ పనికిరాని వాసనతో కూడిన నాయింటికి, నాకుసేవ చేయడానికి కొత్తమ్మ వస్తుందా శారదా? నువ్వనే మాటకు అర్థంలేదు. ఐనా—నాకు జబ్బు చేసిందని ఎవరన్నారు?" అని అడిగాడు.

"తెలియు బట్టే! కానీ, సరైనవేళకు కబురు తెలికపోవడమే విచారమైపోయింది. మీ జబ్బు సంగతి కొత్తమ్మ విని 'రాజు—రేణును రక్షించేందుకు వంటచేసి అందరికీ కడుపునిండా పెడుతున్నాడు. రాత్రింబగళ్ళు మేలుకుని సేవచేస్తున్నాడు. తను సంపాయించినది కాస్తా డాక్టర్లకూ, మందులకూ—ఖర్చుపెట్టాడు. తనిప్పుడు జబ్బుపడితే చూసేవారుగానీ, చేసేవారుగానీ ఎవరూలేరు. దాహం ఐతే, స్వయంగా తనే కాలవనుంచి నీళ్ళు తెచ్చుకుంటూ, ఆకలైనప్పుడు చేతులు కాల్చుకుని స్వయంగా తనే పథ్యం వండుకుంటూ, డాక్టరుకు కబురుచేసే మనిషి లేకుండా మంచంలో వున్నాడు. కానీ,—అతను నాకెందుకని కబురుచేస్తాడమ్మా! నన్ను నమ్మడు. నాకూతురు జబ్బులో వుంటే,—యితరులపేరుతో డబ్బడిగేందుకు వచ్చినప్పుడు, నేనాయనకు డబ్బీయలేదు.' అని చెప్పింది." అని చెబుతూవుంటే శారద కనుగొలుకుల్లో నీళ్ళు కనిపించినయ్!

"కానీ—దేవతా! నేనేం తప్పుచేశాను? మీ ఋణం యింతవరకూ వ్రాతపనిలో తీర్చుకోలేదనేనా నామీద కోపం?" అని శారద మళ్ళీ అడిగింది.

"మామూలు జ్వరాన్ని యింత గొప్పగా చేస్తావేం శారదా? జ్వరమనేది ఎవరికీ రాదా యేమిటి? రెండురోజుల్లోనే తగ్గిపోతుంది."

"భగవంతుడికి నామీద దయవుండబట్టే తగ్గిపోయింది. మీయుంముండే ఒట్టి కాదు. 'అసలు మీరు చెడ్డవాళ్ళు' ఏమంటని చనిపోబోయాను. కానీ, చనిపోనీయలేదు. రాత్రింబగళ్లూ ఆసుపత్రికి పరుగుతీశారు. అక్కణ్ణించి తిరిగివచ్చి, అన్నంలేకుండా చనిపోదామని అనుకుంటే, దానికీ నాకు తగిన బందోబస్తు చేశారు. ఒకరికి ఈవిధంగా జరిగింది. యిక రెండోవేళ జబ్బులోవున్న మీకు నా సేవకూడా పనికిరాకపోయింది. నాతో ఎప్పుడూ ఈవిధంగానే పోట్లాడుతుంటారా? దీనికి ఎడతెరిపనేది వుండదా? నేను మీకేవిధమైన కష్టాన్ని కలిగించాను? ఈజన్మలో నేనేమీ పాపంచేయలేదు దేవతా! ఏజన్మలోని పాపానికి నాకిప్పుడు శిక్షవిధిస్తున్నారో?"

రాఘవులు జవాబు చెప్ప లేకపోయాడు. నేనీమెతో ఒక్కమాటన్నా చెప్పలేదే! అటువంటప్పుడు ఈసంగతులన్నీ చెప్పి, ఈమెను ఎవరిలా చేశారు? అని అనుకున్నాడు.

శారద అంతటితో ఆగలేదు. "దేవతా! ఇవాల్టివరకూ మీ రెందుకని వివాహం చేసుకోలేదో, నేనిప్పుడు గ్రహించాను... ఆడవాళ్ళంటే—నిజంగా మీకెంతో అసహ్యం! కాని,—ఏ ఆడవాళ్ళను మీరింతవరకూ చూశారో, ఏ స్త్రీలు చెప్పినమాటలు మీరింతగా నమ్మారో, ఏ ఆడవాళ్ళ వెనక మీరింతవరకూ తిరిగారో, ఆ ఆడవాళ్లే స్త్రీజాతికంతటికీ దృష్టాంతరంకాదు. ప్రపంచంలో యింకా స్త్రీలున్నారు." అన్నది.

రాఘవులు గట్టిగా నవ్వుతూ, నవ్వుతూ—"నువ్వీవాళ యిలా మారిపోయావేం శారదా?" అని అడిగాడు.

"నాకీవాళ నిజంగానే కోపం వస్తోంది."

"ఎందుకనీ?—"

"ఎందుకా? మీరు మీజబ్బు సంగతిని నాకెందుకని కబురుచేయలేదో ముందు చెప్పండి?—"

"కబురు చేసినంతమాత్రంలో ఏమవుతుంది శారదా? నాయింట్లో యింకెవరూ ఆడవాళ్లు లేరు. నాకు సేవచేసేందుకు ఒంటరిగా నే వస్తావా?"

"రాకుండా సంగతంతా విని, మెదలకుండా యింట్లో కూర్చుంటానా?"

"ఒకవేళ నీభర్త తిరిగివచ్చి—ఈసంగతంతా వింటేనో?—"

"ఆయన తిరిగిరారని మీతో వెయ్యిసార్లు చెప్పాను. నీకెలా తెలుసని మీరంటారు?—నాకే తెలియకపోతే ఈ ప్రపంచంలో ఆసంగతి యింకెవరికి తెలుస్తుంది?" అని కొంచెంసేపాగి "అంతేకాకుండా యింకొక సంగతుంది. మీకు సేవచేయడానికి వొంటరిగా మీయింటికి వస్తే, అది తప్పవుతుంది. సరే, మీమాట ప్రకారం వొప్పుకుంటే,—ఈ యింట్లో ఎవరిమీదున్న నమ్మకంతో నన్నొంటరిగా వొదిలి వెళ్లాడు? మీరు మాయింటికి వచ్చికూర్చున్నారు. నేను మిమ్మల్ని వెళ్లనీయకుండా వున్నట్లయితే—నన్నెవరు వొద్దంటారో చెప్పండి?" అని అడిగింది.

చిత్రమైనప్రశ్న! ఒక్క శారద నోటివెంటతప్ప, యివాల్టివరకూ ఏస్త్రీ నోటంటాకూడా రాఘవులు యిటువంటి మాటలు వినలేదు. ఎంతో సిగ్గుతో ఆయన ముఖం పాలిపోయింది. కానీ,—సిగ్గును కనబరచకుండా నవ్వేందుకు ప్రయత్నిస్తూ "ఒంటరిగా వున్నానని యిన్నిన్ని మాటలన్నావు. ఒకవేళ నీ భర్త ఎదురుగావుంటే యీమాటలనగలవా?" అని అడిగాడు.

"అటువంటి మాట చెప్పవలసిన అగత్యమే వుండదు. కానీ,—ఆయన ఈనాడు వచ్చినట్లయితే, శారద నిన్నెంత ప్రాణపదంగా చూస్తూవుందో, ఆ శారద ఎంతయిదిగా సంపాదించిందో, అది ఆ భగవంతునకే తెలియాలి! '—పెళ్లనే పేరుతో తీసుకొనివచ్చి ఎవర్ని మోసపుచ్చారో, ఎంగిలాకని ఎంతో అసహ్యంతో ఎవర్ని దూరంగా విసరి పారవేశారో, తిరిగి వెళ్లేందుకు ఎవరికి దారనేది కనిపించకుండాచేసి వెళ్లారో, ఆ శారద యిప్పుడు లేదనీ, ఆ శారద తనపాపాన్ని ప్రాయశ్చిత్తం చేసుకునేందుకు, కాదు—నీ పాపాన్ని ప్రాయశ్చిత్తం చేసేందుకు విషంతిని చనిపోయింది. ఆ శారద లేదు. ఈ శారద రెండోమనిషి! ఆమెకిది పునర్జన్మ! యిప్పుడామె శరీరం మీద ఎవరికీ అధికారంలేదు.' అని చెబుతాను."

రాఘవులు నిశ్చేష్టుడయాడు.

"మీకు గుర్తుకొస్తుందా దేవతా? ఆసుపత్రిలో మీరు మాటిమాటికీ 'ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నావు?' అని అడిగారు. జవాబుగా నేను ఏమీ మాత్తానే, నేనెక్కడికీ వెళ్లేందుకు ప్రదేశం లేదనీ, ఒకేఒక నమ్మకమైన ప్రదేశ ముందనీ, అక్కడికే వెళ్తాననీ—చెప్పాను. కానీ, మధ్య దారిలో మీరు నా ప్రయత్నాన్ని అడ్డగించారు." అని శారద అన్నది.

క్షణంసేపు యిద్దరూ మౌనంగా వూరుకున్నారు. ఆ తరువాత రాఘవులు "నేను జీవనబాబును కళ్లతో చూడలేదు. ఈయింటివాళ్ళ నోటవెంట ఆయన పేరు మాత్రం విన్నాను. అయితే—ఆయన నీభర్త కాదా? యిదంతా అబద్ధమేనా?" అని అడిగాను.

"అవును. అబద్ధమే! ఆయన నాభర్త కాదు."

"మరి, నువ్వు విధవ వేనా?—"

"అవును. నేను విధవనే!"

మళ్లీ కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచినయ్!

"నా సంగతి తెలుసుకున్న తరువాత, నా మీదమీకు అసహ్యం కలగడం లేదా?—" అని మళ్లీ శారద అడిగింది.

"లేదు శారదా! నేనంత మూర్ఖుణ్ని కాను! నీకంటే పెద్ద తప్పును చేసిన కోత్తమ్మనుకూడా నేనసహ్యించుకోను." అని అంటూ సిగ్గుపడ్డాడు.

"కోత్తమ్మే మిమ్మల్ని స్వంతతల్లిలా పోషించి పెద్దవాణ్నిగాచేసింది కదూ?—"

"అవును! ఆమే నాతల్లి!" అని వెంటనే ప్రసంగాన్ని మార్చి "నీతల్లీ తండ్రీ బంధువులెవరూ లేరు. ఉన్నా చెప్పడంలేదేమో? అయినా—నువ్వు వాళ్ళదగ్గరకు వెళ్ళవని నాకు బాగా నమ్మకం! కానీ,—యిప్పు డేంచేస్తావు?" అని అడిగాడు.

"యిప్పుడు చేస్తున్నదే చేస్తాను. కోత్తమ్మదగ్గర పనిపాటలు చేస్తూంటాను."

"కానీ, ఎల్లప్పుడూ నీకిదే బావుంటుందా?"

"యిదేమీ దాసీపనికాదుగా! తల్లికి చేస్తున్న సేవ! ఈపని నాకు చాలా కాలం వుంటుందని కూడా తెలుసు."

"కానీ,—అకాలమయాక నీకాళ్ళమీద నువ్వే నిలుచోవలసిన సమయం వస్తుంది. అటువంటప్పుడు డబ్బు కావాలి! ఈవిధంగానే పనీపాటలూ చేస్తుంటే, నీకా సమస్య పరిష్కారం కాదు."

"నాకు డబ్బెంత అవసరమున్నా నేనీ వ్రాతపనిమాత్రం చేయను. అంతకంటే, ఒక చిన్న ఉత్తరంరాసి మంచంమీద పడవేస్తాను. ఆ ఉత్తరాన్ని రహస్యంగా చదువుకుని, ఓమనిషి మెదలకుండా నాదిండ్లక్రింద డబ్బుపెట్టి వెళ్తారు. దానితో నాకున్న యిబ్బంది కాస్తా తీరిపోతుంది."

రాఖాలు నవ్వి "అటువంటి భిక్ష దొరుకుతుందిలే!" అని అన్నాడు.

శారదకూడా నవ్వి "భిక్ష తీసుకుంటాను. అయినప్పటికీ ఈసంగతెవరూ తెలుసుకోలేరు. గుచ్చిగుచ్చి చెప్పవలసిన అవుసరముండదు. యిక నాకు సిగ్గెక్కడిది?—" అన్నది.

ఆమె చేయిపట్టుకుని తనదగ్గరకు లాక్కుందామా, అని రాఖాలు అనుకున్నాడు. అయినా సాహసించలేక పోయాడు. యింతలోనే పనిమనిషి "అక్కాయ్! నిన్ను అమ్మ పిలుస్తూవుంది." అని పిలిచింది.

"అమ్మగారి పూజయిందా?" అని అడిగి "అమ్మను కలుసుకునేందుకు మీరురారా?" అని అడిగింది.

"ముందు నువెళ్లు. వెనకాలే నేను వస్తాను."

"వెనకెందుకు? యిద్దరం కలిసే వెళ్దాం పదండి." అని నవ్వుకుంటూ తలుపు తెరిచి పరుగుతీసింది.

రాఖాలు కళ్ళుమూసుకుని మంచంమీద పడుకున్నాడు. యిల్లంతా ప్రేమపూర్వకమైన ఆనందం—మధురంగా నాలుగువైపులా వ్యాపించింది. సజీవప్రాణిలా ఆ మాధుర్యం—ఆయన సర్వాంగాలనూ, తాకినట్లనిపించింది. యిన్నిరోజులనుంచీ చిరపరిచితమైన ఈ సాధారణపు యిల్లు ఈనాడు అర్థంకాని ఆనందంతో నిండినట్లనిపించింది.

అతని దేహంలోనూ, మనసులోనూ — ఈనాటి వ్యాకులపాటుకుగల కారణమేమిటి? హృదయాంతరాళంలో జరిగేసంగతుల్ని ఏమనాలి? ఎవరు మాట్లాడుతున్నారు? అస్పష్టమైన మధురకంఠస్వరం వినపడుతూవుంది కానీ,—భావ మెందుకనో అర్థంకావడంలేదు. కొన్నివేలమంది

ఆడపిల్ల లతనికి తెలుసు! ఎన్నో రోజులు—ఎన్నో ఆనందోత్సవాలలో ఆటలు ఆడి—పాటలుపాడేవాడు. నవ్వి, కవ్వించి నవ్వించేవాడు. ఆ స్మృతిచిహ్నాలన్నీ ఈనాడుకూడా మాయంకాలేదు. మనసులో ఏమూలో యింకా ఆవిషయాలన్నీ యిప్పటికీ మెదుల్తూనేవున్నయ్! అయినా, శారద నోటివెంట వెలువడిన మాటలూ, సంగతులూ, మూర్తివంతమై పోయినయ్! వాటిని తనజీవితంలో అంగీకరించి ఏవిధంగా విలువకట్ట గలడు? ఆమె ప్రణయస్వరూప మీమాటలేనా? తనకున్న ఈముప్ఫై సంవత్సరాల వయసులో ఈనాడే మొట్టమొదటిసారిగా ఆమె సాక్షాత్క రించిందా? ఏ ప్రణయజయగానానికి అంతమనేది వుండదో, ఎవరి కవిత్వం ప్రపంచములో యిప్పటివరకూ ఆఖరవలేదో, ఆ ప్రణయస్వరూపమిదేనా?-

కానీ,—'పొరపాటు' కాదు; 'పొరపాటు' ఎంతమాత్రం కాదు. శారద నోటివెంట వచ్చినమాటలకు పొరపాటనేది ఎక్కడాలేదు. యింత నిశ్చింతగా, యింత నిస్సంకోచంగా ఆమె తనంతట తాను స్వయంగా దగ్గరకు వొచ్చి నిలుచుంటే,—ఏ అనుమానంతో ఆమెను 'కాద'ని చెప్పాలి? ఈ జీవితానికి యింకేవిధమైన గొప్ప ఆశవుంది? అయినప్పటికీ, మనసులో సంకోచంగానే వుంది. మనసెందుకో వెనక్కు తగ్గాలని చూస్తూవుంది. సంస్కారం మాత్రం కొన్ని సంవత్సరాల వెనక్కుపోయి 'శారద విధవ. శారద నిందితురాలు! శారద కళంకిత! బంధువులముందూ, స్నేహితుల ముందూ—ఆమెను 'భార్య' అని ఏవిధంగా పరిచయంచేస్తావు?' అని అన్నది.

మళ్ళీ ఆసుపత్రికి వెళ్ళినరోజులు గుర్తుకొచ్చినయ్!—మరణావస్థలో వున్న ఆమె పాలిపోయిన ముఖంమీదా, పెదిమలమీదా—ఫాలభాగం మీదా, కనురెప్పలమీదా, మృత్యువుతాలూకు నీలిఛాయలూ,...బండిలో కూర్చున్నప్పుడు కిటికీలోనుంచి ఆమెమీద పడుతున్న వెలుతురూ... అతరువాత మృత్యువుతో పోట్లాటా...ఎంతో కష్టంమీద ఆమె ప్రాణం తిరిగి రావడమూ, ఈవిషయాలన్నీ తానేవిధంగా మరిచిపోగలుగు తాడు? ఆనాడు శారద తనకు సంపూర్ణంగా తనకే అర్పణం చేసిందన్న విషయాన్ని అతనెలా మరిచిపోగలుగుతాడు? ఆ కన్నీళ్ళతో 'దేవతా! [illegible] చెప్పందే మీ అనుమతిలేనిదే చనిపోను.'' అని అన్నమాటలూ,

"ఈమాటను నువెప్పుడూ మరిచిపోవద్దు కారదా?" అని తనుచెప్పిన సంగతి ఏవిధంగా యిప్పుడు మరిచిపోగలుగుతాడు?

ఆ దాసీదేవచ్చి "రాజుబాబుగారూ! మిమ్మల్ని అమ్మగారు పిలుస్తూ వుంది." అని చెప్పింది.

"వన్నా—?" అని లేచికూర్చున్నాడు. చేతులతో తడివి చూసుకునే సరికి కన్నీళ్ళతో దిండు తడిసివుండడంకూడా చూశాడు. తొందరగా రాఘాలు దిండును తిప్పిపెట్టాడు. ఆతరువాత పైకి వెళ్ళి కొత్తమ్మ పాదాలు ముట్టుకుని నమస్కరించి దగ్గరో కూర్చున్నాడు. యిన్ని రోజుల్నుంచీ జరిగిన సంగతులూ, జబ్బు విషయాలూ అడగకుండానే కొత్తమ్మ "ఏం నాయనా? బాగా వున్నావా?" అని అడిగింది.

రాఘాలు తలవ్రాపి "పెద్దతప్పొకటి చేశానమ్మా! నన్ను క్షమించాలి... కొన్నిరోజులు జ్వరం పడ్డాను. మీకాసంగతి కబురు చేయనేలేదు." అన్నాడు.

కొత్తమ్మ జవాబు చెప్పకుండా వూరుకుంది.

"ఈ పనిని యిష్టపూర్వకంగా చేయలేను. మీమనసుకు బాధగా వుంటుందనికూడా అనుకోలేదు. మీకు జ్ఞాపకముందమ్మా? ఒకనాడు నేను మిమ్మల్ని పెట్టినకష్టం—బహుశా రేణుకూడా మీకుఅంత కష్టాన్ని కలిగించి వుండదు. ఆ తరువాత ప్రపంచమే మారినటయింది. భగవంతుని ముందు సాష్టాంగపడి యేడ్చి 'హే భగవాన్! నేనిక సహించలేను. మా అమ్మను తిరిగి ప్రసాదించు ప్రభూ!' అని మొత్తుకున్నాను. యిన్నిరోజులయాక ఆదేవుడు నాప్రార్థన విన్నాడు. అటువంటి తల్లిని నేను గౌరవించలేనా? ఈ సంగతిని మీరెలా అనుకున్నారమ్మా?" అని అడిగాడు.

కొత్తమ్మ మెల్లిమెల్లిగా "అటువంటపుడు నువ్వేకారణంవల్ల నాకు కబురు చేయలేదు రాజూ? నీ కెలావుందో తెలుసుకుందామని జవాబును పంపినప్పుడు నువ్వేవిధమైన సూచనా చూపలేదు..." అన్నది.

రాఘాలు నవ్వి "అసలు యింతకూ అదే నాలోని తప్పమ్మా! కష్టపు దినాల్లోనూ,—విచార సమయాల్లోనూ నాకుకూడా కొందరు బంధువులున్నారనే సంగతే గుర్తుకు రాలేదు." అన్నాడు.

కాంతమ్మ మాట్లాడలేదు. ప్రేమపూర్వకంగా అతన్ని దగ్గరకు లాక్కొని వీపునిమిరింది. చాటుగా నిలుచుని శారద యిదంతా వింటూన్నట్లుంది. కొంచెంసేపాగి ముందుకువొచ్చి "కవలను భోజనంచేసి వెళ్ళమనండమ్మా! లేకపోతే, అక్కడికివెళ్ళి స్వయంగా ఆయనగారే వంట చేసుకోవాల్సొస్తుంది" అన్నది.

"నాతో ఎందుకు చెబుతావమ్మా? నువ్వే ఆయనగారికి చెప్పు" అని కాంతమ్మ మళ్ళీ "ఈమాటే నాతో ఎప్పుడూ అంటూవుంటుంది. నువ్వు రోజూ వంటదగ్గర చేతులుకాల్చుకోవడం శారద సహించలేదు నాయనా! అది ఆమెహృదయాన్ని కలవరపెడుతూవుంటుంది. ఒకసారి యీమెను రక్షించావుకదూ ఆసంగతి శారద ఒక్కక్షణంసేపుకూడా మరిచిపోదు" అన్నది.

క్షణంసేపు రాఘవులు సిగ్గుపడ్డాడు.

"యింత నిర్మల ప్రేమగల ఆడదాన్ని, దాని భర్త ఏమని వొదిలిపెట్టి వెళ్ళాడో—నేనిదే ఆలోచిస్తుంటాను. లోకంలో జరగకూడనిపనుల్నీ, కష్టాల్నీ భగవంతుడు ఆడదానికొసటనే వ్రాసినట్లుంది." అని కాంతమ్మ చెబుతూ ఒక నిట్టూర్పు విడిచింది.

"వీరిని పెళ్ళిచేసుకోమని మీరొకసారి చెప్పండమ్మా! మీమాటను కాదని త్రోసివేయలేరు." అని శారద అన్నది.

సవిత ఏదో చెప్పబోతూవుంటే రాఘవులు "శారదా! పదిరోజుల్నుంచే నువ్వు నన్నెరుగుదువు! నాసంగతి సందర్భాలేమీ నీకు తెలియవు. కానీ, ఈమె నన్ను పెంచి పెద్దవాణ్ణిచేసింది. నాస్వభావం బాగా తెలుసు! నాకు ఖులాసా నౌకరీ లేదనీ, 'నా' అనేవాళ్ళు లేరనీ, నాలుగుడబ్బులు సంపాదించే తెలివితేటలు లేవనీ అమ్మకు బాగా తెలుసు! ఏదో ఒకవిధంగా పిల్లలకు చదువుచెప్పి కడుపునింపుకుంటున్నాను. పిల్లనిచ్చేవారలేరు. ఒకవేళ వున్నా తనంతట తానుగా కూతుర్ని ఇచ్చేసినట్టే!—అటువంటి పనికి మాలిన అజ్ఞలు అమ్మ ఎప్పటికీ యివ్వదు." అన్నాడు.

"ఒకవేళ యిస్తేనో!" అని శారద అడిగింది.

"అయితే నా అదృష్టమే చెడిపోయిందనుకుంటాను."

వంటవాడువొచ్చి వంటయిందని చెప్పి వెళ్లాడు. శారద పైకి వస్తూనే ఈవిషయాన్ని వంటమనిషితో ముందుగానే చెప్పిందని రాఘాలనుకున్నాడు. యిన్నిరోజులయాక సవిత అతనికి భోజనం పెట్టేందుకు కూర్చుంది.

"రాజా! తారకనాథుడికి ఉద్యోగం కుదిరింది దామోదర నదివొడ్డున వున్న వూరేనా? మనమంతా కొన్నిరోజులపాటు అక్కడికి వెళ్ళి వుండాలని నాకెంతో ఇష్టంగావుంది."

"అతను మిమ్మల్ని రమ్మనమని ఉత్తరం రాశాడాయేం?"

ఉత్తరంకాదు. స్వయంగా యిక్కడికి వచ్చివెళ్లాడు. మంచి స్వభావం నాయనా! ఎంత వినయంకలవాడో, అంతటి విద్యావంతుడు! ముందు ముందు జీవితంలో ఎంతో పైకిరాగలడు."

రాఘాలు ఆశ్చర్యంగా "తారకనాథుడు కలకత్తా వచ్చాడా—అమ్మా? నాకసలు తెలియదే?" అని అడిగాడు.

"నీకు తెలియదూ? ఒకవేళ కలుసుకునేందుకు టైం లేకపోయిందేమో! రెండురోజులు శెలవుతీసుకుని వచ్చాడట!"

రాఘాలు యింకేమీ మాట్లాడలేదు. తలవొంచుకుని భోజనం చేస్తున్నాడు. తనజబ్బుకు ముందుగా 'ఆరోగ్యం బావుండడంలేదనీ, కొన్ని రోజులపాటు ప్రియబంధువుదగ్గర వుండే కోరిక కలిగిందనీ, ఒక ఉత్తరం తను వ్రాసినట్లు అకాత్తుగా జ్ఞాపకం వచ్చింది. ఆ వుత్తరాని కింతవరకూ జవాబులేదు......

13

ఆనాటి రాత్రి భోజనమయ్యాక రాఘాలు తనయింటికి తిరిగి వొస్తుండగా, శారద ఆయనతోపాటు క్రిందవరకూవొచ్చి వినయపూర్వకంగా "ఎప్పుడైనా ఒకనాడు నాచేతులతో స్వయంగా మీకు వంటచేసిపెట్టాలని వుంది. నా ఆహ్వానాన్ని స్వీకరించి ఎప్పుడైనా వస్తారా దేవతా?" అని అడిగింది.

"ఎందుకురాను! ఎప్పుడు రమ్మంటావో చెప్పు?"

"అయితే ఎల్లుండి! యిటువంటి సమయంలోనే మాయింటికివచ్చి రహస్యంగా తిని వెళ్లండి! ఎవ్వరూచూడరు. ఎవరికీ తెలియదుకూడా"

"రహస్యంగా దేనికి? నువునాకు భోజనంపెట్టటం—ఏమన్నా దాపరికమా యేమిటి?—యింతకంటే చెడుపేం కావాలి?"

"అన్నం పెట్టడంలో చెడు పేముంది దేవతా! అసలు చెడ నేది ఏమన్నా వుంటే, రహస్యంగా పెట్టడంలోనే వుంది...అయినా, ఈ విషయం నా కొక్కదానికే తెలియాలి. యింకెవరికీ తెలియనీయను. ఆ ఆశ నాకుంది. అవకాశాన్ని నేను పోగొట్టుకోను."

"అయితే ఈ ఆశవుంది నిజమేనా? చెప్పకూడనిమాటచెబుతున్నావు"

"ఈ తర్కానికి నేను జవాబు చెప్పలేను"

"సరేలే!—ఎల్లుండే వస్తాను." అని రాఘవులు తొందర తొందరగా వెళ్లాడు.

ఆ ఎల్లుండికూడా వెంటనే వచ్చింది. రాత్రి ఎనిమిదిగంటలై వుంటుంది. అందరూ తమ తమ పనుల్లో వున్నారు. రాఘవులునెవరూ చూడనట్టుంది. వంటచేయడం ముగించుకొని వాకిట కూర్చుంది. రాఘవులు వాకిట్లో కాలు పెట్టడంతోనే, లేచినుంచుని ఆదరపూర్వకంగా తీసుకొనివచ్చి, మంచం మీద కూర్చోపెట్టి "మీరురావడానికి అలక్ష్యమవుతుందేమోనని అనుకుంటున్నాను." అన్నది.

"నేను మరచిపోతానని నువ్వనుకోవడం వట్టి అబద్ధంకాదా?"

"ఆమాటానిజమే! నేనలా అనుకోలేదు. అయితే వడ్డించమంటారా?"

"ఆ...వడ్డించు."

అంతా దగ్గరనేవుంది. పీటవేసి పళ్ళెం ముందుపెట్టింది. సాధారణ భోజనం! లేనిపోనిడాబూ, దర్పాలేమీలేవు.

"ఇటువంటిభోజనమే నాకు కావాలి కాదా! ఈవిధంగా నామనసుకు నచ్చినట్లు చేస్తావని నేననుకోలేదు. పదిమందిమాదిరిగానే నువుకూడా లేనిపోని డాబూ దర్పాలతో భోజనం పెడతావేమో ననుకున్నాను. అట్లా ఐనట్లయితే ఎంతో పాడైపోయేది...చక్కగా అంతా పరిశుభ్రంగా చేశావు. ఎక్కువ యిదిగా ప్రయత్నంచేయలేదు."

"ఈ సాహసంతా నాదికాదు దేవతా ! మీదే! మీరైతే ఎంతో గొప్పగాచేయించేవారు. భయంకూడా వుండదు...భయపడేయకూడాను ! నిజంగా వంటశాలు అనవసరంగా పాడయేదే!"

"మంచిపనిచేశావు."

"బాగిలోనే చేశాను. ఖర్చేమీతగ్గించుకోలేకపోతే, యితరులడబ్బుతో బడాయిగా చేస్తోందని మీరనుకోరా ?"

"డబ్బు విషయం నాకవసరంలేదు శారదా! నవ్వులీర్చవవసరంలేదు. లెక్కకూడా చెప్పనవసరంలేదు. యిప్పుడా కాగితాలన్నీ తిరిగి యిస్తే పట్టుకు వెళ్తాను."

"అయితే లెక్కలూ, గిక్కలూ—యిచ్చి పుచ్చుకోవడాలన్నీ అఖరయ్యాయని చెప్పండి. ఆ తరువాత మీరుకూడా డబ్బు అడగరు. నేనూ అడగను. డబ్బు లేక చనిపోయేపరిస్థితి వచ్చినప్పుడుకూడాను...ఏమంటారు ! కావుందా ?"

"నువ్వు చాలాదుష్టురాలివి శారదా? జీవనబాబు నిన్నేమనుకుని వెళ్లాడా, అని ఆలోచిస్తున్నాను. అయితే నీమనసును ఆయనగారు గుర్తించలేదా ?"

"లేదు...అది నా నుదుటిరేఖ ప్రభూ ! నన్ను పొరపాటున వెంట తీసుకవచ్చిన భర్తగారూ, యమపాశాలనుంచి రక్షించినవారూ, ఎవరూ ఈదీనురాలిని గుర్తించనేలేదు. నన్నెందుకని గుర్తించలేదో, అది ఆ భగవంతునికే తెలియాలి !" అని కొంచెంసేపాగి "నా భర్తగారిమాట వదిలి వేయండి. జీవనబాబు విషయం చెబుతున్నాను. నిజంగా ఆయన నన్ను గుర్తించనేలేదు. అసలంతజ్ఞానమే ఆయనకులేదు" అన్నది.

"జ్ఞానముంటే—ఏంచేసేవాడు?"

"యిల్లు వొదిలి వెళ్ళకపోయేవాడే ! తన తప్పులేకుండా 'నేనీసంసారాన్ని సంబాళించలేను. ఈ యింటిబరువంతా నువ్వే మోయాలి' అని చెప్పేవాడు."

"ఒకవేళ ఆయనగారు చెబితే, నీతలమీద ఆబరువునంతా మోయగలవా ?"

"ఎందుకు మోయను ? మగవాడే యింటి బరువుభారాలు మోయాలనీ, ఆడది యిదంతా మోయలేదనీ, సంబాళించుకోలేదని మీరాలోచిస్తు

స్నట్లుంది. కానీ,—ఆడవాళ్ళకు కూడా ఆశక్తి వుంది. ఆడది ఏవిధంగా నేర్పుతో యింటి బరువుభారాలు మోస్తుందో నేను చూపుతాను."

"మరి అంత తెలుసున్నపుడు, ఆనాడు నువెందుకని ఆత్మహత్య చేసుకునేందుకు పూనుకున్నావు?"

"సంసారంలోని కష్టసుఖాల్ని, బరువుభారాల్ని ఆడవాళ్ళు మోయ లేకనే—ఆత్మహత్యకు పూనుకుంటారని మీరనుకుంటున్నారా? మగవాళ్ళ బుద్ధులింతేగ!" అని వెంటనేనవ్వి "నేను ఆత్మహత్య చేసుకుందామనుకొన్నది మీదర్శనంకోసమే! లేనట్లయితే—మీదర్శన భాగ్యమెలాకలిగేది? ఈ నాడుకూడా అప్పటి విధంగానే మీరు అపరిచితులుగానే వుండే వాళ్ళు." అన్నది.

రాఘవులు ఒకవిషయం అడుగుదామనుకున్నాడు కానీ,—అది నోట్లో నుంచి బైటికి రానేలేదు. తను ఏంనేర్చుకున్నా, నేర్చుకోకపోయినా— ఆడవాళ్ళముందు జాగ్రతగా మాట్లాడాలని తెలుసుకున్నాడు.

"దేవతా! నిజం చెప్పండి! మీరు పెళ్ళెందుకని చేసుకోరు?" అని శారద అడిగింది.

రాఘవులు నోట్లోనిముద్దనమిలి "ఆసంగతి తెలుసుకున్నందువల్ల నీకేం లాభం శారదా?" అని అడిగాడు.

"ఎందుకో తెలియదు...కానీ, తెలుసుకుందామని ఎంతో యిష్టంగా వుంది. నే నావాడుకూడా అడిగాను. కానీ, మీరుదాన్నింకొక విధంగా తోసివేశారు. ఇవాళ మాత్రం నేనొప్పుకోను. మీరుచెప్పి తీరాలి."

"శారదా! మనసమాజంలో ఒకరికి పెళ్లియింకొకరు చేయిస్తారు. ఇంకా కొందరు తామే స్వయంగా చేసుకుంటారు. యీ నావిషయంలో పెళ్లి తలపెట్టే వాళ్లేలేరు. నాఅంతట నేనుస్వయంగా చేసుకోవాలంటే, నాకా సాహసంలేదు. ఎందుకల్లనంటే!—బీదవాణ్ని! ప్రపంచంలో నాదని చెప్పుకోదగ్గ దేమీ లేదని నువ్వెరుగుదువుగదా?"

"అదే మీలోని లోపం దేవతా! బీదవాళ్లయినంతమాత్రాన మనిషి కిక పెళ్లికాదా? అతనికి పెళ్లిచేసుకునే అధికారమే లేదా? ప్రపంచంలోకి వూరికే వచ్చి వెళ్తాడా? యీ ఎక్కడా యిల్లనీ, సంసారమనీ, పిల్లలనీ

లేకుండా ఒంటరిగానే వుండటాడా ! ... అదికాదు దేవతా! అసలుమీరు పిరికివాళ్లు! ఒక్కసారికూడా సాహసించలేరు."

ఆమె తొందరపాటును చూసి రాఘవ నొప్పుకొని శారదతో "నువ్వన్నట్లుగానే కావొచ్చు! నేను పిరికివాడ్నయితే కావచ్చు! నిశ్చయంలేని అదృష్టంపైన నమ్మకంతో నిలబడి వుండేందుకు భయపడతాను." అన్నాడు.

"కానీ,—అదృష్టమెప్పుడూ అనిశ్చయంగానే వుంటుంది దేవతా! అది మంచి చెడ్డలూ, చిన్నా-పెద్దా మొదలైన వేవీ విచారించకుండానే నడిచే వారు."

"అసంగతికూడా తెలుసు! కానీ, నేనెలా వున్నానో అవిధంగానే వున్నాను...నన్ను నేను మార్చుకోలేను శారదా!"

"మార్చుకోనంత మాత్రంలో ఏమవుతుంది? మీ సహచారిణియై వచ్చిన వారే మీ సుఖదుఃఖాల మార్పు భారాన్నికూడా వహిస్తారు. అటువంటి భారాన్ని మోయలేకపోతే, ఎందుకొచ్చిన సహచారిణి! ఎందుకొచ్చిన ధర్మపత్ని! మీరుమాత్రం పెళ్లిచేసుకునే తీరాలి."

"చేసుకు నే తీరాలా?—"

ఈమారు శారద కొంచం గట్టిగా "అవును. చేసుకునే తీరాలి! మీరు చేసుకోకుంటే మిమ్మల్ని వొదలను! నాకెవరూ లేరనీ—అందుకనే పెళ్లి కాలేదని యిప్పుడేగా అన్నారు? యిన్ని రోజులయాక మీకు ఆ'నా' అనే మనిషిని నేను వున్నాను. బీద కాపరాన్ని ఎంతబాగా నడుపుకోవాలో, బీదరికంలో కావాలన్న వస్తువులను ఏవిధంగా సంపాయించాలో, అన్నీ—అ వచ్చేపిల్లకు నేర్పుతాను. ఏమీ చాతగానట్లు ఆకాశంవేపు రెండు చేతులూ చాపి 'అయ్యో—అయ్యో' అంటూ చనిపోయేందుకు భగవంతుడు బీదవాళ్లని సృష్టించలేదు. ఈ విద్యా, ఈ రహస్యమూ, ఆమెక్కూడా నేర్పుతాను." అన్నది.

ఈమాటలకు విస్మయంతో రాఘవ "ఒక వేళ నీదగ్గర ఆమె ఈ సంగతులు నేర్చుకోలేకపోతే—అసలు నేర్చుకునే యిష్టమే ఆమెకు లేకపోతే, అప్పుడా బరువు భారం ఎవరుమోస్తారు శారదా ? నన్నప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయమంటావు ?" అని అడిగాడు.

శారద ఒక క్షణంసేపు ముగ్ధురాలిగా ఆయన ముఖంలోకి చూసి "ఎవరి దగ్గరకూ వొద్దు. ఆడదై వుండికూడా ఈ విషయాల్ని గ్రహించలేక భర్తగారి కష్టసుఖాల్లో భాగం పంచుకోక—పైగా, దాన్ని యెక్కువ చేసేంత మూర్ఖురాలు వుండదు దేవతా! నేనీ సంగతిని వొప్పుకోను" అన్నది.

రాఘవులు తనగొంతును తగ్గించుకొని "శారదా! నేను చాలామంది ఆడవాళ్ల గుణగణాల్ని పరీక్షించాను. అందరూ నీమోస్తరుగా వుండరు... యిటువంటి శారదను అందరూ పొందలేరు. ఆ యోగ్యత అందరికీ వుండదు." అని కూడా అనలేకపోయాడు.

ఏమీ మాట్లాడకుండా ఆయన భోజనం చేస్తున్నాడు. అదిచూసి శారద "మీరేమీ జవాబు చెప్పరేం?" అని అడిగింది.

ఈమారు రాఘవులు తలెత్తి "ప్రతిమాటకూ వెంటనే జవాబు చెప్పాలా యేం? ఆలోచించడానిక్కూడా కొంత టైమనేది వుండాలి..." అని అన్నాడు.

"టైం కావాలి! అయినా—ఎంతసేపని? అదన్నా చెబుతారా?"

"ఈ సంగతిని గురించి, యివాళ యిప్పుడే ఏమని చెప్పను శారదా? ఏనాడు నాకు జవాబు దొరుకుతుందో, ఆనాడే నీకాసంగతి చెబుతాను".

"సరే—" అని మెదలకుండా వూరుకుంది.

యింట్లో ఒకప్రాణి మెదలకుండా భోజనం చేస్తూవుంది. 'యింకొక ప్రాణి మెదలకుండా చూస్తూవుంది.

రాఘవులు భోజనం ఆఖరవబోతూవుంది. ఈ సమయంలోనే ఒక నిట్టూర్పు ధ్వనివిని తలెత్తి "ఏమిటీ?—" అని అడిగాను.

సిగ్గుపడుతూ ఒక నిమిషంసేపు నవ్వి "ఏమీలేదు." అని కొంచెంసేపాగి "ఒకవేళ ఎల్లుండి 'హారిన్‌పూర్' వెళ్ళాల్సొస్తుందేమో?" అని అన్నది.

"ఎల్లుండా? తారకనాథుని దగ్గరకా?"

"అవును. రేపు శనివారం, తారకబాబు రాత్రి బండికివస్తాడు. ఆ మరునాడు ఆదివారం మమ్మల్ని వెంటబెట్టుకొని వెళ్తాడు."

"వెళ్ళేందుకు ఏవిధంగా నిశ్చయంచేశారు?"

"నిన్న వారు స్వయంగా వచ్చారు."

"తారకబాబు కలకత్తావచ్చాడా ? అయితే నాకు కనబడలేదే ?"

"ఒక్కరోజే శెలవుకామోలు! మధ్యాహ్నంబండికివొచ్చి సాయం కాలం బండికివెళ్లారు." అని కొంచెంసేపాగి "మంచివాడు! పెద్దవిద్వాంసుడనికూడా విన్నాను." అన్నది.

రాఖాలు తలవూపి "అవును!" అని అన్నాడు.

"ఆయనగారిలా మీరూ, విద్వాంసులుకాలేదేం దేవతా ?"

నొసలుచూపిస్తూ "యిక్కడ ఆభాగ్యం వ్రాయలేదు." అన్నాడు.

"తారకబాబులో ఒక విద్యేకాదు. ఎంతఅందంగా వుంటాడో, అంత బలంగానూ వుంటాడు. బజారునుంచి మోలెడంత సామాను కొనుక్కు వచ్చాడు. చాలా బరువైనసామాను! వెళ్ళేటప్పుడు ఒక్కచేత్తోనే ఆ బరువంతా పట్టుకుని వెళ్ళి బండిలోపెట్టాడు. మీరటువంటి పనిచేయలేరు దేవతా."

"నిజంగానే నేనటువంటిపని చేయలేను కాదా! నావొంట్లో అంత బలంలేదు. నేను దుర్బలమైన మనిషిని !"

"అదికూడా నుదుటి వ్రాతేనా దేవతా? అయితే, మీకెప్పుడూ. ఏవిధ యానికీ ప్రయత్నం చేయరన్నమాట ? తారకబాబేమో "శక్తి వంచన లేకుండా మనం ప్రయత్నిస్తే అన్నీ చేయొచ్చు. ప్రపంచంలోని వస్తువులన్నిటినీ సంపాయించగలం." అనేవాడు."

రాఖాలు నవ్వి "కానీ,— ఈ ప్రయత్నించడమనేది ఏవిధంగా చేయాలో, ఏవిధంగా ప్రయత్నిస్తే లభ్యమవుతుందో ఆయన్నెందుకని అడగలేదు ? అడిగినట్లయితే— నాపనికూడా తీరిపోయేదేనే !" అన్నాడు.

ఆమాటలకు శారదకూడా నవ్వి "మంచిదే, అయితే ఆయన్నే అడుగుతాను కానీ,— ఈమాటలన్నీ మీరనేవే! యింకెవరూ యిలా అనరు. యింతకూ ఆయనగారు చెప్పే జవాబుకూడా, మీకేమీ పనికిరాదు. పైగా మీరాయనగారి మీద కోపంగా వున్నట్లున్నారు. ఆయన మీద కోపం వుంది కదూ ?" అని అడిగింది.

"నాకు కోపంగావుందా ? తారకనాథుని మీద నేనా ? నీకీ అను మానం ఎందుకు కలిగింది ?—"

"ఎందుకనంటే నేనేం చెప్పను ? అయినా—నాకు అనుమానం కలిగింది గనుకనే అడుగుతున్నాను."

రాఘాలు మెదలకుండా వూరుకున్నాడు. ఏమీ మాట్లాడలేదు.

"ఎక్కువ కాలం ఆ పల్లెటూళ్లో వుండడం ఆయన కిష్టంలేదు. చిన్న వూళ్లో చిన్నబడిలో పిల్లలకు చదువు చెబుతూ జీవితం పాడుచేసుకోవడం ఆయనకు నచ్చలేదు. ఆ పల్లెటూళ్లో పైకి వచ్చే సూచనలు లేవు. తెలివి తేటలన్నీ సంకుచితమైపోతాయి ! శక్తి తలవంచి ఉదాసీనంగా వుంటుంది. అందుకనే—తిరిగి కలకత్తాకు రావాలనుకున్నారు: యిక్కడైతే ఆయన పైకిరావడానికి కేవలం కష్టముండదు." అని శారద అన్నది.

రాఘాలు ఆశ్చర్యంగా "ఈమాటలన్నీ నువ్వంటున్నావా ! — లేక అతనన్నవా ?" అని అడిగాడు.

"కాదు. ఇవన్నీ నావికావు. ఆయనగారు అన్నవే ! అమ్మతో అంటుండగా విన్నాను."

"విన్నతర్వాత అమ్మ ఏమందీ ?"

"అమ్మ సంతోషించి 'అటువంటివారు పల్లెగాని పల్లెలలో 'నా' అనే వాళ్ళు లేకుండా వుండడం మంచిదికాదు' అని—అందుకు తగిన బందోబస్తుకూడా ఆలోచిస్తూవుంది."

"ఏంచేయాలనుకుంది ?"—

"ఆమె కేమీ కష్టంలేదు దేవతా ! విమలబాబుతో చెప్పకూడదనిపని అమ్మగారి కేదీలేదు."

ఆమాటవిని రాఘాలు శారదముఖంలోకి చూశాడు. అంటే—దీనిఅర్థమేమిటి ! అని అమాశ్రు అడిగే ధోరణిలోవున్నయ్ !

ఈసంగతులన్నీ రాఘాలుకు తెలియవని శారద గ్రహించి "భోజనం అయిపోయింది. చెయ్యికడుక్కొని మంచంమీద కూర్చోండి. అంతావివరించి చెబుతాను." అన్నది.

కొన్నినిమిషాలయాక ముఖమూ, చేతులూ—కడుక్కొని రాఘాలు మంచంమీదకూర్చున్నాడు. శారద ఆయనకు ఆకులిచ్చి, ఎదురుగా

కూర్చుని "రమణిబాబు యిక్కణ్నుంచి వెళ్ళిపోయినసంగతి మీకు తెలియదా?" అని అడిగింది.

"వెళ్ళిపోయాడా? ఎక్కడకువెళ్ళిందీ నాకు తెలియదే?"

"ఎక్కడికి వెళ్లారో అది ఆయనగారికే తెలియాలి! యిప్పుడుమాత్రం యిక్కడికి రావడంలేదు. అసలాయన వెళ్లిపోవలసిందే — ఈ బరువు భారాలు మోయడానికి నిజంగా ఆయనలో బలంలేదు. ఆ కారణంతో అబద్ధపు నెపంవేసి యిక్కణ్నుంచి వెళ్లిపోయాడు. నాదగ్గర్నుంచి యింత తుచ్ఛుడై జీవనబాబు కూడాలేడు" అని రేణు జబ్బున పడినప్పటినుంచీ సవిత, తనూ—డబ్బు మూటకట్టుకొని రాఖాలు యింటికివెళ్ళడం, అక్కణ్నుంచి శూన్యమైన బజారులవెంట తిరిగి మళ్లీరావడం, ఆఖరికి విమలబాబుతో పరిచయం కలగడం, రేణుదగ్గరికి మళ్లీ వెళ్లడం, రమణిబాబు సవితను అనరానిమాటలనడం, ఆతరువాత యింటిని గురించి తగాదా పడడం, విమలబాబు సవితకు యింటినికొని యివ్వడం మొదలైన సంగతులన్నీ చెప్పింది.

"ఆ తరువాత—?" అని రాఖాలడిగాడు.

"యిప్పుడు చెప్పేదంతా ఏమీలేదు. అసలుసంగతి దీనితరువాతనే వుంది దేవతా! విమలబాబు ప్రార్థన బైటికి ఎందుకూ పనికిరానిదిగా వున్నప్పటికీ, లోలోపలమాత్రం ఒక కొత్తరూపంలో తిరిగివచ్చింది. భయంకరమైన అమ్మగారి అవమానం ఆయన్ని ఎంతోయిదిగా కలిచివేసింది. అనాథయుడే, ఎంతో ఆత్మీయుడయ్యాడు. రమణిబాబుకు ధరయిచ్చి యిల్లుకొని, దాన్ని అమ్మగారికి అర్పించారు. ఆవిధంగా చేయకుండా వుంటే ఈనాడు యింటికోసం మేమెన్నిచోట్ల తిరగవలసి వచ్చేదో ఎవరు చెప్పగలరు!"

ఈ మాటలకు రాఖాలు సంతోషించలేక. "విమలబాబు దగ్గర కుప్పకుప్పలుగా డబ్బుంటే వుండవచ్చు. ఆయన యివ్వామావచ్చు. ఆయనకిది మామూలుగానే వుండవచ్చు; కానీ, కొత్తమ్మ దీన్నెలా ఒప్పుకొని తీసుకుంది? ఎవరో ముక్కూమొఖము తెలియని పరాయివాళ్లిచ్చేదాన్ని పుచ్చుకునే మనఃప్రవృత్తి ఆమెకు లేనేలేదు." అన్నాడు.

"విమల బాబిపుడు పరాయివాడుకాడు. పుచ్చుకునేచోట పుచ్చుకోకపోవడం చెడుగానే వుండవచ్చు."

"ఈసంగతి తెలుసుకో దలుచుకుంటే తేలిగ్గానే తెలుసుకోవొచ్చు! కానీ! నేను తెలుసుకోవడం మాత్రంకష్టం—" అని బలవంతంగా నవ్వు తెప్పించుకునేందుకు ప్రయత్నించి లేచినులుచుని "చాలా రాత్రయింది. యిక నేను వెళ్తాను. మీరంతా 'హారిన్‌పురం' నుంచితిరిగివొచ్చాక మళ్లీ కలుసుకుంటాను." అని అన్నాడు.

శారద వెంటనేదారికి అడ్డంవచ్చి "కాదు...మిమ్మల్నింత తొందరగా పోనీయను." అన్నది.

"యింతతొందరని అంటారేం? ఎంతో రాత్రయింది. యింటికివెళ్ళొద్దా"

"వెళ్ళాలని వొప్పుకుంటాను. కాని,—అమ్మగారిని కలుసుకోకుండా, మాట్లాడకుండానే యింటికివెళ్తారా!"

"కలుస్తానని ఆమెకు వాగ్దానంచేశానా ఏమిటి? మొదలకుండారావడం, మొదలకుండావెళ్ళడం—యిదేనాపని!"

"కాదు ఆమాటను నేనొప్పుకోను. కలిసేంతఅవసరంలేదని అంటున్నారు. సరే,—ఆమెగారికి అవసరంలేదనుకోండి. మరి, మీకూ అవసరంలేదా?"

"నాకున్న అవసరమంతా హృదయంలోనే వుంటుంది. అదెప్పటికీ చల్లారదు. కానీ,—బైటిప్రయోజనంతో అవసరం నాకేమీ కనిపించలేదు శారదా!"

తనహృదయంలోని బాధను దాచేందుకు రాఘవులు ఎంతగానో ప్రయత్నించాడు. కానీ,—దాచలేకపోయాడు. మాటల్లోనే బైటికివచ్చేసింది.

అతనిముఖంవేపు చూస్తూ శారద అశ్రుకణాలుగడిపి "నేనివాళ మిమ్మల్నొక వరంకోరాలనుకున్నాను దేవతా! లోభిత్వమూ, ఈర్ష్య అనే ఈకలంకుకుసుగులా ఎక్కడవున్నా; మీ హృదయంలోమాత్రం చోటికిపాన ముండకూడదు. మిమ్మల్ని 'దేవతా' అని పిలుస్తున్నాను. మీరు ఎల్లప్పటికీ 'దేవతా' రూపంలోనే వుండాలని కోరుకొంటున్నాను. పదండి! అమ్మదగ్గరికి పదండి! మీరు 'వెళ్లు' అని అనకుండావుంటే, అమ్మ బయటికి వెళ్ళదని నమ్మండి." అన్నది.

"నేను వొద్దంటే మానివేస్తుందా? బాగానేవుంది."

"నేనందుకు ముందుగానే అడిగాను. పిల్లవాడు పెద్దవాడయాక అతని అభిప్రాయం కనుక్కొని మనం అట్లాగనడవాలమ్మా! రాజు వొద్దనడని నాకు తెలుసు! అయినా—అతను అన్జ్ఞ యివ్వకుంటే, నేను వెళ్లకూడదు శారదా! అని అమ్మ చెప్పింది."

ఈమాటలు విని రాఘవులు నిరుత్తరుడయాడు. కానీ,—హృదయంలో మండుతూన్న జ్వాల ఆరిపోలేదు. అయినప్పటికీ రెండుకళ్లవెంటా నీళ్లు వచ్చినయ్!

"అమ్మ ముందుకు యింత సరళమైన హృదయంతో వెళ్లే సాహసం పొందలేకుండా వున్నాను శారదా! అయినా, రేపు పాదధూళి తీసుకునేందుకు వస్తానని అమ్మతో చెప్పు" అని రాఘవులు జవాబుకు ఎదురు చూడకుండానే గబగబా వెళ్లిపోయాడు.

14

తారకనాథుడు వచ్చాడు. శనివారం రాత్రివచ్చి ఆదివారంమధ్యాహ్నం బండికి కొత్తమ్మను తీసుకువెళ్లే ప్రయత్నంలో వున్నాడు. అమ్మవెంట యిద్దరుదాసీలూ, శారద—వెళ్తారు. 'హారిస్‌పురం'లో తనయిల్లు అందుకు తగినవిధంగానే తయారుచేసి వచ్చాడు. పల్లెగాని పల్లెటూళ్లో పట్టణపు పరిస్థితులూ, ఆవాతావరణంరావడం—చాలాకష్టం! అయినప్పటికీ ఈ విషయంలో ఎంతోజాగ్రతగా ఆలోచించాడు. ఆహ్వానించిన అతిథుల కేవిధమైన కష్టమూకలుగకుండా ఏర్పాట్లు చేశాడు. ఆయన వొచ్చినప్పట్నించీ ఈవిధమైన ఆలోచనలతో నేగడిపాడు. కొత్తమ్మ ఎన్నో మార్లు "నాయనా! నేనూ కాపురం చేసుకునే యింటిఆడపడుచునే! పల్లెటూరిలో పుట్టాను. నాకోసం నువ్వేమీ కష్టపడవొద్దు" అని చెబుతూనే వుంది కానీ,—తారకనాథు అనుమానంతోనే "అమ్మా! ఏకష్టాన్నయినా సాధారణంగా పదిమందీసహిస్తారో, అటువంటి కష్టాన్ని మీరుసహించగలరని నేను నమ్మను. మీరు చిన్నాటితో ఏమీ లోటే లేకపోయినా, మనసులో ఎంతో చిక్కిపోతారని నాకు భయంగావుంది." అన్నాడు.

"చిక్కిపోను తారక్! చిక్కిపోను, బాగానే వుంటాను."

"భగవంతుడలానే అనుగ్రహించాలమ్మా! కానీ, ఒకవేళ మీ శరీరం దుర్భరమైనట్లయితే, నేనసలు వూరుకోను."

"అంతేనాయనా! అంతే! నేనుబలిసి తిరిగిరావడం నువ్వుమాస్తావుగా"

అయినప్పటికీ చిన్నచిన్న పల్లెటూళ్ళలో వుండే పొరపాట్లకు అంతసేవి వుండవు. అనేక రకాలైన తినుపదార్థాలన్నీ పోగుచేసి వచ్చాడు. ఒక్క తినుపదార్థాలతోనే సరిపోదు. ఎంతలేదన్నా రెండు లాంతర్లు కావాలి! రాత్రిప్పుడు వసారాలో అటూయిటూ తిరిగేప్పుడు కష్టమేమీ కలుగకూడదు. ఒక ఫిల్టరుకూడా అవసరమే! భోజనంచేసే గిన్నెలనుకూడా కొంతమార్పుచేయాలి. కిటికీ తెరలనూ, తలుపు తెరలనూ ఉతికిపెట్టించి వచ్చాడు. అయినా—యింకా రెండు మూడు తెరలు కావాలి! కొత్తమ్మ 'టీ' తాగదు. ఒకవేళ ఎప్పుడన్నా అడిగినట్లయితే—పగిలిన అంచులుగల గ్లాసులతోనా? కాదు. కొత్త 'సెట్టు' కావాలి! పూజకూ, భజనకూ పనికివచ్చే సరంజామాకూడా కావాలి! మంచి సాంబ్రాణి పల్లెటూళ్ళో దొరకదు. ఈ విషయాన్ని మరిచిపోతే అసలు పనే జరుగదు. యిటువంటివే యింకా ఎన్నో వస్తువులు పోగుచేయడానికి బజారుకు వెళ్ళాడు. యిప్పటివరకూ తిరిగి రానేలేదు.

యిటువేసేమో, పెట్టే బేడా—సరుపుచుట్టా సర్దుకోవడంలో శారద నిమగ్నురాలయింది. ప్రతిరోజులానే కొత్తమ్మను కలుసుకునేందుకు విమలబాబు వచ్చి "కొత్తకోడలా! అక్కడ ఎన్నిరోజులుంటావు?" అని అడిగాడు.

"మీరెన్నిరోజులుండమంటే అన్నిరోజులుంటాను. అంతకంటే, ఒక నిమిషంకూడా ఎక్కువ వుండను."

"ఈమాట లింకెవరన్నా వింటే, యింకో విధమైన అర్థం తీస్తారు కొత్తకోడలా!"

"అంటే,—కొత్తకోడలు పైతిన యింకొక అపవాదును రుద్దుతారనేగా భయం! అంతేనా?" అని మెల్లిగా నవ్వింది.

విమలబాబు కూడా నవ్వి "భయమేమోవుంది కానీ, దాన్ని నేను రానీయను," అని అన్నాడు.

"ర్గానీయరని నాకూ తెలుసు! నాకూ అదే నమ్మకం! ఇన్నిరోజుల వరకూ నా బుద్ధితోనే పనిచేశాను. ఇక ఆరోజులకు స్వస్తి చెప్పదామను కుంటున్నాను. ఆరోజులకు శలవు చెప్పి, నాకే విధమైన దారి దొరుకు తుందో,—నేనెక్కడికి చేరుతానో చూస్తాను." అన్నది.

విమలబాబు మాట్లాడలేదు.

"నాకీ బుద్ధిని ఎవరిచ్చారా? అని మీరాలోచిస్తున్నట్లున్నారు. ఎవరూ ఇవ్వలేదు. ఆనాడు నేను లేచి వెళ్లి వెరండాలో నిలుచుని చూస్తు న్నాను. రోడ్డు మలుపు తిరిగి మీకారు మాయమైంది. చూసేందుకేమీ లేకపోయినా, నామనసు మీ వెనకాలే వుంది. అది మీతోపాటు ఎంత దూరం వెళ్లిందో దానికి అంతనేదిలేదు. ఒంటరిగా గదిలోకివొచ్చి కూర్చు న్నాను. చిన్నతనంనుంచీ ఆనాటి వరకూ ఎన్నో సంగతులు గుర్తుకొచ్చి నయ్! అటువంటప్పుడు అకాత్తుగా మనసు ఏమన్నదో తెలుసా? 'సవితా! నీయవ్వనం ఎప్పుడో జారిపోయింది. ఆ అందం ఇప్పుడు లేదు. అయినప్ప టికీ ఆయన నీతో స్నేహం చేయాలను కుంటున్నాడంటే, అది వ్యామో హంకాదు. అదే—నిజమైన స్నేహం! సత్యమెప్పుడూ మోసం చేయదు. దానివల్ల నీకేమీ భయంలేదు. ఎవరికి అసత్యమైన రూపంవుండదో, వాళ్లె ప్పటికీ నీకు కళంకాన్ని ఆపాదించలేరు. ఇదిమాత్రంనమ్ము' అని అన్నది." అని చెప్పింది.

"నేను నీతో నిజమైనస్నేహం చేస్తున్నానని నువ్వు నమ్ముతావా కొత్త కోడలూ?—"

"అవును. నమ్మకముంది. లేకుంటే,—నాలో మునపటిలా రూపమూ, యవ్వనమూ, అందమూ ఏమీ లేనప్పుడు మీకు నా అవసరమేముంది?"

విమలబాబునవ్వి "నాచూపుల్లో నీరూపానికి ఎంతో విలువవుండవచ్చు. అసలు ప్రపంచంలో అందాన్ని నేను తక్కువగా అనుభవించలేదు. చూడ లేదుకూడాను" అన్నాడు.

సవితకూడా నవ్వి "మీరూ వింతమనుషులే! అంతకంటే ఇంకేం చెప్పను?" అన్నది.

"నువ్వుమాత్రం తక్కువదానివా కొత్తకోడలూ! ఆనాడు నువ్వు తొల గింపబడావు. ఇంత పెద్దగాయంతగిలి—దానితో బాధపడుతూ, మళ్ళీ అంత తొందరగానే నన్నెలా నమ్మావా? అని ఆలోచిస్తున్నాను."

"దెబ్బతగిలి బాధపడుతున్నమాట నిజమేకాని, మోసగించబడలేదు. పొగమంచుతో మునిగిన నా రోజులు అతివేగంగానే సాగిపోతున్నయ్. మిగిలిన జీవితపు రోజులుకూడా యిలానే గడపవచ్చు. జీవితాంతం ద్వీపాంతరవాసశిక్ష విధింపబడిన ఖైదీ జీవితం జైలు ఆవరణలో గడిచేవిధంగానే వుంది. కానీ, అకాత్తుగా గాలీ, వానా వచ్చి పొగమంచు విడిపోయింది. జైలుఆవరణ విరిగినట్లయింది. నేను తెలియని ప్రదేశంలోకివచ్చి నిలుచున్నాను. ఆ సమయంలో మీరెక్కణ్ణుంచోవచ్చి నాచేయిపట్టుకుని 'పద' అన్నారు. అయితే.—దీన్ని 'మోసం' అని నన్ననమంటారా—? నమ్మమంటారా ? సరే నేను మిమ్మల్నేమని పిలవమంటారో చెప్పండి ?"

"నా పేరుపెట్టి పిలవవొచ్చుగా ?"

"ఆవిధంగా పిలిచేందుకు నాకు నోరురాదు."

"చిన్నతనంలో నా చెల్లెలు నాకొక పేరుపెట్టింది. దానిక్కూడా ఒక కథవుంది. అయినా ఆ పేరుపెట్టి పిలవడంనీకు వికటంగా వుంటుందనుకుంటాను."

"ఏం పేరో చెప్పండి ? —పిలవగలనో లేదో, చూస్తాను."

"మావీధిలోనివాళ్లూ, తెలిసిన స్నేహితులూనన్ను 'దయామయా' అని పిలిచేవాళ్లు."

"ఆ పేరు మీకేవిధంగా వచ్చిందో ఆకథ నేను వినదలచుకోలేదు. అది నయం నేనూహించుకోగలను. ఆ పేరునాకు బాగానచ్చింది. యివాల్టినుంచీ మిమ్మల్ని 'దయామయా' అనే పిలుస్తాను."

"అలానే పిలు ! కానీ.—నేనడిగినదానికి జవాబు చెప్పనేలేదేం ?"

"ఏమని అడిగారు దయామయా ?"

"యింత తొందరగానమ్మి స్నేహమెలాచేశావు ?"

ఆమె ఒకక్షణంసేపు చూసి "స్నేహంచేస్తున్నానని మీతో చెప్పలేదు. మీరు నాబంధువులనీ, నేనుమిమ్మల్ని నమ్మాననీ—ఎవరితో స్నేహం చేస్తున్నానో వాళ్లవల్ల నాకేవిధమైన కళంకమూ రాదనీ అంటున్నాను."

మళ్లీ యిద్దరూ క్షణంసేపు మౌనంగా వున్నాక సవిత "నామాట విని మెదలకుండా వూరుకున్నారేం ?—ఏమీ చెప్పరేం ?" అని అడిగింది.

"చెప్పేందుకేముంది కోడలా! నువ్వే నిజమైనమాట చెప్పావు. తన స్నేహపాత్రులపైన ఏమనిషీ నిజంగా తన చేతులతో కళంకాన్ని చుట్టలేడు. వారివల్ల తనకెంత బాధ కలిగినా—విచారం కలిగినా, ఓర్పుతో సహించాలి."

"సహించడమే కాదు...మీరు విచారాన్ని అనుభవిస్తే—నేనూ అనుభవించినట్లే..."

"విచారాన్ని పొందడమే మంచిది కొత్తకోడలా! అయినప్పటికీ, ఒకవేళ విచారం పొందడమే కలిగినట్లయితే—ఆ సమయంలో అశుభంతో కూడిన కళంకపు దుఃఖమే యింతకన్నా ఎక్కువని అనుకోవాలి."

"దయామయా! ఈమాట మీకూ వర్తిస్తుంది."

"కాదు. నాకు వర్తించదు. అందుకు కారణం వుంది. నాహృదయంలో నువ్వు కళ్యాణమూర్తివి! కానీ,—నీముందు నా కా స్వరూపమే లేదు. నే నా విధంగా కాలేనుకూడా! కానీ,—ఆకారణంతో నిన్ను దోషిగా చూడను. అవమానం చేయను. అనేక కారణాలతో ప్రపంచమే యిలా వుంటుందని నాకు తెలుసు! నువు వచ్చాక నాగత జీవితంలోని తప్పులన్నీ అణగారిపోయి భవిష్యత్‌ను, ఉజ్వలంగా—ఎంతో శోభాయమానంగా వెలుగుతూ, కాంతోపేతంగా అన్నివేపులా వ్యాపించి నన్నెంతో మహత్తరంగా చేస్తాయ్!"

"మరి—నే నేమవుతాను."

"నువ్వా?" అని విమలబాబు క్షణంసేపు ఆలోచించి "ఆసంగతికూడా నాకు తెలుసు కొత్తకోడలా! యితరులకు నువు తుచ్ఛురాలుగా కనిపిస్తావు. వాళ్ళంతా నిన్ను లోభివని అంటారు. ఆమాటలు ఆలోచిస్తుంటేనే నాకు సిగ్గవుతూవుంది. కానీ,—వాళ్ళమాటల్లో ఒక్కటీ నిజం కాదనీ, ఆమాటలకూ నీకూ—కొన్ని మైళ్ళదూరంలో ఎంతో పైన వున్నావనీ నాకు నమ్మకంగా తెలుసు." అని అన్నాడు.

సవిత కళ్లు చెమ్మగిల్లినయ్! యిటువంటి పరిస్థితుల్లో కూడా ఏమని తన ప్రవర్తన గురించి అబద్ధమైన మాట అనకుండా వున్నాడో, ఆయన యందు భక్తి శ్రద్ధా కృతజ్ఞతలతో తలవొంచుకుని "దయామయా! మీ జీవితంలో పరిపూర్ణమైన సుఖాలు నేను తీసుకొస్తావనీ, మీరు నా కోసం అసుఖాన్ని

తీసుకోసారనే తలక్రిందులైన మాట లెప్పుడూ నిజంకావు ? — ఏమం టారు ?" అని అడిగింది.

"జవాబు నేను చెప్పేదేకాదు కొత్తకోడలూ ! నావొద్ద కేవలం నమ్మక మొకటే వుంది. నీదగ్గర కూడా ఏనాడన్నా ఈ నమ్మకమనేది నిజమైనప్పుడు మనసులోని విచారభారం పోతుంది. అప్పుడే ఈ ప్రశ్నకు నీకు జవాబు దొరుకుతుంది. అంతకు ముందు మాత్రం జవాబు దొరకదు."

"ఒకవేళ జవాబు దొరకదనుకోండి ! నా అనుమానం తీరదనుకోండి ! నాకూ మీకూ ఈ నమ్మకమే వేరువేరు విధాలుగా వెళ్తూవుంటే, — అప్పుడుకూడా మీరు నాబరువునే మోస్తుంటారా ?"

"నమ్మకం విపరీత విధాలుగా నడుస్తున్నా, నీమీద నేనెప్పటికీ నెపాన్ని వేయను. ఈనాడు నీబరువు భారమంతా ఐశ్వర్యంతో కూడు కుంది. ఒకవేళ ఎప్పుడన్నా, అలసట కలిగినట్లయితే—నీదగ్గర శెలవు కోరుకుంటాను. నాప్రార్థనను వొప్పుకోవాలి! బంధువులా నీదగ్గర వీడ్కోలు పుచ్చుకుంటాను. ఎక్కడైన కూడా ఉదాశీనరేఖగానీ, మాలిన్యపు చిహ్నం గానీ వొదిలిపెట్టి వెళ్లను. నీకుందీనాడు ప్రమాణం చేస్తున్నాను. కొత్త కోడలా !"

సవిత ఆయన ముఖంలోకి చూస్తు అచలంగా కూర్చుండి పోయింది. రెండుమూడు నిమిషాలు గడిచాక "ఏమిటి ఆలోచిస్తున్నావు ?" అని విమలబాబు అడిగాడు.

"ఇంత భయంకరమైన సమస్య ప్రపంచంలో ఎందుకని ఉత్పన్నమౌ తుందా? అని ఆలోచిస్తున్నాను. ఒకరిస్నేహానికీ, ప్రేమకూ హద్దులేక పోయినప్పుడు రెండోవారికి దాన్ని స్వీకరించే తావెందుకని కనిపించదు ?"

"వెదికితే దారికూడా కనిపిస్తుందికాని, అంతకుముందెప్పటికీ కనిపించదు. లేకుంటే, చీకట్లో చేతులతో తడుముకుంటూనే చివరివరకూ రావాల్సివుం టుంది. యిటువంటి పరీక్షలు ప్రపంచంలో నాకనేకసార్లు ఎదురైనయ్!"

"అయితే దారి దొరికిందా!"

"అవును! ఆప్రార్థనలో మోసమనేది లేదు. ఆదారే కనిపించింది."

"అంటే—ఏమిటి?"

"అంటే,—ఏకోరికలకు అనుమానమూ, దౌర్బల్యమూ వుండవో, ఆకోరికలను స్వీకరించేందుకు ఎవరూ వొప్పుకోరు. ఎవరికీ అశక్తి వుండదు? దీనికి రెండోపేరే నమ్మకం! ప్రపంచంలో నిజమైన నమ్మకం ఎప్పటికీ వ్యర్థమైపోదు కొత్తకోడలూ!"

"దయామయా! నేనేం చేయకపోయినా—చేసినా, మీరు కోరిదంలో విపరీతంగానీ, మోసంగానీలేవు. అటువంటప్పుడు నాముందవన్నీ ఏకారణంతో పనికిరాకుండా వ్యర్థమైపోయినయ్?"

"వ్యర్థంకాలేదు కొత్తకోడలూ! నిన్ను నేను మహత్తరమైనదాన్నిగా యుంచుకుని పొందాలనుకున్నాను. ఆవిధంగానే పొందాను. కానీ, సంపూర్ణంగా నిన్ను పొందలేదనిమాత్రం వొప్పుకుంటాను. అయినా—నా నమ్మకాన్ని ఈనాడుకూడా అదేవిధంగా వుంచుకున్నాను. లుబ్ధత్వంతో—దౌర్బల్యంతో ఒకవేళ దాన్ని నేను 'తుచ్ఛం' చేయకుండా వుంటే,—ఒకప్పుడన్నా నామనోభీష్టం నెరవేరుతుంది. ఆనాడే సంపూర్ణంగా నిన్ను పొందినవాడ నవుతాను. లాభం అనుభవిస్తున్నవాణ్ని ఈ ప్రపంచంలో ఎవరూ ఆ లాభంనుంచి తప్పించలేరు. వంచితుణ్నికూడా చేయలేరు. ఆఖరికి నువుకూడా తప్పించలేవు."

సవిత ఆశ్చర్యంతో చూస్తూవుంది. ఏది ఈనాటివరకూ అతనికి అసంభవమో,—అదిఒకనాడు ఏవిధంగా సంభవమవుతుందో ఆమె తెలుసుకోలేకపోయింది. దయామయునిముందు తలవొంచుకుని హృదయాన్ని ఎదిరించి వెళ్లగల త్రోవ కనిపించింది. కానీ,—స్వచ్ఛందంగా హృదయాన్ని విశాలం చేసుకుని నడిచేదారేదో ఆమెకు తెలియనేలేదు......

ఇంతలో శారద "రాఖాలు బాబుగారు వొచ్చారమ్మా?" అన్నది.

"రాఖా? ఎక్కడున్నాడు?"

"యిక్కడే నమ్మా." అని అంటూ రాఖాలు లోపలికివచ్చి కొత్తమ్మకు నమస్కరించి క్రిందపరిచిన తివాసీమీద కూర్చున్నాడు.

"తారకనాథుడు నన్ను తీసుకొనివెళ్లేందుకు వచ్చాడు నాయనా! రేపు ఉదయానే మేమంతా 'హరిన్ పురం' వెళ్తున్నాం! నీకీసంగతి తెలిసిందా—లేదా?" అని అడిగింది.

"శారద చెప్పగా—హఠాత్తుగా విన్నానమ్మా."

"అకస్మాత్తుగా ఏం నాయనా ? ఆమెతో, నేనే ముందుగా నీఅభిప్రాయం తీసికోమని చెప్పాను."

"శారద నా అభిప్రాయాన్ని మీకు చెప్పిందా ?"

"లేదు...తారకనాధుడు నీకు స్నేహితుడనీ, అతనిదగ్గరకు వెళ్ళేట్లయితే నీకేమీ కష్టముండదనీ అనుకున్నాను."

"నా యిష్టాయిష్టాలతోగానీ, అభిప్రాయ, అనభిప్రాయాలతో మీ కేమీ అవసరంలేదమ్మా ! నాకంటే ఆయనే మీ కెక్కువ హితైషి !"

ఈ మాటకు సవిత త్రుళ్ళిపడి "అంటే—దాని అర్థం ?" అని అడిగింది

"అమ్మా!—ఏంచెప్పను ? అన్నివిషయాలూ విడమరిచి చెప్పలేను. ఒకవేళ నోటితో విడమరిచి చెబితే 'ద్వంద్వార్థం' రావచ్చు! అందుకని నేనేమీ చెప్పను. కానీ,—నా అభిప్రాయంతో, అనభిప్రాయంతో—యిష్టాయిష్టాలతో మీరు వెళ్ళడం, వెళ్ళకపోవడం ఆధారపడివుంటే,—మీరు వెళ్ళకూడదనే నేనంటాను. అసలు కాకిష్టంలేదు."

సవిత ఆశ్చర్యంతో "అంతా సిద్ధమైంది నాయనా! నేను 'సరే' నని అనడంతోనే, పాపం వస్తువులన్నీ కొనేందుకు తారకనాధుడు బజారుకు వెళ్ళాడు. మాకోసమే అతనక్కడ ఎన్నో సౌకర్యాలుచేసి వొచ్చాడు. అటువంటప్పుడు ఏంచెప్పను? చెప్పేందుకు ఉపాయమేముంది నాయనా?" అని అడిగింది.

"ఉపాయంలేదని నాకూ తెలుసమ్మా, నా అభిప్రాయం తీసుకుని మీరు మీకర్తవ్యాన్ని నిశ్చయించుకోవలసిన అవసరంలేదు. అది మంచిదికూడా కాదు. నిన్న మీరు శారదతో 'పిల్లవాడు పెద్దవాడయ్యాక అతని అభిప్రాయం తీసుకుని పనిచేయా'లని అన్నారట. ఈ మీమాటను నే నెల్లప్పుడూ కృతజ్ఞతతో గుర్తుంచుకొంటాను. కానీ,—ఏ పిల్లవాడి జీవితమంతా, యితరుల బరువు భారాలు మోస్తూ గడిచిందో, ఆపిల్లవాడిప్పటికీ 'పెద్ద' వాడు కాలేదు. అతని వయసెప్పుడూ పెద్దదికాదు. యితరులకోసంకాదు, అమ్మకోసంకూడాకాదు. ఆ నేను పిల్లవాణ్ణేనమ్మా."

సవిత తలవొంచుకుని కూర్చుంది.

"మనసులో విచారించకమ్మా! అనాథులైన యితరుల భారాన్ని మోసే అదృష్టమే భగవంతుడు నా నుదుట వ్రాశాడు. మీరు వెళ్ళేప్పుడు ఏదైనా పని చెప్పినట్లయితే—అమ్మగారి ఆజ్ఞను ఏ నెపంతోనూ త్రోసిపుచ్చను." అని రాఘవులన్నాడు.

శారద ఇంతవరకూ అంతా వింటూ నిలుచుంది. అయినా—ఇప్పుడామె సహించలేక "మీ రెవరితో వుండి ఏం చేసినా ఫర్వాలేదు. కానీ;—అమ్మగారి నీ విధంగా ముళ్లతో గుచ్చడం మాత్రం న్యాయం కాదు" అన్నది.

సవిత కళ్లతో శారదను నివారించి "శారద అంటే అంతేనోయ్ నాయనా. కానీ,—అటువంటి మాటలు నానోటినుంచి బైటకురావు" అని అన్నది.

"మీ రెప్పటికీ శారద కాలేరమ్మా! శారదలాంటి వాళ్లను నేను చాలా మందిని చూశాను! వీళ్లంతా సమయానికి కటువుగా మాట్లాడడానికి కూడా వెనుదీయరు. ఈ విధంగా వీళ్ల కృతజ్ఞతా బరువును తేలిక చేసుకుంటారు. యిచ్చిపుచ్చుకోవడాలు సరిపోయాయని అనుకుంటారు."

సవిత తలవూపుతూ "కాదు నాయనా! నువ్వామె విషయంలో సరయినమాట అనలేదు. ప్రపంచంలో శారదలాంటి వాళ్లెంతోమంది లేరు." అన్నది.

శారద తలవొంచుకుని మెల్లిమెల్లిగా బైటకువెళ్లింది.

"తారక బాబుతో పోట్లాడావా నాయనా?"

"లేదమ్మా—అసలతను నాకు కనపడనేలేదు."

"మమ్మల్ని తీసుకవెళ్తానని నీతో చెప్పనేలేదా?—"

"చెప్పలేదు. రాలేదుకూడా! నాయింటికి రావడానికాయనకు తీరుబడి లేదని శారద అన్నది. సరే—ఆవిషయాన్నిక పోనీయండి. నేనిప్పుడే వెళ్లాలి... వెళ్లమంటారా?" అని లేచి నిలుచున్నాడు.

విమలబాబింతవరకూ ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడాయన సవితవేపు చూసి "నీ కొడుకుతో పరిచయం చేయించు కొత్తకోడలా! ఎంతసేపని మాయిద్దర్నీ అపరిచితుల్లా వుండమంటావు?" అని అడిగాడు.

"ఇతను నాకుమారుడు. యిదే యితని పరిచయం! కానీ,—మిమ్మల్నేమని పరిచయం చేయమంటారు? ఆసంగతి నాకిప్పటివరకూ తెలియనే తెలియదు."

"తెలుసుకున్న తర్వాత పరిచయంచేస్తావా ?"

"అప్పుడు తప్పకుండా చేస్తాను. నావిషయాలనుకునే చేసి ఇతనిదగ్గర దాపరికం వుంచను. నాకు నాదోషాలన్నిటితోనూ సేవతనికి తల్లినే!"

"చిన్నతనంలో...ప్రపంచంలో నాకు ఎవరూ లేనికాలంలో ఈమె నా కాశ్రయమిచ్చి పోషించింది. 'అమ్మా' అని పిలవడం నేర్పింది. అప్పట్నుంచీ నాకు తల్లిలానే వుంది. జీవితాంతంవరకూ నేను తల్లిలానే గుర్తుంచుకుంటాను." అని రాఘాలు కొత్తమ్మ కాళ్లు ముట్టుకున్నాడు.

"తారకబాబు వుంటున్న వూళ్ళో, మీకొత్తమ్మ కొన్నిరోజు లుండాలనుకుంది. ప్రస్తుతం ఈమెకిక్కడ బావుండదంలేదు. అందుకని నేనూ వెళ్ళమన్నాను. మరి—నీకిష్టమేనా ?" అని విమలబాబు అడిగాడు.

"నాకిష్టమే."

"నిజంచెప్పు రాజా ! నీకిష్టంలేకుంటే వీళ్లు వెళ్ళరట! నేను వద్దంటాను."

"మీరు వొద్దంటే వొప్పుకుంటారా ?"

"కొత్తకోడలు ఆవిధంగానే ప్రతిజ్ఞ చేసింది" అని విమలబాబు నవ్వాడు.

పవిత్ర వెంటనే "అవును. మీ ఆదేశాన్ని ఎప్పుడూ కాదనను." అన్నది.

ఆమాట వినడంతోనే రాఘాలు చూపులు కొంచెం ఎర్రబడిన మాట నిజమే కానీ,—వెంటనే శాంత పరుచుకుని "సరే—మీకేది మంచిదైతే అవిధంగానే చేయండి. నాకేమీ అడ్డంకిలేదు కొత్తమ్మా !" అని క్రిందకు దిగివచ్చాడు.

క్రిందిభాగంలో దారిపక్కనే శారద నిలుచునివుందల్లా, ఎదుటికివచ్చి "ఒకసారి మాయింటికి రావాలి దేవతా !" అని అడిగింది.

"ఎందుకూ !—"

"శారదలను ఎంతోచుందని చూశావని అన్నారు. మీతో వాళ్ళను పరిచయం చేసుకుంటాను."

"పరిచయంచేసుకుని ఏంచేస్తావు ?"

"మీహృదయంలో స్త్రీలమీద తిరస్కారముంది. కృతజ్ఞతాఋణం వాళ్ళేమిచ్చి తీర్చుకుంటారో దగ్గరకూర్చుని ఆ కథంతా వింటాను."

"కథ చెప్పేందుకు నాకిప్పుడు తీరుబడిలేదు. నాకింకా పనులున్నయ్."

"నాకూ పనుంది! ఈనాడు మీరు మాయింటికి రాకుంటే, రేపన్నా శారదలాంటివాళ్ళు అసలు లేరనీ, ప్రపంచంలో వున్న శారదల్లా ఒక్కతే ననీ తెలుసుకుంటారు."

ఆమె కంఠంలోని పరివర్తనాన్ని విని రాఖాలు నిశ్శబ్దుడయ్యాడు. అటువంటప్పుడు ఆమె చనిపోబోయిన రోజులు గుర్తొచ్చినయ్!

"ఏమంటారు?"

"ఏమంతా అలావుంచు! పద! ముందు మీయింటికే వస్తాను."

15

శారద యింట్లో రాఖాలు మంచంమీద కూర్చుని "నన్నెందుకు పిలుచుకు వచ్చావు?" అని అడిగాడు.

"వెళ్ళేముందు ఒకసారి మీ పాదధూళి యింట్లో పడుతుందని పిలిచాను."

"ఆపనికాస్తా అయిపోయింది. మరి, యిక నేను వెళ్ళనా?"

"అంత తొందరా? రెండుమూడు మాటలు మాట్లాడుకునే వ్యవధి కూడా ఇవ్వరా?"

"ఆ రెండుమాటలూ నువు వెయ్యిసార్లు చెప్పావు శారదా? "నా ప్రాణాలు రక్షించావు దేవతా? యిరవైఅయిదు రూపాయలిచ్చి పళ్ళూ, ఊళ్ళూ, బిస్కత్తూ కొని యిచ్చారు. కొత్తమ్మతో చెప్పి అద్దెను తీయించారు. మీకు నేను కృతజ్ఞతతో వుంటాను. బ్రతికున్నంతకాలం మీఋణాన్ని తీర్చుకోలేను." యివేమాటలుకదూ శారదా? ఈమాటల్లో కొత్తదనమేమీలేదు. అయినప్పటికీ వెళ్ళేముందు యింకొకసారి అనాలని వుంటే అను! కానీ, దయవుంచి తొందర తొందరగా అను! నాకు తీరుబడిలేదు."

"ఈమాటలు కొత్తవి కాకపోయినా తియ్యగానేవుంటయ్! ఎన్నిమార్లు విన్నా పాతవి కావు, అంతేకదూ దేవతా ?"

"ఆ...నిజమే! తియ్యనిమాటలు నీనోటినుంచి యింకా తియ్యగా వుంటయ్. నేనేమీ కాదనను. తీరుబడివుంటే కూర్చుని వినేవాణ్ణి! కానీ,—కాలం మన అధికారంలో వుండదు. అందుకనే యిప్పుడు వెళ్తాను."

"వెళ్ళి వంట చేసుకుంటారా?—"

"అవును."

"తరువాత తిని పడుకుంటారు కామోలు ?"

"ఊఁ—!"

"ఆ తరువాత కళ్ళు మూసుకోరు. మంచంమీద పడుకుని ఒకపక్కకు వొత్తిగిలుతుంటారు. అంతేనా దేవతా ?"

"ఆసంగతి నీకెవరు చెప్పారు ?"

"ఎవరు చెప్పారో తెలుసా? ప్రపంచంలో ఏ కాగద ఒంటరిగావుందో, ఆ మెంతప్ప యింకెవరూ కాదు."

"అలాఅయితే ఆఒంటరి కాగదే నీకు తప్పుచెప్పి వుండొచ్చు...మంచం మీద పడుకుని అటూయిటూ పొరలాడేంతతప్పు నేనేం చేయలేదు. నేను పడుకుంటున్నాను. నిద్రపోతున్నాను. ఈవిషయంలో నువ్వేమీ విచారించాల్సిన అవసరం లేదు."

"సరే, యిక విచారించనులేండి! మీమాటే ఒప్పుకుంటాను. కానీ,—నాకు నిద్రపట్టడంలేదు. రాత్రంతా మెలుకునే వుండవలసి వొస్తుంది... మరి నేనేంతప్పుచేశానని?—"

"ఆసంగతి నీకే తెలియాలి—."

"మీకు తెలియదా!—"

"తెలియదు. ప్రపంచంలో ఎక్కడ ఎవరికి నిద్రరావడంలేదో తెలుసుకోవడం అంత తేలికయినపనికాదు. తెలుసుకునేందుకు తీరుబడికూడా లేదు."

"తీరుబడిలేదా?" అని శారద ఒక క్షణంసేపు నీరసంగావుండి అతరు వాత కిలకిలమంటూనవ్వి "నగే-దేవతా! మీరింత పిరికివాళ్లేమిటి? శారదా! నువ్వు 'హారిన్‌పురం' వెళ్లడం నాకిష్టంలేదని ఎందుకనగూడదు? కొత్తమ్మకు యిష్టముంటే ఆమె వెళ్లవచ్చుకానీ, నువు వెళ్లకూడదనీ చెప్పగూడదా? ఆమాట చెప్పేందుకే కష్టమా?—" అని అడిగింది.

జవాబు ఏం చెప్పాలో రాఘాలు ఆలోచించలేకపోయాడు. కొంచెం సేపటివరకూ వూరుకుని "మీరు వెళ్లేందుకు అంతా సిద్ధపడుచున్నప్పుడు నేనెందుకు ఆటంకం కలిగించాలి?" అని అడిగాడు.

"నేను వెళ్లడం మీకిష్టంలేదు గనుక! అన్నిటికంటే మించినకారణం యిదే దేవతా!"

"కాదు ఎవరో ఒక మనిషిని నిషేధించడం ఒక కారణం కానేకాదు. అసలునిన్ను వొద్దనడానికి నాకధికారమేముంది?"

"మీకధికారం వుంది. నోరువిప్పి ఒకసారి 'శారదా! నువు 'హారిన్‌పురం' వెళ్లొద్దు' అని చెప్పండి!"

"లేదు. అటువంటి అన్యాయపూర్వకమైన అధికారాన్ని నేనెవరిమీదా ప్రయోగించను."

"కోపంతో అంటున్నారా?"

"లేదు... నేను నిజమే చెబుతున్నాను."

క్షణంసేపు శారద ఆయన ముఖంలోకి చూసి "కాదు...యిదినిజంకాదు. ఏవిధంగానూ, ఎప్పటికీ నిజంకాదు. నన్ను వెళ్ళవద్దని అనండి దేవతా! నేను అమ్మగారి దగ్గరకువెళ్లి 'హారిన్ పురం' రాలేననీ, రాఘాలు బాబు నిషేధం పెడుతున్నారనీ చెప్పివస్తాను." అన్నది.

మూర్ఖుడిలా రాఘాలు "నేనునిన్ను వొద్దనలేను శారదా! ఆ అధికారం నాకులేదు." అని అన్నాడు.

"అధికారం వున్నది. కానీ—యిన్నిరోజులనుంచీ మీరు ఇతరుల అధికారాన్ని నిర్వహిస్తూ నిర్వహిస్తూ, యిప్పుడా అధికారం చేసేశక్తి పోగొట్టుకున్నట్లు లేదని అంటున్నారు. మిమ్మల్ని మీరే నమ్మడం లేదు. ఒక మనిషి తనహక్కును నిర్ణయించుకునేందుకు ఏవిధంగా భయపడతాడో, ఆ విధంగానే అతని సంపూర్ణజీవితం యితరులహక్కును నాశనం చేయడం

లోనే గడపుతాడు. మీ మేలుకోరే ఈ శారద మాటల్ని నమ్మండి. మూట గట్టుకోండి!"

"ఇవన్నీ నువెవరితో చెబుతున్నావు! నాతో నేనా?—"

"అవును. మీతోనే!"

"సరే—నీమాటల్ని మూటకట్టుకుంటున్నాను కానీ, నిన్నొకటి అడుగుతాను. నిన్ను వొద్దన్నందువల్ల నాకువచ్చే లాభమేమిటి? ఆవిషయం నాకు సరిగ్గా చెప్పావంటే, ఈమారు నిన్ను తప్పక వద్దంటాను."

"ప్రపంచంలో స్వేచ్ఛగా మీకు వశమైవుండే వ్యక్తి ఒకతెఉంది. అసలు—నిజమైన విషయాన్ని తెలుసుకునేందుక్కూడా, మీకు ఇష్టం లేదా!"

"ఆ నిజం తెలుసుకున్నంతమాత్రంలో ఏమవుతుంది!"

"బహుశా వుండకపోవచ్చు. నేనుకూడా ఈసంగతిని గురించి తెలుసు కోవాల్సొటుంది. ఆయినప్పటికీ కారణం లేకుండానే, యింత నిర్ధయులు కావడం మానవులకు మంచిదికాదనీ, తెలివితేటలుకావనీ చెప్పాల్సొంటుంది దేవతా!"

"ఆసంగతి నాకూ తెలుసు! కానీ, కారణం లేకుండానే అతికోమల మవడంకూడా నా స్వభావంకాదు." అని కొంచెంసేపు మెదలకుండా వూరుకుని, ధ్వనిని కఠినంగా మార్చుకుని "చూడు శారదా! ఆసుపత్రిలో ఏనాడు నీకు తిరిగి ప్రాణంవచ్చిందో—ఏనాడు నువ్వు ఆరోగ్యవంతురాలి వయావో, ఆసంగతి నీకింకా గుర్తుందా! నువ్వేదో చదవగలవనీ, వ్రాయ గలవనీ నమ్మకంగా మోసంచేసి ప్రకటించావు. పల్లెటూళ్ళో పుట్టాననీ, బీదవారికోడల్ననీ చెప్పావు. నేనే రక్షించకుండావుంటే, నన్ను రక్షించే వారె లేరనిచెప్పావు...నీమాటలకి నిన్ను నమ్మకుండా వుండలేకపోయాను. ఆనాడు నాకున్న సామర్థ్యాన్నంతా వినియోగించాను. కానీ,—ఈనాడు అవన్నీ ఎగతాళికనువులుగా మారిపోయినయ్! తిరస్కారంతో వాటి నన్నిటినీ దూరంచేసి పారవేశావు. ఈనాడు నీముందు విమలబాబున్నాడు. ఆయన ఐశ్వర్యానికి అంతులేదు. తారకనాథుడూ, కొత్తమ్మకూడా దొరికారు. ఆనాటి ధగ్నాకలేవంకూడా మాయమైనట్లుంది! యింతమోసం చేయడమే మొచ్చింది శారదా!"

తనమీద వేస్తున్న ఆరోపాల్ని విని శారద చైతన్యంతప్పినదానిలా "ఆ నామాటల్లో అబద్ధం వుంది కానీ,—'పాపం' లేదు. అదికూడా కేవలం ఆడదాన్ని కావడంవల్లనే!—ఆడదాని సిగ్గు కప్పేందుకే! ఎప్పుడైతే దాన్ని మీరు 'ప్రేమ...చరిత్ర' అని అనుకుని పొరపాటు బడ్డారో, అప్పుడిక మిమ్మల్ని మళ్లీ భిక్ష మడగను. నిన్న అమ్మ వస్తువులుకొనమని కొంత డబ్బిచ్చింది. కానీ, నేనేమీ కొనలేదు. మీరు నాకిచ్చినడబ్బును తిరిగి యివ్వమంటారా?" అని అడిగింది.

రాఖాలు కఠినంగా "నీయిష్టం! కానీ, డబ్బు తిరిగి యిస్తే చాలామంచిదే అవుతుంది. నేనంతగొప్పవాణ్ణి కాను శారదా! బీదవాణ్ణే. నీకు తెలుసుగా?" అని అన్నాడు.

శారద దిండ్లక్రిందనుంచి రుమాలులో కట్టిన పైకంతీసి, లెక్కపెట్టి రాఖాలుచేతిలోపెట్టి "యివిగో తీసుకోండి! అయినా—ఈపైకం తిరిగి యిచ్చేసినంతమాత్రంలో మీఋణంతీరిపోతుందనుకు నేంత మూర్ఖురాలినికాను! అలా అనకోనకూడదా!...కానీ, ఏ అపరాధం లేని నాకు ఈనాడు మీరు విధించిన శిక్షా, ఈఅన్యాయమూ—మిమ్మల్నెపుడో ఒకప్పుడు బాధిస్తుంది. అటువంటప్పుడు ఆకష్టంలో మీరేవిధంగానూ, అభివృద్ధి పొందలేరని మాత్రం ఇప్పుడే చెబుతున్నాను." అని అన్నది.

"యింకా ఏమన్నా చెబుతావా?"

"లేదు—"

"అయితే చాలారాత్రయింది. యిక వెళ్ళనా?—"

శారద నమస్కరించేందుకు ఆయన పాదాలమీద 'వొంగి' ఏడ్చింది. ఆతరువాత కన్నీళ్ళు తుడుచుకుని లేచి నిలుచుంది.

"వెళ్తున్నాను—"

"వెళ్ళండి."

రాఖాలు దారిలోకివచ్చి నిలుచుని, యిప్పుడిప్పుడే ఏమనిషీ చేయకూడని పనీ, యింతటి అవమానమూ, గౌరవమూచేసి వచ్చిందెందుకో ఆలోచించలేక పోయాడు. ఈ ద్వేషమంతా ఎందుకు? శారద ఏంచేసింది? ఏవిధంగా శారద తప్పును చూపించలేకపోయాడో, ఆవిధంగానే తన హృదయంలోని-

వ్యాలకూడా ఎక్కడ వుండుతూవుందో, గ్రహించుకోలేక పోయాడు. హృదయం మాటిమాటికీ గాయపడుతూ శారద చాలామంచిది! శారద బుద్ధిమంతురాలు!" అని అంటూవుంది. శారదరూపం, సహజంగా కని పించదు. శారద తనముందు తన కృతజ్ఞతను—ఎన్నోసార్లు వెలిబుచ్చింది. కాళ్ళమీద తలపెట్టికూడా ఈనాడు ఆవిషయం చెప్పడంలో ఆలస్యం చేయలేదు.

ఆమె మాటిమాటికీ ఏదో సంకేతంచేస్తూ చెబుతూనేవుంది. ఈసంకేతం లోని అర్థం కేవలం కృతజ్ఞత కాకపోవచ్చు. యింతకంటే మహత్తరమైనది కావచ్చు! ఆఖరికి అది ప్రణయంగూడా కావొచ్చు! హృదయమెందుకో అనుమానంతో వూగిసలాడుతూవుంది. ఎన్నోమార్లు ఎంతోమంది స్త్రీల సంపర్కంలోకి వచ్చాడు. కానీ,—ఏనాడూ, ఏస్త్రీకూడా తనమీద ప్రేమ అనే మధురమైన చూపులతో చూసిందేమోనని ఆలోచించాడు. అవొన్నువ్వూ—అపరికల్పనా ఎంతో అసంభవంగా కనిపించింది; ఈ నా డిప్పుడది 'సంభవం' అనే మెట్టుకు ఎంతో దూరానికి జరిగికూర్చుంది. ఈనాడు ఆవన్నువ్వనే శారద తనకు యివ్వాలని అనుకున్నదా! మరి తను దాన్నేవిధంగా పుచ్చుకోగలుగుతాడు? శారద విధవ! శారద ద్రోహి! కులత్యాగిని! ఆ ప్రేమలో గౌరవం లేదు. సన్మానం లేదు. తనను పేదవాడని అనుకుందేమో! అయితే అందుకని పేదతనమంతా తన నెత్తినే రుద్దుకోవాలా? అన్నంలేదు. లేకపోయినంతమాత్రంతో దోవంట పడివున్న ఎంగిలాకుల్లోంచి ఏరుకుని తినాలా? యిదెప్పటికీ జరుగదు. యిలా కానేకాదు. యిది అసంభవం...!

అయినప్పటికీ మనసులో మధనపడుతూనేవుంది. హృదయంలో ఎవరో ప్రవేశించాలనుకుంటున్నారు. పైకెలావున్నా, శారదహృదయంలో తను మొదటిరోజుల్లో సోపానం సంపాయించుకోగలిగాడు. ఆమె విచారధారలు న్యాయశాస్త్రమనే పుస్తకాల్లో వ్రాసుంటాయా? ఏపిల్లల సంపర్కంలో అతని జీవితం గడిచిందో, వాళ్ళందరితోనూ శారదను సరిపోల్చగలమా? కపటం, కుచ్ఛితంలేని ఆడదాని మహిమా మూర్తి వెదకినా ఎక్కడన్నా కనబడుతుందా? అటువంటి శారదను అవమానంచేసి వచ్చాడు.

యింటికి తిరిగివచ్చేప్పటికి ముసలిపనిమనిషి కూర్చునివుంది. ఆశ్చర్యంతో "నువ్వింకా వెళ్ళలేదా?" అని అడిగాడు.

"లేదు. మీ రప్పుడేమీ తినలేదు. యిప్పుడు నేనంతా సరిచేసుంచాను. అటుకూరా, కూరగాయలూ తెచ్చాను. మీరు వండుకుని తిన్నతర్వాత ఇంటికి వెళ్తాను."

పొద్దున నిజంగా రాఘవులు ఏమీ తినలేదు. కానీ, ఆసంగతి రాఘవులుకు గుర్తులేదు...యింతకుముందెన్నోసార్లు ఈవిధంగానే జరిగింది......అటువంటప్పుడు ఉదయానికి బదులుగా సాయంత్రం ఈ పనిమనిషే అన్నీ సిద్ధం చేసింది. యిదేమంత కొత్తవిషయం కాదు. అయినప్పటికీ ఈమాట వినడంతోనే రాఘవులు కళ్లు చెమ్మగిల్లినయ్! "నువ్వు పెద్దదానివైపోయావు అమ్మమ్మా! ఈ ముసలితనంలో నాకోసం యింత కష్టపడుతూ ఎదురు చూస్తూ కూర్చున్నావు...—ఒకవేళ నువ్వు చనిపోతే నాకెంత కష్టమో ఆలోచించు. ఈ నిజాలు మంచిచెడలుగానీ, సంగతి సందర్భాలుగానీ కనుక్కునేవాళ్లు ప్రపంచంలో ఎవరూ లేరు." అన్నాడు.

ఈ కరుణాపూరిత వేదనాపూర్వకమైన మాటలకు పనిమనిషి కూడా ఏడ్చి "నిజమే నాయనా! నేను పెద్దదానినై పోయాను. ఎప్పుడో ఒకనాడు చనిపోతాను. ఈ విషయం చెప్పుకుని నేనెన్నోసార్లు మొత్తుకున్నాను కూడా!—కానీ, మీరు నామాటలు చెవిపెట్టలేదు. నవ్వుతాలనుకున్నావు. యిక నేనొక్కటికూడా వినను. మీరు పెళ్ళిచేసుకునే తీరాలి బ్రతికున్న రెండురోజులైనా కళ్ళతో చూసిమరీ చనిపోతాను...లేకపోతే, —నా మనసుకు సంతోషం వుండదు." అన్నది.

రాఘవులునవ్వి "నాకిల్లూవాకిలీ లేదు. తల్లీదండ్రీ లేరు. నావాళ్లని చెప్పుకునే వాళ్లుకూడా లేరు. నెలకు వందా రెండువందలువచ్చే నౌకరికూడా లేదు...అటువంటప్పుడు నాకెవరు తమ పిల్లనిస్తారు?" అని అడిగాడు.

"బాగానేవుంది! పిల్లకోసం విచారం దేనికి? ఒకసారి మీరు 'సరే' అని అన్నారంటే, ఒకరుకాదు పదిమంది పిల్లలుగలతండ్రులువచ్చి యిక్కడ వాలుతారు."

"అయితే అమ్మమ్మా! నువ్వే ఎవరినన్నా చూడరాదూ?"

"నేను చేయలేకనా—మీరడుగుతారేది! నాకు తెలిసిన వాళ్ళెంతోమంది వున్నారు. నేను రేపే వాళ్ళకు ఈపనికి పురమాయిస్తాను."

రాఘాలు నవ్వుతూ "ఈపనికి ఒకమనిషిని పురమాయించి పెట్టేమాట నిజమేకాని,—యిక్కడికి వొచ్చిన కోడలు తినేదేమిటి?—నీళ్లు తాగి వుంటుందా ఏమిటి?" అని అడిగాడు.

"నీళ్లెందుకు తాగి వుంటుంది? కాపురం చేసుకుంటున్న పిల్లలు ఏం తింటుంటారో ఆమెకూడా అదే తింటుంది. ఆ విషయాన్ని గురించి మీరేమీ విచారించకండి. పుట్టించినవాడు కడుపునింపి పోషించేందుకు కూడా చూస్తాడు."

"ఈమాట మా తాత ముత్తాతలకాలం నాటిది. ప్రస్తుతం ఈమాటను ఎవరూ నమ్మరు." అని రాఘాలు మళ్ళీ నవ్వి వంటపనిలో నిమగ్నుడయాడు.

కుక్కరులో వంటచేసుకునేవాడు. ఆడంబరప్రియుడు. చిన్నదీ, పెద్దదీ మధ్యస్థంగా వుండేదీ మొదలైన రకాలన్నీ ఆయనవద్ద వున్నాయి! ఇవాళ పెద్ద కుక్కర్‌లో వంటచేయాలనుకున్నాడు. యిన్నిరోజులనుంచీ పని చేస్తున్న ఈమెకుకూడా యిది అభ్యాసమైపోయింది. ఎవ్వరూ చెప్పవలసిన అవసరమే లేకపోయింది.

అన్నీ తయారుచేసి యింటికి వెళ్లబోతూ—"నేను ఉదయం వచ్చి చూసేప్పటికి అన్నీ అలానే వున్నట్లయితే—నాకు కోపంవస్తుంది తెలుసా!" అని చెప్పింది.

"అలానేలే అమ్మమ్మా! నేను కడుపునిండా తింటాను! ఏంచేసినా—నీకుమాత్రం విచారం కలిగించను."

పనిమనిషి వెళ్ళిపోయింది. రాఘాలువచ్చి పడకకుర్చీలో కూర్చున్నాడు. భోజనం తయారయేందుకు యింకా ఒకగంట అలక్ష్యముంది. ఈ కాలం గడిపేందుకు ఆయన ఒక పుస్తకాన్ని తీసుకున్నాడు. అయినా—మనసేవిధంగానూ, చదవడంలో నిమగ్నం కాలేకపోయింది. అటూ ఇటూ తిరిగి శారద వద్దకే పరుగెడుతూవుంది. తనలో తానే కారణంలేని ఒక అస్థైర్యాన్ని కలిగించుకుంటూ, తనను తాను సమాధానించుకోలేకపోతున్నాడు. హృదయంలోని జ్వాలా—కోపం—క్షోభా, మాటిమాటికీ బయటికిరావాలనుకుంటున్నాయి! శారదకు ఇవన్నీ తెలుసు! ఈవిధంగా తనను తాను ఇతరుల కెందుకు పట్టించుకోవాలి! తనకు తాను ఇతరులముందు తుచ్ఛంగా,

ఎందుకు చేసుకోవాలి ?—ఆలోచిస్తున్నకొద్దీ మనసంతో సిగ్గుపడ్డది. ఈ దృశ్యమంతా తుడిచివేయాలనీ, మరిచిపోవాలనీ ప్రయత్నించాడు.

తన జీవితగాథ శారద యింతవరకూ ఎవరికీ చెప్పలేదు. తన జీవిత విశేషాన్ని రాఘాలుకు చెప్పింది. ఈ కపటంలేని మోసంలేని విశ్వాసానికి ఆమె రాఘాలునుంచి ప్రతిఫలం ఏంతీసుకుంది ?— కేవలం తనమీద అశ్రద్ధా, జాలీ, కరుణా—దయాలేని మోసమే అనుభవించింది. యింతకూ శారద తన కేవిధమైన నమ్మంకలిగించింది ? తను చెప్పినమాటల కేమీ జవాబుచెప్పకుండానే మూకీభావం వహించి, అన్నీ సహిస్తూ వూరుకుంది. ఏ ఉపాయమూ లేని ఆమె అవమానం యింతకాలానికి తిరిగివొచ్చి, తననే తిరిగి అవమానం చేస్తుందని అతననుకోలేదు. ఉద్రేకంతో రాఘాలు కుర్చీలోనుంచి లేచి "అన్నం గిన్నం పోలేపోయింది. యిప్పుడే వెళ్ళి ఆమెను క్షమించమని కోరుతాను. నా హృదయంలో ఎక్కడ జ్వాల పడుతుందో ఎక్కడ వ్యథకలుగుతుందో, నాకే తెలియడంలేదు శారదా ! నీతోయిందివరకు అన్నమాట లేవీ నిజంకావు శారదా ! అవన్నీ అబద్ధాలే" అని చెబుదామనుకున్నాడు.

కుక్కరులో అన్నం తుకతుకమంటూ వుంది. యింట్లో దీపాలు వెలిగించి రాఘాలు దుప్పటికప్పుకుని, యింటికి తాళంవేసి గబగబా బైటికి వచ్చాడు.

శారద యింటికిచేరేందుకు ఆయన కెక్కువ ఆలస్యంకాలేదు. తిన్నగా శారద గదపదగ్గరికి వెళ్ళేసరికి తాళంవేసివుంది. పైకివెళ్ళాడు. ఎదురు బొదురుగా విమలబాబూ, కోత్తమ్మ కూర్చుని మాట్లాడుకుంటున్నారు. రాఘాలును చూడడంతోనే ఆశ్చర్యంతో "నువ్వింకా యిక్కడేవున్నావా రాజా ?" అని కోత్తమ్మ అడిగింది.

"లేదమ్మా—యింటికివెళ్ళాను."

"మరి తిరిగివొచ్చావా ?—ఎందుకు ?"

వెంటనే జవాబుచెప్పేందుకు రాఘాలు కేమీ పాలుపోలేదు. కొంచెం సేపు ఆలోచించి "యిన్నిరోజాలనుంచీ తారకనాథునితో కలవనేలేదు. ఒకసారి కలుసుకుని మాట్లాడుదామని వచ్చాను. లేపు తీసుబడివుంటుందో వుండదో చెప్పలేవమ్మా !" అన్నాడు.

"అవును. మేముకూడా రేపు ఉదయానే బయల్దేరతాము."

"తారకనాథుడు బజారునుంచి తిరిగివొచ్చాడా?" అని విమలబాబు అడిగాడు.

"యింకారాలేదు. నాకోసం ఏమేమిటో కొంటూ తిరుగుతూ ఉన్నట్లుంది."

"తన అతిథి సామాన్యవ్యక్తి కాదని అతనికి బాగా తెలుసు! తన విధిని అతను నెర వేర్చుకోవడం పరిపాటే!"

"అసలు మిమ్మల్నే ముందు కలుసుకుని వస్తువులలిస్టు వ్రాయిద్దామను కున్నాడు."

ఆమాటవిని విమలబాబు "నేనువ్రాసిన లిస్టు అతనువ్రాసినలిస్టు కెలా సరిపోతుంది కొత్తకోడలా?" అని అడిగాడు.

ఈ చర్చలో రాఘాలు భాగంపంచుకోలేదు. ఒక్క గడియసేపు ఊరు కుని "శారద కనపడదేమమ్మా?" అని అడిగాడు.

"ఈనాడు ఆమె ఇంట్లో వుంటుందా? తారకునికి వంటచేస్తూ వుంది. వంట మహారాజును కాదని మధ్యాహ్నంనుంచే వంట ప్రయత్నాల్లో మునిగివుంది. ఎన్నిరకాల వంటలు చేసిందో లెక్కలేదు."

"నన్నుకూడా భోజనానికి వుండమనిచెప్పింది కొత్తకోడలా?" అని విమలబాబు అన్నాడు.

"మిమ్మల్నికూడా ఆహ్వానించిందా?"

"అవును. కానీ, నువెప్పుడూ నన్ను భోజనానికి వుండమనలేదు. ఇవాళ శారద నన్ను వొదలదు."

"అందుకనే ఇంతసేపు వున్నారన్నమాట!—నేనింకా నాతో మాట్లాడుతూ కూర్చున్నారను కున్నాను."

"అబద్ధం పట్టుబడినాక, ముల్లుతో పొడిచి బాధించడంవల్ల పాపం వస్తుంది."

రాఘాలు ముఖం తిప్పుతున్నాడు. ఈ పరిహాసంవల్ల అతనికి వొళ్లు మండింది.

"శారద నిన్ను భోజనానికి పిలవలేదా—రాజా ?" అని సవిత అడిగింది.

"లేదమ్మా"

"అయితే మరిచిపోయి వుంటుంది." అని శారదను పిలిచి ఆమె వచ్చాక "శారదా ! నువ్వు రాజును భోజనానికి పిలవలేదా ?" అని అడిగింది.

"లేదమ్మా—చెప్పలేదు."

"ఎందుకు పిలవలేదు ? మరిచిపోయావా ? అసలు ఆ సంగతి మనసులో లేదా ?"

శారద మాట్లాడలేదు.

"మనసులో లేనట్లుంది నాయనా ! అయినా—యిదికూడా మంచిపని కాదు."

"మనసులో లేకపోవడం దౌర్భాగ్యమమ్మా ! నేను దాన్ని మంచనికానీ, చెడనికానీ అనలేను 'యింటికి వెళ్లే వంటచేసుకుంటూరా?' అని శారద అడిగింది. నేను అవునని అన్నాను. తరువాత 'తింటారుకదూ ?' అని అడిగింది అందుకూ అవునన్నాను. ఆమాట వినికూడా భోజనానికి వుండమనలేదు. కానీ, మనసులోలేకపోవడం — న్యాయాన్యాయాల్లోలేదు. చికిత్సలో వుందనిమాత్రం తెలుసుకోమ్మా" అని రాఘవులు నీరసంగా నవ్వేందుకు ప్రయత్నించాడు.

ఏమని అనాలో శారదకు పాలుపోలేదు. ఆవిధంగానే శారద మూకీభావం వహించి వూరుకుంది.

యిది అన్యాయమని రాఘవులనుకున్నాడు. అతనిమాట అబద్ధంకాకపోయినా, అబద్ధంకన్నా చమత్కారంగావుంది. అయినా వూరుకోలేక "తారకనాథుడు యిక్కడికి వచ్చికూడా నన్ను కలుసుకోలేకపోయాడు. ఆయనకు తీరుబడేలేదని శారద అంటూవుంది. అది నిజమే కావొచ్చు ! అందుకని నేనే ఆయన్ని కలుసుకుందామని వచ్చాను. యింకా భోజనం కూడా చేయలేదమ్మా ?" అని కొంచెంసేపాగి "తారకనాథుడు నన్నేవగించుకుంటాడని శారదకు తెలుసు! నాతోపాటు కూర్చుని భోజనం

చేసేందు కాయనకు కష్టంగా వుండవచ్చు! నేను కోపంతోనూ—దురుద్దేశం తోనూ అనడం లేదమ్మా! తారకనాథుడు ఈయింటికి అతిథి. అందుకని ముందాయన సుఖాన్ని, గౌరవాన్ని చూడాలి" అని అన్నాడు.

శారద అలానే నిశ్శబ్దంగా వుంది. సవిత వ్యాకులపాటుతో "తారక నాథుడు అతిథే కాని, నువ్వీయింటి పిల్లవాడివిరాజా! నేనెవరికీకూడా కష్టాన్ని కలిగించనురాజా! కానీ, నువ్వీనాడు నాతోపాటు కూర్చుని భోజనం చేయాలి" అని అన్నది.

రాఖాలు అడ్డంగా తలవూపుతూ "కాదమ్మా! అలా ఎప్పటికీ కాదు. నాముసలిదానీది బాగావుండాలి! నాకుక్కర్ సరిగ్గావుంటే, అందులో వండుతున్న భోజనమే నాకమృతం! గొప్పవారి విందు భోజనాలమీద నాకు ఆశలేదమ్మా" అన్నాడు.

"ఆశ అనికాదు నాయనా! నువ్వొకళ్ళే భోజనం చేయకుండా వుంటే నావిచారానికి అంతుండదు."

"నేను చెప్పవలసినమాటే చెప్పానమ్మా! నేను తినకపోయినంత మాత్రంలో విచారించేవాళ్ళెవరూ లేరు. మీకెందుకంత విచారం? ఎవరి వల్లకూడా మీకు విచారంవుండదు...యిదే మీస్వభావం!''

కష్టంతోనూ—విస్మయంతోనూ సవిత "యిలా మాట్లాడుతావేం నాయనా?" అని అడిగింది.

"ఎవ్వరూ అనలేనిమాటలే అంటున్నానమ్మా! మీ సౌజన్యమూ, మీ సహృదయమూ, మీ విచారబుద్ధినీ సరిపోల్చలేనమ్మా! మీరు విచారగ్రస్తులకు సహాయకులు! కానీ,—దుఃఖితులకు తల్లిమాత్రం కాలేరు. 'విచార బోధన' అనేది మీకొక బయటి ఐశ్వర్యమే కాని, హృదయంలోని ధనం మాత్రం కాదు. అందుకనే దాన్ని మీరెంత సరళంగా పుచ్చుకుంటారో, అంత అసహ్యంతోనూ త్యజించగలరు. అది మీకేమీ శ్రమఅనిపించదు."

విమలబాబు ఆశ్చర్యంతో అతన్ని చూస్తున్నాడు.

"మీరు నాకోసమెంతో చేశారమ్మా! అసంఖతులను నేను జీవితాంతం గుర్తుంచుకుంటాను. నోటితో అనడమే కాదు. శరీరమూ, మనసూ, ప్రాణమూ, అన్నిటినీ గుర్తుంచుకుంటాను ... యిక మనం కలుసుకోలేక

పోవచ్చు. కలుస్తాననే నమ్మకం—యిప్పుడుకూడా లేదు. కానీ, నాపుణ్యమేమన్నా మిగిలివుంటే,—దానికి మారుగ మిమ్మల్ని దయతో చూసి, తెలియని వ్యక్తులనడుమనుంచి — మీకు నలుగురిలో స్థానమివ్వాలని దైవాన్ని ప్రార్థిస్తాను." అని అంటుంటే రాఘాలు గొంతు బరువెక్కింది.

రెప్ప వేయకుండా చూస్తున్న సవిత అతని మాటలకు కోపగించలేదు. ఎంతో ప్రేమపూర్వకంగా "అంతేనాయనా! భగవంతుడు నీప్రార్థన వినాలి." అన్నది.

'వెళ్తున్నానమ్మా ?—'

సవిత లేచి నిలుచుని అతని చేయిపట్టుకుని "ఏమయింది నాయనా ?" అని అడిగింది.

"ఏమవుతుందమ్మా?—"

"ఎవరన్నా నిన్ను విసిగించారా ? నువు అనవసరంగా ఒకర్ని కొప్పడే వాడివికావు! కఠినంగా మాట్లాడే స్వభావమే నీకులేదు."

ప్రత్యుత్తరంగా రాఘాలు ఆమెపాదాలు ముట్టుకున్నాడు.

రాఘాలు వెళ్లేదుకు తయారైనపుడు విమలబాబు "రాజా! నీతో నాకెక్కువ పరిచయంలేదు. అయినప్పటికీ, నన్నొక బంధువులానే పరిగణించు." అన్నాడు.

ఈమాటకు రాఘాలు ఏమీ జవాబు చెప్పలేదు. మెల్లిమెల్లిగా క్రిందకు దిగి వెళ్లాడు. నిన్నటిలానే శారద అక్కడ నిలుచుని వున్నదల్లా దగ్గరికి వొచ్చి "దేవతా" అని పిలిచింది.

"నీకేం కావాలి?—"

"ఎంతోమంది శారదల్లో నేనూ ఒకదాన్నని మీరన్నారు. బహుశా మీరన్నదే నిజం!"

"ఆసంగతి నాకూ తెలుసు!"

"అన్నికష్టాల్లో దయతో నన్ను రక్షించారు. అందుకనే నేను బతికివున్నాను. మీరెంతోమందికి ఎన్నో విధాలుగా సేవలు చేశారు. యింద

సవిత ఎంతో ప్రేమతో ఆమె తలనిమురుతూ 'బంగారాన్ని యిత్తడను కుని ఎవరూ ఎక్కువకాలం పొరబాటుగా వుండరు శారదా! ఈనాడు రాకపోయినా ఇంకోకనాడు తప్పకుండా అందరూ నన్ను గుర్తిస్తారు.'' అన్నది.

శారద కళ్లు నీళ్ళతో నిండినయ్! ఏదో అందామనుకుంది కానీ, మాట పెగిలి రాలేదు. తలవంచుకుని మెదలకుండా నిలుచుని కన్నీళ్లాపుకు నేందుకు వ్యర్థంగా ప్రయత్నిస్తూవుంది.

శారదను తనదగ్గరకు లాక్కుని ''నువ్వేమీ చెప్పనవసరం లేదు. శారదా! నువు నావెంట రాకపోయినందువల్ల నీకెంతకష్టంగా వుందో, నాకు తెలుసు'' అని సవిత అన్నది.

బండికి గంటున్నర ముందుగా తారకనాథుడు సవితను తీసుకొని స్టేషనుకు చేరాడు. వస్తువులన్నీ లెక్కపెట్టాడు. కూలీని మాట్లాడి జవాను మహా దేవుని రక్షణలో వుంచాడు. బ్రేకులో వేయదగిన సామానంతటినీ తూయించి, రశీదు పుచ్చుకుని నిశ్చింతగా తారకనాథుడు సెకండ్ క్లాస్ లేడీస్ వెయిటింగ్ రూము దగ్గరకు వొచ్చి ''కొత్తమ్మా—'' అని పిలిచాడు.

సవితవొచ్చి నిలుచుంది. తారకనాథుడు రుమాలుతో చెమటతుడుచు కొని "సామానంతా తూయించి రశీదు తీసుకొచ్చాను. ఈచిక్కు వొక విధంగా తీరింది. యిక ట్రెయిను వొచ్చాక మిమ్మల్ని బండిలోఎక్కిస్తే నాకు తీరుబడి" అని అన్నాడు.

సవిత నవ్వి "మీకొత్తమ్మ హాలిన్‌పురం చేరదనే విచారానికి అంతు లేనట్టుంది." అని అడిగింది.

"అవునమ్మా! ఎంతకాలం తల్లి పాదధూళి కుమారునియింట్లో పడదో, అంతవరకూ నాఅదృష్టంమీద నాకు నమ్మకం లేదమ్మా."

అరగంటకుముందే బండివచ్చింది. గాబరాతో తారకనాథుడు వెయి టింగు రూముదగ్గరకు వచ్చి "అమ్మా! బయటికిరాండి! బండి వచ్చింది" అని పిలిచాడు.

ఆపాదమస్తకమూ సిబ్బందప్పటి కప్పుకని సవిత శిభుతల్లితో తారకుని వెంట నడిచింది. నడుస్తూ నడుస్తూ సవిత "నన్ను ఆడవాళ్ళ ఇంటర్‌లో ఎక్కించు తారక్!......శిభుతల్లికూడా నా వెంబడే వుంటుంది." అని అడిగింది.

తారకనాథుడు తృళ్ళిపడి "నేను మీకోసం సెకండ్‌క్లాస్ టిక్కెట్ కొన్నానమ్మా! యింటర్‌లో ఒకటే వాసన! ఆవాసనలో మీ రేవిధంగా కూర్చుంటారు?" అని అడిగాడు.

"నేనెప్పుడూ ఆడవాళ్ళ పెట్టెలోనే ప్రయాణం చేస్తుంటాను నాయనా"

కానీ, తారకనాథుడింతలో చెప్పి ఆమెను సెకండు క్లాసులో ఎక్కించాడు.

సామానంతా సర్ది సీటు తనకండువాతో తుడిచి, కొత్తమ్మను దానిమీద కూర్చోపెట్టాడు. తన కండువాతో సీటుతుడిచి సాయం చేసుకున్నందుకు ఉత్సాహంగా కొత్తమ్మ ఏమన్నా అంటుందేమోనని చూశాడు. కానీ,— ఏమీ అనలేదు. ఆఖరికి కూలివాడికి డబ్బిచ్చి పంపి, ఆమెదగ్గరకు వొచ్చి "మీకు ఒకగ్లాసు లిమినేడ్, మంచుగడ్డా, తెప్పిస్తానమ్మా! ఒకప్లేటు ఐస్‌క్రీంకూడా తెప్పించమంటారా?" అని అడిగాడు.

సవిత యింతవరకూ బయటవున్న ప్లాటుఫారంమీదకు చూస్తూవుంది. తారకనాథుని మాటలు విని "వొద్దు నాయనా! ఏమీ తీసుకురావొద్దు. నాకు దాహంగాలేదు." అన్నది.

ఈ నిషేధాన్ని తారకనాథుడు వినలేదు. తలవూపుతూ "బాగానే వుంది. భలే! అలాఅంటే యెప్పుడన్నా జరుగుతుందా? దాహంకావడం లేదని చెబితే నేను వొప్పుకుంటానా? మీ ముఖమెలావుందో నేను చూస్తూనేవున్నాను." అన్నాడు.

సవిత మెల్లిగా "లిమినేడ్, సోడా—ఐస్‌క్రీం, మొదలైనవేవీ నేను రైల్లోకూర్చుని ముట్టుకోనన్నా ముట్టుకోను. అనవసరంగా యివేమీ తీసుకురాకు నాయనా." అని అన్నది.

ప్రతిమాటనూ ఖండించి తన యిష్టాన్ని, తన అభిరుచినీ, ఇతరుల యిష్టాయిష్టాలకు విరుద్ధంగా తర్కించి తన అభిప్రాయాలనే వొప్పించి సిద్ధింపచేసుకునేవాడు—యిదే అతని స్వభావం! కానీ,—కొత్తమ్మ కంఠస్వరం అన్నిటినీ తెంపివేసింది. మనసులో మహావిచారపడ్డాడు.

సవిత మళ్ళీ ఆగుంపులోకి చూస్తూవుంది. ఆవిధంగా చూస్తుంటే, ఆమె కళ్ళు రెండూ జిగేలుమన్నయ్ !

కొద్దిదూరంలో విమలబాబు ప్రతిపెట్టెలోకీ చూస్తూ తొందర తొందరగా నడుస్తూ వస్తున్నాడు. సవిత ముఖమూ రెండుకళ్ళూ ఆనంద స్నిగ్ధ కిరణాలతో మెరిసినయ్ ! క్రమక్రమంగా విమలబాబు సవిత పెట్టె దగ్గరకు నవ్వుతూ వొచ్చాడు. తారకనాధుడు వెంటనే ప్లాటుఫారం మీదకు దిగి "స్టేషన్‌కు మీరూ వొచ్చారా ? మీకోసం మేమంతా యింటిదగ్గర ఎదురుచూశాం ! కానీ, మీరు ట్రెయిను టైంకుకూడా కనపించలేదు." అని అన్నాడు.

విమలబాబు సవిత ముఖంవేపు చూస్తూ "మేమంతా అంటే ?—" అని అడిగాడు.

విమలబాబు అడిగిన ఈప్రశ్నకు తారకనాధుడు సవిత ముఖంవేపు చూశాడు. 'నేను—అమ్మా' అని చెబుదామనుకున్నాడు. ఛీ ! కొత్తమ్మ ఏమనుకుంటుందో !

అయినా—కొత్తమ్మ రక్షించింది. "తారకనాధుడు చెప్పేమాట నిజం! ఉదయంనుంచీ మేమంతా, యింట్లో మీకోసం కనిపెట్టుకుని వున్నాం ! శారదకూడా మీవిషయంలో అంటూనేవుంది." అని చెప్పింది.

విమలబాబు నాలుగువేపులా చూసి "శారద ఏదీ ?" అని అడిగాడు.

సవిత చెప్పకముందే తారకనాధుడు కోపంతో "ఆమెగారు పట్టణం లోని పంపునీళ్లూ...ఎలక్ట్రిక్ వెలుతురూ వొదిలి—పల్లెటూరికి వస్తుందా? కానీ, దయదలిచి ముందే చెప్పబట్టి సరిపోయింది. లేకుంటే—యింకెంతో కష్టపడవలసి వస్తుంది." అని అన్నాడు.

"అయితే శారద హరిన్‌పురం మీతో రావడంలేదా ?

"రావడానికి అసమర్థురాలైంది." అని సవిత చెప్పింది.

విమల బాబుకు విచారం కలిగింది. ఆయన చేతికున్న గడియారం చూసి "యింకా చాలా టైముంది కోడలూ ! యిప్పుడే కారుమీద వెళ్ళి శారదను తీసుకొస్తాను. నేనామెతో చెబితే కాదనదు." అన్నాడు.

"మీరడిగినా రాదు. పైగా ఆమె ఎంతో ఇదిగా విచారిస్తుంది" అని సవిత అన్నది.

విమలబాబు తృప్తిపడి "అంటే?—" అని అడిగాడు.

"అర్థం యింకొకనాడు చెబుతాను."

"అసలు సంగతేమిటి కొత్తకోడలా?—"

"దయామయా! ఆమె వచ్చే ఉపాయంలేదు. ఏది ఎలావున్నా మీరు మధ్యమధ్యలో వెళ్ళి ఆమెను అప్పుడప్పుడు చూసి వస్తూండండి."

"శుభతల్లీ—మహాదేవుడూ ఎక్కడ కూర్చున్నారో చూసివస్తానమ్మా" అంటూ తారకనాథుడు అక్కణ్ణుంచి తప్పించుకున్నాడు.

"అసలు జరిగిందేదో చెప్పవేం? తారకనాథు డెందుకో కోపంతో వున్నట్టున్నాడే!" అని విమలబాబు అడిగాడు.

"శారద నాతో రాలేదు. అందుకనే ఆమెమీద కోపంగా వున్నాడు. పల్లెగాని పల్లెటూరికి వెళుతున్నాననీ, నాకక్కడ ఏదన్నా కష్టం కలుగుతుందనీ, శారదకూడా వున్నట్లయితే—కొంత మేలుగా వుంటుందనీ, హాయిగా వుంటుందనీ అతని అభిప్రాయం."

"ఆసంగతి నాకూ తెలుసు కోడలా!"

"కానీ,— నేను సరిగ్గా, మీకు విరుద్ధంగా ఆలోచిస్తున్నాను."

"అదేమిటో నేను వినవచ్చా?—"

"అన్నివిషయాలూ మీతో ఒకనాడు చెబుదామని ఆలోచించాను. నాలోని జ్వాల ప్రపంచంలో ఎవ్వరూ గ్రహించలేరు. ఎవ్వరూ నమ్మరు కూడాను! నేను చెప్పవలసిందెంతో వుంది. ఈ పదమూడు సంవత్సరాల నుంచీ, పగలు తరువాత పగలూ, రాత్రితరువాత రాత్రీ వస్తూ పోతూనే వున్నయ్! కానీ,—ఏ ప్రశ్న నాహృదయాన్ని వేధిస్తూందో, దానికి నాకింతవరకూ జవాబు దొరకలేదు. నిరంతరం భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వున్నాను. "భగవంతుడా! నీకు తెలియందేమీలేదు. యింత నిర్దయతో కూడిన గొప్పసమస్యను నాజీవితంలో యిచ్చావు. దానికి నే నేమీఫిర్యాదు చేయను. అభియోగంకూడా చేయను. కేవలం ఈప్రశ్నకు నిజమైన జవాబును నీవల్ల కోరుతున్నాను. అంతకంటే—నేనేమీ నిన్నడగను. మిగిలిందేమీలేదు. నువు నాకెంత విచారం కలిగించినా, దాన్ని మీచేతులతో యిచ్చిన దానమనుకుని తలమీద ధరించి నాజీవితమంతా పూర్తి

చేస్తూ తిరుగుతాను. కానీ— భగవాన్! నువ్వు నా జీవితానికి దుఃఖంయివ్వ లేదు. యిచ్చిందల్లా కేవలం పరిహాసమే! అది ప్రపంచంలోని పరిహాసమైతే సహించేదాన్నే! నాకది కష్టం కాదు కానీ,—భగవంతుడా! నీ ఆ నిష్ఠుర పరిహాసాన్ని మాత్రం నేను సహించలేను."

కాంతి పైన విమలబాబు ముఖంమీద బాధతో కూడిన రేఖ ఒకటి కని పించింది. ఆయన ఒక్క మాటకూడా అనలేదు. రెండో వైపుకు ముఖం పెట్టుకుని నిలుచున్నాడు. ఆదృష్టి ఈలోకంలో లేనట్టూ, ఎక్కడో నక్షత్రలోకంలో తిరుగుతున్నట్లుగా వుంది.

కొన్ని క్షణాలు గడిచినయ్! సవిత అస్పష్టంగా "దక్షూమయా!" అని పిలిచింది.

"ఆఁ—ఏమిటి కొత్తకోడలూ?"

సవిత తృప్తిపడింది. కళ్లుచించుకుని ఆయనముఖంలోకిచూస్తూ "నేనొక మాట చెబుతాను. చెడుగా అనుకోవుకదూ?—" అని అడిగింది.

విమలబాబు మెదలకుండా క్షణంసేపు వూరుకుని "కొత్తకోడలూ! నువ్వింకా 'చెడుగా అనుకోవుకదూ?' అనే మెట్టుకు దాటి పైకిపోనట్లుంది. సరే ఆసంగతిని పోనీయ్! నీవేంచెప్పాలనుకున్నావో చెప్పు?—నేనేమీ అనుకోను." అని అన్నాడు.

క్రిందకుచూస్తూ "మీరు నన్ను 'కొత్తకోడలూ' అని పిలవకండి." అన్నది.

విమలబాబు క్షణంసేపు వూరుకుని "అలాగేలే!" అని అన్నాడు.

సవిత ముఖం పెకిరోయింది. రెండుకళ్ళూ మంచుతో తడిసిన కమల దళాల్లాగు కన్నీళ్ళతో నిండిపోయినయ్! విమలబాబులో ఏదో అందా మనుకుంది కానీ,—కంఠం బొంగురుపోయింది. ఈ సంగతి విమలబాబు కనిపెట్టాడు. ప్లాటుఫారంమీదనుంచి పెట్టెలోకి వెళ్ళి కూర్చుని "నాకు పేరుపెట్టి పిలిచే అధికారంయిస్తావు. అనుమానించవొద్దు. ఏమన్నా ఆటంకముంటే చెప్పు. నాకేమీ కష్టమనిపించదు. ఏమనిపిలిస్తే నీమనసుకు బాధకలుగదో, స్ఫూర్తిచిహ్నం మేలుకుంటుందో చెప్పు! నాకింకేమీ తెలియదు" అని అడిగాడు,

యిక కన్నీళ్లాగలేదు. జలజలాడుతూ కన్నీళ్ళు ప్రవహించినయ్! వాటిని తుడుచుకుని ముఖం తిప్పుకుంది. ఏదో అందామని అనుకుంటుంటే,—సిగ్గుతెర అడ్డుపడుతూ వుంది.

విమలబాబు అదిచూసి "వూరికినే ఏడవకు! నిన్నేమని పిలుస్తే నువ్వు పలుకుతావో చెప్పు?—" అని అడిగాడు.

ఎంతో బలవంతంగా అనుమానాన్ని దూరంచేసి "నన్ను 'రేణుతల్లీ' అని పిలవండి—" అని చెప్పింది.

"నిజంగా ఎంతో ఆనందంగా వుంది. నీ పరిచయం కలగడానికి నాకిన్ని రోజులనుంచీ—ఈ విషయం నా మనసులోకి ఎందుకని రాలేదో నాకే అర్థం గావడంలేదు."

సవిత మాట్లాడలేదు.

విమలబాబు ఆనందంతో "నువ్వివాళ నాకిచ్చిన దానం ఎంత గొప్పదో, బహుశా నీకే సంగతి తెలియదు రేణుతల్లీ! నువు నాకిచ్చిన సన్మానమూ, ఈ విశ్వాసమూ, ఎంతకాలంవరకూ రక్షిస్తానో—లేదో నాకేమీ పాలు పోవడంలేదు. ఇంతకంటే—నాకింకేమీ కోరికలేదు." అన్నాడు.

ట్రెయిను కదిలేందుకు రెండవగంట కొట్టకపోతే—విమలబాబు యింకా మాట్లాడేవాడే. గడియారం చూసి లేచి నిలుచుని "యిక వెళ్లనా? హారిన్‌పురంలో బావుండకపోతే—తిరిగి రావడానికి ఏమీ అనుమానించవొద్దు... నిన్ను పంపేందుకు తారకబాబుకు టైంలేకపోతే—నాకు కబురుచేయ్! రాజు నిన్ను తీసుకురావడానికి వొస్తాడు. అవసరముంటే నేనూ వస్తాను." అని పెట్టెలోనుంచి దిగాడు. యింతలో తారకబాబుకూడా చేతిలో షరబత్ పట్టుకునివచ్చి ఆ షరబత్ గ్లాసు విమలబాబు ముందుకు చాపి "నా తమ్ముడు యింతవరకూ ఒక చుక్క నీళ్లు కూడా యివ్వలేకపోయాను. మీరుకూడా దయవుంచి దీన్ని నిరాకరించవద్దు." అని అన్నాడు.

విమలబాబు నవ్వి "తే..." అని అన్నాడు.

తారకనాథుడు గ్లాసు విమలబాబుకిచ్చాడు. వెంటనే జేబులోనుంచి కిళ్లీని యిచ్చాడు. ఈ సమయంలోనే బండికి ఆఖరిగంటను కూడా

కొట్టాడు. గార్డు విజిల్ వేశాడు. "బండి కదలబోతూవుంది తారక్! లోపలికిరా! నీ అతిథిసేవకు నేనెక్కడ వుంటానో లేదో అని భయపడు తున్నాను." అని సవిత అన్నది. ఇంకా విమలబాబు షరబత్ త్రాగడం కాలేదు. ఆయనకు నవ్వు వచ్చింది.

సవిత గాబరాతో "ఓహో..." అని అన్నది

విమలబాబు గ్లాసుతీసి సవితవేపు చూసి నవ్వాడు.

బండి మెల్లి మెల్లిగా కదులుతూవుంది. "నమస్కారం" అని తారకనాథుడు కదులుతూవున్న బండిమీదకు ఎగిరి యెక్కాడు.

17

వ్రజబాబు యింటిని ఈ పదమూడు సంవత్సరాలనుంచీ వ్రజబాబు అన్న కొడుకూ, చిన్నాయన కొడుకులూ—ఆక్రమించుకుని కాపరంచేస్తున్నారు. యిన్నిరోజుల తరువాత ఒకనాడు వ్రజబాబు తన కూతుర్ని తీసుకొని వచ్చిరావడంతోనే, వాళ్ళంతా చకితులయారు. వాళ్ళకు కోపంకూడా వొచ్చింది.

వ్రజబాబుకు తనవూళ్లో, మేడా — తోటా, చెరువూ — భూమీ, వున్నయ్! ఆ ఆస్తినంతా యింతకాలంనుంచీ వాళ్ళే ఆక్రమించి అందులోని రాబడినంతా అనుభవిస్తున్నారు. ఆ ఆస్తులకు అసలైన హక్కుదారుడగు యజమాని ఈనాడు అకస్మాత్తుగా చెప్పకుండా చేయకుండా రావడంతోనే వాళ్ళకు ఆశ్చర్యం కలిగింది! అయినప్పటికీ అన్నకొడుకులూ, చిన్నాయనకొడుకు నవీన్‌బాబూ, మొదలైనవాళ్లకు వ్రజబాబును ఈ వూరికి ఎందుకువచ్చారని అడిగేధైర్యం లేకపోయింది. అందుకొక కారణం కూడావుంది. కొన్నినెలలక్రింతం, వ్రజబాబు వాళ్ళకు కొంతఆస్తిని వీలునామాగా వ్రాసియిచ్చాడు. ఆ రాసియిచ్చినఆస్తికి సాలీనా వెయ్యిరూపాయల రాబడివుంటుంది. ఆ కారణంతో వాళ్ళు తమ అంతఃపురాల్లో వ్రజబాబుకు స్థానమిచ్చేందుకు ఏమీవిసుక్కోలేదు. అందుకని ఎంతో ఆలోచించి, ఎన్నోసలహాలు తీసుకుని—చివరికి మేడలో నలుగురూ కూర్చునే హాలులాంటి గదిని వ్రజబాబుకు యివ్వాలనుకున్నారు.

ఆ యిల్లు ఒకే అంతస్తుగలది. అందులో పెద్ద పెద్ద గదులు రెండున్నయ్! ఒక ప్రక్కగా లోపలికీ బైటకూ పెరడొకటి వుంది. లోపలి పెరడులో రెండువేపులా రెండు గదులున్నయ్! ఒకదానిలో నాకల్లూ, చాకల్లూ వచ్చి పొగాకును పాత్రల్లో నింపుకునేవాళ్ళు. రెండో గదిలో దీపాలు, నూనె—లైట్లూ, వుండేవి! అదే సామనేహాలులాంటి గది!

ఇంటిని తుడిచి శుభ్రంచేశారు. రెండు కర్రపలకలు వేసి, కొత్త కుండల్లో నీళ్ళుపోశారు...కర్తవ్యానిష్ఠులైన అన్నకొడుకులు వీలునామా రాసి యిచ్చిన చిన్నాయనపట్ల తమ విద్యుక్త ధర్మాన్ని. కర్తవ్యాన్ని ఈవిధంగా పూర్తి చేసుకున్నారు.

వ్రజబాబు వూళ్ళోకి వచ్చిననాడు ఆయనకూ, రేణుకూ భోజనం చెప్పారు. కానీ,—అది మామూలు యింట్లో కాదు. తయారైన వంటలన్నీ సూమ్పనే గదిలోకే వచ్చినయ్!

ఈవిషయమేమీ వ్రజబాబుకు అర్థం కాలేదు. కానీ,—యిందులచ్చి రహస్యాన్ని గ్రహించేందుకు రేణుకు అట్టే కాలంపట్టలేదు. అయినా,— ఆమె చిన్నతనంనుంచీ మితభాషిణి! ప్రతివిషయాన్నీ, ప్రతికష్టాన్నీ ఓర్పుతో సహించే జ్ఞానాకల పిల్ల! ఏవిషయమైనా మనసును గాయపర్చినట్లయితే,—బాధపడుతూ—విచారంతో ఒక్కనిమిషంకూడా చలించేది కాదు. ఇదే ఆమెస్వభావం!

చిన్నాయన వూళ్ళోకి రాకడంతోనే అన్నకొడుకులంతా కుశలప్రశ్నలు అడిగి, యిన్నిరోజులయిం తరువాత ఎందుకని ఈవూరు వచ్చారా? అని అడుగుదామనుకున్నారు సాయంకాలం ఆమాటా ఈమాటా మాట్లాడి చివరకి యింత గొప్పహృదయంగల చిన్నాయన కృంగిపోయి, వొట్టిచేతులతో—ఇల్లమ్ముకుని యీడుకొచ్చిన పెళ్ళికాని కూతుర్ని వెంటబెట్టుకుని వొచ్చాడనీ, చావురానంతకాలం ఈవూళ్ళోనే—ఈయింట్లోనే వుందామనే వుద్దేశం తెలుసుకున్నాక వాళ్ళు భయపడ్డారు. చిన్నాయన శరీరస్థితి చూసేసరికి తొందరలోనే పెళ్ళికాని ఈ పిల్ల బరువుకూడా తమనెత్తినే పడుతుందని అనుకున్నారు. కొంత ఆదాయాన్ని దానమిచ్చిన చిన్నాయన దానితోపాటుగా ఈ సుపుత్రినికూడా తమకు దానం చేయాలనుకుంటున్నాడా! ఏవిధంగానో ఒకవిధంగా ఈ బరువును మోస్తారనుకుంటా

మనుకుంటే, కులకళంకినియై సిగ్గుమాలిన తల్లికి పుట్టిన పెళ్ళికాని యీడొచ్చిన ఈపిల్లకు తమ ఇళ్ళల్లో ఆశ్రయమిచ్చి, ఆ ఆపదను తలమీదికెవరు పెట్టుకుంటారు?

వ్రజబాబు తన ఆరాధ్యదేవుడైన గోవిందునికూడా వెంటతీసుకొని వచ్చాడు. ఆయన గోవిందుని పురాతన పూజాగృహంలో ప్రతిష్ఠించేందుకు వెళ్తూంటే, చిన్నాయన కొడుకైన నవీనబాబు ఆయనముందు నిలబడి అన్నకొడుకులందరి తరఫునా ప్రతినిధియై చేతులు జోడించి "అన్నాయ్! ఒకసంగతి మీతో చెప్పకుండా మామనసుల్లో దాచిపెట్టుకుంటే లాభముండదు. కానీ—ఆసంగతి చెబుదామా అనుకుంటే,—నాహృదయం పగిలిపోతూవుంది. ఏంచేయను? చెప్పకుండా వూరుకోలేను...మీరు ఆజ్ఞయిస్తే చెబుతాను" అని అన్నాడు.

ప్రౌఢ, క్షమామూర్తిలాంటి వ్రజబాబు ఈసంగతి విని చంచలుడై "ఇదేమిటిరా యిన్ని న్! నీకు అజ్ఞయివ్వమంటావా? చెప్పు తమ్ముడూ—చెప్పు. వాళ్ల వచ్చేరాకేమయినా కష్టంగానీ, ఆపదగానీ,—చెడుగానీ కలిగిందా? అదేటు వొచ్చిది కష్టం నాయనా? ఈ ముసలితనంలో మీరంతా, నన్ను..." ఆయన హృదయంలోని సంగతులన్నీ బైట పెట్టలేకపోయారు. అయినప్పటికీ తీక్ష్ణబుద్ధిగల నవీనబాబూ, అన్నకొడుకులూ—వ్రజబాబు వ్యథితహృదయాన్నీ, ప్రేమభావాన్నీ వెంటనే గ్రహించారు. నవీనబాబు ఎంతో ఉత్సాహంతోనూ—ఎంతో ఆడంబరంగానూ, తన భూమికను నిర్వహించేందుకు తయారై, నాందిప్రస్తావనలా ఎన్నో సంగతులు మాట్లాడి—తన నిర్దోషిత్వాని కెన్నో నిదర్శనాలు చూపించి చివరకు "మీకూ, రేణుకూ—ఈఇంట్లో చోటిచ్చినట్లయితే—మేమంతా ఈవూళ్ళో 'పతితుల' మవుతాము. మూడుసంవత్సరాల రేణును వొదిలిపెట్టి, తల్లి నిర్దయతో—ఆపసిగుడ్డును చూడకుండానే రమణిబాబుతో వెళ్ళిపోయినసంగతి ఈవూరంతా తెలుసు!" అన్నాడు.

ఈమాటలు వినడంతోనే వ్రజబాబు ముఖం తెల్లబడ్డది. తలవొంచుకున్నాడు. అసహ్యమైన అతని కరుణార్ద్రముఖం కఠిన హృదయుడు కూడా కరిగి పోయేంతయినదిగా మారిపోయింది. నవీనచంద్రుని హృదయానికికూడా గాయమైంది, అయినా—ఆయనేం చేయగలుగుతాడు? వ్రజబాబు

ధనవంతుడనీ, గొప్పవాడనీ—పేరు ప్రఖ్యాతులు కలవాడనీ,—ఏదో కొందరికి ముట్టచెప్పి నోరు మూయించగల తాహతువుందనీ నమ్మారు. కానీ,—ప్రస్తుతం వ్రజబాబు ఎంతో బీదరికంలో వున్నారు. ఆయన దగ్గర యిప్పుడు డబ్బులేదు. ఆస్తిలేదు. పెళ్ళికాని ఈ పెద్దపిల్లను యింకా పెళ్ళిచేయకుండా వుంచిన అపరాధానికి యిప్పుడా గ్రామంలోనివాళ్ళు క్షమించరు. పైగా ఒకసారి ఆపిల్లకు పసుపూ కుంకుమకూడా పెట్టారు. పెళ్ళికాలేదు. దానికి తోడుగా—కన్నతల్లి కుల కళంకిని!

కోడలు కులమర్యాదలు పాడుచేసి, భర్తగారి ఇల్లూ వాకిలీ—పుట్టింటి గౌరవా గౌరవాలు వొదిలి, పరపురుషుడితో పారిపోయింది. అగౌరవమైన ఈ చర్చ యిప్పటికీ యింటింటా జరుగుతూనే వుంది. వ్రజబాబు చెవుల్లో వ్రేళ్ళుపెట్టుకుని వింటూనే వున్నాడు. చివరికి సహించలేక ఈ యింటిని అప్పుడు చిన్నాయన కొడుకులకూ—అన్నకొడుకులకూ, వొదిలి—రేణుతోనూ—ఆరాధ్యదైవం గోవిందునితోనూ, కలకత్తా వచ్చి చేరాడు. కలకత్తానుంచి తిరిగి తమ పల్లెటూరికి వచ్చేటప్పుడు ఈసంగతులన్నీ ఎందుకని గుర్తుకురాలేదా? అని యిప్పుడాలో చిస్తున్నాడు.

వూళ్ళో తండ్రికి జరిగిన అవమానం రేణుకసలు తెలియదు. ఆమెకు కొంతయినా తెలిసివుంటే.—తండ్రిగారి స్వగ్రామానికి వెళ్దామనే సలహా చెప్పనే చెప్పదు. యిప్పుడు వాళ్ళవిషయం 'పాముా, కప్పాలా' మారిపోయింది. ఆవూళ్ళో వుండనూలేరు. వదలనూలేరు.

విచారంతో కూడుకున్న వ్రజబాబు కష్టానికి జాలీ, దయా కనబరుస్తూ అన్నకొడుకులూ, నవీనబాబూ "చిన్నాయనగారూ! 'యిందులో వాళ్ళ తప్పేమీలేదని అన్నగారికి తెలుసు! మీరేమో ప్రేమహృదయులు!—స్నేహపాత్రులు! పరోపకారులు! చిన్నాయనకూ, చెల్లెలకూ—తమయింట్లో ఆదరపూర్వకంగా చోటివ్వనటువంటి నీచులూ, కృతఘ్నులైన అన్నకొడుకులూ వుంటారా? అయినా—యింట్లో వుంచే ఉపాయంలేదు. ఇది అన్నకొడుకుల దౌర్భాగ్యంకాక మరేమిటి?" అని అన్నారు.

ఎంతో నొచ్చుకుంటూ వ్రజబాబు "నవీన్! మీరంతా ఎందుకింతగా విచారపడతారు? నాకన్నీ తెలియవంటారా? అసలు నేనివన్నీ ఆలోచించే యిక్కడికి రావలసింది. సరే,—ఏమైనాసరే! యివన్నీ ఆగోవిందుడి

పరీక్షతప్ప యింకేమీ కాదు—ఈమారు ఆయన వస్తేనక్కడికి తీసుకొని వెళ్తాడో చూడాలి." అన్నాడు.

ఆమాటవిని అన్నగారి పెద్దకొడుకు "చిన్నాయనా! మాకున్న పెద్ద విచారమల్లా రేణుపెళ్ళివిషయమే!" అన్నాడు.

వ్రజబాబు ఆమాటవిని "నాయనా—! మీరా విచారం పెట్టుకోవద్దు. నేను రేణును గోవిందుని బృందావనానికి తీసుకొనివెళ్తాను. అక్కడ గోవిందుని రాజ్యం! ఆరాజ్యంలో తల్లిచేసిన తప్పుకు కూతురును దోషిగా ఎవరూ చూడరు నాయనా! ఎంతకాలమని బృందావనం వెళ్ళకుండా వుంటానో అంతకాలం ఈ కూర్చునేగదిలోనే పడివుంటాను. ఎక్కడికీ వెళ్లను. బైటకురాను. ఎవరికీ ఏవిధమైన కష్టంకూడా కలగనీయను." అని చెప్పాడు.

ఆతరువాత వ్రజబాబు అన్నకొడుకులకు పూజాగృహంలో గోవిందుని ప్రతిష్ఠించేందుకు ఏవిధమైన అభ్యంతరం లేదనీ, ఒక్క రేణుమాత్రం పూజాగృహంలోకిరాకూడదనీ, ఆమెద్వారా భగవంతునికి పూజచేయించడంగానీ, నైవేద్యం పెట్టడంగానీ, తమకు ఇష్టంలేదనీ విన్నాడు.

* * * *

వాళ్ళు నోటితో ఏమీ అనకపోయినా—ఈ ఘటనతో వ్రజబాబు మనసుకు పెద్దదెబ్బ తగిలినట్లయింది. ఆయన సంపూర్ణ జీవితలక్ష్యమైన గోవిందుడుకూడా తన పాతఇంటికి వెళ్ళలేకపోయాడు. కూర్చునేయింట్లోనే ఒకమూల వ్రజబాబులా పడివున్నాడు. యింతకంటే కష్టమైనవిషయమేముంది? ఈ విచారంతో, క్షోభతో వ్రజబాబుకు మెల్లిమెల్లిగా తెలివి తప్పుతూవుంది.

అతని ప్రపంచం వ్యర్థమైంది. యిల్లువొదిలిపెట్టి ఎక్కడెక్కడో తిరిగాడు. బీదతనంవచ్చిముట్టడించింది. కానీ,—అది ఏవిధంగా జరిగిందో—తన సుఖజీవితాన్నది ఏవిధంగా సర్వనాశనం చేసిందో ఆయన వికల హృదయ మెప్పుడూ తెలుసుకోలేకపోయింది.

ఆ పల్లెటూరువచ్చాక రేణుకు పనులనుంచి తీరుబడే వుండడంలేదు. గోవిందుని సేవా—తండ్రిగారి పోషణాభారంవరకూ, ఇవన్నీనాలుగు

గంటలూ పనుల్లోనే నిమగ్నురాలై వుండేది. యింకో విషయంమీదకు దృష్టి మళ్ళించి ఆలోచించేందుకు ఆమెకు తీరుబడిగానీ,—యిష్టంగానీ లేదు. పూర్పునేయింట్లోని రెండుగదల్లో ఒకటి తండ్రికోసం రెండవది—గోవిందునికోసం శుభ్రంగా తయారుచేసింది. తండ్రిగారిగదికి ఒకపక్కగా కొంచెం చోటుచేసుకుని తనుపడుకునేందుకు ఉపయోగించుకుంది. వరండాలోని రెండు చిన్న చిన్న గదుల్లో ఒకటి సామాగ్రికీ, రెండోది, వంటకూ—ఏర్పరుచుకుంది. పెరట్లో కొంచెంచాటు కట్టుకుని స్నానానికి ఉపయోగించు కుంటూంది.

వ్రజబాబు అహర్నిశలూ వ్యాకులపడుతూ—"గోవిందా! నిన్ను నీ పూజా పీఠాన్నుంచి తప్పించి, చివరికి గౌరవంలేని ఈ ప్రదేశంలో ప్రతిష్ఠించాను ప్రభూ! నేను చేసింది న్యాయమేనా? దీనదయాళూ! నా రేణుకు నువుతప్ప యింకెవ్వరూలేరు నారాయణా! ఆమెను నీ సేవ నుంచి వంచితురాల్ని చేస్తే మరి ఆమె ఎలా బ్రతుకుంటుంది? పతితపావనా! ఆఖరికి నువుకూడా మాలానే 'పతితుడవై' పోతావా?" అని అనుకునేవాడు.

ఇటువంటి ఆలోచనలతో వ్రజబాబు సంధ్యాహారతి యిస్తూ యిస్తూ స్పృహ తప్పేవాడు. చేతిలోని హారతీ గంటా—అలానే నిలబడేవి! కళ్లంట నీళ్ళు కారుతుండేవి! స్పృహ వుండేదికాదు.

"నాన్నగారూ!—" అని ఆ సమయంలో రేణు పిల్చినవెంటనే వ్రజబాబుకు స్పృహ తెలిసేది. సిగ్గుతో మళ్ళీ హారతి యిచ్చేవాడు.

ఒక్కొక్కప్పుడు అనుమానంలో మునిగి "గోవిందా! సంతానం మీదుండే మమకారంతో గుడ్డివాణ్నై—నీకు నేను అపరాధంచేసి, పాపానికి భాగస్థుడ్నవడం లేదుకదా ప్రభూ!" అని అనుకునేవాడు.

ఈవిధంగా మానసిక వేదనలో వ్యాకులపడుతూ వుండేవాడు.

ఆనాడు మధ్యాహ్నం పూజచేసి ఒకనాడు వ్రజబాబు లేచి వస్తూన్నపుడు తల తిప్పింది. కళ్ళుమూసుకు పోయినయ్! స్పృహతప్పినట్లయింది. స్పృహలేనివాడై పడిపోయాడు. రేణు పరుగెత్తుకునివచ్చి తండ్రి తలను ఒడిలో పెట్టుకుని "నాన్నా! నవీన చిన్నాయనను పిలవనా?" అని అడిగింది.

ఎంతో కష్టంతో వ్రజబాబు "రాజా..." అనిమాత్ర మన్నాడు.

వెంటనే రాఘాలును రమ్మనమని టెలిగ్రాం పంపింది.

వూళ్ళోని డాక్టరు మెడికల్ కాలేజిలో ఎమ్. బి. ఫేలయ్యాడు. ఆయన ప్రాక్టీసుకూడా బాగానే జరుగుతూవుంది. వ్రజబాబును పరీక్షించి ఆయన 'మెదడులోకి రక్తం ఎక్కువగా ఎక్కినందువల్ల ఈస్థితి కలిగింది. చాలా జాగ్రత్తగా చికిత్సా, శుశ్రూషా చేసేనేతప్ప యింకోవిధంగా పనికాదు. ఎంతో జాగ్రత్తగా చూడాలి. రెండోసారి ఈవిధంగా జరిగితే, బ్రతకడం కష్టం. 'అందుకని యిప్పటినుంచే ఆయనగారిపట్ల శ్రద్ధ వహించాలి" అన్నాడు.

* * * *

ఆనాడు యోగేశుని దగ్గర్నుంచి రాఘాలు రాత్రి పదకొండున్నర గంటలకు ఇంటికి తిరిగివచ్చాడు. యోగేశుడు భోజనం చేసేదాకా వొదల్లేదు...

ఢిల్లీలో ఆపెళ్ళిసందర్భంలో రాఘాలు వొద్దంటున్నా వివాహానికి సిద్ధంగా తయారైవున్న పిల్లలను కొందర్ని చూపించాడు. ఆపిల్లలలో ఒక పిల్ల చిన్నాయన కలకత్తాలోని ఏదో ఆఫీసులో నౌకరీచేస్తున్నాడు. ఢిల్లీ నుంచి పిల్లతండ్రి వుత్తరం చూచుకుని, ఎంతో వెదకి యోగేశుని పట్టుకుని "రాఘాలురాజుకు మాఅన్నకూతుర్నిచ్చి పెళ్ళిచేయాలి" అనిచెప్పాడు. ఆదీగాక యోగేశునిముందు ఎంతో అనునయ వినయాలు చివరకు యోగేశుడే పెళ్ళిచేసుకోకుండా వున్నట్లయితే, ఆపిల్లను అతనికే చేయాలని వెలిబుచ్చాడు.

ఆపిల్ల ఫోటోకూడా రాఘాలుకు చూపించాడు. పిల్లముఖం రాఘాలుకు గుర్తుండక పోవచ్చని చినన్నాయన తన అన్నకూతురి ఫోటోను యోగేశునికి యిచ్చి వెళ్ళాడు.

ఈ చర్చను నవ్వుతాలుగా చేయాలని రాఘాలు ప్రయత్నించాడు. అయినా—యోగేశచంద్రుడు వూరికినే వదలిపెట్టేరకం కాదు.

రాఘాలు కట్నం కానుకలు పుచ్చుకోడని యోగేశునికి బాగా తెలుసు! రాఘాలుకన్నా చాలా తక్కువ ఆదాయంగల మనుష్యులు ప్రపంచంలో

ఎందరో వున్నారు. అటువంటివాళ్లు అలుబిడ్డలతో ఎంతో హాయిగా సంసారం చేసుకుంటూ వున్నారు. యోగేశచంద్రుడు కూడా వాళ్లలో ఒకడే! అతని స్థితికూడా అదే!

తిండీ తిప్పలయాక తన ఇంటికి తిరిగివచ్చేప్పుడు యోగేశుడు మాటి మాటికీ తర్కించడంవల్ల "ఆలోచించేందుకు కొంత టైం యివ్వవోయ్." అని అడిగాడు.

యోగేశుడు ఎంతో ఉత్సాహంగా "సరే—సరే. నువు చెప్పింది కూడా బాగానేవుంది. అయితే—మరి, ఎన్నిరోజులు కావాలో చెప్పు? ఎల్లుండి?—ఏం—సరేనా? ఎల్లుండి చెబుతావుకదూ?" అని అడిగాడు.

రాఖాలు నవ్వి "అంత ఎక్కువగా టైమెందుకోయ్! రేపుదయం..." అని అన్నాడు.

యోగేశుడు సిగ్గుపడి "కాదు కాదు. అదికాదు నేననేది—వాళ్లు పిల్ల పెళ్ళికి తొందరపడుతున్నారని నీకుకూడా తెలుసు! పాపమెంతో దిగులుగా వున్నారు. ఖూనీచేసిన వాడు తీర్పుకోసం ఎంత తొందరపడు తుంటాడో—అలాగే వాళ్ళుకూడా నీ తీర్పుకు ఆంతగా ఎదురుచూస్తుంటారు. బాధపడుతుంటారు కూడా!" అని అన్నాడు.

"ఊరికినే నువ్వెందుకంతగా వ్యాకులపడుతావు? రెండు మూడు రోజుల్లో నేనువచ్చి—నా అభిప్రాయం చెబుతానుగా?"

యోగేశుని సంతుష్టిపరిచి రాఖాలు బయటికివచ్చేసరికి రాత్రిపదయింది. స్నేహితుని మాటలు నెమరువేస్తూ రోడ్డువెంట నడుస్తున్నాడు.

ఏ పిల్లవిషయంలో యిప్పుడు మాటలు జరుగుతున్నాయో, ఆమెను ఢిల్లీలో రాఖాలు తనకళ్ళతో చూశాడు. పదెనిమిదిసంవత్సరాల వయసుండవచ్చు! ఎరుపుగాలేకపోయినా, నలుపని చెప్పలేము. ముఖంలో ఆరోగ్యం వుట్టిపడుతూవుంది. ఏదో సాధారణమైన చదువుచదువుకుంది. కుట్టుపనీ, లేసు-అల్లడం—వంట వండడం, మొదలైన పనులన్నీ సాధారణ గృహిణులమల్లే చేస్తుంది. ఆపిల్ల తమముందుకువచ్చి తనకూ—యోగేశునికీ నమస్కరించి తలవొంచుకుని కూర్చుంది. ఒకవేళ ఆపిల్లే భగవంతుని అనుగ్రహంవల్ల తనకు భార్యగా వచ్చినట్లయితే...?

ఏమిటేమిటో ఆలోచిస్తూ నడుస్తుంటే—రాఖాలు మనసు శారదను తీసుకుని ముందుకుసాగుతూవుంది.

శారద ఆనాటిరాత్రి "మీ రెంతోమందికి సహాయంచేశారు. మీ కేమీ నష్టంకాలేదు...ఒకవేళ బ్రతికివుంటే—ఈ కొద్దిపాటి విషయాన్నైనా గుర్తుంచుకోవాలని కోరుతున్నాను." అని అన్నది.

అయితే నిజంగా యింతేనా? రాఖాలు ఎంతోమందితో, ఎంతో చేస్తూవచ్చాడు. ఒకవేళ యిదికూడా నిజమేనేమో! ఈవిధంగానే శారదకు కూడా కొంత ఉపకారంచేశాడు. యిందువల్ల రాఖాలుకేమీ వైమనస్యం కలగలేదా?—అలా లేనప్పుడు ఆరాత్రి తనను తానెందుకని నిగ్రహించుకోలేకపోయాడు? అయినా—ఒక్క శారదనే ఆనాడు తిరస్కరించలేదు. మాతృస్వరూపిణియైన కొత్తమ్మనుకూడా పరాయివానిముందు ఎంతో యిదిగా కించపరిచాడు.

ఆలోచిస్తున్నకొద్దీ, ముఖం—కళ్ళూ మంటలెక్కినయ్! పక్కనేవున్న పార్కులోకివెళ్లి ఒకమూలవున్న బెంచీమీద కాళ్లుచాపుకుని పడుకున్నాడు.

కళ్ళు మూసుకునేప్పటికి రెండుమూడు రోజులక్రితం తాను ఒకమలుపులో నిలుచుని ట్రాంకోసం ఎదురుచూస్తూ నిలుచున్నప్పుడు ఒకమోటారులోంచి విమలబాబు తల బైటికిపెట్టి తనను పిలిచినసంగతి అకాస్తుగా మళ్ళీ గుర్తుకువచ్చింది. రాఖాలును దగ్గరకుపిలిచి, ఆయన స్వయంగా కారుదిగి "నీకు మీ పెదనాన్నగారి దగ్గర్నుంచి ఉత్తరమేమన్నా వచ్చిందా?" అని అడిగాడు.

ఆశ్చర్యంగా తను "అసలుసంగతేమిటో చెప్పండి?" అని అడిగాడు.

"ఆయనతో నాకు పరిచయముంది. అవ్వూరికి వెళ్లింతరువాత వారెలా వున్నారో, వాళ్ళకేవిధంగా గడుస్తుందో నాకు తెలియదు. అందుకనే అడుగుతున్నాను."

"వాళ్ళు బాగానేవున్నారు."

"వాళ్ళదగ్గర్నుంచి ఉత్తర మెప్పుడు వచ్చింది?—"

"నాలుగైదు రోజులయింది." అని "మీరెక్కడికి వెళ్తున్నారు?" అని తను అడిగాడు.

"కొంచెం అటువెళ్ళి శారదను చూసివొద్దా మనుకుంటున్నాను."

ఆమాట వినడంతోనే ఎంతో కలవరపాటుగ "ఏ శారద ?—" అని తను అడిగాడు.

"శారద మీకు తెలుసుగా ?"

"ఆమె యిక్కడలేదండీ. కొత్తమ్మతో హరిన్ పురం వెళ్ళింది."

"సరే. బాగానేవుంది ఆమె కొత్తమ్మతో హరిన్ పురం వెళ్ళలేదు. నీకు తెలియదా—యేం ?—"

"లేదు. నాకు తెలియదు. ఈ సంగతేమీ తెలియదు. ఆమె వెళ్ళిపోయేముందు చూసివచ్చాను. అంతే!"

"అలానే వెళ్ళామని అనుకున్నారు కానీ,—నేను స్టేషన్ కు వెళ్ళేసరికి శారదలేదు. మీ కొత్తమ్మ నాతో 'ఆమె రాలేకపోయింది. ఒంటరిగా వుంటుంది. మధ్యమధ్యలో మీరొకసారి అటువేపు వెళ్ళి వస్తూండండి" అని చెప్పింది. అందుకనే నేను ఆమె దగ్గరికివెళ్ళి వద్దామనుకుంటున్నాను."

"శారద హరిన్ పురం ఎందుకని వెళ్ళలేదో మీకేమన్నా తెలుసా ?"

"యజమాని ఆజ్ఞలేకుండా—ఈ యిల్లు వొదిలిపెట్టి ఎక్కడికీ వెళ్ళనని శారద అన్నది."

"అయితే—యజమానెవరు ?"

"ఆ సంగతి సరిగ్గా చెప్పలేను. ఒకవేళ పోగొట్టుకున్న భర్తకావొచ్చు"

పార్కులో ఈనాడు ఒంటరిగా కూర్చుని ఆనాడు విమలబాబు చెప్పిన మాటలన్నీ జ్ఞప్తికి తెచ్చుకుంటున్నాడు.

కొత్తమ్మతో శారద హరిన్ పురం ఎందుకని వెళ్ళలేదు ? యజమాని ఆజ్ఞ లేకుండా ఆయిల్లు వొదలిపెట్టి ఎక్కడికీ వెళ్ళదట! యింతకూ ఆ యజమానెవరు ?—విమలబాబా, లేక ఆమె భర్తా ? యజమానని యింకెవరినన్నా అంటుందిగాని, భర్తనుమాత్రం అనదని రాఖాలుకు తెలుసు!

గ్రహించేందుకు ఏమీలేకపోయింది కానీ,—మనసులో యింకా ఏదో సంశయం అతన్ని ఆపుతూనేవుంది.

పదకొండుగంటలైంది. కాపలావాడు వచ్చి అక్కడవుండకూడదని చెప్పాడు.

పార్కు వొదిలి బరువైన హృదయంతో యింటికివచ్చేప్పటికి పదకొండు న్నరయింది. నిద్రపోయేముందే రేపుదయం ఒకసారి శారదను చూసివొద్దా మనుకున్నాడు. టీ కూడా శారదతోనే చేయిద్దామనుకున్నాడు.

ఈవిధంగా నిశ్చయించుకునేసరికి మనసు ఆనందంతో నిండిపోయింది. మధురతరమైన యీ కల్పనలు అల్లుకుంటూనే నిద్రపోయాడు.

18

ఆమరునాడు రాఘవులు చాలా ప్రొద్దెక్కి లేచాడు. వీధిలో భిక్షగాడు కేకలువేస్తుంటే — కళ్లునులుముకుంటూ, గోడకున్న గడియారాన్ని చూసి సిగ్గుపడతూ లేచికూర్చున్నాడు. నిత్యకర్మలు ముగించుకుని క్షవరం చేసు కున్నాడు. యిస్త్రీబట్టలువేసుకుని దువ్వెనతో క్రాపుదువ్వుకున్నాడు. ప్రొద్దెక్కినందువల్ల ఈనాడు స్టౌకుశలవిచ్చి, చిన్నచిన్న పనులన్నీ పూర్తి చేసుకుని, పాలిష్‌చేసిన చెప్పులకున్న మట్టిని పాతగుడ్డతో తుడిచి కాళ్లకు తొడుగుకుంటూవుండగా — టెలిగ్రాంప్యూను 'టెలిగ్రాం' అని కేక వేశాడు.

ఎక్కడున్న చెప్పులు అక్కడే విడిచి — రాఘవులు దస్కత్ చేసి, టెలిగ్రాంవిప్పి "ప్రజబాలు ప్రమాదస్థితిలో వున్నాడు. వెంటనేరావాలి" అని తెలియయిచ్చిన టెలిగ్రాం చదవడంతోనే ఆయనముఖంలో విచారం అలుముకుపోయింది. కాగితం చేతితోపట్టుకుని రాఘవులు ఒక క్షణంసేపు అదేవిధంగా నిలుచున్నాడు. ఈనాడు శారదను కలుసుకోవడానికి వీలు పడదు. టైంటేబులు తీసి చూశాడు. తొమ్మిది గంటలకు బండొకటివుంది అయినా — యిప్పుడే ఎనిమిదిన్నర అయింది. ఈబండి అందదు. ద్రాక్ష, దానిమ్మ, బత్తాయి, నిమ్మపండ్లు కొనాలి. జబ్బుమనిషికి పనికివచ్చే యింకా యితరవస్తువులనేకం కొనాలి. అయినా, తొమ్మిది గంటల బండికి అందు కోవొచ్చు! — యిదిగాకపోయినా, ఆతరువాత పన్నెండున్నర కొక బండి వుంది. దానికి తగినంతఆలస్యముంది. ఈబండిలో హాయిగా వెళ్ళవొచ్చు! అవును అందులోనే వెళ్లాలి! తలుపుకుతాళంవేసి శారదను కలుసుకునేం దుకు వెళ్లాడు. కలకత్తా వొదిలిపెట్టి వెళ్ళేముందు ఆమెనొకసారి కలుసు

కోవాలి! అక్కడికి వెళ్లి టీ త్రాగివచ్చేప్పుడు ఈవస్తువులన్నీ కొందా మనుకున్నాడు.

*　　　*　　　*　　　*

శారద యింటికి రాఘాలు వొచ్చేప్పటికి ఆమె పిల్లలకు చదువు చెబుతూ వుంది. రాఘాలును చూసి శారద ఆశ్చర్య పడలేదు. మెల్లిగా లేచి పిల్లలతో "వెళ్లండి! మీకందరికీ శలవిచ్చాను. మధ్యాహ్నం మళ్లీ చదువుకునేందుకు రావాలి" అని చెప్పింది.

పిల్లలంతా వెళ్లిపోయారు. శారద వసారాలోకి వొచ్చి "నిలుచున్నారేం? లోపలికి వెళ్లి కూర్చోండి" అని అన్నది.

"కాదు...కూర్చునేందుకు నాకు తీరుబడిలేదు. ఒకటి రెండు మాటలు మాట్లాడి వెళ్తాను."

శారద తనను చూడడంతోనే సంతోషంగా పలకరిస్తుందని రాఘాలను కున్నాడు. కానీ,—ఆమె వ్యవహారాన్ని చూసి తను యివాళ యిక్కడకు తప్పకుండా వస్తాడని అనుకున్నట్లుగా వుంది.

తను టెలిగ్రాం పుచ్చుకున్నాక ఆయన మనసెలానో వుంది. దాని మీద శారద సరళాన్నీ, శాంతాన్నీ చూసి ఆయన మనసు ఇంకా కలవర పడింది. ఏదో ఒకవిధమైన అభిమానం మనసులో వ్యాపిస్తూ వుంది.

"అయితే నువు కో తమ్ము వెంబడి హరిన్‌పురం వెళ్ళనట్లు విన్నాను. ఎందుకని వెళ్ళలేదు?—" అని అడిగాడు.

శారద మాట్లాడలేదు.

జవాబు రాకపోయేప్పటికీ రాఘాలు మళ్ళీ నువ్వెందుకని వెళ్ళలేదో నేను తెలుసుకోవచ్చా?" అని అడిగాడు.

శారద జవాబు చెప్పలేదు.

"శా తమ్మను ఒంటరిగా పంపకపోతే నువుకూడా ఆమె వెంబడి వెళ్ళి రాకపోయావా?—"

శారద మళ్ళీ జవాబు చెప్పలేదు. రాఘాలు మనసులోనే మండిపడ్డాడు. ఈమారు శారదనోరు తెరిపిద్దామనే ఉద్దేశంతో "నా అప్పుడు నువ్వానాడు

దమ్మిడీలతో సహా తీర్చేశావు. వాకా కారణంతో జవాబు చెప్పక పోయినా ఫరవాలేదు. కానీ—కొత్తమ్మకు ఇవ్వవలసిన ఋణంకూడా దీంతోపాటే తీర్చేశావా ఏమిటి?" అని అడిగాడు.

శారద ముఖంమీద బాధ కనిపించింది. అయినప్పటికీ కఠోరమైన ఈమాటకు జవాబు చెప్పక మెల్లిమెల్లిగా "మీ రేం అనదలచుకున్నా సరే, లోపలికి వచ్చి కూర్చుని అనండి! దారిమధ్యలో నిలుచుని ఏమీ అనకండి! లోపలికి వెళ్ళి కూర్చోండి! నే నిప్పుడే వస్తాను. వెళ్ళిపోకండి. వొట్టు." అని అంటూ అంటూ శారద క్షణంలోనే యింకొక అద్దెవారింట్లోకి వెళ్ళింది. రాఖాలు విరక్తుడై "కాదు—కాదు—కూర్చునే వీలులేదు. యిప్పుడే వెళ్ళిపోవాలి. నేను చెప్పేది విను." అని అంటూనే వున్నాడు.

కానీ,—శారద పోనే పోయింది. వెళ్ళిపోనా, లేక వుండనా అను కుంటూ రాఖాలు క్షణంసేపు ఆలోచించాడు. చివరకు ఎంతో విసు క్కుంటూ, శారద గదిలోకి వెళ్లాడు. చుట్టుపక్కల మనుష్యులు కాపురం చేస్తున్నారు. శారదను గట్టిగా పిల్చినా, అక్కడ నిల్చున్నా అంత మంచిదికాదు. రాఖాలు పక్కమీద కూర్చోవడంతోనే శారద తిరిగి వచ్చింది.

మంచంమీద కూర్చుని రాఖాలు శారద టీ సరంజామా చేసుంటే చూస్తున్నాడు. అతనింతవరకూ టీ త్రాగలేదు. మెల్లిమెల్లిగా తలనొప్పి వొస్తూవుంది. ఆ కారణంతో శారదచేస్తున్న టీ ని చూడడంతోనే—అభి మానం, విరక్తీ కొంచెం కొంచెం పోతూవుంది. అయినప్పటికీ తన గౌర వాన్ని కాపాడుకునేందుకు "ఇంత అట్టహాసం ఎవరికోసం? ఈ 'టీ' ఎవరికోసం తయారు చేస్తున్నావ్?" అని అడిగాడు.

శారద గిన్నెలోని టీని వడకడుతూ వడకడుతూ తలతిప్పి రాఖాలు వేపుచూసి నవ్వి తనపనిలో నిమగ్నురాలయింది.

రాఖాలు మనసులో సిగ్గుపడి "నేను టీ తాగను." అని మాత్రం అనలేదు.

అప్పుడప్పుడే తయారుచేసిన టీని, ఫలహారాన్ని రాఖాలుముందు పెట్టింది.

గ్లాసును చేతిలోకి తీసుకుంటూ "దీనికోసం యింతశ్రమ ఎందుకని పాలు చేశావు శారదా? టీ అవసరమేమొచ్చింది?" అని అన్నాడు.

"నాకేం తెలుసు! అలాఅయినట్లయితే వుంచేయండి! దీన్ని తీసుకెళ్తాను."

పెదిమలఅంచున దాగివున్న నవ్వుమాత్రం కనబడుతూనేవుంది. ఆనవ్వు రాఘాలుకు బాగా తెలుసు! చేయి ముందుకుచాపి "పోనీలే! నాకోసమే చేసిందిగా—నాకేయివ్వు! తే!" అని అన్నాడు.

పెదిమల్లో నవ్వుదాచుకుంటూ శారద ఫలహారాన్ని టీని అందించి బయటికి వెళ్ళింది. అటునుంచి తిరిగివొస్తూ ఒక ప్లేటులో వేడివేడి రసగుల్లాలు తెచ్చింది. రాఘాలు ప్లేటువేపుచూసి "యివన్నీ ఎందుకు తెచ్చావు శారదా?" అని అడిగాడు.

శారద గంభీరంగా "టీతోపాటు ఫలహారంచేయడానికి! సరే, మీ రిప్పుడు టీగ్లాసు ఖాళీచేయాలి! రెండోగ్లాసు మీకు కలిపియిస్తాను. నాయింట్లో యింకేమీ గ్లాసులులేవు." అన్నది.

రాఘాలేమీ అడ్డుచెప్పలేదు. ఒక్కగుటకలో మిగిలిన టీఅంతా తాగాడు. యింకేమీ తర్కించకుండా పళ్ళెంలోని ఫలహారాన్నికూడా తీసుకున్నాడు.

శారద రెండోగ్లాసుకూడా తెచ్చింది. రాఘాలు ఫలహారంచేస్తూ చేస్తూ తలఎత్తకుండానే "సరే! శారదా? అయితే నువు టీ త్రాగవు కదా? — ఇంట్లో ఈ టీసరంజామా అంతా ఎవరికోసం తయారుగా వుంచావు?" అని అడిగాడు.

"ఇప్పుడు యిదిమాశాయకదూ?—తారకబాబూ......"

"ఓ—తెలిసింది!" అని మిగిలిన పదార్థాలన్నీ తినివేశాడు.

శారద గాభరాతో "యిదేమిటి? రసగుల్లాలు మీరు ముట్టుకోనే లేదేమిటి? కాదు—కాదు. అలాకాదు దేవతా! పళ్ళెం తీసుకోండి! మీరివన్నీ తినకుండావుంటే తలపగులకొట్టుకుని చనిపోతాను." అన్నది.

శారద గాభరాచూసి, రాఘాలు తప్పని సరిగా, పళ్లాన్ని తీసుకుని "కానీ—నాకు తినాలని లేదు శారదా! యివన్నీ తినకుండా వూరుకుంటే, నీకు నిజంగా కష్టంగావుంటుందా?" అని అడిగాడు.

"అవును. మీరు తిక్కతీరాలి! ఈ రసగుల్లాలు మీకెంతయిష్టమో, నాకు తెలుసు! మీరు రోజూ టీతోపాటు యివికూడా తింటారు కదూ?"

"నీకీసంగతులన్నీ ఎవరుచెప్పారు?''

"నాకుతెలుసు!'' అని నవ్వుతూ "సరే—నిజంచెప్పండి! ఒకగ్లాసు టీతో మీకెప్పుడన్నా సంతోషంకలుగుతుందా? తృప్తిగావుంటుందా? రెండుగ్లాసులు టీత్రాగకపోతే మనసు చిటుపటులాడుతూ వుంటుంది కదూ?" అని అడిగింది.

రసగుల్లాలు నోట్లోవేసుకుని రాఖాలు "గ్రహించాను! అయితే మాఇంట్లోకూడా, యింత పెద్దగ్లాసునిండా టీత్రాగుతానని శారదకు చెప్పాడా?'' అని అడిగాడు.

శారద జవాబుచెప్పలేదు. రాఖాలు ఫలహారంచేశాక చేతులు కడుక్కొనేందుకు నీళ్ళూ తుడుచుకునేందుకు తుండుగుడ్డా యిచ్చి "వరండాలో నిలుచుని గట్టిగా ఏదో అనబోయారే! ఆసంగతిప్పుడు చెప్పండి!" అని అడిగింది.

రాఖాలు సిగ్గుపడి "శారదా! నువ్వు నేనడిగే ప్రతిమాటనూ పరిహాసం క్రింద జమకడుతున్నావు?" అని అన్నాడు.

శారద నాలుక కరుచుకుని "బాగానేవుంది! మీరనేదేమిటి దేవతా! నాకింత ధైర్యమా!—బ్రాహ్మణతేజస్సులో భస్మమవుతాను.'' అన్నది.

రాఖాలు ముఖాన్ని గంభీరంగా పెట్టి "నువ్వు కొత్తమ్మను హరిణ్‌పురం ఒంటరిగా పంపి కలకత్తాలో ఎందుకున్నావో తెలుసుకునేందుకు వొచ్చాను...నిజమైన సంగతేమిటో చెప్పు?—'' అని అడిగాడు.

కొంచెంసేపు మెదలకుండా వూరుకుని శారద "ముందు మిమ్మల్ని ఒకటడుగుతాను. సరైన జవాబు చెబుతారా?—చెప్పరా?'' అని అడిగింది.

"చెబుతాను—''

"మీరు నన్నడిగే ప్రశ్నకు—నిజంగా మీకు అజవాబేమిటో తెలియదా?''

రాఖాలు ఇరుకున పడి, అని "నే ననుమానించింది నిజమా కాదా—అని అడిగేందుకు నిన్నడిగాను శారదా ?" అన్నాడు.

"అయితే మీరు మీ మనసుకు దగ్గరగా అసలైన జవాబును ఏదయితే పొందారో, అదే నిజమనుకోండి!—తన హృదయం—తన ఆత్మ మానవుణ్ని ఎప్పుడూ మోసపుచ్చదు."

రాఖాలు మెదలకుండా కూర్చున్నాడు. శారద ఎంగిలిగ్లాసూ, పళ్లాన్నీ పట్టుకుని వెళ్లబోతూవుంటే రాఖాలు "శారదా—వెళ్ళిపోకు. అయితే నీ నోటితో స్పష్టంగా చెప్పవన్నమాట—ఏం ?" అని అడిగాడు.

ఎంగిలి పాత్రల్ని చూపించి నవ్వుతూ శారద "వీటిమూలాన్నే వెళ్లలేక పోయాను...యిప్పటికయినా మీరు స్పష్టమైన జవాబు దొరికిందా ?" అని అంటూ వెళ్లిపోయింది.

రాఖాలు మెదలకుండా కూర్చుని ఆలోచిస్తున్నాడు. కొన్నిరోజులక్రితం తను ప్రపంచంలో అనేకమంది శారదల్ని చూశానని అన్నాడు. మరి నిజంగా అంతేనా ? ఈశారదలాంటి యింకొకపిల్లను తనెప్పుడన్నా చూశాడా?

కడిగిన పాత్రలను కొయ్యపలకమీద పెడుతూ శారద "ఏనాడు మొట్ట మొదట మీ చరణధూళి యీయింట్లో పడిందో, ఆనాడే—మీకు నేను టీ చేసిద్దామనుకున్నాను దేవతా. మీరప్పుడు 'నాకు వేళాపాళాలేకుండా టీ త్రాగే అలవాటు లేదన్నారు.' నేను ఫలహారం తెద్దామని అనుకున్న ప్పుడు మీరు 'అవసరం వచ్చినప్పుడు స్వయంగా నాఅంతట నేనే అడిగి తెప్పించుకుంటానని అన్నారు. అప్పట్నుంచీ మీకోసం టీ సరంజామా అంతా తయారు చేసుంచుకుని ఒకనాడు కాకుంటే ఒకనాడన్నా వచ్చి తాగుతారనుకున్నాను. మీఅంతట మీరే స్వయంగా అడిగి తాగుతా నన్నారు. నాఅదృష్టంలో అది జరగలేదు" అన్నది.

రాఖాలు నిశ్శబ్దంగా వింటున్నాడు. అకాస్మాత్తుగా తొందరగా బజారుకు వెళ్ళి కావలసినవస్తువులు కొనాలని గుర్తుకు రావడంతోనే త్రుళ్ళిపడి లేచి నిలుచుని "ఇక నేను వెళ్తాను శారదా! ఈపన్నెండున్నర గంటల బండికి వెళ్లాలి" అన్నాడు,

శారద ఆశ్చర్యంతో "ఎక్కడికి వెళ్తారు?" అని అడిగింది.

"పెదనాన్నకు చాలాజబ్బుగావుంది. రేణు నన్ను రమ్మనమని టెలిగ్రాం యిచ్చింది"

"శాత్తమ్మకు కబురుచేశారా?"

"లేదూ. ఆమె హరిన్‌పురంలోవుంది. ఆమె వ్రాస్తున్న ఉత్తరా లేమున్నా నీకు వస్తున్నయ్యా!"

"ఆ...ఆమె ప్రతి ఉత్తరంలోనూ పెదనాన్నా, రేణులసంగతి అడుగు తూనేవుంది."

"అయితే, [illegible]సంగతికూడా ఆమెకు నువ్వ్రాయ్! నాకామెఉత్త రాలు రావడంలేదు."

"సరే — అలాచేరాస్తాను. కొంచెంసేపు ఉండండి దేవతా! నే నిప్పుడే వస్తాను."

తొందరగా తన ట్రంకుతెరచి రెండు మూడు గుడ్డలు తీసుకుని బైటికి వచ్చింది. ఆమెకోసం రాఘాలు అట్టేసేపు ఎదురుచూడవలసినవసరం లేక పోయింది. ఒక మిల్లుచీరా, యిస్త్రీజాకెట్టూ తొడుగుకుని, ఓ చిన్న మూటకట్టుకుని వచ్చింది.

రాఘాలు విస్మయంగా ఆమెవేపు చూస్తుంటే — శారద "నేనుకూడా మీవెంబడే వస్తాను దేవతా!" అని అన్నది.

ఎంతో ఆశ్చర్యంగా రాఘాలు "నువ్వు నావెంబడి ఎక్కడికివస్తావు?" అని అడిగాడు.

"పెదనాన్నకు జబ్బుగావుంది. రేణుచిన్నది. నేనువస్తే ఎంతో తేలిగ్గా పనిజరుగుతుంది."

"కానీ....

"మీకాళ్ళు పట్టుకుంటాను దేవతా! రావొద్దని అనకండి! పెదనాన్న నన్ను బాగా ఎరుగున్నాడు! రేణుకూడా నన్నెరుగుండి! నేనువస్తే వాళ్ళేమీ అనరు. మీరేచూస్తారుగా—?"

రాఘాలు ఎంతోయిదిగా ఆలోచించాడు. శారదను తనవెంట తీసుకొని వెళ్ళినందువల్ల లాభమే కాని, నష్టమేమీ లేదు. "సరే పద! కానీ, నువ్వింత

వరకూ తిండి తినలేదు. నేను బజారుకువెళ్ళి వచ్చేలోగా నువ్వు భోజనం చేసి తయారుగా వుండు." అని అన్నాడు.

"మరి మీరు భోజనమో ?—"

"నేను హోటల్లో భోజనం చేస్తాను."

"నేను గారెలు చేసాను. పరిస్థితులల్లా వంటకూడా తయారవుతూ వుంది. మీరివాళ యిక్కడే గిందు గారెలుకూడా తినండి."

"వొద్దు...వొద్దు. నాతిండికి నువ్వేమీ విచారించవొద్దు. నేను బజారు నుంచి వచ్చాక చూస్తాను."

"మీరు అన్నం తినవలసిన పనిలేదు. ఉండు వేడివేడి పూరీలు చేస్తాను. పూరీలు తినడంలో మీకేం యిబ్బంది వుంది ?"

"యిబ్బందేమీ లేదు. అనాధ నీదగ్గర విందుభోజనం చేశాను. పైగా ఇప్పుడే ఫలహారంకూడా చేశాను."

"అయితే మరికొన్ని పూరీలు తినండి."

"తినాలంటే అన్నమే తింటాను. పూరీలు వొద్దు. జాతి పోతుందనే భయంగానీ,—విచారంగానీ నాకులేదు. ఈనాడుకూడా నేను తారక బాబులాంటివాణ్ని కాలేదు."

"తారకబాబంటే మీకంత కోపమెందుకు దేవతా ?"

"తారకబాబు ఒకరిచేతి అన్నం తినడని నీకు తెలుసుగా ?—"

శారద నవ్వుతూ జవాబు చెప్పలేదు.

"సరే, మరి నేను వెళ్ళనా ? వస్తువులన్నీకొని ఒకసారి ఇంటికి వెళ్ళి వొస్తాను...ఈలోపున నువు తయారుగావుండు." అని రాఖాలు వెళ్ళి పోయాడు.

ఒక బుట్టనిండా నిమ్మ, దానిమ్మ—బత్తాయి, ద్రాక్ష మొదలైనపళ్లు తీసుకుని, ఒక డబ్బానిండా తేనెపోయించుకుని యింకొకడబ్బా బిస్కట్లు తీసుకుని పన్నెండు కొట్టకముందే రాఖాలు బజారునుంచి తిరిగివచ్చాడు. అంతేగాకుండా—రోగికి కావలసిన బెడ్‌పాన్, ఐస్‌బ్యాగ్, ఆయిల్ క్లాత్ మొదలైన అత్యవసరమైన వస్తువులుకూడా తెచ్చాడు.

ఆయన రావడంతోనే భోజనానికి పిలుపు వచ్చింది. శారద కాళ్ళకు నీళ్ళిచ్చి, లోపలి వరండాలో పీటవేసి వడ్డించింది.

"నువ్వుకూడా వెంటనే తయారవు శారదా?" అని రాఘవులన్నాడు.

"నేనెప్పుడో ముందుగానే తయారయ్యాను."

రాఘవులు పీటమీద కూర్చుని భోజనం మొదలుపెట్టాడు. మొన్నకూడా భోజనంచేసి లేనాడు. చేయి కడుక్కునేందుకు శారద నీళ్ళిచ్చింది

"ఈనాడే అదృష్టవంతుణ్ణి శారదా! ఎక్కడి దేవుడి ప్రసాదము. మరి ఎక్కడి అమృతంలాంటి నీచేతి భోజనం! చేతులు కడుక్కునేందుకు నీళ్ళు ముఖం తుడుచుకునేందుకు తుండుగుడ్డా, అప్పుడప్పుడే కట్టిన కిళ్ళీ — నేనివాళ నిజంగా ఎవరి ముఖం చూసి లేచానో!" అని రాఘవులన్నాడు.

శారద మెల్లిమెల్లిగా నవ్వి, ఎంగిలి పళ్ళాలు తీసుకువెళ్తూ "కొంచెం సేపు వుండండి నేనిప్పుడే వస్తాను" అని వెళ్ళింది.

రాఘవులు సిగరెట్ కాల్చి మంచంమీద కూర్చుని మెల్లగా దమ్ము లాగుతున్నాడు. నాలుగువేపులా చూశాడు. ఆమంచానికి ఒక అంచున మాసిన గుడ్డతో కొన్ని బట్టలు మూటకట్టబడివుంది.

నిజంగా శారద పదినిమిషాల్లోనే తిరిగివచ్చింది.

"నువ్వు భోజనంచేశావా శారదా?" అని రాఘవులడిగాడు.

"భోజనంచేయడానికేగా వెళ్ళింది."

"ఇదేమిటి—యింతతొందరగా భోజనంచేశావా! బాగానేవుంది. నువ్వు సరిగ్గా తినలేదన్నమాట?—"

"నిజంచెప్పాలంటే ప్రతిరోజూకంటే ఇవాళే నేను కడుపునిండా భోజనంచేశాను. దేవతాప్రసాదం కుక్కికుక్కి తింటారా? యిక లేవండి! అంతాతయారైంది. మీసామాను చూస్తున్నకొద్దీ వంటెద్దుబండి సామాను మోతవున్నట్లుందే?—"

ఈ పరిహాసానికి జవాబుచెప్పకుండా "నీ పక్కచుట్ట తయారుగా వున్నట్లేవుంది. అయితే—పెట్టెక్కడ?—" అని రాఘవులు అడిగాడు.

"మూడుచీరెలూ, రెండురవికెల్లూ, ఈ పక్కచుట్టలో వేశాను. యిక పెట్టెందుకు?"

"ట్రైంలోనే పని కడుపుతావా ?—"

"చాలు. నాకిచ్చావు. ఈ గుడ్డలు మాసిపోతే—సబ్బుతో ఉతుక్కుంటాను. ఈ యింట్లో కూడా సేవ చేస్తుంటాను."

"అయితే ఒక గ్లాసెడు మంచినీళ్లు తెస్తాను."

"అయ్యయ్యో! నేను మర్చిపోయాను కేశవా! మీరు ఒంటరిగా కార్యదంతోనే విమలబాబు వచ్చారు. ఏదో అర్జంటుపనివుందనీ, తొందరగా వొచ్చి, మధ్యాహ్నం భోజనానికి తీసుకొని వెళ్తాననీ చెప్పారు."

"ఇవాళ నాకు తీరు బడేటు కాదా? యింకొక నాడు ఆయనగారితో కలిసి మాట్లాడతాను. ఆలస్యం చేయడం బాగుండదు. గ్లాసు ఒకటి తీసుకొనివస్తాను." అని అంటూ వంటగది కడు నుంచి పోతే కొవాలని వినిపించింది. దానితోపాటే విమలబాబు వరండాలోకివచ్చి "శారదా—?" అని పిలిచాడు.

శారద ఒకసారికి వొచ్చి "రాండి—" అని అన్నది.

విమలబాబు లోపలకువొచ్చి రాఘవులును చూసి "ఓహో—రాజు కూడా వొచ్చాడా? యిటువైపు ఏదో పనిమీద రావడం జరిగింది. అటు వంటప్పుడు శారదనుకూడా చూద్దామనుకున్నాను. యిక్కడికి వచ్చాక వ్రజబాబు జబ్బుగా వున్నాడనీ, టెలిగ్రాం వచ్చిందనీ, మీరంతా యివాళే వెళ్తున్నారని విన్నాను. పదండి—మిమ్మల్ని స్టేషనుదాకా పంపి వస్తాను. పెట్టెలు కారులో పెట్టేస్తాను. సామానుకు ఏవిధమైన అడ్డంకీ వుండదు" అని అన్నాడు. యిష్టం లేకపోయినా రాఘవులేమీ జవాబు చెప్పలేదు.

స్టేషనుకు చేరి సామానంతా రైలులో వేశాక విమలబాబు రాఘవులు చేయిని తన చేతిలోకి తీసుకుని "రాజా! నేను నిన్నొక విషయంగురించి ప్రార్థిస్తున్నాను. వ్రజబాబు జబ్బుకు ఒకవేళ ఏదన్నా సహాయం కావలసి వుంటే—నాకు టెలిగ్రాం యివ్వు నాయనా! జబ్బులో డబ్బుకూ—మనుష్యుల సేవకూ ఏదో విధమైన కొరత వేది తప్పక వుంటుంది. నీదగ్గర్నుంచి టెలిగ్రాం రావడంతోనే ఎవర్నో ఒక పెద్ద డాక్టరును తీసుకునివస్తాను. నేను వ్రజబాబూ, రేణుల క్షేమాన్ని, శుభాన్ని కోరేవాణ్ని!" అని అన్నాడు.

విమలబాబు కంఠధ్వని వినడంతోనే రాఖాలు ద్రవించిపోయాడు. ఆశ్చర్యంలో ఆయనవేపు చూస్తుంటే విమలబాబు లేనినవ్వును తెచ్చుకుని "నీకంటే ఆయనకు ప్రపంచంలో ఆత్మబంధువు లేడనే సంగతి నాకు తెలుసు రాజూ! అయినప్పటికీ నావల్ల ఆయనగారికి ఏవిధమైన సహాయం కావాలన్నా, నాకు కబురుచేయడం మరిచిపోవొద్దు...యిదే నేను నిన్నుకోరుతున్నాను. నా ప్రార్థనను నువ్వు త్రోసివేయకు—" అన్నాడు.

రాఖాలు ఏవో అనబోతూవుంటే—విమలబాబు మళ్ళీ "లేదూ, వ్రజబాబూ ఇవాళ ఎటువంటి అసహాయస్థితిలో వున్నారో నాకు బాగా తెలుసు రాజూ" అని అన్నాడు.

రాఖాలు కళ్ళు చెమ్మగిల్లినయ్! "నేనివాళ్టివరకూ మిమ్మల్ని అపార్థం చేసుకున్నాను. నన్ను క్షమించండి! పెదనాన్నగారికేమైనా సహాయం కావలసివచ్చినా, తప్పకుండా మీకు కబురుచేస్తాను." అన్నాడు.

19

ఎంతో జాగ్రతగా — నిపుణతగా కూడిన తారకుని సేవతో, పరిచర్యలతో—ప్రబంధంతో, సుందరమైన వ్యవహారంతో—ఉదాసీనమైన సవిత మనస్సు కొంత స్నిగ్ధమైంది. స్నేహవాత్సల్యాలతో నిండిన హృదయంతో ఆమె తారకనాథుని ప్రతి ప్రత్యేకవ్యవహారం — ప్రతి ప్రత్యేక కార్యక్రమమూ, ఆమాటల్లోపల ఏదో ఒక ఆశ్చర్యంతో కూడిన ప్రత్యేక విశేషమూ చూసి ముగ్ధురాలయింది. తారకనాథుడు కూడా సవితను కేవలం తల్లిలా నేగాక భగవంతుణ్ణి భక్తుడు సర్వాంగరూపంతో.—పొరపాట్లు జరగకుండా నిష్కల్మషహృదయంతో సేవజేసే విధంగా ఆమెకు పరిచర్యలుచేస్తూ సేవిస్తున్నాడు. అతని ఆదరసత్కారాల్లో ఏమాత్రమూ అశ్రద్ధలేదు.

మాటల సందర్భములో ఒకనాడు "నన్ను హరిద్వారం తీసుకొని వెళ్తున్నానని నువ్వు రాజుకు చెప్పలేదా నాయనా?" అని సవిత అడిగింది.

"లేదమ్మా—"

"కానీ, అందరికంటే ముందు అతనికి చెప్పవలసిన బాధ్యత నీకుంది తారక్?"

"నే ఎందుకని చెప్పలేదో అసంగతి మీకింకోసారి చెబుతానమ్మా."

"అమ్మ ముందు చెప్పేందుకు అవమానించేంత విషయం మీ ఇద్దరి స్నేహితులమధ్యా.—ఏం జరిగింది నాయనా?"

తారకుడు తలవొంచుకుని "బహుశా రాఘాలు మీకు చెప్పినా చెప్పక పోయినా, తొందర్లోనే మీకు చెబుతాను...—అయినా, నేను మీకు చెబుదామనే ఆలోచిస్తూ వున్నాను." అని అన్నాడు.

వొంచివున్న తారకనాథుని ముఖంవేపు తీక్షణంగా చూస్తూ సవిత "రాజుకు నువ్వంతో ముఖ్యస్నేహితుడవని విన్నాను. నువ్వతని హృదయాన్ని ఈపాటికి గుర్తించే వుంటావనుకున్నాను. కానీ,—నాయనా నువ్వు నారాజును ఇంతవరకూ గుర్తించలేదని యిప్పుడు తెలుసుకున్నాను." అన్నది.

తారకుడు చంచలుడై "ఎందుకనమ్మా—?" అని అడిగాడు.

"అతనికి ఎవరెంత యిదిగా అపకారంచేసినా, నారాజుమాత్రం ప్రపంచంలో ఏమనిపించుకుంటూ, అతనిపేరు చెడపెట్టడు. పెట్టబోడు! ఒకరిమీద నేరాలు చెప్పిగానీ, వాళ్లతప్పులు సవరించి న్యాయంచేసే విధానం గానీ, అతను తన జీవితంలో నేర్చుకోలేదు తారక్! అతను నేర్చుకున్నదల్లా—సహించడమే నాయనా!"

"క్షమించాలమ్మా! నేను చెప్పేవిషయంలో దోషమేమన్నా వుంటే, దాన్ని 'పొరపాటు'ని మాత్రం అనుకోకండమ్మా! రాఘాలుమూలంగా నావిషయంలో మీరు విన్నమాటలూ, చెప్పబోయేసంగతులూ ఒకవేళ బయటికి నిజమైనా—వాస్తవంగా అవి నిజంకావమ్మా."

సవిత నవ్వి "నేను రాజువల్ల నీవిషయంలో ఏమీ వినలేదు నాయనా! ఎప్పటికీ అతని నోటినుంచి వినలేను. ఈవిషయంలో నువు నిశ్చింతగా వుండు." అని అన్నది.

తారకనాథుడు అకస్మాత్తుగా, ఉత్తేజితుడై—తలా, చేతులూ తిప్పుతూ "కానీ,—ఈమాటను నేనొప్పుకోనమ్మా! మా పోట్లాటలకు కారణమేమిటో యింతవరకూ మీకుకూడా చెప్పకుండా దాచిఉంచడం, అతనికి న్యాయమేనా? యిదేనా అతనిధర్మం?—మీరాయన్ని ప్రేమతో

దూరికితీసి అన్నం పెట్టే పెంచలేదు. పైగా మీదుగారే అతను తపస్సూ, దీక్షా—తెలివితేటలూ—గౌరవమూ అతని మంచిగుణాలనుకు పేరన్నీ పొందాడు...ఈనాడు అతను ఈ భూమిమీద వున్నాడనుకున్నా, పెద్ద మనిషిలా గౌరవంగా జీవిస్తున్నాడనుకున్నా, అందరికంటే — ఎవరికి యెక్కువగా ఋణపడివున్నాడు? — ఎవరిమనసూ, జిజ్ఞాసా—అసాధారణమైన జీవితంలో పొంగాడే శాఖాలువృష్టినీ. మనసునూ విశాలం చేసింది? ఏ తెలియనివ్యక్తి అపారప్రేమా, వాత్సల్యం—పైనున్న భగవంతుని కరుణలా—అతనిజీవితాన్నివిస్తారంగా,—సురక్షితంగా రక్షిస్తూ వుంది? అటువంటి తల్లిని రేవా నిజమైనసంగతిని దాచడం! దాన్ని నేనే స్వయంగాకూడా 'న్యాయ'మనేందుకు గానీ 'ఉచిత'మనేందుకు గానీ, ఆఖరికి 'పొరపాటు'ని చెప్పేందుకు కూడా ఇష్టపడనమ్మా" అని తాతగారు కొంచెం ఊపిరి పీల్చారు.

చెప్పవాల్చకుండా వింటూన్న సవిత "అయితే తాతా! మీ ఇద్దరి మధ్యా ఏమన్నా పోట్లాట జరిగిందా నాయనా?" అని అడిగింది.

"అయితే వినమ్మా! రాఘవులు నాతో మీ విషయం చెప్పి పరిచయం చేశాడు...అతను నిజంగా మీ అమ్మకన్న తల్లిలా భావించుకున్నాయితే ఎప్పటికీ అవిధంగా అటువంటి పరిచయం నాకు చేయడమ్మా."

సవిత మాట్లాడలేదు. నవ్వుముఖంలో మాత్రం కొంచెం మార్పు కనిపించింది.

"అతను ఒకరివిషయంలో ఎప్పటికీ యింకో విధంగా చెప్పే అలవాటు కలవాడు కాదని మీరంటున్నారు. దీనికి విరుద్ధంగానే నేనతని నోటి వెంట విన్నాను. అయినప్పటికీ అతను నాకు తనతల్లిని గురించి చేసిన పరిచయం నేను మీకు చెప్పలేను. చెప్పేంత అవసరంకూడా నాకు లేదు. అయినా—ఏమైనప్పుడన్నా నిప్పును మూడు బూడిదని అనుకున్నా—ఆపొరపాటు మాత్రం ఎంతో కాలముండదనీ, దాని అసలురూపం తొందరగానే బయటపడతుందనీ అమాయకుడు గ్రహించలేదు."

సవిత ఈసారికూడా ఏమీ మాట్లాడలేదు. ముందులాగే ప్రశ్నార్థకమైన దృష్టితో చూస్తూ వూరుకుంది.

"అవును. అతను మీ విషయమంతా తీరుగా నాతో చెప్పి 'ఇదంతా విన్న తరువాత కూడా నీకు ఆమెమీద అసహ్యంగానీ, తిరస్కారంగానీ కలగడంలేదా?' అని అడిగాడు. నేను 'అసహ్యించుకోవడం స్వాభావిక మేనని అన్నాను. మీమీద నాకు అశ్రద్ధ కలగేందుకు చెప్పిన సంగతని నాకిప్పుడేం తెలుసు? ఇంత కచ్చితమైన సంగతి అతని మనసులో లేకపోతే, ఇదంతా నాముందు చెప్పవలసిన అవసరం ఏముంది?"

సవిత శాంతంగానే "నామీద రాజేశ్వర్ అన్నది తప్పు కాదు తారక్! నువ్వు అనుకున్నదంతా నిజమే నాయనా!" అని అన్నది.

"అనుమానాలు ఎంత అసహ్యంగా వున్నాయో, నీకు తెలియదమ్మా."

"నా సంగతి తెలియదు. నాకు తెలుసు! నువ్వు తెలివిగా నా గురించి విన్నవి కొన్ని—రాళ్ళ మాటలు మాత్రం అతడు చెప్పాడు. వివాహయాన్ని గురించైనా అతడిప్పటికీ అడగలేదు."

ఆమె కంఠధ్వని ఏదో కొత్త నాదాన్ని పొందినట్లయింది. కొన్ని వేల సార్లు ప్రయత్నించినా పోల్చి చెప్పలేరు.

సవిత మెల్లమెల్లిగా "ఆమెను వివాహం చేసుకోవడమే కాదు గానీ,—అతనికి కనీసం స్నేహంగానైనా ఉంచుకోగలగావు. అతను బహుశా నీ పొరపాటును చూపాలనుకోలేదు నాయనా!—కొత్తమ్మను గురించి అతనువాడి నువ్వు గ్రహించుకోవడంలో పొరపాటు పడతావేమోనని నీకు ముందే అన్నిసంగతులూ స్పష్టంగా చెప్పాడు. అయినా—రాజు నా విషయంలో ఇబ్బంది చెప్పాడనే నువ్వు ఆలోచించుకున్నావు. నువ్వెంతో పెద్ద పొరబాటు చేశావు." అన్నది.

తారకనాథుడు కుప్పకూలిపోయిన గొంతుతో "కానీ, అమ్మా! ఇక నేనేమీ వినదలచుకోకపోయినా నువ్వా సంగతులన్నీ చెప్పడం......" అని అంటుంటే—సవిత అతని మాట పూర్తికాకముందే నవ్వి "కాదు నాయనా! నువ్వు బాగా చదువుకున్నవాడివి! నాలుగు వేపులా చూపులు ప్రసరించి ప్రతిసంగతినీ చక్కగా తెలుసుకొని మంచిచెడ్డలు ఆలోచించే శక్తి నీకు కావాలి నాయనా! ప్రపంచంలో దూరానికి నేను చూస్తున్నకొద్దీ, అన్నివస్తువులూ ఒకేవిధంగా కనిపిస్తుంటాయి! కానీ,—దగ్గరగా వెళ్ళి చూసినట్లయితే మాత్రం అన్నివస్తువులూ ఒకటి కావని తెలుస్తుంది. అంతే

గాకుండా పైటిసంగతిని చూసి లోపలివిషయాన్ని తెలుసుకోకుండా ప్రయత్నించడంగానీ, ఆలోచించడంగానీ—ఎప్పటికీ పనికిరాదని, మంచిది కాదని నీకుతెలుసు! ఈ విషయాలన్నీ సామాన్యులు గ్రహించలేరు. గ్రహించాలనుకోరు. కానీ—నువుమాత్రం వాళ్ళలాంటి దానివికావు. ఈసంగతి రాజుకుకూడా తెలుసు! అందుకనే అతను తనతల్లి విషయాన్ని నీముందు ఉన్నది వున్నట్టుగా విప్పి చెప్పాడు." అన్నది.

తారకుడు తన శరీరంలోకి ఆవేశం తెప్పించుకుని "సరిగ్గా జ్ఞాపకం రాకముందే — చిన్నతనంలోనే నేను నాతల్లిని పోగొట్టుకున్నాను. నే పెరిగున్నదల్లా తండ్రిగ్గనే!—తల్లిప్రేమ అనుభవించే సౌభాగ్యం నాకు లేదు. తండ్రే నన్ను ఎంతో గారాబంగా పెద్దవాణ్ని చేసి—మనిషినిగా తయారు చేశాడు. అటువంటి తండ్రే ఒకనాడు తన వ్యక్తిగత సుఖం కోసం—మాతృహీనుడైన పిల్లవాడి తలమీద ఒక సవతి తల్లిని తీసుకొని వచ్చి పెట్టినప్పుడు దుఃఖంతోనూ—అభిమానంతోనూ, తిరస్కారంతోనూ—నిర్వీర్యమైపోయిన తండ్రిప్రేమను భరించలేక నేను ఇల్లువొదిలి పరదేశాల పాలయ్యాను. తండ్రిముఖం మళ్ళీ ఎప్పుడూ చూడలేదు. నేను పుట్టినప్రాంతం కూడా మళ్ళీ ఎప్పుడూ చూడలేదు. మిమ్మల్ని చూశాక, నేను మళ్ళీ జీవితంలో తల్లీ దండ్రీ ప్రేమను పొందగలిగాను. అప్పట్నుంచీ నాకు మిమ్మల్ని తల్లిలాగు చూసుకోగలిగాను. తల్లిప్రేమను పంచుకోలేని ఈ అభాగ్యహృదయం—మీవల్ల ఆలోటును పూర్తి చేసుకోగలిగింది. మీజీవితంలో ఎంతగొప్ప అపరాధం జరిగినా, మీహృదయంలోని అనంతమైన మాతృప్రేమ ఏమాత్రం చెరిగిపోలేదు. హరించుకుపోలేదమ్మా! అదే అన్నింటికంటే—మాబోటి అభాగ్యుల సంతానానికి కల్పతరువమ్మా!" అన్నాడు.

"మీ నాన్న ఇంకా జీవించేవున్నాడా ?—అటువంటప్పుడు ఒకనాడు నాతో 'నాకు తల్లీదండ్రీ లేరని' చెప్పావేం నాయనా ?"

తారకుడు నవ్వి "నేను నిజమే చెప్పానమ్మా! నాజన్మకు కారకులనే వాళ్ళు జీవించివున్నా, నాతండ్రిమాత్రం లేడమ్మా! తండ్రి చనిపోకుండా బ్రతికేవుంటే, తల్లిలేని అభాగ్యపు పిల్లవాడిజీవితానికి సవితితల్లిని ఎప్పటికీ తీసుకురాడని నానమ్మకం!" అన్నాడు.

సవిత కళ్ళుదించుకుని అతనివేపు చూస్తూవుంది.

"నా జీవితంలో ఎన్నో గొప్ప గొప్ప కోరికలతో—ఆశయాలతో, అభిలాషలతో వున్నాను. కేవలం ఏదో యింతింత తిండితిని—ఏదో ఒక విధంగా బ్రతుకుదామని నాకులేదు. ఈ జీవితం మధ్యలో ఐశ్వర్యంతో, సుఖమైన సాంసారిక జీవితంతో జీవిద్దామనుకున్నాను. కొన్ని వేలమంది మధ్యలో వున్నా నామీదే చూపులుండాలనీ, కొన్ని వేల పేర్లలో నాపేరే వెదకాలనీ, అనుకునేవాణ్ని! శాశ్వతమైన సాహిత్యంతో, కీర్తిప్రతిష్ఠలతో—గౌరవసన్మానాలతో ఒడదీయబడకుండావుండి—ఉన్నతమైన జీవితంలో జీవిద్దామనుకున్నాను. కేవలం డబ్బుసంపాయించడమే నాజీవితలక్ష్యం కాదు. ఆఖరికి గొప్ప ఉద్యోగం చేస్తానే గర్వం వుందామని నాకులేదు."

"అవి చాలామంచివే నాయనా! మానవజీవితాలకు ఇటువంటి గొప్ప గొప్పకోరికలే వుండాలి! అతిగొప్పఉద్దేశాలతో మనముంటేనే—జీవితం అంతముదాకా తిన్నంగా గడపవొచ్చు."

"ఎన్నికష్టాలుపడి—ఎన్ని తంటాలుపడి, ఎంతదుఃఖపడి నేను విశ్వవిద్యాలయపు చదువు పూర్తిచేశానో మీకు చెప్పేవున్నానమ్మా నేను పట్టుదలగలవాణ్ని! ఒకటి చెయ్యాలని అనుకున్నప్పుడు అది పూర్తి అయ్యేవరకూ నాకు విశ్రాంతిగానీ, ఆనందంగానీ సంతోషంగానీ వుండదు"

ఉత్సాహప్రపూరిత కోరికలతో వెలుగుతూన్న తారకనాధుని ముఖం చూస్తూ సవిత ఏమిటో ఆలోచిస్తూవుంది.

"నా జీవితంలోని విషాదపూరితమైన కథంతా మీకు చెబుతున్నానమ్మా! కాలంగాని కాలంలో నా మనస్సుకి ఏమీ అనుభవించలేదనీ, అనుభవించదనీ అనుకుంటూవుంది. ఒకవేళ ఒకప్పుడు కొన్నికోట్లరూపాయలు సంపాదించినా, వాటికేం లాభమేమిటా—అని ఆలోచిస్తుంటాను. ఒకవేళ నా పేరుప్రఖ్యాతులు దేశవిదేశాల్లోకి ప్రాకిపోయినా—అందువల్ల నాకు వచ్చేదేముంది? ఎన్నాళ్ళకీ ఐశ్వర్యశిఖరం చేరాకనే నా బాల్యావస్థ మొదలుకొని ఈనాటివరకూ ఆ యీ ఆగని దాహం తీరుతుందా? ఎప్పట్నుంచో ఇప్పటివరకూ, అభిమానమనే దుఃఖాన్ని గోప్యంగా నేను నా అంతరాళంలో దాచుకుని ఒంటరిగా మౌనంగా కుములుతున్నానో—దేనికోసం నేను భగవంతునికి కూడా నివేదించుకోలేనో—నా ఆవేదన డబ్బుతో—కీర్తితో, కళ్ళకీల జీవిత చరిత్రలో ఎప్పటికైనా దూరమవుతుందా?—యివన్నీ ఆలోచిస్తున్నకొద్దీ మనసు మహా ఆవేదన పడుతూవుంది. ఉత్సాహం,

కోరికలు మట్టిలో పొర్లాడుతూవున్నాయ్! అదృష్టదేవత ఏ అభాగ్యుణ్ని ఈ ప్రపంచం మీదకు పంపి, చిన్నతనమునుంచే తల్లిప్రేమకు తావులేకుండా చేసుకొని వాడెంత గొప్ప దౌర్భాగ్యంతో మనిషిమాదిరిగా వచ్చాడో, ఆసంగతిని మాత్రం ఎవరికీ చెప్పి ఊరడి కలిగించుకోను! ఈ ప్రపంచంలో మానవుడికి భగవంతుడిచ్చిన గొప్పదానాల్లో మాతృప్రేమే ఉత్కృష్టమైన దానం! ఆ ప్రేమనుంచి ఏ జీవి మోసగింపబడుతుందో అతనికి......" అని అంటుంటే అతని కంఠం రుద్ధమైంది.

సవిత కనురెప్పల్లో నీళ్ళు కనిపించినయ్! ఆమె ఏమీ మాట్లాడలేదు. ఊరడించనూ లేదు. కానీ, ముఖంలో సానుభూతి ఛాయలు మాత్రం స్పష్టంగా కనిపించినయ్! భరించరాని ఏ గొప్పవేదన ఆమె ఇన్నిరోజుల నుంచి, మూకీభావంతో — ఎంతో యిదిగా హృదయంలో ఒకమూల దాచుకుంటూ వస్తూవుందో, ఆ ప్రచ్ఛన్న వేదనాభరిత స్థలాన్ని ఈనాడు తారకనాథుడు తెలుసుకోకుండానే తాకినట్లయింది. తారకుని చివరి మాటలు ఆమె హృదయంలో చేయివెట్టి కలచినట్లయింది. అశ్రువుగా కళ్లు క్రిందకు దించుకుని ఆమె తన అశాంతహృదయావేగాన్ని అణచుకునేందుకు ప్రయత్నిస్తూవుంది.

సరిగ్గా ఈసమయంలోనే బయటినుంచి పోస్టుబంట్రోతు "ఉత్తరం" అని కేక వేశాడు.

తారకనాథుడు బయటికి వెళ్ళి ఉత్తరం తెచ్చాడు. శారదే ఆ ఉత్తరాన్ని వ్రాసింది. విమలబాబుకు దారిలో రాఖాలు కలిసాడట. అతనినోటి వెంట 'వ్రజబాబూ, రేణూ క్షేమంగా ఉన్నారని' విమలబాబు విన్నాడట—

ఉత్తరంలోని సంగతులువిని సవిత నవ్వుతూ "శారదను కలుసుకునేందుకు రాఖాలు యిప్పుడు వెళ్ళడంలేనట్లుంది. అయినా—ఎలా వస్తాడు! శారద హరిన్‌పురం వెళ్ళలేదని అతనికి తెలియదు" అని అన్నా—తారకనాథుడేమీ మాట్లాడలేదు.

"నేను ఒక ఉత్తరం అతనికి వ్రాయాలనుకుంటున్నాను. ఒకపనిచేయ నాయనా! అతన్నిక్కడికి రమ్మనమని నువ్వొక ఉత్తరంరాయ్! నేనూ రమ్మనమని వ్రాస్తాను. అతనొకసారి యిక్కడికివస్తే మీ ఇద్దరి స్నేహితుల మధ్యవున్న బిగువు మాసిపోతుంది."

"సరే! నేనిప్పుడే అతనికి ఉత్తరం రాస్తానమ్మా!"

"రాజంటే నాకెంతో అభిమానం! అతని హృదయంలాంటి హృదయంగల వాళ్ళనెవర్నీ నేనింతవరకూ చూడలేదు?"

ఈమాటను సవిత మామూలు ధోరణిలోనే, స్వాభావికంగానే అన్నది. కానీ,—తారకునికామాట గాఢోఘాతంగా అయింది. బహుశా కొత్తమ్మ తన హృదయంలో సరిపోల్చేందుకే రాఘాలు విషయంలో మాట్లాడుతుందనుకున్నాడు. అతనిముఖం నల్లబడింది. మాట బైటికి పెగిలిరాలేదు.

సవిత ఇటువేపు అసలు చూడకుండానే "నేను రాజు విషయంలో ఆలోచిస్తున్నాకొద్దీ—నా ప్రేమాదరణలకు ఎక్కువగా రాఘాలా?—రేణా? అని అనుమానం కలుగుతూ వుంటుంటాది! రాజూ, రేణూ వీళ్ళిద్దరిలో నా కెవరెక్కువ? ఎవరు తక్కువ?—నిర్ణయం నేనింతవరకూ చేయలేక పోయాను." అన్నది.

"అటువంటప్పుడు మీరు మీ హృదయాన్ని యింతవరకూ గుర్తించలేక పోయారమ్మా!—రేణుతో రాజు ఎప్పటికీ సరిపోల్చకూడదు."

"ఎందుకని నాయనా?—"

"రాజును మీరెంతయినాగా పుత్రునిలాంటివాడనీ సంతానతుల్యుడనీ ఒప్పుకున్నప్పటికీ, మీకెవిధంగా అతను సంతానతుల్యుడవుతాడు? తుల్యుడని ఒప్పుకుంటే—అతనెప్పటికీ పుత్రునిలాంటివాడు కాదమ్మా! కాకూడదుకూడాను!"

"అన్నిచోట్లా—అన్నిపనుల్లోనూ—అన్ని విషయాల్లోనూ ఒకేవిధమైన నియమాన్ని పాటించలేను తారక్!"

"అదినాకు తెలుసమ్మా!—అయినప్పటికీ నేను చెప్పేదివినండి! సరే—మీరే స్వయంగా ఆలోచించిచూడండి! మీ హృదయంలో రేణూ—రాజులకోసం—ఎంత గౌరవం, మమతా ప్రేమలున్నా—యిద్దరికీ ఎంతో తేడావుంది. అసంగతి ఇట్టే గ్రహించవచ్చు! దానికి ఉదాహరణ పారిస్ పురం తాలూకు యాత్రే!—మీ ప్రయాణానికి ముందటిరాత్రే రాఘాలు మిమ్మల్ని వొద్దన్నట్లు విన్నాను. మీరు 'పిల్లవాడు పెద్దవాడయాక అతని అభిప్రాయం తీసుకోవడం అవసరమని' అన్నారుకూడాను! ఈమాట

ఏనే అతను తన అయిష్టాన్ని చూపించినా, మీరు దాన్ని లెక్కచేయకుండా నావెంబడి వచ్చారు. కానీ,—అమ్మా! ఒకవేళ తనే మీరిక్కడికి రావడానికి అడ్డుపెట్టేటట్లయితే మీరు రాకుండానే వూరుకునేవారు."

సవిత కొంచెంసేపు వూరుకుని "నాకు తెలుసు తారక్! రాజా అభిమానంతో కోపగించుకుని నన్నిక్కడికి రావద్దని అన్నాడు. అది అతని తప్పే! నిజంగా అతను నన్నిక్కడకు వెళ్ళవద్దని చెబితే నేను వచ్చేదాన్ని కాను." అన్నది.

"కానీ,—నామాటనుకూడా వినండి! ఒకవేళ రేణు మిమ్మల్ని ఎక్కడికీ వెళ్ళవద్దని తర్కించినా—హఠం చేసినా, ఆమె మాటను వింటారా లేదా?"

ఆమాటవిని సవిత ఎంతోసేపు మెదలకుండా వూరుకొని అతరువాత మెల్లిమెల్లిగా "నువ్వనేది నిజమే నాయనా! మానవుడు తన హృదయాన్ని ఎక్కువగా గ్రహించలేడు. అయినప్పటికీ నేనొకటి అంటున్నాను. నాముందు రాజా రేణుకంటే ఎక్కువకాడు. అయినా—నేను రాజాకు తల్లికంటే ఎక్కువైనదాన్ని! నేనతన్ని ప్రేమగా చూడకపోయినా, రేణుకంటే రాజా నన్నెంతో ఎక్కువగా కన్నతల్లి అనుభవించే మాతృస్థానంకంటే—ఎంతో ఇదిగా చూస్తాడు. ఈవిషయంలో మాత్రం నేనెప్పటికీ పొరపాటు పడను." అన్నది.

తారకుడేమీ మాట్లాడలేదు. క్షణంసేపు గడిచినతరువాత మాటల ధోరణి మారుస్తూ "విమలబాబు ఉత్తరం ఇవాళకూడా రాలేదమ్మా" అన్నాడు.

"అయితే నువ్వాయనకు ఉత్తరంరాశావా?"

"రాశాను. ఏడెనిమిదిరోజులనుంచీ ఆయన ఉత్తరం రాయలేదు. అంతేకదూ!—"

"అవును. కానీ—నేనాయన ఆఖరిఉత్తరానికి జవాబురాయలేదు. అందుకనే ఉత్తరం రాయనట్లుంది. ఆయన సుఖంగావున్నాడనీ, సంతోషంగా ఉన్నాడనీ శారదవ్రాసింది, అదేచాలు!"

."మీరు అనుకున్న మనుష్యుల్లో ఆయనకూడా ఒకడేనమ్మా!"

సవిత జవాబేమీ చెప్పలేదు.

తారకుడు తనలో తాను అనుకున్నట్లుగానే "ఎంత మహత్తరమైన మనసూ,......ఉదారచరిత్రగలవాడు! నా స్వల్ప జీవితంలో అటువంటి సాత్విక జీవితంగల మనిషినీ, విశాలహృదయంగల మానవునీ నేనింతవరకూ చూడలేదు." అన్నాడు.

"ఈ మాటలన్నీ ఎవరినిగురించి అంటున్నావు తారక్? నిజానికి ఆయన డబ్బుతోతప్ప ప్రపంచంలో యింకేవిధమైన సారకాలుచేశాడు? ఏమంత గొప్పసుఖసంచయం ఆయన తన జీవితంలో అనుభవించాడు?"

"పౌరుషమే ప్రధానంగా ఏమనిషి తన స్వహస్తాలతో, యింతగొప్ప ఐశ్వర్యాన్ని సంపాయించికూడా పెద్దపెద్ద వ్యాపారాలు నడుపుతూ కొంతమంది మానవులకు యింత జీవనోపాధి కలిగించాడో అతని జీవితంలో అనుభవనీయమైన పెద్దపెద్దసాగికాలు జరిగినా, జరగకపోయినా—ఏమంత లెక్కకాదు. మగవాని జీవితంలో మహత్తరమైన ఈతృప్తియుండు యింకో కోరిక ఎందుకమ్మా?"

సవిత నవ్వుతూ జవాబు చెప్పలేదు. తారకుని నోటివెంట ఇంతసేపటి నుంచీ మానవుని జీవితంలోని గొప్పగొప్ప కోరికలూ, ఆశలూ, అనుభవాలూ, ఆదర్శాల విషయంలో—ఎన్నోరకాలైన కలపనలు వింటూవుంది. అయినా—తన జీవితలక్ష్యం ఎటువేపుందో యింతవరకూ ఆమె స్పష్టంగా చెప్పలేదు. అసలు చెప్పదేమో! తారకుని జీవితలక్ష్యం యిప్పుడిప్పుడే ఆమె కొంతవరకూ తెలుసుకోగలిగింది; చూడగలిగింది.

శుభతల్లి వచ్చి "అమ్మా! చాలాపొద్దెక్కింది. వంటవిషయం చూడరా?" అని అడిగింది.

"యిన్నిరోజులనుంచీ అమ్మగారిచేతి అమృతభోజనాన్ని తింటున్నాను. యిక దయవుంచి వంటమనిషికి ఆపనిని పురమాయించండి!—ఆవేడిముందు మీరు కూర్చుంటే తప్పకుండా జబ్బుపడతారు."

సవిత నవ్వి "పొయ్యిముందు వంటచేస్తూ కూర్చుంటే బెంగాలీ ఆడవాళ్లు జబ్బుపడరు తారక్!—ఎంతో ఆరోగ్యం కలుగుతుంది" అన్నది.

"అది సాధారణ స్త్రీలవిషయంలో అమ్మా! మీరటువంటివాళ్లు కారనీ ఆవేడికి మీరు ఆగలేరనీ నాకు తెలుసమ్మా!"

"నీకేమీ తెలియదు నాయనా!"

"ఎందుకు తెలియదమ్మా! నేను మీమాట ఒప్పుకోను! కలకత్తాలో మీకు వంటచేసిపెట్టే వంటమనిషిని నేను కళ్లారా చూశాను. అటువంట ప్పుడు యిక్కడ వంటమనిషి వండిపెట్టే భోజనాన్ని ఎందుకని తినరో కొంచెం చెప్పండి! ఇంతకూ వంటమనిషి చేతిఅన్నం తినకుండా, మీ అంతట మీరే స్వయంగా కష్టపడాలని అనుకుంటున్నారుకామా?—"

"అలాగే అనుకో నాయనా! ఈ విషయంలో నీకు కష్టమెందుకు కలిగించాలి?"

"కాదు...యిది కానేకాదమ్మా! రాణిలాంటి కోమల సుకుమార హృదయంగల నా తల్లిని వంటచేసేందుకూ, గుడ్డలు ఉతికేందుకూ నేను పంపనా! ఆ శ్రమను నేను చూస్తూ ఊరుకోనా?—ఈ పనులన్నీ మీకు తగినవేనా?"

సవిత కళ్లలో నీళ్లు గిర్రున తిరిగినయ్! కానీ,—ఏమీ మాట్లాడలేదు.

"అంతే! మీరు ఈ విధంగానే కూర్చోవాలి! దాసీనీ, వంటమనిషీ, మీపనులు చేస్తారు. వాళ్ళతో చెబుతాను. యిక మీ బలవంతంచేసి లాభంలేదు." అని తారకుడన్నాడు.

"నాయనా—తారక్! అలా అయితే నన్ను బలవంతం చేసిన వాడి వౌతావు. నువ్వు నన్ను ఆఖరికి ఏ ఒక్కపనీ చేయనీయక పోయినట్లయితే వంటమనిషి చేసిన భోజనం నాకు గొంతులోకి దిగదు. దాసీలతో సేవ చేయించుకున్నట్లయితే, కాళ్లు కట్టేసినట్లుగా వుంటుంది. ఈసంగతి తెలిసుండి కూడా, నువ్వు దాసీవాన్నీ, వంటమనిషినీ పెట్టినట్లయితే—నేనెంతో కష్టపడవలసి వస్తుంది."

"అయితే—మీరెల్లప్పుడూ ఈవిధంగా పనిచేస్తూనే కాలం గడుపు తారా?"

"ఎల్లప్పుడూ చేస్తానేమో తెలియదు నాయనా! కానీ,—దాసదాసీలతో సేవను చేయించుకోనని మాత్రం చెప్పగలను! ఒకవేళ భగవంతుడు తన చల్లని చూపులతో చూసినట్లయితే—ఏదోఒక సమయంలో కొంచెం తీరుబడి కలగడంతోనే వచ్చి మంచంమీద కూర్చుని దాస దాసీల సేవలు గ్రహిస్తాను..."

సవిత మాటల్లోని రహస్యాన్ని తెలుసుకోలేక తారకుడు విచారంలో మూసుకున్నాడు. చాలా సేపయాక మెల్లి మెల్లిగా "అమ్మా! మనిషిని మనిషివిధంగా 'మనుష్యమైన దృష్టితో' చూస్తుంటారా'—అని నేనాలోచిస్తున్నాను. కానీ,—నాదృష్టిలో మానవుడి పరిచయం కేవలం మానవుడుగా నే వుంటుంది. జాతి, కులం, గోత్రం—మొదలైనవాటి నన్నిటినీ వేరు వేరుగా చూడను. ఆకారణంలో నే, ముస్లిం—క్రిస్టియన్, బ్రాహ్మణ, శూద్ర, వైష్ణవ—శాక్తేయులు మొదలైనవారంతా నాకు ఒకటే!" అన్నాడు.

ఆమాట వినడంలో నే ఒక వింత ధరితమైన సవిత ముఖంలో ఆనందకిరణం మెరిసింది. "ఆసంగతి నాక్కూ తెలుసు తారకా! నీవు ఎంత గొప్పవాడివో, ఎంత ఉదారమైనవాడివో, నీతో పరిచయం కలిగినప్పుడే గ్రహించాను. నీమీద నాకెంతో నమ్మకముంది." అన్నది.

తారకుడు విస్మయంతోనూ—కుతూహలంతోనూ, "నన్ను చూడక ముందే మీరు గ్రహించారా! అయితే యివాళ్టివరకూ మీరు నాతో అనలేదే—" అని అడిగాడు.

సవిత మెల్లి మెల్లిగా నవ్వింది.

"నేను పరిచయం కాకముందే, విశ్వాసపాత్రుణ్నని ఎలాగ్రహించావమ్మా?"

"నే నేవిధంగా గ్రహించానో నీకెలా తెలుస్తుంది నాయనా! నువువిశ్వాసపాత్రుడవని అనుకున్నాను. అందుకే నీమీద వున్న ఆదరాభిమానాన్ని గొప్పగా చేసేందుకే నామనసును బాధపెట్టి నీదగ్గరకు వచ్చాను. యిందులో పొరపాటేమీలేదు నాయనా!" అన్నది.

"నన్నింతగా నమ్ముతున్నావా అమ్మా!"

"కేవలం నమ్మడమే కాదు నాయనా! నాకెవరూ కొడుకులు లేరని నీకు తెలుసు! పుత్రహీనురాలినైన నాకు రాను ఆకొరత తీర్చావు. అయినప్పటికీ, ఏదో విధంగా ఈహృదయానికి వెలితి కనిపిస్తునేవుంది. తెలియని ఆశూన్యత్వాన్ని నువు పూర్తిచేయాలి. ఆవెలితిని నువ్వే నింపాలి నాయనా!"

పిచ్చివాడిలా తారకుడు ఆమెముఖంలోకి చూశాడు.

20

శ్రద్ధతో రాఖాలు బ్రజబాబు మంచందగ్గరకు చేరేసరికి జబ్బు కొంచెంగా తగ్గింది కానీ,— సంపూర్ణమైన ఆరోగ్యం ఇంకా కలుగలేదు. ఈ జబ్బు బ్రజబాబు శరీరాన్నే కాకుండా, మనసును కూడా దుర్బలపరిచింది. రాఖాలును చూడడంతోనే ఆయన కళ్ళవెంట జలజలమంటూ నీళ్ళు కారసాగినయ్! స్వభావికంగా కోమలహృదయుడైన రాఖాలుకూడా, తన తండ్రి సమానుడైన పెదనాన్నగారి అసహాయస్థితి చూడడంతోనే బావురుమని ఏడ్చాడు.

బ్రజబాబు ఎంతో మృదువుగా "రాజా! నిన్ను నేను పిలిపించాను. నీ చెల్లెలిని సంరక్షించేవాళ్లెవరూ యిక్కడ లేరు నాయనా! అందుకనే నిన్ను పిలిపించాను." అన్నాడు.

రాఖాలు మాట్లాడలేకపోయాడు.

బ్రజబాబు ఎంతో క్షీణస్వరంతో "రాజా! మీరంతా మమ్మల్ని ఈ ఇంట్లో వదిలివేశారు. నా గోవిందుని పాదపూజాపావంలో మళ్ళీ ప్రతిష్ఠించలేకపోయాను. ఆయన తనస్థానంలో కూర్చుండలేకపోయాడు. నా గోవిందునికి రేణు నైవేద్యం పెడుతూవుంటే, అంతా తప్పనీ, ఆమె పెట్టకూడదనీ అడ్డుపెడుతున్నారు. నేను లేనట్లయితే—రేణు బరువు భారాలు ఇక్కడెవరు మోస్తారు నాయనా! నువ్వేమైనా నీవెంబడి తీసుకొనివెళ్ళి సతితల్లిదగ్గర విడు. హేమంతుకు సంతోషించదని నాకు తెలుసు! అయినప్పటికీ అతను రేణుకు మేనమామగారవుతాడు. ఆఖరికి ఇంట్లో వుండేందుకయినా యింత నీడనేది వుంటుంది. అంతకంటే ఇంకేమీ గత్యంతరంలేదు నాయనా!" అన్నాడు.

రాఖాలు మాట్లాడలేదు. తండ్రిలేని నిర్భాగ్యురాలు! పెళ్ళికాకముందే పెద్దదయిన పిల్లను సవితితల్లి అన్నగారు, నిలుచునేందుకు యింత నీడ యిస్తాడో, లేదో—ఆ సంగతి రాఖాలుకు అనుమానంగానే వుంది. అయినప్పటికీ అతను ఏమీమాట్లాడలేదు. బ్రజబాబు మళ్లీ "ఒకవేళ ఆమెకు ఏదోవిధంగా పెళ్ళిచేసివుంటే, నేను గోవిందుని శ్రీచరణాలమీద నిశ్చింతగా పడివుండేవాణ్ని! నా ఆఖరిగడియల్లో గోవిందుని నిశ్చలమైన

మనసులో స్మరించకలేకుండా వున్నాను నాయనా! రేణుమీద వున్న విచారంతో నామనసుకు విశ్రాంతి కేది లేదు అన్నాడు.

"ఈ విషయాలన్నీ యిప్పుడెందుకు పెదనాన్నగారూ? రేణును మేనమామగారింటికి పంపవలసిన అగత్యమేమొచ్చింది? కొంచెం మీవొంట్లో ఆరోగ్యం కలగనీయండి! రేణు పెళ్ళివిషయం కూడా నేనే వహిస్తాను."

"రేణు పెళ్ళి వొద్దంటూంది."

"పసిపిల్లలేమన్నా అంటే — ఆమాటలోనే ఎప్పుడూ వుంటామా? విపరీతంగా సంసారాలు మెప్పించలేకపోయినా ఆమె హృదయానికి కనబడని దెబ్బతగిలి — భరించలేక ఆమాటన్నదేమో! కానీ, — ఇప్పటిమీ పరిస్థితిని చూసి తన బరువుభారాలు నాకే వాల్చుకోవాలని తెలుసుకోలేదా?"

"రాజా! రేణు నీ కొంగిన్ని నాగురించి నీకు తెలుసు! రేణు తల్లిహృదయం ఎటువంటిదో నాకూ భగవంతునికీతప్ప యితరుల కెవరికీ తెలియదు. తన పట్టుదల కారణంగా తనను తాను నాశనం చేసుకుంది. ఆమె ఎప్పుడయితే పంతంపట్టుకుని కూర్చుంటుందో, అప్పుడామెను ఎవరూ ఆపలేరు నాయనా! ఆమెకూడా తనను తాను సమ్మాళించుకోలేదు. రేణు — ఆతల్లికూతురేకదూ? —"

"కానీ — పెదనాన్నగారి కూతురువిధంగా సాహసం చేయదనుకుంటాను."

"నువ్వామె హృదయాన్ని గుర్తించలేవు రాజా! తనతల్లిస్వభావం మద హాలాహలంగ పట్టుకుంది. సరిగ్గా గుర్తు తెలియని చిన్నతనంలో తన తల్లినిపోగొట్టుకున్నా, ఆ స్వభావం — ఆ ప్రకృతి, ఆ హృదయం — ఏవిధంగా అలవడిందో నాకేమీ అర్థం కావడంలేదు. కొత్త కోడలులాంటి తెలివితేటలు కలవాళ్ళూ, సౌమ్యమైన ప్రకృతికలవాళ్ళూ, ప్రపంచంలో అరుదుగా వుంటారు. ఈసంగతి నాకు తెలిసినంతగా యింకెవరికీ తెలియదు. అటువంటి కొత్తకోడలే......" అని అంటుంటే ఆయన గొంతు రుద్ధమైంది. కన్నీళ్ళు తుడుచుకుని "యిదంతా నాఅదృష్టం తప్ప యింకేమీ కాదు నాయనా! నేనామె నెప్పుడూ దోషి అని మాత్రం అనను." అన్నాడు.

ఈవిధమైన ఆలోచనలతో బ్రజబాబు ఉత్తేజితుడవడం చూసి రాఘవులు విసనకర్రతో విసురుతూ "ఈ సంగతులన్నీ యిప్పుడెటుంచండి పెదనాన్న

గారూ! ముందు మీకు ఆరోగ్యం సరిగ్గా వుంటే—ఆ తరువాత అన్నీ చూసుకోవచ్చు" అన్నాడు.

వ్రజబాబు తన జీవితంలో సవితను గురించి ఈవిధంగా ఎప్పుడూ అనలేదు. అందుకని ఈనాడు ఆయనగారి మాటలకు కొడుకులాంటి రాఘాలుకు ఎంతో ఆశ్చర్యం కలిగింది! తన మనసులోని రహస్యాన్ని ఒంటరిగా భరించేందుకు వ్రజబాబుకు సామర్థ్యం లేకపోయింది.

సరిగ్గా ఈ సమయంలోనే బయటినుంచి శారదవచ్చి వ్రజబాబుకు నమస్కరించింది. వ్రజబాబు చకితుడై రాఘాలువైపు చూసి "మీ అత్తమ్మ కూడా వచ్చిందా నాయనా?" అని అడిగాడు.

"రాలేదు. ప్రస్తుతం ఆమె కలకత్తాలో లేదు. తారకబాబు దగ్గరికి వర్ధమానం వెళ్ళింది. మీరు జబ్బుగా వున్నారని విని శారద ఎంతో విచారపడింది. 'పద. నాన్న నన్ను గుర్తు పట్టగలరు. నేను చేసే సేవను నాన్నిప్పటికీ కాదనరు' అని అన్నందున ఆమెను తీసుకువచ్చాను."

వ్రజబాబు దిండుమీద తలపెట్టి "రాఘా! నా కూతురు లేదు. బ్రతికున్నంతకాలం నాకెవరూ సేవ చేసే అవసరం లేదు. శారద రావడంకూడా మంచిదే! ఆమె నా రేణును చూస్తూంటుంది. ఆమెకుకూడా సాయం చేసేవాళ్ళెవరూ లేరు. యింట్లో పనీ, భగవంతుని సేవా — శుశ్రూషా చేస్తూ రాత్రింబగళ్ళు ఒక్క క్షణంకూడా పాపం—రేణుకు తీరుబడి వుండడం లేదు" అని అన్నాడు.

"మీ జబ్బుసంగతి అత్తమ్మకు తెలియజేయమంటారా పెదనాన్నగారూ?"

గాబరాగా వ్రజబాబు "వద్దొద్దు! నీకేమన్నా పిచ్చా నాయనా! అటువంటి పనెప్పుడూ చేయకు. నా జబ్బుసంగతి విని వినడంతోనే ఇక్కడికి కూడా పరుగెత్తుకుని వస్తుంది. ఎవ్వరూ ఆమెను ఆపలేరు" అన్నాడు.

రాఘాలు మాట్లాడలేదు.

బలంలేని వ్రజబాబు దేహంలో పక్షవాత లక్షణాలు కనిపించింది. రక్తపాతం ఎక్కువయింది. ప్రాణం పోయేందుకుకూడా వీలుండవచ్చు! ఆ వూళ్ళోనే ఎం. బి. ఫేలయిన డాక్టరు ఈవిధమైన విషమపరిస్థితుల్లో రోగికి తను ట్రీట్ చేయడానికి భయపడుతున్నాననీ, ఎందువల్లనంటే—అత్యావసరమైన మందులూ, యింజక్షన్లూ యిక్కడ దొరకడం కష్టమనీ, ఈరోగికి

కలకత్తాలాంటి సిటీలో చికిత్స చేయించడం మంచిదనీ, అయితే, రోగి ప్రస్తుతపరిస్థితుల్లో కదలకూడదనీ సలహాయిచ్చాడు. అటువంటిపరిస్థితుల్లో పరిత్రాణమెలా సాగుతుంది? ఆడాక్టరు చెప్పినట్లుగానే గుండె ఎంతో బలహీనంగా వుంది. నాడి మహావేగంగా కొట్టుకుంటూవుంది. యిక వుండట్లా ఒకేదారి! కలకత్తానుంచి మంచిడాక్టర్నెవర్నైనా రావటం!

రాఖాలు సందిగ్ధావస్థలో పడ్డాడు. కలకత్తాలోని పెద్ద పెద్ద డాక్టర్ల పేర్లు అతనకు తెలుసు! అయినా — పరిచయం కానీ, వాళ్ళతో మాట్లాడడం కానీ అతనికి కలగలేదు. అదీగాక రోగికి ఏ డాక్టరును తీసుకు వస్తే బావుంటుంది? — యిదికూడా ఒక సమస్యే! పైగా డబ్బుగావాల్సి యుంది. తను సంపాయించిన కొద్దిమొత్తం రోగి జబ్బుక్రింద ఖర్చయి పోయింది. ప్రజబాబుకు చికిత్స చేయించాలంటే తగినంత డబ్బుండాలి! పీర్పుదార అటువంటిదేమీ కనిపించడంలేదు. యిటువంటి పరిస్థితుల్లో కొత్తిమ్మకు తెలియపరచడంకన్నా — వేరే యింకోవిధమైన దారి కనిపించడంలేదు. ఈసంగతి తెలియడంతోనే కొత్తిమ్మ తప్పకుండా వస్తుంది. తరతరాలనుంచీ వున్న ఆ వూళ్ళోని భూస్వాముల యింటికి వస్తే ఆమెకేమంత కష్టముండదనుగానీ, ఆ పరిణామం రోగికే ఎక్కువ అశుభాన్ని కలిగిస్తుంది. ఎంతో విచార సముద్రంలో మునిగిన రాఖాలుకేమీ పరిష్కారమూ కనిపించ లేదు. ఏదోవిధమైన ప్రయత్నం అత్యవసర మవుతూంది.

ఆమధ్యాహ్నం రాఖాలుకు విమలబాబు దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. ప్రజబాబు ఆరోగ్యాన్ని అడిగి, ఆఖరిలో "ప్రజబాబుకు డాక్టర్లూ, నర్సులూ, మందులూ, కావలసివుంటే నాకు తప్పకుండా కబురు చేయండి." అని వుంది.

విమలబాబు ఉత్తరం చేతోపట్టుకుని ఆలోచిస్తూ వుండగా శారదవచ్చి ఆ వుత్తరం ఎక్కణ్ణుంచి వచ్చింది దేవతా?" అని అడిగింది.

"విమలబాబుగారి దగ్గర్నుంచి—"

"కలకత్తానుంచి డాక్టర్ని తీసుకరావాలని మీరనుకుంటున్నారుగా, విమలబాబుకు ఆ సంగతిని గురించి రెండు ముక్కలు వ్రాశారంటే—వున్న పళంగా మంచిడాక్టర్ని పంపుతాడుగా?"

"ఊఁ!

"మీరేమో ఆయనగారి సహాయంతీసుకోకేందుకు వెనుకా ముందా డుతూ అనుమానిస్తున్నట్లున్నారు."

రాఘవులు మాట్లాడలేదు.

శారద కొంచెంసేపు వూరుకుని మెల్లిమెల్లిగా "పెదనాన్నగారి స్థితి చూస్తుంటే ఎప్పుడేంజరుగుతుందో చెప్పలేకుండా వున్నాము. మీరేంచేయ దలచుకున్నారో—ఏవిధంగా నడవాలని అనుకున్నారో—తొందరగా నిర్ణయించుకోండి!—కానూ, పెదనాన్న సంకతో కోత్తమ్మకు డబ్బుపంప మని వ్రాయండి" అని చెప్పింది.

రాఘవులు అందుకుకూడా మాట్లాడలేదు.

"మీరింకోవిధంగా అనుకోకుండావుంటే ఒకసంగతి చెబుతాను."

ప్రశ్నార్థకమైనదృష్టితో రాఘవులు ఆమెవేపుచూశాడు.

"తుచ్ఛమైన మానావమానాలూ, ఉచితానుచితాల బరువులూ లెక్క కడుతూ నడిచేకంటే—ఈ సమయంలో పెదనాన్నగారి ప్రాణాలు రక్షించబడడమే ముఖ్యమని నాఉద్దేశ్యం! మీరుకూడా ఆయనజీవితాన్ని గురించి నాదృష్టితో చూడండి."

"ఇంతకూ నన్నేంచేయమంటావు!—"

"ఈ విషమపరిస్థితిలో విమలబాబునో—కోత్తమ్మనో సహాయమడగ మంటాను. కోత్తమ్మచేసే సహాయంవల్ల రేణుకు సంతృప్తి వుండకపోవడం సహజమే! కానీ,—మీకేంకష్టం?—"

"నువు చెప్పింది నిజమే శారద! పెదనాన్నగారి కున్న ఈవిషమ పరిస్థితిలో ఆయన జీవించడమే అనుమానంగా వున్నప్పుడు, ధర్మాధర్మాల కోసం—ఉచితానుచితాలకోసం నేనాలోచిస్తూవుండడం అనవసరమే! అటువంటప్పుడు నువు చెప్పినట్లుగా కోత్తమ్మకో, విమలబాబుకో కబురు చేయడం మంచిది."

"కానీ,—కోత్తమ్మను వద్దని పెదనాన్న అనాడు చెప్పావు."

"అవును! అయితే విమలబాబునే—విమలబాబు పెదనాన్నకు బాగా తెలుసు! పెదనాన్నగారికి చెప్పి కబురు చేస్తేనో!"

"మంచిదే: కానీ, రోగిని యిటువంటి విషయాలు మరీబలహీనపరిచి చలింపచేయవా?"

"అయితే మరేంచేయను శారద? ఆయనగారికేమీ చెప్పకుండానే విమలబాబుకు కబురుచేయమంటావా?"

"అలా చేయడం ఎంతో మంచిది దేవతా"

రేణు గోవిందునికి నైవేద్యం తయారు చేస్తూవుంటుంది. శారద దూరంగా కూర్చుని కూరగాయలు తరుగుతూ ఏవో మాట్లాడుతూ వుండేది. ఆ సంభాషణలో ఏవేవో చిల్లర విషయాలు మాట్లాడుకునేవాళ్ళు.

ప్రతిరోజూ యీవిధంగానే జరుగుతూ వుండేది. రేణు మాత్రం ఎప్పుడూ మూకీభావంతోనే వుండేది. శారద మాటకారి! ఎన్ని సంగతులు చెప్పేదో— వినిపించేదో లెక్కలేదు. అన్నిటికంటే శారద ఎక్కువగా తన 'దేవత'ను గురించిన విషయాలే చెప్తూవుండేది. మాట్లాడుతూవుండేది. కొత్తమ్మ విషయంకూడా చెప్పేది! అద్దెవాళ్ళ సంగతులు — వాళ్ళసంసారాల పరిస్థితులూ చెప్పేది. చెప్పనిదల్లా రమణిబాబు విషయంలోనూ—తన జీవిత రహస్యాన్ని మాత్రమే! రేణు ఏ విషయంలోనూ, ఏమాత్రంకూడా తన కుతూహలాన్ని తెలియబరిచేదికాదు.—చారెడు కళ్ళతో శారదను చూస్తూ వుండేది. రెండుచేతులూ ఏదో ఒకపనిలో మునిగివుండేవి! పనికిరాని ఎక్కువ తక్కువ మాటలెప్పుడూ ఆమె నోటవెంట వినలేదు.

కూరగాయలు తరుగుతూ శారద "దేవత ఇవాళ విమలబాబు గారికి టెలిగ్రాం యిచ్చేందుకు వెళ్ళాడు. కలకత్తానుంచి మంచిడాక్టరును పిలుచుకు వస్తాట్ట! రేపు మధ్యాహ్నానికల్లా డాక్టరు గారిని తీసుకుని ఆయన రావొచ్చు..." అన్నది.

రేణు విస్మయంగా ఆమెముఖంలోకి చూస్తూ మాట్లాడకుండా వూరుకుంది.

"విమలబాబుగారు వచ్చాక ఎంతో ధైర్యంకలుగుతుంది. కావలసిన ఔషధాలూ, సరైనచికిత్సా—పథ్యం అన్నీ సరిచేయవచ్చు. పెదనాన్న తొందరగా ఆరోగ్యవంతుడవుతాడు."

రేణు ప్రశ్నార్థకమయిన దృష్టితో చూస్తూ వూరుకుంది. శారద తన మనసుకు వచ్చినదంతా అంటూనేవుంది. "ఇటువంటి మనిషిని ప్రపంచంలో చూడలేదు రేణూ! ఎంత చక్కని ఆశయం గలవాడో, అంత త్యాగ బుద్ధి, విరక్తీ గలవాడు. మనదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వ్యాపారం చేసి కొన్ని లక్షలరూపాయలు సంపాయించాడని విన్నాం! కోటీశ్వరుడని కూడా విన్నను. అయినా—ఏవిధమైన అహంకారంలేని యిటువంటి వినయశీలుని ఈ జీవితంలో నేనెక్కడనీ చూడలేను. నిజంగా ఆయన్ని పరమశివుడనుకోవచ్చు! అలా కానట్లయితే భగవంతుడు ఆయన కెందుకంత ఐశ్వర్య మిస్తాడు? విమలబాబుకు ధనం ఎంతవుందో,—అంత గొప్ప విశాలమైన హృదయంకూడా వుంది."

రేణు ఆశ్చర్యంగా విని గోవిందునికి నైవేద్యంచేసి—తండ్రిగారికి పథ్యం చేస్తూవుంది. మొదలకుండా వ్రాయకున్నా శారద మాటల్ని ఆమె ఎంతో ఆప్యాయంగా వింటూవున్నదని అనుకోవచ్చు!

శారద సంభాషణ సాగరంలో పోటువచ్చినట్లు "ఆనాడు మాకందరికీ నిలవ నీడకేది లేకుండా పోయినప్పుడు విమలబాబు రక్షించాడు. అప్పటి దుర్భర గతుకు తెచ్చుకుంటుంటే నాకివాళకూడా కళ్లు గిర్రున తిరుగు తున్నయ్! ఏయింట్లో నివసిస్తున్న వాళ్లందరికీ ఆశ్రయమనేది బలంగా, నమ్మకంగా ఎవరికి వుంటుందో, అటువంటి మాకొత్తమ్మ నిరాశ్రయు రాలిగా ఎప్పుడైతే మారిపోయిందో, అప్పుడు మా భయం—విచారం, భగవంతునికే తెలియాలి రేణూ! అందరికంటే నా కాళ్ళక్రిందవున్న భూమి క్రుంగిపోతున్నట్లుగా అయిపోయింది. అమ్మగారు తప్ప ప్రపంచంలో నాకెక్కడా చెప్పుకునేందుకు ఆశ్రయంగానీ—అండగానీ లేదు." అన్నది.

రేణు విస్మయంగా శారదను చూస్తూ "ఎందుకనీ?—" అని అడిగింది.

"నీకంతా చెప్పానమ్మా! నువ్వన్నీ మర్చిపోయావులావుంది! నా యీ చెడురోజుల్లో, అమ్మగారే నన్నెంతో ప్రేమగా ఆదుకుందనీ, అందువల్లే నేను బ్రతికాననీ చెప్పలేదూ?—"

"ఆ తరువాత—?"

"ఆతరువాత సంగతికూడా విన్నావు. కొత్తమ్మా, ఈదేవతా—యిద్దరూ కలిసి నాకు ఇండోనేమ్మను ప్రసాదించారు; రేణూ! మధ్యమధ్యలో నే

నప్పుడే చనిపోయినట్లయితే ఏమయేదో అని ఆలోచించేదాన్ని."

"శారదక్కాయ్! ఒకవేళ అప్పుడునువ్వు చనిపోయినా—నష్టమేమిటి?"

"ఎంతో నష్టం కలిగేదమ్మా! నువ్వింకా చిన్నపిల్లవు. నీకేం తెలుసు?"

రేణు మెదలకుండా పనిచేసుకుంటూవుంది. శారద కూరగాయలు తరుగుతూ—బియ్యాన్ని జావకోసం వేయించి ఒకప్రక్కకు పోగుచేసి "ప్రపంచంలో అసలైన వస్తువు అనుభవించాలనుకుంటే—దానికెంతో డబ్బు ఖర్చుచేయవలసి వస్తుంది. కొంతని దానికే ఖరీదు ఎక్కువగా వుంటుంది! నాజీవితంలోని విషయాలుకూడా ఇంతే ననుకో! 'అసలూ,'—'నకిలీ' అనే సమస్య మానవుల మధ్య ఏది చెడ్డదో—ఏది మంచిదో, అని గుర్తించేందుకే వీలులేనంత కఠినమైపోయింది. ఛీ! ఎవరెంత ఎక్కువగా జీవితంలో సంపాయిస్తారో. పోగుచేస్తారో—వాళ్ళు, అంతకంటే ఎక్కువ ఖరీదు ఇవ్వవలసుంటుంది. విచారసముద్ర మధ్యంలో చివరకు నేను గ్రహించిందల్లా—జీవితంలోని సారాన్ని అనుభవించండే, కొంకరదారిని నడవండే—జీవితానికి పరీక్ష కాగదని గుర్తించాను" అన్నది.

రేణు దేన్ని సరిగ్గా తెలుసుకునేందుకు శారదను గుచ్చిగుచ్చి అడిగేది కాదు. కానీ,—ఈనాడు ఆమెకు ఏం జరిగిందో తెలియదుకానీ, ఆమె సాహసించి "శారదక్కాయ్! నువ్వు నీ జీవితంలో ఎన్నోకష్టాల్ని అనుభవించావు. మరి ఆ కారణంతోనైనా నువ్వు సరైన వస్తువుకు పొందగలిగావా?" అని అడిగింది.

శారద తృళ్లిపడింది. రేణు ఈవిధంగా ప్రశ్నిస్తుందని ఆమె అనుకోలేదు. కొంచెం భయపడుతూ "ఎలా చెప్పగలను చెల్లీ?" అని అన్నది.

"ఏం—యివన్నీ ఏవిధంగా చెప్పగలిగావు?"

"నేనేమన్నా సంపాదించానో, పోగుచేసుకున్నానో లేదో—నాకే తెలియదు. అయినా—నేను సంబాళించుకున్నాననిమాత్రం చెప్పగలను."

"శారదక్కాయ్! ఏ భర్త నిన్నీవిధంగా, ఒంటరిగా—అసహాయస్థితిలో వదలివెళ్లాడో—అతన్ని నువ్వింకా భక్తితోనే పూజిస్తున్నావా?"

శారద జవాబు చెప్పలేదు. ముఖంమీద బాధమాత్రం కనిపిస్తూవుంది. బియ్యం పళ్లెంలో వేసుకుని రెండోగదిలోకి వెళ్ళింది.

సవిత

రాఘవులు వచ్చి "రేణూ!" అని పిలిచాడు.

"ఎందుకు రాజన్నాయ్!"

"పెదనాన్నగారి భోజనం తయారయిందా!"

"అయింది. నాన్నగారిని స్నానం చేయించేందుకు వెళ్ళాను."

"నిద్రపోతున్నారు. నీకు పని అభ్యంతరం లేకపోతే ఒకసారి రా. నీతో కొంచెంసేపు మాట్లాడాలి."

"ఇప్పుడే వస్తాను" అని కాగితాలు చేతులోకి తీసుకుని క్రిందికి వచ్చింది. రాఘవులు టేబిలుమీద కూర్చుని పత్రిక చదువుకుంటూ వున్నవాడల్లా, ఆమెవేపు దృష్టిమళ్ళించి "రా...కూర్చో." అని అన్నాడు.

రేణు కూర్చుని "డాక్టరుగారు ఇవాళ నీతో ఏం చెప్పారన్నాయ్!" అని అడిగింది.

"బాగానే వుందని చెప్పాడు."

"అటువంటప్పుడు కలకత్తానుంచి డాక్టర్ని ఎందుకు రమ్మనమని కబురు చేశారు?"

"నువ్వొక పిచ్చిదానివమ్మా! మంచి డాక్టరుకు చూపించి అతని సలహాకూడా తీసుకోమని చెప్పడం మనుష్య కర్తవ్యంగా! ఒకరోగానికి సరైన చికిత్స చేయడం—మందులు వాడడం పల్లెటూళ్ళలోని డాక్టరుకు చేతకాదు. మలేరియా, గుండెజబ్బు, చలిజ్వరం మొదలైన తీవ్ర వ్యాధుల కాలంలో, నాలుగు వేళ్ళలా చేతులుచాచి వాటిని కుదుర్చలేరు! అందుకని పిలిపించమని చెప్పాను. సరే,—ఈ సంగతిని వదిలెయ్! అత్యవసరమైన విషయంలో నీ అభిప్రాయం తెలుసుకోవాలని నిన్ను పిలిచాను."

రేణు మెదలకుండా చూస్తూ వూరుకుంది. పత్రికను మడుస్తూ రాఘవులు "పెదనాన్నగారికి కొంచెం నెమ్మదించడంతోనే మనమంతా ఇక్కణ్ణుంచి మకాం వూడబీకివేయాలి. కలకత్తాలో నాన్నగారికి బాగా ఆరోగ్యం చక్కబడేవరకూ అద్దెయింట్లో వుందాం! ఆతరువాత......" అని అంటుంటే మధ్యలోనే గొంతుపట్టుకున్నట్లయింది. రేణు విచారంతో శ్రద్ధాపూర్వకమైన దృష్టులతో చూసింది.

విచారంతో రాఘవులు "ఆ తరువాత ఏం చేయాలా—అని ఆలోచిస్తున్నాను. మళ్ళీ యిక్కడికిమాత్రం తిరిగి రావడం పడదు." అని అన్నాడు.

"ఎందుకని?—"

"యిన్ని సంవత్సరాల్నుంచీ మనిద్దరక్కడ వుంటూ ఆమాత్రం గ్రహించ లేవమ్మా రేణూ? మన కులస్తుల వ్యవహారసరళులు కళ్ళతో చూస్తూనే వున్నావు. పెదనాన్నగారికి కూడ జబ్బుగా వున్నా—ఆఖరికి ఒక్కరన్నా చూసేందుకు రాలేదు."

ఒక్క క్షణం సేపు నిశ్శబ్దంగావుండి "రాజుఅన్నాయ్! కలకత్తాలో ఒక సంవత్సరంపాటు వుండేందుకు మాకు శక్తిలేదు. యిక్కడ ఈ యింటికి అద్దెలేదు. పనిమనిషికి నెలకు ఒకరూపాయిజీతం! ధాన్యం, కూరగాయలూ యివేవీ కొనవలసిన పనిలేదు. ఎంత తక్కువలో సంసారం గడిచిపోతుందో చూశావా?" అని రేణు అన్నది.

"కానీ, పెదనాన్నగారి విషయంలో ఆయనస్థితికి నాకు నమ్మకంలేదు చెల్లీ! కొంచెం ఆలోచించిచూడు. ఆయనగారే లేనట్లయితే—నీకేం ఆశ్రయముంది? యిక్కడి బంధువులంతా నీతో సంబంధం తెంచుకున్నారు. నీకు సవితల్లి వుంది. కానీ,—ఆమె ముందుగనే వేరైపోయింది. కలకత్తాచేరాక అక్కడ నీకోసం ఒక సంబంధం చూడాలి! అప్పుడు పెదనాన్న నిశ్చింతగా వుండగలుగుతాడు. ఆయనకున్న కొద్దిపాటి ఆదాయంలోనే ఆయనకు సరిపోతుంది. నేను బ్రతికున్నంతకాలం ఒకరిమీద ఆధారపడ వలసిన పనిలేదు."

రేణు మాట్లాడలేదు. ఆమె మౌనాన్ని చూసి ఉత్సాహంతో "నేనెంతో యిదిగా ఆలోచించి చూశాను చెల్లీ! అంతకంటే సులువైన విధానమింకొకటి నాకు కనబడలేదు. తన కూతురుసంగతే అన్నిటికంటే ఆయన్ను ఎంతో బాధ పెడుతూవుంది. విచారం కలిగిస్తూవుంది. నిన్ను ఒకయ్య చేతిలో పెడితే ఆయనకి కష్టకాలం దాటినట్లే!—అప్పుడు గాని ఆయన పూర్వంలా ఆరోగ్యం పొంది, సంతోషంగా తిరగడు" అన్నాడు.

"నాన్నను ఒంటరిగా వొదిలి నేనెక్కడికీ వెళ్ళలేను రాజన్నాయ్!"

"నువు పెళ్ళికుండా వుండడానికి వీల్లేదమ్మా! అశక్తి నీకు లేదు. ఒక వేళ నువ్వే మగవాడివైనట్లయితే—నాన్నను వొదిలి ఇల్లువొదిలే ప్రశ్నే రాదు. గానీ,—ఆడపిల్లలకు పెళ్ళికంటే వేరే గత్యంతరం లేదు."

"చిన్నపిల్లలు విధవలై తండ్రిగారింట్లో వుండడం నేను చూశానన్నయ్!"

"ఆసంగతి నిజమేనమ్మా! అయినా, వాళ్ళకు తండ్రిగారింట్లో ఏవిధమైన ఆశ్రయం లేనప్పుడు, తప్పకుండా అత్తవారింటికి వెళ్ళి వుండడం కూడా చూసేవుంటావు. భర్తగారులేకపోయినా అత్తవారిల్లు వుంటుందమ్మా!"

రేణు తల వొంచుకుని "రాజన్నాయ్! పెళ్ళిచేసుకోవడం నాకిష్టం లేదని నానోటితోనే నేను నాన్నగారికి చెప్పాను. నేను పెళ్ళి చేసుకో లేను" అన్నది.

రాఘవులు నవ్వుతూ "నువ్వేమో తెలివిగలదానివీ, బుద్ధిమంతురాలివీ అనుకున్నాను. కానీ—యిప్పుడొక్కసారిగా పిచ్చిదానివిగాకూడా మారి పోయావు. అదే—ఒకవేళ నువ్వానాడు ఆవిధంగా అనకుండావుంటే, పెదనాన్నగారు బ్రతికేవారేనా? ఆకస్మాత్తుగా వ్యాపారమంతా తల క్రిందైపోయి, వున్నదంతా నాశనమైంది. తినినా తినకపోయినా తలదాచు కుని, కాళ్లు ముడుచుకునేందుకు వున్న స్వంతయిల్లుకూడా ఆఖరికి వేల మైంది. రోడ్డుమీదకు వచ్చి నిలుచున్నపుడు నీ పెళ్ళి ఆగిపోయిందనే నెపంతో పోట్లాడే హేమంతబాబు తన చెల్లెలూ, చెల్లెలి కూతుర్నీ తీసుకుని తన చెల్లెలువొంతు సగభాగం పుచ్చుకుని వేరైపోయాడు. లేనట్లయితే పెదనాన్న అడుక్కునేవాడి విధంగా తయారయేవాడు... ప్రపంచమంటే యిదే చెల్లీ!" అని చెప్పి ఒక నిట్టూర్పు విడిచి "యింత పెద్ద ఆపదలోకూడా భార్య తన అన్నగారితో కలిసి—భర్తగారు సంపా యించిన డబ్బుమీదా, లాభనష్టాలమీదా — వ్యాపారాలమీదనే తన దృష్టిని వుంచింది కానీ,—భర్తగారి హృదయాన్ని ఆయనగారి వ్యాపారం లోని నష్టానికి మూలకారణాన్ని గుర్తించలేకపోయింది. ఆఖరికి భర్తగారి విచారముఖాన్ని చూడనన్నా చూడలేదు...ఒకవేళ నువ్వానాడు అంత ధైర్యం చెప్పకపోతే, పెదనాన్న ఏ ఆధారంతో ప్రపంచంలో వుండే వాడమ్మా?" అని అడిగాడు.

"కానీ,— నేను నాన్నగారికి ధైర్యం కలుగచేయడానికే ఆ మాటల్ని అనలేదు అన్నాయ్! నేను చెప్పిందంతా నిజమే నన్నాయ్!"

ఆమె మాటలకు రాఘవులుకు ఉద్వేగం కలిగినా, నవ్వుతూ— "నిజం చెప్పకపోతే అబద్ధం చెబుతావా అమ్మా! నేనేమన్నాను? అయినా— ప్రపంచంలో ఎక్కువగా నిజమనే విషయం— 'అప్పుడప్పుడే నిజమ'వుతుందని నీకు తెలియదు తల్లీ!— 'శాశ్వతమైన నిజం' అనే వస్తువే వున్నట్లయితే— దాని పరిణామం నీ జీవితానికి అశుభం చేకూర్చేదని తెలుసుకో! ఏది శుభానికీ— సంతోషానికీ కారణమవుతుందో, శుభాశీస్సులు పలువురి నోటివెంట కురిపిస్తుందో, దాన్నే 'నిజ'మని అంటారు. మానవులకు ఏది 'అశుభం' కలిగిస్తుందో— అది 'నిజం' కాదు. ఆనాడు నీనోటినుంచి వెలువడిన ఏ మాటలు పెదనాన్నగారి హృదయానికి ఎంతో ఊరడింపూ, శాంతీ కలుగ చేశాయో— ఈనాడు కూడా నువ్వామాటల్నే పట్టుకుని పట్టుదలతో నిలుచున్నావంటే, నీ ఈ నడత పెదనాన్నకు అన్నిటికంటే ఎక్కువ కష్టాన్నీ, విచారాన్నీ కలిగిస్తుందని గ్రహించు!— ఆఖరికి నీ పట్టుదలే ఆయన మృత్యువుకు కారణంకూడా కావొచ్చు! అమ్మాయ్! విషం చావుకు సిద్ధంగావున్న రోగిని మృత్యుకోరలనుండి రక్షించి ప్రాణదానం చేస్తుందో, మంచి ఆరోగ్యంగా తింటూ తిరుగుతూవున్న మనిషిని ఆ విషమే చంపగలదనికూడా నమ్ము! ఒకానొక కాలంలో, ఒక పని— దేశకాల పరిస్థితుల ప్రకారం మానవుల కేవిధంగా 'మంగళప్రద'మవుతుందో— అదే ఒక్కొక్కప్పుడు 'అమంగళం'గా కూడా పరిణమించవొచ్చు! నువ్వు పెద్దదానివయ్యావు. చక్కగా నాలుగువేపులా చూసి, అత్యవసరమప్పుడు ఏదో ఒక ద్వంద్వార్థం వచ్చే మాటలన్నానని, జీవితంలోని మంగళామంగళాలనూ, ప్రయోజన నిష్ప్రయోజనాలనూ లెక్కచేయకుండా— అప్పుడేదో నోటికి వచ్చిన ఆమాటలన్నానని, దాన్నే పట్టుకుని ఆ జీవితంలోకి 'అశుభాన్ని' ఎప్పటికీ ఏరికోరి తెచ్చుకోవొద్దు రేణూ!" అని చెప్పాడు.

రేణు క్రిందకుచూస్తూ నిశ్శబ్దంగా కూర్చునివుంది.

21

కలకత్తానుంచి యిద్దరు డాక్టర్లు వచ్చి వ్రజబాబును పరీక్షించి చికిత్సకోసం తగిన బందోబస్తు చేసి వెళ్లారు. విమలబాబు కూడా యింకా కొన్ని రోజులవరకూ అక్కడే వుండాలనుకున్నాడు. డాక్టర్లు చెప్పినట్లు 'బ్లడ్ ప్రెషర్' కొంచెం తగ్గడంతోనే వ్రజబాబును కలకత్తా తీసుకొని వెళ్లాలనుకున్నాడు.

మెడికల్ కాలేజీకి చుట్టు ప్రక్కలెక్కడైనా మంచి వెలుతురున్న ఇంటిని అద్దెకు తీసుకుని తయారుగా వుంచమని తన మనుష్యులకు కబురు చేశాడు. వాళ్లుకూడా విమలబాబు కబురు ప్రకారం అంతా సిద్ధం చేశారు.

డాక్టర్లు చేసిన కృషివల్ల కొద్దిరోజుల్లోనే వ్రజబాబుకు ఆరోగ్యం కలిగింది.

చీకటి పడుతూవుంది. ఉత్తరపు వరండాలోని పడకకుర్చీలో వ్రజబాబు పడుకుని వున్నాడు. ఆయనకు దగ్గరగానే విమలబాబు పత్రికచూస్తూ కూర్చున్నాడు. 'ట్రేడ్ డిప్రెషన్' వ్యాపారంమీద ఆయనతో మాట్లాడుతున్నాడు.

ఈ ఆలోచనల ప్రసంగంలో వ్రజబాబు "మొట్టమొదట మీరు నా వ్యాపారాన్నంతా కొంటానని వచ్చినపుడు, యితర గొప్పవారిలాగే— మీకూ వ్యసనం,—తీక్షణమైన పరిశీలనా. వ్యాపారంలో ముందు కలుగబోయే లాభనష్టాల తేడా, వ్యాపారంలోని మెలకువలూ మీకు తెలీదు అన్నట్లు నాకు అనుమానం కలిగింది. ఇతరులకి మీకు పెద్దపెద్ద లాభాలు పంచియిచ్చే వ్యాపారులవల్ల సంగతంతాఏమని ఆశ్చర్యపడ్డాను. ఆశ్చర్యం ఎందుకల్లనంటే—యింత గొప్పవ్యాపారులై వుండికూడా నష్టం కలుగుతున్న నావ్యాపారాన్ని ఎందుకింత పెద్దధర పెట్టి ప్రియంగా కొంటున్నారా— అని అనుకున్నాను." అని అన్నాడు.

విమలబాబు నవ్వుతున్నాడు.

"సరేనండీ విమలబాబుగారూ! నిజం చెప్పండి! అటువంటి పరిస్థితుల్లో మీరు నావ్యాపారం కొనడంసంగతి అటుంచండి! చేతులు రెండూ జోడించి వూరికే తీసుకోమన్నా ఎవరన్నా తీసుకునేవారేనా? ఆ విషమ పరిస్థితుల్లో

ఆవ్యాపారం కొనడమనేది డబ్బును అనవసరంగా పాడుచేసుకోవడమే కదూ?"

విమలబాబు ఆవిధంగానే నవ్వుతూ జవాబు చెప్పలేదు.

"మీరెంతో ఉదారమైన స్వభావంగలవారు." అని వ్రజబాబు అన్నాడు.

ఇప్పుడు విమలబాబు నోరువిప్పి—"నాకంటే ఎన్నోరెట్లు మీరే ఎక్కువ విలక్షణమైన స్వభావంగలవారు" అన్నాడు.

"ఏవిధంగానో చెబుతారా!—"

"మీరంతా తెలుసుకునికూడా, కుచ్చితపు బుద్ధిలేకుండా—ముందువెనుకల ఆలోచనలేకుండా నమ్మదగినట్టి ఒక బంధువు చేతుల్లో, మీవ్యాపారమంతా వొప్పగించి—ఆ వ్యాపారం మీదికానట్లు హాయిగా,—నిశ్చింతగా కూర్చున్నారు."

"అయితే ప్రపంచంలో మనిషిని మనిషి నమ్మడం అంత పెద్ద అపరాధమా విమలబాబూ? ఏకారణంతోనైనాసరే—నమ్మకుండా వుండలేము" అని వ్రజబాబు నవ్వుతూ చెప్పాడు.

"మాటిమాటికీ నష్టం వస్తున్నా, కష్టాలు కలుగుతున్నా—దుఃఖాలు అనుభవించినా—నమ్మడం మంచిదేనా?"

"ఆసంగతి నాకు తెలియదు కానీ;— నమ్మడమనేది గొప్ప విషయం! నమ్మలేని వాడికెక్కడా నీడనేదివుండదు. ఆశ్రయముండదు, ఆఖరికి విశ్రాంతి కూడా వుండదు."

"మీరు మీజీవితంలోని సంపూర్ణానుభవాన్ని బట్టి ఇదే 'సత్య' మని తెలుసుకున్నారా?"

"అవును! నేను నమ్మి—ఎప్పుడూ మోసపోలేదు. నన్ను బయటికి అందరూ బుద్ధిహీనుడని అంటారు. కానీ, నేను పొరపాటు మాత్రం చేయనని నాకు బాగా తెలుసు! వాళ్ళే ఎప్పటికీ పొరబాటు చేస్తుంటారు"

విమలబాబు వ్రజబాబును గుచ్చిగుచ్చి చూస్తున్నాడు.

దూరంగా వున్న బయలు వంక చూస్తూ వ్రజబాబు "నాపూర్తి కథంతా ఎప్పుడో ఒకనాడు మీకు వినిపిస్తాను. నావిషయంలో యితరుల వల్ల

మీరు ఏ సంగతులు విన్నారో నాకు తెలియదు. కానీ,— ఆనాడు నేను చెప్పగా విన్నదే పూర్తి సంగతి కాదు. నావిషయం చెప్పేముందు మిమ్మల్ని ఒకవిషయం గురించి అడగవలసివుంది." అన్నాడు.

"చెప్పండి ఏమడగాలను కుంటున్నారు?"

"మీకు డబ్బుకెంత సామర్థ్యంవుందో—అవిధంగానే మీ ఆర్థికావస్థను చూస్తున్న కొద్దీ, లక్ష్మీపుత్రులని మిమ్మల్నన్నా దోషంలేదు. మీరు ఆర్థిక బలం గల ఉదార పురుషులు! ధనలక్ష్మి మీ విషయంలో ప్రసన్నంగావుంది, వినా—యింతవయసు వచ్చింతర్వాతకూడా మీరు యిల్లనేదీ—సంసారమనేదీ లేకుండా వున్నారు. మరి—ఈపరిస్థితి మీకేమీ అభ్యంతరం లేనట్లయితే—వాస్తవిక కారణమేమిటో తెలుసుకో వచ్చా?"

"చెప్పేందుకు నా కభ్యంతరమేముంది? యిల్లనేదీ, సంసారమనేదీ లేకుండా వున్న కారణం సరిగ్గానేవుంది. అసలు మొట్టమొదట నాకు అవసరమనేదీ సంచారమనేదీ కుదరలేదు. రెండోది, నాకు యిష్టంకూడా లేదు."

"మీరు మొదట్లోచెప్పింది నిజం కావచ్చు! కానీ,—ఈరోజు స్థితి అటువంటిదికాదు. ఆరోజుల్లో మీరు వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని, దేశ విదేశాల్లో తిరుగుతూవుండేవాళ్లు. యింట్లో పట్టుమని పదిరోజుల పాటు వుండేదానికే తీరుబడి దొరికేది కాదు...మరి—తరువాత..."

"యిష్టంలేదని మీతో యిప్పుడేగా చెప్పాను."

"యిష్టాయిష్టాల సమస్య వచ్చినపుడు యిలాంటి ప్రశ్న తలెత్తదు విమలబాబూ! అయినప్పటికీ నాకొక అనుమానముంది. ఆ అనుమానాన్ని కొంచెం తీర్చండి! ఇప్పుడుకూడా ఏదోవిధంగా కాపురం చేయడానికి మీకేమన్నా ఆటంకమనేది వుందా?"

ఈప్రశ్న వినడంతోనే విమలబాబు కెంత ఆశ్చర్యం కలిగిందో, అంత కుతూహలంకూడా కలిగింది. "ఆటంకమనేది ఎప్పుడూ లేదు వ్రజబాబూ! ఆనాడూ లేదు. ఈనాడూ లేదు. బహుశా నావివాహపు దారిని భగవంతుడే స్వయంగా మూయించినట్లున్నాడు. అందుకనే—యింటికి నవవధువును తీసుకురాలేకపోయాను" అన్నాడు.

"మీమాటలు సరిగ్గా అర్థంకాలేదు విమలబాబూ!"

"మనలో ఒకసామెత వుంది. ఆ సంగతి మీకూ తెలిసేవుంటుంది." మంచి యిల్లాలుకు ఇల్లుండదు—అందమైన అమ్మాయికి తగిన వరుడు దొరకడు." అని నాకూ అటునిటికే జరిగింది. వివాహ యోగ్యతగల లెక్కల్లోంచి నేనన్నివిధాలా తపింపబడి వుంటానని ఎంతోమంది అన్నారు. అయినప్పటికీ నా యీ సంపూర్ణమైన యౌవనావస్థలో వివాహం తాలూకు పూరేకులు వికసించలేదు. అందుకు ఈశ్వరేచ్ఛ కాకుంటే, యింకేమంటారో చెప్పండి.

"అయితే యింతకాలంవరకూ ఆ పూరేకులు వికసించలేదని అంటాను. ఆ కారణంతో ఏనాటికీ అవి వికసించవా?—"

"వికసించే కాలం దాటిపోయిందన్నాను! సమయంకాని సమయంలో పూలు వికసిస్తాయా? బలవంతం చేస్తే ఆ పూవుల అందమే పాడవుతుంది. వివాహమనేది ఋతువులో వికసించే పూవులాంటిది. ఋతువు రావడంతోనే దానంతట అదే వికసించి పరిమళాన్ని వెదజల్లుతుంది. ఆఋతువు దాటిపోవడంతోనే దానంతటదే వాడిపోతుంది. అదెప్పటికీ యిక తిరిగి బైటకు రానేరాదు."

వ్రజబాబు క్షణంసేపు ఆలోచించి నవ్వి "ఋతువు లేకపోయినా పూలు వికసిస్తాయి నాయనా! ఆ సంగతి నీకు తెలియదు. సరే—ఆసంగతి యిప్పుడు పోనీయి! వివాహమనేది ఋతువులోని పూవుమాదిరి అంటే నేనొప్పుకోను. వివాహాన్ని ఋతువులోని పూలతో పోల్చి చూస్తే—ఈదేశంలో పోల్చి చూడవచ్చుగాని, ప్రపంచంలోని యితర దేశాలకు సరిపోదనుకుంటాను" అన్నాడు.

"కాదు కాదు అదికాదు. వివాహానికి నిర్దిష్టమైన ఒక 'శుభలగ్నం' 'శుభ ఘడియ' వుంటుందని నా అభిప్రాయం! ఆశుభ ఘడియ దాటిపోయాక, పెళ్ళయినా—పెళ్ళి కాకపోయినా ఒకటే! ఆతరువాత ఎవరు పెళ్ళి చేసుకున్నా—ఎవరు పెళ్ళిచేసినా అది పెళ్ళి కానేకాదు."

"అయితే అదేమిటని అంటావు?—"

"దాన్ని—స్త్రీ పురుషులు ఒక ప్రదేశంలో కలిసి వుండడమనే అంటారు. ఒక్కొక్క చోట వంశాన్ని ఉద్ధరించేందుకూ, యింకొక చోట మనసుకు సంతోషం కలిగించేందుకూ ప్రయత్నించటమనే అంటారు."

విస్మయంతో, కుతూహలంగా వ్రజబాబు "ఈ మాటలు తప్ప, మీ దృష్టిలో వివాహానికి యింకో అర్థం కానీ, గౌరవప్రదమైన యింకే విధమైన అభిప్రాయం లేదన్నమాట?" అని అడిగాడు.

"ఆ విషయాన్ని గురించి చెప్పడం కష్టం! సమాజంలో ఆమోదింపబడిన స్త్రీ పురుషుల కలయికనే, మనం—వివాహంగా ఈ ప్రపంచంలో చూస్తున్నాం కానీ,— నా మనసుకది నచ్చదు. మానవుని జీవితంలో వసంత ఋతువులా ఒకసారే మధురతమమైన కాలం వస్తుంది. ఆ మధుర క్షణాల్లో, ఆడ మగవాళ్ళ కలయిక, దేహానికీ, మనసుకూ—ప్రాణాలకూ అపూర్వమైన సంతోషంతో—ఊహించలేని ఒక అమూల్యానుభవంతో సంతోషాన్నీ, సుఖాన్నీ కలిగిస్తుంది. ఇరువురి ప్రాణాల ఇరువురి శరీరాల ఇరువురి మనసుల ఏ మధుర సంగమంగా మధురగానమో అదే వివాహం! సూర్యుడు అస్తమించిన మరుక్షణంలో చీకటి పడబోతూ—పగలు ఆఖరవబోతూవుంటుంది. అందమైన ఆ సంధివేళల్లో కొన్ని క్షణాలపాటు స్థిరంగా వుండే కాలాన్ని మనం 'సంజవేళ' అని అంటాం! రమణీయమైన ఆ వేళను మధ్యలో పశ్చిమాకాశంమీద అపురూపమైన ఓ వెలుతురు తేజంతోపాటు సగం వికసించిన రంగు రంగుల విచిత్రాలను ప్రదర్శిస్తూ వుంటుంది! మనం ప్రతిరోజూ సంజవేళల్లోనూ, రాత్రులుకూడా ఆ ప్రకృతి శోభను చూడలేము. అది క్షణాసేపు జరిగే ఉహాతీతమైన సృష్టి విచిత్రము! మానవుని వాస్తవిక జీవితంలో వివాహంకూడా అటువంటిదే!"

"గ్రహించాను! మీరు చెప్పేదంతా కేవలం మీ కల్పనా సాహిత్యంలోని పేజీల మాటలుగానీ, వాస్తవిక దృష్టిలో చూస్తే, వాస్తవిక జీవితంలోని పేజీల మాటలు కావు."

"ఆ కారణంతోనే, నా వివాహపు జీవితంలోని పేజీల్లో కొంత గందరగోళం జరిగింది. స్పష్టంగా అసలు చదువుకోలేక పోయాను."

"అంటే వివాహవ్యాపారం, కావ్యమయమైన పేజీలలో అంకితమైన ఛందస్సులో వుండవనీ, పుస్తకాల్లోనూ, జాబితాల్లోనూ ఏ పేజీలలోనూ వ్రాసివుండ లేదనేనా మీరన్నది?"

"నా స్వవిషయంగా 'వివాహం' విషయంలో నాకొక్కసారి కూడా ఏమీ జరగలేదు. మీకు వివాహం అయింది. బహుశా నాకంటే మీకు యెక్కువగా తెలుసుంటుంది."

"నామాట వొప్పుకుంటే చెబుతాను."

"చెప్పండి—"

"వివాహం వల్ల 'వికసించే' కోణాలు నీకింకా పోలేదు. ఏవిధంగా ఉన్నానో, అది అలానే వున్నయ్!"

"అంటే?—అయితే మీరు సన్నివయసులో..."

"మీరు చిన్నపిల్లలు మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు విమలబాబూ! నాకు నవ్వొస్తూంది."

"ఎందుకని?—"

"ఎందుకంటే—మీకు వివాహం చేసుకునే వయసు దాటిపోయిందనే తప్పభిప్రాయం ఎందుకు కలిగిందా అని?—ఒకవేళ ఈసంగతే నిజమైతే నేను మరి—"

"అంటే—పెద్దవయసులో చేసుకున్న వివాహం, సుఖానికి కారణం కాదని మీకు తెలిసిందన్నమాట?"

"అయితే—మీరు అదృష్టాన్ని గురించన్నా వొప్పుకుంటారా?"

"కొంత వొప్పుకుంటాను! కానీ—నేనుమాత్రం అదృష్టవాదినికాను."

"చావూ, పుట్టుకలూ—వివాహమూ, ఈమూడూ సంపూర్ణంగా అదృష్టంమీద ఆధారపడి వుంటాయని మీరు వొప్పుకుంటారా—లేదా?—"

"లేదు. నేనెప్పటికీ వొప్పుకోను. ఆధునికయుగంలో విజ్ఞానసహాయంతో, చావు పుట్టుకలమీద సంపూర్ణంగా అదృష్టమనేది అధికారం కాదు. అయినప్పటికీ మానవులు, ఎన్నోవిషయాల్ని తమ యిష్టానుకూలం చేసుకున్నారు. చావు పుట్టుకలనేవి పదహారణాలవంతు బహుశా ప్రకృతి నియమాలకు లోబడి నడుచుకుంటూవుంటుంది. అందుకనే, యిప్పటికోణాలను వొదిలి 'వివాహ'పదాన్నే తీసుకోండి! వివాహమనేది సమాజం మంచికోసం మానవులు సృష్టించిన ఒక నియమమే!—ఏవిధంగాచూసినా యిందులోమాత్రం అదృష్టమనే పదానికి మాత్రం విశేషంగానీ, గొప్పతనం

గానీ లేదు. ఈ విషయమంతా మానవుని యిష్టమే! అతని యిచ్ఛా పూర్వకమే!"

యుక్తితో కూడుకున్న ఈ విధమైన తర్కం వ్రజబాబు కెప్పటికీ నచ్చదు. యిటువంటి ఆలోచనలు ఆయనకు యిష్టంగావుండవు. కళ్ళు మూసుకుని మెదలకుండా పడకకుర్చీలో పడుకున్నాడు.

విమలబాబుకూడా తన చేతిలోని పత్రికమీదకు మనసును పోనిచ్చాడు. సంధ్యాకాలపు చీకటి దట్టమైంది. మెల్లిమెల్లిగా పత్రికలోని అక్షరాలు అస్పష్టమవుతూవున్నయ్! లైటు వెలిగించారా—లేదా అని విమలబాబు రెండుసార్లు తలెత్తి చూశాడు.

కళ్ళుమూసుకుని పడుకునివున్న వ్రజబాబు అకాత్తుగాలేచి సరిగ్గా కూర్చుని చేయిచాపి విమలబాబు చేయిపట్టుకుని "విమలబాబు! వివాహం అదృష్టానికిలోబడి లేదనీ, మానవుల యిష్టంలోనే ఇమిడివుందనీ మీరు నమ్ముతున్నారా?—" అని అడిగాడు.

విమలబాబు విస్మయంగా "అవును! నానమ్మకమదే! కానీ, మీరీసంగతిని గురించి అకస్మాత్తుగా—యింతయిదిగా చాచల మవుతారేం?" అని అడిగాడు.

"చెబుతాను కానీ,—అంతకుముందు నామాట ఒకటి వొప్పుకుంటా రేమో చెప్పండి! కాదు. మాటకాదు. ప్రార్థనను వొప్పుకుంటారా? నేన డిగే భిక్షం పెడతారా?—"

ఎంతో భయపడతూ విమలబాబు "మీరనేదేమిటి? నేను మీతమ్ముడి లాంటి వాణ్ణి. మీరేవిధమైన ఆజ్ఞ యిస్తారో దాన్ని తప్పకుండా పాటిస్తాను. యిటువంటి పనికిరాని మాటలని నన్ను అపరాధిగా మాత్రం చేయకండి.—" అన్నాడు.

"కాదు.—కాదు. నామాటలు విన్నాక, మీరు—కేవలం నేను వినయపూర్వకంగా అడిగినదే కాదనీ, ప్రార్థననీ, గుర్తిస్తారు. నాకు తెలుసు! ఆ ధైర్యం నాకుంది. చెప్పండి. నామొర ఆలకిస్తారా?"

"నాశక్తికి లోబడి వున్నదైతే—తప్పకుండా నెరవేరుస్తాను."

"గోవిందుడు మీజీవితానికింకా ఆయురారోగ్యాలు ప్రసాదిస్తాడు.

జన్మలోనే విచారగ్రస్తురాలైన నాకూతురు బరువు భారం మీరు వహిం చాలి. నేనామెను మీ చేతుల్లో పెట్టి నిశ్చింతంగా వుండాలనుకుంటున్నాను."

విమలబాబు చకితుడయ్యాడు. వ్రజబాబు తనకూతురుకు తనను వరుడిగా ఎంచుకుంటాడని కలలోకూడా అతననుకోలేదు. ఒక్కక్షణంసేపు వూరు కుని "ముందు మీకు సరైన ఆరోగ్యం రానీయండి! ఆ తరువాత ఈవిష యాలన్నీ చూద్దాం!" అన్నాడు.

మీరెంతో ఉదార స్వభావులు! ఎంతో గొప్ప మనసు గలవారు. ఇం కొక మనిషిముందు నమ్మకంగా ఈవిషయాన్ని ప్రస్తావించను...నాదుఃఖ మయ జీవితం మీకు తెలుసు! భగవంతుని మెడలో వుండే దండలా — నా కూతురు నిష్కళంకమైన మనసు గలది. ఆమె సుగుణాలకు అంతులేదు అందం విషయంలో కూడా తీసివేయ వలసింది కాదు కానీ,— అటువంటి అదృష్టవంతురాలికి కూడా భగవంతుడు యింత దుఃఖాన్ని వ్రాసి పెట్టాడు...ఈ వయసులో రేణుకు పెళ్ళిచేయడంలో ఎంత కష్టముందో, ఆ సంగతేమీ మీకు తెలియదనుకుంటాను. నా దగ్గరిప్పుడు ధనబలం కానీ,—అంగబలంకానీ, కులగౌరవంకానీ లేదు. పెళ్ళయే ఆశలూ, నమ్మకాలు ఎప్పుడో ఈ హృదయంలోంచి తప్పుకున్నయ్!"

ఎంతో ఆశతో—ఉత్సాహంతో వ్రజబాబు ఈ మాటలన్నీ అంటు న్నాడు. విమలబాబు జవాబేమీ చెప్పకపోయేసరికి ఆయన ఆశలన్నీ అడియాసలైనట్లయినయ్! కళ్ళు మూసుకుని పడకకుర్చీలో కూర్చుని రెండు చేతులూ నొసలకు చేర్చి "హే భగవాన్! గోవిందా! నీయిష్టమే నెరవేర్చుకో!" అని అంటుంటే శారద లైటుతో వరండాలోకి వచ్చింది.

ఆమెను చూస్తూనే విమలబాబు "శారదా! రాజు యింట్లోనే వున్నాడా?—" అని అడిగాడు.

"లేదు. డాక్టరుగార్ని తీసుకొస్తానని వెళ్లారు. ఈపాటికి వస్తూండ వచ్చు" అని వ్రజబాబువేపుమాసి "నాన్నగారూ! మీకు బత్తాయిపళ్ళ రసం తెమ్మంటారా?" అని అడిగింది.

వ్రజబాబు వొద్దని తలవూపాడు.

"ఎందుకు వొద్దంటావన్నాయ్! రసం తాగవలసిన సమయమైంది. తీసుకురా శారదా!" అని విమలబాబన్నాడు.

వ్రజబాబు మళ్ళీ వొద్దనలేదు. కళ్ళుమూసుకుని నిర్జీవప్రతిమలా పడుకున్నాడు. లైటువెలుతుర్లో, రక్తహీనమైన వ్రజబాబు ముఖం తెల్లబడడం కనుచివరలనుంచి నీళ్ళు కారడం విమలబాబు చూశాడు.

ప్రాణాలకన్నా ప్రియమైన కూతురి భవిష్యత్ జీవితవిషయం ఈమానవుని ఎంత హతాశునిగా చేసిందో, ఎంత వేదన ఆ హృదయానికి కలిగించిందో, ఈకన్నీళ్ళవల్ల విమలబాబు గ్రహించాడు. నిరుపాయమైన వ్యథతో ఆయన హృదయం బాధపడింది. నీరసంగా ఆలోచనలో మునిగాడు. ఊరడించేందుకు ఏ ఉపాయంగానీ, ఏ భాషగానీ ఎంత వెదకినా కనబడలేదు.

అకస్మాత్తుగా గోవిందుని హారతితాలూకు శంఖం —గంటధ్వనీ వినిపించింది. రేణు స్వయంగా నిలుచునివుండి పూజారితో పూజచేయిస్తూవుంది. ఆధ్వనివిని వ్రజబాబు సరిగ్గా కుర్చీలో కూర్చున్నాడు. శంఖధ్వనీ, గంటధ్వనీ వినిపిస్తున్నంతవరకూ వ్రజబాబు రెండు చేతులతో భగవంతునికి నమస్కరిస్తూనేవున్నాడు. సాంబ్రాణిధూపం—చందన చూర్ణపు పొగా—సంధ్యకాలపు గాలిలో కలిసి నాలుగువేపులా వ్యాపించింది.

ఒక క్షణమయ్యాక రేణు వచ్చి, గోవిందుని చరణామృతమూ, కమలాఫలపు రసమూ తాగించింది. ఆతరువాత రాఖాలు వచ్చి, విమలబాబు సహాయంతో ఆయన్ని లోపల పక్కలో పెట్టాడు. ఇద్దరి మనుష్యుల భుజాల సహాయంతో, వ్రజబాబు రొప్పుకుంటూ వచ్చి పడుకున్నాడు. యింతవరకూ ఆయన వొంట్లోకిబలం రాలేదు.

రాత్రి భోజనాలయ్యాక ఒకసారి విమలబాబు వ్రజబాబు మంచంమీదకు వొచ్చి—కూర్చుని, బక్క—చిక్కిన ఆయన చేతుల్ని తన పిడికిలిలోకి తీసుకుని మెల్లిమెల్లిగా "మీరు సాయంకాలపు పూట నన్నడిగిన విషయంలో నాకు కొంచెం టైం యివ్వండి! నేను రేపు ప్రొద్దున్నే నా అభిప్రాయం చెబుతాను" అన్నాడు.

వ్రజబాబు తలవూపి సరేనని అన్నాడు.

విమలబాబు లేచివెళ్ళాడు. నిర్జనమైన గదిలో ఛాయా మాత్రమై మంచం మీద పడుకుని వ్రజబాబు, అస్పష్టంగా తన గోవిందుని పేరు ఉచ్చరిస్తున్నాడు.

ఆమరునాడు ఉదయం విమలబాబును చూసేప్పటికి, అపూర్వమైన ఓ పరిస్థితిలో ఆనందపూర్వకమైన ఒక వెలుగు ఉజ్వలంగా విమలబాబు ముఖంలో ద్యోతకమవుతూ వుండడం చూడడంతోనే వ్రజబాబు మనసు ఆశతో నిండిపోయింది. అయినప్పటికీ ధైర్యంతో ఏమీ మాట్లాడలేక 'పేపరు యిప్పుడేవచ్చింది. చదివి వినిపించమంటారా?—' అని రాజడిగాడు. నేనువొద్దన్నాను. 'ప్రపంచంలోని సంగతులు తెలుసుకున్నంత మాత్రంలో ఏముంటుంది? యింతకంటే ఏదన్నా పవిత్రమైన మంచి గ్రంథం ఒకటి చదివివినిపిస్తే మనసుకు శాంతీ, పరలోకంలో పుణ్యమూ కలుగుతాయి!' అని నేనన్నాను." అని చెప్పాడు.

"ఏపుస్తకం చదివితే వినాలనుకుంటున్నారో చెప్పండి! నేను చదివి వినిపిస్తాను."

"చైతన్య చరితామృతం చదువుతారా?"

"వైష్ణవధర్మమా?—గ్రంథాలలోకెల్లా యిదే అద్భుతమైన గొప్ప గ్రంథం!"

వ్రజబాబు విస్మయంతో "మీరు చదివారా ఏమిటి?" అని అడిగాడు.

"ఏదో అక్కడక్కడ కొంచెం చూశాను...చదివానని చెప్పడం అంత మంచిదికాదు—"

"అవును! వాస్తవంగా చైతన్యచరితామృతం చదివిన మానవుడికి గోవిందుడి దర్శనభాగ్యం, ఆయన అవ్యాజానుప్రేమా కలిగినట్లే!—"

"చైతన్య చరితామృతం యిక్కడవుందా ఏమిటి?"

"అవును. వుంది! శ్రీమద్భాగవతాన్నీ, చైతన్యచరితామృతాన్నీ వెంటతీసుకురమ్మనమని రేణుకు చెప్పాను. ఈ రెండుపుస్తకాల్నీ ఆమె కూడా భక్తితో శ్రద్ధగా చదువుతుంది."

"అదా! అయితే మీరు కూతురికికూడా చైతన్యభగవంతుని ప్రేమామృతం చవిచూపించారన్నమాట—"

నాలుక కొరుక్కొని నొసట చేతులు జేర్చుకుని వ్రజబాబు భగవంతునికి నమస్కరించి "హారే కృష్ణా! అటువంటిమాట లనకూడదు. దీనివల్లనాకు అపరాధం ఎక్కువవుతుంది. గోవిందుని ప్రేమానురాగాలు మానవుడు మాన

వునికి యివ్వగలడా విమలబాబూ ? తెలివితేటలు, జ్ఞాన బుద్ధులూ, విద్యా మేధస్సూ ఈస్థానంలోకివచ్చి అన్నీ వ్యర్థమై, అన్నీ అర్థవిహీనమైపోతాయ్! కేవలం ఆయన ఎవరిమీద తన అవ్యాజానుమైన కరుణదృష్టిని ప్రసాదిస్తాడో, వారే ధన్యాతి ధన్యులవుతారు." అన్నాడు.

విమలబాబు నీరసంగా కూర్చున్నాడు.

"నిన్నటి సాయంత్రమప్పుడు నేను మిమ్మల్ని అర్థించిన విషయంలో ఈనాటి ఉదయానికి నాకావిషయాన్ని గురించి ఏమాత్రంకూడా తొందర పాటు లేదు. యిది భగవంతుని కృపారదృష్టి కాకపోతే మరేమిటి ?—"

"నిన్నటి విషయం ఆలోచించి స్థిరపరుచుకున్నాను వ్రజబాబూ !"

శోకంతో పాలిపోయిన వ్రజబాబు ముఖమండలంమీద ఆనంద రేఖలు వెల్లి విరిసినయ్ ! "నాకు తెలుసు ! మిమ్మల్నిక్కడకి పంపి, గోవిందుడు నా భారాన్ని తగ్గించాడు." అన్నాడు.

"మీరే విధంగా గ్రహించారో చెప్పండి—?"

"గోవిందుడే తన సేవకుని బరువు భారాలూ, అన్నివిచారాలూ దూరం చేస్తాడు. అందుకనే ఆయన మిమ్మల్ని నాదగ్గరకు పంపాడు."

"మీరు చెప్పినవిషయంలో రాత్రి నేనెంతో సేపు ఆలోచించాను. అన్నివిధాలా ఆలోచించిన తర్వాత నేను రేణు బరువుభారాలు స్వీకరించేందుకే నిశ్చయించుకున్నాను. అయినా.—ఈవిషయంలో ఇంకొక సంగతికూడా మీకు చెప్పవలసివుంది. నేను కోరింది యిస్తానని మీరు ప్రతిజ్ఞ చేయండి—"

"చెప్పండి."

"మీరు మీ కుమార్తెను నాకు దానం చేయాలనుకుంటున్నారు. నేను స్వీకరించేందుకు సిద్ధంగా వున్నాను. యాగం, యజ్ఞం, మంత్రోచ్చారణా చేసి, ధర్మబద్ధమైన సమాజంలోని నియమానుసారంగా ఆమెను భార్య రూపంలో స్వీకరించినట్లయితే, ఆమె నా గోత్రంతోపాటు ఉపాధితో నా వంశంలో వుండిపోతుంది. నాసంపదమీదా, ఐశ్వర్యంమీదా అధికారం కలిగివుంటుంది. నేను చనిపోయాక మైలపట్టవలసి వుంటుంది. అటువంటప్పుడు యాగం, యజ్ఞం పవిత్రమైన మంత్రోచ్చారణా చేసి, ధర్మబద్ధ

మైన సమాజంలోని నియమానుసారంగా ఆమెను దత్తుగా తీసుకోవాలను
కున్నాను. ఈవిధంగా కూడా ఆమె నా గోత్రానికీ, వంశానికీ అధి
కారిణియై, నా సంపదకు ఉత్తరాధికారిణవుతుంది. నేను చనిపోయాక
మైలకూడా పట్టవొచ్చు..."

నోటివెంట మాటరాకుండా పిచ్చివాడిలా వ్రజబాబు ఆయనవేపు
చూశాడు.

"రేణు మీకెంత ప్రియమైనదో, నా కా సంగతి తెలుసు! నాకుకూడా
ఆమె స్నేహపాత్రురాలే! అందుకనే ఆమెను నేను సంతానరూపంలో
స్వీకరిద్దామని ఉద్యుక్తుడనయాను." అని కొంచెంసేపాగి మళ్ళీ విమలబాబు
"వివాహానికి యోగ్యుడైన యువకుడు నా వంశంలో ఎవరన్నా వున్నట్లయితే,
రేణును నా సమస్త సంపదకూ అధికారిణిగా చేసి, కూతురిలా తీసుకొని
వెళ్ళి పెళ్ళిచేసేవాణ్ణే! కానీ, అటువంటి ఆత్మీయుడైన యువకుడు
నాకెక్కడాలేడు. దూరపు సంబంధం వాళ్ళున్నా — వాళ్ళు నా రేణు
కూతురుకు తగిన యోగ్యత గల వాళ్ళు కారు. అందుకనే ఆమెను
నాదత్తకుమార్తెలా స్వీకరించేందుకు నిశ్చయించుకున్నాను. రేణును
యోగ్యునికిచ్చి పెళ్ళిచేయడం—ఆమె భావిజీవితంలోని కష్టాన్ని మోసేభారం
నేను తీసుకుంటాను. యిక మీ రేమీ ఆమెను గురించి దిగులుపడకండి—"
అన్నాడు.

వ్రజబాబు ఒకనిట్టూర్పు విడిచి వూరుకున్నాడు. ముఖంమీద ఏవిధమైన
భావాలూలేవు. ఏవిధంగా మెదలకుండా వూరుకున్నాడో, ఆవిధంగానే
పడుకున్నాడు.

మధ్యాహ్నం రాఖాలువచ్చి విమలబాబును వొంటరిగా తీసుకునివెళ్ళి
"మిమ్మల్నొకసలహా అడగాలి!—" అని అడిగాడు.

విమలబాబు ప్రశ్నార్థకమైన దృష్టితో అతనివంక చూశాడు. రాఖాలు
జేబులోనుంచి పోష్టుకార్డొకటి తీసియిస్తూ "దీన్ని చదవండి—"అన్నాడు.

విమలబాబు ఉత్తరం తీసుకుని ఒకసారి వెనుంచి చూసి చివరకు హస్తా
క్షరస్థానంలోవున్న "మీ క్షేమాన్నభిలషించే శ్రీ హేమంతకుమారమైత్ర."
అని చదివి "ఈమిత్రుడెవరో నాకు సరిగ్గా జ్ఞాపకం రావడంలేదు. నేను
గుర్తుపట్టలేకుండావున్నాను" అని అన్నాడు.

"పెదనాన్నగారి బావమరిది! మా శకునిమామ! అయితే మీరెప్పుడూ ఈయనగారి పేరుకూడా వినలేదా?"

"ఓ...హో...! ఈయనే వ్రజబాబుగారి వ్యాపారం తాలూకు మేనేజరనుకుంటాను—"

"అవును! ఒక్క వ్యాపారానికే కాదు. ధనానికీ, ఆస్తికీ—యింటికీ, భార్యా బిడ్డలకూ—అన్నిటికీ ఆయన మేనేజరు! అందరి బరువూ తనంతట తానే వహించి, పెదనాన్నగారి చిక్కులన్నీ తీర్చి, ఆయన్ని గోవిందుని పాదాలకు సమర్పించాడు."

పోష్టుకార్డు పూర్తిగా చదివి విమలబాబు రాఖాలు వేపు చూశాడు.

"యిప్పుడీ కార్డు పెదనాన్నగారికి చూపించాలా వొద్దా చెప్పండి?—" అని రాఖా లడిగాడు.

విమలబాబు నిరుత్తరుడై వూరుకున్నాడు. రాఖాలు మళ్లీ "పెదనాన్నగారికి ఈసంగతి తెలియపరచకుండా దాచడంకూడా మంచిది కాదనుకుంటాను." అని అన్నాడు.

"అవును!—" అని కొంచెంసేపు ఆలోచించి, "ఈ ఉత్తరం ఆయన చేతికి యివ్వనవసరంలేదు. చదివి వినిపిస్తే చాలు! ఉత్తరంలో ఎన్నో సంగతులు అసందర్భంగానూ, అసహ్యంగానూ ఉన్నయ్! ఈసంగతులు వ్రజబాబు చెవిని పడకుండా వుంటేనే మంచిది" అన్నాడు.

"...నా మేనకోడలు రాణి కలుషితమైన ఏవంశంలో పుట్టిందో, ఆవంశం తాలూకు కళంకమనేసిగ్గు ఆమె తన జీవితాంతం వరకూ మోయవలసి వుంటుందని నాకు తెలుసు! కానీ,—మీ అపరాధానికీ, సాహసానికీ తగిన శిక్ష—ఆఖరికి నిరపరాధియైన నా మేనకోడలు అనుభవించవలసి వుంటుందేమోనని నాకు భయంగావుంది. ఆకారణంతోనే నేను తొందరలోనే తగిన కుర్రవానికి రాణినిచ్చి పెళ్ళి చేయాలనుకుంటున్నాను. మీకు ఈ సంగతి తెలియపరచడం నాకసలు యిష్టంలేదు. అయినా — మరేం చేయను?...ప్రపంచంలోని లోకాచారప్రకారం—" ఇటువంటి సంగతులు వ్రజబాబు విననవసరంలేదు. అని విమలబాబు మళ్ళీ అన్నాడు.

"సరే—యిది రాణిపెళ్ళి! ఆమె తండ్రిగారి యిష్టా యిష్టాలా,

వొప్పుకోవడం— వొప్పుకోకపోవడం, యివి ఎవరికీ అవసరంలేదు. వీటిని ఎవరూ అడగలేదు. ఆశ్చర్యంగా వుంది! యిటువంటి విషయాన్ని ప్రపంచంలో మీరెక్కడన్నా చూశారా?—విన్నారా?"

విమలబాబు నవ్వాక. రాఖాలు మిగతా వుత్తరం చదవాలని తీసుకుని "ఇవాళ పిల్లకు నలుగుపెట్టారు. ఎల్లుండి సాయంకాలం శుభలగ్నం—" యింతే ఉత్తరంలో వ్రాసుంది. పెళ్ళికొడుకెవరో, ఏవూరో, కుర్రవాడు ఎటువంటివాడో, అసంగతులేమీ రాయలేదు. మీరీవిధంగా జరగడమనేది ఎప్పుడన్నా విన్నారా!" అని అడిగాడు.

విమలబాబు మాట్లాడలేదు.

"పెద్దపిల్లకు పెళ్ళికానిదే,—చిన్నపిల్లకు చేయిచ్చా?" అని రాఖాలు మళ్ళీ అడిగాడు.

"ప్రపంచంలో జరిగేరీతి యిదే రాజా! ఎవ్వరూ—ఏకారణంతోనూ యితరులకోసం ఉపేక్షించి వుండరు."

"అతనికన్నీ వొప్పగించి పెదనాన్నగారు వొట్టిచేతులతో కూర్చున్నందువల్ల ఈ విధంగా వ్రాశాడు. లేనట్లయితే యిలా వ్రాయగల సాహసం వుంటుందా?—"

"ప్రపంచంలో యిదికూడా ఒక సాధారణమైన నియమమే!"

రాఖాలుకు ఈ ఉత్తరం చూసినప్పటినుంచీ అతని హృదయం మండిపోతూవుంది. ఆ కారణంతో మండిపడుతూ—"ప్రపంచంలో యీవిధమైన నియమమే వుందనీ, ప్రతి సంగతీ, ప్రతి అన్యాయాన్నీ, చూస్తూ సహించలేం విమలబాబూ." అన్నాడు.

విమలబాబు నవ్వి "అయినా—సహించకుండా మనం—యింకొకటి చేసేందుకు ఉపాయమేమీ లేదు రాజా!" అన్నాడు.

22

ఒక సాయింకాలం—కలకత్తాలోని ఒక చిన్నసందులోని ఒక డాబాలో రేణు తలుపువేసుకుని, ఊలుటోపీని అల్లుతూవుంది. తలుపుబయటినుంచి శారద "చెలీ—" అని పిలిచింది.

"రా...లోపలికిరా!" అని రేణుఅంది.

శారద లోపలికివచ్చింది. ఆమెవెనకాలే పెద్దబుట్టతో దాసీది వచ్చింది. రేణు ఆదాసీనిచూసి, మళ్ళీ శారదవేపు చూసింది.

"అమ్మగారు కొన్నిఫలాలూ, పళ్ళూ—ఎండుద్రాక్షా, కొంతవెన్నా, మొదలైనవి గోవిందుని నైవేద్యానికి పంపింది—" అని శారదచెప్పింది.

చూస్తుండగానే రేణుచూపులు యింకోవిధంగా మారిపోయినయ్! అయినా కొంచెంసేపాగి "శారదక్కాయ్! యివన్నీ మేము పుచ్చుకోలేం." అన్నది.

"ఎందుకని చెల్లీ! యివన్నీ నీకోసం కాదు...గోవిందుని నైవేద్యానికి—"

ఆమెమాట పూర్తికాకముందే రేణు శాంతంగా "గోవిందునిమీది నెపంతో యివన్నీ అమ్మ మాకోసమే పంపింది. ఈ సంగతి నీకూ తెలుసు! నాకూ తెలుసు! కానీ,—ఇవి పుచ్చుకునేందుకు నాదగ్గర తాహతుగానీ, ఉపాయంగానీ లేదు. యిందుకు మమ్మల్నందర్నీ క్షమించమని అమ్మతో చెప్పూ—" అని అన్నది.

ఆమాట పైకి ఎంత శాంతంగావున్నా, వాటివెనుక ఎంత దృఢత్వముందో శారదకు తెలియకపోలేదు. సైగతో దాసీని తనకోసం వుండమని చెప్పి "పెదనాన్న బావున్నాడా?" అని శారద అడిగింది.

చేతిలోని పని ముగిస్తూ "ఆ...బాగానేవున్నారు" అని రేణు అన్నది.

మళ్ళీ కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా గడిచినయ్! మాట్లాడేందుకు శారదకేవిధమైన ఉపాయమూ తట్టలేదు. ఆమె మనసులోనే సంకోచాన్ని పొందుతూవుంది. ఆకారణంతో లేద్దామా, లేద్దామా అని అనుకుంటుండగానే, రేణు టోపీ కుడుతూనే మెల్లిగా "శారదక్కాయ్! అమ్మగారికి విచారం కలక్కుండానే నువు చెప్పాలి! మాకోసం ఆమెను విచారం పెట్టుకోవద్దనీ, భయంగానీ, దిగులుగానీ పడవద్దనీ చెప్పూ! పనికిరానిది ఏవిధంగానూ పనికిరాదు. ఈసంగతి మాకంటే ఆమెకే బాగాతెలుసు! విచారం దూరం చేయాలనే ప్రయత్నాలతో అవి మరిచిపోవాలని తప్పించుకు తిరిగే కారణాలతో, యిరుపక్షాలవారికీ యింకా విచారమే యెక్కువవుతుంది" అన్నది.

శారద మాట్లాడలేదు. ఆమె దగ్గరగా కూర్చుని వింటున్నా, అవి దగ్గరనుంచి కాకుండా—ఎంతో దూరంనుంచి వినపడుతున్న మాటలుగా వున్నాయి!

యింకా కొంతసేపు అటూయిటూ తారట్లాడి ఆఖరికి శారద "అయితే యిక నేను వెళ్ళనా?—" అని అడిగింది.

రేణు తలవూపి, ఏకాగ్రమైన మనసుతో టోపీని అల్లడంలో నిమగ్నురాలై, దాన్ని పూర్తిచేసి—యింకో జోడు మేజోళ్లు మొదలుపెట్టింది.

తన స్వగ్రామం వొదలి ఏడెనిమిది నెలలక్రిందట కలకత్తాకువచ్చి, విమలబాబు తీసుకున్న అద్దెబాసాలో వుండడం రేణుకేమాత్రం నచ్చలేదు. వ్రజబాబుకు కొంచెం నెమ్మదించడంతోనే రేణు హఠంచేసి—కొద్దిపాటి అద్దెకు ఈ చిన్నయిల్లు మాట్లాడుకుంది. తండ్రిగారి జబ్బులో అసహాయురాలై, ఆమె యితరుల సహాయాన్ని అర్థించింది. అయినా—యిప్పుడు కూడా ఆవిధంగానే యితరులమీద ఆధారపడి వుండడం ఆమెకేమాత్రం యిష్టంగాలేదు. మూకీభావంగల ఈపిల్ల యిష్టా యిష్టాలు, సమ్మతీ అసమ్మతాలు అందరూ బాగా గ్రహించారు.

రేణు ఒక దాసీదాన్ని తక్కువజీతానికి మాట్లాడుకుంది. యింటిపనుల నుంచీ,—భగవంతుని సేవనుంచీ, విముక్తి కలిగాక—ఆమె ఆ మిగిలిన కాలంలో చిన్నపిల్లల లాగూలూ, చొక్కాలూ—ఫ్రాక్‌లూ, మొదలైనవి కుట్టీ, ఉన్ని మేజోళ్ళూ టోపీలూ—స్వెట్టర్లూ మొదలైనవి అల్లీ, ఊరగాయ, మాగాయా, వడియాలూ—పెట్టి, ఈ వస్తువులన్నిటినీ దాసీదానికిచ్చి బజారుకు పంపి అమ్మించేది.

మిద్దెమీద చిన్న రేకుల షెడ్డులో కట్టిన గదిలో—తుడిచి, వూడ్చి—సున్నంవేయించి భగవంతుని పూజాగృహం చేసుకుంది. స్నానం చేయడం, తిండి తినడం—పడుకునేకాలం తప్ప, మిగిలిన కాలమంతా వ్రజబాబు ఈ పూజా గృహంలోనే గడిపేవాడు. యింటిపని ఏవిధంగా గడుస్తుందో, యింటిఖర్చెలా గడుస్తుందో, ఈసంగతులేమీ ఆయనకు తెలియవు. తెలుసు

కోవాలనికూడా అనుకోడు.....రేణుతో తప్ప యితరులతో ఎక్కువ మాట్లాడే వాడు కాడు.

పళ్లబుట్ట తిరిగి రావడం సవిత చూసినట్లయితే ఎంతో బాధపడుతుం దని శారద భయపడి—దాన్ని క్రింది భాగంలోని అద్దెవాళ్ల గదిలో పెట్టి పైకి వెళ్లింది.

సవిత ఒంటరిగా కూర్చుని పంచాంగంలోని పేజీలు తిరగ వేస్తుంది. శారదను చూడడంతోనే ఆమె కళ్లల్లో నవ్వు చిగిర్చింది.

శారద తివాచీమీద కూర్చుంటూ "అమ్మా! పెదనాన్నగారి వొంట్లో యిప్పుడు చాలా బావుంది. ఆరోగ్యంగా వున్నారు." అన్నది.

"మరి రేణు—?"

"రేణుకూడా బాగానేవుందమ్మా!"

ఆతరువాత సవిత యింకేమీ అడగలేదు. మెదలకుండా పంచాంగం లోని పేజీలు తిరగవేస్తూంది.

ఈ నిర్లక్ష్య భావానికి శారద చకితురాలైంది. ఎప్పుడన్నా రేణును చూసేందుకు తను వెళ్లేటట్లయితే—తనకోసం ఎదురు చూస్తూ వుండేది. ఆతరువాత రావడంతోనే రకరకాలైన ప్రశ్నలూవేసి వేధించేది. రేణు ఏంచేస్తూంది? ఆమె ఏం మాట్లాడింది? ఆమెవొంట్లో ఎలావుంది? ఏమన్నది?—యింకా ఇలాటి ప్రశ్నలు ఎన్నో వేసేది.

సవిత ఒక పేజీమూల గుర్తుపెట్టి, పుస్తకం మూసింది. శారదవేపుచూసి మెల్లిగా నవ్వి "భీదరికం వాళ్ళకులేదు. కానీ, పళ్లబుట్టను యెక్కడ దాచిపెట్టి వచ్చావు శారదా?" అని అడిగింది.

శారద ముందు వెనుకలాడింది. కళ్ళు పెద్దవిచేసి సవితముఖంలోకి చూసింది. ఆమెముఖంలో ఏవిధమైన బాధాలేదు. పైగా పెదవులచివర బలవంతమైన నవ్వుమాత్రం చిందులాడుతూవుంది.

"పళ్ళబుట్ట తిరిగి తీసుకొనివస్తే మీ అమ్మ విచారంలో, క్షోభతో దిగులుతో—మూర్ఛపడిపోతుందని నువ్వనుకున్నావా శారదా?"

శారద సిగ్గుపడినట్లు "కాదమ్మా! నేనలా అనుకోలేదు. ఈసంగతి మీకు తెలిస్తే బాధపడతారని మాత్రం ఊహించాను" అన్నది.

సవిత ఆమె వీపుమీదా—తలమీదా చేతితో నిమురుతూ "పిచ్చి పిల్లా — నీలానే అందరూ నీ తల్లిహృదయాన్ని చూసి, ప్రేమించడం నేర్చుకోవద్దూ? అంతటివిశాలత వాళ్ళకువుందా? ఈసంగతికి రేణుమీద నాకేమీ కోపం లేదమ్మా! నిజంగా యిందులో ఆమె తప్పేమీ లేదు." అన్నది.

"ఈవిషయం మీరు చెప్పనవసరం లేదమ్మా! రేణు మీ కూతురని నేనివాళ నాకళ్ళతో చూసివచ్చాను."

"అయితే—ఏమని పళ్ళబుట్టను తిరిగిపంపించింది?"

జరిగినదంతా పూర్తిగాచెప్పి "సరేనమ్మా! నేనొకటి అడుగుతాను. అవన్నీ ఆమె తిరిగిపంపుతుందనే మీరు పంపారా?" అని శారదఅడిగింది.

"నిజంచెప్పనా శారదా! నిజంగా వాళ్ళకేవిధమైన యిబ్బందీ, కొరతా—కష్టంలేదా? అటువంటి చిహ్నమేమీ నువ్వక్కడ చూడలేదా?"

"లోపలి విషయం నాకెలా తెలుస్తుందమ్మా?"

"ఆయింటి పరిస్థితులు చూసి—మనసులో ఏమనుకున్నావు?"

శారద తలవొంచి మెదలకుండా వూరుకుంది. సవిత యింకేమీ మాట్లాడలేదు, అడగనూ లేదు. ప్రశాంతమైన ఆమె ముఖంమీద విచార రేఖలు దట్టమైనాయి!

కొంచెంసేపు మెదలకుండా వూరుకుని "నువ్వక్కడికి వెళ్ళేప్పటికి ఆమె ఏంచేస్తూవుంది—?" అని సవిత అడిగింది.

"ఊలు టోపీని అల్లుతూవుంది."

ఆ మాట వినడంతోనే సవిత ముఖంమీద వేదనా చిహ్నం పరుగులెత్తింది. బాధతో "రాజుద్వారా ఆమె కుట్టిన వస్తువులన్నీ కొందామనుకున్నాను. కానీ,—రాజుతో అమ్మించటం రేణుకు యిష్టంలేదు." అన్నది.

"ఎందుకనమ్మా?—"

"రాజు కొంటానన్న ధరకు ఆమె యిష్టపడలేదు."

శారద కొంచెంసేపు నిశ్శబ్దంగా వూరుకుని "అమ్మా! రేణు—

డాక్టరుకు యిచ్చి పెండ్లిచేద్దామని దేవత ప్రయత్నిస్తున్నారట ! నిజమేనా ?" అని అడిగింది.

"లేదు...కాలేము...పెళ్లి చేసుకోనని పట్టు పట్టింది—"

"అంతబుద్ధిమంతురాలై కూడా..."

"హిందువుల పిల్లకు రెండుసార్లు తాంబూలం పుచ్చుకోరు. నలుగు పెట్టరు. వాగ్దానం అయితే చాలు పిల్ల పెళ్లి చేసుకున్నట్టే. పెళ్లిచేసుకున్నవారి తరగతిలో చేరినట్టే! 'నా పెళ్లి విషయంలో వాగ్దానం అంటే, ఎక్కువగానే జరిగింది. యిక మళ్లీ నా పెళ్లివిషయం నేను వినను. మీరంతా అనవసరంగా కష్టపడి నాకోసం ఏమీ ప్రయత్నం చేయకండి రాజన్నాయే ! ఈ రెండోపెళ్ళివల్ల నాకేమీ సుఖముండదు' అని అన్నదట!"

"అటువంటప్పుడు ముందు నిశ్చయించిన కుర్రవాడికే యిచ్చి పెళ్ళిచేయాండమ్మా! ఆమె అదృష్టంవల్ల భర్త పిచ్చివాడు కాకుండా వుండవచ్చు."

"ఆకుర్రవాడికి రేణు సవితితల్లి కూతుర్నిచ్చి, ఆ రేణు పెలలక్రింద పెళ్ళిచేశారు." శారద ఆశ్చర్యపడింది.

"ఈపెళ్ళిపరిస్థితి తారుమారైంది నావల్లనే శారదా."

రెప్పవేయకుండా శారద ఆమెముఖంలోకి చూస్తూవుంది.

"నేను హఠంచేసి ఆపెళ్ళి ఆపకుండా వున్నట్లయితే—వాళ్ళంత తొందరగానే దారంట అడుక్కునే భిక్షగాళ్ళలా మారేవారుకాదు...... అసలు ముష్టివాళ్ళుగా ఎప్పుడో ఒకప్పుడు అయేవాళ్లే, కానీ—అంతకంటే ముందుగనే, వాళ్ళను నేను భిక్షగాళ్ళలా చేశాను. లేనట్లయితే రేణు సవితితల్లి యింతతొందరగా తనభాగం పంచుకుని వేరుపోయేదికాదు."

శిరుకల్లి వచ్చి "అమ్మా! తారకబాబుగారు లోపల కూర్చున్నారు. వారికి అన్నం పెడుదురుగాని రాండి! చాలా రాత్రయింది" అన్నది.

శారద లేచి నిలుచుని "మీరు వెళ్ళకలసిన అవసరం లేదమ్మా! కొంచెం సేపు మీరు విశ్రాంతి తీసుకోండి! నేను భోజనం పెడతాను" అన్నది.

"కాదు శారదా! నేనూ వస్తానుపద! భోజనం చేసేప్పుడు నేను దగ్గర లేకుంటే—ఏమనుకుంటాడో—"

శారదతో ఆమె క్రిందికి వెళ్ళింది.

హరిన్‌పురం నుంచి వచ్చిన తర్వాత సవిత యిల్లు మార్చింది. రమణి బాబుగారి పాతయింట్లో అడుగుపెట్టేందుకే ఆమె యిష్టపడలేదు. పన్నెండు సంవత్సరాలుగా వుంటూవున్న ఆయింటివేపు చూసేందుకే ఆమెకు కంపరం కలుగుతూవుంది. ఆయింట్లోనే ఆనాడు ఆశ్రయహీనురాలయేంతవరకూ వచ్చి, విచారంతో పరిభ్రమించింది.

విమలబాబు ఏ యింటిని ప్రజాబాబుకనీ, రేణుకోసమనీ అద్దెకు తీసుకున్నాడో, ఆయిల్లే చివరకు సవితకు ఆశ్రయమైంది. యిప్పుడు విమలబాబు కలకత్తాలో లేడు. వ్యాపార విషయంలో అర్జెంటు టెలిగ్రాం రావడంవల్ల సింగపూర్ వెళ్లాడు. వెళ్తూ, వెళ్తూ—సవితను చూస్తుండమని రాఘవులను ప్రార్థించాడు. రాఘవులు అప్పుడప్పుడు వచ్చి చూస్తుంటాననే చెప్పాడు కానీ,—ఈ యింట్లో వుండేందుకు మాత్రం వొప్పుకోలేదు. విమలబాబువల్ల ఈసంగతి విని తారకుడు సంతోషంగా కొత్తమ్మ బరువు భారం తను తీసుకుంటానని చెప్పాడు.

సవిత సలహాప్రకారం తారకుడు వగమాసం స్కూలు వొదిలిపెట్టి, యిక్కడ వుంటూ—హైకోర్టులో ప్రాక్టీసు మొదలుపెట్టాడు. క్రింద వున్న అంతస్తులోని కూర్చునే గదిలో వకాల్తాకు కావలసిన వస్తువులతో అలంకరించి, కుర్చీలు బల్లలు సర్దించి, చక్కగా తయారు చేశాడు. విమలబాబే యిదంతా చేసి, హైకోర్టులో పేరు ప్రఖ్యాతులు గల ఒక వకీలుగా తారకుని తయారుచేశాడు. విమలబాబు చిన్నకాయకూడా కోర్టుకు వెళ్తూ—వస్తూవుంది. కావలసిన వేషభూషణాలన్నీ సవితకొన్నది.

తారకుని భోజనం కావడంతోనే సవిత పైకివెళ్ళింది. కొంచెసేపయాక శారదకూడా అక్కడకువెళ్ళి "అమ్మా! యివాళ ఏమీతినరా?" అని అడిగింది.

"నువెళ్ళితినిరా అమ్మాయ్!"

శారద యింకేమీ మాట్లాడకుండా పైటచెంగు అంచును మెలివేస్తూ నిలుచుంది.

"ఒక్కనాడు భోజనం చేయకుండావుంటే మనుష్యులు చనిపోరు కాదా! చావుకంటేకూడా తిండే మానవుణ్ణి ఎక్కువగా బాధపెడుతూ

వుంటుంది... అయినప్పటికీ నాకు భోజనంపెట్టాలని నియమములో వుంటే, పద—"

"వొద్దమ్మా! మీరుండండి నేనే వెళ్తాను."

శారద వెళ్లాక తన నిస్సారతకూ, చేతకానితనానికీ, కన్నీరు కారుస్తూ, ఎంతసేపు కూర్చుందో ఆమెకే తెలియదు. అకాత్తుగా తలుపుకొట్టిన చప్పుడై—దానితోపాటు తారకనాథుడు "కొత్తమ్మా!—తలుపుతీయ్!" అని పిలిచినమాటలూ, వినిపించినయ్!

సవిత లేచికూర్చోవడంతోనే మళ్ళీ చప్పుడూ — ఆవెంటనే తిరిగి పిలిచినమాటలూ వినిపించినయ్!

త్వరత్వరగా కన్నీరు తుడుచుకుని, పైటకొంగు సరిచేసుకుని సవిత తలుపు తెరిచింది. తారకుని తొందరపాటునుచూసి యింట్లో ఏదో దుర్ఘటన జరిగిందని ఆమె అనుకుంది. "కొత్తమ్మా!—ప్రస్తుతం రాత్రులుపూట మీరు భోజనం చేయడం లేదని విన్నాను. ఆఖరికి యివాళ కూడా యింత వరకూ నోట్లో మెతుకన్నా వేసుకోలేదు...ఒకవేళ మీ వొంట్లో బావుండ డం లేదని అనుకుంటానమ్మా!" అని అన్నాడు.

తారకుని మాటలకు విస్మయం—విరక్తీ కలిగి, నిశ్శబ్దంగా కూర్చుంది. తారకనాథుడు మళ్ళీ ఆ మాటలే అడిగాడు. చివరకు సవిత "కాదు... నా ఆరోగ్యం బాగానేవుంది" అనిమాత్రం అన్నది.

"అయితేమరి—మీరెందు కీవిధంగా ఉపవాసం చేస్తున్నారు? కాదు... కాదు. నేనెప్పుడూ ఒప్పుకోను. మీ రేదో యింత తినాలి. నేను రేపు పొద్దున్నే డాక్టరును తీసుకొస్తాను."

"అట్లా మాట్లాడకు తారక్!"

"అయితే—మీరు ఈవిధంగా ఉపవాసం చేస్తూ శరీరాన్నెందుకు కృశింపచేసుకుంటున్నారో చెప్పండి?—"

"చాలా రాత్రయింది. వెళ్ళి పడుకో తారక్!"

"మీ రేవిధంగా చేయాలనుకుంటే అవిధంగానే చేయండి! నే నిదంతా సింగపూర్ కు రాస్తాను. ఆయనవచ్చి నన్నడిగితే నే నేం చెప్పను?—"

సవిత హృదయం మండిపడ్డది. అయినా—శాంతంగా "నేను రెండు రోజుల్నుంచీ తిండి తినలేదు. మూడు రోజుల్నుంచీ నిద్రపోలేదు. ఎందుకు పోలేదు—ఎందుకు తినలేదని ఈ సంగతు లెవరడిగినా—వినను! జవాబు చెప్పను" అన్నది.

"అయితే—నేనెందుకిక్కడ వుండాలమ్మా?"

"ఇవాళ నేను చాలా అలసిపోయాను తారక్! తర్కించడానికిగానీ, మాట్లాడడానికిగానీ నాలో శక్తి లేదు నిద్రపోవాలనుకుంటున్నాను" అని సవిత తలుపు వేసింది.

శారద మెట్లదగ్గరే నిలుచుని వుంది. తారకనాథుడు తిరిగివస్తూ ఆమెను చూసి గట్టిగా "కాంతమ్మ ప్రతిరోజూ భోజనం చెయ్యడంలేదని, నువ్వు నా కెందుకని చెప్పలేదు? ఇవాళ రఘువల్లి చెప్పడంవల్ల నాకు తెలిసింది" అని అడిగాడు.

"ఆమె విషయంలో మీరేమీ శ్రద్ధ తీసుకోలేదు. వినదలుచుకోలేదు కూడా—!"

"ఇంత లేనిపోని నేరమా? కాంతమ్మ విషయం నేనేమీ కనుక్కోవడం లేదా? ఆమె విషయంలో అశ్రద్ధ చూపిస్తున్నానా?"

"అసలు సంగతి తెలుసుకోకుండా అనకండి! ఆ సంగతేమీ నే ననడంలేదు."

"అన్నావు. ఈ యింట్లో నాకు విరుద్ధంగా లోలోపల ఏదో కుట్ర జరుగుతోందని నాకిప్పుడే తెలిసింది! యీ రాత్రే విమలబాబుకు యిక్కడి సంగతులన్నీ రాస్తాను."

"మీరు వ్రాస్తారు! వ్రాసే శక్తి—తెలివితేటలూ మీకున్నాయ్! ఈ కారణంతో కాంతమ్మకు కోపం వస్తుందని కూడా తెలుసుకోండి!"

"నా కర్తవ్యం నేను నెరవేరుస్తుంటాను. ఈ యింటి జవాబుదారంతా నామీద పెట్టి వెళ్ళాడు... ఈ సంగతిని మరిచిపోతే పని జరగదు కదూ? ఇది మంచిదేనా?—"

"కాంతమ్మను అదుపాజ్ఞలలో వుంచే అధికారం మాత్రం—ఎవరికీ లేదు,"

"అయితే ఆ అధికారం ఎవరికుందో కొంచెం చెబుతావా? రాఘాలు రాజుకుకూడా లేదనుకుంటాను."

"కొత్తమ్మ మీద అధికారం చెలాయించాలంటే,—అది ఒక్క రాఘాలు రాజుకుతప్ప యింకెవరికీ లేదు."

మామూలు ధోరణిలో సాధారణంగా అన్న ఈ మాట లోకనాథుని హృదయానికి బాణంగా గుచ్చుకుంది. దాగివున్న కోపం సమ్హాళించుకో లేక "అవును. అంతే అందుకనే ఈ అవస్థలో అమ్మగారిని చూసేందుకైనా పాపం ఆయనకు తీరుబడి లేకపోయింది కామోలు!...ఈ యింట్లో కొత్తమ్మతో వుంటే కళంకమంటుకుంటుందనుకున్నారు." అని అన్నాడు.

"రాఘాలు బాబంటే, తమ స్వార్థాన్ని నెరవేర్చుకునేందుకు ప్రతిపనీ నెత్తిన వేసుకునే రకంలోనివాడు కాదు. కొత్తమ్మ బరువుభారం కంటే— ఆయన యింట్లో పెద్ద బరువును తలకెత్తుకుని మోస్తున్నారు. మీకేసంగతి తెలియదు... తెలుసుకోలేరుకూడాను?" అని జవాబుకు ఎదురుచూడకుండానే శారద క్రిందకు దిగివెళ్ళింది.

మధ్యాహ్నమైంది. సవిత ఈ పరిస్థితుల్లోనే స్నానంచేసింది. తడిసిన వెంట్రుకల్ని వెనక్కు వేసుకుని, సూర్యునివేపు వీపుపెట్టి ఉత్తరం వ్రాస్తోంది. కట్టుకున్న చీరెఅంచును శంఖంలా మెడకు చుట్టుకుని వుంది. ఉదాసీనమైన ఛాయతో వున్న ముఖమండలంమీద దయా, జాలీ—కరుణా కమ్ముకుని పిరికితనంతో వ్రాస్తూవుంది.

అక్కడే శారద వరండాలో కూర్చుని తనకు రవిక కుట్టుకుంటూవుంది. అకాత్తుగా ఆమె దృష్టి రోడ్డుమీదకు వెళ్ళింది! రాఘాలు రావడంకూడా చూసింది. కుట్టుపని చేత్తోపట్టుకుని మెదలకుండా తలుపుతీసి నిలుచుంది.

గట్టిగాపిలవవలసిన అవసరం లేకుండానే తెరిచివున్న ద్వారంలోనుంచి శారదను చూడడంతోనే రాఘాలు హృదయం తేలిక పడింది. ఐనా ఆ భావాన్ని కనిపించనీయకుండా దాచుకుంటూ "యింత మిట్టమధ్యాహ్నమప్పుడు తలుపుదగ్గర నిలుచున్నావేం శారదా?" అని అడిగాడు.

"ఒకమనిషికోసం ఎదురుచూస్తున్నాను."

"ఎవరికోసం ?—వస్తువులమ్ముకునేవాడికోసమా ?—"

"ఊహుఁ! మీరేమనుకున్నారు ?"

"నాకేం తెలుసు. నువ్వే చెప్పరాదూ ?—"

"మీరంతట మీరు స్వయంగా తెలుసుకోలేనప్పుడు, యితరు లేవిధంగా తెలిసేట్లు చెప్తారు సవితా ?"

"నువ్వు ముందే తేల్చావుగా ?"

"కల్యాణీ మనుష్యులకు ముందే తెలుస్తుంటాయి! పదండి తలుపు వేస్తాను."

తలుపు గడియవేసి రాఘవులను వెంటతీసుకుని లోపలివరండాలోకి వచ్చింది. రాఘవులు నవ్వుతూ "ప్రతిరోజూ ఈవిధంగానే మధ్యాహ్న పూట ఎవరికోసమన్నా ఎదురుచూస్తూ నిలుచుంటావా?" అని అడిగాడు. ఆగొంతులో కొంత ఎగతాళి కనిపిస్తోంది!

కొద్ది క్షణంసేపు రాఘవులు ముఖంలోకిచూసి, ఆతరువాత మెల్లిగా ఆమెకూడా నవ్వి "అవును! నేను రోజూ ఈవిధంగానే నిలుచుంటాను. ఏనాడైతే మొట్టమొదట మీరు నన్ను చూశారో, ఆనాడుకూడా ఈవిధం గానే, యిలాగే నిలుచుని ఒక మనిషికోసం ఎదురుచూశాను" అన్నది.

"అదా సంగతి! సరే, ఆమహాశయుడెవరో కొంచెం చెబుమా!"

కాస్త నవ్వి "నా పాపఫలమైన మరణదేవత! ఆయన రావడానికి ఆనాడు కూడా ఈవిధంగానే తలుపు తెరిచి నిలుచున్నాను కానీ,—మరణ దేవతకు బదులు మర్త్యలోకనివాసి ఆ తలుపుగుండా లోపలకు వచ్చాడు" అని చెబుతూవుంటే రాఘవులు "సరే! మంచిదే, పద! ఎవరైతేనేం చెడ్డ దేవత రాకపోవడమే చాలు!—లేకపద! కాంతమ్మ విశ్రాంతి తీసుకుం టోందా?—" అని అడిగాడు.

"లేదు...ఉత్తరం రాస్తూవుంది. యిప్పుడే అన్నంతిని లేచింది."

"యిప్పుడే తిన్నదా? యింత పొద్దు ఎక్కినంతర్వాతనా?"

"ప్రతిరోజూ యింతే! యింటిపనంతా చేసుకుని, స్నానంచేసి, పూజ చేసుకుని అన్నానికి కూర్చునేసరికల్లా, ప్రతిరోజూ మూడూ, మూడున్నర అవుతుంది. యివాళ యింకా కొంచెం తొందరగానే—"

"అంటే—ఏమిటి ? తన చేతులతో తను పనిపాటలు చేసుకునే అలవాటు కొత్తమ్మకు లేదు. ఆవిధంగా చేసినట్లయితే — ఎప్పుడో ఒకప్పుడు తప్పకుండా జబ్బు పడుతుంది. నౌకర్లూ, చాకర్లూ—దాసీలూ వంటవాళ్ళూ—వీళ్ళంతా ఎక్కడికి వెళ్ళారు ? యింట్లోలేరా ? పని చేసుకోవాలని కొత్తమ్మ ఒంటరిగానే వుంటుందా ? ఈవిధంగా ఆమెకు బీదతనం......"

"బీదతనంతో కాదు దేవతా !"

"అయితే మరి—?"

"యిది కఠోరమైన ఆమె ఆత్మనిగ్రహం మాత్రమే !"

రాఘాలు నిరుత్తరుడయాడు. శారద నిట్టూర్పు విడిచి "వెళ్ళి కూర్చోండి!" అని అన్నది.

"నేను సమయంకాని సమయంలో వచ్చాను. కొత్తమ్మ విశ్రాంతికి భంగం కలుగుతుందేమో—శారదా ?"

"అలా అయితే యిటువంటప్పుడు అసలు మీరు రాకూడదు."

"యింతకంటే నాకు వేరే సమయం దొరకదు శారదా ?"

"ఆసంగతి నాకు తెలుసు."

"అంటే ఏమిటి?—నీకేం తెలుసు ?"

"నాకెందుకు తెలియదు ? యిటువంటప్పుడు ఈ యింట్లోవుండే కొత్త వకీలు దొరవారు కోర్టుకు వెళ్తారు. ఆ కారణంతో మీరు మీ మిత్రుల యిబ్బంది...రామరామ ! ఎంతమాటన్నాను ! మిత్రుడు కలుస్తాడనే భయం వుండదు—"

"ఇప్పుడన్నా పైకితీసుకొని వెళ్తావా ? లేకుంటే, ఇలాగే కింద నిలుచో బెడతావా ?—"

"అక్కడొక బెంచీవుంది. వెళ్ళిదానిమీద కొంచెంసేపు కూర్చోండి దేవతా ! అమ్మగారు ఉత్తరం వ్రాసేప్పటికి యింకా ఆలస్యమవుతుంది... ఈలోపల మిమ్మల్ని కొన్ని సంగతులు అడగాలి.—"

"పద పైకివెళ్ళాక వింటాను."

"కాదు, అమ్మగారిముందు అడగాలంటే నాకు సిగ్గవుతుంది"

చివరకు శారద అతన్ని క్రింది అంతస్థులోని వసారాలోకి లాక్కు వచ్చింది. అక్కడవున్న బెంచీమీది దుమ్మును తన కొంగుతో తుడిచి "కూర్చోండి—" అన్నది.

రాఘవులు కూర్చుని "సరే! మరి నువ్వెక్కడ కూర్చుంటావు?" అని అడిగాడు.

శారద నిలుచునే "లేదు కూర్చోను. నేను మిమ్మల్ని రెండుమూడు సంగతులే అడుగుతాను. మీరెంతోసేపు కూర్చోవలసిన పనిలేదు." అన్నది.

"తథాస్తు...అయితే యిక మొదలుపెట్టండి—"

"మీరు నన్నివిధంగా ఎగతాళి చేస్తుంటే ఏమని అడుగుతాను?"

"సరే—ఎగతాళి చేయనులే చెప్పు."

శారద రాఘవులుకు దగ్గరగా గోడకు చేరగిలబడి, చేతిలోని పనిని అలానేవుంచి "నాకు సరిగ్గా తెలియదు!—యివన్నీ నిజంగా మిమ్మల్ని అడగకూడదు." అని కొంచెంసేపు ఆగి "సరే! రేణు చెల్లెలు 'సవితి తల్లి కూతురు' రాణికి వివాహమయ్యాక పరిస్థితులేవిధంగా వున్నయ్! ఆ సంగతులేమన్నా మీకు తెలుసా?—" అని అడిగింది.

శారద ఈవిధంగా అడుగుతుందని రాఘవులు అనుకోలేదు. ఆ కారణంతో ఒక్కక్షణం ఆశ్చర్యపడి "ఎందుకూ? అసలు సంగతేమిటేం? నాకీ విషయంలో అంతబాగా తెలియదు. ఐనా,—వాళ్లు సుఖంగానే వుంటున్నారని విన్నాను. యింతకూ, నువ్వివాళ ఆసంగతి వినడానికింత ఉబలాట పడుతున్నావేం?—" అని అడిగాడు.

"ఆసంగతి తరువాత చెబుతాను. రాణి సంతానవంతురాలు కాబోతూ వుంది. ఆసంగతి ఉత్తరంద్వారా పెదనాన్నగారికి తెలియచేశారా?—"

"వాళ్లొకవేళ తెలియచేశారేమో! కానీ, ఈవిషయాలతో నాకేంపని శారదా? ఈసంగతులన్నీ వినడానికేనా నువ్వు నన్నిక్కడ కూర్చోపెట్టింది?—"

"కాదు...రాణిని పెళ్ళిచేసుకున్న కుర్రవానికే రేణును యిదివరకు స్థిరపరుచుకున్నారనీ, నలుగుపెట్టారనే సంగతి మీకేం తెలుసు?—"

రాఘాలు విస్మయంతో "యిదా సంగతి! నాకీ సంగతేమీ తెలియదే!" అన్నాడు.

"అవును. యిదే సంగతి!" అని కొంచెం సేపాగి "అయితే పెదనాన్న గారు బృందావనం వెళ్లి అక్కడ వుండాలని నిశ్చయించుకున్నారా?" అని అడిగింది.

"అవును—"

"మరి రేణుకూడా వెళ్తుందా?"— రాఘాలు మాట్లాడలేదు.

శారద క్షణంసేపు మెదలకుండా వూరకుని "కానీ, కాలం కాని దేశంలో యింత పెద్ద పిల్లను............" అని ఆగింది.

"ఆసంగతి నాకు తెలుసు! ఐనప్పటికీ అంతకంటే వేరే యింకో కథమైన దారేమన్నా చూపించగలవా శారదా? ఎవరి అదృష్టంలో ఏవిధంగా వ్రాసుంటుందో అలా జరిగి తీరుతుంది. యిదే సృష్టి నియమం! ఈసంగతిని ఒప్పుకోకపోతే కష్టాలు ఎక్కువవుతయ్."

"అంటే— రేణు అదృష్టంలో ఎలా వ్రాసుంటే అలానే జరుగుతుం దని మీరంటారు. మనమెందుకు విచారించాలంటారా?"

"కాకుంటే మరేమిటి? ఆమెజీవితలక్ష్యం ఆమెకు చిన్నతనంనుంచే మొదలైంది. దేశమంతా ప్రయత్నించినా ఆమెను సుఖంగా వుంచలేరు."

"ఇది మీ అభిప్రాయమా దేవతా?"

"అవును ఎన్నో విషయాలుచూసి, ఎన్నో దెబ్బలుతిని, ఆఖరికి యిదే గ్రహించాను."

శారద కొంతసేపు నిశ్శబ్దంగా వుండి "కానీ, అమ్మగారు ఈగాయాన్ని సహిస్తుందనిమాత్రం నేననుకోలేను." అన్నది.

"అంటే—?"

"దేవతా! మీరేమన్నా చెప్పండి. శారదను మాత్రంమీరు మోస పుచ్చ లేరు. పొరబాటు చేయడం మీబోటివాళ్ళకు చేతకాదు. మీకంతా తెలుసు! మీ విజ్ఞాన విశేషాలముందు, నా తెలివితేటలూ, జ్ఞానమూ, ఎందుకూ పనికిరానివి. రేణు పడే ఈ దుఃఖానికీ, విచారానికీ, ఈనాటి పరిస్థితికీ ఆమె తల్లే కారకురాలు! ఐనా— ప్రపంచంలో మానవుని

జీవితంలో—ఎన్నో సంగతులు తెలియకుండానే జరిగిపోతుంటయ్!—వాటికికూడా ఎవరన్నా జవాబుదారీ వహిస్తారా? దానికి జవాబుదార నేది అసలు వుంటుందా? మానవుడు తనంతట తానే దాని అర్థాన్ని గ్రహించ గలడా?"

రాఖాలుబాబు అర్థహీనంగా శూన్యదృష్టితో శారదవేపు చూస్తున్నాడు.

"అయినప్పటికీ మీరు బాగా ఆలోచించి చూడండి! ఆనాటి అమ్మా, ఈనాటి అమ్మా ఒకటి కాదు. ఇద్దరిమధ్యా ఎంతో తారతమ్యం వుంది. ఎవరేమనుకున్నా—అమ్మను 'కొత్తమ్మ' రూపంలో పరిచయం పొందా లనుకుంటే, మీకంటే ఆ స్థానాన్నెవరూ పొందలేరు."

మూకీభావంగా కూర్చున్న రాఖాలు ముఖంలో, తెలియనిబాధ ఏదో వ్యక్తమవుతూవుంది.

"ప్రస్తుతం నేను కొత్తమ్మ ముఖంవేపు చూడలేక పోతున్నాను. దేవతా! రోజురోజుకూ ఆమెస్థితి మరింత అధ్వాన్నంగా మారిపోతూ వుంది. నానాటికీ మండుతూవున్న నిప్పులో ఆమె తన శరీరాన్నీ, మనసునూ మెల్లి మెల్లిగా బూడిదగా మార్చుకుంటూ వుంది. తిండి తిప్పలు మానివేసింది. మంచి వస్త్రాభరణాలు కూడా వదిలి పెట్టింది. యింట్లోని అనవసరమైన పనిపాటలనుంచి పనివాళ్లను మానిపించి తనే అన్ని పనులూ చేసుకుంటూవుంది......కూతురు విషయంలో విచారం పెట్టుకుని ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటూవుంది. యింత యిదిగా బాధ పడుతూ—ఆత్మతృప్తికోసం—శాంతికోసం, పూజ చేసుకుంటూవున్నా ఆమె ఒకక్షణంకూడా శాంతి వాయువుల్ని పీల్చ లేక పోతూవుంది."

రాఖాలు ఉదాశీనంగా పెరటి వేపు చూస్తూ ఏమీ మాట్లాడలేదు.

"అమ్మగారి విషయంలో మీరింకో విధంగా అనుకోవద్దు దేవతా! మీరుకూడా అనవసరంగా అమ్మను తప్పుగా అర్థంచేసుకుంటే—యిక ప్రపంచంలో నిజంమీద నిలబడి నడవడం కష్టమై పోతుంది. మనిషి యింకేవిధమైన ఆధారంతో బ్రతుకు తాడు?"

ఏమి చెప్పాలో ఆలోచించ లేకపోయాడు. జవాబు చెప్పేందుకు ఏముందీ?

"దేవతా! మీరు కొంచెం అమ్మగారి దగ్గరకు వెళ్ళి ఈనాడు ఆమె హృదయావేదనను కొంత చల్లార్చాలంటే, మీకు తప్ప యింకెవరికీ చేత కాదు."

"సరే—శారదా! యిప్పట్నుంచీ నువు చెప్పినట్లుగా నడిచేందుకు ప్రయత్నిస్తాను."

"దేవతా! మీరు కేవలం నాకు ప్రాణదాతలే కారు. నా గురుదేవులు కూడా! గుడ్డికళ్ళకు యింతదృష్టిని ప్రసాదించారు. ఏమీ తెలియని మూర్ఖురాలికి జ్ఞానాన్ని ప్రసాదించారు. మీ చూపుల్లోని తేజస్సుతో నాదృష్టి మారింది. నేనసే ఈ మాటలు గోరంతలు కొండంతలుగాచేసి మీముందు చెప్పడంలేదు. భగవంతునికంతా తెలుసు!"

23

విమలబాబు సింగపూరునుంచి కలకత్తాకు తిరిగివచ్చాడు.

సవిత శరీరక కష్టసాధనమంతా తారకుని ఉత్తరంతో తెలుసుకున్నాడు. అందుకు జవాబుగా ఆయన "మీకొత్తమ్మ కేది యిష్టమో అవిధంగా ఆమెను చేయనీయండి. అందులో మీరేమీ జోక్యం కలిగించుకోవద్దు." అని తిరిగి వ్రాశాడు.

ఈ ఉత్తరం అందుకుని తారకనాథుడు రక్షింపబడినట్లయాడు. ఆయనకు పగల్లా కొత్త కొత్త విషయాలలో చిక్కుకుని తీరుబడి లేకపోవడంవల్ల సవిత విషయం కనుక్కునే అవకాశం లేకుండా వుంది...

కొత్తమ్మ స్నానాహారాల్లోనూ, ఉపవాసాలలోనూ, కఠిన పరిశ్రమల్లోనూ, ఆమె పూజా పునస్కారాల్లోనూ, తారకుడిప్పుడు ఒక్క విషయం కూడా పట్టించుకోవడంలేదు. ముఖాన్ని గంభీరంగా చేసుకుని, వీలున్నంత వరకూ తప్పుకుపోతూ, తిండి తిని—మెదలకుండా తన గదిలో కూర్చునే వాడు.

సవిత నవ్వుతూ—ఒకనాడు తారకుని పిలిచి "ఏంనాయనా—తారక్? అమ్మమీద కోపంవచ్చిందా?" అని అడిగింది.

"అంత అధికారం నాకెక్కడిదమ్మా! నేను దారివెంట అడుక్కునే ఒక బికారిని మాత్రమే!"

"ఛీ...ఛీ...నాయనా! అలా అనకూడదు."

తారకుడు యింకా ఏమేమో మూడు నాలుగు పుల్లవిరుపుమాటలనే వాడే, కాని—శారదను చూసి వూరుకున్నాడు. తనమాటలకు కొత్తమ్మ ఏమీ అనకపోయినా, శారదమాత్రం కష్టపడుతుందని అతనికి తెలుసు!

విమలబాబు కలకత్తా వస్తున్నానని ముందు సవితకు ఉత్తరంరాసి, ఆతరువాత టెలిగ్రాం ఇచ్చాడు. సవితవల్ల ఆ కబురువిని తారకనాథుడు ఆయన్ని ఆహ్వానించేందుకు ఓడరేవుదగ్గరకు వెళ్ళాడు. అక్కడకు వెళ్ళే సరికి విమలబాబు మోటారులో కూర్చున్నవాడల్లా, తారకునికూడా ఎక్కించుకున్నాడు. మోటారు కదిలింతర్వాత విమలబాబు "రాజుబాగా ఉన్నాడా?" అని అడిగాడు.

ఆశ్చర్యంతో తారకనాథుడు "ఎందుకూ? అతనికేం జరిగింది?" అని అడిగాడు.

"ఏమీలేదు... నేను ఊరికినే అడుగుతున్నాను. వీలుంటే రేవుకువొచ్చి నన్ను కలుసుకోమని ఉత్తరం రాశాను."

తారకుని ముఖకళలు కొంచెం సేపట్లోనే మారినయ్! "మీ కాయనతో అర్జంటు పనుందనుకుంటాను." అన్నాడు.

"అవును. ఆయనికక్కడికి రాకపోయేసరికి జబ్బేమన్నా పడలేదుకదా అని అనుమానంగావుంది. కలకత్తాలో లేడేమో—నా ఉత్తరంకూడా అందలేదేమో!"

"లేదు... మొన్ననే ఆయన్నింట్లో చూశాను."

"అయితే ఏదన్నా అత్యవసరమైన పనిలో చిక్కుకున్నాడేమో!" అని డ్రైవరుతో "శివ చరణ్! 'హొటల్ డాంగ్' వేపుకు కారును పోనీ" అని చెప్పాడు.

"నన్నింకొంచెం దూరంలో దింపివేయండి విమలబాబూ! నాకావీధిలో అర్జంటు పనివుంది" అని తారకుడు అన్నాడు.

"అయితే మరి—మీ ప్రాక్టీసు బాగా జరుగుతూ వుందన్నమాట?"

"మీ దయవల్ల ప్రాక్టీసు బాగానే జరుగుతూవుంది. ఎప్పుడూ ఏదో ఒక ఎంగేజ్ మెంట్ వుంటూనేవుంది."

"చాలా మంచిదే! మీరు మీ జీవితంలో అత్యున్నతిని పొందారు!"

తారకనాథుడు వినయంగా నమస్కరించి కారుదిగి వెళ్లాడు.

పాటల్ డాంగ్ లో రాఖాలుబాబు యింటికి రెండు తాళాలు వేసి వున్నయ్! ఆయన ఎక్కడికి వెళ్లాడో అంతు తెలియలేదు. అక్కణ్నుంచి విమలబాబు తిన్నగా సవితయింటికి వచ్చాడు. ఆయనగొంతు వినడంతోనే శారద నవ్వుతూవచ్చి నమస్కరించి "మీరు బాగా చిక్కిపోయారు; మారిపోయారు! ఎంతో నల్లబడ్డారు! అక్కడిగాలీ నీరూ పడలేదా?" అని అడిగింది.

విమలబాబు నవ్వి "ప్రపంచంలోని ఆడపిల్లల నోటివెంట ఇటువంటి మాటలే ఎప్పుడూ రావడం మామూలు! నే నెన్నోసార్లు యిటువంటిమాటలే విన్నాను. తండ్రీ, కొడుకూ—యిద్దరూ కొంతకాలం యింట్లోనుంచి వైటి ప్రదేశాలకు వెళ్ళి తిరిగివచ్చాక, తల్లీ కూతుళ్లిద్దరూ వాళ్ళను ఆపాదమస్తకమూ చూసి, శరీరాల్ని నిమురుతూ "అయ్యో నాయనా! నాబాబూ! సగమైవచ్చావా? అప్పూరి నీళ్ళూ గాలీ నీకు పడలేదునాయనా!" అని అంటుంటారు. అంతకంటే నలుపయ్యానా? లేక—లావుగా బలిశానా? దీనికేమయినా ప్రమాణమనేది వుందా శారదా?—" అని అన్నాడు.

శారద సిగ్గుపడి ఆసంగతిని మరిపించేందుకు "కూర్చోండి! అమ్మను పిలుస్తాను" అన్నది.

అయినా—అమ్మను పిలవాల్సిన అవసరం లేకపోయింది. వంటింట్లోనుంచి సవిత తనంతటతానే అక్కడికి వచ్చింది. సగం మాసిన ఖద్దరుచీర కట్టుకుని వుంది. ముఖం మునుపటికంటే దుర్బలమైంది. పెద్దపెద్ద కళ్ళు కాంతిహీనంగా,—ఎంతో దట్టమైన విషాదభావాలతో కూడుకున్నట్లుగా వున్నయ్.

సవిత ఇలా మారిపోతుందని విమలబాబు అనుకోలేదు. ఆకారణంతోనే చకితుడై "ఇదేమిటీ! నీ ఆరోగ్యం ఇలా చెడిపోయిందేమిటి? జబ్బున పడ్డావా!" అని అడిగాడు.

"నేను జబ్బు పడలేదు. కానీ,— మీరు నాకు 'తిన్నగా రేవునుంచి ఇంటికివెళ్లి స్నానాహారాలు పూర్తయాక, సాయంకాలం యిక్కడికి

వస్తానని రాశాను.' ఇప్పుడు మట్టంతా పులుముకుని తిన్నగా యిక్కడికే వచ్చినట్లుందే!" అని అన్నది.

శారద యింకొకవేపుకు వెళ్ళుతుంటే ఆమెను విమలబాబు చూసి "ధూళి దుమ్ము పులుముకునే దేవుని దర్శించాలని శాస్త్రాల్లో వ్రాసివుంది." అని అన్నాడు.

"అదా సంగతి!"

"నీకు నమ్మకం లేకపోతే పుస్తకం తెప్పిస్తాను...సరే, ఈ సంగతి నిక వొదిలిపెట్టు. నా ప్రశ్నకు జవాబు చెప్పు?—"

"ఏ ప్రశ్నకూ?"

"నీ ఆరోగ్యం యిలా చెడిపోయిందేం?"

ఇన్నాళ్ళూ దాగివున్న సవితనవ్వు ఒక్కసారి పొంగింది. "ప్రపంచంలోని దయామయుల దృష్టిలో, అసహాయులపట్ల, దుఃఖితులపట్ల ఎప్పుడూ యిటువంటి మాటలు రావడమే వింటున్నాను." అన్నది.

ఈ మాటలు తను యింతకుముందే శారదతో అన్నాడు. అందుకనే గట్టిగా నవ్వాడు. సవితకూడా నవ్వింది. అస్పష్ట వేదనా ఛాయతో కప్పివున్న యింటి వాతావరణం ఎన్నో రోజులతరువాత అకస్మాత్తుగా ఈనాడు స్వచ్ఛమైన నవ్వుల ప్రవాహాలతో నిర్మలమైనట్లయింది.

"నేను నీముందు ఓడిపోయాను సవితా...! రేణుతల్లీ!" అని విమలబాబు అన్నాడు.

'సవిత' అని విమలబాబు వెంటనే తనుతాను సమ్హాళించుకుని... 'రేణుతల్లీ' అని అన్నాడు. ఈవిషయాన్ని సవిత కనిపెట్టింది. ఆ కారణంతో నవ్వుతూ— "అయితే మీరివాళ ఎక్కడ స్నానంచేస్తారు? భోజనం చేస్తారు? ఇక్కడా? లేక యింటికి వెళ్తారా?" అని అడిగింది.

"నువెక్కడని చెబితే అక్కడే!"

"మీయింటికే వెళ్లండి."

"అక్కడ నాకోసం కనిపెట్టుకుని కూర్చునేవాళ్లెవరూ లేరని నీకు తెలుసు! అక్కడ నౌకర్లూ, చాకర్లూ, పనిమనిషీ తప్ప యింకెవరూలేరు. వేలు విడిచిన దూరపు బంధుత్వంగల అత్తగారొకామె బుద్ధీ జ్ఞానంలేని

కొడుకుతో వుంటుంది. అయినా— నేను ఆమె ప్రేమకు పాత్రుణ్నో, భయానికి పాత్రుణ్నో నిర్ణయించడం మాత్రం కష్టంగావుంది —"

"అయినాసరే, యింటికే వెళ్ళండి! అక్కడ వున్నవాళ్ళంతా మీకోసం ఎదురుచూస్తూ కనిపెట్టుకునివుండే వాళ్ళే! యిందులో సందేహంలేదు. అది ప్రేమతో ఎదురుచూడడం కానీయండి, భయంతో ఎదురుచూడడం కానీయండి. ఏవిధంగానైతేనేం?—తిన్నగా యిక్కడికేవచ్చి భోజనం చేయడం మాత్రం మంచిదికాదు."

"ఒకవేళ కళంకం కలుగుతుందేమో?—ఎవరికి నీకా? నాకా?"

"మీ రేమనుకుంటున్నారు?—"

"బహుశా యిద్దరికీ రావచ్చు—"

"మరి, అటువంటప్పుడు వెళ్ళక ఆలస్యం చేస్తారేం?"

"మానవుల మనస్సులకు అప్పుడప్పుడు ప్రశంసలకంటే,— నిందలే ఎక్కువ యిష్టంగా ఎందుకుంటాయా అని ఆలోచిస్తున్నాను."

"ఆసంగతలావుంచండి...యిక ఇంటికి వెళ్ళిరాండి!"

"వెళ్తున్నాను. కానీ,—నువ్వు నాయింట్లోనివాళ్ళను......" అని విమలబాబు అంటుంటే సవిత ఆమాటను పట్టుకుని "ఇంట్లోనుంచి గెంటాక తృప్తిపడతారు. అంతేకదూ? అవును అంతే! ప్రస్తుతం నేనిదే ఆలోచిస్తున్నాను దయామయా!" అని అంటుంటే, ఆమెగొంతు బొంగురుపోయింది.

విమలబాబు విచలితుడై, విస్మయంగా—"సవితా..." అని పిలిచాడు.

మెల్లిగానవ్వి విమలబాబును చూసి "తరువాత ఆసంగతంతా చెబుతాను. యిప్పుడిక నన్నేమీ అడగకండి" అన్నది.

"కాదు కాదు. చెప్పందే నే నిక్కణ్నుంచి కదలను. నువు చెప్పే తీరాలి. యింతకూ అసలేం జరిగింది?"

"సాయంత్రంరాండి! అంతా చెబుతాను. రాత్రికి యిక్కడే భోజనం చేయండి! ప్రస్తుతం నేనే వంటచేస్తున్నాను."

"అయితే సరే...! అప్పుడుకూడా యిలానే మాయచేసి ఆసంగతిని ఎగరగొట్టేవుసుమా?—"

"భయపడకండి! జీవితంలో నన్ను నేనుతప్ప, యితరులను మోసం చేసి నట్లూ మాయచేసినట్లూ నాకు జ్ఞాపకంలేదు.'' అని చెబుతూంటే ఆమెకంఠ స్వరం కంపించింది.

విమలబాబు ఈ విషయం గ్రహించాడు. ఈనాడు సవిత సాధారణ మైన పరిహాసానికే, జవాబు చెప్పేందుకు ఎంతో యిదిగా బాధపడుతూ వుంది. ఆమె హృదయంలో దాగివున్న ఏదో పెద్దవిచారం తాలూకు చిహ్నమనికూడా ఆయన గ్రహించాడు. ఆ కారణంతో యింకేమీ మాట్లాడకుండా సాయంకాలం వస్తానని వెళ్ళాడు.

సూర్యాస్తమయం కాకిముందే విమలబాబు తిరిగివచ్చేటప్పటికల్లా సవిత వంటచేసి, స్నానంచేసి, మూడోఅంతస్తుమీద పడకకుర్చీలో కూర్చుని వుంది. ఆమెముందు యింకొక ఖాళీకుర్చీవుంది. తెల్లనిగుడ్డ కప్పబడిన చిన్న టేబులూ, దానిమీద స్వచ్ఛమైన గాజుగ్లాసులో నీళ్ళూ, విమల బాబుకు అత్యంతప్రియమైన విదేశీసిగరెట్ టిన్నూ—కొత్తనిప్పుపెట్టే, ఓ చిన్న యిత్తడి ఏష్ట్రే మొదలైనవన్నీ సర్ది పెట్టింది.

విమలబాబు రావడంతోనే సవిత లేచి పాదాలుముట్టుకుని నమస్క రించింది. విమలబాబు ఒకఅడుగు వెనక్కువేసి "నువ్వీపిచ్చిపని చేస్తు న్నావేం?—యిదేమిటి సవితా?'' అని అడిగాడు.

"పిచ్చితనంకాదు. యిది మీప్రశ్నకు జవాబు. ఉదయం మిమ్మల్ని ఆహ్వానించాను. సాయంకాలం మీకు నమస్కరిస్తున్నాను. నన్నింకేమీ ప్రశ్నించరు కదూ?—ఏం దయామయా?"

సవిత కంఠం ఆత్రుతా పూర్వకమైన మాధుర్యంతో నిండిపోయింది. విమలబాబు కొంచెం సేపటివరకూ పిచ్చివాడిలా మారిపోయాడు. ఈమె తనకు పూర్వపరిచితురాలైన సవిత కాదనిపించింది. రమణిబాబు కట్టించిన దివ్య భవనంలో ప్రతిరోజూ, నిగూఢమైన బాధలో—నిశ్శబ్దఛాయలో పవళించిన రాత్రిప్రతిమలా మాటిమాటికీ చూశాడు. ఈనాడుకూడా వంటింటి ముందు మలినమై, కృశించిన ఆమె మూర్తిని చూసేప్పటికి ఆనాటి 'సవిత' ఈనాటి 'సవిత' కాదనిపించింది. అందమైన తెల్లని ఆ ముఖంమీద, ప్రశాంత కోమలమైన ఒక మృదుత్వం వుంది. ఈ ముఖంమీద హృదయా

వేళంలో అతిశయ ఉచ్ఛ్వాస నిశ్వాసాలు లేవు. ప్రేమికుల ప్రణయంలోని సిగ్గు అనే నీడకూడా లేదు.

సుకుమారమైన అధరోష్ఠాలమీద, ప్రియమై, కట్టుబడిన హాస్యంతో కూడుకున్న మధురాతి మధురశోభ విరాజిల్లుతూవుంది. విషాద పూర్ణమైన రెండుకళ్ళూ ఎతో మార్గం ప్రసరిస్తున్నయి! ప్రత్యేక అంగ భంగి మల్లో, స్నేహమూ, శ్రద్ధా, విశ్వాసమూ—మొదలైన మూడురకాల అభివ్యంజనాలు వికసించినయి! అటువంటి స్త్రీమూర్తిని చూడడం ప్రపంచంలో దుర్లభం! విమలబాబు తన జీవితంలో యిటువంటి విచిత్రాన్ని ఎక్కడా చూడలేదు.

ఈనాడు సవితముఖం చూశాక విమలబాబు మొట్టమొదటి సారిగా ప్రపంచంలోని మనుష్యులకన్నా—సవిత ఎంతో దూరంలో, ఏదో తెలియని, ఊర్ధ్వలోకంలోని మనిషిలా కనిపించింది. మానవ జీవితంలోని అంతరానుభూతి తాలూకు ఆఖరి దుఃఖమయ సముద్రమధ్యంలో ప్రత్యక్షంగా పొందిన జ్ఞానమూ, దుఃఖంతో తెలియని దారి ప్రయాణం—యివన్నీ ఈనాడు అన్నివేపులనుంచీ, లోపలా బయటా చుట్టివేసి. ఒక మహిమను వెల్లడిపరుస్తున్నయి!

విమలబాబు భావాన్నిగురించి సవిత కంటగించుకుంది. మళ్ళీ సహజంగానే "ఎంతసేపని నిలుచుంటారు? కూర్చోండి!" అన్నది.

విమలబాబు అక్కడేవున్న కుర్చీలో కూలబడ్డాడు. అప్పటికీ సవిత నుంచి చూపులు మళ్ళించుకోలేదు. అదృష్టిలో ముగ్ధమైన మగవాడి విహ్వలమైన హృదయానికి వ్యాకులపాటు నేదిలేదు. ఉన్నదల్లా అనురాగంతో, శ్రద్ధలో కూడిన విస్మయమే!

సవిత అనుమానంగా "ఈవిధంగా చూస్తారేమిటి?" అని అడిగింది.

"నిన్నే చూస్తున్నాను."

"అయితే నన్ను మరెప్పుడూ చూడనేలేదా?"

"ఈనాటి నీమూర్తిని నేనెప్పుడూ చూడలేదు. నేనానాడు చూసిన సవితవుమాత్రం కావు."

"అప్పుడు నేనెవరిని దయామయా?—"

"అప్పటి నువ్వేవేరు! దుఃఖంతోనిండిన అసహాయురాలివి."

"మరి—ఇవాళెలావున్నాను ?"

"ఈనాటిమాత్రం నువ్వు నిజంగా రెండోమనిషివి! ఈరూపాన్ని నే నీనాడే మొట్టమొదటిసారిగా చూస్తున్నాను. ఈ నీరూపంతో నా కేనాడూ పరిచయమే లేదు. రంగపూరులో నీఉత్తరం చూశాక, ఆ ఉత్తరంలో ఈ పదధ్వనిమాత్రమే విన్నాను. కానీ—ఈరోజున నేను యిక్కడికి వచ్చాక దివ్యసుందరమైన ఓ క్రొత్తవిగ్రహాన్ని చూస్తున్నాను."

సవిత నవ్వింది. ఆనవ్వు ఉదాశీనంతో నిండిపోయింది. సాయంసమయాన ఎర్రటి కిరణాల వెలుగుల్లో ఎక్కణ్ణుంచో దూరంనుంచి వస్తున్న మురళీనినాదం, ఏవిధంగా క్షణంలో మానవుని మనసును తెలియనట్లు ఉదాశీనంగా చేస్తుందో, సవిత నవ్వుకూడా ఆవిధంగానే క్షణకాలం ఉదాశీనం చేసేవిధంగా వుంది. ఆ కారణంతో ఆమె "నాకేం తెలుసు? మానవుని ఒకేజన్మలో అనేక జన్మాంతరాలుకూడా వుండవచ్చు. దీనికి లెక్కేముంది?" అన్నది.

విమలబాబు జవాబు చెప్పకుండా ఆమెమూర్తిని చూస్తున్నాడు.

విమలబాబొకసారి ఏదోపనిమీద కాశీవెళ్ళి, సవిత పూజా పురస్కారాలకు ఒక మంచిచీర కొనుక్కొని వచ్చాడు. ఆచీరను కట్టుకొమ్మనమని ఎంతో బలవంతం చేశాడు. సవిత నవ్వుతూ "ఇప్పుడు కాదు. సమయం వచ్చినప్పుడు నాఅంతట నేనే స్వయంగా కట్టుకుంటాను" అన్నది.

ఈనాడు ఆచీరనే కట్టుకుని విమలబాబుకోసం నిరీక్షిస్తూవుంది.

"నేను మానవునికి జన్మాంతరా లున్నాయని నమ్మేవాణ్ణి కాను. కానీ,—నువు నమ్మేట్లు చేశావు. జన్మాంతరాలు వుంటయ్!—బహుశా ఈ జీవితంలో నే వుంటాయేమో! అందుకనే ఈ నా జీవితంలో యిన్ని రోజులయాక నేను తీసుకొచ్చిన చీర కట్టుకునేందుకు సమయం వచ్చిందన్న మాట!" అని విమలబాబు అన్నాడు.

సవిత మాట్లాడక పోవడంచూసి విమలబాబు "ఒకవేళ నేను పొరపాటు మాట్లాడి వుంటాను. 'సమయం వచ్చిందనే' మాటకు బదులు 'సమయం పూర్తయిందని' చెప్పాలనుకున్నాను. అవునా సవితా—రేణుకల్లీ?" అన్నాడు.

ఈమాటకు జవాబు చెప్పక సవిత మెల్లిమెల్లిగా "కానీ,—మీ రీ 'తప్పు' ఎంత కాలమని చేస్తుంటారు ? లోపల్నుంచి ఏ పిలుపు దానంతటదే పైటకు వస్తుందో, దాన్ని మాటిమాటికీ అణచివేస్తూ—ఇతరుల 'పిలుపు' లోని తప్పును పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఎన్నోసార్లు ఈవిధమైన 'పిలుపు'లోని దెబ్బలుతిన్నా—సరిగ్గా వ్యవహరించలేక పోతున్నారు." అన్నది.

విమలబాబు మాట్లాడలేదు.

"మొట్టమొదట నన్ను 'కొత్తకోడలు' అని పిల్చారు. కానీ, అది మీ నోటినుంచి వచ్చే పిలుపుకాదు. ఆ పేరుతో మొట్టమొదటిసారిగా నన్నెవరు పిల్చారో, ఆయన నోటివెంటే ఆ పేరుతో పిలువడం బావుంటుంది. ఆ పేరుతో పిలిచే హక్కు ఆయనగారికే వుంది. మీ నోటి వెంట ఆ పేరు వింటుంటే కలియని స్వరంలాగ్నే కనిపిస్తుంది. ఆ తరువాత మీరు—'రేణుతల్లీ' అని పిలిచేందుకు ప్రయత్నించారు. ఆ పిలుపుకూడా మీ గొంతును పట్టుకుంటూనే వుంటుంది. కానీ,—దానంతట అదే సహజంగా ఎప్పుడూ బయటికి రాలేదు. ఒకవేళ ఆవిధంగా ఎప్పటికీ సహజంగా పిలవలేరేమో !" అన్నది.

"అయితే—మరి ఏమని పిలవమంటావో చెప్పరాదూ ?"

"అంతగా చెప్పేదేముంది ? 'సవితా !' అని పిలవండి. ఆ పేరే మీనోటి వెంట సహజంగా వస్తూంటుంది."

"అయితే ఆ పేరుతోనే పిలుస్తాను. అయినా—ఒకప్పుడు నీఅంతట నువ్వే 'రేణుతల్లీ' అని పిలవమని చెప్పావు. సరే—నేను వెళ్లాక ఆ పేరు కేమయినా—అవమానం జరిగిందా ? నిజంచెప్పు..."

"అలా ఎప్పుడూ అనుకోవొద్దు. ఆవిధంగా ఎప్పుడూ ఆలోచించకండి. ఆ పేరుతో పిలవమని చెప్పి ఎంతో తప్పుచేశాను. ఎందువల్లనంటే,— నాతో పరిచయం మీకు 'రేణుతల్లి'గా కాదు. అందువల్ల ఆ పేరు మీనోటి వెంట వస్తుంటే 'సజీవ'మైన—'పిలుపు'గాలేదు. ఎవరేవిధంగా పిలిచేందుకు అలవాటు పడ్డారో, ఆవిధంగా పిలిస్తేనే 'సహజంగా' వుంటుందని, నా జీవితంలో అనుభవించిన దుఃఖంవల్ల గ్రహించాను. మీనోటినుంచి వస్తున్న 'సవిత' అనే పేరే నాకెంతో ముచ్చటగా వుంటుంది."

"నీటి బుడగ దానంతట అదే ఇంద్రధనసు రంగులతో పైకివచ్చి మెరుస్తూ, మళ్లీ ఆవిధంగానే అంతర్ధాన మయేవిధంగా—నా హృదయానందంతో ఏ పేరు దానంతటదే బైటికి వస్తుందో ఆపేరుతోనే పిలవమని ఈనాడు నాకు అనుమతిస్తున్నావు. ఐనా—అది నీటిబుడగలా మారిపోదని నీకు తెలియదూ?"

"తెలుసు—!"

"అయితే నువ్వామాటను సహించగలవా రేణుతల్లీ? అది నీటిబుడగ లాంటిదైనా, నిన్ను బాధపెడుతుందని సాధ్యం!"

"అదే మీలోవున్న చెడ్డతనం! మీ ప్రవర్తన చూస్తున్నకొద్దీ మీ రేనాడు కూడా—ఆడవాళ్ళలోని సహజమైన భావంతో కలిసి వుండలేదనిపిస్తూ వుంది. మీరు ఆడవాళ్ళను ఎంతో భక్తితో, ఎంతో శ్రద్ధతో—ఆదరించి, ఎంతో గౌరవించి అత్యున్నతస్థానంలో కూర్చోపెడతారు. లేనట్లయితే—ఎల్లప్పటికీ ఒకేవిధంగా 'ఆడ–మగ' వాళ్ళలాంటి సంబంధంతో ఎక్కువ చేస్తారు...ఆడమగవాళ్ళ మధ్యలో సహజమైన ఒకసంబంధాన్ని కల్పించ లేరా?—"

"నీకూ నాకూవున్న సంబంధవిషయంలో, ఈనాడుకూడా ఇటువంటి ప్రశ్నలు ప్రశ్నించుకునే సమయం యింకా రాలేదు సవితా! అయినప్పటికీ,—ఎందుకని ఆవిధంగా జరుగుతుందో నువు చెప్పగలవా?—"

"సరిగ్గా తెలియదు. అయినప్పటికీ—బహుశా, సమాజం తాలూకు విధివిధానం—ఏ అడవిప్రదేశంలో వుంటుందో, దానిక్రింద నే దీనితాలూకు వితనాలు నాటబడినట్లు నాకనుమానంగా వుంది! లేకపోతే,—ఎక్కడ చూస్తే అక్కడే ప్రతిచోటా, ప్రతి క్షేత్రంలోనూ ఒకేవిధమైన విషంతో నిండుతున్న పండ్లెందుకీనాడు పండుతయ్! సమాజంలోంచి బయటకు వచ్చాక ఈనాడు మన చూపులకు దాని మంచిచెడ్డలు కనిపిస్తున్నయ్! సమాజంలో వుండేట్లయితే, ఒకవేళ సమాజంలోని దోషాలూ, తప్పులూ గుణగణాలూ—యివేవీ చూడలేమనుకుంటాను."

విమలబాబు ఎంతో ముగ్ధుడై మాట్లాడకుండా వింటున్నాడు. సవిత మళ్ళీ "మానవుడు తనను తాను ఎంతో గొప్పగా చెప్పుకోలేకపోయినా వాస్తవంగా అతను తననుగురించి ఎంత 'పరిచయం' చేసుకోగలుగుతాడు?

జీవితనాటకంలోని ప్రతి ప్రత్యేకఅంకంలోనూ అతను తన రూపాన్ని మార్చుకోవలసిందే! ఆనాటివరకూ నేను నామనసులో 'ప్రపంచంలో ఒకవేళ ఏ ఆడదికూడా—నాలా భర్తమీద భక్తితో వుండదనీ, భర్తను నాలా ఎవరూ ప్రేమించరనీ' అనుకున్నాను. ప్రపంచం ఏమనుకున్నా—ఏమన్నా, నాహృదయంలోని విషయం నాకే తెలుసు! కానీ,—యింత కాలమయాక నా ఆ అభిప్రాయం మారిపోయింది. నిజంగా నాహృదయం లోని యదార్థమైన సంగతిని—యింతకాలమయాక ఈనాడు గ్రహించుకో గలిగాను!" అని అన్నది.

విమలబాబు చకితుడై—"ఏం తెలుసుకోగలిగావు సవితా?" అని అడిగాడు.

"స్పష్టంగా చెప్పడం కష్టం! ఐనా—హృదయంలోని శ్రద్ధా భక్తుల సంస్కారాలతో ఉత్పన్నమైన ఆ అభిప్రాయాలూ, హృదయంలోని ప్రేమా—ఒకేవిధమైన వస్తువని ఈనాడు నేనెంతో బాగా తెలుసుకో గలిగాను!"

"కానీ,—ఎన్నోమార్లు శ్రద్ధాభక్తుల తీవి వున్నట్లయితే, ప్రేమమూర్తిగా పరిణమిస్తుందని నేను విన్నానే!"

"అవును. అలానే అవుతుంది. కరుణా, మమతా, సానుభూతికూడా అనేక స్థలాల్లో బహుశా ప్రేమనే జన్మింప చేస్తయ్! ఐనా—స్త్రీ పురుషుల మధ్య లోపలా—బైటా, అన్నివేపులనుంచీ స్వభావసిద్ధమైన కలియకే లేకపోయినట్లయితే, ఆ ప్రేమ సార్థకం కాదని నా దృఢనమ్మకం! అంతేకాకుండా, యింకొక సంగతికూడా వుంది. మానవుడు ఎన్నోసార్లు భక్తిశ్రద్ధలు చూపించినా, స్నేహంతోనూ—మమతతోనూ వున్నా 'ప్రేమ' అని పొరపాటుపడి అందులోనే కూర్చుంటారు."

"ఇంతకూ నువ్వేమన దలుచుకున్నావ్? స్నేహంతోనూ, మమత తోనూ ఏ ప్రేమ ఉద్భవిస్తుందో—ఆ ప్రేమ నిజమూ, సార్థకమూ కాదా?—"

"నే నా సంగతెలా అనగలను? నిజంగా ఆ ప్రేమే నిజమైనట్లయితే, సార్థకం కాకుండా వుండదు. స్నేహమూ—మమతా, ఒకవేళ యదార్థంగా ప్రేమగా పరిణమించినప్పుడే నిజమవుతుందని నా అభిప్రాయం! సెలవిటి

నీళ్ళు కానీ, నదిలోని నీళ్ళు కానీ, వర్షపునీళ్ళు కానీ—బురదనీళ్ళు కానీ, అన్నివిధాలైననీళ్ళూ సముద్రంలో కలిశాక ఒకటవుతయ్!"

"ఈసంగతులన్నీ నీకేవిధంగా తెలుసు?—"

సవిత క్షణంసేపు వూరుకుని ఆకాశంవేపు చూసి "అవమానాలతో నిండి పోయిన, నాజీవితానుభవాల్ని బట్టి—తెలుసుకున్నాను" అన్నది.

విమలబాబు ప్రశ్నార్థకమైన కళ్ళతో చూశాడు.

"ఒకనాడవన్నీ మీకు తప్పకుండా చెబుతాను."

"ఒకనాడవన్నీ చెబుతానని, ఈనాడు ఆసంగతిని మాయగుంటే నే నింకేం అనుకోను?—అయినా, ఆరోజెప్పుడు వస్తుంది సవితా?...ఒకా నొకప్పుడు నీభర్తగారి సంగతులుకూడా చెబుతానన్నావు..."

"చెబుదామని వుంది కానీ,—చెప్పలేకపోయాను...నన్ను నేను దాచుకో లేకపోతున్నాను. ఐనా—యిప్పుడా సంగతులన్నీ విన్నందువల్ల లాభ మేముంది?—తన ఇష్టానుసారంగా, ఏ ఆడది తనభర్తను వొదిలి, కులంలో నుంచి, సమాజంలోనుంచి బయటికి వెళ్ళిందో,—ఆ ఆడదాని నోటివెంట, భర్తమీద ఆమె కేవిధమైన మనోభావముందో విని తెలుసుకోవాలని మీకు ఎక్కువయిష్టంగా వున్నట్లుంది—"

"ఛీ...ఛీ...పరిహాసంగానైనా నువ్వీమాట నాతో అనకూడదని నీకు తెలియదా సవితా?—"

"తెలుసు! క్షమించండి! మిమ్మల్ని అకారణంగా బాధించాను. నా అపరాధానికి అంతులేదు" అని ఏమిటో ఆమె ఆలోచిస్తోంది.

విమలబాబుకూడా నీరసంగా రెండోవేపు చూస్తున్నాడు. కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచినయ్!

అకస్మాత్తుగా విమలబాబు "సవితా!" అని పిల్చాడు.

"ఏం—ఏమిటి?"

"నేనంటే నీకు భయంగావుందా—నిజంచెప్పు?"

"భయమా? ఎందుకని—?" సవితలో విస్మయం ఉట్టిపడుతూవుంది.

విమలబాబు జవాబుచెప్పేందుకు కొంచెం తికమకలుపడుతూవుంటే—

సవిత ఆవిషయాన్ని గ్రహించి నవ్వుతూ "మీవల్ల భయపడడానికి నా దగ్గర యింకేముంది? యిక నష్టమయేందుకు మిగిలిందేముంది?" అని అడిగింది.

"నీజీవితాన్ని గురించి—మానావమానాలు ఎవరన్నా చేసినా, నేను మాత్రం చేయను. చేయనీయను. మానవులకున్న మర్యాద, మహాత్మ్యమంతా—అకస్మాత్తుగా జరిగిన దుర్ఘటనతో మాత్రం పాడుకాదు. మానవుడు బ్రతికున్నంతవరకూ అవన్నీ వుంటయ్! ఏవస్తువుకూడా ఏవిధంగానూ అఖరవదు—"

"మీవల్ల నాకేవిధమైన భయంలేదు పైగా మీవిషయంలో నాకున్న నిర్భయానికే యింతగా భయపడుతున్నాను. యిప్పుడాభయంకూడా పోతూవుంది. మిమ్మల్ని నేనెంతో యిదిగా నమ్ముతున్నాను. ఈవిధమైన ఏసంబంధమూలేని మగవానిమీద, అనుమానమనేది లేకుండా నమ్మే ఆడది ప్రపంచంలో ఒకతెకూడా వుండదని నాకనిపిస్తోంది."

"నన్నెప్పుడూ నిందారోపణ చేయవనీ, నామీద అభాండమేయవనీ నాకు తెలుసు! మగవాడిదగ్గర ఆడదానికి జరుగుతూవుండే అవమానం, అగౌరవం మొదలైనవి నాతో ఎన్నడూ జరగనీయవనికూడా తెలుసు! నువు నన్నెప్పుడూ అపార్థం చేసుకోవనికూడా నాకు తెలుసు!" అని విమలబాబు కొంచెంసేపాగి "మనిషెప్పుడూ మనిషిగానే వుంటాడు. కానీ,—దేవతగా మాత్రం మారలేడు. మంచి చెడ్డలూ దోషా దోషాలూ, కీర్తపకీర్తులూ, బలాబలాలు, మానవుని బైటిరూపాలు మాత్రమే! అటువంటప్పుడు అతనిమీద ఇంతెక్కువగా నమ్మకముంచడం మంచిదేనా?" అని అడిగాడు.

"ఏది మంచిదో, ఏది చెడ్డదో నాకు తెలియదు. మనసంతా నిలిపి, ఈ విషయాన్ని గురించి ఆలోచించుదామని కూడా లేను. నేను నా హృదయంలో ఏకాంతభావంలో అనుభవించినదాన్నే చెప్పాను."

"నీ పరిచయం కలిగిన తరువాత నేనేం పొందానో, తెలుసునా సవితా?—నిన్ను కలుసుకున్నాక నా జీవితంలో మొట్టమొదటి సారిగా, అశుభమనే సముద్రమధ్యలోకూడా—మానవుని జీవితంలో పరమ శుభమే కలుగుతుందని గ్రహించాను."

"ఆ సంగతి వొప్పుకుంటాను. అశుభమనే చట్టుదారంట నడుస్తూ నడుస్తూ, అలసిపోయి ఉదాసీనంగావున్న నాజీవితంలోని సాయంకాలం మునిగిపోతున్నపుడే అకస్మాత్తుగా మీతో పరిచయం కలిగింది. నన్ను మూసేందుకు మీరు బలవంతంగా లోపలకురావడం నా అదృష్టం!"

"అలా నువ్వనడం మంచిదికాదు సవితా! జీవితంలో అజ్ఞాతపథంలో—మానవునితో మానవునికి అటువంటి గొప్ప పరిచయం కలగడం—ఎప్పుడన్నా ఒకనాడు, ఎక్కడన్నా—ఏవిధంగా పరిచయం కలుగుతుందో ఎవరికీ తెలియదు. యిన్నిరోజులనుంచీ, గడిచిపోయిన నాజీవితమనే—ఒక తెరిచిన తోటవేపు చూస్తుంటే, వితృష్ణా, తిరస్కారమూ—క్షోభా, సిగ్గూ కలిగేది. జీవితంలోని అపవిత్రమనే ఈ అంశాన్ని ఏవిధంగానైనా కడిగి—శుభ్రం చేద్దామనీ, స్మృతిపుస్తకంలోనుంచి ఏవిధంగానైనా ఆమచ్చ తాలూకు పేజీచింపి, తుడిచివేద్దామనీ ఆలోచించాను. కానీ—నాజీవితం లోని భయంకరమైన ఆరోజులతాలూకు ఎప్పుడూ మాయని నల్లటిమచ్చను భగవంతుడు పోగొట్టకుండా ఎంతో మేలు చేశాడనిపిస్తూవుంది."

సవిత ఆశ్చర్యంతో "అంటే ఏమిటి?—" అని అడిగింది.

"నువు గ్రహించలేదా? ఈనాడు నేను నాకున్న ఆశతో, అపవిత్రమైన స్పర్శతో, నిన్ను నాఅంతటనేను రక్షించగలను. కళంకమనే నా జీవిత ప్రాంగణంలోకి నిన్ను తీసుకొచ్చి నిలుచోపెట్టేంత బల మిప్పుడు నాలో లేదు. యిది నీకు తగిన పీఠంకాదు"

"బంగారానికి ఎప్పుడూ తుప్పుపట్టదు — దయామయా ! కళంకాన్ని ఏమాత్రం స్పర్శించినా—మనమంతా చెడిపోయేధాతువులు కలిగి వున్నాం !"

"ఆసంగతిని నేనెంతమాత్రం ఒప్పుకోను. యితరుల కేవిధంగావున్నా నాజీవితానికి నువు పరమకళ్యాణరూపిణివి ! యిది ఏమాత్రంకూడా అబద్ధంకాదు. నాజీవితంలో ఎంతోమంది అందమైన ఆడవాళ్ళను ఎరుగుదును. ఐనా—నిన్నుచూశాక నాలో నిద్రపోతూన్న 'నిజపురుషుని' నువ్వే మేలుకొల్పుచేశావు. రమణిబాబు ఏంగుచువస్తే, ఆవిందుతోపాటు యింకొకవస్తువు కనిపించింది. నీజీవితగాథ ఈనాడు నాభోగవిలాసాన్ని, తృణీకారభావాన్నీ త్రుంచివేసింది సవితా ! ప్రపంచంలో ఏది—ఉన్నది

ఉన్నట్లుగానే నాలాంటివాడికి అనుభూతి దొరికిందో, అటువంటి జీవిని మొట్టమొదటిసారిగా చూసింది నిన్నే! తన ప్రకృతిని విరగగొట్టుకొని వంచితురాలైన అన్యజీవితాన్ని, ఇష్టంలేకపోయినా — గడిపేందుకు బాధ్యుడనయ్యాను. అనుభూతివిషయంలో, నువ్వూ, నేనూ—ఒంటరిగా, సంఘాన్నీ, సమాజాన్నీ వొదిలి యిక్కడికివచ్చి నిలుచున్నాం! అందు కోసమే, నీహృదయంతో నాహృదయం కలిసిపోయింది. కానీ,— ఈనాడు అలాకాలేదు. సహజంగా—వాస్తవంగా ఉన్నట్లుగానే మారి పోయింది.''

సవిత క్రిందకుచూస్తూ వింటూంది.

"ఈనాడు నా జీవితాదర్శంకూడా మారిపోయింది. ఎంతో కాలంనుంచీ అట్టడుగున పడిన నా అభిప్రాయం తుడుచుకుపోయింది. ఎంతో కాలం నుంచీ—ఉపేక్షించి పారవేసిన అద్దంమీద ధూళిదూసరాల్ని ఎవరో ఒక కొత్త కోడలు ఎంతో ప్రయత్నంతో తుడిచి పరిశుభ్రంచేసి, ఒకసారే నిర్మలంగా స్వచ్ఛందంగా చేసింది. ప్రపంచమంతా ఈనాడు నాముందు నూతనంగా వుంది. ఇక్కడ ఏవిధమైన యవ్వన ఉద్దామ ఆవేగంకానీ, శరీరంలోని ధాతువుల్లో తరుణ రక్తం తాలూకు చంచల నృత్యంకానీ లేదు. ఇది నా అంతరాత్మలో మూర్ఛితమై—గాఢనిద్రపోతున్న ఆత్మకు మేలు కొలుపు! మంచుతో నిండిపోయిన హృదయాకాశానికి నవచైతన్యమునే మొట్టమొదటి సూర్యోదయం!''

మితభాషియైన విమలబాబు తన హృదయాన్ని విప్పి, ఈవిధంగా చెబుతాడని సవిత కలలోకూడా అనుకోలేదు. ప్రపంచంలో ఒకవేళ ఈవిధంగా ఎక్కడైనా జరుగవచ్చు! ఆకారణంతోనే ఎంతో నెమ్మదిగా "ఈమె మీ మనసుకు నచ్చిన 'సవిత!'—ఆసవితతో ఈ వాస్తవిక 'సవిత'కు ఎంతవరకు అవినాభావ సంబంధముందో, స్నేహముందో నీకూ నాకూ తెలియదు. తెలియకపోయినా—ఏమీనష్టం కూడా లేదు. మీరు ఏరూపంలో నన్ను చూశారో, ఆరూపం—ఆఛాయ, మీహృదయాని కెప్పుడూ 'మిథ్య' కలిగించకుండా చూడాలని భగవంతుణ్ని ప్రార్థిస్తాను'' అని అన్నది.

24

విమలబాబు రాఖాలు ఇంటికి వెళ్లినపుడు అతను ఇంట్లో లేడు. రేణును వ్రజబాబునూ బృందావనం పంపించేందుకు వెళ్లాడు. ఆయన బృందావనం నుంచి తిరిగివచ్చాక విమలబాబును కలుసుకోవడంతోనే "మీరింకొకనాడు ఆగి వున్నట్లయితే వ్రజబాబును కలుసుకునేవాణ్ని! ఈ సంగతి గురించి నువ్వెందుకు ఆలోచించలేదు రాజూ? నేను వస్తూన్నట్లు నీకు ఉత్తరం కూడా వ్రాశానే?" అని అడిగాడు.

"కలిసేంత అవసరమేమీ లేదని వాళ్లన్నారు. ఆ కారణంతోనే తొందరపడవలసి వచ్చింది."

"నన్నెందుకని కలవకూడదను కున్నారు?"

"ఆసంగతి నాకేమీ తెలియదు. ఐనా—పెదనాన్నగారికంటే బృందావనం వెళ్ళేందుకు రేణే ఎక్కువగా బలవంతం చేసింది."

'తెలిసింది!' అని విమలబాబు కొంచెంసేపుండి "బృందావనంలో వాళ్ల నెక్కడ వదిలిపెట్టి వచ్చావు?" అని అడిగాడు.

"గోవిందుని గుడికి పక్కగా ఒకసందులో పెద్ద ఇల్లువుంది. ఆఇంట్లో ఎంతోమంది అద్దెకుంటున్నారు. వాళ్లుకూడా రెండు గదుల్ని అద్దెకు తీసుకున్నారు. అద్దెకూడా ఎక్కువకాదు."

"నీకంటే వాళ్ళను ఎక్కువ మక్కువగా చూసి ఆలోచించి పెంచే వాళ్ళెవరూ లేరు. అందుకని నవుకూడా కొన్నిరోజులపాటు అక్కడ వుంటేనే మంచిది."

"అయితే నాకిక్కడున్న జీవనాధారంకూడా ఆగిపోతుంది."

విమలబాబు తలవంచుకున్నాడు. కొంచెంసేపు నిశ్శబ్దంగా గడిచింది. రాఖాలు "మీరేమో అదృష్టాన్ని ఒప్పుకోరు. మరి నేనెందుకో వొప్పుకుంటాను" అన్నాడు.

రాఖాలు చెప్పినమాటకు జవాబుచెప్పక విమలబాబు "తారకనాథుడు హైకోర్టులో వుంటున్నసంగతి విన్నావనుకుంటాను. ప్రాక్టీసు చాలా బాగానేవుంది. ముందు ముందు పైకివచ్చేసూచనలు కనిపిస్తున్నయ్! ఎంతోగొప్పవాడు కావాలనే కోరికకూడావుంది. రేణును అతనిచేతుల్లో

పెడదామనిపిస్తుంది. ఈ విషయంలో వ్రజబాబు ఏమీమాట్లాడలేదు.'' అన్నాడు.

''రాఖాలు ఆశ్చర్యంగా విమలబాబును చూశాడు. విమలబాబు మళ్ళీ మీ కొత్తమ్మకూడా ఇదే ఆలోచిస్తూవుంది. వ్రజబాబుకూడా యిష్టపడ వొచ్చు'' అన్నాడు.

''మరి తారకనాథుని అభిప్రాయమేవిధంగా వుందో ?''

''అతన్నింతవరకూ అడగలేదు. అయినా—మీ కొత్తమ్మ ఈ విషయంలో ఏదో కొద్దిగా కదిలించినట్లుగావుంది.''

''అతనిందుకు వొప్పుకుంటాడా ? మరి మీయభిప్రాయమేమిటి ?''

''యిష్టపడకపోయేందుకేమీలేదు. రేణు యోగ్యురాలు. ఉత్తమురాలు ! తండ్రి బీదవాడుకావడ మొక్కటేలోటు. కానీ,—తల్లిదగ్గరున్నదంతా కూతురికే పోతుంది. అదీగాక,—తారకనాథుడు కొత్తమ్మంటే ఎంతో శ్రద్ధాభక్తులు కనుబరుస్తాడు. ఆమెదగ్గరే వుంటున్నాడు. అటువంటప్పుడు వొప్పుకోకపోయే కారణమేమీ కనపడడంలేదు "

రాఖాలు మాట్లాడలేదు. "రాజా ! నువ్వొకపనిచేయాలి ?'' అని విమలబాబు అడిగాడు.

''ఏమిటది ?—''

''ఈవివాహాన్ని గురించి తారకునిముందు ఆప్రస్తావన నువ్వేతేవాలి!—"

"రేణుకు పెళ్ళిచేసుకునేవిషయంలో అసలు యిష్టం లేదనేసంగతి మీకు తెలియదా?"

"ఆమెను వొప్పించేభారం నాది! ముందు నువ్వు తారకనాథుని ఇష్టాయిష్టాలు కనుక్కొని నాకుచెప్పు. ఆతరువాత నేనే స్వయంగా బృందావనం వెళ్లి రేణును వొప్పించేందుకు ప్రయత్నిస్తాను."

"మీరు పొరబడుతున్నారు. రేణుకానీ, తారకనాథుడుకానీ—ఈ వివాహాన్ని వొప్పుకుంటారనే ధైర్యం నాకులేదు."

''రేణుసంగతి వొదిలిపెట్టు!—మరి తారకనాథుడు ఎందుకిష్టపడడో చెప్పు—?''

"ఆసంగతి మీకేవిధంగా చెప్పను? ఏమని చెప్పను? అయినా— ఈ వివాహంమాత్రం జరగదని నాకు నమ్మకం!"

"అయినా— ఒకసారి అతనిముందు ఈసంగతి ప్రస్తావించిచూడు."

"సరే—!"

రాఖాలు తనగదికి చేరుకొని బట్టలు మార్చుకుండానే పక్కమీద వెల్లకితల పడుకొని, సంభవాసంభవమైన విషయాన్ని ఆలోచిస్తున్నాడు. ఆ ఆలోచనా ప్రవాహంలో చివరకు వంట చేసుకోవలసిన విషయాన్నికూడా మరిచిపోయాడు. ముసలి పనిమనిషి జబ్బులోవుంది. పనిపాటలకోసం తన దూరబంధువులకుర్రాణ్ణి నియమించింది. వాడివయసు అట్టేవుండదు. పదమూడు పధ్నాలుగు వుండొచ్చు! వాడిపేరునీలు! ముచ్చటగా హుషారుగా నవ్వుతూ పనిచేస్తుంటాడు. తొందరగా పనిచేస్తూ, గుణగుణమంటూ పాడుతూవుండేవాడు. రోజూ ఒకటి రెండుగ్లాసులు అతనిచేతుల్లోంచి జారి పగిలి పూరుకునేవి! అవి పగిలినప్పుడు నాలుక కొరుక్కుని రాఖాలు ముందు నిలుచోవడంతోనే ఏదో గ్లాసుపగిలిందని గ్రహించి "చూడరా! ముందా సీసాపెంకులు జాగ్రతగా పారవేశిరా! యికనుంచి జాగ్రతగా వుండు.' అని చెప్పేవాడు. వాడప్పటికి 'తమ ఆజ్ఞ' అని పెద్ద పెద్ద అడుగులువేసుకుంటూ పరుగెత్తేవాడు.

సుమారు నాలుగుగంటలకు నీలువచ్చి రాఖాలును లేపాడు. రాఖాలు కళ్ళునలుముకుని లేచి కూర్చున్నాడు. తను భోజనం యింతవరకూ చేయలేదని గుర్తొచ్చింది. ఆలోచనలోపడి తను నిద్రపోయిన సంగతే మరిచిపోయాడు. గడియారంవేపు చూసేప్పటికి తనమీద తనకే కోపంవచ్చింది. ప్రస్తుతం ఆయనొక విధంగా మారిపోయాడు. ఇల్లూ వాకిలీ—పనీపాటా, వేషభూషణాదులూ, శరీరస్థితీ—ఆరోగ్యమూ, మొదలైన వాటిని ఆయనసలు పట్టించుకోనే పట్టించుకోడు. చివరకు ఒకొక్కప్పుడు భోజనం సంగతికూడా జ్ఞాపకముండదు. అదంత మంచిసంగతికాదు. అతను బీదవాడు. ఇటువంటివిషయాల్లో గొప్పవారికే ఎక్కువ శ్రద్ధవుంటుంది. వారికే అవి శోభిస్తుంటయి! ప్రతిరోజూ కష్టపడి, కడుపునింపుకునేందుకు భోజనాన్నెవరు పోగుచేసుకుంటారో, వాళ్ళకు అన్యవిధమైన

మనమూ, ఉదాశీనంగా వుండడం ఏమాత్రం మంచిదికాదు. మాటిమాటికీ ఎన్నో నాగాలు కావడంవల్ల అతని ట్యూషనులుకూడా కొన్ని పోయినయ్! ఒక్క ట్యూషనుమాత్రమే ఆఖరికి మిగిలివుంది. ఆయన వాళ్లకు ట్యూటర్ రూపంలో కనిపించేవాడు కాదు. సమయం వచ్చినపుడు పనిచేసిపెట్టే నౌకరురూపంలో కనిపించేవాడు. ఈ ఇబ్బందు లన్నిటిలో పడి వ్రాత కూడా పాడైంది. బ్యాంకులో—పోష్టులో దాచుకుని నిలవచేసినదంతా ఖాళీ అయింది. చిల్లరకొట్టు వాడికీ, మిఠాయి దుకాణదారునికీ, పాల వాడికీ—చాకలికీ, కుట్టుపనివాడికీ తను బాకీవున్నాడు.

రాఖాలు లేచి ముఖం కడుక్కుంటూ "నీలూ! కొంచెం స్టౌ వెలిగించి టీ కి నీళ్లు పెట్టు..." అని చెప్పాడు.

నీలు పెరట్లోకి వెళ్ళి ఎంగిలిగిన్నెలు చూడక పోయేసరికి, చకితుడై—"బాబూ! మీ వొంట్లో బావుండలేదా?" అని అడిగాడు.

రాఖాలు వాడివేపు మాసి "నువ్వనేదేమిట్రా?" అని అడిగాడు.

"మీరు భోజనం చేయలేదండీ—?"

"లేదు; భోజనం చేయలేదు. నా వొంట్లో బాగానేవుంది. ఇవాళ్ వూరికినే భోజనం చేయలేదు నీలూ! నువ్విప్పుడొక పనిచేయ్! టీకి నీళ్లు పెట్టి, ఆ మలుపులో వున్న దుకాణానికి వెళ్ళి కొంచెం తిను బండారాలు తీసుకునిరా! టీ తో పాటు తినవొచ్చు" అని అన్నాడు.

నీలు బైటికి వెళ్లాడు. రాఖాలు టీ తయారు చేసేందుకు కూర్చుని, యివన్నీ చేయకుండా, తిన్నగా శారద దగ్గరకువెళ్ళి తను వంట చేసుకో లేదనీ, వేళగాని వేళలో నిద్రపోయాననీ చెబితే సరిపోతుంది కదా అని ఆలోచించాడు. యిలా ఊహించేసరికి రాఖాలు కళ్లముందు శారద కోపస్వరూపం వెనుక దాగివున్న స్నేహం—వ్యథా, సాక్షాత్కరించినట్లయింది. ఆ మూర్తిని మనసులో వుంచుకుని రాఖాలు ఒక నిట్టూర్పు విడిచాడు. కాదు—శారద దగ్గరకు వెళ్ళడం బావుండదు. పాపం ఆమె మనసు కెంతో బాధకలుగుతుంది. తనచేతులతో 'దేవత'కు సేవ చేసేందుకు ఎంతసంతోషపడుతుందో రాఖాలుకు బాగా తెలుసు!—ఏమీ అనుమానించకుండానే రాఖాలు టీ కలుపుతున్నాడు.

* * * *

శారదా, సవిత లిద్దరూ కూర్చుని మాట్లాడుకుంటున్న సందర్భంలో, "శారదా ! నువు సువార్ పురపు ప్రయాణం విషయంచెప్పవ ?" అని సవిత అడిగింది.

శారద జాకెట్ కుడుతూ "అమ్మా ! మిమ్మల్నొకసారి చూచినవాళ్లెవరూ రేణు మీకూతురు కాదని చెప్పలేరు. కేవలం ఆకారం లోనేకాదు. బుద్ధీ, మర్యాదా— శీలమూ, మనసూ—అన్నీ మీకు నకలేనమ్మా !" అన్నది.

"ఇటువంటిమాట లెక్కడ నేర్చుకున్నావు శారదా ? యివి నీనోటంట వచ్చినవి కావు." శారద సిగ్గుతో తలవొంచుకుంది. "రేణు విషయం నువ్వెవరితోనో ఆలోచించినట్లున్నావే—" అని సవితమళ్లీ అడిగింది. శారద సిగ్గూ—సంకోచాంతో "అవును! సువార్ పురంలో—రేణు విషయంలో నాకూ, దేవతకూ వాగ్వివాదంతోపాటు మాటలు జరుగుతూ వుండేవి !" అన్నది.

సవితనవ్వి శారద తలను ఎంతో ప్రేమతో నిమురుతూ "నువ్వెంతో బుద్ధిమంతురాలవని నేనెరుగుదును !" అన్నది.

"నిజమేనమ్మా ! రేణు అంతా మీలానే వుంటుంది."

సవిత భయపడి నట్లుగా "కాదు కాదు. అటువంటిమాటలు నీనోటినుంచి రానీయకు శారదా! నాబోటిదానిగా ఆమెను భగవంతుడు చేయకుండా వుండాలని ప్రార్థిస్తాను." అన్నది.

"ఇక ఈచర్చను వదలండి! పెదనాన్నగారి విషయం చెప్పకుంటారా?"

"చెప్పు—"

"పెదనాన్నగారు పెద్దమనిషే ! కానీ, ప్రపంచంలోనే వుంటూ — ఆయన ప్రపంచంలోనే ఉదాశీనంగా వుంటాడు. గోవిందుడి దయవల్లనే పిచ్చివాడయారు. ఆయన్ను చూసిన ప్రతివాళ్లూ గోవిందునే తప్ప, ఈ ప్రపంచంలో యింకెవర్నీ ప్రేమించడని అనుకుంటారు."

ఊపిరి అపుకుంటూ సవిత "ఆయన కూతురు కూడా ఇంతేనా ?" అని అడిగింది.

అనుమానంతో కమ్ముకుపోయిన ఆమె ముఖంవేపు చూసి శారద "ఆయన తన మనోభావాలూ, విచారాలూ—అన్నీ భగవంతుని కర్పించాడు...

కూతురు కూడా ఆయన వెనుక బడలేదు...ఆవిధంగానే కనిపిస్తుంది'' అన్నది.

సవిత రాతి ప్రతిమలా కూర్చొనివుంది. శారద వూరడిస్తూ "ఆదుర్దాపడినా, వ్యాకుల పడినా—మానవుడు ఏంచేయగలడమ్మా? యింతకంటే మానవుడు భగవంతుని మీదనే తన భారం వేయడం మంచిది'' అన్నది.

సవిత రుద్ధకంఠంతో "శారదా! నువ్వీవిషయాన్ని గ్రహించలేవు. నువ్వింకా బిడ్డలనుగన్న మాతృదేవతవు కావు. 'సంతానం' మనేది ఎటువంటి వస్తువో, అది ఎంత మహత్తరమైందో మగవాళ్లకు తెలియదు......రేణు విషయంలో పెదనాన్నగారిలా నేను వూరుకుని వుండలేను. ఇంట్లోని ఏపనిపాటలు చూడకుండా, యిక ఇరవైనాలుగు గంటలూ గోవిందుడేనా? కన్నకూతురి సంగతిగానీ, సంసారవిషయంగానీ, ఏపనీ చూడనవసరం లేదా? ఈకారణంతోనే ఇల్లూ వాకిలీ పాడుచేసుకున్నాడు. వ్యాపారం పాడుచేసుకున్నాడు. యిప్పుడుకూడా ఇంకా ఆయనకు జ్ఞానం రావడం లేదు. పిల్లముఖం చూసినా—పిల్లపరిస్థితి చూసినా, ఆయన వేదాంతమూ—ధర్మజ్ఞానమూ తగ్గడంలేదు'' అన్నది.

శారద భయపడుతూ, ఎరుపెక్కిన సవితముఖం చూస్తూంది. సవిత ఉత్తేజితంగా ''నాథర్తలాంటి సుగుణసంపన్నుడైన భర్త, ప్రపంచంలో ఏ స్త్రీకీ దొరకదనీ, దొరికివుండదనీ—అంత అదృష్టం యింతవరకూ ఎవరికీ కలగలేదనీ, నే నిప్పటివరకూ అనుకున్నాను. నాథర్తలా తమని తాము అర్థంచేసుకునే మానవులు ప్రపంచంలో ఏ కొద్దిమందో ఉన్నారనుకుంటాను...తన భార్యకు విరుద్ధంగా—తన సంతానానికి విరుద్ధంగా, ఏమగవాడు యిటువంటి స్పృహలేని ఉదాశీనత కనబరుస్తూవుంటాడో, అతను నిజంగా పెళ్లిచేసుకునేంత అవసరమేముంది?—పెళ్లికూడా తనగోవిందుని కోసమే చేసుకున్నాడు. నువు దేన్నయితే ఆయనగారి 'మహాత్యం' అని అంటున్నావో, అదిమాత్రం సరిగ్గా యిందుకు విరుద్ధం! అర్థమైందా శారదా?'' అన్నది.

''ఎవరి 'మహాత్యం' విరుద్ధమమ్మా—?'' అంటూ రాఖాలు లోపలకు వచ్చాడు.

సవిత తలతిప్పి అతన్నిచూసి ''మీ పెదనాన్నగారిది...'' అన్నది.

క్షణంలో రాఖాలు నవ్వుముఖం చూస్తుండగానే గంభీరమైంది. ఈ విషయం సవిత చూసి నవ్వుతూ "రాజు తన పెదనాన్నగారిని ఏమాత్రం చెడ్డగా అన్నా, వినలేదు." అన్నది.

"ఈ విషయంలో ఆశ్చర్యమేముందమ్మా? — ఐనా ప్రపంచంలో పెద నాన్నగారికి కూడా చెడువిషయమనేది ఒకటుంటుందనే సంగతి అన్నిటి కంటే, నిజంగా ఆశ్చర్యమైనది కాదా?"

"రాజా! మీ పెదనాన్నగారిని అవమానించడంలేదు. అయినా యీనాడు..."

రాఖాలు చేతులుజోడించి "యిప్పుడు యింకేమీ అనకండమ్మా! నేనీయింటికి ఎంతో పాతవాణ్ని! ఇవాలి సంగతి వినను. వినదలుచుకో లేదు కూడా! ముందు తెలుసున్న సంగతులూ, పరిచయాలూ—అన్నీ ఆవెనుక భ్రష్టమవుతాయని భయంగావుంది." అన్నాడు.

సవిత కొంచెంసేపు అతనిముఖంలోకి చూసి "పిచ్చినాయనా! ఒక సమయంలో సంఘం ఒప్పుకునేసంగతి అన్నిసమయాల్లోనూ ఆసంఘమే ఒప్పుకోదు. పనికిరాదుకూడా! ఈ అభిప్రాయాన్ని బలవంతంగా అనుస రించామనుకోవడం, కన్నుండికూడా మూసుకుని గుడ్డితనంగా వ్యవహరించడ మని అంటారు. లేకపోయితే—ఆమానవునికి జరిగిన గొప్పనష్టంవల్ల కలగే దుఃఖాన్ని తప్పకుండా అనుభవించాలి! యిదే ప్రపంచ నియమం నాయనా!" అన్నది.

రాఖాలు మాట్లాడలేదు. శారద లేచి వెళ్లబోతుండడం చూసి "తారక బాబు ఈయింట్లోనే వున్నాడా శారదా?" అని రాఖాలడిగాడు.

"ఇవాళ కోర్టులేదు. బహుశా ఆయనగారు తన గదిలో వుండవచ్చు." అని శారద చెప్పింది.

"తారకుడితో అత్యవసరమైన పనుందమ్మా! నేను వెళ్తున్నాను."

"టీ త్రాగి వెళ్లునాయనా! శారదా, నువుచేసిన మినపట్టుకూడా 'టీ' తో పాటు రాఖాలుకు పెట్టు—"

శారద నవ్వుతూ— "ఆయన అది తినడమ్మా! ఒకవేళ తిన్నా— ఆయనకది రుచించదు..." అన్నది.

రాఘవులు మనసేమీ బాగుండలేదు. లేకపోయి తే—శారద అనిన ఈ మాటలకు ఇంకా ఎన్నో అనేవాడు. మనసెంతో ఉదాసీనంగా వుంది. ఆకారణంతో "కాదు...యింట్లో చేసిన వస్తువులు తినే అలవాటు నాకు లేదు శారదా! తినాలని యిష్టంకూడా లేదు. ఎవరికోసం చేశావో వాళ్ల చేతనే తినిపించు"? అని అన్నాడు.

శారద చారడేసి కళ్లు చేసుకుని రాఘవులను చూస్తూంది. రాఘవులు కూడా వాడిపోయిన ఆమె ముఖాన్ని చూస్తున్నాడు. మనసులో భగ భగ మంటూ బాధ కలిగినూనే వుంది. అయినప్పటికీ ఏమీ మాట్లాడకుండానే బయటికి వెళ్లాడు. సవిత ఎంతో నెమ్మదిగా "అతని మాటలకు విచారం పెట్టుకోవద్దు శారదా! నామీదున్న కోపంతో నిన్ను మాటలని వెళ్లాడు. అతని మనసిప్పుడు సరిగ్గా లేదమ్మాయ్!" అన్నది.

కారణం లేకుండా, అపరాధ మేమీ లేకపోయినా, ఇటువంటి మాటలకు శారద మనసెంతో యిదిగా బాధపడింది. సవిత చెప్పిన శాంతపూర్వక మైన ప్రేమవచనాలుకూడా ఆమెమీద పనిచేయలేదు. ఆతాతుగా కళ్ళంటనీళ్ళు జరజరమంటూ రాలినయ్! కన్నీళ్ళతో తడిసిన ముఖంతో శారద "ఒకరిమీదున్న కోపాన్ని నామీద చూపించేందుకు నేనేం తప్పుచేశానమ్మా?" అని అడిగింది.

శారదను తనదగ్గరకు లాక్కుని "నిన్నతను ఎంతో దగ్గరిదానిలా చూసుకుంటాడు. తన హృదయానికెంతో దగ్గరిదానిలా భావిస్తాడు. నిన్నెంతో చనువుగా చూస్తూంటాడు. ఆ కారణంతోనే నిన్ను బాధ పెడుతుంటాడు. ప్రపంచంలో 'నా' అని చెప్పుకోతగ్గవాళ్లెవరూ లేరు శారదా!" అన్నది.

ఏడుపుతో బొంగురుపోయిన గొంతుతో "అయితే ప్రపంచంలో నాకు మాత్రం ఎవరున్నారమ్మా? ఈవిధంగా నేనెవరిహృదయానికీ బాధకలిగించే మాట లనలేదు" అన్నది.

సవితనవ్వి "అందరి స్వభావమూ ఒకటికాదమ్మా—!" అన్నది.

"నేనన్నీ సహించగలననీ, కేవలం ఆయనగారి కోపాన్నిమాత్రమే సహించలేననీ దేవతకు బాగా తెలుసు! అన్నీ తెలిసుండికూడా వన్నాయన ఆవిధంగా అన్నాడు" అని కన్నీళ్ళు తుడుచుకుంటూ తుడుచుకుంటూ అక్కణ్నుంచి శారద వెళ్ళిపోయింది.

రాఖాలు ఆఫీసు గదిలోకి వెళ్ళేసరికి పెద్ద మేజాబల్లముందు కుర్చీలో కూర్చుని తారకనాథుడు దావాకాగితాల్ని చదువుతున్నాడు. చెప్పుల ధ్వని వినిపించడంతోనే తలెత్తి చూసి విస్మయంతో "అరే—రాఖాల్!" అని అన్నాడు.

మేజాకు దగ్గరగావున్న కుర్చీలో కూర్చుంటూ "ఏం—నేను రాకూడదా ?" అని రాఖాలన్నాడు.

"ఎందుకు రాకూడదు? నువ్వసలు ఎందుకు రావడంలేదని ఆశ్చర్యంగా అడుగుతున్నాను."

"అప్పుడప్పుడు వస్తూనేవున్నాను."

"నాకు తెలుసు! కానీ, నాదగ్గరకు రాకుండానే లోపలకువెళ్తూ, పోతున్నావు."

"లోపల్నుంచే పిలుపువచ్చేది. ఆకారణంతోనే యింట్లోకివెళ్ళేవాణ్ని!"

"అయితే ఇవాళ నాగదిలోనుంచి పిలుపు వినిపించిందా ?"

"లేదు...నాకివాళ ఈగదిలో పనుంది—"

"ఏదైనా—వ్యాజ్యం సంగతిగురించి కాదుగదా ?—"

"అదీ ఒకవిషయమే ! ప్రపంచంలో ఏపనైనా ఒక 'సంగతి' అవకుండా వుండదనుకుంటాను." తారకుడు నవ్వాడు.

"నీ ప్రాక్టీసు చాలా జోరుగాసాగుతూవుందని విన్నాను. నిజమేనా?" అని రాఖాలడిగాడు. "నీతో ఎవరన్నారు ?"

"ఎవరన్నా ఈ సంగతిమాత్రం నిజం ! అయితే—యింతకూ నువ్వొక నాడు టీపార్టి చేయాలి సుమా ?"

"నీకేమన్నా పిచ్చిపట్టిందా ? నాకేం ప్రాక్టీసువుంది—? నేనింకా జూనియర్ గానే వున్నాను. యికఆపట్టాలోని బరువుభారమంతా గాడిదలా మోస్తూ తిరుగుతున్నాను."

"అదా సంగతి ! అయితే మరి విమలబాబు అబద్ధం చెప్పాడన్న మాట—?" "ఏమిటీ ? నీకీ సంగతి విమలబాబు చెప్పాడా ?"

"అవును."

"ఆయన నీ కెప్పుడు కలిశాడు ?—నీతో ఏమని చెప్పాడేం ? తారకుని కంఠంలో ఆతృత ఎక్కువగా వుంది.

"ఎన్నో సంగతులు చెప్పాడు. నువు పనిలో నిమగ్నుడవయావు. ఈ సంగతులన్నీ వినేందుకు తీరుబడివుందా ?—"

"ఉంది. ఉంది. నువుచెప్పు.—" తారకుని కళ్ళలోనూ—ముఖంలోనూ ఉన్న కుతూహలాన్ని చూసి, రాఘాలు మనసులోనే నవ్వుకుని "పద ! ఆ పార్కులోకి వెళ్ళి కూర్చుని మాట్లాడుకుందాం !" అన్నాడు. తారకుడుకూడా "సరే పద—" అని ఫైలును తొందరగా టేబుల్లో మడుస్తూ "కొంచెం వుండు. లోపలికి వెళ్ళి 'టీ' చెప్పి వస్తాను. 'టీ' త్రాగి వెళ్దాం." అని అన్నాడు.

*　　　*　　　*　　　*

తారకునితో పార్కులోకి వచ్చేప్పటికి సాయంసమయం కాబోతూవుంది. తారకనాధుడు కూర్చుంటూ "ఎంతోకాల మయాక ఈవిధంగా మళ్ళీ నీతో పార్కులో కూర్చోవడం తటస్థించింది." అని అన్నాడు.

రాఘాలుకుడు అదోకరకంగా నవ్వాడు. తారకుడు దీన్ని గమనించికూడా పైకి సహజంగానే "సరే.—యిప్పుడు చెప్పు ! విమలబాబు నా గురించి నీతో ఏమేం చెప్పాడు ? —" అని అడిగాడు.

"నువ్వెంతో బాగా పనిచేస్తావనీ, నీ భవిష్యత్ చాలా బావుందనీ. నీలా కష్టపడే యువకులు తొందరగా పైకి రాగలరనీ చెప్పాడు."

రాఖాలు గొంతులో తొందరగానీ, ఆదుర్దాగానీ ఏమాత్రంలేదు. కానీ, చెప్పే పద్ధతిలో మాత్రం పరిహాసముందని తారకబాబు గ్రహించాడు. హృదయంలో మాడతూవున్నా—పైకి సహజంగానే "నిన్ను పిలిపించి ఈ విషయమంతా చెప్పేంత అవసరం విమలబాబు కెందుకని కలిగింది ?" అని అడిగాడు.

"ఆ సంగతి నాకెలా తెలుసు ?"

తారకనాధుడు గంభీరాకృతిదాల్చి "ఇంకేమన్నా చెప్పాల్సింది వుందా ? అని అడిగాడు.　　　"అవును...ఉంది"

"అయితే చెప్పరాదూ? నేను సాయంకాలమప్పుడు మదించి, తీరుబడిగా పార్కులో కూర్చుని గాలిని సేవించేంత యోగ్యత గలవాణ్ని కాను. పనంతా మధ్యలోనే ఆపి వచ్చిన విషయం నువ్వు కళ్లారా చూశావుగా?"

అతని మాటల ధోరణిలోనుంచి వెలువడే కోపాన్ని గ్రహించి "ప్లీడరీ వృత్తి చేసేవాళ్ళెవరూ అధీయలు కాగూడదు. విచారించగూడదు!" అని ఒకక్షణంసేపాగి "గొప్ప విషమ పరిస్థితుల్ని గురించి మాట్లాడేందుకే నిన్నిక్కడకు తీసుకొని వచ్చాను" అని రాఖాలన్నాడు.

తారకనాథుడు మాట్లాడలేదు.

రాఖాలు మెల్లిగా "నీ వివాహ విషయం గురించి మాట్లాడు దామని వచ్చాను." అని అన్నాడు.

తీక్షణంగా రాఖాలును చూసి "పన్నెగతాళి చేస్తున్నావా?" అన్నాడు.

"నిన్నెగతాళిచేయాలనీ, నీతో పరిహాసమాడు దామనీ, చేతిలోని పనంతా ఆపుచెయించి నిన్నిక్కడకు తీసుకు రాలేదు. నీపెళ్లిని గురించి మాట్లాడు దామనే యిక్కడికి వచ్చాను."

"అయితే ఆ 'విషయం' ఇంకా పెంచకుండా యింతటితో ఆపితే చాలా బావుంటుంది. ఎందువల్లనంటే,— వివాహంచేసుకుందామనే ఉద్దేశ్యంగానీ, పరిస్థితులుగానీ నాకు లేవు. అందుకింకా ఆలస్యముంది."

"సరే—ఈ వివాహంతో నీ పరిస్థితులూ, వ్యవహారాలూ అన్నీ పరిపూర్ణమై, చక్కబడినట్లయితే...?"

"అప్పుడుకూడా నేను చేసుకోను! ఎందువల్లనంటే,— స్వయంగా నాకాళ్లమీద నేను నిలబడ నంతవరకూ వివాహంచేసుకుందా మని నాకు లేదు. చేసుకోను కూడా!"

"పోనీ,—ఆపెళ్లితో నీసంపాదనకూడా ఎక్కువైతే—? అప్పుడు నీకు అడ్డంకనేది వుండదుగా?"

తారకనాథుడు అనుమానంగా రాఖాలును చూసి "ఎవరమ్మాయ్?—పెద్ద బారిష్టరు కూతురా?—వకీలు కూతురా?" అని అడిగాడు.

"కాదు—ఒక దరిద్రుని కూతురు, ఏ ఆధారమూలేనివాని కూతురు,..."

"మరి,—ఆ పెళ్ళితోనే నా సంపాదన ఎక్కువవుతుందని యిప్పుడేగా అన్నావు."

"అవును. ఆమాటనిజమే! దరిద్రుల పిల్లను చేసుకున్నా సంపద కలిసి రావడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఆ పిల్ల ధనవంతుడైన ఒక వ్యక్తి ఆస్తికి వారసురాలనుకో!"

"ఇంతకూ అసలా పిల్ల ఎవరు?—"

"నీ కిష్టమో కాదో ముందు చెప్పు?"

"పిల్లవిషయం తెలియందే, నేనేమీ చెప్పలేను."

"ఏం తెలుసుకోవాలనుకుంటావు? గుణగణాలా? రూపమా? వంశ మర్యాదలా?—ఏం కావాలి?"

తారకనాథుడు కనుబొమలు చిట్లించుకుంటూ "మగవాడు తన భావి జీవితానికి తోడు నీడైన—కాబోయే భార్య విషయంలో అన్నీ తెలుసుకోవాలి." అన్నాడు.

రాఘవులు కొంచెంసేపు వూరుకుని "పిల్ల అందంగా వుంటుందని అన్నంత మాత్రంలో చాలదు. నిజంగా ఎంతో అందమైంది! గుణవంతురాలు, బుద్ధిమంతురాలు! చదువుకుంది. మంచి బ్రాహ్మణ కులంలో పుట్టి పెరిగింది. తండ్రి ఒకప్పుడు ఎంతో ధనవంతుడు. కానీ,—ప్రస్తుతం వొట్టి చేతులతో ఏ ఆధారం లేకుండా వున్నాడు. తండ్రి తాలూకు ఆస్తి సంక్రమించకపోయినా—తల్లిగారి తాలూకు ఆస్తిపాసులు వస్తాయ్! ఆ ఆస్తికూడా చిన్న మొత్తం మాత్రం కాదు. కులం, వర్ణం,—రూపం, గోత్రానుసారం అన్నివిధాలా మీ ఇద్దరికీ పెళ్ళిజరుగవచ్చు! యోగ్యుడయిన వానికిచ్చి పెళ్ళిచేయదగిన పిల్ల." అన్నాడు.

"పిల్లతండ్రిపేరూ—వృత్తీ నేను వినవచ్చునా?"

"ఆ పేరుమీదనే నువ్వు 'కాదు—' 'అవున'ని అనడం ఆధారపడి వుందన్నమాట?—"

"కాదు...అవును!—అంతా కాకపోయినా, కొంతవరకైనా దీనిమీద ఆధారపడివుంది."

రాఖాలు కొంచెంసేపుండి మెల్లిమెల్లిగా "పిల్లతండ్రి నీకు తెలియని వాడుకాదు — బ్రజబాబు కూతురువిషయంలో నిన్నడుగుతున్నాను." అన్నాడు.

తారకనాథుడు తృళ్ళిపడి "ఇదేమిటి ?—యింతకూ నువ్వేపిల్ల విషయంలో చెబుతున్నావ్ ?" అని అడిగాడు.

"రేణును గురించి—"

"నీకేమన్నా పిచ్చిపట్టిందా రాఖాల్ ?" అనిఅంటుంటే తారకనాథుని కంఠం విస్మయంతో నిండిపోయినట్లయింది.

"పిచ్చివాడినైతేనే బావుండేది. కానీ,—ఏవిధంగా కాగలను ?"

తారకనాథుడు ఉత్తేజితంగా "పిచ్చివాడివైనా తప్పేముంది ? పిచ్చివాడివికాకుంటే కొత్తమ్మకూతురు రేణుతో నాకు వివాహంచేయాలనే సంకల్పంతో వస్తావా ?" అని అడిగాడు.

"అయినా—యిందులో నువు ఆశ్చర్యం పొందేందుకూ, ఉత్తేజుడవయేందుకూ ఏముంది తారక్—?"

"చాలావుంది. ముందంతానువు పన్నిన కుట్రతప్ప యిందేమీలేదు. నువు కొత్తమ్మకుకూడా ఈ సలహాసేయిచ్చి నట్లయింది."

"కాదు...ఆమెకు నాసలహా అవసరంలేదు. ఆమె అందరికంటే ముందుగానే నిన్ను రేణుకు ఎన్నుకుంది. నాకాసంగతికూడా తెలియదు."

తారకనాథుడు దృఢంగా "కాదు...ఇదంతా అబద్ధం..." అని అన్నాడు.

"చూడు తారక్ ?— నేనబద్ధం చెప్పనని నీకు బాగా తెలుసు."

"అటువంటప్పుడు రేణును నువ్వెందుకని పెళ్ళిచేసుకో కూడదు?—"

"నేనామెకు తగినవాణ్ని కాదు. రేణుయింట్లోని వాళ్ళందరికీ ఈసంగతి బాగా తెలుసు !"

తారకనాథుడు కోపంతో "మరి నాబోటి అభాగ్యుడే ఆమెకు తగిన వరుడన్నమాట ?"అని అడిగాడు.

"నువ్వే అన్నిపరీక్షలూ ప్యాసయావు, విద్వాంసుడివి! బుద్ధిమంతుడివి! ఆరోగ్యవంతుడివి......"

"నువెన్ని మాటలన్నా—ఈపిల్లను నావంశంలోకి 'కోడలి'గా స్వీకరించ నని నీకు తెలియదూ ? బీదవాడినైనంత మాత్రాన తనమర్యాద కూడా వదలాలని ఎక్కడాలేదు."

రాఖాలు కోపంతో "తారక్ ! తారక్ !"...అని అన్నాడు.

"నిజానికి భయపడడమెందుకు ? నువ్వే స్వయంగా ఈపిల్లను పెళ్లి చేసుకుని ఇంటికి తీసుకురాగలవా ?"

కోపంతో తారకనాథుని వేపు చూస్తూ రాఖాలు "ఆపిల్ల తల్లి ఆశ్రయంలో వుంటూ, ఆమెవల్ల అన్నివిధాలైన సహాయం పొందుతూ—నీభవిష్యత్ జీవితాన్ని సుఖప్రదంగా జరుపుకుంటూ వుంటేనే, నీవంశమర్యాదాకుల గౌరవమూ ఉజ్వలమైంది తారక్ ! మనుష్యత్వాన్ని హత్యచేసుకుని, ఒకవేళ నువ్వు నీ ఉన్నత పథాన్ని ఏర్పరుచుకోవాలనుకుంటే, ఆదారి నిన్ను పతితుణ్ని చేసేందుకు త్రోసుకుంటూ వెళ్తుందని మాత్రం గ్రహించు" అన్నాడు.

తారకనాథుడు ఉన్మాదునిలా "షటప్ ! కొంచెం నోరు సమ్హాళించుకుని మాట్లాడు రాఖాల్ ! నేను వీళ్లకు యివ్వవలసిన లెక్కంతా చూసి దమ్మిడీతో సహా అంతా తిరిగి యిచ్చేస్తాను. ఈనియమం మీదనే వీళ్ల దగ్గర అప్పుడూ సహాయాన్ని పొందాను." అన్నాడు.

రాఖాలు నవ్వి "ఓహో! ఇదాసంగతి? అటువంటప్పుడింకేం ? ఏనాడు వీళ్ల అప్పు తీరుస్తావో ఆనాడు బహుశాకృతజ్ఞతా పూర్వకమైన బరువంతా అంతరిస్తుంది. లేనట్లయితే కొద్దిగా వడ్డీకూడా యివ్వు!' అన్నాడు.

తారకనాథుడు కోపంతో "చూడు రాఖాల్ ! ఈసంగతులన్నిటినీ కలిపి నువ్వనవసరంగా నాతో పోట్లాడ వద్దు. ఏపని నువు స్వయంగా చేయలేవో, ఆపనిని యితరులను చేయమని చెప్పేందుకు నీకు సిగ్గు కలగడం లేదూ ?—" అని అన్నాడు.

ఈ మాటకు జవాబు చెప్పకుండా రాఖాలు "నీ విషయంలో నేను అనుకున్నదే నిజమైంది. నువ్వీవిధంగా అంటావని నాకు ముందుగనే తెలుసు ! అయినప్పటికీ మొదట కొత్తమ్మ, ఈ సంబంధం స్థిరపరచిందని విన్నాక, ఒకవేళ నువు ఒప్పుకోకుండా వుండలేవని అనుకున్నాను." అన్నాడు.

తారకను లేచి నిలుచుని "కొత్తమ్మెప్పుడూ ఈ సంగతి నాతో అనలేదు. చివరకు అనే ధైర్యంకూడా ఆమెకు లేదు. తారకనాథుడు, రాఖాలు రాజు కాడని ఆమెకు తెలుసు! ఈవిధమైన ప్రస్తావన రాఖాలు ముందు తేవచ్చుగాని, తారకానాథుని ముందు ఆమె ఎప్పటికీ తీసుకురాదు." అని జవాబుకు ఎదురు చూడకుండానే తొందర తొందరగా పాక్కనుంచి బైటికి వెళ్లాడు.

25

కాలచక్రం తిరుగుతూ పోయింది. ఒక సంవత్సరం గడిచి రెండోదికూడా ప్రవేశించింది. అదికూడా మెల్లి మెల్లిగా అఖరవ బోతూవుంది. ఈకొద్ది నెలల్లోనే ఎన్నో మార్పులు జరిగినయ్!

విమలబాబు సింగపూరు వెళ్ళి పద్దెనిమిది నెలలుకూడా గడిచినయ్! కలకత్తాకు ఆయన తిరిగిరాలేదు. ఈ రెండు సంవత్సరాలలో రాఖాలు సుమారు ఏడెనిమిదిసార్లు బృందావనం వెళ్ళవలసి వచ్చింది. ఆకారణంతో అతని పనులకెన్నో నష్టాలు కలిగినయ్! నానాటికీ అప్పులపాలై వాటిని తీర్చే ఉపాయం కనబడటంలేదు.

భర్తకూ, కూతురుకూ ఆర్థికంగా సహాయంచేయాలని సవిత ఎన్నో విధాల ప్రయత్నించినప్పటికీ, అన్నీ వ్యర్థమైపోయినయ్! రమణిబాబు సహాయంతో సవిత లక్షాఇరవైఅయిదువేల రూపాయలఖరీదుచేసే ఆస్తినంతా రేణుకోసమే కొన్నది. ఆ ఆస్తిని కొనేప్పుడు సవిత తన రాబడిలో తీర్చుకుంటానని తొమ్మిదివేలరూపాయలు రమణిబాబుదగ్గర తీసుకుంది. పెద్దవడ్డీతో అసలుతోసహా రమణిబాబుకు లెక్కకట్టి తిరిగిఇచ్చేసింది. అయినా—యింతపని చేసిందెవరికోసమో, వాళ్ళు దీన్ని ముట్టుకోనన్నా ముట్టుకోలేదు. ఇక ముందు ముట్టుకుంటారనే ఆశకూడా లేకపోయేప్పటికి సవితహృదయం పగిలిపోయింది. ఆమె తననగలన్నిటితోపాటు వ్రజబాబు సీలుచేసి ఇచ్చిన నగలపెట్టెనుకూడా రేణుపేరుతో బ్యాంకిలో జమ కట్టించింది. కానీ,—ఈనాడు ఆకల్పనలన్నీ ఆకాశకుసుమాలై కూర్చున్నయ్!

బాగా చదువుకుని ఆరోగ్యవంతుడైన యువకునికి తనకూతుర్నిచ్చి వివాహంచేసి ఉన్నసంపదనంతా కట్నంక్రింద యిద్దామని ఒకప్పుడు

ఆలోచించింది. ఈసంపదంతా రేణుతండ్రిదేగాని, ఇంకెవరిదీకాదు. ఆమె తండ్రి చేయించిన ఆభరణాలన్నీ — యిన్నిరోజుల్నుంచీ పెట్టెలోనే మూలుగుతున్నయ్! అవి ఏనాడూకూడా సవిత ధరించలేదు. ఆ ఆభరణాలన్నీ తనే స్వయంగా ఒకనాడు రేణుకు అలంకరిద్దామనుకుంది.—రేణు తన భర్తతో సుఖంగా దాంపత్యజీవితం గడుపుతూవుంటే, దూరంగా నిలుచుని చూసినా — తన మాతృజీవితం చరితార్థమవుతుందని ఎంతో ఉబలాటంతో వుంది. కానీ,—ఎవరి అదృష్టం ఎందుకూ పనికిరాకుండా బ్రద్దలైపోతుందో, వాళ్ల కోరికలన్నీ ఈవిధంగానే — బహుశా వ్యర్థమవుతాయ్ కాబోలు!

భర్తగారి కష్టసుఖాలలోనూ, కూతురు జీవితంలోనూ—ఎక్కడా స్థానం లేదనీ, ఆఖరికి లోపలా—బైటకూడా తనకు స్థానంలేదనీ ఆమె ఈనాడు తెలుసుకుంది. ఆమెకీనాడు యవ్వనం ఆఖరిదశలో వుంది. కోరికలు లేని శరీరప్రేమ దానంతటదే గుమ్మంముందు ప్రత్యక్షమైంది. ఈ వస్తువెంత దుర్లభమో, అదెంత కఠినతమమో దాని విలువ సవితకు తెలుసు! కానీ,—ఈనాడు ఆ ప్రేమనుకూడా గౌరవంతో ఆదరంతో తీసుకునే వాంఛగానీ, మనోవృత్తిగానీ ఆమెకు లేదు. ఈనాడు ఆమె సంపూర్ణహృదయం, మనస్సూ—మాతృత్వమనే మహతానంద సుధతో తడిసి, సంతానానందం కోసం తృషితమైంది.

మరి తన స్నేహానికీ, ప్రేమకూ పాత్రులైన వాళ్ళెక్కడ వున్నారు?—

ఇటువంటి మానసిక వేదనతో, క్షోభతో సవిత నాటికీ కృశిస్తూవుంది. పైగా ఆమె అశ్రద్ధకూ, ఉదాశీనతకూ అంతనేది లేదు.

శారద అప్పుడప్పుడు హాలంచేసేది. అయినా—ఆమెవల్ల అయ్యేదేముంది? శారకుదేమీ మాట్లాడడంలేదు. రోజురోజుకూ ప్రాక్టీసు ఎక్కువవుతూ వుంది. తన ఉన్నతికోసం—తన పేరు ప్రతిష్ఠలకోసం ఆయన రాత్రింబగళ్లు కృషి చేస్తున్నాడు.

సాయంకాలమప్పుడు సవిత సామాను గదిలోని ధాన్యాన్ని సరిచేసుకుంటున్నప్పుడు ఈ ఉత్తరం వచ్చింది. సింగపూరునుంచి విమలరాలు "సవితా! నీ ఆరోగ్యం బాగుండడం లేదని శారద వ్రాసిన చిన్న ఉత్తరంవల్ల తెలి

సింది. నీ ఆరోగ్యాన్ని గురించీ, నీ శరీరాన్ని గురించీ ఎంతో ఉదాసీనంగా వుంటున్నావని తెలిసింది. యిప్పట్నుంచైనాతగిన శ్రద్ధ తీసుకోకపోతే, ఒకనాడు తప్పకుండా మంచం పడతావు చెడిపోయిన ఆరోగ్యంతో అకర్మయ జీవితాన్ని గడిపే దుఃఖం—మృత్యు దుఃఖం కన్న ఎక్కువని నీకు తెలుసు! నీ పరిస్థితి ఈవిధంగానే వున్నట్లయితే ఇకముందు ఎంతో కష్టమయ జీవితం గడపవలసి వస్తుందేమోనని నాకు భయంగా వుంది.

"ఒకరి ఇష్టానికి విరుద్ధంగా నడవడం నాస్వభావంకాదు. అందుకని నీయిష్టం వచ్చినట్లు ప్రవర్తించకుండా నాయిష్ట ప్రకారం నడవమని చెప్పేందుకు ఎంతో కంటగించుకుంటున్నాను. కేవలం నీశ్రేయస్సు కోరినవారి రూపంలో నీకు నీ పరిస్థితిని గుర్తు చేస్తున్నాను. బ్రతికుండ వలసిన మనిషికి ఆరోగ్యమెంత అవసరమో—దాన్ని నువ్వే మానసిక వేదనల్లో పడి మరిచి పోయావు. బైటికి కనపడని బాధలతో, మర్మాంతకమైన వేదనలతో, విచారాలతో నీమంచి చెడ్డలు పాడుచేసుకుని, శరీరాన్ని లెక్కచేయక పోవటం మంచిది కాదు. మానవుడు ముందు దీన్ని తప్పనుకుని, ఆతరువాత తనంతట తానే మెల్లిగా గ్రహిస్తాడు. అంతవరకూ ప్రతీకారం చేయడానికి ఏవిధమైన ఉపాయంకూడా అతనిలో నిలబడివుండదు. ఆకారణంతో శరీరం మీదా, నీఆరోగ్యంమీదా అశ్రద్ధగామాత్రం వుండవద్దని ప్రార్థిస్తున్నాను." అని వ్రాసి—ఆఖరున "బహుశా తారకుని వివాహంగురించి నీకు చెప్పాడనుకుంటాను. ఈ వివాహవిషయంలో నీ యిష్టాయిష్టాలుకూడా తెలియచేయాలి. నా అనుమతీ ఆశీర్వాదం కోరుతూ అతను నాకు వుత్తరం వ్రాశాడు. తారకునికి వకీలుగారైన శివశంకర్ బాబు అన్నకూతుర్ని యిస్తారట! ఈ వివాహం అతని వృత్తికి ఎన్నోవిధాలా పనికివస్తుందన డంలో అనుమానంలేదు." అని వ్రాస్తున్న ఉత్తరం చదువుకుని నిట్టూర్పు విడిచి, ఉత్తరాన్ని ఒకప్రక్కనపెట్టి తనపని తాను చూసుకుంటూవుంది. కానీ, హృదయంలోపల అణగివున్న దుఃఖం పైకిపొంగి పొరలింది.

సాయంకాలం శారద మహిళాశిక్షాసదనంనుంచి యింటికి తిరిగివచ్చాక సవిత ఆమెతో "ఒక శుభవార్త విన్నాను శారదా! మన తారకబాబుకు పెళ్ళట...!" అన్నది.

శారద ఉత్సాహంతో "ఎప్పుడమ్మా—? ఎక్కడ? పిల్ల ఏవిధంగా వుంటుంది?" అని అడిగింది.

"ఆసంగతులేమీ నాకు తెలియవమ్మాయ్! తారకబాబుకు సీనియర్ వకీలైన శివశంకర్‌బాబు అన్నకూతురట."

"యిదేమిటి? బాగానేవుంది! మరి, మీకేమీ తెలియదూ? అయితే ఈసంగతిని మీతో ఎవరన్నారు?"

"సమయంవస్తే అంతా దానంతటదే తెలుస్తుందమ్మాయ్! తారకబాబు వివాహమని యిప్పుడే సింగపూర్‌నుంచి కబురువచ్చింది."

"అయితే తారకబాబు వింతమనిషే!"

"అతను నాకెంతో గౌరవ పాత్రుడైనవాడు. అతనిమీద ఏమీ తప్పు వేయకూడదమ్మా!...యిప్పట్నుంచే వివాహానికి కావలసిన వస్తువులన్నీ తయారుచేయ్." శారద నిరుత్తరురాలై, తలవంచుకుని యింట్లోనుంచి బయటికి వెళ్ళింది.

సవిత శారదను మహిళా శిక్షణాలయంలో ప్రవేశపెట్టి యిప్పటికి సంవత్సరన్నర దాటిపోయింది. అక్కడ చదువూ, వ్రాతా—అనేక రకాలైన శిల్పాలూ, చిత్రకళా—పిల్లలను పోషించడం, సేవా—శుశ్రూషా మొదలైనవన్నీ నేర్చుకుంటూంది. ఉదయం తొమ్మిదిగంటలయే ప్పటికల్లా, స్కూలు బండివచ్చి శారదను తీసుకువెళ్ళి, సాయంత్రం అయిదు గంటలకు వదిలిపెట్టి వెళ్ళేది.. ఆ సమయాన్నే సవిత ఆమెకు అన్నం వడ్డించి వుంచేది. శారద స్కూలునుంచి తొందర తొందరగా వచ్చి గుడ్డలు మార్చుకుని—కాళ్లూ చేతులూ కడుక్కుని భోజనానికి కూర్చుంటే—సవిత వడ్డించేది. ఆ తరువాత ఆమెకు విశ్రాంతి దొరికేది. తారకుడు కూడా ఇంతే! అయన కచేరినుంచి తిరిగి వచ్చేప్పటికి అయన విశ్రాంతికి టీ సరంజామా తన చేతులతో తయారు చేయకుండా వుంటే ఆమెకు సంతోషంగా వుండేదికాదు.

తారకుడు ఆమెశ్రమకు అడ్డుపడేవాడు. ప్రతివాదించేవాడు. ప్రార్థించే వాడు. కానీ ఆమె వినేదికాదు. శారద "అమ్మా! మీకు సేవ చేసేందుకు నేను మీ దగ్గరకు వొచ్చాను. కానీ,—మీరు నాకు సేవ చేస్తున్నారు. దీన్ని నేను సహించలేనమ్మా! ఈ యింట్లోని బరువు భారమంతా మీ తలమీద ఉంచి నిర్విచారంగా నేను స్కూలుకు వెళ్ళలేను" అని అనేది.

సవిత నవ్వుతూ—"అమ్మాయ్! నాకు ఈపనులవల్లే సుఖంవుంది. నేను బ్రతికున్నంతకాలం నీనూక్లులుకు నాగా వుండకూడదు. నీజీవితానికి ఆధారం అనేది చూసుకో! చదువుకోకుండావుంటే, ప్రపంచంలోని అను భవాన్ని తెలుసుకోకుండావుంటే నువు నీమీదనే ఏవిధంగా ఆధార పడతావమ్మా? ఈప్రపంచంలో ఒకనాడు నాలానే నువుకూడా ఒంటరిగా వుండవలసివుంటుంది. తమకాళ్ళమీద తాము నిలబడే ఆధారంలేకపోతే, ఆడదాని విచారానికి అంతుండదనేసంగతి నీకుకూడా తెలుసుగదమ్మా శారదా!—" అని అన్నది.

ఆనాటిరాత్రి తారకనాథుడు భోజనానికి కూర్చున్నాడు. ప్రతిరోజూ లానే సవిత అన్నం వడ్డించి—ఎదురుగా కూర్చుని "నువు వివాహప్రయత్నం చేసుకుంటున్నావా నాయనా?" అని అడిగింది.

తారకనాథుడు తృళ్ళిపడి "మీకెవరు చెప్పారమ్మా?" అని అడిగాడు.

సవిత మెల్లిగానవ్వి "నాకివాళ సింగపూర్ నుంచి ఉత్తరంవచ్చింది" అన్నది.

శారద వడ్డిస్తున్నదల్లా "తారకబాబూ! మాఇంట్లోని పెళ్ళివిషయం మాకు సముద్రం అవతలవొడ్డునుంచి ఉత్తరంద్వారా తెలిసింది!" అన్నది.

శారద అన్న ఈవ్యంగానికి తారకుని వొళ్లు మండింది. అయినా— చేసేదేముంది? సవితవేపుచూసి "నాకు సీనియరైన శివశంకర్ బాబు తన అన్నకూతుర్ని చేసుకోమ్మని నావెంటపడ్డాడు. ఆయనకు ఇంకా నేను సరిగ్గా జవాబు చెప్పలేదు. ఈ వివాహ మవుతుందో లేదో, నాకు సరిగ్గా తెలియదు. యింతవరకూ నేనేవిధమైనమాటా ఇవ్వలేదు. ఒక్క విమలబాబుకుమాత్రం, వారి అభిప్రాయం కనుక్కోందుకు ఉత్తరం వ్రాశాను." అని చెప్పాడు.

"ఈ వివాహం జరిగినట్లయితే ఎంతో బావుంటుంది నాయనా! నీకు 'నా' అని చెప్పుకునే బంధువు లెవరూలేరు. ఆలోటుతీర్చగలమామ ఎంతో అదృష్టంవల్లనే దొరుకుతాడు. ఆపిల్ల నీకు నచ్చినట్లయితే—శుభప్రదమైన యిటువంటిపనికి ఆలస్యం చేయకు..."

"అయినా—ఈవివాహంవల్ల అనేక బాధలున్నాయమ్మా! ఈసంబంధం వద్దని శివశంకర్ బాబుకు చెప్పనా, అని ఆలోచిస్తున్నాను."

"ఏమి బాధలు ?. నాకు చెప్పడానికికూడా అనుమాన పడుతున్నావా నాయనా ?"

"లేదు లేదు. మీకు చెప్పేందుకు నాకేం అనుమానముంటుంది ? మీరు నాకన్నతల్లి లాంటివారు. నేను మీతో ఈ విషయం చెబుదామని ప్రతి రోజూ అనుకుంటూనే వున్నాను "

శారద నవ్వుతూ సవితతో "అయితేనేను పైకి వెళ్లనా ?—" అని అడిగి వెళ్లిపోయింది. శారకుడు సాయికోచం తగించి "శివశంకర్ బాబు తన అన్నకూతుర్నిచ్చి పెళ్ళి చేయాలని ఎంతో ఉబలాట పడుతున్నా డమ్మా ! అయినా— ఆయన కొన్ని షరతులు పెట్టాడు. ఆ షరతులకు నేనింకా జవాబు చెప్పలేదు. అదీగాక ఆయన సహాయంతోనే నేనింత పేరు సంపాయించుకున్నాను. యికముందు ముందు ఆయన సహాయంతో నే నేనభివృద్ధికి వచ్చే మాట నిజం...కానీ,——" అని ఆగాడు.

సవిత ప్రశ్నార్థకంగా అతని ముఖంలోకి చూసింది. కొంచెం సేపాగి ఆయన మెల్లిమెల్లిగా "ఆయనగారి మొట్టమొదటి షరతేమిటంటే, వివాహ మయాక కొంతకాలం—అంటే, ఒక సంవత్సరం ఆయనదగ్గర నే నుండా లట !" అన్నాడు.

"ఎందుకనీ ?—"

"పిల్లకు తండ్రిలేడు. శివశంకరబాబుకుకూడా పిల్లలులేరు...అందుకని—"

"అర్థమైంది. అన్నకూతుర్ని పెంచి పెద్దదాన్ని చేశాడన్నమాట ! ఆమెను పెంచిన ప్రేమవల్ల తనకు దూరం చేసుకోలేడన్నమాట "

"అవును ! ఆమెను కూతురికంటే ఎక్కువగా చూసుకుంటాడు. నే నాయనయింట్లో వుంటే, నా పనులకు ఎన్నో విధాలైన సహాయం కలుగుతుందని ఆయన నాతో చెప్పాడు. ఆ తరువాత ఎప్పుడో ఒకప్పుడు యిల్లూ అదీ చూసుకోవచ్చునికూడా చెప్పాడు."

"యిందులో నీకు చెడ్డగా కనిపించేదేముంది ?"

"చెడువుందనడం పొరబాటే ! పైగా—ఆయన దగ్గరుండి పనిపాటులు నేర్చుకోవడం, వ్యాజ్యాల్లో వాదించడంకూడా నాకు బాగానే వుంటుంది. కానీ,— మరి అక్కడికి ఏవిధంగా వెళ్ళనమ్మా ? — ఈ విషయంలో ఎవరూ..."

"ఓహో! అవా సంగతి? నాకోసం ఏమీ విచారించకు నాయనా ? నేనుకూడా కొన్నిరోజులపాటు ఎక్కడికైనా వెళ్దామా అని ఆలోచిస్తున్నాను. నా జీవితంలో యింతవరకూ 'తీర్థయాత్ర' చేయలేదు. ఇప్పుడన్నా తీర్థయాత్రలు చేసివద్దామా అనివుంది."

"ఒంటరిగానే వెళ్తారా ?"

"నేను వెళ్తే శారదనుకూడా నా వెంబడి తీసుకొని వెళ్తాను. లేకపోతే— ఆమెను స్కూలుబోర్డింగులో చేర్పించే ఏర్పాటు చేసి వెళ్తాను."

"మరి తిరిగి ఎప్పుడు వస్తారమ్మా ?—"

"ఇక కలకత్తాకు తిరిగిరాను. యిక అటువేపు ఎక్కడన్నా మంచి చోటువుంటే— ఓ చిన్న యిల్లు కొనుక్కొని వుంటాను."

తారకుడు మాట్లాడలేదు. "వాళ్లకు సరేనని మాట ఇవ్వరాదా నాయనా ?" అని సవిత అడిగింది. తారకుని భోజనం పూర్తయింది. పీటమీదినుంచి లేస్తూలేస్తూ "కొంచెం ఆలోచించాలి." అన్నాడు.

ఆనాటిరాత్రి సవిత మంచంమీద పడుకునివున్నపుడు శారద దోమతెర అంచుల్ని సరిచేస్తుంటే — అకస్మాత్తుగా "శారదా! నీ పరీక్ష లెప్పుడమ్మా ?—" అని అడిగింది.

"యింకా నెలాపదిహేనురోజు లుందమ్మా."

"నేను తీర్థయాత్రలు చేయాలనుకుంటున్నాను. నా వెంబడివస్తావా?—"

"తప్పకుండా వస్తానమ్మా! కాశీతప్ప నేనింకే తీర్థయాత్రా చూడలేదు. గయకూడా ఒకసారివెళ్లాను. నాకప్పుడు పదకొండు పన్నెండు సంవత్సరాలుండవచ్చు! నాన్నగారు నాతో నాభర్తకు పిండాలు వేయించేందుకు తీసుకొని వెళ్లాడు."

ఈమాటలువిని సవిత విస్మయపడి మాట్లాడకుండా వూరుకుంది.

"మన మెప్పుడు వెళ్దామమ్మా—?"

"తారకుని పెళ్ళి కానీయ్! ఆతరువాత పూర్తిగా కలకత్తా వొదిలిపెట్టి వెళ్దామని ఆలోచిస్తున్నాను."

"నన్నుమాత్రం వెంబడి వుండనిస్తారా?"

"కాదమ్మా—నువు కలకత్తాకు తిరిగి రావాల్సుంటుంది."

"ఎందుకమ్మా?" ఆమెగొంతు ఉద్వేగంతో నిండిపోయింది.

"నువ్వేపనికోసం శిక్షణను పొందుతున్నావో, అది యింకా పూర్తి కాలేదు. యిక్కడికి తిరిగివచ్చి చదువు పూర్తిచేసుకుని, నావద్దకు వచ్చి వుందువులే—"

శారద మాట్లాడకుండా ఏదో ఆలోచించి "నేను తీర్థయాత్రలుచేయను లేమ్మా" అన్నది.

"ఏం—? దేశ దేశాంతరాలూ తిరిగినందువల్ల అక్కడక్కడి దేశా చారాలూ, వాళ్ళవాళ్ళ సంస్కృతీ, విజ్ఞాన విశేషాలూ ఎన్నోచూసి, నేర్చుకోవచ్చుగా?"

"కాదమ్మా! నేను రాను. ఒకవేళ వాళ్లు చూసినట్లయితే—?"

"ఎవరూ?—"

"మాతల్లిగారింటివాళ్ళే, నాన్నగారి తాలూకువాళ్ళు......"

సవితకు అర్థమైంది. ఏమీ ప్రశ్నించలేదు. ఒక నిట్టూర్పు విడిచి "అయితే వొద్దులే—! యిక్కడే వుండి చదువుకో" అన్నది.

కపటంలేని వ్యాకులపాటుతో శారద "మిమ్మల్ని వొదిలి వుండే ధైర్యం నాకు లేదమ్మా! బోర్డింగులో సన్నొంటరిగా వొదిలి వెళ్లేందుకు మీకు భయంగా లేదా?" అని అడిగింది.

"భయమెందుకూ? అక్కడ నీలాంటివాళ్లు ఎంతోమంది వుంటారు. అదీగాక రాజుకూడా కలకత్తాలోనే వుంటాడు. నీ క్షేమం విచారిస్తూ వుండమని అతనితో చెబుతాను. నీ కెప్పుడేం వస్తువు కావాల్సినా అతన్ని అడుగుతూ వుండొచ్చు"

చీకటియింట్లో సవిత మంచం దగ్గర కూర్చుని శారద ఏమేమో ఆలోచిస్తూ "అమ్మా—" అని పిలిచింది.

"నేను మేలుకునే వున్నాను. చెప్పమ్మా శారదా?"

"నా కథంతా మీకు చెప్పాలని వుంది."

"చాలా రాత్రయిందమ్మా! పొద్దుపోయింది. యింకొకప్పుడు చెబుదువులే! యిప్పటికి వెళ్ళి నిద్రపో!"

"చెప్తున్నానమ్మా! నాకు పన్నెండేళ్ళ వయసు రావడంతోనే విధవనయ్యాను. అత్తవారింటికి మళ్ళీ వెళ్ళలేదు. చిన్నతనంలోనే తల్లి పోయింది. తండ్రి రెండో పెళ్ళి చేసుకున్నాడు—"

సవిత మధ్యలోనే "నువ్వేమీ చెప్పనవసరం లేదమ్మా! నా కథంతా తెలుసు!" అన్నది.

ఆ మరునాడు సవిత విమలబాబుకు ఉత్తరం వ్రాసింది. "నామనసెందుచేతనో ఇక్కణ్ణుంచి దూరంగా వెళ్ళేందుకు ఆత్రుత పడుతూవుంది. ఎంతో ఆలోచించి చివరకు తీర్థయాత్రలు చేద్దామని అనుకున్నాను. మళ్ళీ కలకత్తాకు తిరిగి వద్దామనే అభిప్రాయంలేదు. ఏ ఉద్దేశ్యం లేకుండా తిరుగుతూ తిరుగుతూ ఎక్కడ మనసుకు నచ్చితే, అక్కడే వుందామనిపిస్తుంది. కలకత్తాలో యిక ఇల్లనేది అవసరంలేదు. తారకుణ్ణి కాబోయే మామగారు తనదగ్గర వుంచుకుంటాడట! వకాల్తాల్లో సహాయం చేసేందుకూ, ముందు ముందు ఆయన విషయంలో ఉన్నతి చూపించే జవాబుదారీకూడా ఆయన వహించాడు. నేనీవిషయంలో నా అంగీకారాన్ని తెలియబరిచాను.

"శారద చదువు పూర్తికానంతవరకూ ఆమె తన స్కూలుబోర్డింగులోనే వుంటుంది. చదువుపూర్తయాక ఆమెకిష్టముంటే నాదగ్గరకొచ్చి వుంటుంది. రాజు కొన్నిరోజులనుంచీ అప్పులపాలయ్యాడని తెలిసింది. నాసహాయం కానీ, యితరుల సహాయంకానీ అడగటం అతనికి యిష్టంలేదు. రాజును నావెంబడి తీసుకవెళ్ళేందుకు ఏవిధమైన ఉపాయంకూడా లేదు. ఎందుకంటే, అతను మాటి మాటికీ బృందావనం పరుగెత్తవలసి వస్తుంది. ఎప్పుడతనికి బృందావనంనుంచి పిలుపు వస్తుందో, ఎవరికీ తెలియదు—"

"ఇటువంటి సమయంలో తారకుడు తన ఆఫీసుపని మానుకోడని మీకు తెలుసు! ఆ కారణంతో పాతనౌకరు మహాదేవునీ, శిభుతల్లినీ నా వెంట తీసుకువెళ్దామనుకున్నాను. కొంతకాలం అటూఇటూ తిరిగి ఆతరువాత ఒకచోట స్థిరమైన స్థావరాన్ని ఏర్పరుచుకుంటాను..."

ఆనాడు సాయంత్రం స్కూలుకుశెలవు! ఆ కారణంతో శారద మధ్యాహ్నం ఒంటిగంటకల్లా యింటికివచ్చింది. సవిత దక్షిణేశ్వరాలయానికి దర్శనార్థం వెళ్ళింది. శారద ఒంటరిగా కూర్చుని ఇతిహాసం చదువు

కుంటూవుంది. సింహద్వారంమీద ఎవరో గట్టిగాకొడుతూ "కొత్తమ్మా!" అని కేకవేశాడు. పుస్తకంలోని పేజీని మడిచివచ్చి శారద తలుపుతీసింది. రాఘాలు ఆమెనుచూసి "నీకివాళ నగ్గలేనా యేం?" అని అడిగాడు.

"వుంది—శెలవిచ్చారు."

"శెలవెందుకూ?—"

"మీరివాళ యిక్కడికివస్తారని—!"

"సరే, ఇటువంటిమాటలనేందుకు నీకు సిగ్గులేదా?"

"ఏమాత్రంకూడా లేదు." శారద వెనకాలే మెట్లుఎక్కుతూ రాఘాలు "కొత్తమ్మ ఏంచేస్తుంది?—ఆమెతో నాకు కొంచెంపనుంది." అన్నాడు.

"అయితే మీరు సాయంకాలంవరకూ ఎదురుచూస్తూవుండాలి."

"ఎందుకనీ?—యింట్లోలేదా?"

"లేదు. దక్షిణేశ్వరాలయానికి వెళ్ళింది...ఇవాళ ఆమెగారికి వ్రతముంది—"

"ఇవాళ ఆమెకు వ్రతమేమిటీ?"

"అసంగతేమీ చెప్పలేదు. వ్రతమనిమాత్రం చెప్పింది."

"యిన్నివ్రతాలూ, ఉపవాసాలూ ఎక్కణ్నుంచివస్తాయ్? యిలా అయితే ఇక పంచాంగం మానుంచేయకుంటే వీలులేదనుకుంటాను."

"అమ్మగారి ఈనాటివ్రతం ఎక్కడిదో నాకు తెలుసు దేవతా?"

"ఎక్కడిదో చెప్పు—?"

"ఇవాళ ఆమెకూతురు రేణు పుట్టినరోజు పండుగ—"

"అదాసంగతి! బహుశా అమ్మ నీతో ఈసంగతి చెప్పినట్లుంది."

"మీరు పిచ్చివాళ్ళయినట్లున్నారు. ఆమె మనఃప్రవృత్తి ఈరకమైనదే! ఆమె ఈరకమైన మనిషే! చాలారోజులక్రితం మాఘపంచమినాడు రేణు పుట్టినతిథి అని విన్నాను."

"అందుకనే కొత్తమ్మ ఉపవాసాలు అనివార్యంగా ఉన్నయ్!"

"అవును అంతేకాదు. బీదలకు ఎంతో దానం చేస్తూంటుంది. డబ్బూ, గుడ్డలూ—కంబళ్లూ, మంచి మంచి చీరలూ కొనుక్కునివచ్చి బీదపిల్లలకూ

దిక్కూ దివాణంలేని అనాథబాలికలకూ పంచిపెడుతూ వుంటుంది. ఈపని యింట్లోమాత్రం చేయదు. కాళీఘాటుకో, దక్షిణేశ్వరాలయానికో, గంగా నది వొడ్డుకో—ఎక్కడికో ఒకచోటికి వెళ్ళి చేసివస్తూంటుంది."

రాఖాలేమీ మాట్లాడకుండా ఏదో ఆలోచిస్తున్నాడు. "అమ్మగారు కలకత్తా వొదిలిపెట్టి వెళ్లాలనుకున్న విషయం మీకు తెలిసిందా?" అని శారద అడిగింది.

రాఖాలు తలెత్తి "ఎక్కడికి వెళ్తుంది?" అని అడిగాడు.

"ముందు తీర్థయాత్రలుచేస్తూ, పవిత్రమైన క్షేత్రాల్నిచూసి, ఆతరువాత ఎక్కడన్నా మంచిచోటు చూసుకుని స్థిరమైన నివాస మేర్పరుచుకుంటుంది."

"ఎప్పుడు వెళ్తుందేం?"

"తారకబాబు పెళ్లయ్యాక......"

రాఖాలు చకితుడై "తారకబాబుకు పెళ్లా?—ఎక్కడ..." అని అడిగాడు.

శారద జరిగిన సంగతంతా చెప్పింది.

"తారకుడు 'ఇంటల్లుడయేం'దుకు వొప్పుకున్నాడా?" అని రాఖాలడిగాడు.

"రెండు సంవత్సరాలు మాత్రమే! ఆ తరువాత శివబాబు ఆయనకు వేరే ఇల్లు చూసి యిస్తాడట. అందుకని వొప్పుకున్నాడు."

"అయితే తారకునికి వొట్టి 'రాజకన్య' కాకుండా—కన్యతోపాటు 'అర్థరాజ్యం' కూడా దొరుకుతుందన్నమాట?"

"మీకు పశ్చాత్తాపం కలుగుతుందా దేవతా?" అని శారద నవ్వింది,

ఈ పరిహాసానికి రాఖాలు జవాబు చెప్పలేదు. ఏదో ఆలోచిస్తున్నాడు. శారద వినయంగా "దేవతా! మీరుకూడా ఎందుకని వివాహం చేసుకోగూడదు?—" అని అడిగింది.

రాఖాలు గట్టిగా నవ్వుతూ "తారకునితో ఢీకొందుకు నన్ను వివాహం చేసుకోమంటావా?" అని అడిగాడు,

"భలే! ఇందులో దీ కోవడమేముంది? మీరు మీ జీవితాంతం ఈవిధంగానే హోటల్లో తింటూ గడుపుతారా? ఇల్లూ, వాకిలీ—ఏర్పరుచుకునేందు కేమీ సాధనంలేదా?"

"సాధనమనేది వున్నట్లయితే ప్రతిమనిషీ ఇల్లూ, వాకిలీ ఏర్పరుచుకో గలడా కాదా?"

"ఎందుకేర్పరుచుకోలేదు? బీదవాళ్ళూ, దీనులూ—అనాథలుకూడా యిల్లూ, వాకిలనేవి ఏర్పరుచుకుని సంసారం చేసుకుంటుంటారు."

"కానీ బీదవాడై వుండికూడా లేమి అనేదొకటి వుండికూడా—ఒక మనిషి ఇల్లూ, వాకిలీ ఏర్పరుచుకుని, కాపరం చేసుకునే సుయోగం పొందుతాడు. యింకొకమనిషి గొప్పవాడై వుండికూడా, అన్నిసాధనాలూపొంది కూడా, ఇల్లూ—కాపరం ఏర్పరచుకునే సుయోగాన్ని పొందలేకపోవడం కూడా చూశాం...యిప్పుడు నువ్వేమన్నావు. నీప్రయత్నాలకుకూడా లోటులేదు. నువు ఇల్లూ, వాకిలీ—కాపురం ఏర్పరుచుకోగలవా?"

"నావిషయం పోనీయండి!...ఇంత చిన్నతనంలో, ఈ కొద్దికాలంలో విధవను కాకపోయినట్లయితే—ఎంతో మాన్యంగా కాపరం చేసుకునే దాన్ని! ఆతరువాతకూడా భగవంతునిమీద భారం వేసేందుకు ప్రయత్నించాను. తిరిగి ఇల్లనేది ఏర్పరుచుకోవాలని ప్రయత్నించి చూశాను. కానీ,—ఈశ్వరుడు సహించలేకపోయాడు. అందుకు నేనేంచేయను?"

"ఆకారణంతో సర్వత్రా అదృష్టమనేది ఫలిస్తుందనుకో..."

రాఘాలు యుక్తిని శారద వినిపించుకోక "వివాహమయాక మీరు ఇల్లూ—కాపరం, సంసారమనేది ఏర్పరుచుకోలేనట్లయితే, లేక ఏర్పరుచుకున్న వెంటనే ఆమె చనిపోయినా—యింకేమన్నా జరిగివుంటే, మీ మాటను వొప్పుకుంటాను. మీరు ఇంతవరకూ ప్రయత్నించనైనా ప్రయత్నించలేదుగా—"

"ప్రయత్నించినందువల్ల ఏమవుతుంది శారదా? వివాహం జరగడం జరక్కపోవడం మానవుని అదృష్టంలో వుంటుందని నువు వొప్పుకోవా? నువు ఇతిహాసాలూ—శాస్త్రాలూ, భూగోళాలూ చదవడం, పూల కంబళ్లూ—జంఖానాలు అల్లడం వదిలి కొన్నిరోజులపాటు 'లాజిక్' చదువు."

"నేను 'లాజిక్' చదవ నవసరంలేదు. నాతో తర్కించి చూడండి! మిమ్మల్నెంత తొందరగా ఓడిస్తానో చూద్దురుగాని......"

రాఘాలు చేతులు జోడించి "నేను నీతో ఓడిపోతానని ఒప్పుకుంటాను. ఒకటి నువు ఆడదానివి! పైగా—కొద్దిగా చదువుకున్నదానివి! అటువంటి స్థితిలో ఎటువంటి భయంకరమైన స్థితి కలుగుతుందో అది అందరకూ తెలుసు! తర్కశాస్త్రాలు సృష్టించే ఋషీశ్వరులూ, మహర్షులూ, విద్వాంసులూ స్వయంగా వచ్చి తర్కించినప్పటికీ, వాళ్ళే నీముందు ఓడిపోతారని నే నొప్పుకుంటాను! అటువంటప్పుడు ఇక నేనంటావా—తుచ్ఛుణ్ణి! ఇవాల్టికీ చర్చవొద్దులు! కొత్తమ్మ ఒకవేళ కలకత్తా వొదిలి తీర్థయాత్రలకు వెళ్తే, నీపనేంగాను?— నువ్వూ కొత్తమ్మతో వెళ్తున్నావా?"

శారద నవ్వి "వెళ్తున్నాననే అనుకోండి! మీకు సంతోషమా, కాదా?—" అని అడిగింది.

"సంతోషం కాకపోతే, నాకిష్టంలేదని అనడానికి నాకధికారమేముందీ?"

"అధికారం మీకు వున్నప్పుడో—?"

"అధికారమనేది నువ్వనుకున్నంత చిన్నవస్తువుకాదు. అధికారమనేది దానం రూపంలో దొరికినట్లయితే, అదెంతో దుర్బలమవుతుంది. ఆ కారణంతో దాని గౌరవంకూడా పోతూ వుంటుంది. ఎక్కడ అధికారమనేది దానంతట అదే సహజంగా పుడుతుందో, అక్కడే దానికి బలమనేదివుంటుంది—"

"అటువంటప్పుడు నేనుకూడా — అనధికారంగా ఏవిషయంకూడా చేయకూడదు. కానీ, నేను అమ్మగారితో తీర్థయాత్రలుచేయడం మీకిష్టంగా లేదని కనబడుతూవుంది."

"అయినా—నీమంచినే నేను మనసులో కోరుతుంటాను శారదా!" అని అటుంటే రాఘాలు గొంతు గంభీరంగా మారి "యిందులో నాకు స్వార్థముందని మాత్రం అనుకోకు శారదా!" అన్నాడు.

ఉదాశీనంగా రెండోవేపుకుచూస్తూ శారద "ప్రపంచంలో ఏమనిషికి ఏవిషయంలో స్వార్థముందో నేనేవిధంగా గ్రహించగలను?" అన్నది.

రాఘవులు వ్యాకులపడుతూనే "నేనబద్ధమాడను శారదా!" అన్నాడు.

శారద నవ్వుతూ— "వినండి! కొత్తమ్మ నాచదువు పూర్తికానంత కాలం స్కూలుబోర్డింగు స్కూల్లోనే వుంచుతానని అన్నది" అని చెప్పింది.

"అదేమంచిది!"

శారదముఖం తెల్లబడ్డది. ఆమె అదోకమాదిరిగా "కానీ,—నాకేస్కూలూ, గీలూ ఏమీ బావుండవు దేవతా!" అన్నది.

"మరి—నీకేంబావుంటుంది?"

శారద తలవొంచుకుని మెదలకుండా వూరుకుంది. రాఘవులు "పెద్ద పెద్ద పుస్తకాలు చదివి జ్ఞానం సంపాయించేకంటే, ప్రాక్టికల్‌గా క్లాసులో కూర్చుని పనినేర్చుకోవడమే తో సరదాగా వుంటుంది. ఈపని నీకెంతో బావుంటుందికదూ?" అని అన్నాడు.

"నేర్చుకోవడం నాకంత బావుండదు దేవతా!"

"మరి నీకేం బావుంటుందో చెప్పు?—"

"అది చెప్పినందువల్ల లాభంలేదు. విని బహుశా మీరు నవ్వుతారు."

"శారదా! నీ జీవితంలోని సుఖదుఃఖాల విషయంలో పరిహాసంచేసి— కోపగించేంత నీచుణ్ని మాత్రంకాను."

"కాదు దేవతా! అదికాదు. నాకేంబావుంటుందో అదినాకే తెలియదు. కానీ, సరైన వేళకు యాంత్రికంగా స్కూలుకువెళ్ళి చదువుకోవడం, వ్రాయడం, నర్సింగ్ నేర్చుకోవడంకన్నా—యిల్లూ, వాకిలనేవి ఏర్పరుచుకుని కాపరం చేసుకోవడం నాకెంతో బావుంటుంది. యిల్లుసరిగ్గా సర్ది, ఆడంబరంగా వుంచడమంటే నాకెంతో యిష్టం! ఈపనులు చేయడంలో నాసంతోషానికీ, ఆనందానికీ కొదవనేది వుండదు. ఉదయంమొదలూ, సాయంకాలం వరకూ ఈ పనులవల్ల నాకేవిధమైన అలసటా వుండదు. చిన్న చిన్న ఆడపిల్లలూ—మగపిల్లలూ నాహృదయానికెంతో సంతోషాన్ని కలిగిస్తుంటారు. మీరు చూసేవున్నారుగా! కొత్తమ్మ ఇంట్లో వుంటున్నపుడు అద్దెకున్నవాళ్ళ పిల్లలంతా నాదగ్గరే వుంటుండేవాళ్ళు! ఆడుకుంటూ పాడుకుంటూ, దూకుతూ—గెంతుతూ కథలువింటూ, చదువుకుంటూ నాదగ్గర నిద్రపోతుండేవాళ్ళు." అని కొంచెంసేపాగి "తన చేతులతో తన 'మనిషి'కి సేవ చేయడంలో, ఎంత తృప్తివుంటుందో—ఎంత

ఆనందం వుంటుందో అది ఆడదానికే తప్ప ఇంకెవరికీ తెలియదు—"
అని అన్నది.

"శారదా! నీకు ఇల్లనేది ప్రపంచంలో లేనేలేదు. అందుకనే ఇల్లూ, వాకిలీ— కాపరం, సంసారమంటే నీకింత ఆకర్షణనుకుంటాను."

"బహుశా అంతే కావొచ్చు! అందుకనే మీరు వివాహం చేసుకో వలసిందని ప్రార్థిస్తున్నాను. మిమ్మల్ని గృహస్థులవమంటున్నాను. ఆనంద మయమైన మీ కాపరాన్ని చూస్తూ నేను జీవించివుంటాను. మీ ఇద్దరికీ నేను శరీరంతో, మనసుతో— ప్రాణంతో త్రికరణశుద్ధిగా సేవచేస్తాను. చూసేవాళ్లు ఆశ్చర్యపోయేట్లుగా నాచేతులతో మీఇంటిని అలంకరిస్తాను. ఆతరువాత మీపిల్లల బరువంతా నాతలమీద మోస్తాను. నేనిపుడు నేర్చు కున్న కట్లూ, అల్లికా— సేవా, శుశ్రూషా మొదలైనవన్నీ నిజంగా ఆసు పత్రిలో చేసేందుకేనా? ఇంటింటికీ తిరిగి నౌకరి చేసుకునేందుకేనా?... ఆవిధంగా ఎప్పుడూ అనుకోకండి."

రాఘవులు విస్మయంగా ఆమెమాటలు వింటున్నాడు.

"బడిలోని అంతంత గొప్పగొప్ప నియమాల్ని నేను ఏమాత్రం సహించ లేను. అయినప్పటికీ, బలవంతంగా మనసును అణుచుకుని అవి ఎందుకు నేర్చుకుంటున్నానో మీకు తెలుసా? ఇల్లూ— కాపరం, సంసారమనేది ఏర్పరుచుకుందామనే! నేను మీకు వివాహం చేసితీరుతాను. మీకు నచ్చే పిల్లను నేనే స్వయంగా తెస్తాను. పిల్లలను పెంచి, పెద్దవాళ్ళను చేసి మనిష్యులుగా తయారుచేస్తాను. దరిద్రపు రోజులువచ్చి, యితరులముందు చేయిచాపవలసిన అవసరంవస్తే నే నలా చాపనీయను. నేనే స్వయంగా నౌకరిచేసి అంతా సమ్మాళించుకుంటాను..."

"అయితే నువ్వీ అభిప్రాయంతోనే స్కూల్లో చేరావా శారదా?"

"మీరుండగా నేను కడుపుకోసం—ఇతరులముందు చేయిచాపి నౌకరి చేస్తూవుండగలనా? అసలు ఎందుకు వెళ్తాను?'' అని అంటుంటే ఆమె స్వరం కంపించింది.

"శారదా! నీ జీవితమంతా ఇతరుల కాపరాన్ని సరిజేసేందుకు వాళ్ల సంసారాల్ని తీర్చి దిద్దేందుకే వినియోగిస్తావా? నీకు భర్తగాని, సంతానం గానీ, ఇల్లుగానీలేదు. జీవితంలో నీకోరిక ఎప్పుడైనా సార్థకమవుతుందా?"

"ఈ విషయం మీతో తర్కించి చెప్పలేను దేవతా! ఆడది భర్తా ఇల్లూ, పిల్లలూ మొదలైన వస్తువుల్నే ఎక్కువగా కోరుతూ వుంటుంది. ఏ ఆడది ఈ వస్తువుల్ని ప్రేమిస్తూ వుంటుందో, ఆ ఆడది ఎప్పుడూ కూడా వీటిని గురించి ఏమాత్రం అశ్రద్ధ చేయదు. తన భర్తా, బిడ్డల నైతిక కళంకాన్ని మోపేందుకు ఏ ఆడదీ తయారవదు. ఈ కారణంవల్లనో, ఇంకే కారణంవల్లనో—నా జీవితంలో అపవిత్రత అనేది పొందుతానని పొర పాటున కూడా అనకోను! నా భర్తనూ, నా పుత్రుల్నీ హీనంగా చేసి—నేను ఆడదాన్నవుదామనీ, తల్లి నవుదామనే స్వార్థపరురాల్ని మాత్రం కాదు. భర్తను పొందలేక పోయాను. అయినా—ఎవర్ని హృదయంతో కోరుతున్నానో, పూజిస్తున్నానో—వాళ్ల సంతానం నా స్వంత సంతానం కన్నా—తక్కువ ప్రేమగల వస్తువులవుతాయా? వాళ్లఇల్లూ, వాకిలీ—నాయిల్లూ వాకిలికన్నా తక్కువఆనందాన్ని నాకు కలిగిస్తాయా?—"

రాఖాలు నిశ్శబ్దంగా కూర్చున్నాడు. శారద కొంచెంసేపాగి "దేవతా! నేను పిచ్చిదాన్ని కాదు! మీరు వివాహంచేసుకోండి! మీ గృహలక్ష్మిని నేను మనసారా ప్రేమించగలను. ఈర్ష్యఅనేది నాకెంతో అసహ్యం! అంతకన్నా యింకొక గొప్పసంగతేమిటో మీకు తెలుసా? ఆయింటావిడే నాకన్నీ ఇస్తుంది. తనయిల్లూ, తనసంతానం — నాసంపూర్ణానంద మైన కోరికలన్నీ ఆమె చేతులమీదుగానే నేను అనుభవిస్తాను. నా జీవితానికి సంపూర్ణమైన సార్థకాలన్నీ ఆమె యిచ్చినవే అవుతయ్." అన్నది.

రాఖాలు జవాబేమీచెప్పకుండా ఒకేవిధమైన భావంతో, ఎంతోసేపు ఆలోచించి, చివరకు నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ "నా భావీజీవితాన్ని గురించి ఆలోచించేందుకు యింతవరకూ నాకు తీరుబడి దొరకలేదు శారదా! నీవింతగా ప్రార్థిస్తున్నందువల్ల ముందిక నేనాలోచించిచూస్తాను. యివాల్టికిక వెళ్తాను. కొత్తమ్మ వచ్చినట్లయితే,—ఆమెతో నేను వచ్చానని చెప్పు" అని అన్నాడు.

26

నిర్విఘ్నంగా తారకునికి వివాహం జరిగింది. సింగపూర్‌నుంచి విమల బాబు వచ్చి కలకత్తాలో వుంటున్నాడు. ఆయనతోపాటు తీర్థయాత్రలు

చేయాలని సవిత తయారైంది. రేపే వెళ్ళేందుకు వాళ్ళంతా ప్రయా
ణానికి సిద్ధంగా వున్నారు. పాతకాపును మహాదేవునితోపాటు, ఇంకొక
దాసీనికూడా వెంటతీసుకు వెళ్ళేందుకు విమలబాబు తయారుచేశాడు.
సవిత రాఖాలుని పిలిచి వ్రజబాబిచ్చిన సీలుచేయబడివున్న నగల
పెట్టె అతనికి యిచ్చి "యివన్నీ రేణునగలు. నువు తీసుకో నాయనా!
ఒకవేళ ఆమె యివి తీసుకునేందుకు నిరాకరించినట్టయితే—ఈ విశాల
ప్రపంచంలోని తలిదండ్రులులేని పిల్లలకు యివి పంచిపెట్టు రాజూ! ఎవరి
కోసం ఈవస్తువులన్నిటినీ యింతకాలం దాచివుంచానో, వాళ్లే నాకు ఎంతో
దూరంలోవుండగా—వీటిబరువుతో నేనెందుకు బాధపడాలి? లక్షా
యాభైవేలరూపాయల ఆస్తిని రేణుతండ్రి సంపాయించిన డబ్బుతోనే
కొన్నాను. ఆ ఆస్తినంతా నేను రేణు పేరుతో ట్రాన్స్‌ఫర్ చేసి రిజస్టరు
చేసి వుంచాను. వాటితాలూకు దస్తావేజులన్నీ యివిగో నాయనా! ఈ
సంపదనుకూడా ఆమె తీసుకునేందుకు వొప్పుకోకపోతే, నీయిష్టంవచ్చి
నట్టుచేయ్ నాయనా! ఇంకా యివి కొన్నివేల కంపెనీషేర్లు. యివిగో
నామెడలోని హారాలు, గాజులు, చెవిదిద్దులు. యివన్నీ నావివాహమప్పుడు
మానాన్న నాకిచ్చాడు. నాయింట్లోవుండేందుకు వొచ్చినవారికి, అంటే—
'నాకోడలు'కు ఈవస్తువులన్నీ యిచ్చి వెళ్తున్నాను. నావేపునుంచి ఆమెకు
యివే కానుకలు! ఇవి ఆమె అత్తగారివేపునుంచి ఆశీర్వాదాలు!...వీటిని
నువుకూడా తిప్పివేయకు నాయనా...!" అని అన్నది.

దూరంగా నిలుచుని శారద నవ్వుతూవుంది. రాఖాలు వ్యాకుల
పడుతూ "అమ్మా! మీకుమాయని విద్యాబుద్ధులూ, తెలివితేటలూ, మీకు
తెలియనివికావు. నేను భరించలేని యింత గొప్ప బాధ్యతను నామీదే
ఎందుకు పెడతావమ్మా? నేను వీటికి తగిన ఆశ్రయాన్ని కల్పించగలనా?—
యింతకంటే తారకుని దగ్గరుంచినట్టయితే బావుంటుంది. అతనికి రాజనీతి
తెలుసు! న్యాయశాస్త్రమంతా కంఠతావొచ్చు! ఆస్తిపాసుల విషయం
బాగా తెలుసు! అతని ద్వారా ఈపని జరిగినట్లయితే ఎంతో బావుం
టుంది." అన్నాడు.

"ఏదిగులూ లేకుండా నిశ్చింతగా—నన్ను వెళ్ల నీయవా రాజూ!"
అని ఆమె కొంచెంసేపాగి "ఒకనాడు ఈవస్తువులన్నీ ఏ ఉద్దేశ్యంతో,

మీ పెదనాన్నగారి చేతుల్లోంచి నాచేతుల్లోకి తీసుకున్నానో, ఆ ఉద్దేశ్యం యింకా పూర్తి కాలేదు నాయనా! మీ పెదనాన్నగారి వ్యాపారం మునిగి పోయినట్లుగానే, ఇది కూడా మునిగిపోతే నాకెంతో సంతోషంగా వుండేది" అన్నది.

"ఈవిషయాలలో మీరేమన్నా, డబ్బు విషయంలో మాత్రం నేనెంతో మూర్ఖుణ్ని! అటువంటప్పుడు యివినాకిచ్చి............"

"భయపడకు నాయనా! నువ్వీ విషయంలో ఎటువంటి పనిచేసినా,— తప్పు దారిన మాత్రం ఉండదు."

* * * *

మొట్టమొదట వీళ్లంతా ద్వారక చేరారు. అక్కడ్నుంచి తిరుగుతూ తిరుగుతూ, గుజరాత్—రాజపుటానా చూసి, ఆగ్రా చేరారు. విమలబాబు "సవితా! యిప్పుడు మధురా, బృందావనం చూడవూ? యిక్కణ్నుంచి అవి చాలాదగ్గరే..." అని అడిగాడు.

"శ్రీకృష్ణుని లీలా భూమిని చూశాను, ద్వారక చూశాను. మధుర, బృందావనం ఎందుకు చూడకుండా వెళ్ళాలి? పదండి..."

మధురలో విమలబాబు తనకు పరిచయుడైన ఓ శేటుగారింట్లో దిగాడు. వ్యాపార సంబంధంలో విమలబాబుకూ, శేటుకూ—ఎంతో పరిచయ ముంది. ఆయన తన 'అతిధికి ఏర్పర్చిన భవనం'లో విమలబాబు వాళ్ళను వుండేందుకు ఏర్పరిచి—ఒక కారుకూడా ఉపయోగించు కునేందుకు యిచ్చాడు.

ఆ కారులోనే విమలబాబు సవితతో బృందావనం వచ్చి "సవితా! వ్రజబాబు వాళ్ళను చూస్తావా?" అని అడిగాడు.

"పిచ్చా యేమిటి? మనం భగవంతుని దర్శించేందుకు తీర్థయాత్రలు చేస్తూ తిరుగుతూ వచ్చాం. భగవంతునే దర్శించి వెళ్దాం!"

ఆరోజంతా బృందావనంలో తిరుగుతూ తిరుగుతూ అలిసిపోయిన విమల బాబు సాయంకాలం "పద! యిక మధురకు తిరిగి వెళ్దాం" అని అన్నాడు.

"బృందావనంలో గోవిందుని హారతి ఎంతో గొప్పగా వుంటుందని విన్నాను. హారతిని చూసి వెళ్ళకూడదూ?"

"సరే! హారతి చూసే వెళ్దాం!" అని ఓ పెద్ద మైదానంమీదున్న చెట్టు క్రింద కారాపి, జంఖానాపరిచి విశ్రాంతి తీసుకుంటున్నారు. మహాదేవుడు కారులోనుంచి 'టీ' సరంజామా తీసి, స్టౌ వెలిగించి నీళ్లు మరగ పెడుతున్నాడు. సవిత టీ త్రాగదు కానీ, తయారు చేస్తూంటుంది. అల్యూమినియం పాత్రలో కాగిన నీటిని తేయాకుపాత్రలో పోసి, పాలూ, పంచదారా అంతా సవితముందు పెట్టాడు.

సవిత ఉదాసీనంగా "మహాదేవ్! ఇవాళ నువ్వే టీ తయారుచేయ్! నామనసేమీ బావుండలేదు." అని చెప్పింది.

విమలబాబు వ్యాకులపడుతూ "నీవొంట్లో బావుండలేదా? అయితే అంతమంది జనంలో మందిరానికి వెళ్లాల్సిన అవసరంలేదు." అన్నాడు.

"కాదు...అటువంటిదేమీ లేదు. హారతి తప్పకుండా చూడాలి! సంకల్పించుకున్నపుడు చూడకుండా తిరిగిరాను."

పడమటివేపు సూర్యుడు మునిగిపోయాడు. ఎర్రని సూర్యకిరణాలకు నీలాకాశంతోపాటు పెద్ద మైదానం ఎర్రబడింది. గూళ్ళకు చేరుకుంటున్న పక్షుల కలకల నినాదంతో బృందావనంలోని చెట్లూ, కుంజాలూ వికసించినయ్! సవిత నిశ్శబ్దంగా మైదానం అవతలివేపు చూస్తూ ఏదో ఆలోచిస్తూ వుంది. విమలబాబు మెదలకుండా పత్రిక చదువుకుంటున్నాడు. క్రమక్రమంగా చీకటిపడుతూ వుంది. పత్రికమీదనుంచి దృష్టి మరల్చి విమలబాబు "పద! యిక గుడిలోకి వెళ్దాం! ఆలస్యమైతే ఆ గుంపులోనుంచి వెళ్ళడం కష్టం—" అన్నాడు.

సవిత నిద్రలోనుంచి మేలుకున్నట్లుగా త్రుళ్ళిపడి "పదండి" అని అన్నది. బండిలో కూర్చున్న తర్వాత ఏదో ఆలోచించి "చూడండీ! మనం కొంచెం ఆలస్యంగా గుళ్లోకి వెళ్దాం! ముందు హారతీ, శంఖమూ—గంటా వాయించనీయండి! ఏమంత గుంపుండదులెండి!" అని సవిత అన్నది.

విమలబాబు ప్రతివాదమేమీ చేయలేదు. బండి అటూఇటూ తిరుగుతూ వున్నపుడు మందిరంలో హారతీ, శంఖధ్వనీ వినిపించడంతోనే విమలబాబూ, సవితా వాళ్ళు లోపలికి వెళ్ళారు.

గోవిందునికి హారతి జరుగుతూవుంది. సవిత విగ్రహంముందు నిలబడి చూస్తూవుంది. ఐనా—ఆమె చూపులు విగ్రహంమీద స్థిరంగా నిలబడక చుట్టుపక్కల పరుగులు తీస్తున్నయ్!

వరండాలో ఒకవేపు రెండుచేతులూ జోడించి, రెప్పవేయక భగవంతునియందు దృష్టిని లగ్నంచేసివున్న వ్రజబాబును ఆకస్మాత్తుగా చూసింది. ఆయన పెదిమలు కదులుతున్నయ్! జపంచేస్తున్నట్లున్నాడు. హారతి పూర్తయింది. గుంపు మెల్లిగా చెదిరిపోయింది. విమలబాబు ముందుకువచ్చి వ్రజబాబు పాదాలుముట్టుకున్నాడు. పాముకాటు తిన్న వానిమాదిరిగా వ్రజబాబు ఒకఅడుగు వెనక్కువేసి "గోవిందా! గోవిందా! భలేపనిచేశావు! భగవంతునిగుళ్ళో నాకు నమస్కరించావా? అయ్యయ్యో! మహాపాపంలో ముంచారు." అని అన్నాడు.

"గుళ్లో ఎవరికీ నమస్కరించకూడదని నాకు తెలియదు. క్షమించండి!" అని విమలబాబు అన్నాడు.

"గోవిందా! గోవిందా! తమరు విమలబాబుగారేకదూ? పదండి—పదండి! పెరట్లోని ఆ తులసీకుంజం దగ్గర నిలుచుని మాట్లాడుకుందాం."

"పదండి—"

వ్రజబాబు భగవంతుని విగ్రహంముందు సాష్టాంగపడి, మాటిమాటికీ చెవులూ—ముక్కూ పట్టుకుని విమలబాబు చేసిన తప్పిదానికి క్షమాపణ కోరుకున్నట్లున్నాడు. సవిత ఎంతోసేపు పరకాయించి క్రిందపడివున్న వ్రజబాబువేపుచూస్తూంది. ఎంతోసేపు నమస్కరించాక వ్రజబాబు లేచి విమలబాబునూ, సవితనూ తీసుకుని గుడికి ఒకప్రక్కకు వచ్చాడు.

వ్రజబాబు ముఖం మాడిపోయివుంది. గడ్డం, మీసాలూ, ముఖం—నొక్కివేసినట్లున్నయ్! వెనక తెల్లని జుట్టుముడివుంది. మెడలో తులసిపేరులు వున్నయ్! నొసటబొట్టూ, చేతిలో జపమాలా—భుజంమీద 'శ్రీహరి' అని పేరున్న దుప్పటీవుంది. తెల్లగా, పొడుగ్గావున్న శరీరమంతా—వృద్ధాప్యకారణంగా ముందుకు వంగిపోయింది.

విమలబాబడిగిన కుశలప్రశ్నలకు జవాబుగా, భావావిష్టుడైన వ్రజబాబు "విమలబాబూ! ఆర్తజనబాంధవుడైన గోవిందుడు ఈదీనుణ్ని ఎంతో దయతో చూశాడు. పుణ్యభూమైన శ్రీ బృందావనంలోకి వ్రజబాబూ,

రేణూవచ్చి, యమునానదిలో స్నానంచేసి, గోవర్ధనగిరిధారుని చూశారు. వాళ్ళకింకేవిధమైన భయముంటుంది? అశుభముంటుంది? బృందావనంలో అంతా సుఖమే! ప్రపంచంలో నాకింకేమీ కోరికలులేవు" అని అన్నాడు.

సవిత ముందుకువచ్చి "యిక్కడికివచ్చాక, మీరు వైష్ణవబాబాజీగారి వద్ద దీక్షతీసుకున్నట్లు విన్నాను...యిక ఇప్పుడు రాత్రింబవళ్ళు వాళ్ళ తోనే పిచ్చివాళ్ళవుతున్నారు" అని అన్నది.

"నీకేం తెలుసు కొత్తకోడలూ! నాజీవితపు ఆఖరిగడియల్లో దీనదయాళుడైన గోవిందుడు తన పాదాల దగ్గరకు పిలిపించాడు...ఎంతో దయ చూపించాడు. ప్రపంచంలోని దుఃఖాలూ, పాపాలూ, విచారాలూ, అన్నీ యిక్కడికి వచ్చిన తర్వాతనే పోతున్నయ్."

సవిత స్తంభించి వ్రజబాబువేపు చూసి "మీరంటున్నమాటలు, గుర్రపు పందాల్లో, అంతా ఓడిపోయి—సారాయిత్రాగి, మత్తులోపడిన వాని మాటలు మాదిరిగా వున్నయ్! ఐనా—ఈ ఆనందపు విలువ తమకు తెలుసా?" అని అడిగింది.

గుడిలో ఇంకొక భాగంలో తాళాలతో, చప్పట్లతో ఎవరో కీర్తనలు పాడుతూ వున్నారు. "ప్రేమానంద సుధాసాగరా!" అని.

వ్రజబాబు రెండు కళ్ళవెంటా నీళ్లు కారినయ్! [illegible]వ్వలమై "కొత్త కోడలూ! మా ఆనందం తాలూకు మత్తు, ఎప్పుడూ వొదలకుండా వుండా లని మాత్రం భగవంతుణ్ని ప్రార్థించు" అన్నాడు.

సవిత కఠినంగా "యిక మీ కూతురో— నారేణో......?" అని అడిగింది.

"నా కూతురెవరు? యిప్పుడు 'తనది'—'పరాయిది' అనే భేధం పాటించను కొత్తకోడలూ! ఈ ప్రపంచంలో నాదని అనుకునేవాళ్ళంతా 'తుచ్ఛులు' — అంతేగాని నాది అనేదేమీలేదు. యిక్కడ ఈ పుణ్య భూమిలో, కరుణామయుడైన వ్రజానందస్వామి శ్రీకృష్ణుడే 'నా' వాడు." అని కొంచెంసేపాగి "అంతా ఆయనే! నేను రేణును ఆయన పాదాలకు అర్పించాను. ఆమెను పొరపాటున యింతవరకూ, నాకూతురనుకుని 'నాది' అనుకొని తిరిగాను. యిప్పుడు దీన ప్రపంచానికి యజమానియైన శ్రీకృష్ణ పరమాత్మకు ఆమెను వొప్పగించి, నిశ్చింతున్నయ్యాను. ఆయన ఆమెకేవిధ

మైన వ్యవస్థకల్పించినా—దాన్ని రద్దుపరిచే హక్కు ఎవరికీలేదు...నన్నే చూడు. మానవుని యిష్టాయిష్టమూ, అధికారాంతరమైన యజమానత్వమూ, ఏమున్నా నాలోవుందా? మన అంతరాళంలో వుండి, రసవంతంగా—మధురాతి మధురంగా నవ్వుతూ, ఎటుమాపితే అటు కల్రతాడులా మారుతూ వుండవలసిందే! మనం బొమ్మలమ్మేవాడి చేతి బొమ్మలవంటి వాళ్ళం! ఆయన యిష్టాయిష్టాలకుతప్ప, మానవుడు తనయిష్టానుసారంగా ఏమీ చేయలేడు."

సవిత ఏదో జవాబు చెబుదామనుకుంటుండగానే, అకస్మాత్తుగా వెనుకనుంచి "నాన్నగారూ!" అనే పిలుపు విని, త్రుళ్లిపడి—వెనక్కు చూసే సరికి రేణు కనిపించింది. ముఖం శుష్కించి పోయింది. వెంట్రుకలు బిరుసెక్కి, సంస్కారం లేకుండా వున్నయ్! ముఖంలో దరిద్రంతాలూకు చిహ్నం ప్రస్ఫుటంగా కనిపిస్తూవుంది. వొంటిమీద మాసిపోయిన బృందావనపు చీరా, మెడలో తులసిపేరూ—నొసట చందనపు బొట్టూ వుంది.

సవిత స్తంభీభూతురాలై, పిచ్చిదానిలా రేణును చూస్తూవుంది. రేణు సవితను చూడకుండానే "నాన్నగారూ! రాత్రయింది. చాలా ప్రొద్దు పోయింది. యింటికి పదండి." అని అన్నది. వ్రజబాబు విచలితుడై "నువ్వు—మీఅమ్మను గుర్తుపట్టలేదా రేణూ?" అని అడిగాడు.

రేణు తలవూపి "చూశాను! అయినా—గుళ్లో నమస్కరించకూడదు." అని అన్నది.

తల్లి ముఖంవేపు ఒకసారి ప్రశాంతంగా చూసి తిరిగి తండ్రితో "పదండి నాన్నగారూ! పగలల్లా ఏకాదశీ ఉపవాసం చేశారు. ఇంకెప్పుడు ప్రసాదం పుచ్చుకుంటారు?" అని అడిగింది.

బిడ్డముఖంచూశాక సవిత హృదయంలో ఏ ఆర్తనినాదం పెకిఉబుకుతూ వస్తుందో, ఆఆవేదన బిడ్డమాటలు విన్నాక యింకా ఎక్కువైనట్లుంది. తల్లికి విరుద్ధంగా బిడ్డకున్న 'పరాయి' తనమునే ఆచరణచూసి, వ్రజబాబు మనసులో ఎంతో నొచ్చుకున్నాడు. బహుశా ఈ ఉద్దేశ్యంతోనే సవితను ఉద్దేశించి "కొత్తకోడలూ! భగవంతునికి సేవచేసేందుకు నువ్వు ఆగోవిందుని గదికి ఒకసారి తప్పకుండా వస్తావా?" అని అడిగాడు.

సవిత ఒకసారి రేణుముఖంవేపు చూసి "కాదు...ఇదికూడా మీగోవిందుని గడే! అయినా—దుఃఖంతో కూడిన నా ఆఖరిరోజులన్నీ, ఈ ప్రదేశంలో ప్రశాంతంగా గడుపుతాను." అని అన్నది.

వ్రజబాబు నాలుక కొరుక్కుని "గోవిందా! — గోవిందా! దీనదయాళూ!—దీనబంధూ!...ఆయన పతితపావనుడు! ఆయన శత్రువులకూ పాపాత్ములకూ దుర్మార్గులకూ శరణుయిచ్చేంత కరుణాపూరితహృదయుడు కొత్తకోడలూ!" అని అన్నాడు.

పైకిఉబికివస్తున్న ఏడుపును ఆపుకుంటూ, సవిత "చిలుకపలుకుల్లా, యివన్నీ నోటితో చెప్పవలసిన మాటలు! మీధర్మం మిమ్మ ఎలా చేస్తుందో — ఏవిధంగా మార్చిందో మీరు గ్రహించలేరు. ఏధర్మంలో క్షమ అనేది వుండదో—ఆ 'ధర్మం' అధర్మంకంటే ఎంత గొప్పది!" అని గబగబా గుళ్ళోనుంచి బైటికి వెళ్ళిపోయింది.

విమూఢుడై నిలుచునివున్న వ్రజబాబు ముందుకువచ్చి "మీతో కొంచెం మాట్లాడవలసి వుంది. మీకు తీరుబడి ఎప్పుడుంటుందో, కొంచెం చెబుతారా?" అని విమలబాబు అడిగాడు.

"మీకెప్పుడు తీరుబడైతే అప్పుడే—!"

"సరే! నేను రేపు మధ్యాహ్నం వస్తాను. మీ ఇల్లు......"

"ఈ గుళ్లోనుంచి బైటికి వెళ్ళి, ఎడమవేపున వున్న దారివెంట కొంచెం దూరం వెళ్తే, కుడిపక్కగా ఒకసందు వుంది. అక్కడే వుంటున్నాను. 'ధనశ్యామదాసు బాబాజీ పొదరిల్లు' అని అడిగినట్లయితే—ఎవరన్నా చూపిస్తారు."

"నాన్నగారూ! రేపు గురువుగారి యింట్లో రాత్రింబగళ్ళు భజనా, వైష్ణవ సేవావుంది. రేపు మనం అక్కడే వుండాలి." అని రేణు చెప్పింది.

"నువ్వు బాగా గుర్తు చేశావమ్మా! నే నసలే మరిచిపోయాను. విమల బాబూ! రేపటికి నన్ను క్షమించు. రేపంతా నేను నా గురుదేవుడైన వైకుంఠదాస బాబాజీగారి యింట్లో వుంటాను. ఎల్లుండి ఉదయమే మీరు రాకూడదా?—"

"తప్పకుండా వస్తాను! అయితే ఎల్లుండి ఉదయమే నేను మీవొద్దకు వస్తాను. నమస్కారం." "గోవిందా!...గోవిందా!"

మోటారులో కూర్చున్న తరువాత "యిక ఎక్కడికి వెళ్ళడానికీ నా కిష్టంలేదు. యిక విశ్రాంతి కావాలి దయామయా!" అని సవిత అన్నది.

విమలబాబు విస్మయంతో ఆమెనుచూసి "యిక బృందావనంలోనే వుండాలని నిశ్చయించుకున్నావా?" అని అడిగాడు.

"కాదు...కాదు యిక్కడ యిక ఒకగడియసేపుకూడా వుండడం కష్టమే!" అని కొంచెం కంఠం పెద్దదిచేసి "నన్ను సింగపూరు తీసుకుని వెళ్ళండి" అన్నది. ఆశ్చర్యంతో విమలబాబు "నువ్వనేదేమిటి? ఏమంటు న్నావ్?" అని అడిగాడు.

"అవును! రేపుదయమే ప్రయాణానికి అన్నిఏర్పాట్లూ చేయించండి! ఒక్కరోజుకూడా ఆలస్యం చేయవద్దు" అని అంటుంటే, ఆమె కంఠ ధ్వనిలో వ్యాకులపాటూ—వినయమూ ఉట్టిపడ తూవుంది.

"ఊరికనే అధైర్యపడకు సవితా! రేపసలు వెళ్ళలేము. రైలుప్రయాణం కాదు. ఓడమీద వెళ్లాలి! ముందు కలకత్తా వెళ్లాలి. అదేకాకుండా, ఎల్లుండి కలుస్తానని వ్రజబాబుకు మాటయిచ్చాను. ఆ కారణంతో రేపిక్కడ వుండ కుంటే బావుండదు. ఎల్లుండి రాత్రిబండికి మనం ఏవిధంగానైనా మధుర వొదిలిపెట్టి వెళ్ళడంమాత్రం నిశ్చయం!"

చిన్నపిల్లలా సవిత వ్యాకులపడతూ "కాదు...కాదు నాచేతకాదు. యిక్కడ నావూపిరి పోతున్నట్లుగావుంది. యిప్పుడు నన్నేవిధంగానైనా సరే, ఈదేశంనుంచి, నడవడీ—నీతీ; సమాజమూ—మనుష్యులూ ఇంకొక విధంగావుండే పరదేశాలకు తీసుకొనివెళ్ళండి! గడిచిపోయిన నా జీవిత మంతా అక్కడ కడిగివేస్తాను. హేయంగా గడిచిపోయిన నా జీవితాన్ని ఈవిధంగానే, నా శరీరాన్నంటిపెట్టుకుని వుండనీయను—" అని అన్నది. సవిత మన స్థితిని గ్రహించి విమలబాబు ఏమీ చెప్పలేదు.

మరుసటి ఉదయాన్నే విమలబాబు లేచి చూసేప్పటికి సవిత గది తలుపులంతవరకూ మూయబడే వున్నయ్! విమలబాబుకెప్పుడూ ఆలస్యంగా లేచేఅలవాటు! సవితమాత్రం తెల్లవారుఝామున్నే లేచేది!—యింత ప్రొద్దెక్కినా సవిత గదితలుపులు మూయబడివుండడం చూసేప్పటికి ఆయ నకు కొంచెం అనుమానంకలిగింది. తలుపుదగ్గరకు వచ్చి తట్టబోయేసరికి, సరిగ్గా ఆసమయాన్నే తలుపుతీసుకుని సవిత బైటికివచ్చింది. మరణాసన్న

రోగిసద్ద రాత్రంతా, మృత్యువుతో యుద్ధంచేసి—ఉదయాన్నే బైటికి వచ్చేసరికి ఏవిధంగా ఆడదానిముఖం మాడిపోయివుంటుందో, అవిధంగానే ఈ ఒక్క రాత్రికే సరిగ్గా సవితముఖంమీద అభావం ఉట్టిపడుతూవుంది. విమలబాబు యింకొకసారి బాధతో ఆమెనుచూసి మళ్ళీ మాపులు తిప్పుకున్నాడు. ఏమీ అడుగలేదు; మాట్లాడలేదు.

ఒక్కనిమిషంసేపు పిగుపడి సవిత "చాలా ప్రొద్దెక్కినట్లుంది...... మీరింకా టీ త్రాగనట్లుందే! గుడ్డలుమార్చుకుని రాండి! ఈ లోపల నేనంతా తయారుచేస్తాను" అని అన్నది.

"టీ—వంటవాడు తయారుచేస్తాడులే సవితా!"

"కాదు...కాదు. వాడుసరిగ్గా చేయలేడు. నాకాటే సేపు పట్టదులే." అని కొంచెంసేపాగి "నాకు రాత్రిసరిగ్గా నిద్రపట్టలేదు, నిన్న నామనసంతో మారిపోయింది. అందువల్ల నిద్రకూడా సరిగాపట్టలేదు. తొందరగా స్నానంచేసివస్తాను." అని చీరా, తుండుగుడ్డా తీసుకుని స్నానాలగదివేపు వెళ్ళింది.

విమలబాబు విచారంగా, దారుణమైన నిరాశతో—మర్మాంతకమైన బాధలతో మనిషి ముఖం ఒక్కరాత్రికే యింత ఎక్కువగా కుష్కించిపోతుందా? అని ఆలోచిస్తున్నాడు.

టీ కలుపుతూ సవిత సహజమైన స్వరంతో, "నిన్న నేనెంతో యిదిగా ఆలోచించి నాకర్తవ్యాన్ని నిశ్చయించుకున్నాను. తెలిసిందా?—" అన్నది. "ఏమిటీ?—"

"వాళ్ళ విషయంలో......"

ఈసర్వనామ ప్రయోగం ఎవరికోసరమో విమలబాబు గ్రహించాడు. ఎంతో గొప్ప బాధల మధ్యలో ఒక ప్రియమైన పేరు, ఈనాడు సర్వనామమై ఉచ్చరింపబడుతోందనే సంగతికూడా ఆయనకు తెలియని సంగతి కాదు. ఆకారణంతో "ఏమని నిశ్చయించుకున్నావు సవితా?" అని అడిగాడు.

"నేను సింగపూరు వెళ్లటమే స్థిర పరచుకున్నాను."

"ఇంకా కొన్నిరోజులపాటు తీర్థయాత్రలుచేయి! అతరువాత యిష్టముంటే వెళ్దువుగాని. ఏమంటావ్?"

"కాదు...ఇక తీర్థయాత్రలు చేయను. మానవుడి చేతులతో తయారు
కాబడిన ఈవిగ్రహాల ఆటల తమాషాలను చూస్తూ, తీర్థాలవెంట తిరగడం,
ఉబుసుపోకకు కాలంగడపడంవంటిది. హృదయంలోని పెద్దజిజ్ఞాసకూ,
ఆలోచనకూ జవాబుదొరకదు. ఈఆటల తమాషాల్లో ఎవరిమనసును మరి
పించాలనుకున్నారో, ఎవరు నిజాన్నిమాత్రమే కోరుతారో, వాళ్ళ మన
సును మాత్రం మరిపించలేరు. యిక నేను విశ్రాంతి కావాలని కోరు
తున్నాను..."

విమలబాబు అటూఇటూచూసి "అయినా— నువు విశ్రాంతి తీసుకోవా
లనుకుంటున్న ప్రదేశంలో విశ్రాంతి దొరక్కపోతేనో?" అని అడిగాడు.

"అందుకని భయమెందుకు? యిక నావల్ల ఏవిధమైన పొరపాటూ జర
గదు. నాజీవితపు ఆఖరిరోజుల్లో,, భగవంతుడు మిమ్మ్మ నాగ్గరకు పంపటం
సాధారణ సంఘటనకాదు. కొమ్మమీదినుంచి నేలమీద పడిన పువ్వు
మళ్ళీ కొమ్మను అంటుకుని వుండలేదు. మృగతృష్ణవెనుక తిరగడంవల్ల
విచారం ఎక్కువకావడమే! ఈసంగతిప్పుడు నేను బాగా తెలుసు
కున్నాను."

కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా గడిచాక విమలబాబు "అయితే సింగపూర్
వెళ్లే ఓడలో రెండు కాబిన్‌లు రిజర్వుచేయమని టెలిగ్రాం యివ్వ
మంటావా?" అని అడిగాడు.

సవిత తలవూపి "ఇవ్వండి" అన్నది.

ఆమరునాడు విమలబాబు మథురనుంచి బృందావనం వెళ్ళబోయేముందు
సవితతో "వ్రజబాబు తనయింటికి నిన్నాహ్వానించారు. ఒకమారు అక్క
డికి రావా ?" అని అడిగాడు.

సవిత వొప్పుకోలేదు. చివరకు విసుగుతో విమలబాబు వొంటరిగానే
వెళ్లాడు. బృందావనంవచ్చి, వ్రజబాబు యిల్లువెదికి కనుక్కొని వాకిట్లోకి
వచ్చేప్పటికి గతరాత్రి రేణుకు కలరాతగిలిందని తెలిసింది. చికిత్సకూ,
శుశ్రూషకూ తగిన బందోబస్తుగానీ వైద్యసహాయంగానీ ఏమీలేదు. రోగికి
కేవలం హరినామమే వినిపిస్తున్నారు. వ్రజబాబు భగవంతునిముందు పడి

వున్నాడు. మధ్యమధ్యలో అక్కణ్నుంచి లేచివచ్చి, మృత్యుముఖంలో వున్న కూతురి పెదిమలమీద, మెల్లిమెల్లిగా—కొద్ది కొద్దిగా భగవంతుని చరణామృతం పోస్తూ, మళ్లీ వ్యాకులపడుతూ—దీనదయాళుడైన గోపాల కృష్ణుని శిలాప్రతిమముందు బోర్లపడుకుంటున్నాడు. ఆయన గురుదేవుడైన శాంతారామదాసు బాబాజీగారికిదకు కబురుచేశారు. ఆయన ఆశ్రమం లోంచి, సేవా—శుశ్రూషలకు ఒక వైష్ణవదాసీని పంపించారు. కానీ,—ఆమెకీవిషయంలో ఏమీ తెలియదు. ఏమీ పట్టించుకోలేదు. అగ చైతన్యం లోవున్న ఆపిల్లకు దాహంకలిగినప్పుడు నీళ్లూ, వైకుంఠదాసు బాబాజీ యిచ్చినమందుల[illegible], భగవంతుని చరణామృతమూ పోస్తూంది. రోగివుంచం, బట్టలస్థితికూడా విమలబాబుకు కనిపించక పోలేదు.

ఈపరిస్థితుల్ని చూసి విమలబాబు వెంటనే సవితను తీసుకొచ్చేందుకు మధురకు తిరిగివెళ్ళాడు, రేణుపరిస్థితులూ, విషమావస్థా చెప్పడంలో ఆయన ఎక్కువ కాలాన్ని వృథాచెయ్యలేదు.

కబురు వినడంతోనే సవిత రాతి ప్రతిమలా మారిపోయింది. విమలబాబు ఆలశ్యం చేయకుండా సవితను కారులో కూర్చోబెట్టుకుని బృందావనంవేపు వెళ్ళాడు. మోటారులో కూర్చున్న సవిత ముఖాన్నప్పుడు ఏదో భయంకర పిశాచం ఆవేశించినట్లుగా వుంది. ఆమె హృదయంలో విరాట స్వరూపం గల బ్రహ్మాండమైన తుఫాను నిశ్చలంగా వున్నట్లుంది. అకస్మాత్తుగా నీటిలో మునిగిపోతూ కొట్టుకునే వ్యక్తిమాదిరిగా "బ్బ! బండి ఇంత మెల్లి మెల్లిగా వెళ్తుందేం? నాకు వూపిరి తగ్గుతున్నట్లుగా వుంది..." అని అన్నది.

విమలబాబు ఒకటి రెండు వూరడింపు మాటలన్నాడు కానీ, వాటిని సవిత చెవిని పెట్టలేదు. సవిత తిరిగి అశాంతుగా "దయామయా! మీరనేక దేశాల్లో అనేక రకాలైన ఇతిహాసాలు చదివారు...తన కూతురు దుర్గతికి—నీచానికీ, కష్టాలకూ, తానే కారకురాలైన కన్నతల్లి విషయం ఎక్కడైనా చదివారా?" అని అడిగింది. విమలబాబు మాట్లాడలేదు.

దారిలో ఒక పక్కనున్న బావిదగ్గర కారు ఆగింది. అక్కడున్న రైతుల ఇళ్లల్లోంచి పిల్లల ఏడుపులు వినిపించినయ్! సవిత తృళ్ళిపడి

వ్యాకులపాటుతో "ఓహో! ఈ పిల్లలకేమైంది? ఎందుకేడుస్తున్నారు?—మీకా ఏడుపులు వినిపిస్తున్నాయా?" అని అడిగింది.

సవిత స్థితి చూసి విమలబాబు విచారపడుతూ "ఏమీ లేదు. చిన్న పిల్లలు వూరికినే ఏడుస్తుంటారు. అయినా సవితా! నువ్వీవిధంగా దిగులుతో వుండి అక్కడికివెళ్ళి రోగికి శుశ్రూష ఏం చేయగలుగుతావ్?" అని అడిగాడు.

సవిత భయపడుతూ "కాదు...కాదు. నేనేమీ భయపడటం లేదు. విచారించడంలేదు. హృదయంలోవున్న ఈ ఆవేదన అక్కడికివెళ్ళి, బిడ్డను కౌగిలించుకోవడంతోనే పోతుంది. ఈ పదిహేను సంవత్సరాలనుంచీ, నా హృదయమంతా ఖాళీగావుంది. నామీద రేణుకు కోపమున్నా, అసహ్యించుకున్నా—...అసహ్యించుకోవలసిన పనే చేశాను. నిజానికి నేనెన్నో పొరపాట్లు చేసినా, తప్పులు చేసినా, ఆమెకు కన్నతల్లిని! ఈసంగతిప్పుడు రేణు గ్రహించలేదా? చూస్తూండండి! తప్పకుండా రేణు తెలుసుకుంటుంది. ఇది ఆమెకు కోపంకాదు. అసహ్యంకాదు...తల్లిమీదున్న అభిమానం! నాకూతురు చిన్నతనంనుంచీ ఎంతో అభిమానవతి!'' అన్నది.

విమలబాబు గట్టిగా నిట్టూర్చి రెండోవేపుకు చూస్తున్నాడు.

మోటారు బృందావనంలోని వ్రజబాబు యింటిముందుకు వొచ్చింది. యింటిముందు ఎంతోమంది కాషాయవస్త్రధారులైన వైష్ణవయాచకులు గుంపులుగుంపులుగా వున్నారు. విమలబాబు అనుమానిస్తూ సవితముఖం వేపు చూశాడు. ఆముఖమండలంమీద చంచలతా, ఉద్వేగమూ—వ్యాకులపాటూ ఏమాత్రమూలేదు. గొప్పవిషణ్ణకళగల పెద్దతెరవొకటి ఆమె ముఖం మీద పడినట్లుగా వుంది. విమలబాబు తృళ్ళిపడ్డాడు. మొట్టమొదటిసారిగా సవితనుచూసినప్పుడు ఇటువంటి విషాదచ్ఛాయలు ఆమెముఖంమీద కనిపించినట్లుగా గుర్తొచ్చింది!

సవిత భయాన్ని ఏమాత్రమూ వెల్లడించలేదు. మోటారులోంచి దిగి తిన్నగా ఇంట్లోకి వెళ్ళింది. విచారంతో నిండిన వ్రజబాబు అశ్రుమగ్నమైన రుద్ధస్వరంతో "నువ్వొచ్చావా కొత్తకోడలూ! చూడూ...వీళ్లంతా రేణును ఇక్కణ్నుంచి తీసుకొని వెళ్ళేందుకు మొండితనంగా పట్టుబడుతున్నారు. నేనేమో అలా జరగడానికి వీల్లేదు. ఇదెవరి ధనమో,—ఎవరి

పాత్తో వాళ్ళను రానీయండి ఆ తరువాత మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి! అని అంటున్నాను...అడిగినప్పుడు యిస్తానని నీ సొత్తును, సురక్షితంగా కాపాడి దాచి వుంచలేక పోయాను. అజాగ్రతవల్ల దాన్ని పారవేశాను... ఈ పొరపాటుకు నన్ను క్షమించగలవా కోడలూ...?" అని అడిగాడు.

'సవిత ఏమీ అనలేదు.

కంపిస్తున్న పెదిమలను ఎంతో జాగ్రతగా పండ్లతో నొక్కిపట్టి, మట్టితో నిండిన పక్కవేపు చూస్తూవుంది. ఆ భూమిమీద గుడ్డలో చుట్టబడిన కదలికలేని చల్లని శరీరం పడివుంది. చుట్టుపక్కల నీళ్ళచెంబూ—చరణామృత పాత్రా, మందులూ, మొదలైనవన్నీ చిందర వందరగా పడి వున్నయ్!

సవిత ముందుకు వచ్చి, వణుకుతూన్న చేతులతో శవంమీది గుడ్డ తీసింది. శిథిలమై, వివర్ణమై, రక్తహీనమైన ముఖమూ—నల్లబడి సగం మూసుకున్న కళ్లూ, లోతుకు పీక్కుపోయివున్నయ్! నూనె సంపర్కం లేని తలవెంట్రుకలు భూదేవి హృదయంమీద మెల్లిగా గాలికి వూగుతున్నయ్! ఆనాడు తల్లిముఖంలో దుఃఖంతో వ్యథతోకూడిన బాధ తాలూకు రహస్య ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నయ్!

మృత్యువుతో మలినమైన ముఖాన్నెంతోసేపు, అశ్రుహీనమైన కళ్లతో రెప్పవేయకుండా చూచి, సవిత మెల్లిగావంగి—తుషారంతో చల్లబడిన బిడ్డ నొసలు ముద్దుపెట్టుకుంది.

శవాన్ని తీసుకువెళ్ళేవాళ్లు వచ్చారు. అదిచూచి సవిత స్వయంగా తనంతట తాను ఒకపక్కకు తప్పుకుని నిలుచుంది. వృద్ధుడైన వ్రజబాబు తనజీవితంలోని నిగ్రహాన్నీ—తపాన్నీ, శక్తినీ, బుద్ధినీ—భగవంతునిమీద వున్న జ్ఞానాన్నీ, భక్తినీ—ప్రేమనూ మరిచిపోయి చిన్నపిల్లవానిలా ఏడుస్తూ, క్రిందపడి దొర్లుతూ "అమ్మా! ముసలివాడైన ఈతండ్రిని ఎవరికి వప్పగించి వెళ్తున్నావు?" అని వాపోతూనే వున్నాడు.

* * * *

కొన్నిరోజులు గడిచనయ్! రేణు చావు కబురువిని కలకత్తానుంచి రాజు కూడా వచ్చాడు. టెలిగ్రాం అందుకుని వ్రజబాబు చిన్నభార్య అంటే—

లేను సవితి తల్లికూడా వచ్చింది. బహుశా వ్రజబాబును బాగుచేద్దామనే వచ్చినట్లు అందరూ అనుమానించారు.

ఈ కొద్దిరోజులకే సవిత శరీరంలో వృద్ధాప్యపుచిహ్నాలు కనిపించినయ్! కళ్ళమీదా, ముఖంమీదా—నిద్ర లేకపోవడం అటుంచి, పెద్ద విచారం కూడుకుని వుంది. ఎండిపోయిన పెదిమలమీద లావణ్యమనేది ఏమాత్రమూ లేదు.

విచారంలో మునిగిన వ్రజబాబు సేవా భారం—ఆయనగారి శుశ్రూషా, మోస్తూ—సవిత రాత్రింబగళ్లు ఆపనిలోనే నిమగ్నురాలైంది. వసారాలో కూర్చుని వ్రజబాబు కోసం, చేటలో పేలాలు పోసుకుని చెరుగుతూవుంది. ఆమె కట్టుకున్న చీరె మాసి, అనేకచోట్ల నల్లనిడాగులు పడి వుంది.

యింతలో విమలబాబు వచ్చాడు. సవిత తలెత్తిచూసి "మీరింకా ఇక్కడ ఎంతకాలమని ఉంటారు?" అని అడిగింది.

"నువు చెప్పినంతకాలం—"

"చిన్నకోడలుకూడా వచ్చింది. ఆమె రాకముందే నేనిక్కడ్నుంచి వెళ్లి నట్లయితే బావుండేది. ఏమంటారు?"

"ఆసంగతి నీ అంతటనువ్వే స్వయంగా ఆలోచించాలి..."

"కానీ, వీళ్లంతా వారిని శాంతిలో వుండనీయరు. యిక్కణ్నుంచి ఆయన్ని కలకత్తాకు తీసుకొని వెళ్లాలని వచ్చినట్లున్నారు."

"అందులో నష్టమేముంది?"

"కాదు—అలా కాదు. అటువంటి అమాయకులైన అసహాయుణ్ని, శోకంతోనూ, విచారంతోనూ—మర్మాంతకమైన వేదనలతోనూ, బాధలతోనూ, కుప్పకూలిపోయిన ఆయనగారి ఆఖరి ఆశ్రయమైన బృందావనం నుంచి, బలవంతంగా తీసుకొని వెళ్లడంలోని అర్థమేమిటి?—అంత కన్నా భరించలేని నిష్ఠూరమింకొకటుంటుందా? చిన్నకోడలుకు హృదయమనేదివుంటే, యిక్కడేవుండి భర్తగారికి సేవచేస్తుంది."

విమలబాబు మాట్లాడలేదు.

"దుమ్మూ, ధూళిలోనిండిన ఈదేశంలో మీకు కష్టంగావుందని నాకు తెలుసు! ... మీరిక తిరిగివెళ్ళండి. నేనిక్కడేవుంటాను." అని సవిత చెప్పింది.

"సరే—" అని వెళ్ళబోతూవుంటే, సవిత వెనక్కుపిల్చి "ఒకమాట వినివెళ్ళండి." అని అన్నది.

విమలబాబు ఆగి తిరిగిచూశాడు.

సవిత బాధతో ఆయన్ని చూసి "నేనడిగే ఒకసంగతికి మీరు జవాబు చెప్పి వెళ్ళండి." అన్నది.

"చెప్పు—"

"జన్మ జన్మాంతరాలకుకూడా నేనీ క్షమాహీనమైన ఆవేదనపు బరువును తలమీదనే పెట్టుకుని మోయవలసివుంటుందా?" ఆమెకంఠం కన్నీళ్ళతో బొంగురుపోయింది. కొంచెంసేపాగి "రేణు పెద్దదయాక నన్ను 'అమ్మా!' అని పిలిచింది. తనచేతులతో నాకు సేవచేసింది...... ఇంత జరిగినప్పటికీ నాముఖంలోవున్న అమచ్చ తుడిచివేయబడలేదా?"— అని అడిగింది.

"దీనికి తగినజవాబు నీమనసే చెబుతుంది సవితా!—"

"సరే!......యింకొకవిషయం! హృదయంలోని ప్రేమగల ఒక ఆశ్రయం పగిలిపోయినప్పుడు, పగులకొట్టుకున్న ఆమనిషి ఇంకేవిధంగా బ్రతికుంటుంది?—ఏమని బ్రతికుంటుంది?"

"నువ్వెవర్ని పోగొట్టుకున్నావో—వారిని ప్రపంచంలోని అభాగ్యుల మధ్యలో, దీనులైన నిరుపేదల మధ్యలో, దుఃఖితుల మధ్యలో వెదికి పొందగల వనుకుంటున్నాను..."

సవిత అనుకున్నట్టే విమలబాబు చెప్పాడు. చిన్నకోడలు తన చెల్లెల్నొకదాన్ని తీసుకుని వచ్చింది. అదీ వ్రజబాబును కలకత్తాకు తీసుకొని వెళ్ళేందుకే! ఈవిషయంలో వ్రజబాబు ఏమీ చెప్పకముందే, సవిత "ఆయన్ను ఈస్థితిలో—బక్కచిక్కిపోయి ఎండి వడుగైపోయిన పరిస్థితిలో, బాధపడుతున్న మనసుతో, కలకత్తాకు తీసుకొనివెళ్ళడం ఏమంత మంచిదికాదు. దుఃఖభాజనమైన ఆయనగారి శేషజీవితాన్ని, యిక్కడే శాంతియుతంగా గడపనీయ్" అని అన్నది.

ఇక్కడవుండి ఒకప్రాణి చికిత్సలేకుండా, సేవా శుశ్రూషలు లేకుండా, సరైన మందులేకుండా తనప్రాణం పోగొట్టుకుంది. ఒకవేళ వీరు జబ్బులో పడినట్టయితే—ఎవరు చూస్తారు? వీరికెవరు సేవ చేస్తారు? అదీగాక, ప్రపంచం నన్నేమంటుంది?" అని చిన్నకోడలంది.

"సేవచేయాలంటే నువ్విక్కడేవుండి పరిచర్యలుచేస్తూ, ఆయనగారిని చూస్తూవుండవొచ్చు! అంతేగాని, వీరినిమాత్రం తీసుకొనివెళ్ళలేవు..."

"నేను మిమ్మల్ని గుర్తుపట్టలేకుండా వున్నాను."

"నేను మీ అత్తవారింట్లోని ఒకస్త్రీని! బంధువును! నన్ను నువెప్పుడూ చూడలేదు. అటువంటప్పుడు నన్నెలా గుర్తుపడతావు?"

చిన్నకోడలంత చెడ్డదికాదు. మంచి నడవడీ, విశ్రాంతీ—సుఖమూ కోరే మనిషి! సూక్ష్మంగా ఏభావమూ గ్రహించేంత తెలివితేటలు గానీ, బుద్ధిగానీ ఆమెకు లేదు. ఉన్నట్లుండి "బృందావనం రావడానికి అసలు మా అన్నగారికి ఏమాత్రం యిష్టంలేదు. ఎంతో బ్రతిమాలి, కాళ్ళా వేళ్ళా పడిన తర్వాతనే నాలుగైదురోజులు వుండి రమ్మని పంపాడు. భర్తగారిని యిక్కణ్ణుంచి తీసుకొని వెళ్ళడమే ఎంతో మంచిది." అని చిన్నకోడలు అన్నది.

"ఆసంగతి నాకు తెలుసు. కానీ, ఆయనగారు ఇక్కణ్ణుంచి వ మాత్రం తప్పకుండా 'చెడు' జరిగి తీరుతుంది."

"ఆయన నాతో రానట్లయితే—యిక్కడ అయన్ను చూసేదెవరు? మేము రేపు తప్పకుండా వెళ్ళాలి."

"మీకూ ఆయనకూ సంబంధం లేనప్పుడు, ఏ ప్రాణి ఆయన్ను సంపూర్ణమైన మనసుతో ఎంతో జాగ్రతగా చూసే భారాన్ని తలమీద పెట్టుకొని వుండేదో,—ఆప్రాణే మళ్ళీ ఆయనగారి బరువును మోస్తుందని మీ అన్నగారితో చెప్పు."

చిన్నకోడలు చకితురాలై ఆశ్చర్యంగా "ఆమె ఎవరు?" అని అడిగింది.

"నీకు తెలియదు. నువు గుర్తుపట్టలేవు. తెలుసుకోలేవు చెల్లీ! అన్నాయతో చెప్పు. ఆయన తెలుసుకుంటాడు."

చిన్నకోడలు తన చెల్లెలితో కలకత్తాకు తిరిగి వెళ్ళింది. విమలబాబు కూడా సింగపూర్ వెళ్ళేందుకు తయారయ్యాడు.

13945